శ్రీః

# వ్యాఖ్యాత ముందుమాట

(7,8 అధ్యాయములకు)

భగవద్గీతలో 7,8 అధ్యాయాలకి భగవద్రామానుజులు ప్రసాదించిన గీతాభాష్యమూ, భగవద్యామున మునులు ప్రసాదించిన గీతార్థసంగ్రహమూ, శ్రీ వేదాంతదేశికులు అనుగ్రహించిన తాత్పర్యచంద్రిక – వీటినన్నింటిని స్పృశించి వ్రాయబడిన ఈ గీతావ్యాఖ్యానం ఇప్పుడు ఆవిష్కరించబడుతున్నది. ఇదివరకే మొదటి ఆరు అధ్యాయాలు అనబడే ప్రథమషట్కానికి ఇవన్నీ ఉన్న భాగం ప్రకటించబడియుండటం శ్రీవైష్ణవలోకం ఎఱిగినదే.

మొదటి షట్కం పూర్తిగా ఒక భాగంగా ప్రకటితమైనట్లే రెండవ షట్కం పూర్తిగా ఒక భాగంగా ప్రకటితం కావటం న్యాయమైనా, భగవద్గీతయొక్క 7,8 అధ్యాయాలు భగవద్గీతాహృదయంవలె సారమైనదై ప్రకాశిస్తున్నందున ఈ భాగం ప్రత్యేకంగా ప్రకటితం అవుతున్నది. ఈ రెండు అధ్యాయాల అర్థాన్ని యథావస్థితంగా తెలిసికొంటే, తెలియవలసినదంతా తెలిసినదౌతుందని వీటి ప్రారంభంలోనూ, మధ్యనూ, చివరనూకూడా గీతాచార్యుడిచేతనే ఘోషించబడియున్నది. మొదటి షట్కం ఈ రెండు అధ్యాయాల పీఠిక అనీ, తరువాతవచ్చే పది అధ్యాయాలూ ఈ రెండధ్యాయాల వివరణమేనని గ్రహించబడుతున్నది. సంగ్రహంగా చెప్పాలంటే, ఈ రెండు అధ్యాయాలూ గీతాచరమశ్లోకానికి కరదీపికగా ఉన్నాయి. భగవద్గీతనంతటినీ వ్యాఖ్యానంతో చదవటానికి సమయాభావాన్ని ఎదుర్కొంటున్నవారు ఈ రెండు అధ్యాయాలనూ వ్యాఖ్యానంతోబాటు చదివితే సరిపోతుందన్నమాట.

గీతోపనిషత్తుయొక్క ఈ రెండధ్యాయాలూ గంభీరమైన అర్థంగలవిగా అమిరియున్నాయి. "అవిస్తృతాః సుగంభీరాః రామానుజమునేర్గిరాః" (శ్రుతప్రకాశికారంభం. 9) (విస్తారముకాకుండా, చాల లోతైన అర్థంగలవిగను ఉన్నవి భగవద్రామానుజుల శ్రీసూక్తులు) అని ప్రసాదించబడినట్లు రామానుజగీతాభాష్యమూ చాల గంభీరమైన అర్థం గలది. అయితే చాలా సంగ్రహంకావటంవలన ఈ అధ్యాయాల గీతాభాష్యార్థాన్ని వివరించటంలో భగవద్రామానుజుల శిష్యులకాలంనాటినుండే అభిప్రాయభేదాలు కలిగేయి. ఈ కారణంగా విశిష్టాద్వైతశ్రీవైష్ణవ–దర్శనం రెండు సంప్రదాయాలుగా విడిపోయింది. ఈ రెండు సంప్రదాయాల్లో దివ్యప్రబంధవ్యాఖ్యాతలచేత స్థాపించబడిన తెన్నాచార్యసంప్రదాయాన్ని అనుసరించి వ్రాయబడినది ఈ వ్యాఖ్యానం. గీతాభాష్యానికి తాత్పర్యచంద్రికని అనుసరించిన దేశికసంప్రదాయానికీ, తెన్నాచార్యసంప్రదాయానికీ ఉన్న ముఖ్యమైన అభిప్రాయభేదాలు ఈ రెండు అధ్యాయాలకూ అర్థాన్ని గ్రహించటంలో ప్రకటితమైనవి. ఈ సంప్రదాయార్థభేదాలు ఎనిమిదవ అధ్యాయం చివర వ్రాయబడినాయి. దీనితో మన గీతావ్యాఖ్యానాన్ని గ్రహించే రెండు సంప్రదాయార్థ–భేదాలను, అవి దేన్నిబట్టి పెరిగేయో స్పష్టంగా తెలిసికొనవచ్చును.

ఈ అధ్యాయాలలో చెప్పబడే ముఖ్యమైన ఒక అర్థం కైవల్యవిషయంలో సుమారు 300 సంవత్సరాలలో తెన్నాచార్యసంప్రదాయస్థులలోనే ఆందోళనకలిగి దివ్యప్రబంధాలను అనుసరించని పక్షాన్ని తమపక్షంగా తెన్నాచార్య సంప్రదాయవిద్వద్వరిష్ఠులు చాలామంది భావించనారంభించేరు. దీనివలన ఈ అధ్యాయాల శ్లోకభాష్యాలకు అర్థవ్యాఖ్యానాన్ని చెప్పటంలో మూడురకాల అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి. గీతాచార్యుడి కృపచేతను, భగవద్రామానుజుల అపారకరుణచేతను, దివ్యప్రబంధరహస్యవ్యాఖ్యానాలైన పూర్వాచార్యుల అసమానకృపచేతను వ్రాయబడిన కైవల్యసిద్ధాంజనం అనే గ్రంథంలో ఈ వివాదాలన్నీ తొలగించబడి, గీతాచార్యుడి, భగవద్రామానుజుల, దివ్యప్రబంధరహస్యవ్యాఖ్యాతల మనోగతాలు బయటికి తీసుకొని రాబడ్డాయి. ఈ కైవల్యసిద్ధాంజనాన్ని కటాక్షించినవారు శ్రీమాన్ ఉ.వే.ప్ర. ప్ర.భ.అణ్ణంగరాచార్యస్వామి, తిరునాంగూర్

న్యాయవేదాంతవిద్వాన్ శ్రీ.ఉ.వే.ప్ర. కారప్పంగాడు వరదాచార్యస్వామి మొదలైన ఎందరో మహనీయులు ఈ గ్రంథంలోనున్న నిష్కర్షలను ఏకముఖంగా ఆదరించటం గమనించదగును. వాగమృతవర్షి కారప్పంగాడు వరదాచార్యస్వామి క్రింది శ్లోకాలద్వారా తమ నిష్కర్షను తెలిపియున్నారు.

**శ్రీః**

**"జయతి రఘుపతేః వాక్యమేతద్ధి సత్యమ్"**

**1.** **విభీషణప్రపత్తౌ హి పక్షత్రయముదీరితమ్। సుగ్రీవహనుమత్పక్షౌ రామపక్షస్తథైవ చ ॥**

**2.** **సుగ్రీవాదివచః శ్రుత్వా హనుమాన్ ఉత్తరం జగౌ। తద్వచస్త్వధరీకృత్య రామ ఉత్తరమబ్రవీత్॥**

**3.** **తథా కైవల్యవిషయే త్వన్తః సౌదర్శినో ధ్రువః। ఇతి హృష్టాః గరీయాంసః భవేయురితి మే మతిః॥**
**(అన్తః- సిద్ధాన్తః ఇత్యర్థః। సౌదర్శనః- సుదర్శనస్థితః ఇత్యర్థః)**

**4.** **కైవల్యతత్త్వమధికృత్య వదన్తి సర్వే విద్వత్తమా నను తతోఽపృథికశ్చ పక్షః।**
**లబ్ధః సతాం ద్రవిడసంస్కృతశాస్త్రదృష్టః మధ్యస్థమత్సరిజనా ఇహ మా చ భూవన్॥**

**5.** **సుదర్శనస్థకైవల్యసిద్ధాఞ్జనముపేయుషా। వరదార్యేణ దాసేన స్వాభిప్రాయో నివేదితః॥**

(రఘుపతియొక్క సత్యమైన వాక్కే జయమునొందును)

[1. సుగ్రీవునిపక్షము, 2. హనుమపక్షము, 3. రామపక్షము అని విభీషణశరణాగతిని అంగీకరించు విషయములో మూడు పక్షములు చూపబడినవి. "శ్రీవిభీషణుడు దుష్టుడుగనుక అంగీకరించదగినవాడుకాడు" అని సుగ్రీవుడు మొదలైనవారు చెప్పినదానిని విని, "విభీషణుడు మంచివాడుగనుక అంగీకరింపదగినవాడే" అని హనుమ సమాధానము చెప్పెను. ఆ పక్షమును త్రోసివేసి, "విభీషణుడు దుష్టుడే అయినను, స్వీకరించదగిన వాడే" అను మూడవ పక్షమును శ్రీరాముడు కటాక్షించెను. ఆవిధముగనే, కైవల్యవిషయమునను సుదర్శనమందు ప్రచురితమైన నిర్ణయము అవిచాల్యమైనదని (సారాసారవివేకజ్ఞులు, ప్రమాణపరతంత్రులు అయిన మధ్యస్థులయిన) పెద్దలు సంతోషించి కటాక్షించువారని దాసుడి అభిప్రాయము. కైవల్యవిషయమును గురించి చాలకాలముగా పండితోత్తములు అందరును రెండువిధములైన పక్షములను చెప్పుచున్నారుగదా! ఆ రెండు పక్షముల కంటెను వేరైన ద్రావిడ, సంస్కృత శాస్త్రములలో కనబడు మూడవదైన దివ్యప్రబంధవ్యాఖ్యాతల పక్షము ఒక్కటియు (తాత్పర్యదీపిక, కైవల్యసిద్ధాంజనము మొదలైనవాటిలో) యున్నది. ఈ పక్షవిషయములో అందరును "ఇది సరియైనదా, కానిదా" అని సందేహించువానిగనో, ఈ పక్షమందు మాత్సర్యము గలవానిగనో కానివాడనై సుదర్శనమందున్న కైవల్యసిద్ధాంజనమును విమర్శించిన వరదాచార్యదాసునిచే (ఈ విధముగా) తన అభిప్రాయము తెలియజేయబడినది]

ఈ విధముగా శ్రీవైష్ణవసిద్ధాంతముయొక్క ముఖ్యమైన సిద్ధాంతవాక్యములను స్పష్టపరచునదిగా ఈశ్రీసూక్తులు అమరియుండుట పరమాత్ముని కృపయేయగును.

23-3-79

**శ్రీకృష్ణస్వామిదాసుడు.**

శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

(7వ అధ్యాయం)

**స్వయాథాత్మ్యం ప్రకృత్యాఽస్య తిరోధిః శరణాగతిః।**
**భక్తిభేదః ప్రబుద్ధస్య శ్రైష్ఠ్యం సప్తమ ఉచ్యతే॥** **11**

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥

**॥సప్తమాధ్యాయవిషయా॥**

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిప్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యర్ధ్వానసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేర్యోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

**॥శ్రీ గీతార్థసంగ్రహరక్షా॥**

11.తా॥చం॥ తత్ర **భాష్యమ్**- *సప్తమే తావదుపాస్యభూతపరమపురుష(స్వరూప)యాథాత్మ్యమ్, ప్రకృత్యా తత్తిరోధానమ్, తన్నివృత్తయే భగవత్ప్రపత్తిః, ఉపాసకవిధాభేదో జ్ఞానినశ్శ్రైష్ఠ్యం చోచ్యత ఇతి । తత్ర ప్రకృతిశబ్దేన, *మమ మాయా దురత్యయా(7.13), ఇతి మాయాశబ్దో వ్యాఖ్యాతః। గుణమయీతి విశేషణాత్ సైవ హి వివక్షితేతి

**యామునమునులు(ఆళవందార్) సాయించిన**

## గీతార్థసంగ్రహం

11.ప్రతిపదార్థం:-**సప్తమే** = ఏడవ అధ్యాయంలో **స్వయాథాత్మ్యం** = (ఉపాసించబడే) పరమపురుషుడైన తనను గురించినయథావస్థితదశ, **ప్రకృత్యా**= మూలప్రకృతిచేత, **అస్య తిరోధిః**= ఈ దశ (జీవుడికి)కప్పివేయ బడటమూ, **శరణాగతిః** = (ఆ మూతను తొలగించునట్టి) శరణాగతియు **భక్తభేదః** = ఉపాసకులలో (నాలుగు)రకములును **ప్రబుద్ధస్య శ్రైష్ఠ్యం** = (ఆ నలుగురిలో) జ్ఞానియొక్క శ్రేష్ఠతయు **ఉచ్యతే** = చెప్పబడుచున్నవి.

ఏడవ అధ్యాయంలో ఉపాస్యుడైన పరమపురుషుని స్వరూపయాథాత్మ్యం, ప్రకృతివలన అది జీవుడికి అందకుండ మూసివేయబడుతూండటం, ఆ ఆటంకాలని తొలగించటానికి భగవానుడిని జీవుడు ప్రపత్తిచెయ్యటం, ఉపాసకులలోని భేదములు, వారిలో జ్ఞానియొక్క శ్రేష్ఠత, చెప్పబడుతున్నాయి. ఇక్కడ ప్రకృతిశబ్దంచేత మాయాశబ్దం వ్యాఖ్యానించబడింది. గుణమయీ అనే విశేషణంచేత కూడా అదే వివక్షితమైనదని గమనీయం. శ్రుతులలో కూడా **అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః** అని ప్రస్తుతమైన మాయాశబ్దంచేత ఆవిధంగానే చెప్పబడింది. "**మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం** (శ్వే. 4. 9)లో కూడా ఇదే విధంగా వివరించబడింది. అందుచేత విచిత్రమైన సృష్టికి ఉపకరణవస్తువుగా ఉన్నందున ఇక్కడ ప్రకృతే మాయాశబ్దంచేత చెప్పబడింది. ఎనిమిదవ అధ్యాయారంభసంగతిలోకూడా ఈ శ్లోకార్థం "ఏడవ అధ్యాయంలో వాసుదేవుడైన పరబ్రహ్మయొక్క ఉపాస్యత్వం, సమస్తచేతనాచేతనవస్తువులన్నింటికీ ఆయనయొక్క శేషిత్వం, కారణత్వం, వాటన్నింటికీ పరమాత్మయే ఆధారమనీ, అన్నింటినీ శరీరముగ కలిగి యుండటంచేత అన్నింటినీ

గమ్యతే। శ్రుతావపి, ✱అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః ఇతి ప్రస్తుతయోర్మాయా తద్వతోః ✱మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్(శ్వే.4.9) ఇతి స్వయమేవ వివరణాచ్చ। అతో విచిత్రసృష్ట్యుపకరణవస్తుత్వాత్ ప్రకృతావిహమాయాశబ్దప్రయోగ ఇతి భావః। అష్టమారమ్భసఙ్గతౌ చైతచ్ఛ్లోకార్థః స్పష్టమభిహితః- ✱సప్తమే పరస్య బ్రహ్మణో వాసుదేవస్యోపాస్యత్వమ్, నిఖిలచేతనాచేతనవస్తుశేషిత్వం, కారణత్వం, ఆధారత్వం, సర్వశరీరతయా సర్వప్రకారత్వేన సర్వశబ్దవాచ్యత్వం, సర్వనియన్తృత్వం, సర్వైశ్చ కల్యాణగుణగణైస్తస్యైవ పరతరత్వం, సత్త్వరజస్తమోమయైర్దేహేన్ద్రియత్వేన భోగ్యత్వేన చావస్థితైర్భావైరనాదికాలప్రవృత్తదుష్కృతప్రవాహహేతుకైస్తస్య తిరోధానమ్, అత్యుత్కృష్టసుకృతహేతుకభగవత్ప్రపత్త్యా చ తన్నివర్తనమ్, సుకృతతారతమ్యేన చ ప్రతిపత్తివైశేష్యాదైశ్వర్యాక్షరయాథాత్మ్యభగవత్ప్రాప్త్యపేక్షయా చోపాసకభేదం, భగవన్తం ప్రేప్సోర్నిత్యయుక్తతయా ఏకభక్తితయా చ అత్యర్థపరమపురుషప్రియత్వేన చ శ్రైష్ఠ్యం దుర్లభత్వం చ ప్రతిపాద్య ఏషాం త్రయాణాం జ్ఞాతవ్యోపాదేయభేదాంశ్చ ప్రాస్తౌషీదితి ॥ 11 ॥

---

తనకి ప్రకారములుగా గలవాడు గనుక అన్ని శబ్దాలూకూడా ఆ పరమాత్మనే చెప్పుతున్నవనీ, అన్నింటికీ నియామకుడనీ, అన్నింటికంటే ఆయనకున్న కల్యాణగుణగణములచేత వాటన్నింటికంటే గొప్పవాడనీ, చెప్పబడింది. అదేవిధంగా, ఈ ఏడవ అధ్యాయంలో పరమాత్మకు సత్త్వరజస్తమోగుణమయమైన దేహేంద్రియములరూపంలో ఆ ప్రకృతి భోగ్యమైనదని, అనాదిగా దుష్కార్యములను చేస్తూన్నందువలన జీవుడు ఆ పరమాత్మని పొందటానికి ప్రకృతి నిరోధంగా ఉండటాన్నీ, అత్యుత్కృష్టములైన సుకృతములకారణంగా భగవానుడిని ప్రపత్తిచేసి, అందువలన ఆ ఆటంకాన్ని తొలగించు కొనటం, సుకృతములలోనున్న తారతమ్యంచేతను, భగవానుడిమీదనున్న ప్రతిపత్తివిశేషంచేతను, ఐశ్వర్యాదులను గాని భగవత్ప్రాప్తినిగాని అపేక్షిస్తూన్న ఉపాసకుల భేదము, భగవానుడిని పొందవలెననే ఏకభక్తిచేతనే ఆ జ్ఞాని పరమాత్మకు అత్యంతము ప్రియమైనవాడు అవుతాడనిన్నీ అటువంటి శ్రేష్ఠత దుర్లభమైనదనీ, ప్రతిపాదించి, ఈ మూడింటియొక్క, జ్ఞాతవ్యత్వం(తెలిసికొనదగినదిగా ఉండటం), ఉపాదేయత్వం(పొందబడవలసినదాని లక్షణం) అనే వాటిలో ఉన్న భేదములు స్పష్టంగా చెప్పబడినాయి. 11.

శ్రీః
శ్రీమతే రామానుజాయ నమః

# అథ సప్తమోఽధ్యాయః

**భా॥ ప్రథమేనాధ్యాయషట్కేన పరమప్రాప్యభూతస్య పరస్య బ్రహ్మణో నిరవద్యస్య నిఖిలజగదేక-కారణస్య సర్వజ్ఞస్య సర్వభూతస్య సత్యసంకల్పస్య మహావిభూతేః శ్రీమతో నారాయణస్య ప్రాప్త్యుపాయ-భూతం తదుపాసనం వక్తుం తదఙ్గభూతమాత్మజ్ఞానపూర్వకకర్మానుష్ఠానసాధ్యం ప్రాప్తుః ప్రత్యగాత్మనో యాథాత్మ్యదర్శనముక్తమ్। ఇదానీం మధ్యమేన షట్కేన పరబ్రహ్మభూతపరమపురుషస్వరూపం**

---

శ్రీభగవద్రామానుజమునిభిరనుగృహీతస్య శ్రీభగవద్గీతాభాష్యస్య వ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతంత్రస్వతంత్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా తాత్పర్యచన్ద్రికా

## అథ సప్తమోఽధ్యాయః

1.తా॥చం॥ షట్కసఙ్గతిమాహ-**ప్రథమేనే**తి। **పరమే**త్యాదినా **వక్తు**మిత్యన్తేన ద్వితీయషట్కార్థ ఉక్తః। తతఃపరం ప్రథమషట్కార్థః। ప్రథమేనాధ్యాయషట్కేనోక్తమిత్యన్వయః। *మాముపేత్య(8.16) ఇత్యాదీనామర్థం దర్శయతి-**పరమ-ప్రాప్యభూతస్యే**తి। తేన పరిశుద్ధజీవమాత్రవ్యావర్తనమ్। పరమప్రాప్యత్వే హేతుః పరబ్రహ్మత్వాదికమ్। *పరం బ్రహ్మ పరం ధామ(10.12) ఇత్యాదికం వక్ష్యతి। పురుషోత్తమత్వప్రకరణాదీనామర్థో నిరవద్యత్వమ్। ఏతేనాచిద్గతా వికారాః చిద్గతాః క్లేశాదయశ్చ పరిహృతాః। *అహం సర్వస్య ప్రభవః(10.8)ఇత్యాదేరర్థమాహ-**నిఖిలే**తి। చిదచిదాత్మకం సర్వం జగత్ప్రతి నిమిత్తోపాదానభూతస్యేత్యర్థః। ఏవం పరమప్రాప్యస్యైవ కారణత్వప్రతిపాదనాంవ్యోమాతీతమతం నిరస్తమ్। నిమిత్తోపాదానత్వోపయుక్తం *మత్తః పరతరమ్(7) ఇత్యాద్యభిప్రేతం సర్వజ్ఞత్వాదికమ్। **సర్వభూతస్య**-సర్వాన్తర్యామితయా సర్వశరీరకస్యేత్యర్థః। *సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః(11.40) ఇతి హి వక్ష్యతి। *భూమిరాపః(4) ఇత్యాదినా విభూత్యధ్యాయాదినా చ వక్ష్యమాణం మహావిభూతిత్వం నారాయణశబ్దనిర్వచనమపి **పరమప్రాప్యభూతస్య ...మహావిభూతే**రిత్యాదినా సూచితమ్।

---

## శ్రీమాన్ కృష్ణస్వామిఅయ్యంగార్ తమిళములో రచించగా, దానికి శ్రీభాష్యం శ్రీనివాస రామానుజదాసునిచే తెనిగించబడిన గీతార్థవివరణము- ఏడవ అధ్యాయము

### *మొదటి షట్కానికీ రెండవ షట్కానికీ సంగతి, ఈ అధ్యాయార్థసంగ్రహమును.*

**"జ్ఞానకర్మాత్మికే నిష్ఠే యోగలక్ష్యే సుసంస్కృతే। ఆత్మానుభూతిసిద్ధ్యర్థే పూర్వషట్కేన చోదితే॥"** [(శేషత్వజ్ఞానం, ఇతరవిషయాల్లో సంగంలేకపోవటం, మొదలైనబుద్ధివిశేషాలచేత) బాగా (శ్రేష్ఠములుగా సంస్కరించబడిన జ్ఞాన,కర్మ యోగాలు, (ఆత్మసాక్షాత్కారమనే)యోగాన్ని పొందటానికిన్నీ, (ఆ తరువాత)ఆత్మానుభవాన్ని పొందటానికిన్నీ (గీతలో) మొదటి ఆరు అధ్యాయాలచేతనూ విధించబడినవి.] **"మధ్యమే భగవత్తత్త్వయాథాత్మ్యావాప్తిసిద్ధయే। జ్ఞానకర్మాభినిర్వర్త్యో భక్తియోగః ప్రకీర్తితః॥"** [మధ్యనున్న ఆరు అధ్యాయాల్లో భగవానుడైన పరతత్త్వంతాలూకు యథావస్థితమైన దశయొక్క అనుభవం కలగటానికి జ్ఞానంతోకూడిన కర్మయోగంచేత కలిగే భక్తియోగం చెప్పబడుతున్నది] అని గీతార్థసంగ్రహంలో 2వ, 3వశ్లోకాల్లో ప్రసాదించినట్లు **"మాముపేత్య"**(8.16) అని చెప్పినట్లుగా, పరమప్రాప్యమూ, **"పరంబ్రహ్మ పరంధామ"**(10.12), అని చెప్పినప్రకారం పరబ్రహ్మమై, పురుషోత్తమవిద్యప్రకారం దోషరహితమైనవాడున్నూ, **"అహంసర్వస్య ప్రభవః"**(10.8) అని చెప్పినట్లు అన్నిలోకాలకూ ఏకైకకారణమై, **"మత్తః పరతరం నాస్తి"**(7.7) అని అన్నింటినీ తెలిసినవాడై, **"సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః"**(11.40) అని చెప్పినట్లు (అంతటా వ్యాపించియుండటంచేత)సమస్తమైనవాడై, సత్యసంకల్పుడై, **"భూమిరాపః"**(7.4)అని చెప్పబడే ఉభయవిభూతిమహాసంపదను గలవాడై, శ్రియఃపతియైన నారాయణుడిని పొందటానికి తత్క్రతున్యాయసిద్ధమైన ప్రత్యక్షోపాయమైన (ఆయనను గురించినదైన) ఉపాసనను మధ్యమషట్కంలో

**తదుపాసనం చ భక్తిశబ్దవాచ్యముచ్యతే। తథేతదుత్తరత్ర *యతఃప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥(18.46) ఇత్యారభ్య *విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయకల్పతే। బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాఙ్క్షతి। సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్॥ (54) ఇతి సంక్షిప్య వక్ష్యతే। ఉపాసనం తు భక్తిరూపాపన్నమేవ**

ఏతదుక్తం భవతి-

"పరత్వాన్నిరవద్యత్వాత్పిత్రత్వాద్ధితవేదనాత్ । అన్తరాత్మతయా దోషప్రతిక్షేపక్షమత్వతః॥

భోగలీలార్థనిస్సీమవిభూతిద్వయయోగతః శ్రీమత్త్వాదప్యుపాస్యోఽయం ప్రాప్యో నారాయణః పరః॥ ఇతి॥

**ప్రాప్యోపాయభూతం తదుపాసన**మితి। పరమాత్మోపాసనమేవ తత్క్రతున్యాయాత్త్రాప్యుపాయః; జీవజ్ఞానం కర్మానుష్ఠానం చ తన్నివర్తకత్వేన పరమ్పరయోపాయ ఇతి భావః। అఙ్గప్రాప్యోర్వచనానన్తరమఙ్గిప్రాప్యయోః ప్రతిపాదనమితి సఙ్గత్యభిప్రాయేణాహ- **ఇదానీ**మితి। పూర్వోక్తాత్పరిశుద్ధాత్మనో వ్యావృత్తిం వక్ష్యమాణవైభవసంగ్రహం చాభిప్రేత్యాహ- **పరబ్రహ్మభూతపరమపురుషస్వరూప**మితి। ఏతేన తత్త్వపరేషు సామాన్యబ్రహ్మశబ్దస్య విశేషే స్థితిర్దర్శితా। అథ (అనుష్ఠేయ)మోక్షోపాయపరేషు వేదాన్తవాక్యేషు వేదనోపాసనాదిశబ్దానాం విశేషపర్యవసానమాహ-**తదుపాసనం చ భక్తిశబ్ద వాచ్య**మితి। ఏవం వాక్యద్వయేన షట్కద్వయసంగ్రహశ్లోకావప్యర్థా వ్యాఖ్యాతౌ। తథా హి-*జ్ఞానకర్మాత్మికే నిష్ఠే యోగలక్ష్యే

వివరించటానికి ఉపకరించేదిగా, మొదటి షట్కంలో- ఆ ఉపాసనకి అంగమై, ఆత్మజ్ఞానంతోకూడిన కర్మయోగానుష్ఠానంచేత సాధించబడే (ప్రాప్తమైన జీవాత్మను యథావస్థితంగా సాక్షాత్కరింపజేసుకొనటమనే) ఆత్మసాక్షాత్కారమనే పరంపరోపాయం చెప్పబడింది. ఇక మధ్యమషట్కంచేత పరబ్రహ్మమైన పరమపురుషుడి స్వరూపం, ఆయనను పొందటానికి ప్రత్యక్షోపాయమైన భక్తి అనబడే పరమపురుషోపాసనమూ చెప్పబడుతున్నది. అంగము, ప్రాప్తము అనే రెండును మధ్యమషట్కంలో చెప్పబడుతున్నవి అన్నమాట, మోక్షోపాయమైన ఈ భక్తియే చివరిషట్కంలోనూ "**యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥**"(18.46) (ఏ పరమపురుషుడినుండి సమస్తపదార్థములును పుట్టి, జీవించి, లయిస్తున్నవో, ఎవనిచేత ఇవన్నీ వ్యాపించబడి యున్నవో, అతడిని తన కర్మానుష్ఠానముచేత ఆరాధించి అతడి కృపచేత అతడిని పొందటం అనే సిద్ధిని మానవుడు పొందుతున్నాడు) అని ఆరంభించి,

**విముచ్య నిర్మమః శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే। బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి॥**
**సమస్సర్వేషు భూతేషు మద్భక్తం లభతే పరామ్॥**" (18-53,54)

[అహంకారం మొదలైనవాటిని వదలి, తనవి కానివాటిని తనవనే అభిమానం వదలినవాడై, ఆత్మానుభవాన్నే సుఖంగాభావించినవాడై ఆత్మని అనుభవిస్తున్నాడు. స్వరూపావిర్భావం పొందినవాడై, క్లేశకర్మాదులచేత కలతచెందనివాడై, ఏపదార్థాన్ని చూసినా, కష్టపడటంలేదు, దేనినీ కోరటంలేదు, అన్నింటిమీదా ఒకేవిధంగా ఆదరం లేనివాడై, నాయందే గొప్పదైన భక్తిని పొందుతున్నాడు) అన్నంతవరకూ సంగ్రహంగా చెప్పబడుతున్నది.

## వేదాన్తసిద్ధమైన మోక్షోపాయం భక్తియే.

ఇక్కడ ఈక్రిందివిధంగా పూర్వపక్షం వస్తున్నది- "**తమేవ విదిత్వా అతిమృత్యుమేతి**" (శ్వేత.3-8) (అంటే- అతడిని తెలిసికొంటేనే సంసారాన్ని దాటవచ్చును) ఇత్యాదివాక్యాల్లో జ్ఞానంచేతనే మోక్షాన్ని పొందవచ్చును అని వస్తున్నది. "**ఉపాసీత**"(బృ.3-4-15) అనే వేదవాక్యంలో చెప్పబడినందున ఉపాసనరూపమైన జ్ఞానంచేత మోక్షం లభిస్తుంది అని కావాలంటే చెప్పవచ్చును. "భక్తిచేత మోక్షం లభిస్తుంది" అని ఏ వేదవాక్యంలోనూ చెప్పబడలేదు. శ్రుతిలో కర్మజ్ఞానాలు రెండింటితో మోక్షాన్ని పొందవచ్చును అని చెప్పియుండటం త్రోసివేయలేం. అంతేకాదు, అథర్వశిఖ, కౌషీతకీప్రతర్దనవిద్య మొదలైనవాటిలో రుద్రుడు, ఇంద్రుడు మొదలైనవారిని ఉపాసించినా మోక్షం సిద్ధిస్తుంది అని చెప్పబడినందువలన పరమపురుషుడైన నారాయణుడిని ఉపాసిస్తేనే మోక్షం లభిస్తుంది అని చెప్పలేము.

**పరప్రాప్త్యుపాయభూతమితి వేదాన్తవాక్యసిద్ధమ్। *తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి(శ్వే.3.8), *తమేవం విద్వానమృత ఇహ భవతి"(పు.సూ) ఇత్యాదినాఽభిహితం వేదనమ్, *ఆత్మా వా అరే ద్రష్టవ్యో.... నిదిధ్యాసితవ్యః (బృ.6.5.6) ఆత్మానమేవ లోకముపాసీత(3.4.15), "సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః,**

సుసంస్కృతే। ఆత్మానుభూతిసిద్ధ్యర్థే పూర్వషట్కేన చోదితే। మధ్యమే భగవత్తత్త్వయాథాత్మ్యావాప్తిసిద్ధయే। జ్ఞానకర్మాభినిర్వర్త్యో భక్తియోగః ప్రకీర్తితః॥(సం.2,3)ఇతి। **ఆత్మజ్ఞానపూర్వకే**త్యనేన సుసంస్కృతశబ్దో వ్యాఖ్యాతః; బుద్ధివిశేషసంస్కృతత్వం హి ప్రాగేవోపపాదితమ్। *యోగలక్ష్యే *ఆత్మానుభూతిసిద్ధ్యర్థే ఇత్యత్ర యోగో విషయాన్తరేభ్యశ్చిత్తవృత్తి నిరోధః; తజ్జన్యసాక్షాత్కారస్త్విహాత్మానుభూతిశబ్దేనోచ్యత ఇత్యపౌనరుక్త్యమిత్యభిప్రాయేణ **యాథాత్మ్యదర్శన**మిత్యుక్తమ్। తత్త్వయాథాత్మ్యశబ్దవివరణం **పరబ్రహ్మభూతే**త్యాది। తత్త్వశబ్దోఽత్ర స్వరూపపరః। యాథాత్మ్యం-యథావస్థితః ప్రకారః। భక్తేః కర్మానుష్ఠానసాధ్యాత్మదర్శనహేతుకత్వమ్ అష్టాదశే వక్ష్యత ఇత్యాహ-**తదేత**దితి। నను *తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి(శ్వే.3.8) ఇత్యాదిబలాద్వేదనమాత్రేణ మోక్షః ప్రతీయతే; అస్తు వా *ఉపాసీత ఇతి బలాదుపాసనరూపేణ వేదనేన మోక్షః; తథాపి న భక్త్యా మోక్ష ఇతి క్వచిదపి శ్రుతమ్। కర్మసముచ్చయశ్చ శ్రుతిసిద్ధో దుస్త్యజః। పరమపురుషవిషయస్యైవోపాసనస్య మోక్షసాధనత్వమిత్యపి దుర్వచమ్; రుద్రేన్ద్రాద్యుపాసనస్యాపి మోక్షసాధనత్వేనాథర్వ శిరః- ప్రతర్దనవిద్యాదిషు శ్రుతేరిత్యాద్యాశఙ్క్యాహ- **ఉపాసనం త్వి**తి। ఉపాసనమేవ, న తు జ్ఞానమాత్రమిత్యేకా ప్రతిజ్ఞా; తత్రాపి భక్తిరూపాపన్నమేవ, నోపాసనమాత్రమితి ద్వితీయా; ఏవంవిధముపాసనమేవ, న తు కర్మసముచ్చితమితి తృతీయా; తచ్చ పరవిషయమేవేతి చతుర్థీ। ఏషా తు తత్క్రతున్యాయాత్సూచితా। **పరప్రాప్త్యుపాయభూత**మితి **వేదాన్తవాక్యసిద్ధ**మితి। ఏతచ్చతుష్టయమపి, వేదాన్తవాక్యైరేవ సిద్ధం, న తు కల్ప్యం, నాప్యుపబృంహణసాపేక్షమితి భావః। తత్ర ప్రథమాం ప్రతిజ్ఞాం సమర్థయతే-

ఈ విధంగా వచ్చినపూర్వపక్షానికి పరిహారం చెప్పే సిద్ధాంతం- (1) మోక్షోపాయం ఉపాసనమే. కేవలం జ్ఞానం కాదు. (2) అందులోకూడా కేవలం ఉపాసనం కాదు, భక్తిరూపమైన ఉపాసనమే మోక్షోపాయం. (3) ఇటువంటి ఉపాసనమే మోక్షోపాయంగాని, కర్మ, ఉపాసనం రెండూ కలిసి ప్రత్యక్షమైన మోక్షోపాయమనటం సరికాదు. (4) ఆ ఉపాసనంకూడా పరమపురుషవిషయమేతప్ప, రుద్రుడు, ఇంద్రుడూ మొదలైన దేవతల విషయమైనది కాదు. ఈ విషయాలన్నీ వేదవాక్యాలచేతనే సిద్ధిస్తున్నవి. ఎలాగంటే, (1) ఒకే విషయాన్ని పలు వాక్యాలలో చెప్పేటప్పుడు సామాన్యశబ్దాలని విశేషశబ్దాల్లో పర్యవసింపచేయటం (తేలిన అర్థంగా నిర్ణయించటం) న్యాయమౌతుంది. అలా చూసినప్పుడు, మోక్షోపాయమనే ఒకే విషయాన్ని చెప్పేవాక్యాల్లో ఆ మోక్షోపాయాన్నిఎన్నో శబ్దాలతో చెప్పటం చూస్తున్నాం. అంటే - **తమేవ విదిత్వా అతిమృత్యుమేతి**"(శ్వే.3-8) (పరమపురుషుడిని తెలిస్తేనే సంసారాన్ని దాటడం) "**తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి**" (పు.సూ)(ఆ పరమపురుషుడిని ఈ విధంగా తెలిసికొనినవాడే ముక్తుడౌతాడు) అనే వాక్యాల్లో వేదనం అనబడే జ్ఞానం మోక్షోపాయంగా చెప్పబడుతున్నది. "**ఆత్మానమేవ లోకముపాసీత**"(బృ.3-4-15)అనే వాక్యం జ్ఞానం అనబడే ఆ మోక్షోపాయాన్ని ఉపాసనమని చూపుతున్నది. ఇట్లు, మొదటివాక్యంలో చూపబడిన జ్ఞానం ఉపాసనరూపమైన జ్ఞానం అని ఈ రెండవ వాక్యంనుండి స్పష్టమౌతున్నది. "**సత్వశుద్ధౌ ధ్రువా స్మృతిః, స్మృతిలంభే సర్వగ్రన్థీనాం విప్రమోక్షః**" (ఛాం.7-26-2) (మనసు శుద్ధిని పొందితే స్థిరమైన స్మృతి(తలంపు) కలుగుతుంది. ఆ తలంపు కలిగినవెంటనే సాంసారికమైన సమస్తమైన చిక్కుముడులును విడిపోతాయి) అనే వాక్యం స్థిరమైన స్మృతిని మోక్షోపాయంగా చెప్తున్నది. వెనక చెప్పబడిన ఉపాసనం స్థిరమైన స్మృతిగా ఉండాలి అని దీనినుండి స్పష్టమౌతుంది. "**భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యన్తే సర్వసంశయాః। క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే**" (ముండ2-2-8) (ఆ పరమాత్మయొక్క దృష్టిపడినప్పుడు హృదయంలోనున్న అన్ని చిక్కుముడులును విడిపోతాయి. అన్ని సందేహాలూ దూరమైపోతాయి, అన్ని కర్మలూ నశిస్తాయి) అనే వాక్యం ఈ స్థిరమైన స్మృతి అనే ఉపాసనం ప్రత్యక్షంగా దర్శించినట్లు ఉండవలెను అని చూపుతున్నది. ఈ అర్థాన్నే "**ఆత్మా వా అరే ద్రష్టవ్యో శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః**"( బృ.6-5-6) (వినదగినదీ, మననం చేయదగినదీ అయిన ఆత్మ ప్రత్యక్షంగా దర్శించినట్లు ధ్యానం చేయదగినది) అన్నప్పుడు ఒకే వేదవాక్యం చూపిస్తున్నది. "**శ్రోతవ్యః మన్తవ్యః**" అనబడే శ్రవణమూ, మననమూ విధిలేకనే రాగప్రాప్తమై

**స్మృతిలమ్భే సర్వగ్రంథీనాంవిప్రమోక్షః (ఛా. 7. 26. 2), "భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః। క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ పరావరే॥ (ము. 2. 2. 8) ఇత్యాదిభిరైకార్థ్యాత్స్మృతిసన్తాన రూపం దర్శనసమానాకారం ధ్యానోపాసనశబ్దవాచ్యమిత్యవగమ్యతే। పునశ్చ "నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం**

**తమేవే**త్యాదినా **అవగమ్యత** ఇత్యన్తేన। *శ్రోతవ్యో మన్తవ్యః (బృ.6.5.6) ఇత్యేతయోస్తు రాగప్రాప్తశ్రవణమననానువాద-రూపత్వాత్తత్పరిత్యాగేన *ద్రష్టవ్యో నిదిధ్యాసితవ్యః ఇతి విధ్యంశ ఉపాత్తః। ధ్యానోపాసనశబ్దయోరత్రైకార్థ్యం దర్శయితు-ముభయవిశిష్టవాక్యోపాదానమ్। ద్రష్టవ్యో....నిదిధ్యాసితవ్యః ఇత్యనయోర్భిన్నార్థత్వప్రసిద్ధేరేకవాక్యస్థయోరేకార్థత్వే పౌనరుక్త్యాదిదోషాచ్చ దర్శనం ధ్యానం చ పృథగేవ విహితమితి శఙ్కాయాం తయోరపి సామాన్యవిశేషరూపతయైక్యమేవేతి దర్శయితుం స్మృతిమాత్రం దర్శనమాత్రం చ పృథక్సర్వగ్రన్థిమోక్షహేతుతయా వదతోరత ఏవైకార్థవిషయయోర్వాక్యయో-రుపాదానమ్। ఏతదుక్తం భవతి-సమానప్రకరణపఠితవిశేషే సామాన్యశబ్దానాం పర్యవసానం న్యాయసిద్ధమ్; అతోఽత్ర వేదనాదిసామాన్యశబ్దానాం ధ్యానోపాసనాదిశబ్దవాచ్యే విశేషే పర్యవసానమభ్యుపేతమ్; ధ్యానం చ తైలధారావదవిచ్ఛిన్నస్మృతి సన్తతిరూపమితి ధ్రువా స్మృతిః (ఛా.7.16.2)ఇత్యాదిసిద్ధమ్; సా చ ధ్రువా స్మృతిస్సర్వగ్రన్థివిప్రమోక్షహేతుతయా విహితా; దర్శనం చ తద్ధేతుతయా విహితమ్; న చేదముపాయద్వయం, గురులఘుతారతమ్యాత్ఫలస్య చావిశిష్టత్వాల్లఘౌ సతి నియమేన గురోరపరిగ్రహేణానుపాయత్వప్రసఙ్గాత్; నచ ద్వారద్వారిభావః, ఏకస్మిన్వాక్యే విశిష్టైకవిధిసంభవే పృథగ్విధేః పరిగ్రహాయోగాత్; న చ దర్శనే స్మృతిశబ్దేనోపచారే కశ్చిద్గుణః; అతో ధ్రువాస్మృతిరేవ దర్శనశబ్దేనవిశేషితా; స్మృతేశ్చ దర్శనరూపత్వం నామ విశదతమతయా దర్శనసమానాకారత్వమేవ। భవతి చ స్మృతేర్భావనాప్రకర్షాద్దర్శనసమానాకారతా భీరుకాముకాదిషు। యథా *వృక్షే వృక్షే చ పశ్యామి చీరకృష్ణాజినామ్బరమ్। గృహీతధనుషం రామం పాశహస్తమివాన్తకమ్॥ (రా.ఆ.39.14)ఇత్యాది। తథా లీనేవ ప్రతిబిమ్బితేవ(మాలతీ.5) ఇత్యాది। ఏవం చ స్మృతిదర్శనశబ్దయోరైకార్థ్యేసిద్ధే *ద్రష్టవ్యో నిదిధ్యాసితవ్యః ఇత్యనయోరేకవాక్యస్థయోరపి సామాన్యవిశేషరూపేణైకార్థ్యమేవేతి। అథ ద్వితీయాం ప్రతిజ్ఞాముపపాద-యితుమాహ **పునశ్చే**తి। ఏతదుక్తం భవతి -*నాయమాత్మా ఇత్యాదినా కేవలశ్రవణమనననిదిధ్యాసననిషేధః, అత్యన్తనిషేధే

కలుగగలవి గనుక అనువాదమౌతాయి. "ద్రష్టవ్యః నిదిధ్యాసితవ్యః" అని ఒకేవాక్యంలో విధించబడియుండటంవలన ధ్యానమనేది నేరుగాదర్శించినట్లుగా ఉండవలెను అని విధించబడుతున్నది. ఇట్లా పలువిధాలైన వేదాంత వాక్యములలో విధించబడే మోక్షోపాయమనే జ్ఞానం, ప్రత్యక్షంగా దర్శించటంవంటి ఉపాసనం అనే ధ్యానరూపమై ఉండాలి అని సిద్ధించింది. "నిదిధ్యాసితవ్యః", "ద్రష్టవ్యః" అనే రెండింటిలో దర్శనరూపమైన ధ్యానమని దర్శనాన్ని ధ్యానంలో పర్యవసానం చెయ్యకుండా ధ్యానరూపమైన దర్శనం అని ధ్యానాన్ని దర్శనరూపంలో పర్యసించితే ఏమి? అంటే, గొప్పవాడైన రాజుని, తక్కువవాడైన పనివాడుగా చెప్పటంలో అర్థంలేదు. అనర్థమూ ఉన్నది. తక్కువవాడైన పనివాడిని గొప్పవాడైన రాజుగా చెప్పటంలో ప్రయోజనం ఉన్నది. అదేవిధంగా అల్పమైన ధ్యానాన్ని గొప్పదైన దర్శనంగా చెప్పటమే ఉచితం. రెండవది ఉచితంకాదు. ధ్యానమనేది భావనాప్రకర్షం అనబడే స్మరణం పక్వమవటంచేత ప్రత్యక్షంగా దర్శించటంవలె ఉండటాన్ని "వృక్షే వృక్షే పశ్యామి చీరకృష్ణాజినాంబరం। గృహీత ధనుషం రామం పాశహస్తమివాన్తకమ్॥"(రా. ఆ. 39. 14) (నూలువస్త్రమును జింకతోలును ధరించి వింటిని ధరించిన రాముడిని ప్రతి వృక్షంలోనూ చూస్తున్నాను) అని మారీచుడు చెప్పినట్లుగా ప్రతిచోటా భయపడుతున్న వారిలోకూడా "లీనేవ ప్రతిబింబితేవ"(మాలతీమాధవం 5) మొదలైన వాటిలో కాముకులవిషయంలోనూ చూస్తున్నాం. ఇట్లు ఈ వాక్యాలన్నీ ప్రత్యక్షంగా దర్శించటం వంటి ఉపాసనమనబడే ధ్యానాన్ని మోక్షోపాయంగా చెప్పుతున్నాయని స్పష్టమైంది.

2. ఇక, ఈ ఉపాసనం కేవలధ్యానం కాదు. భక్తిరూపమైనదే అని నిరూపించబడుతున్నది. ఎలా అంటే, "నాయమాత్మా ప్రవచనేన లబ్ధః న మేధయా న బహునా శ్రుతేన। యమేవైషవృణుతే, తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥"(కఠ. 2-23) (ఈ పరమాత్మ ప్రీతిలేని మననంచేతనో, దాని కార్యమైన ప్రవచనంచేతనో ధ్యానంచేతనో పలువిధములైన శ్రవణంచేతనో పొందబడగలవాడు కాడు. ఎవనిని ఈ పరమాత్మ వరిస్తున్నాడో,

**స్వామ్॥ (కఠ. 2. 23) ఇతి విశేషణాత్ పరేణాత్మనా వరణీయతాహేతుభూతం స్మర్యమాణ విషయస్యార్థప్రియత్వేన స్వయమప్యర్థప్రియరూపం స్మృతిసన్తానమేవోపాసనశబ్దవాచ్యమితి హి నిశ్చీయతే। తదేవ హి భక్తిరిత్యుచ్యతే, "స్నేహపూర్వమనుస్మానం భక్తిరిత్యభిధీయతే" ఇత్యాదివచనాత్। అతః తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యఃపన్థా అయనాయ విద్యతే (పు.సూ), నాహం వేదైర్న తపసా న**

---

త్వనేకప్రమాణవిరోధాత్। *యమేవైషః ఇత్యాదినా(పి) వరణీయత్వహేతుభూతస్వక్రియాసాధ్యో గుణవిశేషో విధీయతే, ఈశ్వరస్యాఛన్దమాత్రాభిధానే వైషమ్యనైర్ఘృణ్యాదిదోషప్రసఙ్గాచ్ఛాస్త్రానర్థక్యాచ్చ। తథా సిద్ధగుణాభిధానేఽపి శాస్త్రానర్థక్యమేవ, విధేయాన్తరాభావాత్। స చ వరణీయతాహేతుస్సాధ్యో గుణో భక్తిరేవ। ప్రియతమ ఏవ హి వరణీయో భవతి। పరమాత్మవిషయప్రీతిమానేవ పరమాత్మనా వరణీయః, ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం స చ మమ ప్రియః(18) ఇతి స్వవచనాదిభిస్తథాఽవగతే ఇతి। తస్యాశ్చ ప్రీతేః స్వయమపి స్వాదుతమత్వముపాయాన్తరేష్వదృష్టపూర్వం దర్శయతి- **స్మర్యమాణే**త్యాదినా। యా ప్రీతిరవివేకానాం ఇత్యారభ్య తేషుతేష్వచ్యుతా భక్తిరచ్యుతాస్తు సదా త్వయి (వి.పు.1.20.18), క్వనాకపృష్టగమనం పునరావృత్తిలక్షణమ్। క్వ జపో వాసుదేవేతి ముక్తిబీజమనుత్తమమ్ (వి.పు.2.6.34) ఇత్యాదిభిర్భగవద్భక్తే- స్స్వాదుతమత్వం సిద్ధమ్। స్మృతిస్సన్తన్యతే యత్రేతి వా, స్మృతేః సన్తానో యత్రేతి వా స్మృతిసన్తానశబ్దేన ప్రకృతం వేదనం విశేష్యతే ఇతి నపుంసకత్వోపపత్తిః। పుల్లిఙ్గతయా వా పఠితవ్యమ్। అస్త్వేవం, తథాఽపి భక్తేర్మోక్షోపాయత్వం

---

వానిచేతనే ఇతడు పొందబడేవాడు. ఆ జీవుడికి ఈ పరమాత్మ తనస్వరూపాన్ని ప్రకాశింపజేస్తాడు) అనే వేదవాక్యం- ధ్యానం ప్రీతిలేనిదైతే, ప్రయోజనం లేనిదే. స్నేహపూర్వమైనధ్యానమైన భక్తిగా ఉంటేనే పరమాత్మని పొందిస్తుంది అని చూపుతున్నది. "శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" అని విధించబడిన శ్రవణమననపూర్వకమైన ధ్యానాన్ని ఇక్కడ అసలే నిషేధించటం వ్యతిరేకిస్తుంది గనుక, ప్రీతిలేని శ్రవణ,మనన,ధ్యానాలు ఇక్కడ పరమాత్మ- ప్రాప్తిలో ప్రయోజనశూన్యాలు అని నిషేధించబడినట్లు గ్రహించవలెను. ఈ మంత్రంలో "యమేవైష..." అని ఆరంభించి పరమాత్మయే జీవుడిని వరిస్తున్నాడు అని చెప్పబడినప్పటికీ, అందులో పరమాత్మచేత వరింపబడదగిన ఒక గుణవిశేషాన్ని గలవాడుగా ఉంటేనే ఈ జీవుడు పరమాత్మచేత వరింపబడుతున్నాడనిన్నీ, వరింపబడదగి యుండటానికి అంగమైన గుణవిశేషమైన భక్తియే ఇక్కడ విధించబడుతున్నది అనిన్నీ తెలుస్తున్నది. బాగా ఇష్టమైనవాడుగదా ఎంచుకోబడుతాడు! అందుచేత పరమాత్మమీద గొప్పప్రీతికలిగినవాడే ఆయనచేత వరింపబడు నని తానే చెప్పేడు "ప్రియో హి జ్ఞానినోఽత్యర్థం అహం స చ మమ ప్రియః"(7-17) (జ్ఞానికి నేను వర్ణించటానికి సాధ్యంకానంతగా ప్రియమైనవాడిని. (అందుచేతనే) అతడుకూడా నాకు ప్రియమైన వాడు) అని గీతాచార్యుడే ఈ విషయాన్ని ప్రకటిస్తున్నాడు. కనుక, ఈ నాయమాత్మాశ్రుతిలో పరమాత్మ జీవుడిని వరించటానికి కారణమై యుండి, ధ్యానించబడే పరమాత్మస్వరూపం ఉపాసకుడికి అతీవప్రియమైనది గనుక తానుకూడా ప్రీతియే రూపుదాల్చినదై సంతతస్మృతిరూపమైన ధ్యానమే ఉపాసనం అనబడుతున్నది అనిన్నీ, అదే భక్తి అనిన్నీ తెలుస్తున్నది. "స్నేహపూర్వమనుధ్యానం భక్తిరిత్యభిధీయతే"(లైంగం) [(గొప్పవారివిషయంలో) స్నేహపూర్వకమైన ధ్యానమే భక్తి అనబడుతున్నది] అనిగదా భక్తిలక్షణం చెప్పబడుతున్నది! ఈ భక్తియే "యా ప్రీతిర్వివేకానాం విషయేష్వనపాయినీ। తేషు తేష్వచ్యుతా భక్తిరచ్యుతాస్తు సదా త్వయి" (వి.పు. 1. 20. 18) [అచ్యుతా! వివేకంలేనివారికి విషయాల్లో (కాలతత్వమంతా అనుభవించినా) తీరని ప్రీతి ఏదైతే ప్రతివిషయంలోనూ ఉన్నదో, ఆ ప్రతివిషయంలోనూ నశించని ప్రీతి సర్వకాలాల్లోనూ నీమీదనే నాకు ఉండుగాక] అనిన్నీ, "క్వ నాకపృష్ఠగమనం పునరావృత్తిలక్షణమ్। క్వ జపో వాసుదేవేతి ముక్తిబీజమనుత్తమమ్॥" (వి.పు. 2. 6. 34) [మళ్ళీతిరిగి వచ్చే స్వర్గాన్ని పొందటం ఎంతఅల్పమైనది! సాటిలేని ముక్తిసాధనమైన వాసుదేవమంత్రజపం ఎంత గొప్పది!] అనే విష్ణుపురాణంలో చూపబడింది. "తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (పు.సూ.) (అతడిని ఈవిధంగా తెలిసికొనినవాడే ఇక్కడ మోక్షమును పొందుచున్నాడు. మోక్షం పొందటానికి వేరుమార్గం లేదు) అని శ్రుతుల్లో పరమపురుషజ్ఞానమే మోక్షోపాయంగా ఘోషించబడింది.

**దానేన న చేజ్యయా। శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా॥ భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున। జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప॥ (గీ.11.53,54) ఇత్యనయోరేకార్థత్వం సిద్ధం భవతి। తత్ర సప్తమే, తావదుపాస్యభూతపరమపురుష(స్వరూప)యాథాత్మ్యం,**

---

కథమిత్యత్రాహ- **తదేవ హీ**తి। మహనీయవిషయే ప్రీతిరేవ హి భక్తిరితి భావః। తత్ర ప్రమాణమాహ-**స్నేహే**తి। మహనీయ-విషయే ప్రీతిరేవ హి స్నేహపూర్వమనుధ్యానమితి భావ్యమ్, అన్యథా స్నేహపూర్వస్యాప్రియతమానుధ్యానస్యాపి భక్తిత్వప్రసఙ్గాత్। ఏవం భక్తిరూపత్వానభ్యుపగమే శ్రుతిస్మృత్యోః పరస్పరవిరోధః। అభ్యుపగమే తు ఉపబృంహణీయత్వోప-బృంహణత్వాభ్యాం పరస్పరానుకూల్యమిత్యభిప్రాయేణాహ- **అత** ఇతి। వేదనశబ్దనిర్దిష్టస్య ముక్త్యుపాసయస్య భక్తిరూపత్వాదిత్యర్థః। పరమపురుషవ్యతిరిక్తోపాయనిషేధముఖేన తజ్జ్ఞానవ్యతిరిక్తోపాయనిషేధశ్రుతౌ సిద్ధః । తద్భక్తివ్యతిరిక్తోపాయనిషేధః స్మృతౌ। తదేతద్భక్తివేదనశబ్దయోరైకార్థ్యే హి ఘటతే। అన్యథా తు మిథో వ్యాహత ఇతి । ఏవం ప్రతిజ్ఞాద్వయం కణ్ఠోక్త్యోపపాదితమ్; అన్యత్ప్రతిజ్ఞాద్వయం త్వర్థతః స్థాపితమ్। తథా హి -వేదనవ్యతిరిక్తనిషేధాత్సముచ్చయపక్షో నిరస్తః కర్మాపేక్షణం త్వఙ్గతయేతి తత్తద్వాక్యార్థనిరూపణేన సిద్ధం భవతి।

---

"నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా। శక్య ఏవంవిధోऽర్జున ద్రష్టుం దృష్టవానసి మాం యథా॥ భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున। జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప॥ (11-53,54) [నువ్వు నన్ను చూసినట్లు, (నామీద భక్తిలేకుండా) వేదాలను అధ్యయనం చేయటం మొదలైనవాటివలనను, తపస్సుచేతను, దానంచేతను, యాగాలను చేయటంచేతను నేను దర్శించబడేవాడిని కాను. వీరా, అర్జునా! వేరొకదాని చింతలేని భక్తి ఒక్కదానిచేతనే నన్ను ఈ విధంగా యథావస్థితంగా తెలుసుకొనటానికీ, చూడటానికీ, పొందటానికీ, తగినవాడినిగా ఉన్నాను,] అని గీత మొదలైన ఉపబృంహణాల్లో భక్తియే మోక్షోపాయమని ఉద్ఘోషించబడింది. ఈవిధంగా జ్ఞానమనీ, భక్తి అనీ చెప్పబడే మోక్షోపాయం జ్ఞానవిశేషమైన భక్తియే అని గ్రహిస్తేనే శ్రుతులకీ, స్మృతులకీ విరుద్ధం కాకుండా ఉంటుంది. ఇట్లా వేదనం, ధ్యానం, ఉపాసనం అనబడే మోక్షోపాయం భక్తియే అని సిద్ధించింది.

(3) ఇక, ఇటువంటి ఉపాసనం మోక్షోపాయమేతప్ప కర్మ, ఉపాసనం రెండూచేరి మోక్షోపాయమవుతాయని అనటం సరికాదని ప్రతిజ్ఞ(statement)కూడా దానిననుసరించే సిద్ధిస్తుంది. ఎలా అంటే "నాన్యః పన్థా అయనాయ విద్యతే" అనే శ్రుతిలో జ్ఞానం తప్ప వేరు మోక్షోపాయం లేదు అని చెప్పటంచేత కర్మ నేరుగా మోక్షోపాయం కాదు అని తెలుస్తున్నది. "అవిద్యయా మృత్యుం తీర్త్వా"(ఈశా11) అని కర్మకి మోక్షోపాయత్వం కొన్నిచోట్ల చెప్పబడటం, "విద్యయా అమృతమశ్నుతే" (ఈశా-11) అని ప్రత్యక్షమైన మోక్షోపాయంగా జ్ఞానానికి, కర్మ అంగంగా ఉన్నందు వలననే అని నిర్వహించబడిందిగనుక కర్మ, జ్ఞానం కలిసి మోక్షోపాయం అనటమూ సరికాదు అని తెలుస్తున్నది.

(4) ఇక ఈ ఉపాసనం పరమపురుషవిషయమే తప్ప రుద్రుడు, ఇంద్రుడు, వంటిదేవతలని గురించినది కాదుఅనికూడా దానంతట అదే తెలుస్తున్నది. ఎలా అంటే, "తమేవ విదిత్వా అతిమృత్యుమేతి" (శ్వే.3-8) అనే శ్వేతాశ్వతర వాక్యమూ, "తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి"(పు.సూ) అనే పురుషసూక్తవచనమూ, ఒక్కడినే ఉపాసింపబడ దగినవాడిగా చెప్పటంచేత పురుషసూక్తంలో లక్ష్మీపతిగా చెప్పబడిన నారాయణుడే శ్వేతాశ్వతరాది ఉపనిషత్తుల్లోకూడా ఉపాసింపబడదగినవాడుగా చెప్పబడుతున్నాడని సర్వశాఖాప్రత్యయన్యాయం వలన సిద్ధిస్తున్నది. "మహాన్ ప్రభుర్వై పురుషః సత్త్వస్యైషప్రవర్తకః" (శ్వే.3-12) అని ఆ శ్వేతాశ్వతరంలోనే పరమాత్మవస్తువును సత్త్వప్రవర్తకుడు అని చెప్పబడటంచేతకూడా పరమసత్త్వసమాశ్రయుడైన విష్ణువే ఆ ఉపనిషత్తులోకూడా చెప్పబడే శివాదిశబ్దాలుకూడా నారాయణపరమే అని తెలుస్తున్నది. ప్రతర్దనవిద్యలో ఇంద్రుడికి మోక్షోపాయత్వం చెప్పటంకూడా ఇంద్రాన్తర్యామిగానున్న పరమపురుషుడికే చేరుతుందని ఇంద్రప్రాణాధికరణంలో నిర్ణయించబడింది. ఇదే రీతిలో అథర్వశిరస్‌లో రుద్రుడికి చెప్పబడే జగత్కారణత్వంకూడా రుద్రాన్తర్యామియైన నారాయణుడికే చేరుతుంది అని గమనించవచ్చు. మన విష్ణుచిత్తవిజయంలో ఈ విషయాన్ని విస్తారంగా చర్చిటం జరిగింది అందులో చూడవచ్చు. ఇట్లా ఈ నాలుగు ప్రతిజ్ఞలచేతనూ, పరమాత్మవస్తువైన నారాయణుడి విషయమైన భక్తిరూపమైన జ్ఞానంచేతనే పరమాత్మప్రాప్తిరూపమైన

**ప్రకృత్యా తత్తిరోధానం, తన్నివృత్తయే భగత్ప్రపత్తిః, ఉపాసకవిధాభేదో, జ్ఞానినశ్శ్రైష్ఠ్యం చోచ్యతే॥**

**శ్రీభగవానువాచ-**

**మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః।**
**అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు॥ 1**

శ్వేతాశ్వతరపురుషసూక్తవాక్యయోరేకవిషయతయోపాదానసర్వశాఖాగత పురుషసూక్తవాక్యైకార్థ్యం సర్వోపనిషదాం దర్శితమ్। తత్ర చ *మహాన్ ప్రభుర్వై పురుషస్సత్త్వస్యైష ప్రవర్తకః (శ్వే.3.12) ఇత్యాదిబలాత్పురుషవిషయత్వమేవ వ్యక్తమ్। శివాదిశబ్దాస్తు శుద్ధిగుణయోగాదినా పరమపురుష ఏవ ముఖ్యాః। అథర్వశిరః ప్రతర్దనవిద్యాదిష్వపి రుద్రేన్ద్రాద్యన్తర్యామి-పరమపురుషోపాసనమేవ విధేయమితి స్థాపితం శారీరకే। **తత్రే**తి-మధ్యమషట్కే ఇత్యర్థః। ఉపాస్యభూతేత్యనేన ప్రకృతసఙ్గతిస్సూచితా। ఉపాస్యభూతః పరమపురుషో హి షష్ఠాధ్యాయాన్తిమశ్లోకే *మామితి ప్రసక్తః। ఏతేన *స్వయాథాత్మ్యం ప్రకృత్యాఽస్య తిరోధిశ్శరణాగతిః। భక్తభేదః ప్రబుద్ధస్య శ్రైష్ఠ్యం సప్తమ ఉచ్యతే ॥ ఇతి సంగ్రహశ్లోకోఽపి వ్యాఖ్యాతః॥

అథ భజనీయతయా *మామ్ ఇతి ప్రస్తుతం స్వాత్మానం భజననిర్వృత్తయే యథావస్థితముపదిశామీతి భగవానువాచ- *మయ్యాసక్త ఇతి। *ఆసక్త ఇత్యత్రోపాసనార్థమాభిముఖ్యముపసర్గవివక్షితమిత్యాహ-**ఆభిముఖ్యే**నేతి। తదేవ సహేతుకం ప్రపఞ్చయతి- **మత్ప్రియత్వే**త్యాదినా। అహం ప్రియః ప్రీతివిషయో యస్య స మత్ప్రియః; తస్య

మోక్షాన్ని పొందవచ్చునని నిర్ణయించబడింది. ఈ విషయమే గీతలో మధ్యమషట్కమైన మధ్య ఆరు అధ్యాయాల్లో వివరించబడుతున్నది.

ఆ షట్కంలో మొదటి అధ్యాయమైన ఈ ఏడవ అధ్యాయంలో - ఉపాసింపబడదగినవాడుగా ఆరవ అధ్యాయంచివరన "**శ్రద్ధావాన్ భజతే యో మామ్**" అని చెప్పబడిన పరమపురుషుడైన తననిగురించి యథావస్థితిని, మూలప్రకృతిచేత ఈ దశ జీవుడికి కప్పివేయబడటమూ, ఆ ఆవరించటాన్ని తొలగించే పరమపురుషశరణాగతి, ఉపాసకులలో నాలుగువిధాలను, ఆ నలుగురిలో జ్ఞానియొక్క శ్రేష్ఠత, చెప్పబడుతున్నవి.

*1.ప్రతిపదార్థం:-* ***శ్రీభగవానువాచ*** = భగవానుడు చెప్పుచున్నాడు:- ***పార్థ*** = కుంతీపుత్రా ***మయి*** = నాయందు ***ఆసక్తమనాః*** = మిక్కిలి ఆసక్తిగలమనసుగలవాడివై ***మదాశ్రయః*** = నన్నే ఆధారముగా గలవాడివై ***యోగం యుఞ్జన్*** = (నా విషయమైన) భక్తియోగమును ఆరంభిస్తున్న నువ్వు ***మాం*** = (ఆ యోగానికి విషయమైన) నన్ను ***యథా*** = ఏ జ్ఞానంచేత ***అసంశయం*** = సంశయములు లేకుండ, ***సమగ్రం*** = పూర్తిగా ***జ్ఞాస్యసి*** = తెలిసికొంటావో ***తత్*** = ఆ జ్ఞానాన్ని ***శృణు*** = శ్రద్ధగా వినుము.

వ్యా. (**శ్రీ భగవానువాచ**) వెనకటి షట్కంతాలూకు చివరి శ్లోకంలో 'మాం' అనే పదంచేత భక్తియోగాన్ని అనుష్ఠించే వాడవటానికి ఇక ఉపదేశిస్తున్నాడు భగవానుడు అని జ్ఞానం మొదలైన గుణాలతో పూర్ణుడైన కృష్ణుడు చెప్తున్నాడు. (**మయి ఆసక్త మనాః**) నాయందు బాగా ఆసక్తితోనున్న మనసుగలవాడివై. **సక్త** అనే పదం అభినివేశాన్ని చెప్తుంది. '**ఆసక్త**' అని ఆభిముఖ్యంతోనున్న అభినివేశాన్ని చెప్తుంది. ఆభిముఖ్యం అంటే ఏమిటి? అంటే పరమపురుషుడంటే బాగా ఇష్టపడటం (ప్రియమైనవాడిగా భావించటం). (**ఆసక్తమనాః**) ఈవిధంగా పరమపురుషుడే తనకి చాలా ఇష్టమైనవాడుగనుక, అతడి స్వరూపరూపగుణచేష్టితవిభూతులని విడదీసినప్పుడు- అంటే వాటి అనుభవం తనకి దొరకకపోతే ఆ క్షణంలోనే నశించటం మొదలవుతుందిగనుక అతడిమీద చాలా ఎక్కువగా ఆశపెట్టుకొన్న మనసుతోనున్నవాడు అన్నమాట. ఆళ్వారులవంటి భక్తిపరవశులైనవారు "**పిఱన్దవాఱుమ్ వళర్న్దవాఱుమ్, పెరియపారతమ్ కైశెయ్‌తు ఐవర్క్కు త్తిఱఙ్గళ్ కాట్టియిట్టు చ్చెయ్‌తుపోన మాయఙ్గళుమ్, నిఱన్దనూదుపుక్కు ఎనతావియై నిన్దు నిన్దు ఉరుక్కి ఉణ్కిన్ఱ- పుట్టినప్రకారమూ, పెరిగిన ప్రకారమూ మహాభారతయుద్ధాన్ని ఎలా నడిపించాలి అనే విధానాన్ని నిశ్చయం చెయ్యటమూ, పంచపాండవులు జయించటానికి ఉపాయాలను నిశ్చయించటం మొదలైన మహాశ్చర్యకరమైనకార్యములనుచేసి, తన స్థానమైన పరమపదానికి వెళ్ళిన ఆశ్చర్యకరమైన చేష్టితములును రహస్యమైన**

**భా॥ మయ్యాభిముఖ్యేన సక్తమనాః- మత్ప్రియత్వాతిరేకేణ మత్స్వరూపేణ గుణైశ్చ చేష్టితేన మద్విభూత్యా విశ్లేషే సతి తత్క్షణాదేవ విశీర్యమాణ(స్వభావ)రూపతయా మయి సుగాఢం బద్ధమనాః**

భావస్తత్త్వమ్। యద్వా, మమ ప్రియత్వాతిరేకేణ-మత్ప్రియత్వాతిరేకేణేత్యర్థః। **మద్విభూతి**శబ్దేనాత్ర భగవదసాధారణ-పరిజనపరిబర్హభూషణాదీని గృహ్యన్తే, న తు విభూతిమాత్రమ్, కదాచిదపి తద్విశ్లేషాయోగాత్। యద్వా విభూతిత్వేనా-ననుభవో విభూత్యా విశ్లేషః। స్వరూపాదిభిరపి హి విశ్లేషో యథాభిలషితానుభవాభావ ఏవ। **విశీర్యమాణస్వరూపతయే**తి-కార్యాక్షమత్వలక్షణశైథిల్యేనేత్యర్థః। తేనచాత్ర మనో విశేష్యతే । పౌనరుక్త్యప్రసఙ్గం పరిహర్తుం - **స్వయం చే**త్యుక్తమ్। మదాశ్రయః ఇత్యత్రాబ్భక్ష ఇత్యాదావివావధారణం వివక్షితమితి దర్శయతి-**మదేకాధార** ఇతి। మదనుభవైకధారక ఇత్యర్థః। యోగశబ్దేన యోగోపకారకభజనీయతత్త్వవిషయజ్ఞానమిహోచ్యతే, న తు యోగస్య సాక్షాదనుష్ఠానమిత్యభిప్రాయేణ యుఞ్జన్ ఇతి శత్రభిప్రేతమాహ- **యోక్తుం ప్రవృత్త** ఇతి। ప్రారబ్ధాపరిసమాప్తరూపవర్తమానే ప్రారమ్భోఽత్ర వివక్షిత ఇతి

హృదయప్రదేశానికి లోపల ప్రవేశించి, నాయొక్క ఆత్మను వదలక యుండి కరిగించివేసి ఆరగించిన (తి.వా.మొ.5-10-1), "వతువై వార్తైయుళ్ ఏఱుపాయ్న్దతుమ్, మాయమావినై వాయ్ పిళన్దతుమ్, మతువై వార్ కుழలార్ కురవై పిణైన్దకుழకుమ్ అతు ఇతు ఉతు ఎన్నలావనవల్ల ఎన్నై ఉన్ శెయ్కై నైవిక్కుమ్-(నప్పిన్నపిరాట్టి)వివాహ ప్రసంగము వచ్చినపుడు ఏడుఎద్దులను మీదపడి చంపటమూ, అసురావిష్టమై, వంచనతో వచ్చిన కేశి అనే గుఱ్ఱాన్ని గోపికలు భయపడకుండునట్లు నోటిని చీల్చివేసి చంపుటయు, తేనెలు స్రవించుచున్న కేశపాశములుగల స్త్రీలతో రాసనృత్యమును చేసి ఇంద్రియవ్యాపారములను చేయుటయు, అది, ఇది, మధ్యనున్నది అని చెప్పదగినవంటూ ఏమీ లేకుండ, నీపై అతి ప్రావణ్యముగలనన్ను, నిరతిశయభోగ్యమైన నీ చేష్టితములు నన్ను శిథిలునిగా చేయుచుండును" (తి.వా.మొ.5-10-2), "పెయ్యుమ్ పూఙ్గుழల్ పేయ్ములైయుణ్డ పిళ్ళైత్తేఱ్ఱముమ్, పోర్న్దు ఓర్ శాడిఅచ్చెయ్య పాతమొన్రాల్ శెయ్త నిన్ శిఱుచ్చేవకముమ్, నెయ్యుణ్వార్తైయుళ్ అన్నై కోల్కొళ్ల నీయున్తామరై క్కణ్కళ్ నీర్మల్గ పైయవే నిలైయుమ్ వన్దెన్ నెఞ్జై యురుక్కుఙ్గళే- పుష్పములతో అలంకరించిన కేశములు గల రాక్షసియొక్క చనుబాలను ఆరగించిన పసితనముచేత వేరు స్తన్యమును తెలిసికొనగల జ్ఞానమును, అసురావిష్టమై బాధించుటకే వచ్చినదగుటచేత ప్రత్యేకమైన శకటము ఎగిరిపడి నశించునట్లు ఎఱ్ఱని శ్రీపాదము ఒకదానిచే తన్నిన నీయొక్క బాల్యమందలి పరాక్రమమును, నేతిని తినిన విషయమువచ్చినపుడు తల్లియైన యశోదాదేవి, ప్రేమచేత చేతిలో కఱ్ఱను పట్టుకొనియుండగా, అందరినీ నీ ఆజ్ఞానుసారముగానడిపించగల సర్వశక్తివైన నీవు నీ తామరలవంటినేత్రములు నీరు చిప్పిలునట్లు భయముతో ఒదిగియున్న స్థితియు, ఇప్పటివరకును పూర్వము నీవుచేసిన మహత్కార్యములన్నియు నీపైచాపల్యముగల నా మనసును నీరు చేయు చున్నవి" (తి.వా.మొ.5-10-3), "ఉణ్ణ వానవర్కోనుక్కు ఆయర్ ఒరుప్పడుత్త అడిశిల్ ఉణ్డతుమ్ వణ్ణమాల్ వరైయై ఎడుత్తు మழై కాత్తతుమ్, మణ్ణై మున్ పడైత్తు ఉణ్డుమిழ்న్దు కడన్దు ఇడన్దు మణన్ద మాయఙ్గళ్ ఎణ్ణుమ్ తోఱుమ్ ఎన్ నెఞ్జు ఎరివాయ్ మెழுకు ఒక్కుమ్ నిన్రే", "నిన్రవాఱుమ్ ఇరున్దవాఱుమ్ కిడన్దవాఱుమ్ నినైప్పరియన ఒన్రలావురువాయ్. అరువాయనిన్ మాయఙ్గళ్ నిన్రు నిన్రు నినైక్కిఱేన్ ఉన్నై ఎఙ్ఙనమ్ నినైకిఱ్పన్", "ఒణ్శుడరోడిరుళుమాయ్ నిన్రవాఱుమ్, ఉణ్మై యోడిన్మైయాయ్ వన్దు, ఎన్ కణ్కొళావకై నీ కరన్దెన్నై చ్చెయ్కిన్రన ఎణ్కొళ్ శిన్దైయుళ్నైకిన్రేన్ ఎన్ కరియమాణిక్కమే" అని పరమపురుషుడి స్వరూప,రూపగుణవిభూతిచేష్టితములను తల్చుకొనగానే మనసు, ఆత్మ, శరీరము కరిగి పోతాయి. వాటిలో అనుభవవిశ్లేషం కలిగితేనో అంటే ఒకమోహదశని పొంది తల్లిమాటలవలె చెప్పేస్థితికి వస్తారు. ఆస్థితిలో "ఆడియాడి", వాణుతల్ ఇమ్మడవరల్", "ఇరక్క మణత్తోడు", "కఙ్గులుమ్ పకలుమ్", "వెవ్వుయిర్- త్తుయిర్తురుకుమ్", "వానమే నోక్కుమ్ మైయాక్కుమ్", "ఉళ్ళురుకుమ్" "ఇట్టకాల్", కట్టమే కాతల్" ఓతిలుమ్ నిన్పేరన్రి" అనే పాశురాల్లో చెప్పినట్లుగా, వీరందరి దశాకూడా వాచామగోచరంగాఉంటుంది. ఉపాసకులకైతే, సంశ్లేషదశలో ధరించినిలబడి తలుచుకొంటూండటమే ఉపాసనమనే సాధనం చేజిక్కుతుంది గనుక, సంశ్లేషదశలో వీరి కరణాలు నశించవు. విశ్లేషదశలోనే కరణశైథిల్యం. దీనిని

**తథా మదాశ్రయః- స్వయం చ మయా వినా విశీర్యమాణ(స్వరూప)తయా మదాశ్రయో-మదేకాధారః, మద్యోగం యుఞ్జన్-యోక్తుం ప్రవృత్తో యోగవిషయభూతం మామసంశయం-నిస్సంశయమ్, సమగ్రమ్-సకలం, యథా జ్ఞాస్యసి-యేన జ్ఞానేనోక్తేన జ్ఞాస్యసి; తజ్జ్ఞానమవహితమనాః త్వం శృణు॥1**

**జ్ఞానం తేఽహం సవిజ్ఞానం ఇదం వక్ష్యామ్యశేషతః ।**
**యజ్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్యమవశిష్యతే॥ 2**

---

భావః। యోగాత్పూర్వమేవ తత్త్వతో జ్ఞాతవ్యత్వార్థమ్-**యోగవిషయభూతమి**త్యుక్తమ్। *అసంశయం సమగ్రం ఇత్యుభయం క్రియావిశేషణమ్। సమగ్రశబ్దో నిస్సంశయత్వాయ సర్వప్రకారవిశిష్టత్వపర ఇతి దర్శయితుం-**సకల**పదమ్; విశేషదర్శనేన హి సంశయనివృత్తిః। తచ్ఛృణు ఇతి ప్రతినిర్దేశవశాదుత్తరశ్లోకాలోచనయా ఉక్తిశ్రవణయోరేకవిషయత్వసిద్ధే-శ్చాత్ర యథేతశబ్దో జ్ఞానపర ఇత్యభిప్రాయేణ-**యేన జ్ఞానేనోక్తేన జ్ఞాస్యసీ**త్యుక్తమ్। ఉక్తేన-వక్ష్యమాణవాక్యప్రతిపాద్యేనే-త్యర్థః। శ్రూయమాణవిషయస్యాదృష్టచరత్వాచ్ఛ్రోతురవధానకరణం ప్రథమశ్లోకప్రయోజనమితి దర్శయతి- **అవహితమనా** ఇతి ॥ 1 ॥

---

దృష్టిలో నుంచుకొని "**విశ్లేషే సతి**" అని ఇక్కడ భాష్యకారులు ప్రసాదించేరు. (**మదాశ్రయః**) తన మనసు మాత్రమేకాకుండా తానుకూడా నన్ను విశ్లేషిస్తే ధరించలేకపోవటంచేత నేనే ఆధారంగాగలవాడై, "**అబ్భక్ష**" అన్నప్పటివలెనే "**మదాశ్రయః**" అన్నప్పుడుకూడా, సమాసమధ్యంలో ఏవకారంతో "నన్నే ఆధారంగా గలవాడు" అనే అర్థాన్ని చెప్పుకోవాలి. నా అనుభవాన్నే ధారకంగా గలవాడు అన్నమాట. (**మయ్యాసక్తమనాః మదాశ్రయః**) "**మున్దుఱ్ఱ నెఞ్జే**"(పె.తి.వం-1) "**ఎన్నై నెకిழ్క్కిలుమ్, ఎన్నుడై నన్నెఞ్జన్నై అకల్విక్క త్తానుమ్ కిల్లాన్ ఇని..- తానిచ్చినజ్ఞానము, ప్రేమలుగలవాడై, తనను వదలి ఉండలేని నన్ను వదలివేసినను, తనచేత వంచింపబడిన తనకు మంచిదిగానున్న నామనసును వేరు చేసి, దూరము చేయుటకు సర్వశక్తిమంతుడైన తానుకూడ ఇక చేయలేడు, పూర్వంవలె విషయాసక్తము కాదుగదా! అతడుకూడా, నప్పిన్నపిరాట్టియొక్క పొడవైన గుండ్రముగానున్న భుజములతో ఆనందమనే పరత్వమును గలవాడై పూర్వులైన నిత్యసూరులకు కూడ ధారకాది సమస్తమునకును తానే కారణభూతుడుగదా!.**" (తి.వా.మొ. 1-7-8) అన్నట్లుగా భక్తుడికంటెను అతడి మనసు భగవద్విషయంలో ముందుంటుందిగనుక ముందుగా మనసుని చెప్పి తరువాత అతడిని చెప్పుతున్నాడు. (**యోగం యుఞ్జన్**) నా విషయమైన భక్తియోగాన్ని ఆరంభిస్తున్న నువ్వు. "**యుఞ్జన్**" అనే పదంలో '**శతృ**'ప్రత్యయంవలన చూపబడే వర్తమానకాలం ఇక్కడ యోగం ఆరంభించబడి నడుస్తున్నదని చూపుతున్నది. యోగాన్ని ఆరంభించటానికి అంగమైన భగవద్విషయజ్ఞానాన్ని ఈ శ్లోకం మొట్టమొదట ఉపదేశించ నారంభించుతున్నాడు గనుక, ఇది యోగానుష్ఠానాన్ని చూపదు. (**మాం అసంశయం సమగ్రం యథా జ్ఞాస్యసి**) ఏ జ్ఞానాన్ని చెప్పితే యోగానికి విషయమైన నన్ను సందేహంలేకుండా, పరిపూర్ణంగా నువ్వు తెలుసుకొంటావో. (**మాం యథా జ్ఞాస్యసి**) యోగానికి విషయమైన నన్ను మొదట తెలుసుకొంటేనే, ఆరంభించటానికి సాధ్యమౌతుందని భావన. (**సమగ్రం యథా జ్ఞాస్యసి**) వెనుక "**తత్ శృణు**" (దానిని విను) అని ఉండటంచేతనూ, తరువాతి శ్లోకంలో "**జ్ఞానం తేహం వక్ష్యామి**" (నీకు జ్ఞానాన్ని చెప్తున్నాను) అని ఉన్నందువల్లనూ, తాను చెప్పబోయేదీ, ఇతడు వినాలని కోరినదీ అయిన జ్ఞానమే "యథా" అనే శబ్దంచేత చెప్పబడుతున్నదని తెలుస్తున్నది. (**తత్ శృణు**) దానిని శ్రద్ధగా విను. అర్జునుడు అడగకపోయినా, ఉపదేశించటం ఆరంభించటంచేతనూ, '**తత్ శృణు**" అని వినమని విధించటంచేతనూ, తాను చెప్పబోయే జ్ఞానం అపూర్వమైనదవటంచేతనూ ఇతడు తప్పకుండా తెలుసుకొనవలసిది అని చూపుతున్నారు. లేదా, యుద్ధక్షేత్రంలో పరాకులేకుండా, నేను చెప్పేది శ్రద్ధగా విను అని అంటున్నాడని చెప్పవచ్చు. "వినండివినండి" అని అన్నప్పటివలె. (**పార్థ!**) పిల్లవాడివి గనుక నువ్వు వినకపోయినా, నీకు నేను దీనిని ఉపదేశిస్తాను అని భావం. 1

**భా॥ అహం తే, మద్విషయమిదం జ్ఞానం విజ్ఞానేన సహాశేషతో వక్ష్యామి; విజ్ఞానం- వివిక్తాకార విషయం జ్ఞానమ్। యథాఽహం మద్వ్యతిరిక్తాత్సమస్తచిదచిద్వస్తుజాతాన్నిఖిలహేయప్రత్యనీకతయా నానావిధానవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణానన్తమహావిభూతితయా చ వివిక్తః, తేన వివిక్తవిషయ-**

2.తా॥చం.॥ *తచ్ఛృణు(1) ఇత్యుక్తమర్థం పునస్సావధానత్వాతిశయసంపాదనాయాహమపి సర్వజ్ఞస్సర్వశక్తిర్వక్ష్యామీతి వదన్ *అసంశయం సమగ్రం ఇత్యుక్తమర్థం కిఞ్చిద్విశదయతి- *జ్ఞానం తేఽహం ఇతి శ్లోకేన। జ్ఞానవిజ్ఞానశబ్దయోః పౌనరుక్త్యవ్యుదాసాయ ఉపసర్గసిద్ధం విశేషం దర్శయతి- **విజ్ఞానం వివిక్తాకారవిషయం జ్ఞానమితి।** అత్ర జ్ఞానవిజ్ఞానశబ్దాభ్యాం తజ్జనకవాక్యలక్షణా। శ్రోతవ్యత్వవక్తవ్యత్వే వా తజ్జనకవాక్యద్వారా తత్రోపచరితే। **జ్ఞానం జ్ఞాత్వే**తి ఓదనపాకం పచతీతివత్। ఏతేన విజ్ఞానశబ్దస్యాత్ర నిదిధ్యాసనవిషయత్వం పరోక్తం ప్రత్యుక్తమ్। అర్థస్థితిపరిజ్ఞానం హ్యత్ర *యజ్జ్ఞాత్వా ఇత్యాదినాఽపి వ్యజ్యతే। అతస్స్వరూపనిరూపకనిరూపితస్వరూపవిశేషకధర్మవిషయతయా జ్ఞానవిజ్ఞానశబ్దయోరపునరుక్తిః। ఉభయలిఙ్గతయోభయవిభూతివిశిష్టతయా చ వక్ష్యమాణం వివిక్తత్వం దర్శయతి-**యథాఽహ**మితి। నానావిధానవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణగణశ్చ అనన్తమహావిభూతిశ్చేతి పృథగ్గ్రహణ్రీహి। *జ్ఞానం తు విజ్ఞాన-

2.ప్రతిపదార్థం:-**అహం** = నేను **తే** = నీకు **ఇదం జ్ఞానం** = (నా విషయకమైన) ఈ జ్ఞానాన్ని **సవిజ్ఞానం** = విశేషమైన జ్ఞానంతోకూడ **అశేషతః** = పూర్తిగా **వక్ష్యామి** = చెప్పుతున్నాను. **యత్ జ్ఞాత్వా** = ఈ జ్ఞానం ఏదైతే నేను చెప్పుతున్నానో,దానిని తెలిసికొన్నతరువాత **ఇహ** = నా విషయంలో **భూయః** = మళ్ళీ **జ్ఞాతవ్యం** = తెలుసుకొనవలసినది **అన్యత్** = వేరొకటి **న అవశిష్యతే** = మిగలదు. (సంపూర్ణంగా ఆ జ్ఞానవిజ్ఞానాలను చెప్పుతున్నాను.)

వ్యా:- **తత్ శృణు** (నన్నుగురించిన జ్ఞానాన్ని వినుము) అని వెనకటి శ్లోకంలో వినమని విధించిన విషయంలో ఇతడు అధికంగా శ్రద్ధ చూపించాలి అనటానికి "సర్వజ్ఞుడనై సర్వశక్తిమంతుడనైన నేనే ఈవిషయం చెప్తున్నాను" అని పీఠికలో "అసంశయం, సమగ్రం" అని చెప్పబడిన అర్థాలను క్రమంగా పూర్వోత్తరార్ధాలతో కొంత వివరిస్తున్నాడు రెండవ శ్లోకంలో. (**అహం తే వక్ష్యామి**) సర్వజ్ఞుడినీ, సర్వశక్తిమంతుడినీ అయిన నేను దీనిని వినాలని కుతూహలుడివైన నీకు చెప్పుతున్నాను. (**ఇదం జ్ఞానం సవిజ్ఞానం వక్ష్యామి**)ప్రకృతమైన ఈ జ్ఞానాన్ని, విజ్ఞానంతోసహా చెప్తున్నాను. వెనుకటి శ్లోకంలో తనవిషయమైన జ్ఞానాన్నే వినమని చెప్పటంచేత, ఇక్కడ కూడా అదే జ్ఞానవిజ్ఞానశబ్దాలచేత చెప్పబడుతున్నదని గ్రహించదగును. అందులో పరమాత్మయొక్క స్వరూపనిరూపకగుణాలతో తెలుసుకొనటం జ్ఞానశబ్దంతోనున్నూ, నిరూపితస్వరూపవిశేషణాలతో తెలిసికొనటం విజ్ఞానశబ్దంచేతనున్నూ చెప్పబడుతున్నదని అనుకుంటే పునరుక్తిదోషం ఉండదు. పరమాత్మయొక్క స్వరూపాన్ని నిరూపించిచెప్పే సత్యత్వం, జ్ఞానత్వం, అనన్తత్వం, ఆనందత్వం, అమలత్వం, శ్రియఃపతిత్వమూ అనేవి స్వరూప-నిరూపకగుణాలని చెప్పబడుతాయి. పరమాత్మయొక్క ఇతరమహత్త్వాలు నిరూపితస్వరూపవిశేషణాలు అనబడుతాయి. విజ్ఞానమంటే పరమాత్మని వివిక్తంగా - ఇతరపదార్థాలకంటే వేరైనవాడిగా తెలుసుకొనటం అన్నమాట. అంటే, పరమాత్మ అనేవాడు తనకంటే ఇతరమైన సమస్తచేతనాచేతనపదార్థములకంటెను -హేయములకు ఎదిరి అవటంద్వారానూ, అంతులేని ఉభయవిభూతులకును నాయకుడుకావటంద్వారాను, విశేషమైనవాడు అని తెలిపే జ్ఞానమే విజ్ఞానం అన్నమాట. ఇట్లా జ్ఞానవిజ్ఞానశబ్దాలకు పూర్వాపర ప్రకరణానుసారంగా పరమాత్మవిషయజ్ఞానమే అర్థంగా తేలిందిగనుక విజ్ఞానశబ్దానికి ధ్యానపరంగా కొందరు అర్థం చెప్పటం కుదరదు అని స్పష్టమవుతున్నది. "**జ్ఞానంతు విజ్ఞానగుణోపపన్నం కర్మాశుభం పశ్యతి వర్జనీయమ్**" (భా.మోక్ష. 199-17) (విజ్ఞానగుణంతోకూడినజ్ఞానాన్నీ, వ్యదాసార్హమైన అమంగళకరకర్మనీ చూస్తున్నాడు) అన్నప్పుడుకూడా జ్ఞానవిజ్ఞానశబ్దాలు పరమాత్మయొక్క ఈ రెండువిధాలైన మహత్త్వములతో ఆయనను తెలిసికొనటమే అని చెప్పుతున్నవి. "**మాఱ్బాల్ మనంశుళిప్ప మజ్జైయర్ తోళ్ కైవిట్టు- ఆ సర్వేశ్వరునివిషయంలో మనసు**

**జ్ఞానేన సహ మత్స్వరూపవిషయజ్ఞానం వక్ష్యామి। కిం బహునా? యత్ జ్ఞానం జ్ఞాత్వా మయి పునరన్యత్ జ్ఞాతవ్యం నావశిష్యతే ॥ 2 ॥**

**వక్ష్యమాణస్య జ్ఞానస్య దుష్ప్రాపతామాహ-**

***మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే।***
***యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥ 3***

**భా॥ మనుష్యాః- శాస్త్రాధికారయోగ్యాః, తేషాం సహస్రేషు కశ్చిదేవ సిద్ధిపర్యన్తం యతతే। సిద్ధిపర్యన్తం యతమానానాం సహస్రేషు కశ్చిదేవ మాం విదిత్వా మత్తస్సిద్ధయే యతతే । మద్విదాం**

గుణోపపన్నం కర్మాశుభం పశ్యతి వర్జనీయమ్ (భా.మో.199.17) ఇత్యత్రాపి విజ్ఞానశబ్దేనైతదేవ వివక్షితమ్। అతిశయిత-విషయజ్ఞానస్యానాదరహేతుత్వాత్। *అశేషతః ఇత్యేతస్యైవ వివరణం జ్ఞానప్రశంసారూపం చోత్తరార్ధం వ్యాఖ్యాతి-**కిం బహునే**తి। *ఇహ భూయః ఇత్యస్యార్థో **మయి పున**రితి। అవశ్యజ్ఞాతవ్యసమస్తాకారవిశిష్టమిహోపదిశామీత్యుక్తం భవతి॥ 2 ॥

3.తా.చం.॥ పునరపి ప్రకారాన్తరేణ ప్రశంసా క్రియత ఇత్యభిప్రాయేణాహ-వక్ష్యమాణస్యేతి। మనుష్యశబ్దోఽత్ర న జాతివిశేషాభిప్రాయః, దేవాదీనామప్యధికారస్యశారీరకే సమర్థయితత్వాత్। అతస్సిద్ధ్యర్థయతనయోగ్యమాత్రా-

**అభినివేశంపొంది, అందుచేత స్త్రీలతో సహవాసాన్ని వదలివేసి**"(మూ.తిరువం.14) అన్నట్లు ఇటువంటి మహత్త్వాన్ని పొందిన పరమాత్మమీద ఆశగలవాడు ఇతరమైన అమంగళాలను వదలివేస్తాడని భావం. (**వక్ష్యామి**) చెప్పుతున్నాను. జ్ఞానాన్నీ, విజ్ఞానాన్నీ చెప్తున్నాను అన్నది లక్షణావృత్తిద్వారా వాటిని తెలిపే వాక్యాన్ని చెప్తున్నాను అన్నమాట. వీటిని తెలిపే వాక్యం చెప్పటమూ, వినటమూ తగినవి అని తెలుపుతున్నదని అర్థం. (**యత్ జ్ఞాత్వా**) ఏ జ్ఞానవిజ్ఞానాలను తెలిసికొని. వంటవండటాన్ని "వంటని అమరుస్తున్నాడు" అన్నట్టుగా జ్ఞానాన్ని పొందటం ఇక్కడ జ్ఞానాన్ని తెలిసికొనటంగా చెప్పబడుతున్నది. (**అశేషతః వక్ష్యామి**) జ్ఞానవిజ్ఞానాలని ఏదీ మిగలకుండా, అంటే పూర్తిగా చెప్తున్నాను. ఇక ఉత్తరార్ధంతో "**అశేషతః**" అనేపదాన్ని వివరిస్తూ వెనక చెప్పిన జ్ఞానవిజ్ఞానాలను కీర్తిస్తున్నాడు. (**యత్ జ్ఞాత్వా ఇహ భూయః అన్యత్ జ్ఞాతవ్యం న అవశిష్యతే**) సంగ్రహంగా చెప్పితే, ఈ జ్ఞానవిజ్ఞానాలను తెలిసినతరువాత నా స్వరూపస్వభావాల విషయంలో ఇంకా తెలుసుకొనదగినదిగా మరేదీ ఉండదు అన్నమాట. తప్పకుండా తెలియవలసిన సమస్తమైన ఆకారాలతో నా స్వరూపాన్ని చెప్తున్నాను అని భావం. 2.

3.ప్రతిపదార్థం:- ***మనుష్యాణాం*** = శాస్త్రాధికారులలో ***సహస్రేషు*** = వేలమందిలో ***కశ్చిత్*** = ఎవరో ఒకడుమాత్రమే ***సిద్ధయేయతతి*** = సిద్ధిపొందేంతవరకూ ప్రయత్నిస్తాడు ***యతతాం సిద్ధానాం అపి*** = సిద్ధిపొందేంత వరకూ ప్రయత్నించినవారిలోకూడా ***(సహస్రేషు)కశ్చిత్*** = (ఆ వెయ్యిమందిలో) ఎవరోఒకడు మాత్రమే ***మాం*** = నన్ను ***తత్త్వతః*** = యథావస్థితంగా ***వేత్తి*** = తెలిసికొనుచున్నాడు.

వ్యా.:-ఈ పరమాత్మవిషయజ్ఞానం పొందటానికి చాలా దుర్లభమైనది అని చూపటంద్వారా దీన్ని కీర్తిస్తున్నాడు మూడవశ్లోకంలో. (**మనుష్యాణాం**) తమకు మంచిని కోరి శాస్త్రాల్లో చెప్పబడిన సాధనాలను అనుష్ఠించటానికి అర్హతని పొందినవారిలో. దేవతాధికరణం మొదలైనవాటిలో దేవతలు మొదలైనవారికికూడా మోక్షసిద్ధికోసం ప్రయత్నించటానికి అధికారమున్నది అని నిర్ణయించబడినందువలన ఇక్కడ మనుష్యశబ్దం శాస్త్రవిహితమైన మోక్షసాధనాల్లో అధికారమున్న అందరినీ చూపుతున్నది. (**సహస్రేషు కశ్చిత్**) వేలమందిలో ఒకడే. శాస్త్రాధికారమున్నవారిలో సాధారణమైనవారు తమకి హితాన్ని కోరుకొన్నప్పటికీ, ప్రాకృతసుఖాలనే తమకి మంచి-హితమని భ్రమించి వాటికోసమని శాస్త్రాల్లో విధించబడే జ్యోతిష్టోమాదిసాధనాలనే అనుష్ఠిస్తున్నారు. వేలమందిలో ఏ ఒక్కడో మోక్షసాధనాన్ని కావాలని అనుష్ఠిస్తున్నాడని భావం. (**కశ్చిత్ సిద్ధయే యతతి**) ఆవిధంగా మోక్షసాధనాన్ని అనుష్ఠించేవాళ్ళలోకూడా ఏఒక్కడో మాత్రమే మోక్షసిద్ధిని పొందేంతవరకూ ప్రయత్నిస్తాడు.

**సహస్రేషు కశ్చిదేవ తత్త్వతః- యథావస్థితం మాం వేత్తి । న కశ్చిదిత్యభిప్రాయః। "స మహాత్మా**

భిప్రాయ ఇతి దర్శయతి-**శాస్త్రాధికారయోగ్యా** ఇతి। సిద్ధ్యర్థయతనమాత్రం ప్రాయేణ సర్వసాధారణమ్, అతః *సిద్ధయ ఇత్యస్య కశ్చిదిత్యుక్తవిశేషాన్వయాయ-**సిద్ధిపర్యన్తమి**త్యుక్తమ్। *మాం వేత్తీత్యుక్తవేదనస్య(మ)తదధీనసిద్ధిపర్యన్త-

చాలామంది మధ్యలో విషయాంతరాలవలన లాగబడి తడబడిపోతారని భావం. (**యతతానాం సిద్ధానామపి**) మోక్షసిద్ధిని పొందేంతవరకూ ప్రయత్నం చేస్తూన్నవారిలో. (**కశ్చిత్ మాం వేత్తి**) ఏ ఒక్కడో మాత్రమే నన్నే ప్రాప్యుడిగా తెలిసికొని, నన్ను పొందటానికి నన్నే సిద్ధోపాయంగా శాస్త్రాల్లో విధించబడిన భక్తియోగమనే సాధ్యోపాయాన్ని అనుష్ఠిస్తున్నాడు. చాలామంది తమ ఆత్మనే ప్రాప్యంగా భావించి దానికోసమని నన్ను సిద్ధోపాయంగా స్వీకరించి శాస్త్రాల్లో విధించబడే కర్మజ్ఞానయోగాలను సాధ్యోపాయంగా అనుష్ఠించి కైవల్యమోక్షాన్నే పొందుతున్నారు అని అర్థం. (**కశ్చిన్మాం వేత్తి తత్త్వతః**) ఈవిధంగా నన్ను పొందటమే కోరినవారిలోకూడా, ఎవరో ఒక్కడు మాత్రమే నన్ను యథావస్థితంగా అంటే ఉన్నవాడిని ఉన్నట్టుగా తెలిసికొంటున్నాడు. నన్నే ఉపాయంగా కూడా తెలిసికొంటున్నాడన్నమాట. అంటే నేనే తల్లీతండ్రీ అయి ఇతరములుకూడా అయి సమస్తమూ అయిన వాడిగా చేతనుడిని పొందేవాడుగా చేసేవాడిని గనుక, తన ఆనందంకోసం తాను పాటుపడటంమానివేసి, మోక్షంలోకూడా నాయొక్క ఆనందాన్నే కోరుకొనేవాడై చాతకపక్షిలాగ నాకటాక్షాన్నే(కృపనే) ఎదురుచూసేవాడు చాలా దుర్లభుడు. అటువంటివాడు ఇంతవరకూ ఒక్కడుకూడా లభించలేదని తాత్పర్యం. "**స మహాత్మా సుదుర్లభః**" (7-19) (వాసుదేవుడినే ప్రాప్యం, ప్రాపకం మొదలైన సమస్తమూ అని భావించే మహాత్ముడు లభించటానికి చాలా కష్టం.) "**మాం తు వేద న కశ్చన**" (7-26) (నన్ను యథావస్థితంగా తెలిసినవాడు ఎవడును లేడు) అని ఆయనే ఈ అధ్యాయంలో ముస్ముందు ఆవేదనచెందుతాడు. "**యారుమోర్ నిలైమైయన్ ఎన అతివతియ ఎమ్బెరుమాన్ యారుమోర్ నిలైమైయన్ ఎన అతివెళియ ఎమ్బెరుమాన్** - చాలగొప్పదైన జ్ఞానం మొదలైనవాటిచేత ఎంతగొప్పవారైననూ, అటువంటి అనాశ్రితులచేత ఈవిధంగా ఉండేవాడు అని తెలిసికొనటానికి సాధ్యముకానివిధంగా ఉండేవాడని తన విషయాన్ని చూపి, నన్ను దాసుడిగా చేసికొనిన స్వామియై, చాల గొప్ప జ్ఞానమూ మొదలైనవాటిచేత గొప్పవారైన ఆశ్రితులచేత ఒక వ్యవస్థితమైన స్వభావం గలవాడు అని తెలిసికొనటానికి సులభమైనవాడుగా తన ప్రకారాన్ని చూపి నన్ను తనకి దాసుడిగా చేసికొనిన స్వామి" (తి.వా.మొ. 1-3-4) అని నమ్మాళ్వారుకూడా, తమ ప్రయత్నంచేత ఆ పరమాత్మని దర్శించాలని భావించినవారికి ఆయనను యథావస్థితంగా తెలిసికొనటం సాధ్యంగాదు అనిన్నీ, తన నిర్హేతుకకృపచేతనే అతడు తనని దర్శింపజేస్తే, ఆయనను దర్శించాలని ఆశించినవారికే ఆయనను యథావస్థితంగా తెలిసికొనటం సాధ్యమని సాదించేరుగదా! అదేవిధంగా శ్రీమద్యామునమునులుకూడా దీనిననుసరించే "**నమో నమో వాఙ్మనసాతిభూమయే, నమో నమో వాఙ్మనసైకభూమయే, నమో నమోనన్తమహా- విభూతయే...**" అంటూ ఆ పరమాత్మకృపచేతనే ఆయనను దర్శించగోరినవారికి దర్శించసాధ్యమైనవాడని ప్రసాదించేరు గదా! ఆళ్వారుల ఈ ప్రబంధసూక్తినీ, శ్రీయామునుల ఈ శ్రీసూక్తినీ అనుసరించియే భాష్యకారులు ఈ శ్లోకపుభాష్యంలో "**న కశ్చిదిత్యభిప్రాయః**" (ఎవరూ లేరు అని అర్థం) అని ప్రసాదించి దానికి గీతాచార్యుడి వాక్కులనే ప్రమాణంగా చూపేరు.

ఇక సాధనానుష్ఠానం చేసి మోక్షాన్ని పొందేవారికీ పరమాత్మనే ఉపాయంగా స్వీకరించి ఆయనని పొందినవారికీ, ఆయనగురించి తెలిసికొనటంలోనూ, పొందే ఫలంలోనూ తేడా లేదని దేశికసంప్రదాయప్రకారం అర్థం చెప్పటంలో సిద్ధిశబ్దం ప్రయోజనాంతరాలైన ఐశ్వర్యకైవల్యాలని చెప్తుంది. "**సిద్ధయే యతతి**" అని వాటికోసం సాధనాంతరాలను అనుష్ఠించేవారిని చెప్తుంది. "**మాం వేత్తి**" అని వాటికోసం సర్వేశ్వరుడిని ఉపాయంగా స్వీకరించేవారిని చెప్తున్నది. "**తత్త్వతః వేత్తి**" అని ఆయననే ప్రాప్యంగా తెలిసికొని పొందటానికి, ఆయనని సిద్ధోపాయంగానూ, భక్తిప్రపత్తులలో ఒకదానిని సాధ్యోపాయంగానూ స్వీకరించినవారిని చెప్తుంది. "**యారుమోర్ నిలైమైయన...**" అని

సుదుర్లభః"(19), "మాంతు వేద న కశ్చన"(26) ఇతి హి వక్ష్యతే ॥3॥

**భూమిరాపోనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ।**
**అహఙ్కార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా॥ 4**

భా॥ అస్య విచిత్రానన్తభోగ్యభోగోపకరణభోగస్థానరూపేణావస్థితస్య జగతః ప్రకృతిరియం

---

యతనార్థత్వం *యతతామపి సిద్ధానామిత్యనువాదేనాభిప్రేతమిత్యాహ- **మాం విదిత్వా మత్తస్సిద్ధయే యతత** ఇతి। ప్రాప్యస్యైవ ప్రాపకత్వాదికమిహ తత్త్వమ్। *తత్త్వత ఇతి విశిష్టం వేదనం సామాన్యతోఽపి వేదనమాత్రే సత్యేవ హి భవతి; అతో యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి; మద్వేదిషు *కశ్చిన్మాం వేత్తీత్యత్ర కశ్చిదేవ వేత్తి, న ద్వావితి వివక్షా వ్యాసభీష్మాద్యనేకదర్శనాదయుక్తా; కశ్చిద్వేత్త్యేవేతి వివక్షా చాత్ర నిరర్థకా, దౌర్లభ్యవచనవిరుద్ధా చ; అతోఽర్థస్వభావాత్ వక్ష్యమాణసంవాదాచ్చ ఫలితం దుర్లభత్వాభిప్రాయం దర్శయతి-**న కశ్చిది**తి ॥ 3 ॥

4.తా.చం.॥ అథ *భూమిరిత్యాదినా *న త్వహం తేషు తే మయీత్యన్తేన స్వయాథాత్మ్యముపదిశ్యతే। తత్ర ప్రథమం కార్యకారణరూపాచిద్విలక్షణత్వ(తచ్ఛే)శేషిత్వాదిముఖేన దర్శయతి। భూమ్యాదీనాం ప్రకృతికార్యాణామత్ర ప్రకృతిత్వేన ఉచ్యమానత్వాద్వ్యష్టిసృష్ట్యపేక్షయా ప్రకృతిత్వమిహ వివక్షితమిత్యభిప్రాయేణాహ-**అస్యే**తి। కేచిదాహుః- అష్టా

---

ఆళ్వారూ, "**వాఙ్మనసాతిభూమయే....**"ఇత్యాదిగా శ్రీయామునులూ "**న కశ్చిదిత్యభిప్రాయః**" అన్న రామానుజులూ చెప్పినది అతిదుర్లభమైనవాడు అనే అభిప్రాయంచేత అని. "ఒక్కడే తెలిసికొంటున్నాడు, అన్నప్పుడు ఒక్కడే తెలిసి కొంటున్నాడు, ఇద్దరికి తెలియదు అని చెప్పటం కుదరదుగదా! వ్యాసులవారు, భీష్ములవారు మొదలైన చాలామంది సర్వేశ్వరుడిని యథావస్థితంగా తెలిసికొన్నవారుగా కనబడుతున్నదిగనుక, ఒకడు తెలిసికొనటమే చేస్తున్నాడు అని అయోగవ్యవచ్ఛేదపరంగా అర్థం చెప్పటం తెలిసికొన్నవారి దౌర్లభ్యతని చూపే ఈ ప్రకరణానికి అర్థంలేనిదిగా కనపడు తున్నది. "**స మహాత్మా సుదుర్లభః**" ఇత్యాది అధికారిదౌర్లభ్యాన్నిచూపే వచనాలతో విరోధిస్తున్నది. కనుక, అర్థసిద్ధివలన, తరువాత వచ్చే వాక్యాలవలన, స్పష్టమయే అధికారిదౌర్లభ్యమే ఇక్కడ అభిప్రాయపడదగినది అని చూపుతున్నారు అనే తాత్పర్యచంద్రికాభిప్రాయం ఇక్కడ గమనీయం. 3

4.ప్రతిపదార్థం:- ***భూమిః*** = భూమి ***ఆపః*** = నీరు ***అనలః*** = అగ్ని ***వాయుః*** = వాయువు ***ఖం*** = ఆకాశము (అను పంచభూతములును) ***మనః*** = మనసు (మొదలగు ఇంద్రియములును) ***బుద్ధిః*** = మహత్తు ***అహంకారః చ*** = అహంకారమును ***ఇతి*** = అనెడి ***అష్టధా భిన్నా*** = ఎనిమిది విధాలుగా వేరువేరుగానున్న ***ఇయం ప్రకృతిః*** = ఈ ప్రకృతి ***మే ఏవ*** = నాకు చెందినదే అని ***విద్ధి*** = తెలిసికొనుము.

వ్యా.- ఇక నాలుగవ శ్లోకంతో ఆరంభించి పన్నెండవ శ్లోకంవరకూ "**స్వయాథాత్మ్యమ్**" (తననిగురించిన యథార్థజ్ఞానం) అని శ్రీయాములనులచేత గీతార్థసంగ్రహంలో చెప్పబడిన పరమాత్మ తత్త్వజ్ఞానం ఉపదేశించబడు తున్నది. "**తత్త్వతః**" అని వెనకటి శ్లోకంలో చెప్పబడినది వివరించబడుతున్నది. అందులో తానే జీవుడికి నిరపేక్షోపాయ-భూతుడైనవాడు అని చూపటానికి అంగంగా జీవుడు అచిత్తువలె తనకి పరతంత్రుడైనవాడు అని రెండు శ్లోకాలతో చూపటంతో ప్రారంభించి ఈ శ్లోకంలో అచేతనపదార్థం తనకి పరతంత్రమైనది అని చూపుతున్నాడు. కనబడే వ్యష్టిరూపమైన ఈ జగత్తుకి కారణమై, ఎనిమిది విధాలుగా విడివిడిగా ఉన్న ప్రకృతి- నాకు శేషమై, నియామ్యమై, ధార్యమై యున్నది అని చూపుతున్నాడు. (**భూమిః, ఆపః, అనలః, వాయుః, ఖం**)అని ప్రత్యక్షసిద్ధమైన పంచభూతాలనూ ఎత్తుకున్నాడు. ఇది భూతకారణమైన పంచతన్మాత్రలకి ఉపలక్షణం. ఇక ప్రత్యక్షానుమానాలచేత సిద్ధించే కారణవస్తువులను చూపుతాడు. (**మనః**) మనస్సు. ఇది మనస్సుతాలూకు నాయకత్వంలో వ్యవహరించే మిగతా జ్ఞానకర్మేంద్రియాలకి ఉపలక్షణం. (**బుద్ధిః**)బుద్ధిని పోషించటానికి అనుమానంచేతనూ, ఆగమంచేతనూ సిద్ధించేదై, మూలప్రకృతికార్యమై, అహంకారకారణమైన మహాన్ అనే తత్త్వం. (**అహంకారః చ**) అహంకారవాసనకి హేతువుగా అనుమానాగమాలవలన సిద్ధించే భూతేంద్రియకారణమైన తత్త్వం. తత్త్వాలను చెప్పే ప్రకరణం గనుక, బుద్ధిశబ్దంచేత

**గన్ధాదిగుణకపృథివ్యప్తేజోవాయ్వాకాశాదిరూపేణ మనఃప్రభృతీన్ద్రియరూపేణ మహదహఙ్కారరూపేణ చాష్టధా భిన్నా మదీయేతి విద్ధి॥ 4 ॥**

ప్రకృతయః(గ)ఇతిశ్రుతేరిహ భూమ్యాదిశబ్దైస్తన్మాత్రాణి గృహ్యన్తే; మనశ్శబ్దేన మనసః కారణభూతోऽహఙ్కారః; అహఙ్కారశబ్దేన త్వహంకారవాసనాస్పదమవ్యక్తం మూలకారణమితి। ఏవం సమస్తపదముఖ్యార్థభఙ్గక్లేశాద్వ్యష్ట్యపేక్షయా ప్రకృతిత్వం వరమితి భావః। యద్వా, ప్రకృతిశబ్దేన మూలప్రకృతిరేవోచ్యతే; ద్రవ్యైక్యాత్త్వైవాష్టధావస్థితేత్యుచ్యతే; ఏషా హి పూర్వమేకా పశ్చాదష్టధా పరిణతా। అత్ర స్వోపదేశప్రవృత్తస్య ప్రకృతేరష్టవిధత్వాద్యుపదేశో న సఙ్గతః; నచ స్వకీయత్వాత్తత్సఙ్గతిః; తథాత్వేనేతః ప్రాగనుపదిష్టత్వాత్। అతః ప్రత్యక్షాదిసిద్ధపృథివ్యాద్యాకారపరిణతా ప్రకృతిరిహానూద్యతే; స్వస్య తద్విలక్షణత్వ తచ్ఛేషిత్వతన్నియామకత్వాదిసిద్ధ్యర్థం *మే ఇతితస్యాస్స్వకీయత్వం విధీయత ఇత్యభిప్రాయేణోక్తమ్- **మదీయేతి విద్ధీ**తి। పృథివ్యాదీనామితరేతరవైషమ్యార్థం, భోగ్యత్వసిద్ధ్యర్థమనుక్తానాం తన్మాత్రాణాం కార్యవిశేషప్రదర్శనార్థం **చ గన్ధాదిగుణకే**త్యుక్తమ్। ఏతేన భూతోక్తిస్తన్మాత్రోపలక్షణార్థేత్యపి దర్శితమ్। తదభిప్రాయేణ **ఆకాశాదీ**త్యాదిశబ్దోऽపి పఠ్యతే। తన్మాత్రాణాం భూతానాం చానతివిప్రకర్షాత్సంఖ్యానివేశః। మనశ్శబ్దః కరణభూతేన్ద్రియవర్గోపలక్షణార్థ ఇతి దర్శయితుం **మనఃప్రభృతీన్ద్రియరూపేణే**త్యుక్తమ్। బుద్ధ్యహఙ్కారశబ్దయోరత్ర జ్ఞానగర్వాద్యర్థాన్తరభ్రమవ్యుదాసాయ తత్త్వవిశేషవిషయత్వం జ్ఞాపయతి-**మహదహఙ్కారరూపేణే**తి। ఏవం సమష్టివ్యష్టితత్త్వమఖిలముక్తమ్(భవతి)। అత్ర

జ్ఞానాన్నీ, అహంకారశబ్దంచేత గర్వాన్నీ చెప్పేవిగా అర్థం చెప్పటం ఇక్కడ కుదరదు. (**ఇతి అష్టధా భిన్నా ఇయం ప్రకృతిః**) ఈవిధంగా ఎనిమిది రకాలుగా వేరువేరుగా ఈ వ్యష్టికారణం ఉంటుంది. ఉపలక్షణపద్ధతిలో చూపించబడే పంచతన్మాత్రలూ, పది జ్ఞాన,కర్మేంద్రియాలూ కలిసి మూలప్రకృతికార్యమైన ఇరవైమూడు తత్త్వాలూ ఇక్కడ తెలుపబడుతున్నాయి. (**ఇయం ప్రకృతిః**) ఈ కారణంశబ్దస్పర్శరూపరసగంధములనే గుణాలతో కూడిన భూతాలను చెప్పటంచేత భోగ్యవస్తువులు, పంచభూతపరిణామమైన భోగస్థానాలూ, ఇంద్రియాలనీ చెప్పటంచేత భోగోపకరణాలు కూడా చెప్పబడి, ఈవిధంగా మూడురకాలుగానున్న ఈ జగత్తుకి కారణమని మూలప్రకృతి కార్యమై జగత్తుకి కారణమైన సమస్తతత్త్వాలనూ ఎత్తుకున్నాడు. ఈ ఎనిమిదీ మూలప్రకృతికార్యములైనప్పటికీ, వ్యష్టిరూపమైన ఈ జగత్తుకి కారణంగనుక వీటిని ప్రకృతిశబ్దంచేత చెప్పేడు. కొంతమంది భూమి మొదలైన శబ్దాలతో భూమ్యాదులకి కారణమైన పంచ తన్మాత్రలూ, మనః అనే మనస్సుకి కారణమైన అహంకారమూ, బుద్ధిశబ్దంచేత అహంకారకారణమైన మహాన్, అహంకారః అనబడే అహంకారవాసనకి స్థానమైన మూలప్రకృతీ, ఇలాగ – అన్ని పదాలవలననూ "అష్టౌ ప్రకృతయః" అని గర్భోపనిషత్తు అనబడే శ్రుతిలో చెప్పబడిన కారణపదార్థాలే చూపబడ్డాయిగనుక ప్రకృతిశబ్దంచేత ఈ ఎనిమిది కారణపదార్థాలూ చెప్పబడినాయని చెప్తారు. ఈ అర్థంలో బుద్ధిపదంతప్ప మిగతా అన్ని పదాలకీ ముఖ్యార్థాన్ని వదలివేసి అముఖ్యాలైనాయి. అంతకంటే అన్ని పదాలనీ ముఖ్యమైనవిగానే తీసుకొని, వ్యష్టిసృష్టికి కారణాలుగా ఉన్నాయి గనుక, ఇవి ప్రకృతి అనబడుతున్నవి అని చెప్పటం శ్రేష్ఠం. లేదా, ఈవిధంగా ప్రకృతిశబ్దానికి యౌగికార్థం తీసికొనకుండా, మూలప్రకృతి అని రూఢ్యర్థాన్ని గ్రహించి అదే ఈ విధంగా ఎనిమిది విధాలుగా ఉన్నదని ద్రవ్యైక్యంతో చెప్పవచ్చును. ఇలా అర్థంచెప్పుకున్నప్పుడు తరువాతి శ్లోకంలో జీవతత్త్వాన్ని 'ప్రకృతి'అని చెప్పటం విరూపమౌతుంది. కనుక, మొదటి అర్థమే శ్రేష్ఠం. (**ఇయం ప్రకృతిః మే ఏవ**) తరువాతి శ్లోకంనుంచి **విద్ధి** అనే పదాన్ని ఇక్కడ చేర్చుకొని, ఈవిధంగా సమష్టిరూపంగానూ, వ్యష్టిరూపంగానూ ఉన్న ఈ ప్రకృతి నాదే అని తెలుసుకో అని అర్థం చెప్పుకోవాలి. ఈ ప్రకృతికి నేను శేషిని, నియామకుడిని, ధారకుడినీ అయినందువలన దీనికంటే పూర్తిగా భిన్నమైనవాడినై, దీన్ని నిలిపి నడిపిస్తూన్నవాడినిగా, నన్ను తెలుసుకో అని భావం. ఇదివరకే ఇక్కడ ఈ ప్రకృతిని గురించి ఉపదేశించకపోయినా, ప్రత్యక్షానుమానాలచేత సిద్ధమైంది గనుక, ఇది తనది అని విధించటానికి "**ఇయమ్**" అని అనువదిస్తున్నాడు. '**మే**' అనే షష్ఠీవిభక్తితోనున్న పదం సాధారణంగా సంబంధసామాన్యాన్ని చెప్పినా, ఇక్కడ స్వస్వామిభావమైన సంబంధవిశేషాన్ని చూపుతున్నది. ఇట్లా అచేతనపదార్థం నాకు అత్యన్తపరతంత్రమైనది అని చూపబడింది. 4

**అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్।**
**జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్॥ 5**

**భా॥ ఇయం మమ పరా ప్రకృతిః; ఇతస్త్వన్యాం-ఇతోఽచేతనాయాశ్చేతనభోగ్యభూతాయాః ప్రకృతేర్విసజాతీయాకారాం జీవభూతాం పరాం- తస్యా భోక్తృత్వేన ప్రధానభూతాం చేతనరూపాం**

సంబంధసామాన్యవిహితాఽపి షష్ఠీ స్వస్వామిలక్షణసంబన్ధవిశేషపర్యవసితా॥ 4 ॥

5.తా.చం॥ ఏవమచిద్విలక్షణత్వం ప్రతిపాదితమ్; అథ తథాభూతాజ్జీవాదపి విలక్షణత్వం ప్రతిపాద్యతే అపరేయమితి శ్లోకేన। అపరా-అనుత్కృష్టా అప్రధానభూతేత్యర్థః। తుశబ్దోఽత్యన్తవైలక్షణ్యపరః। *ఇతః పరమిత్యేతావత్యైవ స్వరూపభేదే సువచేఽప్యన్యశబ్దో వైజాత్యదృఢీకరణార్థ ఇత్యభిప్రాయేణ **అచేతనాయా** ఇత్యాదికముక్తమ్। *భోక్తా భోగ్యమ్ (శ్వే.1.12) ఇత్యాదిశ్రుత్యనుసారేణ భోక్తృత్వభోగ్యత్వాభ్యాం పరత్వాపరత్వే దర్శితే। *ఇదం జగదితి ప్రమాణసిద్ధనిర్దేశా-

5. ప్రతిపదార్థం:-**మహాబాహో** = విశాలమైన భుజములు గలవాడా, **ఇయం** = ఈ అచేతనప్రకృతి **అపరా** = తక్కువది. **ఇతః** = దీనికంటె **అన్యాం తు** = చాలా భిన్నమైనదీ, **జీవభూతాం** = జీవుడు అని పేరుపొందినదీ **పరాం** = వెనుక చెప్పిన అచేతనప్రకృతికంటే గొప్పదైన **ప్రకృతిం** = ప్రకృతిని, **యయా** = ఏ జీవభూతప్రకృతిచేతనే **ఇదం జగత్** = ఈ జగత్తు అంతా **ధార్యతే** = ధరించబడుతున్నదో, దానిని **మే విద్ధి** = నాకు చెందినది అని తెలిసికో.

వ్యా:- ఇక, ఈ అచేతనపదార్థంవలె దీనికంటే గొప్పదైన చేతనపదార్థంకూడా నాకు అత్యంతపరతంత్రమైనదే అని చూపుతున్నాడు. (**అపరా ఇయమ్**) వెనకటి శ్లోకంలో చెప్పబడిన అచేతనప్రకృతి తక్కువది. తరువాత చెప్పబడబోయే చేతనప్రకృతికంటే, అముఖ్యమైనది అన్నమాట. ఇక దీనికంటే గొప్పది గనుక ముఖ్యమైనదైన చేతనప్రకృతిని చెప్పుతున్నాడు- (**ఇతస్తు అన్యాం**) దీనికంటే పూర్తిగా భిన్నమైనదీ; '**తు**'శబ్దం అతిభిన్నతని తెలుపుతున్నది. చీకటీ, వెలుతురులలాగ భిన్నమైనవి, వేరైనవి అని, జడమై జ్ఞానంలేని అచేతనప్రకృతీ, జ్ఞానమయమై జ్ఞానమున్న చేతనప్రకృతీ అని భావం. అది ఏది అంటే, (**జీవభూతాం**) జీవుడు అని పేరుగలది అన్నమాట. (**పరాం ప్రకృతిం**) గొప్పదైన ప్రకృతిని. "**భోక్తా భోగ్యం**"(శ్వే. 1-12) (భోక్తగా ఉండే జీవుడినీ, అతడికి భోగ్యమైన అచేతనమును) అని శ్రుతిలో చెప్పినట్లు భోగ్యమై అనుభవింపబడేది అయిన అచేతనప్రకృతికంటే, భోక్త (అనుభవించేవాడు) అయిన చేతనప్రకృతి - ఆ కారణంచేతనే గొప్పది అని భావం. చేతనాచేతనాలతోనున్న వ్యష్టిసృష్టిరూపమైన లోకానికి వెనుక చెప్పిన అచేతనప్రకృతివలె ఈ చేతనసమష్టికూడా కారణమైందున ఇది ప్రకృతి అనదగినది అని భావం. వ్యష్టిరూపమైన ఈ అచేతనజగత్తుని ధరించినిలుపుట, ఈ చేతనసమష్టియే అని చూపుతున్నాడు చివరి పాదంలో. (**యయా ఇదం జగత్ ధార్యతే**) ప్రత్యక్కైన (తనకే ప్రకాశించేదైన) ఏ చేతనప్రకృతిచేత ఇది అని చెప్పదగినట్లు పరాక్కైన (ఇతరులకే ప్రకాశించేదైన)ఈ అచేతనజగత్తంతా ధరించబడి నిలుస్తున్నదో, ఆ పరప్రకృతిని అని పూర్వార్ధంతో అన్వయం. తెలివిగా (అవధానంతో) ఉన్నటువంటి జాగ్రదవస్థలోనూ, కలలనుకంటూ ఉండే స్వప్నావస్థలోనూ, సంకల్పంచేత జీవుడు శరీరాన్ని ధరించియున్నాడు అన్నది ప్రత్యక్షస్పష్టం. నిద్రించే దశ అయిన సుషుప్త్యవస్థలో, మూర్ఛావస్థలో స్వరూపంచేత జీవుడు శరీరాన్ని ధరిస్తున్నాడు అని గ్రహించదగును. (**మే ఏవ విద్ధి**) వెనకటి శ్లోకంనుండి ఏవకారాన్ని అధ్యాహారం చేసుకొని, 'ఆ అచేతనప్రకృతినివలెనే ఈ చేతనప్రకృతికూడా సృష్టిస్థితిధారణ,నియమనాలచేత నాచేతనే పాలించబడుతున్నది గనుక నాది అనే తెలిసికొనుము' అని అర్థం చెప్పుకోవాలి. ఈవిధంగా దీనికంటే వేరైనవాడిని, దీని సృష్టిస్థితులకి కారణమై, ధరించేవాడినై, లోపల ప్రవేశించి నియమించేవాడినై శేషిగానున్నవాడిని గనుక, నేనే ఈ చేతనపదార్థానికి నిరపేక్షోపాయభూతుడని తెలిసికొనటమే - మూడవ శ్లోకంలో చెప్పినట్లుగా నన్ను యథావస్థితంగా తెలుసుకొనటం అవుతుందని భావం. ఈ విషయాన్నే"**ఉపాదత్తే సత్తాస్థితినియమనాద్యై శ్చిదచితౌ స్వముద్దిశ్య శ్రీమానితి వదతి వాగౌపనిషదీ। ఉపాయోపేయత్వే తదిహ తవ తత్త్వం న తు గుణౌ అతస్త్వాం శ్రీరంగేశయ! శరణ మవ్యాజమభజమ్॥**" (శ్రీమన్నారాయణుడైనవాడు సృష్టిస్థితినియమనధారణములచేత అచేతనమునువలె, చేతనవస్తువునికూడా తనకు ప్రయోజనంగా చేసుకొంటున్నాడు" అని ఉపనిషద్వాక్యాలు ఉద్ఘోషిస్తున్నాయి. కనుక,

**మదీయాం ప్రకృతిం విద్ధి; యయేదం అచేతనం కృత్స్నం జగద్ధార్యతే॥ 5 ॥**

**ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ।**
**అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా॥** **6**

**భా॥ ఏతచ్చేతనాచేతనసమష్టిరూపమదీయప్రకృతిద్వయయోనీని బ్రహ్మాదిస్తమ్బపర్యన్తాన్యు-చ్చావచభావేనావస్థితాని చిదచిన్మిశ్రాణి మదీయాని సర్వాణి భూతానీత్యుపధారయ । మదీయప్రకృతిద్వయ**

సఙ్కోచాత్ **కృత్స్న**మిత్యుక్తమ్। తత్ర *ఇదమితి పరాక్త్వనిర్దేశేన సూచితమచేతనత్వమ్। ఇదం చ ధారణం జాగరాదిషు సఙ్కల్పత ఇతి ప్రత్యక్షాదిసిద్ధమ్; అన్యదాఽపి స్వరూపతో ధారణమితి ॥ 5 ॥

6.తా.చం॥ ఏవం సమష్టిదశోక్తా; *ఏతద్యోనీత్యర్ధేన తు వ్యష్టిరుచ్యతే; *అహం కృత్స్నస్యేతి తు సమష్టివ్యష్ట్యో స్సఙ్కలితయోః కార్యత్వాది కథనమ్, *సర్వాణి భూతానీతి చిదచిన్మయకార్యనిర్దేశాత్। ఏతచ్ఛబ్దః ప్రస్తుతప్రకారప్రకృతి-పురుషపరామర్శీ; న తు ప్రకృతిమాత్రపర ఇతి దర్శయతి-**ఏతచ్చేతనే**త్యాదినా। ఏతేన స్వరూపతః నిర్వికారస్యాపి చేతనస్య దేవాదిశరీరేన్ద్రియతదధీనజ్ఞానక్రియాభోగాదివిశిష్టవేషాపేక్షయా తత్పూర్వాచిత్కల్పావస్థస్య ప్రకృతిత్వముపపన్న మితి సూచితమ్। వ్యాఖ్యేయే మదీయానీత్యేతన్న దృశ్యతే; తత్కథమత్ర నిర్దిశ్యత ఇత్యత్రాహ- **మదీయప్రకృతిద్వయ-యోనీనీ**తి। ఇతిశబ్దాప్రయోగేఽపి వాక్యార్థసిద్ధావితిశబ్దః స్వకీయత్వపరామర్శార్థ ఇతి భావః। భగవదభిప్రాయస్థవచన-

ఉపాయత్వము, ఉపేయత్వము నీకు స్వభావసిద్ధములు (ఇతరపదార్థాలకువలెనే) తెచ్చిపెట్టుకొన్నవి కాదు. రంగనాథా! ఈ కారణంచేతనే నిన్ను నేను ఒక వ్యాజాన్ని అపేక్షించని ఉపాయంగా ఆశ్రయించేను) అని శ్రీపరాశరభట్టరువారు ప్రసాదించేరు. (**మహాబాహో**) "గొప్పవైన భుజములుగలవాడా! నీ భుజములవలెనే జ్ఞానంకూడా గొప్పదై ఈ సత్యాన్ని తెలిసికొనవలెనుగదా!" అని భావం. 5

6.ప్రతిపదార్థం,-**ఏతద్యోనీని** = ఈ చేతనాచేతనసమష్టిని కారణముగా గల **సర్వాణి భూతాని** = (బ్రహ్మ మొదలుగా గడ్డిపరక వరకున్న) సమస్తవస్తువులును **ఇతి** = నాకు చెందినవేనని **ఉపధారయ** = తెలిసికొనుము. **తథా** = అట్టి పరిస్థితులలో **అహం** = నేను **కృత్స్నస్య జగతః** = ఈ సమస్తజగత్తుకును **ప్రభవః** = ఉత్పత్తిస్థానముగను **ప్రలయః** = లయస్థానముగను (శేషిగాను) ఉన్నాను.

వ్యా.:- సమష్టి తత్త్వాలు తనవే అని ఇంతవరకూ చెప్పేడు. ఇక వ్యష్టితత్త్వాలుకూడా తనవే అనే విషయాన్ని చెప్పి సమష్టివ్యష్టిరూపమైన సమస్తానికీ తానే కారణమని చూపుతున్నాడు. (**ఏతత్ యోనీని**) వెనకటి రెండు శ్లోకాలలోనూ ప్రకృతిగా(కారణంగా) చెప్పబడిన చేతనసమష్టి, అచేతనసమష్టి అనే రెండింటినీ కారణంగా గల. (**సర్వాణి భూతాని**) బ్రహ్మనుండి గడ్డిపరకవరకూ హెచ్చుతక్కువలుగలవిగా కనబడుతూండే చేతనాచేతనమిశ్రమైన ఈ సమస్తమైన పదార్థములును. దీనివలన స్వరూపంచేత నిర్వికారమైనప్పటికీ, చేతనవస్తువు - దేవ, మనుష్య, తిర్యక్, స్థావరములు అనబడే వ్యష్టిశరీరములను పొందేటప్పుడు, ఆయా శరీరాలకి అనుగుణమైన జ్ఞానం, క్రియ, భోగం, మొదలైనవాటితోనున్నవాడు గనుక, వ్యష్టిస్థితిలో అచిత్తుతో తేడా లేని దశకంటే భిన్నమైన వికారాన్ని పొందినవాడు గనుక, చేతనసమష్టి చేతనవ్యష్టికి కారణంకావటానికి లోటులేదు అని తెలుస్తున్నది. (**ఇత్యుపధారయ**) వ్యష్టిపదార్థాలైన ఇవన్నీ వెనకచెప్పినసమష్టిపదార్థాలవలెనే నావే అని తెలుసుకో. నావైన రెండుప్రకృతులనీ కారణంగా గల ఇవికూడా నావే కావాలిగదా అని భావం. "**సర్వాణి భూతాని ఏతద్యోనీని**" (సమస్తమైన వ్యష్టిపదార్థాలున్నూ. ఈ రెండు ప్రకృతులనీ కారణంగా గలవే) అనే ఇంతవరకు ఇక్కడ భావించబడితే, "**మే విద్ధి**" అన్నప్పటివలెనే "**ఏతద్యోనీని ఉపధారయ**" అన్నదే సరిపోతుంది. కనుక, ఇక్కడ అధికమైన "ఇతి" శబ్దం వెనకటి శ్లోకంలో చెప్పబడినట్లుగనే ఇదికూడా "**మదీయం**"(నాది) అని తెలుపుతున్నది. ఇట్లా, సమష్టిపదార్థాలవలె వ్యష్టిపదార్థాలుకూడా, నావే అని చెప్పటమైంది. ఇక కారణమైన ఈ సమష్టిపదార్థాలు, కార్యములైన ఈ వ్యష్టిపదార్థాలు, అనే తేడా లేకుండా అన్నింటికీ నేనే కారణమైనవాడిని. శేషమైన అచేతనంతోబాటు శేషియైన చేతనపదార్థాలూ అనే తేడా లేకుండా అన్నింటికీ నేనే శేషిగా ఉన్నవాడిని అని చూపుతున్నాడు ఉత్తరార్థంలో. (**తథా**) ఈవిధంగా సమస్తజగత్తూ వెనుక చెప్పిన రెండు

**యోనీని హి తాని మదీయాన్యేవ । తథా ప్రకృతిద్వయయోనిత్వేన కృత్స్నస్య జగతః తయోర్ద్వయోరపి మద్యోనిత్వేన మదీయత్వేన చ కృత్స్నస్య జగతః అహమేవ ప్రభవోహమేవ చ శేషీత్యుపధారయ। తయోశ్చిదచిత్సమష్టిభూతయోః ప్రకృతిపురుషయోరపి పరమపురుషయోనిత్వం శ్రుతిస్మృతిసిద్ధం। మహానవ్యక్తే లీయతే। అవ్యక్తమక్షరే లీయతే। అక్షరం తమసి లీయతే। తమః పరే దేవ ఏకీ భవతి(సు.2) విష్ణోస్స్వరూపాత్పరతోదితే ద్వే రూపే ప్రధానం పురుషశ్చ విప్ర(వి.పు.1.2.24), ప్రకృతిర్యా మయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని। పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః।**

రూపత్వాదత్ర మదీయశబ్దోక్తిః। **తథే**త్యత్ర తథాసతీత్యర్థః। తస్యైవవివరణమ్-**ప్రకృతిద్వయే**త్యాది । పూర్వోక్తశేషిత్వాది సముచ్చయార్థో వా తథాశబ్దః । ప్రభవప్రలయశబ్దావత్రోత్పత్తిలయస్థానపరౌ। నను *అజామేకామ్(శ్వే.4.5), *నిత్యో నిత్యానాం (క.5.12), *ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి(గీ.13.19) ఇత్యాదిషు సత్సు కార్యవిషయకృత్స్నశబ్దేన ప్రకృతిద్వయస్యాపి సంగ్రహః కథమవగమ్యత ఇత్యత్రాహ-**చిదచిత్సమష్టీ**తి। ప్రకృతిపురుషయోః పరమాత్మని ప్రలయ శ్రుతిబలాత్తయోస్తస్మాదుత్పత్తిరపి శ్రుతిసిద్ధైవ స్యాదిత్యభిప్రాయేణోపాదత్తే-**మహా**నితి। ప్రకృతిపురుషయోః పరమాత్మని లయో నామ క్షీరేనీరస్యేవ విభాగానర్హస్సంశ్లేషవిశేషః। తేన ద్రవ్యస్వరూపస్య నిత్యత్వాత్ *అజామిత్యాదేరవిరోధః। ఉక్తార్థే స్మృతిముదాహరతి-**విష్ణో**రితి। పరతోదితే పరత ఉదిత ఇత్యర్థః; ఆర్షస్సన్ధిభేదః। యద్వా, స్మృతిరపీయం ప్రలయపరైవ, తత్ప్రకరణస్థత్వాత్। దో అవఖణ్డనే ఇత్యత్ర దితే ఇతి నిష్పన్నం పదమ్; పృథగ్భూతే ఇత్యర్థః। తే ప్రలయదశాయామపి ప్రధానపురుషేశ్వరాణాం మిథః స్వరూపభేదోఽస్త్యేవేత్యుక్తం భవతి। అదితే ఇతి వా పదచ్ఛేదః। అపృథగ్భూతే ఇత్యర్థః;

ప్రకృతులను కారణంగా గలదనిన్నీ, ఆ రెండూ నన్ను కారణంగాగలవి గనుక, (**కృత్స్నస్య జగతః అహం ప్రభవః ప్రళయః**) కారణమైన సమష్టిపదార్థాలు, కార్యములైన వ్యష్టిపదార్థాలూ అనే భేదం లేకుండా, సమస్తమైన జగత్తుకీ నేనే ఉత్పత్తిస్థానము, లయస్థానము అయినవాడిని; కారణమైనవాడిని అన్నమాట. '**తథా**' అంటే '**తథా సతి**' అని, పూర్వార్థంలో చెప్పబడినదానిని కారణంగా చేస్తున్నది. ఈవిధంగా కారణత్వాన్ని చెప్పటం "**మే**" అని వెనకటి శ్లోకాల్లో చెప్పబడిన శేషిత్వానికి ఉపలక్షణం. అచేతనం చేతనుడికి శేషంగానూ, చేతనుడు అచేతనానికి శేషిగానూ ఉన్నప్పటికీ, రెండూ నాకు శేషములుగా ఉన్నవే. నేను వీటికి శేషిగా ఉన్నానని భావం. "**తథా**" అని నేరుగానే వెనకటి శ్లోకాల్లో చెప్పబడిన శేషిత్వాన్ని చెప్తున్నదని అనుకోవచ్చు. ఇక్కడ ఒక ఆక్షేపం వస్తున్నది. "**అజాం ఏకాం**" (శ్వే.4-5)అని మూలప్రకృతినీ, "**నిత్యో నిత్యానామ్**॥ (కఠ.5-12) అని జీవుడినీ జన్మమరణాలు లేని నిత్యవస్తువులుగా చెప్పబడగా పరమాత్మని వాటికి కారణంగా ఇక్కడ ఎలా చెప్పగలం? అన్నదే ఆ ఆక్షేపం. ప్రకృతిపురుషులు స్వరూపంచేత నిత్యములైనప్పటికీ నామరూపాలతోనున్న స్థూలస్థితిని పొందటాన్ని బట్టి పరమాత్మనుండి పుడుతున్నవనీ, నామరూపాలులేని సూక్ష్మదశని పొందటాన్నిబట్టి పరమాత్మలో లయిస్తున్నవనిన్నీ శ్రుతిస్మృతులు చెప్పటంచేత వాటిని కార్యవస్తువులుగానూ పరమాత్మని వాటికి కారణవస్తువుగానూ గ్రహించాలి అని ఈ ఆక్షేపానికి సమాధానం. శ్రుతి స్మృతులు ఆవిధంగా ఎక్కడ చెప్తున్నాయి అంటే, "**మహానవ్యక్తే లీయతే। అవ్యక్తం అక్షరే లీయతే। అక్షరం తమసి లీయతే। తమః పరే దేవ ఏకీ భవతి** (**సు.2**)(మహాన్ అవ్యక్తంలో లయిస్తున్నది, అవ్యక్తం అక్షరంలో లయిస్తున్నది, అక్షరం తమస్సులో లయిస్తున్నది, ఆ తమస్సు పరమాత్మలో ఏకమౌతున్నది) అనే శ్రుతివాక్యంలో ప్రకృతి, పురుషుడు ఈ ఇద్దరూ పరమాత్మలో లయం పొందుతున్నారని చెప్పబడుతున్నది. లయమంటే నీళ్ళు పాలలో కలిసినట్లుగా విడదీయటానికి వీలులేని దశని పొందటమే అవుతుంది. ఇట్లా, ప్రకృతిపురుషుల స్వరూపం నాశం లేనివిగనుక, "**అజామేకాం**" అనీ, **నిత్యో నిత్యానాం**" అన్న శ్రుతులకి విరోధం లేదు. **విష్ణోస్స్వరూపాత్పరతోదితే ద్వే రూపే ప్రధానం పురుషశ్చ విప్ర**(**వి.పు.1.2.24**)(ఓ బ్రాహ్మణా! పరుడైన విష్ణువుయొక్క స్వరూపంలోంచి ప్రకృతిన్నీ, పురుషుడున్నూ అనే రెండు రూపాలు పుట్టేయి.(లేదా వేరుపడ్డాయి, లేదా లయమైనాయి) అనిన్నీ, **ప్రకృతిర్యా మయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని। పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః। విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే॥**(**వి.పు.6.4.30,31**) (వ్యక్తరూపంగానూ, అవ్యక్తరూపంగానూ నాచేత చెప్పబడిన

**విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే॥ (వి.పు.6.4.30,31) ఇత్యాదికా హి శ్రుతిస్మృతయః॥ 6॥**

**మత్తః పరతరం నాన్యత్ కిఞ్చిదస్తి ధనఞ్జయ।**

**భా॥ యథా సర్వకారణస్యాపి ప్రకృతిద్వయస్య కారణత్వేన సర్వాచేతనవస్తుశేషిణశ్చేతనస్యాపి శేషిత్వేన కారణతయా శేషితయా చాహం పరతరః; తథా జ్ఞానశక్తిబలాదిగుణయోగేన చాహమేవ పరతరః।**

తేన విభాగానర్హః సంశ్లేషవిశ్లేష ఉక్తో భవతి; ప్రలయప్రకరణస్థత్వాదత్రాపి పూర్వోత్తరోపాదీయమానశ్రుతిస్మృతిసమానార్థ-త్వాభిప్రాయాచ్చ । స్వాభిమతార్థే స్ఫుటార్థం వచనముదాహరతి-**ప్రకృతి**రితి॥ 6 ॥

7.తా.చం.॥ *మత్తః పరతరమిత్యత్ర పూర్వోక్తస్యైవార్థస్య వ్యతిరేకేణ దృఢీకరణమాత్రపరత్వే మన్దప్రయోజనత్వమ్; అహం పరతర ఇత్యేవంరూపేణ పూర్వమనుక్తేశ్చ తద్వ్యతిరేకనిషేధోఽపి నాతీవోచితః। అతోనుపదిష్ట పూర్వార్థపరత్వమేవ శబ్దస్య సంభవదపరిత్యాజ్యమిత్యభిప్రాయేణాహ-**యథే**తి। పూర్వశ్లోకస్థతథాశబ్దోఽత్రానుషక్తః; తతస్యానన్త మహావిభూతియోగేఽనన్తగుణయోగే దృష్టాన్తిత ఇత్యభిప్రాయేణాహ-**తథా జ్ఞానశక్తీ**తి। శేషిత్వేనేత్యన్తమర్థస్థితి ప్రదర్శనమ్; కారణతయా శేషితయా చేతి పరతరత్వప్రకారకథనమిత్యపునరుక్తిః। నన్వహమేవేత్యవధారణమశక్యమ్, స్వస్మాత్పరతర-

ప్రకృతీ, పురుషుడూ అనే ఈ రెండు తత్త్వాలూ పరమాత్మలో లయమౌతున్నాయి. అందరికీ ఆధారుడూ, పరమేశ్వరుడూ అయిన పరమాత్మకూడా వేదాల్లోనూ, వేదాంతాల్లోనూ విష్ణువనే పేరుగలవాడుగనే ఘోషించబడుతున్నాడు) అని వేదాన్ని వివరించటానికి వచ్చిన శ్రీవిష్ణుపురాణం మొదలైన స్మృతులుకూడా ఈ అర్థాన్నే స్పష్టంగా ఉద్ఘోషించేయి. ఇట్లు, సమష్టివ్యష్టిరూపమైన సమస్తజగత్తుకీ, తానే కారణంగానూ, శేషిగానూ ఉన్నవాడు అని చెప్పబడింది. 6.

7.ప్రతిపదార్థం:-**ధనఞ్జయ** = అర్జునా! **మత్తః** = నాకంటె **అన్యత్ కిఞ్చిత్ అపి** = వేరైనవాటిలో ఏదియును **పరతరం నాస్తి** = చాల గొప్పదైనదిగా లేదు **ఇదం సర్వం** = ఈ సమస్తవస్తువులును **సూత్రే** = దారముతో మాలగా గ్రుచ్చబడిన **మణిగణాః** = రత్నములు అల్లబడినట్లు **ఇవ మయి ప్రోతమ్** = నాయందే నేయ(అల్ల)బడియున్నవి.

వ్యా:- అచేతనపదార్థాలవలె చేతనపదార్థాలుకూడా నావే గనుక నేనే దానికి ఉపాయంకాదగిన వాడను అని వెనుకటి శ్లోకాల్లో చెప్పేడు. ఆ చేతనపదార్థాలకంటే, జ్ఞానం, శక్తి మొదలైనవాటిలో చాలా గొప్పవాడిని కనుక నేనే ఉపాయం కాదగినవాడిని అని దృఢపరుస్తున్నాడు ఈ శ్లోకపుపూర్వార్ధంతో. వెనుకటి శ్లోకంలోంచి **తథా** అనే శబ్దాన్ని ఇక్కడకి అధ్యాహరించుకోవాలి అంటే తెచ్చుకోవాలి. (**తథా**) వెనకటి శ్లోకంలో చూపించిన కారణత్వ,శేషిత్వాలకు ఒక అర్థం ఇక్కడ ఇకపైన చూపబడుతుంది. వ్యష్టిపదార్థం సమస్తానికీ కారణమైన రెండు ప్రకృతులకును కారణంగా ఉండటంద్వారానూ, సమస్తమైన అచేతనపదార్థాలకీ శేషిగా ఉండే చేతనపదార్థాలకికూడా శేషిగా ఉండటంద్వారానూ, కారణత్వంతోటీ, శేషిత్వంతోటీ, నేనే ఎలా చాలా శ్రేష్ఠమైనవాడిగా ఉన్నానో, అదేవిధంగా సాటిలేని జ్ఞానం శక్తి, బలం మొదలైన గుణాలను కలిగి ఉండటంచేతకూడా నేనే చాలా శ్రేష్ఠమైనవాడిని అన్నమాట. వెనకటి శ్లోకంలో అన్వయముఖంగా చెప్పిన అర్థాన్నే ఇక్కడ వ్యతిరేకముఖంగా చెప్పవచ్చునుకదా అంటే, ఆవిధంగా చెప్పటంవల్ల ప్రయోజనం తక్కువగా ఉంటుంది గనుకనూ, వెనుకటి శ్లోకంలో "చేతనుడు అచేతనంకంటే మీదివాడు, వాటికంటే మీదివాడిని నేను" అనే అర్థం శాబ్దంగా చెప్పబడలేదుగనుకనూ, అందులో శాబ్దంగా చెప్పబడని గుణాలవలన వచ్చే శ్రేష్ఠతే ఇక్కడ వ్యతిరేకముఖంగా నిర్ధారించబడుతున్నది అని గ్రహించాలి. **తథా**శబ్దంతో వెనకటి శ్లోకాల్లో చెప్పబడిన అనంతమహావిభూతిత్వాన్ని దృష్టాంతంగా చేసి, అలాగనే అనన్తగుణాలు గలవాడు అని ఇక్కడ చూపబడుతున్నది. (**మత్తః అన్యత్ కిఞ్చిత్ పరతరం నాస్తి**) నాకంటె వేరైన జ్ఞానము, బలము మొదలైన కల్యాణగుణాలుగల చేతనవస్తువుల్లో ఏదీ ఆ గుణాలలో పరతరంగా- చాలా గొప్పదైనదిగా లేదు. "**మత్తః పరతరం కించిత్ నాస్తి**" (నాకంటే గొప్పదైనది ఏదీ లేదు) అని అన్వయించకుండా ఉన్నది. పైగా, నాకంటే, గొప్పది లేదు" అని చెప్పినందున, సమమైనది ఉంటుందా? అనే సందేహం తొలగించబడలేదు. ఈ రెండు కొఱతలూ లేకుండా ఉండటానికి, "**మత్తః అన్యత్ కించిత్ పరతరం నాస్తి**" (నాకంటే (జ్ఞానం, బలం మొదలైన కల్యాణగుణాలలో)చాలా గొప్పది లేదు) అనే అర్థం తీసుకోవాలి. "**పరతరం నాస్తి**"(చాలా గొప్పది

**మత్తోన్యత్- మద్వ్యతిరిక్తం జ్ఞానబలాదిగుణాన్తరయోగి కిఞ్చిదపి పరతరం నాస్తి॥**

**మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥ 7**

**భా॥ సర్వమిదం చిదచిద్వస్తుజాతం కార్యావస్థం కారణావస్థం చ మచ్ఛరీరభూతం సూత్రే మణిగణావదాత్మతయాఽవస్థితే మయి ప్రోతమ్-ఆశ్రితమ్। *యస్య పృథివీ శరీరమ్(బృ.5.7.3),**

---

నిషేధేఽపి సమనిషేధాప్రతీతేరిత్యత్రాహ-**మత్తోఽన్యత్ మద్వ్యతిరిక్తమి**తి। అయమభిప్రాయః-మత్తః ఇతి పఞ్చమీ న పరతరమిత్యనేనాన్వితా, తథా సత్యన్యశబ్దానన్వయప్రసఙ్గాత్; అతో మత్తోఽన్యత్పరతరం నాస్తీత్యన్వయే అహమేవ పరతర ఇతి ఫలితమ్; తతశ్చ సమాభ్యధికదరిద్రత్వముక్తం భవతి-ఇతి। **జ్ఞానబలాన్తరయోగి కిఞ్చిదపీ**త్యనేన బ్రహ్మేశానాదయోఽధికారిణః పరిశుద్ధాత్మానశ్చ క్రోడీకృతాః। ఏవం భూమిరాపః(4) ఇత్యాదినా నిరపేక్షప్రకృతిపరిణామవాదః, కేవలచేతన-సన్నిధిమాత్రపరిణామిత్వం, ప్రకృతిపురుషయోరీశ్వరం ప్రత్యశేషత్వవాదశ్చ నిరస్తః। *మత్తః పరతరమిత్యనేన తు త్రిమూర్త్యైక్యసామ్యోత్తీర్ణవ్యక్త్యన్తరప్రవాహేశ్వరపక్షాః ప్రతిక్షిప్తాః॥

అథ పూర్వోక్తసర్వోపాదానత్వప్రసక్తసవికారత్వపరిహారార్థం పృథక్సిద్ధప్రకృతిపురుషాదివాదనిరాసార్థం చ సర్వాధారత్వముఖేన సర్వశరీరిత్వముచ్యతే *మయీత్యర్ధేన। *సర్వమిదమిత్యనేన సర్వావస్థసమస్తచిదచిద్వస్తుసంగ్రహ

---

ఏదీ లేదు) అనటంచేత సామాన్యజీవులకంటే, బ్రహ్మ, రుద్రుడు ఇంద్రుడు మొదలైన అధికారిపురుషులు, నిత్యులు, ముక్తులున్నూ వెనక చెప్పిన కల్యాణగుణాల్లో ఉత్తములైనప్పటికీ వారికంటే అధికుడనైన నావలె చాలా అధికులైనవారు ఎవరూ లేరని చెప్పినట్లైనది. (**ధనంజయ**) నువ్వు సమస్తసంపదలను జయించిన ధనంజయుడివై జ్ఞానం, బలం మొదలైనగుణాల్లో మిగతావారికంటే అధికుడివైయున్నట్లు నేను ఆగుణాల్లో నిన్నూ నీకంటే అధికులైన వారందరికంటెనుకూడా అధికుడిని అని భావం. ఇట్లు జ్ఞానం, బలం, మొదలైన కల్యాణగుణాల్లో తనకి సాటియైనవారుగాని తనకంటె అధికులుగాని వేరొకరు లేరని చెప్పబడింది. "**న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే**" (శ్వే.) (అతనికి సాటియైనవారుగాని అధికులుగాని కనబడలేదు). "**ఒత్తార్ మిక్కారైయిలైయాయ మామాయా' – ఈ సారస్యాతిశయమునకు సమమైనవాడుగాని, అధికుడుగాని లేడు అనిచెప్పదగిన సమాభ్యధికదరిద్రుడవై, ప్రతిక్షణమును అనుభవించుచున్నను అపూర్వమైనదానివలె విస్మయమును కలిగించు మహాశ్చర్యములను గలవాడా!**" (తి.వా.మొ.2-3-2) అని ఉభయవేదాంతాలున్నూ ఈ అర్థాన్నే ఉద్ఘోషిస్తున్నాయి. ఇట్లా, "**భూమిరాపః**"(4) అని ప్రారంభించి మూడు శ్లోకాల్లో "ఈశ్వరుడిని అపేక్షించకుండా మూలప్రకృతియే లోకంగా పరిణమించింది" అనే వాదమూ, "పురుషుడి సన్నిధిమాత్రంచేతనే మూలప్రకృతి పరిణమిస్తున్నది" అనే వాదమూ, "ప్రకృతి, పురుషుడు ఈశ్వరశేషమైనవి కావు" అనే వాదమూ నిరస్తములైనాయి. "**మత్తః పరతరం**" అనే శ్లోకార్థంతో "ముగ్గురుమూర్తులూ ఒకటే", "ముగ్గురుమూర్తులూ సరిసమానమే" "మూడుమూర్తులకంటే అధికుడైన మరొకడే పరమాత్మవస్తువు", "ముగ్గురు మూర్తులలో బ్రహ్మగాని, శివుడుగాని వారిలో ఒకడు పరమాత్మ", "ముమ్మూర్తులు ఒక్కొక్కరూ ఒక్కొక్క కల్పంలో పరమాత్మగా ఉంటారు" అనే వాదాలు నిరసించబడినాయి. ఇట్లు ఇంతవరకూ తానే జగత్తుకి కారణం గనుకనూ, శేషిగనుకనూ, కల్యాణగుణాల్లో ప్రధానుడు గనుకనూ, ఆయనే చేతనులకు మోక్షంలో ప్రాప్యుడూ, మోక్షోపాయమైయుండదగినవాడు అని పూర్వార్ధంతో నిర్ధారించబడినది.

ఇక వెనకటి శ్లోకాల్లో తనకి చెప్పిన ఉపాదానకారణత్వంవలన కలిగే స్వరూపవికారశంకను తొలగించటానికి, ప్రకృతి,పురుషులు ఇద్దరూ తనకంటే వేరైనవేనా అనే శంకని తీర్చటానికీ, చేతనవస్తువనీ అచేతనవస్తువనీ తేడా లేకుండా రెండూకూడా తనకి శరీరమయి, అత్యంతము పరతంత్రమైనవేగనుక తానే చేతనులకు ఉపాయమని తెలుపటానికిన్నీ సర్వాధారత్వాన్ని చెప్పటంద్వారా, తానే సర్వశరీరి అని శ్లోకపు ఉత్త-రార్థంతో చూపుతున్నాడు. (**సర్వం ఇదం**) కార్యదశలోనూ, కారణదశలోనూ ఉన్న ఈ సమస్తచేతనాచేతనములును (**సూత్రే మణిగణాః ఇవ మయి ప్రోతం**) గట్టిదారంతో గుచ్చి కూర్చబడిన రత్నాలవలె నాతో చేర్చిఅల్లబడినవి.

***యస్యాత్మా శరీరం(బృ.5.7.22) *ఏషసర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః(సు.7) ఇత్యాత్మశరీరభావేనావస్థానం చ జగద్బ్రహ్మణోరన్తర్యామిబ్రాహ్మణాదిషు సిద్ధమ్ ॥7॥**

**భా॥ అతస్సర్వస్య పరమపురుషశరీరత్వేనాత్మభూతపరమపురుషప్రకారత్వాత్సర్వప్రకారః**

---

ఇత్యభిప్రాయేణోక్తం-చిదచిద్వస్తుజాతమిత్యాది। సూత్రమణిగణదృష్టాన్తసామర్థ్యాత్ ప్రోతమిత్యనేన చానుప్రవేశా-శ్రయాశ్రయిభావప్రతీతేశ్శరీరలక్షణమపి సూచితమిత్యభిప్రాయేణ-**మచ్ఛరీరభూత**మిత్యాదికముక్తమ్। ఏకస్యైవ సర్వాధారత్వమనుప్రవిష్టస్య గూఢత్వమాధేయభూతప్రకృత్యాద్యధీనస్థితివిరహశ్చ సూత్రదృష్టాన్తసిద్ధః। ప్రోతశబ్దేన సూత్రవద్బహిర్వ్యాప్త్యభావప్రతీతివ్యుదాసాయాహ-**ఆశ్రిత**మితి। అత్ర సుబాలోపనిషద్వాక్యోపాదానమన్తర్యామిణో నారాయణత్వవ్యక్త్యర్థమన్తర్యామిబ్రాహ్మణానుక్తతత్త్వాన్తరసంగ్రహార్థం చ॥ 7 ॥

8-11.తా.చం.॥ ఏవం భూమిరాపః(4) ఇత్యాదినాభేదశ్రుత్యర్థః ఉపబృంహితః। *మయిసర్వమ్(7) ఇతి తు ఘటకశ్రుత్యర్థః। అథ తదుభయనిర్వాహకాభేదశ్రుత్యర్థోపబృంహణం క్రియత ఇత్యభిప్రాయేణాహ-**అత** ఇతి। కేచిత్

---

దారంతో అల్లబడిన రత్నాలకీ ఇతరవస్తువులకీ, వాటిమధ్యని దూరి వాటిని నిలబెట్టియుంచే దారాన్ని తనకి దృష్టాంతంగా చెప్పటంచేత, స్వేతరచేతనాచేతనవస్తువులు తనకి శరీరమనీ, తాను వాటికి ఆత్మ అనీ చూపుతున్నాడు. ఒకేదారం అన్ని రత్నాలకీ ఆధారమైనట్లు తాను మిగిలిన సమస్తవస్తువులకీ ఆధారమైనవాడనీ, దారం రత్నాల్లో ఎలా కనబడకుండా దూరి ఉంటుందో, ఆవిధంగా తాను స్వేతరసమస్తవస్తువులలో కనబడకుండా ఆత్మగా ఉంటాడనీ, రత్నాలమీద దారంతాలూకు స్థితి ఆధారపడి ఉండనట్లుగా, ప్రకృతిపురుషులకు అధీనమైనది కాదు తన స్థితి అనిన్నీ, సూత్రదృష్టాంతంచేత తెలుపుతున్నాడు. ఇట్లు ఎన్నోరకాలుగా సూత్రదృష్టాంతం సరిపోయినా, **"అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"**(లోకంలోనున్న సమస్తపదార్థాల్లోనూ లోపలా, బయటాకూడా వ్యాపించి ప్రకాశిస్తున్నాడు నారాయణుడు) అని ఉపనిషత్తు చెప్తూండటంచేత దారంలాకాకుండా, ఈయన సమస్తపదార్థాలనూ, వాటికి లోపలా, బయటా కూడా వ్యాపించియున్నవాడు నారాయణుడనేవిషయం తెలుసుకొన దగినది. ఇలాగ, సమస్తమూ ఈయనకు శరీరంగానూ, ఇతడు సమస్తానికీ ఆత్మగా ఉన్నవాడనీ **"యస్య పృథివీ శరీరం"**(బృ.5.7.3)అని ప్రారంభించి, **"యస్య ఆత్మా శరీరం"**(బృ.5.7.22)వరకూ అంతర్యామిబ్రాహ్మణంలోనూ, సుబాలోపనిషద్వాక్యాల్లోనూ ఉపనిషత్తులు ఉద్ఘోషిస్తున్నవి. సుబాలోపనిషత్తు **"ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః"** (ఇతడే సర్వభూతములకు అంతరాత్మగా, హేయరహితుడై, అప్రాకృతుడై సాటిలేని దేవుడైన నారాయణుడు) అని ఇతడిని నారాయణుడని చూపి, **"శరణం గతిః నారాయణః"** అని ఇతడే నిరుపాధికప్రాప్యుడని, ప్రాపకుడనీ చూపుతున్నదని ఇక్కడ తెలియదగును. ఈవిధంగా ఇంతవరకూ సమస్తచేతనాచేతనపదార్థాలకీ కారణంగానూ, శేషిగానూ ఆత్మగానూ చేతనులకంటే గుణాల్లో శ్రేష్ఠుడుగా నున్నందువలన చేతనులకి సహజమైన ఉపాయోపేయాలుగానున్నవాడు తానేనని చెప్పేడన్నమాట. 7.

8-11. లోకంలో మిగతావస్తువులుకూడా ప్రాప్యాలుగానూ, ప్రాపకాలుగానూ కనబడుతున్నందువలన నేనే ప్రాప్యప్రాపకాలుగానున్నవాడిని అని ఎలా చెప్తాడు? అనే సందేహంవస్తే, ఒక్కొక్క పదార్థంలోనూ ఉన్న ప్రాప్యత్వ ప్రాపకత్వములకు నిశ్చయమైన శ్రేష్ఠతలు నిజానికి తన అధీనమైనవే అనేవిషయాన్ని వాటితో సామానాధి-కరణ్యప్రయోగంచేసి ఇక నాలుగు శ్లోకాలతో చూపుతున్నాడు. అప్పులు(జలములు) మొదలైన సమస్తపదార్థాలూ వెనుక చెప్పినట్లుగా పరమపురుషశరీరంగా ఉంటూండి ఆత్మ అయిన ఆయనకు ప్రకారమైనందువలన, ఆ అప్పులు మొదలైనవాటిని ప్రాప్యాలుగానూ, ప్రాపకంగానూ కావటానికి ఉపకరించేవిధంగా వాటిలోనున్న రసం మొదలైన శ్రేష్ఠతలు, అతడికి ప్రకారమైన **అప్** మొదలైనవాటికి ప్రకారమైయున్నందున ఆయనకు అవి ప్రకారములుగా ఉన్నాయి. ఈవిధంగా రసం మొదలైన ధర్మాలనీ **అప్**(జలం)మొదలైన ధర్ములనీ తేడా లేకుండా

**పరమపురుష ఏవావస్థిత ఇతి సర్వైశ్శబ్దైస్తస్యైవాభిధానమితి తత్తత్సామానాధికరణ్యేనాహ-**

**రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాఽస్మి శశిసూర్యయోః ।**
**ప్రణవస్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥ 8**

మయి సర్వమిదమిత్యస్య రసాది ధర్మవిశిష్టే మయి ప్రోతమిత్యర్థః *రసోఽహమిత్యాది ఇతి వ్యాచఖ్యుః। తత్పరిహారాయాహ -సర్వస్య **పరమపురుషశరీరత్వేనే**తి। పరోక్తే త్వాధారాధేయవైపరీత్యాదిదోష ఇతి భావః। ప్రకారవాచిశబ్దానాం ప్రకారిణి పర్యవసానస్వాభావ్యం జాతిగుణాదిశబ్దేష్వపి సామాన్యతస్సిద్ధమితి దర్శయితుం ప్రకారత్వోపాదానమ్। అభిధానం-ముఖ్యవృత్త్యా బోధనమ్। యద్యపిరసాదిశబ్దా లోకే నిష్కర్షకాః ప్రయుజ్యన్తే, వ్యధికరణతయా చాత్రాబాదిద్రవ్యోపాదానమ్; తథాపి రసాదీనాం పరమాత్మశరీరభూతద్రవ్యప్రకారత్వేన పరమాత్మనః ప్రకారత్వాద్రసాదిశబ్దానాం చాత్ర తత్సమానా-ధికరణతయా ప్రయోగాత్తత్ర నిష్కర్షకత్వం నాస్తీత్యభ్యుపగన్తవ్యమ్। (అత్ర)ద్రవ్యోపాదానం తు తత్రతత్ర ద్రవ్యే ప్రధానభూతరసగన్ధాదిప్రకారభూతోఽహమితి జ్ఞాపనార్థమ్। ద్రవ్యప్రకారాణాం చ తత్ప్రకారత్వం *కాఠిన్యవాన్యో బిభర్తి (వి.పు.1.14.28) ఇత్యాదిషు ప్రయుక్తమితి భావః। రసస్య పృథివ్యాం వృత్తౌ సత్యామప్యపాం రూపాదిగుణాన్తరసద్భావేఽపి

అన్నింటినీ ప్రకారంగాగలవాడుగా పరమపురుషుడు ఒక్కడే ఉన్నందువలన, **అప్** మొదలైన ధర్మివాచకశబ్దాలవలె రసం మొదలైన ధర్మవాచకశబ్దాలుకూడా, ఆయననే ముఖ్యవృత్తిచేత తెలుపుతున్నవి అనేవిషయం రసాదిశబ్దాలను పరమపురుషుడైన తనని చెప్పే అహంశబ్దంతో ఏకవిభక్తికాలుగా చెప్పటంద్వారా ఈ శ్లోకాల్లో తెలుపుతున్నాడు. "**భూమిరాపః**" అనే నాలుగవ శ్లోకంనుండి ప్రారంభించి మూడున్నరశ్లోకాలతో భేదశ్రుతియొక్క అర్థం తెలుపబడింది. "**మయి సర్వం**" అనే అరశ్లోకంతో ఘటకశ్రుతితాలూకు అర్థం తెలుపబడింది. ఈ రెండు శ్రుతులచేతనూ నిర్వహించబడే అభేదశ్రుతితాలూకు అర్థం ఈ నాలుగుశ్లోకాలతో తెలుపబడింది.

8. ప్రతిపదార్థం:-***కౌన్తేయ*** = ఓ కుంతీపుత్రా! ***అహం*** = నేను ***అప్సు*** = నీటిలో(జలములలో) ***రసః(అస్మి)*** = మంచి రుచిగానున్నాను. ***శశిసూర్యయోః*** = చంద్రసూర్యులయొక్క ***ప్రభా అస్మి*** = వెలుగును అయియున్నాను ***సర్వవేదేషు*** = అన్ని వేదములలోను ***ప్రణవః(అస్మి)*** = ఓంకారమైయున్నాను ***ఖే*** = ఆకాశములో ***శబ్దః(అస్మి)*** = శబ్దగుణమునై యున్నాను. ***నృషు*** = పురుషులయొక్క ***పౌరుషం(అస్మి)*** = పురుషత్వమై ఉన్నాను.

వ్యా:- (**అప్సు రసః అహం**) నీటిని జీవులకి ప్రాప్యంగానూగుణాల్లో ప్రధానమైన రసం(రుచి) అనే గుణం నేనే. నీరు నాకు ప్రకారంగనుక, దానికి ప్రకారమైన రసగుణముకూడా నాకు ప్రకారమై నా అధీనమై ఉన్నదన్నమాట.నీటికున్న గొప్పగుణమైన రుచి నేను నీటికి ఇచ్చిన భిక్ష అని భావం. రసాన్ని ఉద్దేశించి నీటిని ప్రాప్యంగా భావించటం ఒక భ్రమ. ఆ రసాన్ని దానికి ఇచ్చిన సర్వరసుడనైన నన్ను ప్రాప్యంగా గ్రహించటమే తెలివి అని తాత్పర్యార్థం. ముందుముందు ఎత్తుకొనబడబోయే ప్రాప్యప్రాపకవస్తువులలోకూడా ఈవిధంగానే గ్రహించాలి. "**రసభూతేమయి ఆపః ప్రోతాః**" (రసమునున్న నాయందు నీరు అల్లివేయబడియున్నది) అని శంకరుల భాష్యం. "రసము మొదలైనధర్మముతో కూడిన నాయందు నీరు మొదలైనవి అల్లివేయబడియున్నవి" అని మరికొంతమంది వ్యాఖ్యానించేరు. నీరు రసానికి ఆధారంగా ఉంటే రసాన్ని నీటికి ఆధారంగా ఉన్నట్టు చెప్తున్న ఈ వ్యాఖ్యానాలు తగినవిగావు. కనుక, నా శరీరమై, ప్రకారమైయున్న నీటియొక్క ప్రకారమైన రసగుణం నాకు ప్రకారముగా నున్నందున అది నా అధీనంలో ఉన్నదే అని అర్థం గ్రహించటమే తగియుంటుంది. లోకంలో రసం మొదలైన శబ్దాలు ఆయా గుణాలను మాత్రం చెప్పే నిష్కర్షకశబ్దాలుగా వ్యవహరించబడుతున్నా, ఇక్కడ "**రసం నేనే**" అని ఒకే విభక్తిలో చెప్పబడటంచేత, అవి నిష్కర్షకశబ్దాలు కావు. ప్రకారప్రకారిభావాన్ని వదలి పరమాత్మపర్యంతమూ చెప్పేవి అని గ్రహించవలెను. భూమి మొదలైన ద్రవ్యాల ప్రకారమైన కాఠిన్యం మొదలైనవి పరమాత్మకే ప్రకారాలు అవుతున్నాయి అని " **కాఠిన్యవాన్ యో బిభర్తి తస్మై భూమ్యాత్మనే నమః**" (వి.పు. 1.14.18) మొదలైనచోట్లలో శ్రీపరాశరులుకూడా చూపించేరు. ఇక్కడ నీరు మొదలైన ద్రవ్యాలను

**పుణ్యోగన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ।**
**జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు॥ 9**

*రసోऽహమప్సు ఇతి విశిష్యోపాదానం తేజస్తత్త్వాదబ్రూపపరిణామస్య పూర్వతత్త్వానుత్పన్నరసప్రధానత్వాత్। అన్యత్ర చ *ఆత్తగన్ధా తదా భూమిః ప్రలయత్వాయ కల్పతే (వి.పు.6.4.14) ఇత్యాదినా చ పృథివ్యాదీనాం గన్ధరసాద్యధీనత్వ ముక్తమ్। ఏవముత్తరత్రాపి ప్రాధాన్యతో విశేషనిర్దేశే యథోచితం భావ్యమ్। ప్రభా స్వాశ్రయాతిరిక్తప్రసారితేజోద్రవ్యవిశేషః। ప్రభయైవ చన్ద్రసూర్యౌ జగదుపకారహేతుభూతావితి తౌ తత్ప్రధానౌ। సర్వేషాం వేదానాం బీజత్వాదినా తేషు ప్రణవః ప్రధానభూతః। పౌరుషం-పురుషస్య భావః, యతః పురుషబుద్ధిరిత్యేకే; సన్తానపరంపరాహేతుభూతం రేత ఇత్యపరే; యద్వా పౌరుషం సామర్థ్యం కర్తృత్వశక్తిరిత్యర్థః; తయైవ హి కర్తురాత్మనః కారకాన్తరేభ్యః ప్రాధాన్యమ్। నృషు జీవేష్విత్యర్థః।

ఎత్తుకొని వాటిలోనున్న ప్రధానగుణాలైన రసం మొదలైనవి నేనే అని విధించటంలో తాత్పర్యం ఏమిటి అంటే, లోకంలో ప్రాప్యాలుగానూ, ప్రాపకాలుగానూ వ్యవహరించబడుతున్న ద్రవ్యాలని ఎత్తుకొని, వాటి ప్రాప్య,ప్రాపకత్వములకు అంగములైన ప్రధానగుణాలు నా అధీనమే గనుక నిరుపాధికమైన(సహజమైన) ప్రాప్య, ప్రాపకత్వాలు నాలోనే ఉన్నవి అని విధించటమే ఇక్కడ పరమాత్ముడి నిశ్చయం. రసగుణం భూమిలోనూ ఉన్నప్పటికీ నీటిలో రూపాది ఇతరగుణాలుంటూండగా, నీటి గుణంగా రసాన్ని ఎత్తుకొనటం మొదటి తత్త్వమైన తేజస్సులో దాగియుండి, నీటిలోనే బహిర్గతమైన ప్రత్యేకమైన గుణంకావటంచేతనూ రసంతోటే నీటికి ప్రాప్యత్వం కనబడటం చేతనే. "**ఆత్తగంధా తదా భూమిః ప్రళయత్వాయ కల్పతే**" (వి.పు. 6. 4. 14) (గంధాన్ని పోగొట్టుకొనిన తరువాత భూమి నీటిలో లయాన్ని పొందుతుంది) అని భూమి, నీరు, మొదలైన తత్త్వాలు వరుసగా వాటి ప్రత్యేకగుణాలైన గంధం, రసం మొదలైనవాటిని పోగొట్టుకొనటంతో వాటికంటే పూర్వతత్త్వాల్లో లయాన్ని పొందుతాయి అని విష్ణుపురాణంలో చెప్పటంచేత జలం మొదలైనవాటిలో రసం మొదలైన వాటి ప్రాధాన్యం తెలుస్తున్నది. ఈవిధంగా తరువాత ఒక్కొక్క ద్రవ్యానికీ ఒక్కొక్క గుణాన్ని ఎత్తుకొని 'అది నేనే' అని విధించటం గమనీయం. తరువాతి శ్లోకంలో "**పుణ్యో గంధః పృథివ్యాం**" అని భూమికి గుణమైన గంధాన్ని 'సుగంధం' అని విశేషించటాన్ని అనుసరించి ఇక్కడ కూడా ప్రాప్యమైన మంచి రుచినే రసం అని చెప్పబడుతుందని గ్రహించాలి. (**శశిసూర్యయోః ప్రభా అస్మి**) చంద్రుడి లక్షణం చల్లని కాంతి, సూర్యుడి లక్షణం వేడిగా ఉండే కాంతికూడా నేనే. ఈ వెలుగులవల్లనే అవి లోకానికి ఉపకరించటంచేతనూ, అందుచేతనే వాటిని లోకులు ప్రాప్యాలుగా లెక్కించటంచేతనూ, ఆ కాంతులు చంద్రసూర్యులకి ప్రధానగుణాలౌతున్నాయి. (**సర్వవేదేషు ప్రణవః**) అన్ని వేదాలకీ మూలమైనందువలన వేదాల్లో ప్రధానమైన ప్రణవం నేనే. ప్రణవానికున్న ప్రాప్యత్వప్రాపకత్వాలు నా అధీనమైనవే అన్నమాట. (**శబ్దః ఖే**) ఆకాశంతాలూకు ప్రత్యేమైన గుణమై, దానికి ప్రాప్యత్వాన్ని కలిగించటంచేత ప్రధానమైన శబ్దగుణం నా అధీనమే అన్నమాట. (**నృషు పౌరుషం**) నరులలోనున్న ప్రాప్యప్రాపకత్వహేతువైన పౌరుషం నేనే. నృశబ్దం సర్వజీవులనీ చెప్పేదిగానూ, పురుషులని మాత్రం చెప్పేదిగానూ రెండువిధాలుగా అర్థం చెప్పవచ్చు. సర్వజీవులనీ చెప్పేటప్పుడు, పౌరుషం అని కర్తృత్వశక్తి అయిన సామర్థ్యం చెప్పబడుతున్నది. అందుచేతనే కర్తయైన ఆత్మకి కర్తృత్వానికి అంగమైన మిగతా కారకాలకంటే ప్రాధాన్యం వస్తున్నది. నృశబ్దం పురుషులనిమాత్రమే చెప్పేటప్పుడు 'పౌరుషం' అని మగవాడు అని చెప్పటానికి తగిన పురుషత్వాన్ని చెప్తుంది. సంతతివృద్ధికి కారణమైన వీర్యాన్ని సూచిస్తున్నది అనికూడా చెప్పవచ్చు. స్త్రీ,నపుంసకులకంటే పురుషులని వేరుచేసి చూపించే బలం, స్వాతంత్ర్యం, వీర్యం, స్త్రీత్వం మొదలైన గుణాలని చెప్తున్నదనికూడా చెప్పవచ్చు. ఇవన్నీ పురుషులకి ప్రాప్య ప్రాపకత్వాలని కల్పించే ప్రధానగుణాలన్నది స్పష్టం. 8.

9.ప్రతిపదార్థం:-***పృథివ్యాం చ*** = భూమిలోకూడ, ***పుణ్యః గన్ధః (అస్మి)*** = సుగంధమైయున్నాను ***విభావసౌ చ*** = అగ్నిలోనున్నా ***తేజః అస్మి*** = కాంతిగా ఉన్నాను ***సర్వభూతేషు*** = అన్ని భూతములలోను ***జీవనం(అస్మి)*** = ఊపిరిగాయున్నాను ***తపస్విషు*** = తపస్సుచేసేవారిలో ***తపః చ అస్మి*** = తపస్సుగాకూడ ఉన్నాను.

**బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్।**
**బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్॥ 10**

యద్వా పౌరుషం పుంస్త్వమ్; స్త్రీనపుంసకవ్యావృత్తః సత్త్వాదిస్వభావవిశేషః। నృశబ్దశ్చ పురుషపర్యాయః। పుణ్యో గన్ధః-తులస్యాదిగన్ధః; సురభిగన్ధమాత్రం వా; తద్యోగేన హి పృథివీ సత్త్వోన్మేషస్య సుఖస్య వా హేతుర్భవతి। విభావసురగ్నిః। తత్ర చ తేజః-దాహకత్వశక్తిః। భూతశబ్దేనాత్ర శరీరిణో గృహ్యన్తే। సర్వశబ్దేనాత్ర బ్రహ్మశర్వాదీనామపి సంగ్రహః। తేషు జీవనం-ప్రాణనమ్, ప్రాణస్థితిహేతుర్వా। యేన సర్వాణి భూతాని జీవన్తి, భూతేషూపజీవనీయం వా రూపమ్। సర్వభూతానాం సనాతనం బీజం ప్రకృతితత్త్వమ్। అథవా ప్రధానధర్మనిర్దేశప్రకరణత్వాద్బీజశబ్దోఽత్రోపాదానత్వాఖ్యస్వభావపరః। సర్వేషాం పరిణామిద్రవ్యాణాం స్వకార్యపరిణామసామర్థ్యమిత్యర్థః। అథవా బీజం ప్రరోహకారణం జఙ్గమస్థావరభూతానాం తత్తదుపాదానద్రవ్యమ్। బుద్ధిః-అధ్యవసాయః, జ్ఞానమాత్రం వా। తేజస్వినః ప్రతాపశీలాః, తేషాం తేజః-

వ్యా:- (**పుణ్యో గన్ధః పృథివ్యాం చ**) భూమిలోనున్న సుగంధం నేనే. సుగంధమే సత్త్వగుణాన్ని పెంచటం ద్వారా ప్రాపకమౌతున్నది. సుఖానికి కారణంకావటంద్వారా ప్రాప్యంగాకూడా అవుతున్నది. దుర్గంధం ప్రాప్యంగానో ప్రాపకంగానో భావించబడలేదుగనుక ప్రాప్యప్రాపకంగా భావించబడే సుగంధాన్ని ఎత్తుకున్నాడు. "**రస**", "**శబ్దః**" అని సామాన్యంగా ఎత్తుకొన్నప్పుడుకూడా ఇక్కడకి తగినట్లే వాటిలో ప్రాప్యంగానూ ప్రాపకంగానూ భావించబడే మంచి అంశాలే ఎత్తుకొనబడదగినవిగా గ్రహించాలి. పుణ్యగంధం అని చేతనులను మంచిదారికి పిలచి తీసుకొని పోయే తులసిసుగంధం మొదలైనవాటిని సూచిస్తున్నదనికూడా చెప్పవచ్చు. (**తేజశ్చాస్మి విభావసౌ**) అగ్నిని ప్రాప్యంగానూ, ప్రాపకంగానూ చేసేదీ, ప్రకాశింపచేసేదీ అయిన శక్తి యైన తేజస్ నేను పెట్టిన భిక్షయే. (**సర్వభూతేషు జీవనం**) శరీరంగల బ్రహ్మ మొదలు గడ్డిపరకవరకూ ఉన్న సర్వజీవుల జీవనమూ నేను ప్రసాదించినదే. జీవనమంటే ఊపిరి. ప్రాణంనిలవటానికి కారణమనికూడా అర్థం చెప్పవచ్చు. లేదా, ఇతరులు ఉపజీవించటం జీవనమై, ఆ జీవులలోనున్న- ఇతరులకి ప్రాప్యప్రాపకములుగా ఉన్న ఆకారాన్ని చెప్తున్నట్టుగా చెప్పవచ్చు. (**తపస్విషు తపశ్చాస్మి**) విశేషమైన తపస్సు చేసేవానిలో వారివారి ఇష్టసాధనంగా కనబడే ఆ తపస్సుకూడా నా అధీనమే. 9.

10. ప్రతిపదార్థం:-**పార్థ** = ఓ కుంతీపుత్రుడా! **సర్వభూతానాం** = పరిణమించే సమస్తవస్తువులలోనూ **సనాతనం బీజం మాం విద్ధి** = అనాదిసిద్ధమైన పరిణామసామర్థ్యంగా నన్ను తెలిసికొనుము. **అహం** = నేను **బుద్ధిమతాం** = జ్ఞానముగలవారి **బుద్ధిః అస్మి** = జ్ఞానముగా ఉన్నాను. **తేజస్వినాం తేజః (అస్మి)** = తేజస్సుగాకూడా ఉన్నాను.

వ్యా:- (**సర్వభూతానాం సనాతనం బీజం మాం విద్ధి**) పరిణామాన్ని పొందే సమస్తమైన ద్రవ్యాల్లోనూ అనాదిగానున్న పరిణమించే శక్తి నేనే అని తెలిసికో. పెరుగు, వెన్న, నెయ్యి మొదలైనవిగా పరిణమించే పాలు, మొదలైనవాటిలోనున్న ఆ శక్తి, నేను ప్రసాదించినదే అని తెలిసికో. పాలు మొదలైనవి పెరుగు మొదలైనవిగా పరిణమించి ప్రాప్యములుగానూ, దేహబలం మొదలైనవాటికి ప్రాపకాలుగానూ అవటం నావల్లనే అని భావం. "**సర్వభూతానాం బీజం**" అని పరిణామిద్రవ్యాల ప్రాప్యప్రాపకత్వములకు అంగమైన ఉపాదానత్వమనే లక్షణం చెప్పబడుతున్నది. లేదా, సమస్తమైన అచేతనతత్త్వాలకీ కారణమైన మూలప్రకృతిగాని, ఆకార్యవస్తువులను కల్పించే కారణవస్తువులనిగాని చెప్తున్నట్లు చెప్పవచ్చుగాని ప్రాప్యప్రాపకత్వానికి అంగమైన ప్రధానధర్మాలు తన అధీనమని చెప్పే ప్రకరణంగనుక మొదటి అర్థమే బాగుంటుంది. (**బుద్ధిమతాం బుద్ధిః అస్మి**) జ్ఞానులలో - వారికీ, ఇతరులకీ ప్రాప్యంగానూ, ఇష్టప్రాపకంగానూ కనబడే జ్ఞానంకూడా నా అధీనమే. బుద్ధి అని ఒక్కొక విషయంలోనూ ఉన్న జ్ఞానాన్నే లేదా విషయం గురించిన జ్ఞానం మాత్రాన్నే చెప్తున్నది. (**తేజస్వినాం తేజః అహమస్మి**) ప్రతాపంగలవారిలో ప్రాప్యప్రాపకత్వానికి ఆధారంగా కనబడే ప్రతాపమూ నేనే. అంటే వారి అనభిభవనీయత్వం(ఎవరిచేతనూ జయింపబడలేకపోవటం అనే లక్షణం) లేదా, పరాభిభవనసామర్థ్యం( ఇతరులను జయించే సామర్థ్యం) నా అధీనమే అన్నమాట. 10.

**బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్।**
**ధర్మావిరుద్ధో భూతేషు కామోऽస్మి భరతర్షభ॥ 11**

**భా॥ ఏతే సర్వే విలక్షణా భావా మత్త ఏవోత్పన్నాః, మచ్ఛేషభూతాః, మచ్ఛరీరతయా**

అనభిభవనీయత్వం, పరాభిభవసామర్థ్యం వా । తేజోऽభిమాన ఇతి కేచిత్; ప్రాగల్భ్యమిత్యపరే। బలం- ధారణాదిశక్తిః। కామరాగవశాత్స్వకార్యే ప్రవృత్తస్య బలస్య పరపీడాదిహేతుత్వాద్ధర్మోపయుక్తశరీరాదిధారణమాత్రాదివిషయత్వాయ *కామరాగవివర్జితమిత్యుక్తమ్। కామః-ఇచ్ఛాయాః కాష్ఠాప్రాప్తదశా। రాగ ఇచ్ఛా। యద్వా కామశబ్దః కామ్యపరః, తద్విషయో రాగః కామరాగః। భూతేషు-దేవమనుష్యాదిరూపేణావస్థితేషు జన్తుషు। ధర్మావిరుద్ధః కామః-స్వదారప్రీత్యాదిః। అథ *రసోऽహమిత్యాదిసామానాధికరణ్యం సహేతుకముపపాదయతి-**ఏత** ఇతి। న చాయం తదధీనసామర్థ్యప్రదర్శనార్థః *రాజా రాష్ట్రమిత్యాదివదారోపః, ముఖ్యసంభవే వృత్త్యన్తరాయోగాదితి భావః। **ఏత** ఇత్యనేనేశ్వరవ్యతిరిక్తైరశక్యక్రియత్వ మభిప్రేతమ్। **సర్వ**ఇత్యనేన బ్రహ్మరుద్రాదిభిరన్యైశ్చ క్రియమాణానామపి బ్రహ్మాదిశరీరపరమాత్మాధీనస్పష్టత్వమ్ *అహం కృత్స్నస్య(6) ఇతి పూర్వోక్తం స్మారితమ్। వక్ష్యమాణరాజసతామసేభ్యో వైలక్షణ్యార్థముక్తం-**విలక్షణా** ఇతి । మత్త ఏవ పృథగ్విధాః(10.5) ఇతి చ వక్ష్యతే। ఏతేన *న విలక్షణత్వాదస్య(బ్ర.సూ.2.1.4) ఇత్యధికరణార్థోऽపి స్మారితః। **మత్త ఏవోత్పన్నా** ఇత్యాది తత్తద్వస్త్వనురూపం యథాసంభవం సామానాధికరణ్యహేతుః । గుణజాతిశరీరేష్వనుగత-

11. ప్రతిపదార్థం:-*భరతర్షభ* = భరతకులంలో పుట్టినవారిలో శ్రేష్ఠుడా! *అహం* = నేను *బలవతాం* = బలమున్నవారి *కామరాగవివర్జితం బలం(అస్మి)* = కామ్యాల్లో ఆశలేని బలంగానూ ఉన్నాను *భూతేషు* = జీవరాసులలో *ధర్మావిరుద్ధః* = ధర్మవిరుద్ధంకాని *కామః అస్మి* = కామమై(కోరికయై)యున్నాను.

వ్యా:- (**బలవతాం కామరాగవివర్జితం బలం చ అహం అస్మి**) బలశాలులలో కామము, రాగములతో సంబంధంలేని బలంకూడా నేనే. కామమంటే- తనకి ప్రీతిని కోరుకొనే ఉన్నతమైన స్థితి. రాగమంటే దానికి మొదటి మెట్టు. లేదా, కామశబ్దం "కామ్యన్త ఇతి కామాః" అనే వ్యుత్పత్తిచేత కోరబడే విషయాలని చెప్పి, 'కామరాగం' అని వాటిని కోరుకొనటాన్ని చెప్తున్నట్టుగా కూడా చెప్పవచ్చు. కామరాగంతోనున్న బలం ఇతరులని బాధించటానికికూడా కారణమై, ప్రాప్యంకాకుండా ఇష్టప్రాపకంకాకుండా కావచ్చునుగనుక, అలాకాకుండా కామరాగములు లేని బలం అని విశేషిస్తున్నాడు. (**భూతేషు ధర్మావిరుద్ధః కామః అస్మి**) దేవమనుష్యాది శరీరాల్లో జీవించే జీవుల- ధర్మానికి బాహ్యంకాని కామమూ నేనే అగుచున్నాను. కామంగనుక తానే ప్రాప్యమై, ధర్మబాహ్యం కానిది గనుక మంచి సంతతివృద్ధిని చేయించటంద్వారా ఇష్టసాధనంగాకూడా ఉన్న కామమూ నా అధీనమే అన్నమాట. **"వమ్బులాం కూన్దల్ మనైవియై త్తుఅన్దు పిఅర్పొరుళ్ తారమెన్ఱివఱ్ఱై, నమ్బినార్ ఇఅన్దాల్ నమన్దమర్ పఱ్ఱి ఎఱ్ఱివైత్తు ఎరియెழுకిన్ఱ, శెమ్బినాలియన్ఱ పావైయై ప్పావీ తకువెన మొழிవతఱ్కు అఞ్జి"-పరిమళిస్తున్న కేశములుగల భార్యను ఉపేక్షించివదలివేసి, ఇతరుల వస్తువులను, వారి స్త్రీలని చెప్పబడే పరద్రవ్యాలను కోరినవారు మరణించితే, యమభటులు వాడిని పట్టుకొని బాధించి తమచేతులునొప్పిపుట్టగా ఒకచోట పడవేసి, "ఓరి మహాపాపీ! రాగితో చేయబడి కాల్చిన ఈ స్త్రీదేహాన్ని కౌగలించుకో" అని చెప్తారే అని భయపడి"** (పె.తి.మొ.1-6-4) అని చెప్పినట్లుగా ధర్మానికి బాహ్యమైన కామం నరకాన్ని కలిగించి మహాదుఃఖాన్నిస్తుందిగనుక ప్రాప్యమూ, ఇష్టప్రాపకమూ కాని దాన్ని తప్పించటానికి **"ధర్మావిరుద్ధః"** అని విశేషిస్తున్నాడు. **"కౌన్తేయ", పార్థ", "భరతర్షభ"** అని అర్జునుడిని సంబోధించటంద్వారా, పరమజ్ఞానియైన కుంతికి కుమారుడుగా, భరతకులంలో పుట్టినవాడై మీదపడిన ఊర్వశికామాన్నీ తిరస్కరించిన నీలె ప్రాప్యంగానూ ప్రాపకంగానూ ఉన్న పౌరుషం, తేజస్సు, తపస్సు, బుద్ధి, ధర్మావిరుద్ధకామం, కామరాగములు లేని బలం మొదలైనవికూడా నా అధీనమే అని తెలుపుతున్నాడు.

ఇక్కడ చేతనాచేతనాలన్నింటిలోనూ ఉన్న మంచి లక్షణాలని తనతో ఏకవిభక్తిలో చెప్పటం "రాజా, ఈ దేశం" అన్నట్లుగా అముఖ్యప్రయోగమై, పరమాత్మసామర్థ్యంచేత ఈ మంచిలక్షణాలు కలిగేయనిచూపటానికి మాత్రమే కాదు, అంతాకూడా యథోచితంగా తననుండే వచ్చినవై, తనకి శేషభూతములై, తనకి శరీరమై, తననుండి వేరుచేయసాధ్యముకానివిగా, తనకి ప్రకారమైయుండేవని చూపే ముఖ్యప్రయోగమే. ఇట్లు **"న విలక్షణత్వాదస్య"**

**మయ్యేవావస్థితాః; అతస్తత్ప్రకారోఽహమేవావస్థితః ॥ 8-11 ॥**

**యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే।**
**మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥ 12**

**భా॥ కిం విశిష్యామి ధీయతే; సాత్త్వికా రాజసాస్తామాసాశ్చ జగతి దేహత్వేనేన్ద్రియత్వేన**

స్వామానాధికరణ్యహేతురపృథక్సిద్ధిరితి ప్రదర్శనాయోక్తం-**మయ్యేవావస్థితా** ఇతి ॥ 8-11 ॥

12.తా.చం.॥ *రసోఽహమిత్యాదేః ప్రదర్శనార్థత్వం *యే చేత్యస్యోపసంహారతాం చ దర్శయతి- **కిం విశిష్యేతి**। **తత్తద్ధేతుత్వేనే**తి సమష్టిదశాయా అపి సంగ్రహః। అయం చ దేహత్వాదివిభాగోఽనుభూయమానప్రకారానువాది యచ్ఛబ్దాభిప్రేతః। సాత్త్వికతాదికం దేహాదిషు ప్రత్యేకమన్వితమ్। అపి చ *ప్రహర్షః ప్రీతిరానన్దః సుఖం సంశాన్తచిత్తతా (భా.మో.219.27) ఇత్యాదయస్సాత్త్వికా భావాః। *అతుష్టిః పరితాపశ్చ (శోకో లోభ)క్రోధో మోహస్తథా క్షమా(28) ఇత్యాదయో రాజసాః। *అవివేకస్తథా మోహః ప్రమాదః స్వప్నతంద్రితా (29) ఇత్యాదయస్తామసాః। ఏతే చాన్యత్ర

(బ్ర.సూ. 2-1-4) అని ఆరంభమయే విలక్షణత్వాధికరణార్థమే ఈ శ్లోకాలతో తెలుపబడుతున్నది. ఇట్లా, లోకంలో ప్రాప్యప్రాపకాలుగానూ కనబడే వస్తువులలో ఆయా లక్షణాలకి ముఖ్యశక్తిగాయున్న గొప్పతనాలన్నీ సర్వప్రకారియైన పరమాత్మచేతనే కలిగించబడినవనీ, నిరుపాధికప్రాప్యప్రాపకాలుగానున్నవాడు ఆయనే అని చెప్పబడింది. 8-11.

12. ప్రతిపదార్థం:-*యే చ ఏవ సాత్త్వికాః భావాః* = సత్త్వగుణాధిక్యతగలవిగనే (లోకంలో) ఏ కొన్ని వస్తువులు ఉన్నాయో, *యే చ (ఏవ) రాజసాః తామసాః* = రజోగుణాధిక్యతనిగాని తమోగుణాధిక్యతనిగాని గలవిగా ఏ పదార్థాలున్నవో, *తాన్ మత్త ఏవ ఇతి* = అవి నానుండే సృష్టింపబడినవి అనియు, *తే మయి ఇతి* = అవి నాయందే ఉన్నవి అనియు, *విద్ధి* = తెలిసికొనుము. *అహం తు తేషు న* = నేను వాటిలో లేను.

వ్యా.- వెనుకటి నాలుగు శ్లోకాల్లో పలుచేతనాచేతనవస్తువులని ఎత్తుకొని, ప్రాప్యత్వానికీ ప్రాపకత్వానికీ అంగములుగా వాటిలోనున్న విశేషమైన ఆధిక్యతలన్నీ తన అధీనమైనవే అని చూపేడు. అలా అయినప్పుడు, మిగతావి అనేకములైన వస్తువుల్లో సాత్విక,రాజసిక,తామసిక పురుషులకి ప్రాప్యంగానూ, ఇష్టసాధనంగానూ ఉన్న మిగతా అనేకమైన లక్షణాలు ఇతడి అధీనంలో లేవా? అనిన్నీ, ఈ లక్షణాలుగల వస్తువులు ఈయన అధీనంలోవి కావా? అనిన్నీ, అవి ఈయన అధీనంలో ఉన్నట్లుగానే ఈయన వాటి అధీనంలో ఉన్నవాడేనా? అనే సందేహాలు రావచ్చు. వాటిని తీర్చటానికి లోకంలో సత్త్వరజస్తమోగుణాల్లో ఒక్కొక్కదాని ఆధిక్యతగల పదార్థాలన్నీ, వాటిని ఆయాగుణాలు బాగా అధికంగా గలవారికి ప్రాప్యములుగానూ, ప్రాపకాలుగానూ చేసే గుణాలన్నీ తన అధీనమే అనిన్నీ, తాను వాటి అధీనంలో ఉండడనీ చూపుతున్నాడు ఈ శ్లోకంలో. (**యేచైవ**) వెనుకటి శ్లోకాల్లోవలెనే విలక్షణులకి ప్రాప్యప్రాపకమైన విలక్షణగుణాలని ప్రత్యేకంగా చెప్పవలసినది లేదు. విలక్షణావిలక్షణవిభాగం లేకుండానే అందరికీ ప్రాప్యంగానూ, ప్రాపకంగానూ ఉన్న సమస్తవస్తువులూ, వాటిలో ఉన్న సమస్తగుణాలూ తన అధీనములే అని చకారంచేతనూ ఏవకారంచేతనూ చూపుతున్నాడు. (**సాత్త్వికాః**) సత్త్వగుణం బాగా ఎక్కువగా గలవిగానూ, (**రాజసాః తామసాశ్చ**)రజోగుణాన్నీ తమోగుణాన్నీ ఎక్కువగాగలవిగానూ (**యే భావాః**) లోకంలో భోగోపకరణాలైన దేహాలు, ఇంద్రియాలు, భోగ్యమైన శబ్దాదివిషయాలుగానూ, వీటికి కారణమైన సమష్టిపదార్థాలుగానూ, "**ప్రహర్షః ప్రీతిరానన్దః సుఖం సంశాన్తిచిత్తతా**"(భా.మో. 29-27) (విశేషమైన హర్షం, ప్రీతి, ఆనందం సుఖం చిత్తంలోగలిగి ఉండటం) అని సత్త్వగుణంవలన కలిగేవిగా చెప్పబడే లక్షణాలు గానూ, **అతుష్టిః పరితాపశ్చ క్రోధో మోహస్తథాఽక్షమా**"(భా.మో. 28) తృప్తి లేకపోవటం, పరితాపం, కోపం, భ్రమలో ఉండటం, అసహనం)అని రజోగుణంవల్ల కలిగే లక్షణాలుగానూ, "**అవివేకస్తథా మోహః ప్రమాదః స్వప్నతంద్రితా**" (భా.మో. 29)(విచక్షణాజ్ఞానం లేకపోవటం, భ్రాంతిలో ఉండటం, అశ్రద్ధ, కలలలో మునిగి యుండటం, సోమరితనం) అని తమోగుణంవల్ల కలిగే లక్షణాలు అని ఇట్లా వారివారికి ప్రాప్యంగానూ,

**భోగ్యత్వేన తత్తద్ధేతుత్వేన చావస్థితి యే భావాః, తాన్ సర్వాన్ మత్త ఏవోత్పన్నాన్ విద్ధి; తే మచ్ఛరీరతయా మయ్యేవావస్థితా ఇతి చ। నత్వహం తేషు- నాహం కదాచిదపి తదాయత్తస్థితిః; అన్యత్రాత్మాయత్త స్థితిత్వేఽపి శరీరస్య, శరీరేణాత్మనస్థితావప్యుపకారో విద్యతే; మమ తు తైర్న కశ్చిత్తథావిధ ఉపకారః, కేవలలీలైవ ప్రయోజనమిత్యర్థః ॥ 12 ॥**

***త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్।***
***మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్॥ 13***

---

ప్రపఞ్చితా ఇహాభిప్రేతాః। *మత్త ఏవేత్యవధారణేన నిమిత్తోపాదానైక్యం సాత్త్వికత్వాదినా వైచిత్ర్యశక్తితత్తదుచితానేకనిమిత్త త్వాదిప్రతిక్షేపశ్చ కృతః। కారణత్వేన సహ సామానాధికరణ్యనిబన్ధననియమనగర్భం శరీరత్వేన తాదధీనంమమపి సప్తమ్యా వివక్షితమితి దర్శయితుమ్ **మచ్ఛరీరతయా మయ్యేవావస్థితా** ఇత్యుక్తమ్। నత్వహం తేష్విత్యత్ర వ్యాప్తిప్రతిక్షేప భ్రమనిరాసాయాహ-**నాహ**మితి। కిమర్థమిదమప్రసక్తం ప్రతిషిధ్యత ఇత్యాశఙ్క్యాహ-**అన్యత్రే**తి। తుశబ్దోఽత్ర శఙ్కానివృత్త్యర్థః। సర్వోపకారనిషేధే తదుత్పాదనాదివైయర్థ్యపరిహారాయ **తథావిధ** ఇత్యుక్తమ్ । అభిప్రేతముపకారాన్తర మహంశబ్దాభిప్రేతపరిపూర్ణత్వముఖేన దర్శయతి-**కేవలే**తి॥ 12 ॥

---

ప్రాపకంగానూ కనబడే అన్ని వస్తువులూ- ఇక్కడ యచ్ఛబ్దంచేత తెలుపబడుతున్నవి. (**మత్త ఏవేతి తాన్ విద్ధి**) అవన్నీ నానుంచి కలిగేవే అని తెలుసుకో. ఏవకారంచేత నిమిత్తకారణంగానూ, ఉపాదానకారణంగానూ తానే అవుతున్నాడని చూపటంద్వారా నిమిత్తకారణం వేరు, ఉపాదానకారణం వేరు అని చెప్పేవారిపక్షం నిరసించబడింది. సాత్త్వికం మొదలైన విచిత్రశక్తులు మూలప్రకృతికి పరమాత్మసంకల్పంవల్లకాకుండా సహజంగానే ఉండేవనీ, ఈవిధంగా శక్తులు విచిత్రములైనందున వాటికి తగినట్లుగా నిమిత్తకారణాలు అనేకములు అని చెప్పేవాళ్ళ పక్షమూ నిరసించబడింది. (**తే మయి ఇతి విద్ధి**) అవి నా శరీరమై నానుండే సత్తాసిద్ధి ప్రవృత్తి నివృత్తులని పొందియున్నాయి అని తెలుసుకో. **మయి** అని సప్తమీవిభక్తివలన వాటిని ఒకే విభక్తిలో చెప్పటానికి తగినట్లుగా అవి తనకి శరీరమై, తాను వాటిలో ప్రవేశించి నియమిస్తున్నాడని అంతర్యామిత్వం చూపబడింది. (**అహం తు న తేషు**) నేనుమాత్రం అవి నన్ను అనుసరించి నావల్లనే నియమించబడుతున్నట్లు వాటిని అనుసరించి వాటిచేత నియమింపబడటం లేదు. లోకంలో శరీరం ఆత్మచేత సత్తాసిద్ధి ప్రవృత్తినివృత్తులని పొందినప్పటికీ, ఆత్మనిలిచి ఉండటానికి శరీరం అవసరం. నా విషయంలో అలా కాదు. నాకు వాటివలన అటువంటి సహాయం ఏదీ లేదు. (**అహం**) నేను అవాప్తసమస్తకాముడైన పరిపూర్ణుడను గనుక కేవలలీలమాత్రమే వాటివల్ల నాకు కలిగే ప్రయోజనం అని భావం. **"అన్తః ప్రవిష్టః శాస్తా జనానాం"(తై.ఆర.3-11) "అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"(తై.నా.), "అహమాత్మా"(గీ.10.20)** అని పరమాత్మని అన్నింటిలోనూ ప్రవేశించి నియమించటాన్ని చెప్పే అనేకమైన శ్రుతివాక్యాలకు విరుద్ధంగనుక, "**నత్వహం తేషు**" అన్నదానికి "నేను వాటిలో వ్యాపించియుండను" అని అర్థం చెప్పటం కుదరదు. "అవి నన్ను అనుసరించియుండి సహాయాన్ని పొందినట్లుగా నేను వాటిని అనుసరించి ఏవిధమైన సహాయాన్ని పొందటం లేదు" అని అర్థం చెప్పటమే సందర్భోచితంగా ఉంటుంది. ఈవిధంగా ఇంతవరకూ "**స్వయాథాత్మ్యం**" అని ఈ అధ్యాయపు గీతార్థసంగ్రహంలో చెప్పబడిన పరమాత్మయైన తననుగురించి యథార్థమైన జ్ఞానం తెలుపబడింది. 12.

13. ప్రతిపదార్థం:-***సర్వమిదం జగత్*** = ఈ జగత్తులోనున్న సమస్తజీవులును ***ఏభిః త్రిభిః గుణమయైః భావైః*** = ఈ త్రిగుణమయమైన పదార్థములచేత ***మోహితం*** = మోహము(భ్రమ)లో నున్నవారై ***ఏభ్యః పరం*** = వీటికంటే చాలా గొప్పవాడినైన ***అవ్యయం*** = ఎప్పుడును ఒకేవిధంగా ఉన్నటువంటి(మార్పులు-వికారములు లేనటువంటి ***మాం*** = నన్ను ***న అభిజానాతి*** = తెలిసికొనుట లేదు.

**భా॥ తదేవం చేతనాచేతనాత్మకం కృత్స్నం జగన్మదీయం కాలేకాలే మత్త ఏవోత్పద్యతే, మయి చ ప్రలీయతే, మయ్యేవావస్థితం, మచ్ఛరీరభూతం, మదాత్మకం చేత్యహమేవ కారణావస్థాయాం కార్యావస్థాయాం చసర్వశరీరతయా సర్వప్రకారోఽవస్థితః। అతః కారణత్వేన శేషిత్వేన చ జ్ఞానాద్యసఙ్ఖ్యేయ కల్యాణగుణగణైశ్చ అహమేవ సర్వైఃప్రకారైః పరతరః; మత్తః అన్యత్కేనాపి కల్యాణగుణగణేన పరతరం**

13.తా.చం.॥ ఏవం స్వయాథాత్మ్యముపదిష్టమ్। అథ *త్రిభిరిత్యాదినా ప్రకృత్యాఽస్య తిరోధిముపదిశతి। అత్ర మామిత్యనేన *భూమిరాపోనలః(4) ఇత్యారభ్యోక్తం యథావస్థితస్వరూపం గుణమయభావేభ్యః పరత్వప్రదర్శనాయ అనూదితమితి దర్శయితుమాహ-**తదేవ**మితి। ఉత్పత్తిప్రలయయోరవిరోధం సర్వేషు కల్పేషు తస్యైవ కారణత్వం చ అభిప్రేత్యోక్తం-**కాలేకాల** ఇతి। *త్రిభిర్గుణమయైరేభిరితి పదత్రయేణ దుఃఖమిశ్రత్వనశ్వరత్వసాతిశయత్వాదీని వివక్షితాని। రజస్తమోమిశ్రత్వాద్దుఃఖమిశ్రత్వమ్। సుఖదుఃఖమోహాత్మకా హి త్రయోగుణాః। కార్యత్వాదనిత్యత్వమిన్ద్రియపరిచ్ఛిన్నత్వాత్ క్షుద్రత్వమితి భావః। *మామేభ్యః పరమవ్యయమితి తు త్రిభిర్నిఖిలహేయప్రత్యనీకస్వరూపత్వనిరతిశయానన్దత్వ-నిత్యత్వాదీని అభిప్రేతానీతి దర్శయతి- **ఏవంభూత**మితి। కారణత్వేన పితృత్వాద్ధితైషిణమ్, శేషిత్వేన శేషభూతానా ముజ్జీవనమపి ఆత్మలాభం మన్వానమ్, సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదిభిరనిష్టనివర్తనేష్టప్రాపణయోరన్యనిరపేక్షం చేతి

వ్యా:- ఈ విధముగా నువ్వే జగత్తు(లోనున్న చేతనాచేతనములనన్నిం)నంతటిని సృష్టించి రక్షించి సంహరించే కారణమై, వాటికి అంతర్యామియై, శేషిగా, గుణములచేత గొప్పవాడివై, ప్రాప్యుడివై, ప్రాపకుడివైనందున ఈ లోకులు నిన్ను ఆవిధంగా ఎందుకు తెలిసికొనటం లేదు? అని అర్జునుడి ప్రశ్నరూపమైన మనోభావంగా గ్రహించి, మూడుగుణాలతో నిండియున్నదీ, నాచేతసృష్టించబడినదీ, ప్రాప్యప్రాపకపదార్థములతచేత భ్రమింపచేసి యున్నందున లోకులు నన్ను తెలిసికొనలేకపోతున్నారు అంటున్నాడు ఈ శ్లోకంలో. "**ప్రకృత్యాఽస్య తిరోధిః**" (తనని గురించిన యథార్థజ్ఞానం-ప్రకృతిచేత కప్పివేయబడేది) అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన అర్థం ఈ శ్లోకంలో చెప్పబడేదే. (**మాం నాభిజానాతి**) "**భూమిరాపః**"(4) అని ఆరంభించి ఇంతవరకూ చెప్పబడిన పద్ధతిలో నన్ను యథావస్థితంగా తెలిసికొనటం లేదు. అంటే, చేతనాచేతనములతోనున్న లోకమంతా నాకు చెందినదిగా, ఒకప్పుడు నానుండే సృష్టించబడి, మరొకప్పుడు నాలోనే లయమైపోయినదిగా, నాలోనే స్థిరంగా నున్నదిగా, నాకు శరీరమైనదిగా, "నేనే సమస్తమూ" అని చెప్పదగినట్లు నానుండివిడదీయలేనిదిగా ఉండటంచేత నేనే కారణావస్థలోనూ, కార్యావస్థలోనూ వాటినన్నింటినీ శరీరంగా, విడదీయరాని ప్రకారంగా గలవాడిని అనీన్నీ, ఈవిధంగా లోకానికి కారణమైనందున, శేషిగానున్నందున, జ్ఞానశక్త్యాది అసంఖ్యేయకల్యాణగుణగణాలను గలవాడిగానున్నందుననూ, నేనే ఈ లోకంకంటే అన్నివిధాలుగానూ చాలా శ్రేష్ఠమైనవాడినని నాకంటే వేరైనది ఏదీ ఏకల్యాణగుణంచేతనూ నావలె చాలా గొప్పదైనది లేదనిన్నీ ఈ విధంగా నన్ను యథావస్థితంగా తెలిసికొనలేదు అన్నమాట. కారణమైన తండ్రిగానున్నందున నేనే తమకి హితాన్ని కోరి చేసేవాడిననీ, శేషినిగనుక శేషభూతులైన తమ ఉజ్జీవనాన్ని నా ప్రయోజనంగా భావించేవాడిననీ, సర్వజ్ఞుడిని సర్వశక్తిమంతుడు, సమస్తకల్యాణగుణములచేత తమకి అనిష్టములని తొలగించటంలోనూ, ఇష్టాలని ఇవ్వటంలోనూ తమ ప్రయత్నమునుకూడా ఆశించనివాడిని అనీ తెలిసికొనటం లేదు అని భావం. (**నాభిజానాతి**) "**కశ్చిత్ మాం వేత్తితత్త్వతః**" (3) అని మూడవ శ్లోకంలో చెప్పినట్లుగా నన్ను యథావస్థితంగా తెలిసికొనటం లేదు అన్నమాట. ఈవిధంగా యథావస్థితంగా తెలిసికొననివారు ఒకరో ఇద్దరోమాత్రమేనా? అంటే (**సర్వమిదం జగత్ నాభిజానాతి**) దేవ, మనుష్య, తిర్యక్,స్థావరములు అనే నాలుగువిధాలైనజన్మలలో ఈ లీలావిభూతిలో దేహంతో బాటుగా వచ్చిన ప్రవృత్తిపరులైన సమస్తజీవులూ నన్ను యథావస్థితంగా తెలిసికొనలేదు. బ్రహ్మారుద్రాదులుకూడా దీనికి బాహ్యులు కారు. నివృత్తిపరుడైన మహాత్ముడు ఎవడో ఒకడు యథావస్థితంగా తెలిసికొంటాడని "**జ్ఞానవాన్ మాం ప్రపద్యతే**"(19) అని ముమ్ముందు చెప్పబోతున్నాడుగనుక, దానికి విరోధంలేకుండా ప్రవృత్తిపరులైనవారిని చూపించే జగచ్ఛబ్దంతో వారెవరూకూడా నన్ను యథావస్థితంగా తెలుసుకొనలేదు అనిఅంటే ఏమిటి అంటే, (**మామ్ ఏభ్యః పరం అవ్యయం నాభిజానాతి**)

**న విద్యతే। ఏవం భూతం మాం త్రిభ్యస్సాత్త్వికరాజసతామసగుణమయేభ్యో భావేభ్యః పరం మదసాధారణైః**

**ఏవంభూత**శబ్దాభిప్రాయః। దుఃఖమిశ్రత్వాదివిశిష్టతయా ప్రస్తుతా ఏవ భావాః। *ఏభ్యః ఇత్యవధిత్వేన పరామృశ్యన్త ఇతి ప్రదర్శనాయ త్రిభ్య ఇత్యాదికముక్తమ్। *ఏభ్యః పరమిత్యత్ర *తమసః పరస్తాదిత్యాదిష్వివ దేశాదివివక్షావ్యుదాసాయోత్కృష్టత్వోక్తిః। **తత్తద్భోగ్యతాప్రకారైశ్చే**తి- సముద్రే గోష్పదమస్తీతివత్। శ్రూయతే హి *యచ్చాస్యేహాస్తి యచ్చ నాస్తి సర్వం తదస్మిన్సమాహితమ్(ఛాం.7.1.3) ఇతి। శబ్దస్పర్శాదిరూపేణ ప్రాకృతాభావా భోగ్యాః। పరమాత్మాపి జ్ఞానశక్త్యాదిగుణగణైస్స్వరూపసమవేతైశ్శబ్దాదివిసజాతీయానుకూల్యప్రకారైః ప్రాకృతైశ్చ శబ్దాదిభిః ప్రాకృతైశ్చ తైరేవ స్వపర్యన్తతాబోధాదప్రాకృతకల్పైః ప్రత్యేకం భోగ్యతాయామనవధికాతిశయపరత్వవిశిష్ట ఇతి భావః। ఏవం నిర్దిష్టభోగ్యతమస్వరూపస్యావికారిత్వేన కాలావచ్ఛేదవ్యుదాసపరోఽవ్యయశబ్ద ఇత్యభిప్రాయేణాహ- **సదైకరూప**మితి। **తైరేవే**తి। ఉక్తదోష-త్రయయుక్తైరేవేత్యర్థః। **త్రిభి**రితి-గుణాః పరస్పరన్యూనాధికభావేనావస్థితా అప్యవినాభూతాః। తతశ్చ గుణత్రయమయానాం భావానాం దుఃఖమిశ్రత్వమవర్జనీయమితి భావః। **నిహీనతరై**రితి। కర్మానుగుణత్రయమయభోగా-

వెనుక చెప్పినట్లు నేను, 8వ శ్లోకంతో ప్రారంభించి, ఈ శ్లోకంవరకూ చెప్పబడిన సాత్త్విక, రాజస, తామసములనే మూడు గుణాలతో నిండియున్న వస్తువులకంటే, వాటివాటికి ఉన్న గొప్పతనాలలో గొప్పవాడిని, నాకే చెందిన కల్యాణగుణాలచేతనూ, ఆయా మాధుర్యము మొదలైనవాటిలో అల్పమైన వాటివలెకాక, చాలా చాలా గొప్పవాడినని, వాటివలె అస్థిరంకాకుండా, స్థిరమైనవాడిననీ తెలియకపోవటమే యథావస్థితంగా తెలిసికొనకపోవటం. అంటే, శబ్దస్పర్శరూపరసగంధములు మొదలైన గుణాలతో ప్రాకృతవస్తువులు ప్రియమైనవి అవుతున్నాయి. పరమాత్మమాత్రం తన దివ్యమంగళవిగ్రహంలో విడదీయటానికి సాధ్యంకానివిధంగా ఉన్న అప్రాకృతములైన శబ్దాదిగుణములకంటే చాలా చాలా ప్రియమైనవాడౌతున్నాడు. నమ్మాళ్వారు **అడఙ్గెళ్ళిల్ శమ్బత్తు అడఙ్గక్కణ్డు ఈశన్ అడఙ్గెళ్ళిల్ అఃతెన్ఱు అడఙ్గుక ఉళ్ళే- పూర్తిగా అందమైన సంపదను దేనిని వదలకుండ (అంతటిని దర్శించి) అనుసంధించి, ఈశ్వరునికి అది అతిశయకరమైన శేషముగానుండు సంబంధమును తెలిసికొని (అనుసంధించి) అందులోననే (ఆ విభూతిలో) అంతర్భూతుడను అని అనుసంధించవలెను**" అని తి.వా.మొ. 1-2-7వ పాశురంలో చెప్పినరీతిలో ఆయనయొక్క సంపద అని అనుసంధించుకున్నప్పుడు ఆ ప్రాకృతగుణములే అప్రాకృతకల్పములై అతిప్రియమైనవి అవుతున్నాయి. ఇంతేకాకుండా ఇంకా కల్యాణగుణములచేతను, చేష్టితములచేతను అతిశయించిన ప్రీతికరత్వమనే లక్షణం ఆయనకే తగిన ఏకైకమైనది. ఈవిధంగా అన్నివిధాలుగానూకూడా ఈయన వాటినన్నింటికంటేను చాలాచాలా గొప్పవాడై, సముద్రంలోని గోష్పదమంత చెలమవలె వాటిలోనున్న మాధుర్యం ఈయనలోని మాధుర్యంలో ఇమిడియున్న ఒక అత్యల్పమైనదిమాత్రమే అని భావం. '**యచ్చాస్యేహ్యాస్తి, యచ్చ నాస్తి సర్వం తదస్మిన్ సమాహితమ్**" (ఛాం. 7-1-3) (ఈ జీవుడికి ఈ లోకంలో ప్రియమైనదిగా ఏది ఉన్నదో, ఏది కోరటంగానే మిగిలిందో, అది అంతా పరమాత్మయందు చేరియున్నది) అని అధ్యయనం చెయ్యబడుతున్నదిగదా! "**ఏభ్యః పరమ్**" అని సమస్త హేయములకీ స్థానమైన వాటికి ఎదిరిగా నుండటం అనే నిఖిలహేయప్రత్యనీకత్వమూ, "**మాం**" అని దుఃఖమిశ్రమైన అల్పసుఖములైనవాటివలెకాక అద్వితీయమైన ఆనందంగాయుండటం అనే కల్యాణైకతానత్వమూ, "అవ్యయం" అని కాలంచేత పరిమితములైన వాటివలెకాక, నిత్యత్వముగలవిగా చెప్పబడుతున్నవి. ఈవిధంగా, అవి హేయములై, నీవు అత్యున్నతుడివిగా ఉన్నప్పుడు జ్ఞానులైన జీవులు నిన్ను ఎందుకు యథావస్థితంగా తెలిసికొనటంలేదు? అంటే, (**ఏభిః గుణమయైః త్రిభిర్భావైః మోహితమ్**) వెనుక చెప్పిన సాత్త్వికరాజసతామసములనే త్రిగుణములతో నిండియున్న పదార్థాలవలన భ్రమించియున్నవారు గనుక, నన్ను యథావస్థితంగా తెలిసికొనలేదు అంటున్నాడు. దోషమయములైనప్పటికీ, అనాదిగా వాటికి అలవాటు పడినందున వాటిచేత భ్రమింపచేయబడి అనాదిగా నాగురించి తెలియదు అని భావం. (**త్రిభిః గుణమయః**)ఒక్కొక్క గుణమూ ఒక్కొక్క పదార్థంలో విస్తరించి ఒక్కొక్క పదార్థంలోనూ తక్కువగా ఉన్నప్పటికీ సమస్తపదార్థాల్లోనూ ఈ

**కల్యాణగుణగణైః తత్తద్భోగ్యతాప్రకారైశ్చ పర-ఉత్కృష్టతమం, అవ్యయం సదైకరూపమపి త్రైరేవ త్రిభిర్గుణమయైర్నిహీనతరైః క్షణధ్వంసిభిః పూర్వకర్మానుగుణదేహేన్ద్రియభోగ్యత్వేనావస్థితైః పదార్థైర్మోహితం దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మనావస్థితం సర్వమిదం జగన్నాభిజానాతి ॥ 13 ॥**

**భా॥ కథం స్వత ఏవ అనవధికాతిశయానన్దే నిత్యే సదైకరూపే లౌకికవస్తుభోగ్యతాప్రకారై-శ్చోత్కృష్టతమే త్వయి స్థితేఽపి, అత్యన్తనిహీనేషు గుణమయేష్వస్థిరేషు భావేషు సర్వస్య భోక్తృవర్గస్య భోగ్యత్వబుద్ధిరుపజాయత ఇత్యత్రాహ-**

*దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।* *14

స్తత్తత్కర్మానురూపేణ క్షుద్రా ఇతి భావః। **క్షణధ్వంసిభి**రితి-కర్మావసానే క్షణాన్తరం స్థాతుం న ప్రభవన్తీతి భావః। నను సత్త్వేన కథం మోహః? ఇత్థమ్-యథా విషసంపృక్తేఽపి అన్నే మధునిషేకో మన్దస్యభోజనాభిలాషముత్పాదయతి; తథా తత్తత్కర్మానురూపానర్థపర్యవసిత ముఖలవహేతుత్వేన యుక్తం సత్త్వస్యైవ మోహహేతుత్వమ్-ఇతి। సర్వశబ్దోఽత్ర దేవజాత్యనుప్రవిష్టబ్రహ్మరుద్రాదేస్సంగ్రహపరః। ఇదంశబ్దోఽనుభూయమానభోక్తృవర్గవైచిత్ర్యాభిప్రాయః। జగచ్ఛబ్దశ్చాచిద్విశిష్టచేతనవాచీత్యభిప్రాయేణ **దేవేత్యాదక**ముక్తమ్। *బ్రహ్మాద్యాస్సకలా దేవా మనుష్యాః పశవస్తథా। విష్ణుమాయామహావర్తమోహాన్ధతమసావృతాః॥(వి.పు.5.30.17) ఇత్యాదికమత్రానుసన్ధేయమ్॥ 13

*14.తా.చం.॥ ఉక్తాయామర్థస్థితౌ మోహ ఏవాయం నఘటత ఇతి శఙ్కాయాం *దైవీత్యాదికమవతారయతి-

మూడు గుణాలూ చేరే ఉన్నందువలన, అవన్నీ హేయములై, దుఃఖాన్నిచ్చేవే అని భావం.(ఏభిస్త్రిభిః) కర్మానురూపమైన అనుభవాన్ని ఇచ్చేవి గనుక ఆ కర్మలవలె అతిహేయమైనవి అనిన్నీ, ఆ కర్మం తొలగిపోయిన తరువాత ఒకక్షణంకూడా నిలవలేనివి అని అర్థం. (భావైః)వారివారి పూర్వకర్మానుగుణముగా దేహంగానూ, ఇంద్రియాలుగానూ భోగ్యవస్తువులుగానూ ఉన్న పదార్థాలవలన. (గుణమయైః మోహితం)అని ఎత్తుకొనబడిన వాటిలో రజస్తమస్సులచేత భ్రమకలగటం సరే, సత్త్వగుణంచేత భ్రమ ఎలా కలుగుతుంది? అంటే, రజస్తమస్సుల కంటే సత్త్వంచేతనే ఎక్కువ భ్రమకలుగుతుండటమే సత్యం. ఎలాగంటే, విషమిశ్రితమైన అన్నంలో తేనె ఉండటం గమనించిన అజ్ఞాని పేరాశతో దానిని తినాలని మొదలుపెట్టినందున, వాడి నాశం నిశ్చితమైంది. తేనెలేకపోతే, ఆ అన్నాన్ని తినకపోవటంచేత నాశం కలగదుకదా! అదేవిధంగా సుఖలేశాన్ని కలిగించే సత్త్వం కలియటంచేత జ్ఞానం బాగా ఉన్నవారుకూడా 8వశ్లోకం మొదలుగా చెప్పబడిన గుణమయమైన ప్రాప్య- ప్రాపకాభాసాలవలన ఆకర్షించబడి ఆత్మనాశాన్ని పొందుతున్నారు అనేవిషయాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాంగదా! ఇట్లు, "*బ్రహ్మాద్యాః సకలా దేవాః మనుష్యాః పశవస్తథా। విష్ణుమాయామహావర్త మోహాన్ధతమసావృతాః*" (బ్రహ్మరుద్రాది సమస్తదేవతలు, మనుష్యులు, పశువులు విష్ణుమాయ అనే పెద్ద సుడిగుండంలో చిక్కుకొని భ్రమమనే పెద్దచీకటిలో మునిగిపోయేరు) అని (వి.పు. 5-30-17)లో చెప్పినట్లు సాత్త్వికరాజసతామసవిభాగంలేకుండా ప్రవృత్తిపరులందరూ భ్రమించినవారే అని చెప్పటం జరిగింది. 13.

*14ప్రతిపదార్థం:-*మమ* = నాయొక్క *ఏషా* = ఈ *గుణమయీ* = త్రిగుణాత్మకమైన *మాయా* = ప్రకృతి *దైవీ* = దేవుడనైన నాచేత సృష్టించబడినదిగనుక *దురత్యయా హి* = (ఎవరిచేతనూ తమప్రయత్నంచేత మాత్రం) దాటటం సాధ్యముకానిది గదా!

వ్యా:- నువ్వుమాత్రం స్వభావసిద్ధంగా అంతులేని గొప్పదైన ఆనందస్వరూపుడివి. కాలంచేత పరిమితుడివికాని నిత్యుడివి. ఎల్లప్పటికీ ఒకే విధంగా ఎటువంటి మార్పులు పొందనివాడివి. ఈ లోకంలోనున్న పదార్థాల్లోనున్న ప్రీత్యాదులకంటే, అత్యధికమాధుర్యాదిగుణాలను కలిగినవాడివి. అటువంటి నువ్వు ఉంటూంటే,

**భా॥ మమైషా గుణమయీ-సత్త్వరజస్తమోమయీ మాయా యస్మాద్దైవీ- దేవేన-క్రీడా-ప్రవృత్తేన మయైవ నిర్మితా, తస్మాత్సర్వైర్దురత్యయా-దురతిక్రమా। అస్యాః మాయాశబ్దవాచ్యత్వం ఆసురరాక్షసాస్త్రాదీనామివ విచిత్రకార్యకరత్వేన; యథాచ *తతో భగవతా తస్య రక్షార్థం చక్రముత్తమమ్। ఆజగామ సమాజ్ఞప్తం జ్వాలామాలి సుదర్శనమ్। తే మాయాసహస్రం తచ్ఛమ్బరస్యాశుగామినా।**

---

**కథ**మితి। సర్వస్యేతి సత్త్వోత్తరతయా తత్త్వజ్ఞానప్రచ్యుతిరహితాయా దేవజాతేరితి భావః। ఉత్కృష్టాపకృష్టసన్నిధావుత్కృష్ట-గ్రహణశీలతా భోక్తృవర్గస్యేత్యనేన సూచితా। హిశబ్దోఽత్రదురతిక్రమత్వహేత్వర్థః। దేవేన నిర్మితీ దైవీతి తద్ధితార్థః। *దివు క్రీడేత్యాదిధాతౌ దేవశబ్దనిష్పత్తిః; ఏతేన *దేవాత్మశక్తిమ్(శ్వే.1-3) ఇతి శ్రుతిసూచితమ్। దైవీ, మమ ఇతి శబ్దాభ్యాం మాయాప్రవర్తకస్య దేవస్య మాయినశ్చ కృష్ణస్య భేదభ్రమవ్యుదాసాయ **మయైవే**త్యుక్తమ్। నహి స్వచ్ఛన్దేనాఘటితఘటనా-సామర్థ్యేనేశ్వరేణ లీలార్థం ప్రవర్తితా మాయా అనీశ్వరైస్సర్వభూతైరపి లఙ్ఘితుం శక్యత ఇతి **సర్వై**రిత్యస్య భావః। అత్యయ శబ్దస్యాత్ర నాశార్థత్వవ్యుదాసాయాహ- **దురతిక్రమే**తి। దుఃఖేనానతిక్రమణీయా, భగవత్ప్రపత్తిరహితైర్లఙ్ఘయితుమశక్యేవ। మాయాశబ్దస్య పరాభిమతమర్థం దూషయిష్యన్ స్వాభిమతమర్థం తావదాహ-**అస్యా** ఇతి। సర్వేష్వేవాసురరాక్షసాస్త్రాదిషు మాయాశబ్దప్రయోగో న మిథ్యాత్వనిబన్ధన ఇతి భావః। **యథా**చేతి తేన *మాయాసహస్రమిత్యత్ర న మిథ్యార్థవిషయత్వ-

---

అత్యల్పములైన అస్థిరములైన, త్రిగుణాత్మకములైన పదార్థాలను, హెచ్చుతగ్గులను తెలిసికొనే జీవులందరూ, ప్రత్యేకంగా సత్త్వగుణంబాగా వృద్ధిపొంది ఉండటంచేత చ్యుతినిపొందని యథావస్థితజ్ఞానం గల బ్రహ్మరుద్రాది దేవతలుకూడా, మధురమైనవిగా భ్రమించి వాటిలో కూరుకుపోయియుండటం ఎట్లా సాధ్యం?" అని అర్జునుడు ప్రశ్నిస్తున్నటులగా భావించి సమాధానాన్ని ఈ శ్లోకపూర్వార్థంతో చెప్తున్నాడు. వెనుకటి శ్లోకానికి వివరణమై ఉన్నదీ శ్లోకపూర్వార్థం. (మమ ఏషా గుణమయీ మాయా) నాదని ఇదివరకే నాలుగవ శ్లోకంలో చెప్పబడినదీ, త్రిగుణమయమైన ఈ ప్రకృతి. (దైవీ హ్యేషా దురత్యయా) దేవుడినైన నాచేత విచిత్రస్థూలపదార్థాలుగా సృష్టించ బడినది గనుక, దాటటానికి అతిదుస్సాధ్యమైనది. అఘటితఘటనాసమర్థుడైన ఈశ్వరుడిచేత తన లీలకొఱకు సృష్టించబడినదీ, అనీశ్వరులందరిచేతనూ తమ ప్రయత్నమాత్రంచేతనే దాటశక్యంకానిదీగదా! ఉత్తరార్థంలో చెప్పబడినట్లు ఆయనను శరణుపొందితేనే దీనిని దాటవచ్చునని భావం. "దివుక్రీడా అనే ధాతువులోంచి వచ్చిన దేవశబ్దం లోకాన్నంతటినీ సృష్టించటం, రక్షించటమూ, సంహరించటమూ, నాశంలేని, వేరుకాని పరమాత్మని చెప్తున్నది. "దేవాత్మ శక్తిం"(శ్వే. 1-3) అన్న శ్రుతికూడా దీనివలన తెలుపబడుతున్నది. "దైవీ, మమ" అనే రెండు పదాలనీ ప్రయోగించటంచేత మాయ అయిన ప్రకృతిని నియమించి నడిపించే మహేశ్వరుడు వేరు, మాయావియైన కృష్ణుడు వేరు అనే భ్రమ తొలగించబడుతున్నది.

మాయా అని అసత్యమైన పదార్థములు లోకంలో చూపబడటం చూస్తున్నాంగనుక ఇక్కడకూడా అదే అర్థం కావాలని చెప్పే అద్వైతి భావిస్తాడు కాని అది తప్పు. ఆశ్చర్యకరమైన కార్యాన్ని కల్పించే పదార్థాలే లోకంలో, వేదంలో, మాయ అనబడుతున్నాయి. ఇక్కడకూడా అదే అర్థం తగియున్నది.

తతో భగవతా తస్య రక్షార్థం చక్రముత్తమమ్। ఆజగామ సమాజ్ఞప్తం జ్వాలామాలిసుదర్శనమ్॥
తేన మాయాసహస్రం తత్ శంబరస్యాశుగామినా। బాలస్య రక్షతా దేహం ఐకైకశ్యేన సూదితమ్॥

(వి.పు. 1.19.20)

(ఆ తరువాత చాల గొప్ప జ్యోతిమయమైన సుదర్శనచక్రాయుధము ఆ ప్రహ్లాదుని రక్షించుటకు పరమాత్మచే నియమింపబడి వచ్చినది. బాలుడైన ప్రహ్లాదుని శరీరమును రక్షించుటకు తొందరగా కార్యమును చేయు ఆ చక్రముచేత శంబరాసురుని వేయిమాయలను ఒక్కొక్కటిగా నశింపచేసినది) అని చెప్పేటప్పుడు మాయ అనేది మిథ్యాపదార్థమైతే వాటిని ఆయుధము నశింపచేయటం కుదరదు గదా! "యావన్తః పాంసవో భూమేః సంఖ్యాతా దేవమాయయా" (దేవునిజ్ఞానముచేత లెక్కించబడిన భూమియందలి మట్టిబెడ్డలు ఎన్నిగా నున్నవో) అని శ్రుతిలో

**బాలస్య రక్షతా దేహ(మేకైకంచ నిషూదితమ్)మైకైకశ్యేన సూదితమ్॥ (వి.1-19-20) ఇత్యాదౌ॥ అతో మాయాశబ్దో న మిథ్యార్థవాచీ। ఐన్ద్రజాలికాదిష్వపి- కేనచిన్మన్త్రౌషధాదినా మిథ్యార్థవిషయాయాః పారమార్థిక్యా ఏవ బుద్ధేరుత్పాదకత్వేన మాయావీతి ప్రయోగః। తథా మన్త్రౌషధాదిరేవ చ తత్ర మాయా, సర్వప్రయోగేష్వనుగతస్యైకస్యైవ శబ్దార్థత్వాత్। తత్ర మిథ్యార్థేషు మాయాశబ్దప్రయోగో**

---

ముత్ప్రేక్షితుమపి శక్యమ్, మిథ్యాభూతస్య శస్త్రస్య నిషూదనీయత్వాభావాదితి భావః। ఆదిశబ్దేన *మాయయా సతతం వేత్తి ప్రాణినాం చ శుభాశుభమ్, *దేవమాయేవ నిర్మితా(రా.బా.1.26), ఇత్యాదిప్రయోగసంగ్రహః। అపి చ దణ్డనీతౌ సామాద్యుపాయచతుష్టయాదన్యే మాయోపేక్షేన్ద్రజాలరూపాః అముఖ్యాస్త్రయ ఉపాయా ఉపదిష్టాః; తత్ర మాయా అన్యథాభూతస్య వస్తునోఽన్యథాకరణశక్తిః; ఇన్ద్రజాలం తు తథాప్రతిభాసనశక్తిరితి విభాగః। తస్మాత్సత్యవిషయ ఏవ మాయాశబ్ద ఇత్యభిప్రాయేణాహ- **అత** ఇతి। మాయాశబ్దప్రయోగస్య సత్యవిషయత్వాదిత్యర్థః। నను మిథ్యాభూతార్థ-ప్రదర్శకేషు తత్సంబంధాన్మాయావిశబ్దః ప్రయుజ్యతే; అతో మాయాశబ్దో మిథ్యార్థేపి ప్రయుక్త ఇత్యత్రాహ-**ఐన్ద్రజాలికే**తి। అసత్యత్వవదసత్యోత్పాదకత్వమపి న మాయాశబ్దప్రవృత్తినిమిత్తమితి దర్శయితుమ్ **పారమార్థిక్యా ఏవే**త్యుక్తమ్। భ్రాన్తిజ్ఞానమపి స్వరూపతః సత్యమ్; ఆరోపితస్తు విషయో మిథ్యేత్యుచ్యతే। తథాఽప్యన్తతో మిథ్యార్థసమ్బన్ధో నిమిత్తమి-త్యత్రాహ-**తథే**తి। మన్త్రౌషధాదేర్మిథ్యార్థస్య చ సన్నిధానే కిం విశేషనియామకమిత్యత్రాహ-**సర్వే**తి। న హ్యేకశక్త్యైవ నిర్వాహే సంభవత్యనేకశక్తికల్పనా యుక్తేతి భావః। మిథ్యాభూతేష్వేవార్థేషు మాయేయమితి ప్రయోగో భవతి, తత్ర చ విచిత్రకార్యకరత్వాభావాన్మిథ్యాత్వమేవ నిమిత్తమాశ్రయణీయమిత్యత్రాహ-**తత్రే**తి। అయం భావః- యత్ర సంబన్ధాద్గుణయోగాద్వా ప్రయోగో దుర్నిర్వహః, తత్ర హి శక్త్యన్తరకల్పాగౌరవం సహ్యమ్; పంభవతిచాత్ర పరమ్పరయా

---

ఆశ్చర్యకరమైన కార్యములను చేసే దేవుని జ్ఞానము "మాయా" అనబడుచున్నది. "**మాయా వయునం జ్ఞానమ్**" అని వేదనిఘంటువుకూడ (ధర్మవర్గము22) చెప్పుచున్నది. "**మాయయా సతతం వేత్తి ప్రాణినాం చ శుభాశుభమ్**" (ప్రాణులకు మంచిచెడులను ఆశ్చర్యమైన జ్ఞానంచేత ఎల్లప్పుడూ తెలిసికొంటున్నాడు) అని పరమాత్మయొక్క జ్ఞానాన్ని చెప్పే అభియుక్తులచేత మాయాశబ్దం ప్రయోగించబడింది. "**దేవమాయేవ నిర్మితా**" (రా.బా.1-16) (దేవమాయవలె సృష్టించబడిన ఆమె) అని సీతాదేవికి దృష్టాంతముగా శ్రీరామాయణములో ఉదాహరించబడు దేవమాయను ఆశ్చర్యమైన కార్యములను చేసేయథార్థమైన పదార్థమేకావాలితప్ప మిథ్యాపదార్థం కావటం కుదరదు. అంతేకాక, దండనీతిలో – సామ,దాన,భేద,దండం అనే ముఖ్యమైన నాలుగు ఉపాయాలనూ చెప్పి, మాయా, ఉపేక్ష, ఇంద్రజాలం అని అముఖ్యమైన మూడు ఉపాయాలు చెప్పబడ్డాయి. వాటిలో ఒకవిధంగా ఉన్న విషయాన్ని వేరు విధంగాఉన్నట్టుగా చెయ్యటం మాయ అనబడుతున్నది. ఒకవిధంగా ఉన్న వస్తువును మరొకవిధంగా ఉన్నట్టు భ్రమింపచేయటాన్ని ఇంద్రజాలం అనబడుతున్నది. ఇట్లు ఈ విధంగా ఆశ్చర్యమైన చేష్టలను చేసే యథార్థమైనవిషయాలనే మాయాశబ్దం చెప్పుతున్నది గనుక అది మిథ్యావిషయాన్ని చెప్పదు. లేనిదానిని ఉన్నట్టుగా చూపించే ఇంద్రజాలం చేసేవారిని మాయావి అని చెప్పటంచేత మాయాశబ్దం మిథ్యాపదార్థాన్ని చెప్తున్నట్టుగా లోకంలో కనబడుతున్నది గదా! అంటే, ఇంద్రజాలం చేసేవారుకూడా కొన్ని మంత్రాలూ, ఔషధాలూ మొదలైన వాటితో లేనిదానిని ఉన్నట్లుగా చూపే జ్ఞానాన్నే కలిగించటంచేతనే వారు మాయావులు అనబడుతున్నారు. అక్కడకూడా జ్ఞానం యథార్థమే. ఆ జ్ఞానానికి విషయమే మిథ్య. అక్కడకూడా ఆశ్చర్యమైన చేష్టలను చేసే యథార్థవస్తువులైన ఆ మంత్రం, లేక ఔషధమే మాయ అవుతున్నది. దానిని గలవారే మాయావులు అనబడుతున్నారు. ఈవిధంగా గ్రహించటమే లోకంలోనూ, శాస్త్రాల్లోనూ మాయాశబ్దం ప్రయోగించబడే అన్ని చోట్లకీ తగిన అర్థం అవుతుంది. జ్ఞానానికి విషయమైన మిథ్యావస్తువు మాయాశబ్దానికి తగిన విషయం కాదు. ఎన్నో అర్థాలుగల ఒక శబ్దాన్ని ఒక శక్తితో నిర్వహించప్రయత్నించినప్పుడు అనేకమైన శక్తులను ఆ శబ్దానికి కల్పించటం తగదు. ఇక "మాయావులచేత సృష్టించబడే మిథ్యాపదార్థాలను గురించి ఇది మాయ అని లోకంలో

**మాయాకార్యబుద్ధివిషయత్వేనౌపచారికః, మఞ్చాః క్రోశన్తీతివత్। ఏషా గుణమయీ పారమార్థికీ భగవన్మాయైవ *మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్(శ్వే. 3. 4. 10) ఇత్యాదిష్వభి-**

---

సంబన్ధః, మాయాకార్యజ్ఞానవిషయత్వాత్ । న చ మిథ్యాత్వే ప్రవృత్తినిమిత్తతయా స్వీకృతేఽస్త్రాదిషు తత్సంబన్ధగన్ధః। మిథ్యార్థస్య చ గుణాభావాదేవ తద్గుణయోగో దూరనిరస్తః। అపిచ మిథ్యాభూతేషు శుక్తికారజతాదిషు తత్ప్రయోగాభావా-న్మిథ్యాత్వవిశేషే నిష్కృష్యమాణే అస్మదుక్త ఏవ విశేషేఽన్తర్భవతీతి । *త్వం హి లోకగతిర్దేవ న త్వాం కేచిత్ప్రజానతే। ఋతే మాయాం విశాలాక్షీం తవ పూర్వపరిగ్రహామ్ ॥(రా.ఉ.110.10) *యోగనిద్రా మహామాయా(వి.పు.5.1.71) ఇత్యాదిష్వపి భగవతో విచిత్రకార్యవిశేషోపయోగితయా వా ప్రకృతితత్త్వాభిమానిదేవతాత్వాదిరూపేణ వా మాయేత్యుక్తమ్। అతో యుక్తం విచిత్రకార్యకరత్వమేవ మాయాశబ్దప్రవృత్తినిమిత్తమితి। శ్రుతావపి విచిత్రసృష్ట్యుపాదానే ప్రకృతౌ సత్యాయా మేవ మాయాశబ్దః ప్రయుక్త ఇత్యాహ-**ఏషేతి**। మహేశ్వరశబ్దస్యాత్ర రుద్రవిషయత్వభ్రమవ్యుదాసాయ భగవచ్ఛబ్దః। శ్వేతాశ్వతరోపనిషదపి పురుషసూక్తప్రత్యభిజ్ఞానమహాపురుషశబ్దసత్త్వప్రవర్తకత్వాదిభిర్భగవద్విషయతయైవ ప్రతీయతే।

---

వ్యవహరించటం చూస్తున్నాం. అక్కడ విచిత్రమైన కార్యాలను ఆ మిథ్యాపదార్థాలు చెయ్యలేవుగనుక, మాయాశబ్దం మిథ్యాపదార్థాలను చెప్తుంది అని గ్రహించవలెను అంటే, ఆయా సందర్భాల్లో మాయ అయిన మంత్రం మొదలైనవాటిచేత కల్పించబడే జ్ఞానానికి విషయమైయుండే మిథ్యాపదార్థం మాయ" అని ఔపచారికంగా చెప్పబడుతున్నది అనే నిర్వహించాలి. "గంగలో గృహం" మొదలైనచోట్ల గంగానది నీటిలో గృహం ఉండటం కుదరదు గనుక, గంగాతీరానికి గంగతో సంబంధాన్ని బట్టి గంగ అనబడుతున్నదని చెప్పుకుంటాం. "**మంచాః క్రోశన్తి**' (మంచాలు ఏడుస్తున్నాయి) అని అన్నప్పుడు మంచంసంబంధంతో దానిమీదనున్నవారు మంచం అని చెప్పబడుతున్నారు. "**తత్ర పూజ్యపదార్థోక్తి పరిభాషా సమన్వితః। శబ్దోయం నోపచారేణ ధ్వన్యత్ర హ్యుపచారతః॥**" (వి.పు. 6. 5. 77) (పూజించబడేవారినిగురించి వ్యవహరించబడే ఈ "భగవాన్" అనే శబ్దం పరమాత్మ ఒక్కడికే ఉపచారవ్యవహారంకాకుండా ముఖ్యమైనదిగా ప్రయోగించబడుతుంది. ఇతరులవిషయంలో ఉపచారంగానే ప్రయోగించబడుతున్నది) అని చెప్పినట్లుగా, భగవాన్ మొదలైన కొన్ని శబ్దాలు కొన్ని గుణాలుకలిగియుండి పరమాత్మకాని ఇతరులకి కూడా ఔపచారికంగా ప్రయోగించబడుతున్నవి. ఈవిధంగా, సంబంధాన్నిబట్టిగాని, గుణాన్నిబట్టిగాని నిర్వహించటానికి వీలుకాని సందర్భాల్లోనే ఒక పదానికి ఎన్నో శక్తులని కల్పించవచ్చును. ఇతరసందర్భాల్లో కల్పించటం గౌరవం అనే దోషంపాలౌతుంది. ఇక్కడ మంత్రాదుల మాయచేత కలిగిన జ్ఞానానికి విషయమైన సంబంధం మిథ్యాపదార్థాలకి ఉన్నందువలన దాంతో వచ్చిన ఔపచారికప్రయోగంగానే తీసుకోవాలి. మాయాశబ్దం మిథ్యాపదార్థాన్నే ముఖ్యంగా చెప్తుందనుకుంటే మాయాశబ్దంచేత చెప్పబడిన ఆయుధం, జ్ఞానం మొదలైనవాటిలో దాని సంబంధంతాలూకు వాసనకూడా లేదే. మిథ్యాపదార్థాలకి గుణమూ లేదుగనుక, గుణంబట్టి ఆయుధాదులను మాయాశబ్దం ఔపచారికంగా చెప్తున్నట్లు కూడా నిర్వహించటం కుదరదు. అంతేకాదు, భరిణలోనున్న. వెండి మొదలైన వస్తువులను మాయ అని ఎవరూ అనరు. "కొన్ని మిథ్యాపదార్థాలనే మాయాశబ్దం చెప్తుంది అంటే, మాయాశబ్దవాచ్యమైన ఆశ్చర్యకరకార్యములనుచేసే మంత్రం మొదలైనవాటివలన కలిగే జ్ఞానానికి విషయమైన కొన్ని అర్థాలనే మాయాశబ్దం ఔపచారికంగా చెప్తుంది అని చెప్పే మాదారికే రావటం మంచిది.

"**త్వం హి లోకగతిర్దేవ న త్వాం కేచన జానతే। ఋతే మాయాం విశాలాక్షీం తవ పూర్వపరిగ్రహామ్॥**" (రా. ఉ. 110. 10) (ఓ దేవా! నువ్వే లోకానికి శరణ్యుడివి. విశాలమైన నేత్రములుగలది, నీ పట్టమహిషి అయిన మాయనుతప్ప నిన్ను ఎవరూ తెలిసికొనలేరు) "**యోగనిద్రా మహామాయా**"(వి.పు. 5. 1. 71) మొదలైన చోట్ల శ్రీదేవిని, యోగనిద్రనీకూడా మాయ అనటం, భగవానుడికి విచిత్రకార్యములను చేయటానికి సహాయ పడటంచేతనే. మాయ అనబడే ప్రకృతితత్త్వానికి అభిమానిదేవతగా ఉండటంచేతనే కుదురుతున్నది. అందుచేత విచిత్రకార్యాలనుచేసే పదార్థాలే మాయ అనబడుతున్నాయి అని గ్రహించటమే తగినది. త్రిగుణమయమైనదీ

**ధీయతే। అస్యాః కార్యం భగవత్స్వరూపతిరోధానమ్, స్వస్వరూపభోగ్యత్వబుద్ధిశ్చ। అతో భగవన్మాయయా మోహితం సర్వం జగత్, భగవన్తమనవధికాతిశయానన్దస్వరూపం నాభిజానాతి॥ *14 ॥**

**భా॥ మాయావిమోచనోపాయమాహ-**

***మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే॥ 14.***

మహేశ్వరశివాదిశబ్దాస్తు తస్మిన్నవయవశక్త్యా గుణయోగేన వా ప్రవృత్తాః, రుద్రస్యాన్యత్ర కార్యత్వకర్మవశ్యత్వ సంప్రతిపత్తేరితి భావః। మాయాం తు ప్రకృతిం విద్యాదితి న తత్ర ప్రకృత్యనువాదేన మాయాత్వం విధీయతే; కిన్తు మాయాశబ్దార్థానువాదేన ప్రకృతిత్వమితి వాక్యస్వారస్యావగతమ్; పూర్వత్ర అస్మాన్మాయీ సృజతే విశ్వమేతతస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః(శ్వే.4.9) ఇత్యభిహితే కేయం మాయేత్యాకాఙ్క్షాయాం ప్రవృత్తత్వాదితి భావః। అస్మిన్ప్రకరణే మాయాశబ్దప్రయోగనిదానమత్రోపయుక్తం విచిత్రకార్యం దర్శయతి-**అస్యా** ఇతి। తదేతదఖిలమభిప్రేత్య భగవద్యామునమునిభిరుక్తమ్- *స్వయాథాత్మ్యం ప్రకృత్యాఽస్య తిరోధిశ్శరణాగతిః(గీ.సం.11)ఇతి। చోద్యపరిహారతాం దర్శయన్నుపసంహరతి-**అత** ఇతి ॥ *14 ॥

14.తా.చం.॥. *ప్రకృత్యాఽస్య తిరోధిశ్శరణాగతిః(11)ఇతి సంగ్రహశ్లోకే తన్నివృత్త్యర్థమిత్యధ్యాహర్తవ్యమితి

యథార్థమైనదీ అయిన ప్రకృతే "**మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్**" (శ్వే. 4. 10) (మాయ అనబడేది ప్రకృతియే అని తెలిసికొనుము. మాయను గలవాడిని మహేశ్వరుడు- పెద్ద ఈశ్వరుడనే తెలిసికొనుము.) అని విచిత్రకార్యాలని సృష్టించటం అనేదానివలన ప్రకృతియే మాయ అనబడుతున్నది. ఈ వాక్యం కనబడే శ్వేతాశ్వతరోపనిషత్తులో పురుషసూక్తమంత్రాలు చెప్పబడటంవల్లనూ "**మహాన్ ప్రభుర్వై పురుషః సత్వస్యైష ప్రవర్తకః**(శ్వే. 3) అని ఇతడిని మహాపురుషుడనిన్నీ సత్త్వప్రవర్తకుడనిన్నీ చెప్పటంచేత ఇక్కడ మహేశ్వరుడు అనటం రుద్రుడిని కుదరదు- అతడికికూడా ఈశ్వరుడై, పరమసత్త్వసమాశ్రయుడైన నారాయణుడినే కావాలి. రుద్రుడు సృష్టించబడినవాడనీ, కర్మవశ్యుడనీ, బహుశ్రుతిస్మృతులలో చెప్పబడినందున ఈ ఉపనిషత్తులోనున్న శివుడుమొదలైన శబ్దాలు పరమమంగళత్వాది గుణాలతో శాశ్వతశివుడైన నారాయణుడిని చెప్పేదిగానో ప్రసిద్ధశివాన్తర్యామిగా నారాయణుడిని చెప్తున్నట్టుగానో గ్రహించబడవలెను. "**అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః**"(శ్వే. 4-9)అని పూర్వమంత్రంలో మాయని గురించీ, మాయిని గురించీ చెప్పబడిందిగనుక, మాయ అన్నది ప్రకృతి అనే అర్థమే కుదురుతుందే తప్ప ప్రకృతంకాని ప్రకృతిని ఎత్తుకొని అది మాయ(మిథ్య) అని చెప్తున్నట్లుగాఅద్వైతులు అర్థం చెప్పటం కుదరదు. ఈ ప్రకృతి చేసే విచిత్రకార్యం- భగవానుడి స్వరూపాన్ని దాచి పెట్టటం, తనని ప్రియమైనదిగా చూపటమే అవుతుంది. అందుచేతనే భగవానుడి ప్రకృతి అనబడే మాయచేత భ్రమింపచేయబడిన సమస్తవిశ్వమూ అనంతమైన మహత్తు గల ఆనందస్వరూపుడైన భగవానుడిని యథావస్థితంగా తెలిసికొనటం లేదు అని చెప్పినట్లె అయింది. ఇట్లు ఇంతవరకూ "**స్వయాథాత్మ్యం ప్రకృత్యాస్య తిరోధిః**" (తననిగురించి యథార్థజ్ఞానమూ, ప్రకృతిచేత అది దాచిపెట్టబడినది) అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన అర్థాలు తెలుపబడినవి. *14

14*. ప్రతిపదార్థం:-**యే** = ఎవరు **మాం ఏవ** = నన్నే **ప్రపద్యన్తే** = శరణు పొందుతారో, **తే** = వారు **ఏతాం మాయాం** = ఈ మాయను **తరన్తి** = దాటుతున్నారు.

ఇకశరణాగతిః అని గీతార్థసంగ్రహంలో చెప్పబడినదీ, పూర్వార్థంలో చెప్పబడిన మాయ అనే ప్రకృతిసంబంధాన్ని తొలగించే ఉపాయమైన శరణాగతిని శ్లోకపు ఉత్తరార్థంతో ఉపదేశిస్తున్నాడు. (**మామేవ...**) నన్నే ఎవరు శరణంగా ఆశ్రయిస్తారో, వారు ఈ మాయను దాటుతారు. (**మామ్**) సత్యసంకల్పుడూ, పరమకారుణికుడూ, ఎక్కువతక్కువలను లెక్కించకుండా సమస్తజగత్తుకీ గతిగానున్నవాడు అయిన నన్ను. ఇతడి అనాదిసంకల్పంచేత జీవులకి అనాదిగానున్న ప్రకృతిబంధం కలిగినందున ఇతడి వేరొక సంకల్పంచేతనే తాను

**భా॥ మామేవ- సత్యసఙ్కల్పం పరమకారుణికమనాలోచితవిశేషాశేషలోకశరణ్యం యే**

దర్శయన్ననన్తరగ్రన్థమవతారయతి- **మాయావిమోచనే**తి। యచ్ఛాసనాదలఙ్ఘనీయం నిగలనం, తన్నివృత్తిరపి తేనైవ కార్యా, న త్వన్యేనేతి మామేవేత్యవధారణాభిప్రాయం వ్యఞ్జయతి-**సత్యసఙ్కల్ప**మితి। నహి బన్ధవిషయ ఏవ సఙ్కల్పస్సత్యః, అపి తు మోక్షవిషయోఽపీతి స ఏవ ప్రపదనీయ ఇతి భావః। శక్తస్యాపి నిర్ఘృణస్య ప్రపత్త్యా న కిఞ్చిత్ప్రయోజనమిత్యత ఉక్తం-**పరమకారుణిక**మితి। పరమకారుణికస్యాపి లోకవత్పరిగ్రాహ్యాపరిగ్రాహ్యవిభాగే కిమస్యాసహ్యాపరాధశాలినో జనస్య

ఆ బంధాన్ని తొలగించటం సాధ్యంగనుక, ఇక్కడ సత్యసంకల్పత్వగుణం "మాం" అనే శబ్దానికి అర్థంగా అనుసంధించబడవలెను. ఆవిధంగానే బంధవిమోచనానికి ఉపకరించే జ్ఞానం, శక్తి, పూర్తి, మొదలైన గుణములూ ఇక్కడ అనుసంధించబడాలి. (భాష్యంలో సత్యసంకల్పుడు అని చెప్పటం ఈ గుణాలకీ ఉపలక్షణం.) ఈ విధంగా జ్ఞానం, శక్తి మొదలైనవాటినిగలవాడైనా, కరుణలేనివాడైతే శరణాగతి ఫలించకపోవటమేకాకుండా, ఇతడిని మున్ముందు దోషాన్ని లెక్కించి దండించటానికే అవి ఉపయోగపడుతాయి గనుక, అనంతమైన కరుణగలవాడుగా పరమకారుణికత్వమనే గుణమున్నూ "మాం" అనే శబ్దానికి అర్థంగా అనుసంధించబడాలి. పరమకారుణికుడైనా, లోకంలోనున్నమిగతావారివలె ఇతడుకూడా జీవుడిలోనున్న పుణ్యపాపాలను లెక్కించి, పుణ్యం చేసినవాడినే రక్షించటం అనేనియమంగలవాడైతే లెక్కలేనన్ని భగవద్భాగవతాసహ్యాపచారాలను చేసిన జీవుడికి ఉద్ధరింపబడటానికి మార్గమే లేకపోతుంది గనుక గొప్పవాడూ, తక్కువవాడూ అనే తారతమ్యాలను లెక్కించకనే అందరినీ రక్షించటం అనే సర్వలోకశరణ్యత్వం అనే గుణమున్నూ "మామ్" అనే శబ్దానికి అర్థంగా ఇక్కడ అనుసంధించబడవలెను. కాకాసురుడు, వానరుడైన సుగ్రీవుడు, విభీషణుడనే రాక్షసుడు, ద్రౌపది అనే స్త్రీ, గుహుడనే వేటగాడు, శబరి అనే వేటకత్తె, కుచేలుడనే పేదబ్రాహ్మణుడు, కుబ్జ అనే మధురానగరగూని, గోపికలు, మాలాకారుడు మొదలైన వారిని ఇతడు వాళ్ళ అల్పత్వాన్నికూడా చూడకుండా రక్షించటం సుప్రసిద్ధమే గదా! "**యదివా రావణ స్స్వయం**" అని రావణునికూడా రక్షించాలని ఆశించినవాడుగదా! "**శరణాగతి మఱ్ఱోర్ సాధనత్తై ప్పఱ్ఱిల్ అరణాకాతు అఙ్ఞైతన్ శేయై- మురణాకియ క్కట్టియతు వేఱోర్ కయిఱ్ఱొణ్డు ఆర్ప్పతన్మున్ విట్టపడైపోల విడుమ్**"(జ్ఞానసారమ్) అని చెప్పినట్లుగా వేరొక చేతనుడినిగాని తనప్రయత్నాన్నో తన అభీష్టసిద్ధికి ఇతడు ఉపాయంగా భావించినట్లైతే, పురిత్రాటితో కట్టటాన్ని చూసిన బ్రహ్మాస్త్రంవలె శరణాగతి ఫలించదు. అందుచేత 'ఏవ'కారాన్ని ప్రయోగించి ఇతరోపాయాలన్నింటిని నివర్తింపచేసేడు. తన ప్రయత్నం అనే ఉపాసనాన్ని చెప్పే ఈ ప్రకరణంలో తనప్రయత్నాన్ని నివర్తింపచేయటం తగునా? అంటే, మోక్షసాధనంగా ఉపాసనమనే స్వప్రవృత్తిలో అన్వయించు కొనినవాడికి ఉపాసనవిరోధులైన పాపాలని నివర్తింపచేయటానికి తన ప్రయత్నంచేత కుదరదు గనుక, దానికొఱకు తనప్రయత్నంనుంచి విరమించి అతడినే శరణుపొందటం తగును. కనుక ఏవకారంచేత ఈ అధికారికి ఉండవలసిన ఆకించన్యము, అనన్యగతిత్వమూ గలవాడు అని తెలుపటంలో దోషం లేదు. (**ప్రపద్యన్తే**) అని తన అభీష్టసిద్ధికి సర్వేశ్వరుడినే ఇతడు ఉపాయంగా నిశ్చయించుకొనవలెను అని చూపబడుతున్నది. "**యే**","**తే**" అనే శబ్దాలతో "**ప్రపన్నాదన్యేషాం న దిశతిముకున్దో నిజపదమ్**" (ర.త్ర.సా.) (ప్రపన్నులను తప్ప వేరెవరికీ ముకుందుడు తన పరమపదాన్ని ప్రసాదించడు) అని చెప్పినట్లుగా తమ ప్రయత్నంచేసే ఉపాసకులనిగాని, స్వప్రవృత్తినుండి నివృత్తిని పొందే ప్రపన్నులనిగాని తేడా లేకుండా అందరూ శరణాగతి చేసియే తీరవలెను అనే నియమం తెలుపబడుతున్నది. (**ఏతాం మాయాం**) **మమ మాయా దురత్యయా** అని ఇప్పుడే దాటటానికి సాధ్యంకాదు అనిచెప్పబడిన ఈ మాయని కూడా (**తరన్తి**) దాటుతారు. "**మాయాం తరన్తి**" అని సంసారతరణానికి శరణాగతిని ప్రత్యక్షోపాయంగా చెప్పియుండగా, "**మాయాం ఉత్సృజ్య మామేవ ఉపాసతే**" (మాయ అనే ప్రకృతిని వదలివేసి నన్నే ఉపాసిస్తారు) అని భాష్యకారులు శరణాగతిని ఉపాసనకి విరోధులని తొలగించే అంగప్రపత్తిపరంగా ఇక్కడ వ్యాఖ్యానం చేసేరే అంటే, ముందు ఉపాసనప్రకరణంగనుకనూ, సంసారవిమోచనంలేని ఐశ్వర్యార్థియైన

**శరణం ప్రపద్యన్తే, త ఏతాం-మదీయాం గుణమయీాం తరన్తి-మాయాముత్సృజ్య మామేవోపాసత ఇత్యర్థః॥ 14**

**భా॥ కిమితి భగవదుపాసనాపాదినీం భగవత్ప్రపత్తిం సర్వే న కుర్వత ఇత్యత్రాహ-**

తత్ప్రపత్త్యేత్యత్రోక్తమ్-**అనాలోచితే**త్యాది। వాయసశాఖామృగవిభీషణద్రౌపదీప్రభృతిషు చైతత్స్పష్టమ్। *యది వా రావణస్స్వయమ్ (రా.యు.18.35) ఇతి చ తదుక్తిః। ఏతామిత్యస్యాభిప్రేతమాహ- **మదీయాం గుణమయీా**మితి। అపీతి శేషః। ఉపాసనప్రకరణత్వాద్వక్ష్యమాణార్తాదిచతుష్టయసాధారణత్వాచ్చోపాసనాఙ్గభూతా ప్రపత్తిరత్రోచ్యత ఇత్యభిప్రాయేణాహ-**మాయాముత్సృజ్యే**తి ॥ 14

భక్తుడినీ మున్ముందు చెప్పబోతున్నందున అతడికి అంగప్రపత్తియే అపేక్షితంగనుకనూ, అంగప్రపత్తిపరంగా వ్యాఖ్యానించేరు. కాని, ఈ శ్లోకాన్ని ముఖ్యప్రపత్తిని చెప్పే వచనంగానే పూర్వాచార్యులు ఎత్తుకొనటానికి కారణ మేమి? అంటే ఇక్కడ కొన్ని యథార్థాలని తెలుసుకొనవలెను. ఈ గీతాశాస్త్రం అర్జునుడిని వ్యాజంగా సకలలోకానికీ ఉపదేశించబడింది. లోకంలో సామాన్యులు స్వార్థమైన స్వప్రవృత్తినుండి నివర్తించనివారేగనుక వారికోసమని కర్మయోగం జ్ఞానయోగం భక్తియోగం అనే ప్రవృత్తిధర్మాలైన సాధనాంతరాలని విధించి అక్కడక్కడ ఆయా సాధనాలు చేయటానికి దుశ్శకమైనవే అని శోకం కలిగినప్పుడు, వాటిని పూర్తిచెయ్యటానికని తన విషయమైన శరణాగతినికూడా విధించి, ఈ సాధనాలన్నీ దుశ్శకములుగానూ, అత్యన్తపరతంత్రస్వరూపానికి విరుద్ధమైనవిగానూ ఉన్నాయే అనే దుఃఖం కలిగినప్పుడు చరమశ్లోకంలో తానే నిరుపాధికమైన ఉపాయమని చూపుతున్నాడు. కనుక, సర్వేశ్వరుడి మనోగతం తన నిరపేక్షోపాయభావాన్ని చూపటంలోనే ఊనికగలదిగనుక వీటిని స్వతంత్రప్రపత్తికి ప్రమాణంగా ఎత్తుకొనటంలో దోషం లేదు. ఈవిధంగానే గీతలోనున్న మూడు శ్లోకాలలో చెప్పబడిన జ్ఞానంగలవాడిగా, మూడుచోట్ల చెప్పబడిన పరభక్తిగలవాడుగ తనని చేసేటట్లు గద్యంలో ఎంబెరుమానారులు ప్రార్థించటంచేత, ఇక్కడ కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగం మొదలైన సాధనాలని విధించినప్పుడుకూడా సర్వేశ్వరుడి మనస్సు స్వయంప్రయోజనమైన కర్మజ్ఞానభక్తులను చేతనులందరూ పొంద వలెననే నిశ్చయంకొఅకుగా గ్రహించాలి. ఇట్లు అర్జునుడివంటి ప్రవృత్తిపరులను మనస్సులో పెట్టుకొని భాష్యకారులు కర్మజ్ఞానభక్తులని సాధనాంతరాలుగానూ, ప్రపత్తిని అంగప్రపత్తిగానూ వ్యాఖ్యానం చెయ్యటంలో, ప్రపన్నులని మనసులో పెట్టుకొని గద్యం మొదలైన వాటిలో ఎంబెరుమానారులు మొదలైన పూర్వాచార్యులందరూ గీతాశ్లోకాలను స్వయంప్రయోజనకర్మజ్ఞానభక్తిపరంగానూ భగవానుడి నిరపేక్షోపాయత్వపరంగానూ చెప్పటంలో ఎలాంటి విరోధమూ లేదు. "**కశ్చిన్మాం వేత్తి తత్త్వతః**" (7-3) అనే శ్లోకానికి భాష్యంలో స్వార్థమైన స్వప్రవృత్తిపరు లందరూ పరమాత్మను యథావస్థితంగా తెలిసికొనటం లేదని భగవద్రామానుజులు ప్రసాదించటం చేతనూ, ఇక పైవచ్చే శ్లోకాల్లో సర్వేశ్వరుడు ఈ అర్థాన్ని విస్తారంగా ఉపపాదించటంనుండీ, "**సర్వమిదం జగత్ మోహితం**" (7-13) అన్నప్పుడు ప్రవృత్తిపరులైన బ్రహ్మాదులుకూడా భ్రమించినవారేనని ఘోషించటంచేతనూ "**వాసుదేవస్సర్వ మితి స మహాత్మా**"(7-19) అని వాసుదేవుడే నిరుపాధికప్రాప్యప్రాపకుడు అని తెలిసినవాడే యథార్థమైన జ్ఞాని అని నిర్ధారించటంచేతనూ, ప్రత్యక్షోపదేశపాత్రమైన అర్జునుడిని మనసులో పెట్టుకొని సాధనాంతరపరంగానూ వ్యాఖ్యానించినప్పుడూ గద్యం మొదలైనవాటిలో చూపబడిన భగవానుడి నిరపేక్షోపాయపరత్వమూ స్వయం-ప్రయోజనకర్మజ్ఞానభక్తిపరత్వముమాత్రమే గీతాశ్లోకాలకి పరమతాత్పర్యమనీ గీతాచార్యుడూ, భాష్యకారులూ ప్రీతిచెందినది అని నిరూపకులకు స్పష్టంగా తెలుస్తుంది. పైగా, సాధనాంతరపరంగా అంగప్రపత్తిపరంగా భాష్యంచెప్పినచోట్లన్నింటిలో ఈవిధంగానే గ్రహించాలి. చరమశ్లోకవ్యాఖ్యానంలో ఈ పరమతాత్పర్యాన్ని విశదంగా వివరించగలము. "ఒక సాధారణమైన పక్షి ముడివేసిన గూడుని ఎవరూ విప్పలేరే!. సర్వశక్తిమంతుడైన పరమాత్మ

**న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః ।**
**మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥ 15**

**భా॥ దుష్కృతినః- పాపకర్మాణో మాం న ప్రపద్యన్తే। దుష్కృతతారతమ్యేన తే చతుర్విధా భవన్తి-మూఢాః, నరాధమాః, మాయయాపహృతజ్ఞానాః, ఆసురం భావమాశ్రితాః ఇతి । మూఢాః-**

15.తా.చం.॥ *యే ప్రపద్యన్తే ఇతి విశేషనిర్దేశప్రతిక్షేపాభిప్రాయేణాశఙ్క్యతే-**కిమితీ**తి। సుకృతిత్వ-దుష్కృతిత్వభేదః సాక్షాచ్ఛ్లోకోత్తరమ్; తత్తారతమ్యకథనం త్వత్యన్తహేయాత్యన్తోపాదేయాకారభేదజ్ఞాపనార్థమిత్యభిప్రాయేణాహ- **దుష్కృతిన** ఇతి। ఉత్తరశ్లోకస్థచతుర్విధపదమత్రాపి చతుర్విధపురుషనిర్దేశవశాదాకృష్య దర్శితమ్। మూఢత్వాదివిశేషణానామేకస్మిన్నేవ సముచ్చయః కిం న స్యాదితి శఙ్కావ్యుదాసాయ పదచతుష్టయవ్యాఖ్యా ।మూఢత్వాపహృతజ్ఞానత్వయోర్మధ్యే కాచిదవస్థా నరాధమశబ్దేన వివక్షితేత్యభిప్రాయేణాహ- **సామాన్యేనే**తి। ఉపనిషదర్థనిశ్చయాభావేఽపి సర్వలోకప్రసిద్ధేతిహాసపురాణాదిభిస్సామాన్యజ్ఞానమ్। సుమేరుప్రభృతిష్వివ సులభత్వాపరిజ్ఞానాదౌన్ముఖ్యా-నర్హత్వమ్। ఉత్పన్నస్యైవ హి జ్ఞానస్యాపహారః; స చ విచిత్రమోహాజనకతయా మాయాశబ్దవాచ్యాభిః కుదృష్టిబాహ్యప్రసూత-కూటయుక్తిభిరేవేత్యభిప్రాయేణాహ- **మద్విషయ**మితి। ఆసురం భావమాశ్రితాః ఇత్యేతదనపహృతజ్ఞానవిషయమిత్యాహ-

కర్మానుగుణంగా బంధించిన బంధాన్ని ఎవరైనా విప్పగలరా? ఆయనని ఆశ్రయించి విప్పించుకొనవలెనే తప్ప వేరొక మార్గం ఉన్నదా?" అనే పిళ్ళైతిరునరైయూర్ అరైయర్ శ్రీసూక్తి ఈ శ్లోకం ఉత్తరార్థ వాక్యార్థంగా అనుసంధించదగును. 14.

15. ప్రతిపదార్థం:-**మూఢాః** = మూఢులు **నరాధమాః** = మనుష్యులలో అధములు **మాయయా అపహృతజ్ఞానాః** = మాయచే అపహరించబడిన జ్ఞానముగలవారు **ఆసురం భావం ఆశ్రితాః** =అసురలక్షణాలను పొందినవారని **దుష్కృతినః *(చతుర్విధాః)*** = (ఒకరిపై ఒకరు)పాపము ఎక్కువగానున్న నాలుగువిధములవారు **మాం** = నన్ను **న ప్రపద్యన్తే** = శరణుపొందుటలేదు.

వ్యా:-"ఈవిధంగా నీ ఉపాసనని పూర్తిచెందించే నీ విషయమైన శరణాగతిని అందరూ ఎందుకు చెయ్యటం లేదు? కొంతమందిమాత్రమే శరణాగతి చేస్తున్నారు?" అని అర్జునుడు అడుగుతున్నట్టుగా భావించి "పాపాధిక్యంచేత చాలామంది నన్ను శరణుపొందరు." అనిన్నీ, "పుణ్యాధిక్యతవలన కొందరు నన్ను ఆశ్రయిస్తారు" అనే వరుసని రెండు శ్లోకాల్లో చెప్తున్నాడు. అందులో శరణుపొందని నాలుగురకాల పాపులను చెప్తోంది ఈ శ్లోకం. (**దుష్కృతినః చతుర్విధాః**) నాలుగురకములైన పాపులు. తరువాతి శ్లోకంలో **సుకృతినః**(పుణ్యశాలులు) అంటూ సాధారణంగా ప్రపన్నులనందరినీ ఎత్తుకొని వారిలో నాలుగురకాల చూపించినట్లుగానే ఇక్కడ కూడా "**దుష్కృతినః**" (పాపులు) అని సాధారణంగా ప్రపన్నులు కాని నాలుగురకాలవారందరిని ఎత్తుకొని వారిలో నాలుగురకాలని చెప్పున్నట్లుగనే తీసుకొనటం ఉచితం. ఇక్కడకూడా నాలుగురకాలు చూపబడటంచేత అక్కడున్న చతుర్విధశబ్దాన్ని ఇక్కడకూడా అధ్యాహరించుకొని అర్థం చెప్పుకోవాలి. వారెవరు అనేవిషయమూ, వారిలో మొట్టమొదటివారికంటే తరువాతివారు పాపాధిక్యంగలవారనీ, వారివారికి చెందిన వేరువేరు లక్షణాలనీ చూపే శబ్దాలతో చెప్తున్నారు తరువాత. - (**మూఢాః**) అజ్ఞానులు. శాస్త్రాధికారులైన దేవమనుష్యులని గురించిన ప్రకరణంగనుక అసలు వివేచనాజ్ఞానంలేని జంతువులనీ, స్థావరాలనీ చెప్పకుండా, ఒకదానిని వేరొకదానినిగా తెలిసికొనే అన్యథాజ్ఞాన, విపరీతజ్ఞానాలను గల దేవమనుష్యులని చెప్తుంది ఈ పదం. వెనుక చెప్పినవిధంగానే పరమపురుషుడికి శేషమైయుండటమే స్వాభావికమైన ఆత్మ అనే తమను, తాము అనుభవించే భోగ్యపదార్థాలను, అనుభవానికి ఉపకరించే తమ ప్రాణేంద్రియాలనూ ఆ అనుభవాలను పొందే దేహాదులనూ, "ఇవి సర్వేశ్వరుడికే శేషములు" అని తెలుసుకొనకుండా తమకే చెందినవని భ్రమించేవారు అన్నమాట. తక్కువ పాపాలుగల మొదటిరకంవారు వీరు. (**నరాధమాః**) మనుష్యులలో చిట్టచివరనున్నవారు. విపరీతజ్ఞానంగలవారిని ముందు చెప్పటంచేత, జ్ఞానం కలిగి, నాశంచేసుకొన్న వారిని తరువాత చెప్పటంచేతనూ, వాళ్లమధ్యని చేర్చబడినవారుగా సర్వేశ్వరుడు శేషి అనీ, తాము, తమ

**విపరీతజ్ఞానాః పూర్వోక్తప్రకారేణ భగవచ్ఛేషతైకరసమాత్మానం భోగ్యజాతం చ స్వశేషతయా మన్యమానాః। నరాధమాః- సామాన్యేన జ్ఞాతేపి మత్స్వరూపే, మదౌన్ముఖ్యానర్హాః। మాయయాపహృతజ్ఞానాః- మద్విషయం మదైశ్వర్యవిషయం చ జ్ఞానం ప్రస్తుతం యేషాం తదసంభావనాపాదినీభిః కూటయుక్తిభి రపహృతమ్, తే తథోక్తాః। ఆసురం భావమాశ్రితాః- మద్విషయం మదైశ్వర్యవిషయం చ జ్ఞానం సుదృఢముపపన్నం యేషాం ద్వేషాయైవ భవతి; త ఆసురం భావమాశ్రితాః। ఉత్తరోత్తరాః పాపిష్ఠతమాః ॥ 15 ॥**

**సుదృఢముపపన్న**మితి। నిపుణతమప్రతిపాదితప్రక్రియయా ప్రమాణతర్కైరబాధ్యత్వేన నిశ్చితమిత్యర్థః। అసురసంబంధీ భావ ఆసురో భావః; అసురా హి భగవన్తమతిశయితశక్తిం జానన్త ఏవ ద్వేషమాచరన్తి। వక్ష్యతే చాసురప్రకృతీనాం భావ ష్షోడశే। విష్ణుభక్తిపరో దేవో విపరీతస్తథాఽఽసురః(వి.ధ.109.74) ఇతి న్యాయాచ్చాయమాసురో భావో భగవతి ద్వేష ఏవేత్యభిప్రాయేణ **ద్వేషాయైవ భవతీ**త్యుక్తమ్। ఏషాముత్తరోత్తరేషాం జ్ఞానాంశేనాతిశయాదుత్కృష్టతమత్వభ్రమస్స్యాదితి తన్నిరాసాయాహ- ఉత్తరోత్తరా ఇతి। విదుషోతిక్రమే దణ్డభూయస్త్వం(గౌ.ధ.2.12.6) ఇతిన్యాయేన జ్ఞానప్రకర్ష ఏవాత్ర పాపిష్ఠతమత్వే హేతుః; జ్ఞానాతిశయేఽపి వైముఖ్యం చ ప్రాచీనపాపాతిశయాదేవేతి భావః॥ 15 ॥

16.తా.చం.॥ *చతుర్విధా భజన్తే ఇత్యత్ర భజనపర్యవసితా ప్రపత్తిర్విధిత్సితా; పూర్వశ్లోకే తన్నిషేధాదత్ర

భోగ్యభోగోపకరణభోగస్థానాలూ ఆయనకే శేషమనీ తెలిసినా, ఆ పరమాత్మవిషయంలో అభినివేశం పొందనివారు ఇక్కడ చెప్పబడుతున్నారు. తెలిసీ, అభినివేశం చెందని వీళ్ళు జ్ఞానంలేని మూఢులకంటేకూడా ఎక్కువ పాపాలుగల రెండవరకానికి చెందిన పాపులు. ఉపనిషత్తుల అర్థాన్ని గురించిన నిశ్చయజ్ఞానం లేకపోయినా, లోకమంతటిలోనూ ప్రసిద్ధమైన ఇతిహాసపురాణాలవలన కలిగిన భగవానుడి విషయమైన సామాన్యజ్ఞానం వీళ్ళకి ఉంటుంది. అలా ఉన్నప్పటికీ, 'సులభం' అనే జ్ఞానంలేక, మేరుపర్వతం మొదలైనవాటిలాగ భగవద్విషయంలో వీళ్ళకి అభినివేశం కలగలేదన్నమాట. (**మాయయా అపహృతజ్ఞానాః**) మాయచేత వీరి జ్ఞానంఅపహరించబడింది. పరమపురుషుడి విషయంగానూ, అతడి ఐశ్వర్యంవిషయంగానూ జ్ఞానం కలిగి, వేదప్రామాణ్యాన్ని అంగీకరించని బాహ్యులచేతనూ, వేదాలకి అపార్థాలు చెప్పే కుదృష్టులచేతనూ కల్పించబడిన వంచన, యుక్తులవలన ఆ జ్ఞానాన్ని పోగొట్టుకొన్నవీరు మూడవ రకం. విచిత్రమైన భ్రాంతిని కలిగించటంచేత ఆ యుక్తులు మాయ అనబడుతాయి. కలిగినజ్ఞానం నశించని ముందరివాళ్లకంటే ఆ జ్ఞానం నశించినవీళ్ళ పాపం ఇంకా ఎక్కువ. అని స్పష్టం. (**ఆసురం భావ మాశ్రితాః**) అసురుల లక్షణాలని పొందినవాళ్ళు. కలిగిన జ్ఞానం నశించినవారికంటే వేరైనవారినిగా వీళ్లని చెప్పటంచేత భగవానుడి విషయంగా వారి ఐశ్వర్యవిషయంగానూ నిశ్చయంగా కలిగిన ఆ జ్ఞానం నశించక పోయినా, భగవద్విషయంలో ద్వేషానికే ఉపయోగపడినందున అసురుల స్వభావాన్ని పొందినవారు వీరు అని అర్థం. హిరణ్యుడు, రావణుడు, శిశుపాలుడు కంసుడు మొదలైన ఆసురప్రకృతులు పరమపురుషుడిని అపరిమితశక్తి గలవాడు అని తెలిసీ అతడిమీద ద్వేషాన్నే చూపించేవారు. "**మాం ఆత్మపరదేహేషు ప్రద్విషన్తః**"(16-18) అని గీతలోనూ, **విష్ణుభక్తిపరో దేవః విపరీత స్తథాసురః**" (వి.ధ.109-74) (విష్ణుభక్తిగలవాడు దైవజన్మం. దానికి ప్రతిగా విష్ణుద్వేషి అసురజన్మం.)అని మిగతాచోట్లలో కూడా అసురలక్షణం చెప్పబడింది. నాలుగవ రకమైనవారు అయిన వీళ్ళు చాలా క్రూరులు అనిన్నీ స్పష్టం. మొదటినుంచి నాలుగవరకం వరకూ జ్ఞానంలో శ్రేష్ఠత్వం ఉన్నప్పటికీ, "**విదుషోతిక్రమే దండభూయస్త్వం**"(గౌ.ధర్మ.2-12-6) (జ్ఞానమున్నవాడు తప్పుచేస్తే ఎక్కువ దండనని పొందుతాడు)అన్న పద్ధతిప్రకారం ఆ జ్ఞానవైశద్యమే వాళ్ళని ఇంకాఇంకా ఎక్కువపాపాలని చేయిస్తుందని భావం. ఈవిధంగా తనని ఎంతోమంది శరణుపొందకపోవటానికి కారణం వారి పాపాధిక్యతే అని చూపబడింది. 15.

16. ప్రతిపదార్థం:-**భరతర్షభ అర్జున** = భరతకులంలో పుట్టినవారందరిలో శ్రేష్ఠుడైన అర్జునా! **ఆర్తః** = (సంపదను పోగొట్టుకొని) బాధపడుతున్నవాడు, **అర్థార్థీ** = (కొత్తగా)సంపద పొందాలని కోరుతున్నవాడును **జిజ్ఞాసుః** = ఆత్మస్వరూపాన్ని అనుభవించగోరుతున్నవాడును, **జ్ఞానీ చ** = స్వరూపజ్ఞానమున్నవాడును అనే **సుకృతినః** =

**చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోऽర్జున।**
**ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ॥** 16

తద్విధానస్యైవోచితత్వాదిత్యభిప్రాయేణ-**శరణముపగమ్యేత్యుక్తమ్**। సుకృతిత్వావిశేషే కథమధికారభేద ఇత్యత్రోక్తం-**సుకృతతారతమ్యేనే**తి। తారతమ్యం వివృణోతి-**సుకృతగరీయస్త్వే**నేతి। విశ్వాసాదేస్సాధారణత్వేऽపి ప్రపత్తేర్వైశిష్ట్యం ఫలేచ్ఛాభేదాత్। ఆర్తశబ్దోऽత్రార్తిమూలపూర్వస్థితిశైథిల్యపర ఇత్యభిప్రాయేణాహ-**ప్రతిష్ఠాహీన** ఇతి। ఆర్తస్య హి పరభజన-మార్తినివృత్త్యర్థమేవేత్యభిప్రాయేణాహ- **భ్రష్టైశ్వర్యః పునస్తత్ప్రాప్తికామ** ఇతి। పాఠక్రమాదపి అర్థక్రమస్యప్రబలత్వాత్ జిజ్ఞాసోః ప్రాగేవార్థార్థిన ఉపాదానమ్ । ఆర్తార్తస్య విశేషం దర్శయతి -**అప్రాప్తే**తి। అర్థశబ్దోऽత్రార్థనీయభోగవిశేషపరః।

పుణ్యశాలులైన **చతుర్విధాః జనాః** = నాలుగురకములైన జనులు **మాం** = నన్ను **భజన్తే** = ఉపాసించుచున్నారు.

వ్యా.:- వెనుకటి శ్లోకంలో చెప్పబడిన పాపాత్ములకు వ్యతిరేకంగా పుణ్యశాలులలో నాలుగురకాలను ఈ శ్లోకంలో చెప్తున్నాడు. "**భక్తభేదః**"(భక్తులలో భేదము) అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన అర్థం ఇది. (**చతుర్విధాః సుకృతినః మాం భజన్తే**) నాలుగురకములైన పుణ్యశాలులు నన్ను ఉపాసిస్తున్నారు. ఇక్కడ భజన్తే అనటంద్వారా వీరిని ఉపాసకులుగా చూపించినా, "**న మాం ప్రపద్యన్తే**"(నన్ను శరణుపొందినవారు కారు) అని వెనుకటి శ్లోకంలో చెప్పబడిన వారికి భిన్నంగా వీళ్ళని ఎత్తుకొనటంచేత "పుణ్యశాలులు నాలుగువిధాలైనవారు నన్ను ఉపాసిస్తున్నారు" అని అర్థం చెప్పుకొనవలెను. (**చతుర్విధాః**) వెనుకటి శ్లోకంలో చెప్పబడిన పాపులకు విరుద్ధమైన పుణ్యశాలులుకూడా నాలుగురకాలైనవారే అన్నమాట. (**సుకృతినః**) క్రమపద్ధతిలోని వారైన వీరుకూడా, వెనకటి శ్లోకంలో చెప్పబడినవారికంటె తరువాత చెప్పబడినవారు పుణ్యాధిక్యం గలవారు అనిన్నీ, అందుచేతనే వారువారు కోరిన ఫలంకూడా మున్ముందు విశిష్టతని పొందుతున్నది అని భావం. తనకి వైషమ్యనైర్ఘృణ్యములు రాకపోవటానికి ఎవడు శాస్త్రీయమైన ఏ ఫలాన్నికోరి తనను ఉపాసిస్తున్నాడో అతడికి ఆ ఫలాన్ని ప్రసాదించటం-అనే నియమాన్ని సర్వేశ్వరుడు పెట్టుకొన్నాడనిన్నీ, ఒక్కొక్క ఎక్కువతక్కువలున్న ఒక్కొక్క ఫలాన్నీ కోరటానికి కారణం ఆయాజీవుల పూర్వపుణ్యంతాలూకు హెచ్చుతగ్గులే అని '**సుకృతినః**" అన్న పదంలోనున్న "**ఇనిచ్**" ప్రత్యయంచేత తెలుపుతున్నాడు. ఇక వారు ఎవరు అనే విషయాన్ని వారివారికి చెందిన లక్షణాలను చూపించే శబ్దాలతో శ్లోకం ఉత్తరార్థంతో చూపుతున్నాడు. ఇందులో ఆర్తుడికీ, అర్థార్థికీ మధ్యని జిజ్ఞాసువుని చెప్పినప్పటికీ, పాఠక్రమంకంటే అర్థక్రమం బలిష్ఠమైనది కనుక ఐశ్వర్యార్థులైన ఆర్తుడికీ, అర్థార్థికీ తరువాత కైవల్యార్థి అయిన జిజ్ఞాసువుని చెప్పుకొనవలెను. (**ఆర్తః**) సంపదని పోగొట్టుకొని బాధపడుతున్నవాడు. ఆర్తిపదం దుఃఖాన్ని (బాధని) చెప్పి, దానికి కారణమైన సంపదని పోగొట్టుకొన్న స్థితిని చెప్తున్నది. ఇట్లు, ఆర్తుడు అని సంపదని నష్టపోయినవాడిని చూపుతున్నది. ఈవిధంగా సంపదని పోగొట్టుకొనినవాడు పరమాత్మని ఉపాసించటం నష్టమైపోయిన సంపదని పొందటానికే అని ప్రకటితం. అల్పమూ, అస్థిరమూ అయిన ఐశ్వర్యాన్ని కోరటంచేత ఇతడు తక్కువ పుణ్యంగలవాడు అని తెలుస్తున్నది. సంపదని పోగొట్టుకొన్న బాధకూడా కలిసినందువలన అర్థార్థికంటే తక్కువ పుణ్యం గలవాడు అని తెలుస్తున్నది. ఈవిధంగా చాలా తక్కువ పుణ్యంగలవాడుగనుక నలుగురిలో మొదటిరకంగా ఎత్తుకొనబడ్డాడు ఇతడు. (**అర్థార్థీ**) కొత్తగా సంపదని పొందగోరేవాడు. సంపదని పోగొట్టుకొన్న మొదటి అధికారికంటే వేరైనవాడుగా ఎత్తుకొనబడినందున ఇతడు కొత్తగా సంపదలను పొందగోరినవాడు అని తెలుస్తున్నది. "'**అర్థ**"శబ్దం సంసారులచేత అర్థించబడేదై, చూచి, విని, పొంది, అనుభవించి, తినితిరిగే పంచేంద్రియాలూ అనుభవించే అర్థాన్నీ, ఆ అనుభవాలని పొందటానికి ఉపకరించే ఇహలోకసంపదలను, బ్రహ్మ, రుద్ర, ఇంద్రాదుల లోకాల్లోనున్న సంపదలనికూడా చూపిస్తున్నది. ఆర్తుడూ, అర్థార్థీ అయిన ఇద్దరూ ఐశ్వర్యార్థులు గనుకనూ, అతడికున్న దుఃఖం ఇతడికి లేదుగనుక ఇతడు అతడికంటే ఎక్కువ పుణ్యం గలవాడు అని స్పష్టమౌతున్నది. అయినా, ఇద్దరూ అచిత్పరిణామమైన ఐశ్వర్యాన్నే కోరుతున్నవారు గనుక "ఐశ్వర్యార్థులు" అనే ఒకేరకమైన అధికారులై, వాళ్ళలో రెండురకాలవారు ఒకేవర్గానికి చెందినా, వెనక చెప్పుకున్నట్టుగా పుణ్యంలో ఎక్కువతక్కువలుండటంచేత

**భా॥ సుకృతినః-పుణ్యకర్మణో మాం శరణముపగమ్య మామేవ భజన్తే। తే చ సుకృతితార-తమ్యేన చతుర్విధాః; సుకృతిగరీయస్త్వేన ప్రతిపత్తివైశేష్యాదుత్తరోత్తరాధికతమా భవన్తి। ఆర్తః-ప్రతిష్ఠాహీనః,**

ఫలద్వారా హ్యధికారిభేదోఽభిధీయతే ఫలం చార్తస్యార్థార్థినశ్చైశ్వర్యమేకమేవ। యదా పునస్తదవాన్తరభేదేన భేదక్లుప్తిః; తదా భేదాన్తరమపి వక్తుం శక్యమిత్యత్రాహ-**తయో**రితి। ప్రసిద్ధేన అవాన్తరభేదేన విశేషవ్యపదేశమాత్రమితి భావః। జిజ్ఞాసుశబ్దేన జ్ఞానార్థిమాత్రం కిం న గృహ్యతే, భగవన్తమేవ వా జిజ్ఞాసుః, భక్తిశ్రద్ధారహితః కుతూహలమాత్రేణ భగవన్తం జిజ్ఞాసమానోవా యథైకతద్ధితాదయః-యూయం జిజ్ఞాసవోఽభక్తాః(భా.మో.344.31) ఇతి। ఆరోగ్యం భాస్కరాదిచ్ఛే చ్ఛ్రియమిచ్ఛేద్ధుతాశనాత్। ఈశ్వరాత్జ్ఞానమన్విచ్ఛేన్మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్। (బ.పు.) ఇత్యుక్తాధికారిచతుష్టయే చాత్ర ప్రత్యభిజ్ఞాయమానే జిజ్ఞాసురపి స ఏవ భవితుమర్హతి। తత్రాహ **ప్రకృతీ**తి। భగవన్తం జిజ్ఞాసోరన్తతః భగవానేవ ప్రాప్యతయా అభిమత ఇతి న పురుషార్థభేదః; తద్భేదాచ్చాత్రాధికారిభేదః ప్రతిపాద్యతే। ఆర్తః అర్థార్థీతి బాహ్యపురుషార్థాభిలాషిణో నిర్దిష్టాః, భగవదర్థీ చ జ్ఞానీతి; జీవాత్మస్వరూపం చాధికానన్దస్వరూపం ప్రాప్యం చాన్యత్ర ప్రసిద్ధమ్; అత్రాపి పరస్తాదధికారి-భేదస్సమర్థయిష్యతే; అతః పరిశేషాదాత్మార్థివిషయోఽయం జిజ్ఞాసుశబ్ద ఇతి భావః। జ్ఞానార్థివాచకే జిజ్ఞాసుశబ్దే కథ-

వారు అనుసంధించవలసిన మంత్రాల్లో భేదం ఉన్నందున విడదీసి చెప్పటంలో దోషం లేదు. "**అణ్డక్కులత్తుక్కు అతిపతియాకి అశురర్, ఇరాక్కతరై ఇణ్డక్కులత్తై ఎడుత్తు క్కళైన్ద ఇరుడీకేశన్దనక్కు త్తొణ్డక్కులత్తిలుళ్ళీర్**" అని పెరియాళ్వారు ఐశ్వర్యార్థులను పిలిచే పాశురంలో వీరిని ఈ కారణంచేతనే విడిగా చూపించేరు. ఆ పాశుర వ్యాఖ్యానంలో అండాధిపతయే నమః అన్నది ఆర్తుడు అనుసంధించే మంత్రంగనుక, "**అశురరిక్కాదరై ఇణ్డక్కులత్తై ఎడుత్తు క్కళైన్ద ఇరుడీకేశన్దనక్కు తొణ్డక్కులత్తి లుళ్ళీర్** అని ఆర్తులనికూడా ఆళ్వారులు ఎత్తుకొన్నారని పెరియవాచ్చాన్పిళ్ళై వ్యాఖ్యానించటం ఇక్కడ గమనీయం. ఇట్లు **అర్థార్థీ** అని మొదటిరెండు వర్గాల పుణ్యశాలులు చూపబడ్డారు. (**జిజ్ఞాసుః**)అనే పదం వీరికంటే ఎక్కువదైన మూడవవర్గపు పుణ్యశాలిని చెప్తున్నది. వెనుకటి అధికారులు కోరుకొనే ఐశ్వర్యం కంటే విలక్షణమైనదిగానూ, నాలుగవవర్గపు అధికారి కోరే భగవదనుభవంకంటే తక్కువదీ అయిన ఒకదాన్ని కోరుతున్న వాడినే ఇక్కడ ఎత్తుకొనవలెను గనుక ఐశ్వర్యానుభవంకంటే విలక్షణ మైనదిగానూ, భగవదనుభవంకంటే తక్కువదిగానూ ఇతరశాస్త్రాల్లో ప్రసిద్ధమై, పూర్వషట్కంలోకూడా తెలుపబడినదీ, ఈ అధ్యాయంలో మున్ముందు వివరించబడే ప్రకృతివియుక్తమైన ఆత్మానుభవాన్ని పొందగోరినవాడే ఇక్కడ జిజ్ఞాసుపదంచేత చెప్పబడుతున్నాడు అన్నది తాత్పర్యం. ప్రకృతిసంబంధంలేని నిత్యమైన చిత్తునిగురించినదిగనుక, అస్థిరమైన అచిత్తయిన ఐశ్వర్యానుభవం కంటెనూ, అనంతమూ, స్థిరమైనదీ అయిన భగవదనుభవంకంటే తక్కువదైన ఆత్మానుభవాన్ని కోరటంవలన ఇతడు ఐశ్వర్యార్థులకీ భగవదనుభవకాముడికీ మధ్యనున్న పుణ్యశాలిగా ఎత్తుకొనబడుతున్నాడు. ఇక జిజ్ఞాసుపదంతో మరికొందరినికూడా చెప్పవచ్చు కదా అనే కొన్ని ఆక్షేపాలు రావచ్చు. అవి ఏమి అంటే -1. జ్ఞానాన్ని కోరినవాడిని మాత్రము జిజ్ఞాసపదంచేత ఎత్తుకొనవచ్చు. 2. భగవానుడిని తెలుసుకొనదలిచినవానినికూడా ఆ పదంతో ఎత్తుకొనవచ్చు. 3. **యూయం జిజ్ఞాసవోఽభక్తాః** (భార.మోక్ష.344.31) (మీరు భక్తిలేనివారైనా పరమపురుషుని తెలిసికొనగోరువారు) అనే ఏకధులు, ద్విధులు మొదలైన వాక్యంలోవలె, భక్తిశ్రద్ధలులేనివారైనా కుతూహలం ఉన్నవారు భగవానుని తెలిసికొనగోరేవారిని ఎత్తుకొనవచ్చు. 4. "**ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ శ్రియమిచ్ఛేద్ధుతాశనాత్ ఈశ్వరాత్ జ్ఞానమన్విచ్ఛేత్ మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్॥**" (ఆరోగ్యమును సూర్యునినుండి కోరవలెను, సంపదలను అగ్నినుండియు, జ్ఞానమును ఈశ్వరునినుండియు కోరవలెను. జనార్దనునుండి మోక్షమును కోరవలెను) అనే సుప్రసిద్ధపురాణశ్లోకాన్ని స్మరణకి తెచ్చేదిగా ఈ గీతాశ్లోకమున్నందున ఆరోగ్యంపోగొట్టుకొని బాధపడుతున్నవాడు ఆర్తుడని, సంపదలని పొందగోరేవాడు అర్థార్థి అనిన్నీ, పరమాత్మజ్ఞానాన్ని కోరేవాడు జిజ్ఞాసువనిన్నీ, మోక్షేచ్ఛ గలవాడిని జ్ఞాని అనిన్నీ చెప్తున్నట్లుగా చెప్పవచ్చు అనేవి ఆ ఆక్షేపాలు. ఈ ఆక్షేపాలు నిలబడనివి అని ఈ ప్రకరణాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. జ్ఞానాన్ని కోరినవాడికీ, భగవానుడిని పొందగోరేవాడికీ చివరికి భగవానుడే ప్రాప్యం గనుక జిజ్ఞాసువైన ఈ అధికారి, నాలుగవవాడైన జ్ఞానికంటెను

**భ్రష్టైశ్వర్యః పునస్తత్ప్రాప్తికామః। అర్థార్థీ- అప్రాప్తైశ్వర్యతయా ఐశ్వర్యకామః। తయోర్ముఖభేదమాత్రమ్;**

మాత్మార్థిత్వం వ్యాక్రియత ఇత్యత్రాహ-**జ్ఞానమేవే**తి।జ్ఞానమిహ శుద్ధాత్మానుభవరూపం వివక్షితమితి భావః। జ్ఞానినో-ఽధికార్యన్తరత్వానుగుణాన్వక్ష్యమాణాన్విశేషాననుసన్ధాయ విశిష్టజ్ఞానత్వం దర్శయతి-**ఇతస్త్వన్యామి**త్యాదినా। కేవలాత్మన్యపర్యవస్యన్నితి -నగరం ప్రవివిక్షోరధ్వగస్య ఛాయాతరుమూలస్వాపవాదాత్మానుభవవిలమ్బ ఇతి భావః। అత్ర జిజ్ఞాసోర్వక్తవ్యం సర్వమష్టమే ప్రపఞ్చయిష్యామః। విశిష్టజ్ఞానఫలభూతం పురుషార్థాన్తరపరిగ్రహమాహ- **భగవన్తం**

వేరుకానివాడినిగా చెప్పవలసి వస్తుంది. కనుక ఈ ఆక్షేపాలు నిలబడవు. ఆరోగ్యం మొదలైనసమస్తసంపదలూ పోగొట్టుకొన్నవాడిని ఆర్తశబ్దం చెప్పగలదుకాని ఆరోగ్యాన్ని పోగొట్టుకొనినవాడినిమాత్రం చెప్పేదిగా అర్థసంకోచానికి ఈ ప్రకరణంలో ఎటువంటి నియామకమూలేదు. కనుక గీతలో పూర్వోత్తరప్రకరణాల్లో ఐశ్వర్యార్థికీ, భగవదనుభవకాముడికీ మధ్యనున్న ఆత్మానుభవకాముడిని మాత్రమే ఇక్కడ జిజ్ఞాసుపదంతో ఎత్తుకొనబడుతున్నది అని స్పష్టం. "జ్ఞానాన్ని కోరేవాడు అనే అర్థంగల జిజ్ఞాసుశబ్దం ఇతడిని ఎలా చెప్తుంది అంటే, ఇతడి స్వరూపం జ్ఞానమయమైనదిగనుక ప్రకృతిసంబంధంలేని తన ఆత్మనికోరే ఇతడిని జిజ్ఞాసువు అనటానికి లోటులేదు. (జ్ఞానీ చ) భగవానుడిని పరమప్రాప్యునిగా భావించే ఈ విశేషమైన జ్ఞానంగలవాడు. నన్నే పొందగోరే జ్ఞాని, తానుకోరే ప్రాప్యమనే నా శ్రేష్ఠతని గమనించినప్పుడు వెనుక చెప్పిన పుణ్యశాలులకంటే పుణ్యం ఎక్కువగానున్న నాలుగవ రకానికి చెందినవాడు అన్నమాట. వెనుకటి అధికారులకి లేని "ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్"(7-5) (ఈ అచేతనప్రకృతికంటే గొప్పదైన చేతనప్రకృతినీ నాకు చెందినదిగానే తెలుసుకొనుము) అని ఆరంభించి ఉపదేశించబడిన పరమపురుషుడిని గురించిన యథావస్థితజ్ఞానాన్ని, "ఆ పరమపురుషుడికి శేషముగానుండటమే స్వభావంగాగలది ఆత్మస్వరూపం" అనే గొప్పజ్ఞానాన్నీ గలవాడుగనుక ఇతడు జ్ఞాని అనబడుతున్నాడు. పుణ్యలోపం వలన ఇటువంటి జ్ఞానం పొందని ఆర్తుడు, అర్థార్థీ, అల్పమూ, అస్థిరమూ అయిన ఐశ్వర్యమును పురుషార్థముగా భావించి నన్ను ఉపాసించి, కల్పకవృక్షంనుండి కౌపీనభిక్షని పొందినట్లు నానుండి ఐశ్వర్యాన్నీ పొంది, దూరమయే వారు. వీరికంటే పుణ్యం ఎక్కువగానున్నందుననూ, జ్ఞానికంటే తక్కువపుణ్యంగలవాడుగనుకనూ అనన్తస్థిరఫలమైన నన్ను కోరకుండా నిత్యమైన ఆత్మానుభవమాత్రాన్ని పురుషార్థంగాభావించి నన్ను ఉపాసించే జిజ్ఞాసువూ అల్పఫల మైనదానినే పొందుతున్నాడు. ఇతడికంటే, పుణ్యాధిక్యతగల జ్ఞానిమాత్రం, ఈవిధంగా కేవలాత్మనిపొంది దూరంకాకుండా నన్నే పరమప్రాప్యంగా భావించి నన్నే పొందగోరేవాడై ఆ కోరికకి అనుగుణంగా నన్ను ఉపాసించి నన్నే పొంది నిత్యమైన మహానందాన్ని పొందుతున్నాడు. కనుక ఇతడే పుణ్యశాలులలో శ్రేష్ఠమైనవాడని భావం. గీత ఆరో అధ్యాయాన్ని అనుసరిస్తూ "ఉణ్ర్గుతు వీడుయిర్" (1-2-5), "అతువే వీడు" (7-8-7) మొదలైనచోట్లలో తిరువాయ్‌మొళిలో ఆళ్వారు ఈ ఆత్మప్రాప్తిని మోక్షంగానే చెప్పేరు. "విదైకొళ్వార్" (ము.తి.అం.26) అని కైవల్యార్థులను కైవల్యప్రాప్తి పొందగనే పరమపురుషుడిని ఎల్లప్పుడూ వదలివేసేవారిగా, "ఈన్‌తుకాయానై వళువావకై నినైన్దు వైకల్ తొళువార్" (ము.తి.అం.26) అని జ్ఞానులను సర్వేశ్వరుడిని వదలకుండా ఉండటానికి తగినవిధంగా ఎల్లప్పుడూ ఉపాసించేవారు అని పొయ్‌కైయాళ్వారుకూడా సాదించేరు. ఈ విధంగా ఆళ్వారులు, గీతాచార్యుడూ ప్రసాదించినదాన్ననుసరించి "ప్రకృతివియుక్తం స్వరూపావాప్తీచ్ఛుః" అని జిజ్ఞాసువునీ, "కేవలాత్మనిఅపర్యవస్యన్" అన్న భాష్యకారసూక్తికి "నగరత్తినుళ్ నకైయవిరుమ్బుకిఱ వళిపోక్కన్-నిళల్‌తరుమ్ మరత్తడియిల్ తూఙ్గువతు పోల్ (జిజ్ఞాసువుకి) ఆత్మానుభవరూపమైన సమయాలస్యం మధ్యను కలుగుతున్నది అని భావం" అని తాత్పర్యచంద్రికలో వ్యాఖ్యానించేరు. దీన్ని అనుసరించి వారు విస్తారంగా విచారించిన ఎనిమిదవ అధ్యాయంలోనే ఈ రెండుపక్షాలనూ వివరంగా చర్చిస్తాము. కైవల్యం మోక్షమనే పక్షంలో సర్వకర్మలూ తొలగిపోయినపిదప కైవల్యనిష్ఠుడికి తక్కువ మోక్షం, జ్ఞానికి ఉన్నతమైన మోక్షం ఎలా కలుగసాధ్యం అనే ఒక ప్రశ్నకి మాత్రం భాష్యకారులు "సుకృతగరీయస్త్వేన ప్రతిపత్తివైశేష్యాత్ ఉత్తరోత్తరాధికతమా భవన్తి"(పుణ్యాధిక్యతచేత కలిగిన ఇచ్ఛావైశిష్ట్యంచేత మున్ముందు అధికారులు శ్రేష్ఠమైన ఫలమును పొందుదురు) అన్నప్పుడు ప్రతిపత్తివైశేష్యాత్ అనే పదాన్నివేసి సమాధానాన్ని తెలిపియుండటం గమనించదగినది. పుణ్యాధిక్యతచేత మున్ముందు అధికారికి

**ఐశ్వర్యవిషయతయైక్యాదేక ఏవాధికారః। జిజ్ఞాసుః-ప్రకృతివియుక్తాత్మస్వరూపావాప్తీచ్ఛుః; జ్ఞానమేవాస్య స్వరూపమితి జిజ్ఞాసురిత్యుక్తమ్। జ్ఞానీ చ – ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరమ్(5) ఇత్యాదినాభిహిత భగవచ్ఛేషతైకరసాత్మస్వరూపవిత్; ప్రకృతివియుక్తకేవలాత్మన్యపర్యవస్యన్ భగవన్తం ప్రేప్సుః భగవన్తమేవ పరమప్రాప్యం మన్వానః॥** **16**

**ప్రేప్సు**రితి। తత్ర హేతుమాహ-భగవన్తమితి। భగవన్తమేవేత్యాత్మానుభవవిలమ్బాక్షమత్వమభిప్రేతమ్॥ 16 ॥

17.తా.చం.॥ ఏవం భక్తభేద ఉక్తః; తత్ర ప్రతిబుద్ధస్య శ్రైష్ఠ్యం దర్శయతి-**తేషా**మితి। ఇమమేవార్థం పరస్తాదపి వక్ష్యతి- *చతుర్విధా మమ జనా భక్తా ఏవ హి తే శ్రుతాః। తేషామేకాన్తినశ్శ్రేష్ఠాస్తే చైవానన్యదేవతాః। అహమేవ గతిస్తేషాం

ఉత్తరోత్తరమైన శ్రేష్ఠఫలంలో ఇచ్ఛకలుగుతుంది. ఆ పద్ధతిలో కైవల్యనిష్ఠుడికి అతడి అల్పపుణ్యంచేత అల్పమోక్షమైన ఆత్మానుభవేచ్ఛ, జ్ఞానికి పుణ్యాధిక్యతచేత శ్రేష్ఠమైన ఫలమైన భగవదనుభవేచ్ఛ కలుగుతున్నవి. ఇద్దరూ భగవానుడిని ఆశ్రయించి వారివారికి చెందిన సాధనాలను అనుష్ఠించి తత్క్రతున్యాయంతో వారువారు కోరుకొనిన ఫలాలను పొందుతున్నారు. అందులో భగవత్ప్రాప్తివలె ఆత్మప్రాప్తికూడా "**శబ్దబ్రహ్మ అతివర్తతే**"(6-44) అని చెప్పినట్లుగా ప్రకృతిమండలాన్ని దాటినతరువాతనే కలిగేది గనుక, దానికీ సంసారహేతుసర్వపాపవిమోచనం ఆవశ్యకమే. ఈవిధంగా సర్వపాపవిమోచనం తుల్యమైనప్పటికీ, పుణ్యపాపాల్లో చేరని వారివారి ప్రతిపత్తిననుసరించి(కోరికని బట్టి) ఒకడు అల్పమోక్షాన్నీ, ఒకడు శ్రేష్ఠమైన మోక్షాన్నీ పొందటానికి లోటు ఉండదనే విషయాన్ని "**సుకృతతారతమ్యేన**", "**ఉత్తరోత్తరాధికతమా భవన్తి**" అనే సూక్తులమధ్యను "**ప్రతిపత్తి వైశేష్యాత్**" అనే పదాన్ని చేర్చి చూపేరు భాష్యకారులు. మోక్షంలోకూడా ఈవిధంగా తత్క్రతున్యాయప్రకారం వారువారు కోరినఫలాన్ని సర్వేశ్వరుడు ఇచ్చేవాడుగనుక అతడికి వైషమ్యనైర్ఘృణ్యదోషం రాదని గమనించదగును. దీనిగురించి మున్ముందు వివరించబడుతుంది. (**భరతర్షభ అర్జున**) అనే సంబోధనలచేత, నువ్వు భరతకులోద్భవులలో శ్రేష్ఠుడివై, శ్వేతవర్ణంలోనున్న శుద్ధస్వభావుడివి గనుక పుణ్యశాలులలో శ్రేష్ఠుడైన జ్ఞానివి కావలెను అనే భావాన్ని చూపుతున్నాడు. ఇట్లు "**భక్తభేదః**" అని గీతార్థసంగ్రహంలో చెప్పినట్లుగా, పుణ్యంలోని ఎక్కువతక్కువలవలన హెచ్చుతగ్గులున్న ఫలములమీద కోరిక కలిగి ఆ కోరిక నెరవేరటానికి సర్వేశ్వరుడిమీద భక్తిని కలిగియుండే నాలుగువిధాలైన భక్తులను చెప్పటం జరిగింది. 16.

17 ప్రతిపదార్థం:**తేషాం** = ఆ నలుగురిలో **నిత్యయుక్తః** = నాతో ఎల్లప్పుడూ చేరియున్నవాడై **ఏకభక్తిః** = నాఒక్కడియందే అభినివేశంగలవాడుగానున్న **జ్ఞానీ** = జ్ఞాని **విశిష్యతే** = విశేషించబడినవాడు **అహం** = నేను **జ్ఞానినః** = జ్ఞానికి **అత్యర్థం ప్రియః** = చెప్పలేనంతగా ప్రియమైనవాడను. **సః చ** = అతడును **మమ** = నాకు **ప్రియః** = ఇష్టమైనవాడు.

వ్యా.– ఇక "**ప్రబుద్ధస్య శ్రైష్ఠ్యమ్**" (జ్ఞానియొక్క శ్రేష్ఠత) అని యామునులచేత సంగ్రహించబడిన అర్థం మూడు శ్లోకాల్లో చెప్పబడుతున్నది.

**చతుర్విధా మమ జనా భక్తా ఏవ హి తే శ్రుతాః। తేషాం ఏకాన్తినఃశ్రేష్ఠా స్తే చైవఅనన్యదేవతాః॥**
**అహమేవ గతి స్తేషాం నిరాశీః కర్మకారిణామ్॥**
**యే తు శిష్టాస్త్రయో భక్తాః ఫలకామా హి తే మతాః। సర్వే చ్యవనధర్మాణః ప్రతిబుద్ధస్తుమోక్షభాక్॥**

(భా.మో.342.33-35)

(నాభక్తులు నాలుగువిధాలైనవారని ప్రసిద్ధి. వారిలో ఏకాంతులు శ్రేష్ఠులు. వారే ఇతరదేవతలను ఆశ్రయించని వారు. ఫలములపై ఆశలేక కర్మ చేసేవారికి నేనే ప్రాప్యుడనౌతున్నాను. మిగతా మూడురకాల భక్తులును నాకంటే వేరైన ఫలములను కోరుతారు. ఆ మూడురకాలైనవారును (శేషత్వమనే)ధర్మంనుండి చ్యుతిని పొందినవారు.

## తేషాం జ్ఞానీ నిత్యయుక్తః ఏకభక్తిర్విశిష్యతే ।

నిరాశీఃకర్మకారిణామ్। యే తు శిష్టాస్త్రయో భక్తాః ఫలకామా హి తే మతాః। సర్వే చ్యవనధర్మాణః ప్రతిబుద్ధస్తుమోక్షభాక్॥ (భా.మో.342.33-35)ఇతి। తేషామితి నిర్ధారణే షష్ఠీ। విశిష్యతే-శ్రేష్ఠతమ ఇత్యర్థః। కిం ప్రశంసార్థమిద మితి శఙ్కతే- **కుత** ఇతి। వైశిష్ట్యహేతుపరం విశేషణద్వయమిత్యాహ- **నిత్యయుక్తః ఏకభక్తిరితి చేతి। జ్ఞానినో హీ**త్యాది- ప్రాపకస్య తస్యైవ ప్రాప్యత్వాత్ఫలదశాయామపి యోగోఽనువృత్త ఇత్యర్థః। ఆర్తస్యార్థార్థినశ్చైకాధికారిత్వనిర్ణయాదితరయోరితి ద్వివచనమ్। ఏతేనాత్మార్థినః ఫలదశాయాం పరమాత్మభోగ్యతానుసన్ధానం నాస్తీతి సిద్ధం. ఏకస్మిన్ భక్తిర్యస్య స ఏకభక్తిరితి వ్యధికరణబహువ్రీహిః। ఏకశబ్దాభిప్రేతముపాస్యఫలయోరభేదం దర్శయితుం-**ఏకస్మిన్నేవే**త్యవధారణమ్। *ప్రియో

నాలుగవవాడైన జ్ఞానియే మోక్షమును పొందుచున్నాడు) అని ఈ అర్థాన్ని మహాభారతం మోక్షధర్మంలోకూడా చెప్పబోతున్నాడు అని తాత్పర్యచంద్రికలో చెప్పబడింది. ఈ శ్లోకాల్లో జ్ఞానులని ఏకాంతినః అని ఎత్తుకొనటంచేతనూ, వారే మిగతావారిని దేవతలుగా ఆశ్రయించనివారని చెప్పటంచేతనూ, మిగతా మూడురకాలైనవారూ ఇతరదేవతలు మొదలైనవారిని ఆశ్రయించినవారు కావలెను అనిన్నీ, ఈ శ్లోకాలని అనుసరించిన "**బ్రహ్మాణం శితికంఠంచ.. ప్రతిబుద్ధా న సేవన్తే**" (నాలుగవవర్గపు జ్ఞానులు- బ్రహ్మరుద్రాది దేవతలను సేవించరు) అనే శ్లోకమూ దీనిని దృఢపరుస్తున్నదనిన్నీ, "**తేపి మామేవ కౌన్తేయ యజన్తి**" (9-23) (ఇతరదేవతల భక్తులుకూడా (నిజానికి)అంతర్యామియైన నన్నే ఆరాధిస్తున్నారు) అని చెప్పినరీతిలో వారిని తన భక్తులుగా కృష్ణుడు చెప్తున్నాడు అనిన్నీ, ఈకారణాలవలన "**యాన్తి దేవవ్రతా దేవాన్, పితౄన్ యాన్తి పితృవ్రతాః। భూతాని యాన్తి భూతేజ్యా, యాన్తి మద్యాజినోపి మామ్॥**"(9-25) అనే శ్లోకంలో చెప్పబడిన దేవభక్తులు, పితృభక్తులు, భూతభక్తులు భగవద్భక్తులు అనే నాలుగురకాల అధికారులనే మోక్షధర్మంలో "**చతుర్విధాః**" అని ఎత్తుకున్నాడని ముముక్షుప్పడి వ్యాఖ్యానమైన తాత్పర్యదీపికలోనూ చూపబడింది. ప్రాసంగికమైనది ఈ విషయం. (**తేషాం**) ఆర్తుడు, అర్థార్థి, జిజ్ఞాసు, జ్ఞాని అనే నాలుగురకాల భక్తులలో. "**తేషాం**" అన్నప్పుడు షష్ఠీవిభక్తిని "**నిర్ధారణే షష్ఠీ**" అనే వ్యాకరణపద్ధతి ప్రకారం చాలామందిలో ఒకరిని నిర్ధారణం చెయ్యటమనే అర్థంలో వచ్చింది. (**జ్ఞానీ విశిష్యతే**) ఆ నాలుగురకాల్లోనూ జ్ఞానియైనవాడు శ్రేష్ఠుడౌతున్నాడు. ఇక పూర్వార్ధంలోనున్న "**నిత్యయుక్తః**", "**ఏకభక్తిః**" అనే రెండువిశేషణాలూ జ్ఞానియొక్క శ్రేష్ఠతకి కారణాన్ని తెలుపుతున్నాయి. (**నిత్యయుక్తః**) ఎల్లప్పుడూ చేరే ఉంటాడు. జ్ఞానియైనవాడు ఎప్పుడూ నాతో చేరియే ఉన్నవాడు; జ్ఞానియైనవాడు ఎప్పుడూ నాతో చేరేఉంటాడుగనుక అతడు ఆవిధంగా నాతో చేరని మిగతా ఇద్దరికంటే శ్రేష్ఠుడు. జ్ఞానియైనవాడు నన్నే ప్రాప్యుడుగా గలవాడుగనుక సాధనదశ, సాధ్యదశ అనే భేదంలేకుండా నాతో చేరే ఉంటాడు. మిగతా రెండురకాలవారూ క్రమంగా ఐశ్వర్యాన్నీ, కైవల్యాన్నీ ప్రాప్యంగానూ, నన్ను ఆ ఫలాలను ఇచ్చే సాధనంగానూ గలవారుగనుక వారు కోరుకొనే ఫలం లభించేంతవరకే దానికి సాధనమైన నాతో చేరియుంటారు. అది లభించగానే నన్ను వదలి దూరమౌతారు. ఈకారణంచేత జ్ఞానియే శ్రేష్ఠుడు అని భావం. (**ఏకభక్తిః**) ఒక్కదానియందే అభినివేశం గలవాడు. జ్ఞానికి ప్రాప్యంగానూ, ఆ ప్రాప్యాన్ని ప్రసాదించే ఫలప్రదసాధనంగానూ నేనే ఉన్నందున నా ఒక్కడిమీదనే అభినివేశం ఉంటుంది. మిగతా ఇద్దరికీ వరుసగా వారివారికి ప్రాప్యమైన ఐశ్వర్యంమీదా, కైవల్యంమీదా అభినివేశం ఉంటుంది. ఆ ఫలాన్ని ఇచ్చే సాధనంగా నామీద అభినివేశం ఉంటుంది. ఈ కారణంచేత, నా ఒక్కడిమీదనే అభినివేశంగల జ్ఞాని శ్రేష్ఠుడౌతున్నాడు. ఇట్లు "**ఏకభక్తిః**" అనే పదంచేత ఐశ్వర్య, కైవల్యార్థులనే భేదం లేకుండా ఇద్దరూ పరమపురుషుడిని ప్రాప్యంగా భావించనివారనీ, "**నిత్యయుక్తః**" అనే పదంతో తమప్రాప్యమైన ఐశ్వర్యాన్నో కైవల్యాన్నో పొందినతరువాత సర్వేశ్వరుడికి వారితోనున్న సంబంధం వదలిపోతున్నది అనిన్నీ తెలుస్తున్నది. ఐశ్వర్యార్థి విషయంలో ఈ అర్థంలో వివాదం లేదు. కైవల్యార్థివిషయంలో పూర్వాచార్యులకాలంనుంచే మూడు విధాలైన పక్షాలున్నాయి. వాటిలో ఏ పక్షం -శ్రుత్యాదిప్రమాణాలకీ, ఆళ్వారుల శ్రీసూక్తులకీ, శ్రీభాష్యాది ఆచార్యశ్రీసూక్తులకీ అనుగుణంగా ఉన్నది అని నిర్ణయించవలసిన బాధ్యతమనకి ఉన్నది గనుక, ఆ పక్షాలేవి అనేదీ, అందులో ఏ పక్షం బాగా స్వారస్యాన్ని

ప్రియో హి జ్ఞానినోऽత్యర్థమహం స చ మమ ప్రియః॥ 17

హి ఇత్యాదినా హేత్వన్తరముచ్యత ఇత్యభిప్రాయేణాహ-**కించేతి**। అతిశయితకాష్ఠాం వక్తుమాహ- **అర్థశబ్దోऽభిధేయవచన** ఇతి । **అత్యర్థమ**త్యభిధేయమ్; అభిధేయాతిక్రమణం చాత్రాభిధేయాన్తరాద్వైలక్షణ్యం; తచ్చాభిధాతుమశక్యతేత్యభి-

గలది అనే విషయాన్నీ ఇక్కడ వివరించబడుతున్నది.

1. దివ్యప్రబంధవ్యాఖ్యానములకి అనుగుణంగా ఉన్న పక్షం– తిరుక్కురుగైప్పిళ్ళాన్, నంజీయరువారు, పెరియవాచ్చాన్‌బిళ్ళై, వడక్కుత్తిరువీధిప్పిళ్ళై మొదలైన దివ్యప్రబంధవ్యాఖ్యాతలు, వాళ్ళని అనుసరించిన పిళ్ళైలోకాచార్యులు, మణవాళమామునులు మొదలైన రహస్యవ్యాఖ్యాతలు, ఈ క్రిందివిధంగా భావించేరు.- కర్మయోగాన్ని అంగంగాగల జ్ఞానయోగంతో ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. జ్ఞానయోగం పరిపూర్ణతకి శుభాశ్రయ చింతనమూ అవశ్యంగనుక, భక్తియోగంకూడా దానికి అంగమౌతున్నది. ఈవిధంగా కర్మభక్తియోగాలని అంగంగా గల జ్ఞానయోగంవలన (లేదా, భక్తిని అంగంగా గల జ్ఞానసహితకర్మయోగంవలన) శబ్దాదుల్లో ఆశ తొలగి ఆత్మసాక్షాత్కారం కలిగినప్పుడు శబ్దాదివిషయాలనే అనుభవిస్తూన్న ఈ యోగికి ఆ ఆత్మలో అభినివేశాతిశయం (ప్రాప్యత్వబుద్ధి) కలుగుతుంది. ఈ ఆత్మకంటే పరమాత్మ అనే తనయొక్క వైలక్షణ్యం తెలిసికొని తనయందు ప్రాప్యత్వబుద్ధిని ఈతడు పెట్టవలెను అనే అభిప్రాయంచేతనే సర్వేశ్వరుడు ఇతడికి శుభాశ్రయచింతనరూపమైన భక్తియోగాన్ని అంగంగా విధించియున్నాడు. అట్లు పరమభోగ్యమైన దివ్యమంగళవిగ్రహాన్ని అనేకజన్మలు చింతించిన తరువాతకూడా దానిమీది ఇతడికి అభినివేశంలేకుండా దానిని తన పాపాలని తొలగించే పావనపదార్థంగా మాత్రమే భావించి, “ప్రకృతివియుక్తమైన నా ఆత్మని అనుభవించటమనే కైవల్యమోక్షాన్నే నాకు ప్రసాదించవలెను” అని ప్రారబ్ధకర్మం నశించేంతవరకు ఇతడు కోరుకున్నట్లైతే, అతడి ఈ ప్రతిపత్త్యనుగుణంగా ప్రకృతిమండలానికి ఆవలనున్న పరమపదంలో ఒకమూలనున్న స్థానంలో ఎల్లప్పుడూ ఇతడిని తన ఆత్మనే అనుభవించేటట్లు సర్వేశ్వరుడు చేస్తున్నాడు. ఇతడికి అర్చిరాదిగతీ, బ్రహ్మప్రాప్తీ లేవు. ఈ స్థానంలో ఇతడు తానుకోరినవిధంగా ఆత్మానుభవంచేయటం తప్ప ఒక సాధనానుష్ఠానం చేసే ప్రసక్తిలేనందున ఇతడికి ఎప్పటికీ భగవత్ప్రాప్తి లేదు. కనుక, కైవల్యనిష్ఠుడు ఈ ప్రకృతిమండలంలో ఉన్నప్పుడే విషయాన్తరాలలో సంగమూ, దానికి కారణమైన ప్రారబ్ధకర్మమూ, దానివలన సూక్ష్మశరీరమూ తొలగటానికిపూర్వం సర్వేశ్వరుడియందు భోగ్యతాబుద్ధిని పెడితే తప్ప ఇతడు ఆయనను పొందడు. అతడిని వదలివేసి నిరంతరమూ దూరమయేవాడే అవుతాడు. ఆ తరువాత వీడికి భగవదనుభవమే లేకపోయినందున ఇతడు మరణించినవాడిగానే జ్ఞానులచేత భావించబడుతాడు. కనుక, శబ్దాదివిషయాల్లో సంగం నశించటానికి ముందుగనే సర్వేశ్వరుడిమీద ప్రాప్యత్వబుద్ధి కలిగియుంటేనేతప్ప ఈ అధికారికి పరమపురుషార్థలక్షణమోక్షం లభించటానికి మార్గంలేదు అని ఈ ఆచార్యుల అభిప్రాయం. గీతా(3-17,18,19)భాష్యంలో ఆత్మప్రాప్తిని పొందినవాడిని “**సశబ్దహిముక్త ఏవ**” అని భాష్యకారులు ముక్తుడిగనే సాదించటమూ, “**బ్రహ్మమతివర్తతే**”(6-44) అనే గీతాశ్లోకంలోనూ దానికి భాష్యంలోనూ ప్రకృతిమండలంనుండి విముక్తుడైన తరువాతనే ఇతడు ఆత్మానుభవాన్ని పొందుతున్నాడని సాదించటమూ, వెనుకటిశ్లోకభాష్యంలో ఇతడిని “ప్రకృతివియుక్తమైన ఆత్మస్వరూపాన్ని పొందగోరేవాడు”అని సాదించటం, ఈ శ్లోకభాష్యంలో ఇతడికి తన ఫలమైన కైవల్యాన్ని పొందినతరువాత సర్వేశ్వరుడితో యోగం (సబంధం) వదలిపోతుంది అనిన్నీ, సర్వేశ్వరుడిమీద ఇతడికి ప్రాప్యత్వబుద్ధి లేదని చెప్పటం, కైవల్యవిషయమైన ఆళ్వారుల శ్రీసూక్తులు అనేకములు ఈ పక్షానికి బాగా సరిపోతాయి. “సమస్తకర్మలూ తొలగిపోయినపిదప ఇతడికి అల్పమైన మోక్షమూ, జ్ఞానికి గొప్పదైన మోక్షమూ ఎలా కలుగసాధ్యం?” అనే ప్రశ్నకి “**ప్రతిపత్తివైశేష్యాత్**” అనే పదంలో భాష్యకారులు సమాధానాన్ని తెలుపటమూ వెనకటి శ్లోకవ్యాఖ్యానంలోనే చూపటం జరిగింది. మునుముందువచ్చే గీతాభాష్యశ్రీసూక్తులుకూడా ఈ పక్షానికి బాగా తగియున్నాయని అక్కడక్కడ చూపబడుతుంది.

ప్రాయేణాహ-**జ్ఞానినోఽహ**మితి। అభిధాతుమశక్యమిత్యస్యేశ్వరవచనత్వాత్తేనాప్యశక్యమితి ఫలితమిత్యభిప్రాయేణోక్తం-**మయే**త్యాది। నను సర్వజ్ఞేన యదజ్ఞాతం తదసదేవ స్యాత్, యత్ర చాసావశక్తః, తత్ర చాస్యానీశ్వరత్వం స్యాదిత్యత్రాహ-**ప్రియత్వస్యే**తి। గగనకుసుమాదివదసత్త్వనిబన్ధనమజ్ఞానం న దోషాయ; అన్యథా భ్రాన్తత్వప్రసఙ్గాత్। ఇయత్తాయా

2. శ్రీవేదాంతదేశికుల పక్షం- తాత్పర్యచంద్రికలోనూ, న్యాయసిద్ధాంజనంలోనూ ఈ క్రిందివిధంగా ఈ పక్షం విస్తారంగా చూపబడింది. - అన్ని కర్మలూ తొలగినతరువాత, ఒకడికి అల్పమైన మోక్షమూ, ఒకడికి గొప్పమోక్షమూ కలుగుతాయని చెప్పటం కుదరదు. అందుచేత ముందరి అర్థం కుదరదు. బ్రహ్మవిద్యలలో ఒకటి పంచాగ్నివిద్య. బ్రహ్మకి ప్రకారమై తన ఆత్మను ఉపాసించేవాడు అతడు. అతడికి అర్చిరాదిగతీ, బ్రహ్మప్రాప్తీ చెప్పబడియున్నది. ఈ అధికారే గీతలో "**జిజ్ఞాసు**" అనబడే కైవల్యనిష్ఠుడు. మధువిద్యప్రకారం ఉపాసించేవాడు బ్రహ్మప్రాప్తికిముందు వసువాదిపదప్రాప్తి అవాన్తరఫలంగా లభించినట్లు ఇతడికి కూడా ప్రకృతిమండలంలోనో, అర్చిరాదిగతిమధ్యనో ఆత్మానుభవం ఫలంగా లభిస్తున్నది. ఇతడు కొంతకాలం ఆత్మని అనుభవించి తరువాత బ్రహ్మప్రాప్తిని పొందుతున్నాడు. ఇతడు ఆత్మానుభవాన్ని నిత్యంగా పొందుతున్నాడు అని అనుకుంటే, శ్రీభాష్యం, గీతాభాష్యం మొదలైన వాటిలో ఇతడికి బ్రహ్మప్రాప్తిని చెప్పిన శ్రీసూక్తులకి విరోధం వస్తుంది. ఆళ్వారులు కైవల్యాన్ని "**వీడు**" అని ప్రసాదించటం, "**నిత్యం**" అని ప్రసాదించటం చాలాకాలం ఉండే గొప్పదైన పురుషార్థం అనే భావంతోనే. ఇది వేదాంతదేశికుల అభిప్రాయం.

3. శ్రీవేదాంతదేశికుల న్యాయసిద్ధాంజనంనుండి కొంతమంది ఆచార్యులు జిజ్ఞాసువుని గురించి మరొకవిధంగా అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది. అదేమిటంటే- పంచాగ్నివిద్యానిష్ఠుడే జిజ్ఞాసువు అనబడే కైవల్యనిష్ఠుడు. ఇతడు బ్రహ్మాత్మకంగా తన ఆత్మని ఉపాసించటంచేత అర్చిరాదిగతిద్వారా పరమపదం వెళ్ళి దానిలో ఒక మూలని తత్క్రతున్యాయంప్రకారం తన ఆత్మని నిత్యమూ అనుభవిస్తూంటాడు. ఇతడికి శ్రుతిలోనూ శ్రీభాష్యాదులలోనూ బ్రహ్మప్రాప్తిని చెప్పటం, బ్రహ్మలోకప్రాప్తినిబట్టే అనిగాని, బ్రహ్మం విశేషణంగా ప్రకాశించటం బట్టి అనిగాని నిర్వహించదగును అని. మొదటిపక్షంలో ఆళ్వారుల శ్రీసూక్తులకీ గీతాభాష్యశ్రీసూక్తులకీ ఉన్న స్వారస్యం మిగతా రెండు పక్షాల్లోనూ లేదు అన్నది మధ్యస్థులకి బాగా తెలుస్తుంది. సూచనగా ఈ శ్లోకంలో ఉన్న **నిత్యయుక్తః ఏకభక్తిః** అనే పదాలు, వాటి భాష్యమూ, బ్రహ్మవిద్యలలో ఒకటైన పంచాగ్నివిద్యని అనుష్ఠిస్తూన్న జిజ్ఞాసువుని చెప్పేవారికి స్వరసంగాదని తెలుస్తున్నది. ఈ ప్రాసంగికచర్చని అలా ఉండనీయండి.

అసలు వ్యాఖ్యానాన్ని తిరిగి చూద్దాం. ఇక ఉత్తరార్థంతో జ్ఞానియైనవాడు మిగతా రెండురకాలవారికంటె చాలా శ్రేష్ఠుడని అనటానికి మూడవ హేతువుని చూపుతున్నాడు- (**జ్ఞానినః అహం అత్యర్థం ప్రియో హి**) సర్వజ్ఞుడూ, సర్వశక్తిమంతుడూ అయిన నావల్లనే అపరిచ్ఛిన్నమైనంతగా నేను జ్ఞానికి ప్రియమైనవాడను కదా!. (**అత్యర్థం**) అర్థశబ్దం చెప్పదగిన అర్థాన్ని చూపేదిగనుక 'అత్యర్థం' అని చెప్పటానికి సాధ్యంగానంత అర్థం ఒకటి ఉంటే అది అసత్తైన(లేనటువంటి)పదార్థం కావాల్సివస్తుంది. అన్నింటికీ సమర్థుడైన ఇతడికి ఒకటి సాధ్యంకాలేదు అంటే ఇతడు ఈశ్వరుడుకానివాడవవలసివస్తుందిగదా అంటే, జ్ఞానియొక్క ప్రీతికి అంతు లేదుగనుక లేని అర్థాన్ని చెప్పటం సాధ్యంకాదని చెప్పటం చాలా ఉచితం. నిజానికి ఆకాశపద్మంవలె లేనటువంటి పదార్థాన్ని చెప్పేవాడే భ్రాంతిగలవాడు అని చెప్పబడేవాడు, కనుక "**యన్నాస్త్యేవ తదజ్ఞతాం అనుగుణం సర్వజ్ఞతాయా విదుః। వ్యోమాంభోజం ఇదంతయా కిల విదన్ భ్రాన్తోఽయమిత్యుచ్యతే**" (శ్రీస్తవం) (లేనటువంటి అర్థాన్ని తెలియకపోవటం సర్వజ్ఞత్వానికి తగినదే అవుతుంది. "ఇది ఆకాశపద్మం" అని తెలిసినవాడు భ్రాంతుడని చెప్పబడుతాడు) అన్నట్లు సర్వేశ్వరుడిమీద జ్ఞానికున్న ప్రీతికి నిజానికి అంతే లేదుగనుక దానిని సర్వజ్ఞుడైన సర్వేశ్వరుడికి కూడా చెప్పటానికి సాధ్యంకాదు అని చెప్పటమే చాలా చక్కగా తగియున్నది. ప్రీతికి అంతులేదుగనుక, అంతుని చెప్పే శబ్దమూ లేదు. కనుక, దానిని ప్రయోగించసాధ్యంకాకపోవటమే సర్వశక్తుడికి ఎటువంటి అశక్తినీ ఆపాదించదు. కనుక ఇతడి ఈశ్వరత్వానికి ఎటువంటి లోటూ రాదు. (హి) ఇతి శాస్త్రాల్లో సుప్రసిద్ధం.

**భా॥ తేషాం జ్ఞానీ విశిష్యతే– కుతః? నిత్యయుక్త ఏకభక్తిరితి చ। జ్ఞానినో హి మదేకప్రాప్యస్య మయా యోగో నిత్యః; ఇతరయోస్తు యావత్స్వాభిలషితప్రాప్తి మయా యోగః । తథా జ్ఞానినో మయ్యేకస్మిన్నేవ భక్తిః; ఇతరయోస్తు స్వాభిలషితే తత్సాధనత్వేన మయి చ; అతస్స ఏవ విశిష్యతే। కిఞ్చ ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహమ్– అత్రార్థశబ్దోఽభిధేయవచనః; జ్ఞానినోఽహం యథా ప్రియః, తథా మయా సర్వజ్ఞేన సర్వశక్తినాప్యభిధాతుం న శక్యత ఇత్యర్థః; ప్రియత్వస్యేయత్తారహితత్వాత్। యథా జ్ఞానినామగ్రేసరస్య ప్రహ్లాదస్య *సత్వాసక్తమతిః కృష్ణే దశ్యమానో మహోరగైః। న వివేదాత్మనో**

---

అభావాదేవ తద్వాచకశ్శబ్దోఽపి నాస్తీతి తదప్రయోగోఽపి నాశక్తిహేతురితి భావః। హిశబ్దద్యోతితాం ప్రసిద్ధిముదాహరతి– **యథే**తి। **జ్ఞానినామగ్రేసరస్యే**త్యనేన జన్మసిద్ధనిరతిశయజ్ఞానవత్త్వం బాధకవచనాదిభిర్విభీషకాసహస్రైశ్చాకమ్పితత్వం వివక్షితమ్। కృషిర్భూవాచకశ్శబ్దో ణశ్చ నిర్వృతివాచకః(భా.ఉ.69.5) ఇతి కృష్ణశబ్దేనాత్ర నిర్వృతిహేతుత్వాదికం వివక్షితమ్। ప్రవాహోనాదికృష్ణావతారకృతకాలియమర్దనసూచనం వా; భక్తదుఃఖానాం కర్షణాద్వా కృష్ణః। తీవ్రదుఃఖహేతుసద్భావేఽపి దుఃఖానుభవాభావో నిరతిశయప్రీత్యన్తరమత్తతయేతి భావః। ఆత్మజ్ఞానమపి తదానీం మృగ్యం, కిం పునర్వృహాదికల్పశరీర–జ్ఞానమిత్యాత్మనో గాత్రమిత్యస్య భావః। *స చ మమ ప్రియ ఇత్యత్రాప్యత్యర్థశబ్దస్సముచ్చయసామర్థ్యాదర్థస్వభావా–చ్చానుషక్త ఇత్యభిప్రాయేణాహ–**తథైవే**తి। యథాహం త్రివిధపరిచ్ఛేదరహితనిరతిశయానన్దస్వరూపోనన్తగుణవిభూతి–ర్జ్ఞానినః ప్రియస్తథాయమేక ఏవ జ్ఞానీ మమ నిరతిశయప్రీతివిషయ ఇత్యుక్తం భవతి। స చ మమ ప్రియ ఇత్యత్ర

---

**సత్వాసక్తమతిః కృష్ణే దశ్యమానో మహోరగైః। న వివేదాత్మనో గాత్రం తత్స్మృత్యాహ్లాదసంస్థితః”** (వి.పు.1–17–39) (సంసారదుఃఖాలు తొలగించబడటంచేతనూ, అందరికీ ఆనందహేతువుగనుకనూ కృష్ణుడనబడే పరమాత్మయందు మనసునుపెట్టినవాడుగనుక ఆ ప్రహ్లాదుడు మహాసర్పములచేత కరువబడుతున్నను ఆ పరమాత్మయొక్క స్మరణముచేత కలిగిన ఆనందంలో మునిగినవాడై తన శరీరాన్ని తెలిసికొనుట లేదు) అని చెప్పినట్లుగా, జన్మించినప్పటినుండీ సాటిలేని జ్ఞానం గలవాడై, ఎంత భయం కలుగజేసినవాటివలననూ, చంపేచేష్టలవలననూ నశింపచేయలేని విష్ణుభక్తిని గలవాడైన ప్రహ్లాదుడు మహాసర్పాలచేత కుట్టబడినందున కలిగిన దుఃఖాన్నీ, దానిని ధరించిన శరీరంతోనున్న ఆత్మను మరచిపోవటం ఇటువంటి భగవత్ప్రీతివలననే గదా. “**కాదల్ కడలిన్ మిగప్పెరితాల్– ప్రీతి సముద్రమును మించిపోయినంతకంటె చాల ఎక్కువైనది**” (తి.వా.మొ.7–3–6), **మణ్డిణి ఞాలముమ్ ఏఱ్ఱుకడలుమ్ నీళ్‌విశుమ్బుమ్ కழியపెరితాల్**’– మట్టితో నిండుగానున్న భూమియు, దానిని చుట్టియున్నసప్తసముద్రములును, వీటన్నిటటికిని స్థలమునిచ్చెడి గొప్ప ఆకాశమును–ఇవి అన్నియు తనకంటే తక్కువగనే యున్నవన్నంతగా ఎక్కువైనదే’ (తి.వా.మొ.7.3.8), “**అతనిల్ పెరియ ఎన్నవా–దానికంటెను పెద్దది నా అభినివేశము**” (తి.వా.మొ.10.10.10) అని నమ్మాళ్వారులుకూడా మూడుతత్త్వములనూ మించిపోయినది తమ ప్రీతి అని సాదించేరుకదా!. (**స చ మమ ప్రియః**) ఆ జ్ఞానికూడా ఇంత అని చెప్పసాధ్యంకానంతగా నాకు ప్రియమైనవాడు. చకారంచేత అత్యంతము అనే పదం ఇక్కడకూడా చేర్చుకొనబడుతున్నది. “**వారికొణ్డు ఉన్నై విழுఙ్గువన్ కాణిల్ ఎన్ఱు ఆర్వుற்ற ఎన్నై యొழிయ ఎన్నిల్ మున్నమ్ పారిత్తు తాన్ ఎన్నై ముற்றప్పరుకినాన్–నిన్ను దర్శించినచో స్వరూపరూపగుణవిభూతిలో ఏదియు మిగలకుండునట్లు కబళీకరించి భుజింతునని ఆదరించిననాకంటె ముందుగనే కోరి, అపరిచ్ఛిన్న స్వభావుడైన తాను అత్యల్పుడనైన నన్ను దాహముతోనున్నవాడు మంచినీటిని ఎంత ఆతురతతో త్రాగునో అంత ఆదరముతో నన్ను అనుభవించినాడు**”(తి.వా.మొ.9.6.10), “**ఎన్ అవావఱ చ్చూழ்న్దాయే– నా అనుభవించవలెనను ఆశ తీరునట్లుగా నన్ను చుట్టుముట్టెనుగదా!**”(తి.వా.మొ.10.10.10) అని తమ ప్రీతికంటెను అతడి ప్రీతి మించిపోయినది అని నమ్మాళ్వారు సాదించేరు. యథార్థం ఈవిధంగా ఉన్నప్పటికీ, మహోదారుడైన ఈశ్వరుడు “జ్ఞాని నాయందు అత్యంతమైన ప్రీతిగలిగినందువలన, నేనుకూడా అతడిపై ప్రీతిని కలిగియున్నాను” అని “**స చ మమ ప్రియః**” అనిఅన్నప్పుడు అప్రాధాన్యతని చూపే చకారంచేత తన ప్రీతికంటే అతృప్తిని ప్రదర్శించటానికి చెప్పుతున్నాడని

**గాత్రం తత్స్పృత్యాహ్లాదసంస్థితః(వి.పు.1.17.29) ఇతి। తథైవ సోఽపి మమ ప్రియః॥ 17 ॥**

**ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్ ।**

నిరతిశయప్రీతిం కుర్వతోఽపి మహోదారస్యేశ్వరస్యాపి తత్ప్రీత్యుపాధికప్రీతికరణాదతృప్తిస్సూచితేతి కేచిదాచార్యాః॥17

18.తా.చం.॥ *తేషామితి శ్లోకస్యార్థ ఏవ *ఉదారా ఇత్యనేనాపి దృఢీక్రియతే। జ్ఞానినోఽత్యర్థప్రియత్వవచనాదన్యేషామపి కిఞ్చిత్ప్రియత్వం ఫలితమ్; తదేవ *ఉదారాస్సర్వ ఇతి పాదేన విశదీకృతమ్। తదేకోపాయత్వస్య సాధారణ్యం **మామేవోపాసత** ఇత్యనేన దర్శితమ్। ఉదారశబ్దస్యాత్ర మన్దప్రయోజనోత్కర్షమాత్రపరత్వవ్యుదాసాయ ప్రసిద్ధ్యనురోధేనాహ- **వదాన్యా** ఇతి। అర్థిత్వేనావస్థితానాం కథం (ఉదార)వదాన్యత్వమిత్యత్రాహ- **యే మత్త** ఇతి। సకలఫలప్రదత్వలక్షణం పరమౌదార్యమేవ హి మమ సర్వస్వమ్; తచ్చ ప్రతిగృహీతృసాపేక్షం తదభావే కథం స్యాదిత్యుక్తం భవతి। మతమితి నపుంసకత్వాన్న జ్ఞానీత్యనేనాన్వయః; మత ఇతి పరోక్తపాఠస్త్వప్రసిద్ధః; తస్మాదితిశబ్దోఽధ్యాహృతః। అయమర్థస్త్రయ్యన్తసిద్ధాన్తో భవతు వా మా వా; కృష్ణసిద్ధాన్తస్త్వయమితి భావః। ఆత్మశబ్దస్యాత్ర బహుప్రమాణవిరుద్ధత్వాన్న తాదాత్మ్యాదివిషయత్వమ్? తథా సతి, వ్యతిరేకనిర్దేశబాధశ్చ। అతస్తదభిప్రేతమాహ-**తదాయత్తే**తి। శరీరం ప్రతి ధారకో హ్యాత్మా। ప్రియత్వాతిశయప్రతిపాదనాయ సావధారణోఽయమాత్మత్వారోపః। అస్మిన్నభిమానమాత్రసారే భవత్సిద్ధాన్తే కిం ప్రమాణ

కొంతమంది ఆచార్యులు నిర్వహిస్తారు అని తాత్పర్యచంద్రికలో చెప్పబడింది. 17.

18. ప్రతిపదార్థం: *ఏతే సర్వే ఏవ* = వీరందరును *ఉదారాః* = ఉదారులు *జ్ఞానీ తు* = జ్ఞానియైతే *(మే)ఆత్మా ఏవ*= (నాకు)ధారకుడుగానే ఉన్నాడని *మే మతమ్*= నా సిద్ధాంతం. *యుక్తాత్మా* = నాతో కలసి ఉండాలని కోరుతున్న *సః* = అతడు *మాం ఏవ* = నన్నే *అనుత్తమాం గతిం ఆస్థితః హి* = సాటిలేని ప్రాప్యముగా కలిగియున్నాడు గదా!

వ్యా. – వెనుకటి శ్లోకంలో చెప్పబడిన జ్ఞాని గొప్పతనాన్ని మరోవిధంగా నిర్ధారించబడుతున్నది ఈ శ్లోకంలో. (*ఏతే సర్వ ఏవ ఉదారాః*)ఐశ్వర్యార్థి, కైవల్యార్థి, నన్ను కోరుకొనేవాడు అనే వీరందరూ ఉదారులే. "*ఉదారాః*" అనే శబ్దానికి ఉత్తములైనవారు అని అర్థం చెప్పటంలో విశేషం ఏమీ లేదు గనుక, లోక వ్యవహారంబట్టి బాగా దానగుణం గలవారు అనే అర్థం చెప్పాలి. వీరు సర్వేశ్వరుడిని యాచించి ఆయననుండి తమ కోరికలను పొందుతూండగా, వారు కోరికలని తీర్చే పరమోదారుడైన సర్వేశ్వరుడు వీరిని ఉదారులు అనటం ఎలా తగినదౌతుంది? అంటే "మరొకరివద్దకి పోకుండా, నాదగ్గరకే వచ్చి ఏదో ఒకదానిని యాచించి పొందటంచేతనే నేను పరమోదారుడను (చాలా గొప్ప దానగుణం గలవాడు)అని పేరు పొందటానికి వీలౌతున్నది. నాకు సంపద అయిన ఈ మహా కీర్తిని ఇచ్చే వీరే నిజానికి ఉదారులు" అని సర్వేశ్వరుడు భావించేడు గనుక తగినదే. ఐశ్వర్యాన్నీ కైవల్యాన్నీ పొంది దూరమయేవారిని "ఉదారులు" అనవచ్చా? అంటే వాటిని ఇతడివద్దనుండి వీరు పొందటంకూడా ఇతడి సకలఫలప్రదత్వమనే పరమౌదార్యాన్ని ప్రకటిస్తున్నదిగనుక ఆవిధంగా చెప్పవచ్చును. జ్ఞానిని "అత్యర్థప్రియుడు" అని చెప్పటంద్వారా మిగతా ఇద్దరూ తనకి కొంతవరకూ ప్రియమైనవారు అని వెనుకటి శ్లోకంలో తెలిపినదానినే ఈ శ్లోకంలో అందరినీ ఉదారులు అని చెప్పటంద్వారా స్పష్టపరుస్తున్నాడు. అందరూ ఉదారులు అయితే, వీళ్ళలో ఎక్కువతక్కువలు ఉండకూడదుగదా! అంటే, జ్ఞానికీ, మిగతావారికీ చాలాభేదమున్నదంటున్నాడు రెండో పాదంతో (*జ్ఞానీ త్వాత్మైవ మే మతం*) జ్ఞానిమాత్రం నాకే ఆత్మ– ధారకుడు– అన్నది నా సిద్ధాంతం. "*మతః*" అని పాఠంతో "జ్ఞానీ మే ఆత్మైవ మతః" అని అన్వయం కొందరు చెప్పుతారు. కాని, ఆ పాఠం సామాన్యులచేత ఆదరించబడని, అప్రసిద్ధమైన పాఠం గనుక, "*మతం*" అనే పాఠాన్ని స్వీకరించి "*ఇతి*" శబ్దాన్ని అధ్యాహరించుకొని, "*జ్ఞానీ తు (మే) ఆత్మా ఏవ ఇతి మే మతమ్*" (జ్ఞానిమాత్రం, నాకే ఆత్మ అని నా నిశ్చయం) అని అన్వయించి అర్థంచెప్పాలి. "ఆత్మా" అనటంద్వారా తనకీ జ్ఞానికీ స్వరూపైక్యం చెప్పుతున్నదని గ్రహించటం స్వరూపభేదాన్ని చెప్పే అనేక ప్రమాణాలతో విరోధిస్తుంది. "*స చ మమ ప్రియః*" (జ్ఞాని నాకు చాలా ఇష్టమైనవాడు) అని కొంచెంముందుగా చెప్పటం కుదరకపోతుంది. అంతేకాకుండా, జ్ఞానికీ మిగతావారికీ తేడా చెప్పే ఈసందర్భంలో స్వరూపైక్యం చెప్పితే, మిగతావారికీ పరమాత్మకీ స్వరూపైక్యం లేదని స్పష్టం అవుతుంది. ఇది స్వరూపైక్యంచెప్పేవారికే అనిష్టమౌతుంది. కనుక, ఆధారమైనవాడనే ఆత్మలక్షణమే

**ఆస్థితస్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥ 18**

మభిమతమిత్యాకాంక్షాయాం *ఆస్థిత ఇత్యాదికముచ్యత ఇత్యాహ-**కస్మాదేవ**మితి। హిర్హేతౌ। *యుక్తాత్మే-త్యాశంసాయాం క్తః; పరమాత్మయోగాశంసావిశిష్ట ఏవ ఆత్మా యస్య సోఽత్ర యుక్తాత్మా; తదేతదభిప్రేత్యోక్తం- **మయా వినాత్మధారణాసంభావనాయే**తి । మదనుసన్ధానాభావే సతి, అర్థాన్తరానుసన్ధానప్రవృత్తేరసమర్థస్వభావతయేత్యర్థః। **మామేవే**తి- అయుక్తదశాయామసత్త్వమేవ హి స్యాదితి భావః। **మామేవ**-ఉపాయభూతమేవ, న తు ఫలాన్తర(రూప)లవ మిత్యర్థః। ప్రాప్యమితి-గతిశబ్దోఽత్ర గన్తవ్యపరః। అస్త్వేవం తదాయత్తధారణో యథాప్రమాణం జ్ఞానీ, తతః కిమాయాతం భగవతస్తదాయత్తధారణత్వస్యేత్యత్రాహ-**అతస్తేన వినే**తి। సహృదయానాం మదభిప్రాయవిదాం చైతద్వ్యక్తమిత్యభిప్రాయః। తథా హి *న తస్యాన్యః ప్రియతరః ప్రతిబుద్ధైర్మహాత్మభిః। విద్యతే త్రిషు లోకేషు తతోఽస్మ్యేకాన్తితాం గతః। నారదైతద్ధి తే సత్యం వచనం సముదాహృతమ్। పాస్య భక్తైః ప్రియతరో లోకే కశ్చన విద్యతే॥(భా.మో.353.65)ఇతి। **తతో మమాత్మా హి స** ఇతి-ఆధారత్వాది విశేషో హ్యాత్మలక్షణమితి భావః। ఐశ్వర్యాదికామాస్సర్వ ఏవ మత్స్వరూపస్యాతిశయహేతవః;

ఇక్కడ గ్రహించటం ఉత్తమంగనుక, "శరీరాన్ని ధరించినిలబెట్టే ఆత్మవలె, జ్ఞానియైనవాడు నన్నుధరించి నిలబెడుతున్నాడుగనుక అతడు నాకే ఆత్మ" అనే అర్థం చెప్పుకోవాలి. అందరికీ ఆత్మగా వేదాంతాలు నారాయణుడనే నిన్ను చెప్పుతూండగా, జ్ఞానిని నీకు ఆత్మగా నువ్వు చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, (**మే మతమ్**) ఇదే నా నిశ్చయం. ఇది వేదాంతసిద్ధాంతంగా ఉంటే ఉండవచ్చు. కాకపోతే కాకపోవుగాక, ఇదే నా సిద్ధాంతం. జ్ఞాని లేకపోతే, నేను ఉండలేనన్నది నా అవిచాల్యమైన నిశ్చయం అంటున్నాడు. "**ఎన్ నెఞ్జినాల్ కాణీర్**-అనుభవించినా ఆశతీరని మీ మనసులవలె కాక భావయుక్తమైన నా మనసుతో అనుభవించి చూడండి." (తి.వా.మొ. 5. 5. 2) అని అన్న ఆళ్వారులవలె చెప్తున్నాడు. (**ఆత్మైవ**) జ్ఞానికీ నారాయణుడే ఆత్మ, నారాయణుడికి జ్ఞాని ఆత్మకాదు అని ఏ వేదాంతం చెప్పినా, లేదూ మరెవరుచెప్పినా, ఒకవేళ జ్ఞాని చెప్పినప్పటికీ, నేను అంగీకరించలేను" అనే భావాన్ని ఏవకారంచేత చూపుతున్నాడు. "అత్యర్థప్రియుడు" అన్నదాన్ని వివరించటానికి జ్ఞానిలో ఆత్మత్వాన్ని ఏవకారంతో దృఢంగా తెచ్చిపెట్టుతున్నాడని చెప్పినట్లైంది. ఉత్తరార్ధంలో ఉన్న "హి" శబ్దం- ద్వితీయపాదంలో చెప్పబడిన అర్థానికి కారణాన్ని ఉత్తరార్థం చెప్పుతున్నది అని చూపుతున్నది. (**యుక్తాత్మా సః**) నాతో కలసియుండటమే కోరే అతడు. యుక్తశబ్దంలో క్తప్రత్యయం "**ఆశంసాయాం క్తః**" అనే వ్యాకరణవ్యవహారం ప్రకారం వచ్చింది గనుక '(పరమాత్మతో) యోగాన్నే(చేరియుండటాన్నే) కోరే ఆత్మగలవాడు' అని అర్థం వస్తున్నది యుక్తాత్మశబ్దానికి. ఆత్మశబ్దం స్వరూపాన్ని సూచిస్తుంది సర్వేశ్వరుడిని అనుసంధించకపోతే ఇతడికి స్వరూపసత్త లేకపోతుందన్నమాట. **యన్ముహూర్తం క్షణం వాపి వాసుదేవో న చిన్త్యతే। సా హాని స్తన్మహచ్ఛిద్రం సా భ్రాన్తిః సా చ విక్రియా॥** (ఏ ముహూర్తమో, క్షణమో వాసుదేవచిన్తనం లేకుండా గడుస్తున్నదో, అదే స్వరూపహాని యగును, అదియే మహాఛిద్రం(గొప్పలోటు), అదే భ్రాన్తి, అదే వికారమూ అవుతాయి) అని చెప్పినట్లుగా, క్షణకాలమైనా నన్ను అనుసంధించకపోతే, తిని, తిరిగి, హాయిగాఉండే అందరివలె వేరొకదానిని అనుసంధిస్తూ కాలంగడపగల స్వభావం కలవాడుకానందున నశించిపోతాడని తాత్పర్యం. (**మాం ఏవ అనుత్తమాం గతిం ఆస్థితః**) ఈవిధంగా నన్నువదలి నిలవలేనివాడు గనుక, నన్నే సాటిలేని ప్రాప్యంగా గలవాడు ఇతడు. అతడు ఈవిధంగా ఉన్నందుననే నేనుకూడా అతడిని విడిచి నిలవలేను. ఈ పద్ధతిలో అతడు నాకు ఆత్మయే అవుతున్నాడు. నాభావయుక్తమైన మనసుతో అనుభవించి చూసేవారికి ఇది తెలుస్తుంది అని భావం. (**మాం ఏవ**).ఫలాన్ని ఇచ్చే ఉపాయమైన నన్నే పరమప్రాప్యంగా గలవాడు అనటంచేత ఐశ్వర్య,కైవల్యార్థులవలె నన్ను తప్ప వేరొకదానిని క్షణకాలంకూడా ప్రాప్యంగా భావించని స్వభావంగలవాడు ఇతడు అని ఏవకారంచేత చూపుతున్నాడు. (**గతిం**)"**గమ్యత ఇతి గతిః**" అనే వ్యుత్పత్తిచేత గతిశబ్దం పొందబడే ప్రాప్యాన్ని చూపుతుంది. "**శరణం గతిర్నారాయణః**" (ఉపాయంగా, ప్రాప్యంగానూ అవుతున్నాడు నారాయణుడు) అని ఈ అర్థాన్ని ఉపనిషత్తుకూడా చెప్తుంది. "**స స్వేనైవ ఫలప్రదః ఫలమపి స్వేనైవ నారాయణః**" (అనర్ఘరాఘవం) (ఫలాన్నిచ్చే ఉపాయమైన నారాయణుడే ఫలంగాకూడా అవుతున్నాడు.) అని కవులుకూడా అంగీకరించేవిధంగా సుప్రసిద్ధమైన అర్థంకదా ఇది! (**అనుత్తమాం గతిం**)

**భా॥ సర్వ ఏవైతే మామేవోపాసత ఇత్యుదారాః-వదాన్యాః। యే మత్తో యత్కిఞ్చిదపి గృహ్ణన్తి, తే హి మమ సర్వస్వదాయినః। జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్- తదాయత్తధారణోఽహమితి మన్యే। కస్మాదేవమ్? యస్మాదయం మయా వినాఽఽత్మధారణాసంభావనయా మామేవానుత్తమం**

జ్ఞానీ తు మమ స్వరూపసత్తాహేతురితి స్వభక్తస్తుతి పరః శ్లోకః॥ 18॥

తానే ప్రాప్యమయే పరమపదం, నిత్యసూరులు, భాగవతులు మొదలైన ఇతర ప్రాప్యములున్నాయి గనుక, "సాటిలేని ప్రాప్యము" అని విశేషిస్తున్నాడు. ఇట్లా, "ఐశ్వర్యకైవల్యములను కోరేవారు నన్ను ఫలప్రదోపాయంగా నాకు ప్రత్యేకతని ఇస్తున్నారు గనుక నాకు ప్రియమైనవారు. జ్ఞానిమాత్రం, ఫలప్రదుడనైన నన్నే పరమప్రాప్యంగా భావిస్తున్నాడు గనుక నా స్వరూపసత్తకే కారణమన్నట్లుగా నాకు చాలా ప్రియమైనవాడౌతున్నాడు" అని చెప్పినట్లైంది.

**న తస్యాన్యః ప్రియతరః ప్రతిబుద్ధై ర్మహాత్మభిః। విద్యతే త్రిషు లోకేషు తతోఽస్మ్యేకాన్తితాం గతః॥**

**నారదైతద్ధి తే సత్యం వచనం సముదాహృతమ్। నాస్య భక్తైః ప్రియతరో లోకే కశ్చన విద్యతే॥** (భా.మో. 353-65, 354-2) (మహాత్ములైన జ్ఞానులకంటే ప్రియతరమైనవాడు పరమపురుషుడికి మూడులోకాల్లోనూ లేడు. కనుక నేను ఏకాంతిని అయినాను", "నారదా! మీ ఈ వచనం యథార్థమైనదేయగును. ఈ లోకంలో పరమాత్మకి భక్తులకంటే ప్రియమైనవాడు మరొకడెవడూ లభించడు") అని ఈ అర్థమే మోక్షధర్మంలోకూడా తెలుపబడింది. 18.

19. ప్రతిపదార్థం:-**బహూనాం జన్మనామన్తే** = అనేకమైన పుణ్యజన్మలు గడచినపిదప **జ్ఞానవాన్** = పక్వమైన జ్ఞానంగల జ్ఞానియైనవాడు **వాసుదేవః సర్వం ఇతి** = వాసుదేవుడే నాకు పరమప్రాప్యముగను, ప్రాపకుడుగను, ధారక,పోషకభోగ్యాది సమస్తములుగను ఉన్నాడు అని భావించి, **మాం ప్రపద్యతే** = నన్ను శరణు పొందుతున్నాడు. **సః** = అతడు, **మహాత్మా** = విశాలమైన మనసుగలవాడగుచున్నాడు **సుదుర్లభః** = (ఈ లోకంలో నాకుకూడా) లభించటానికి చాలా అరుదైనవాడు.

వ్యా.-"**మనుష్యాణాం సహస్రేషు**" అని ఆరంభమయే మూడవ శ్లోకంలో "**మనుష్యాణాం సహస్రేషు**" అని చెప్పబడిన శాస్త్రాధికారయోగ్యులు ఐశ్వర్యార్థులనిన్నీ, "**కశ్చిత్ యతతి సిద్ధయే**" అని చెప్పబడిన మోక్షార్థమైన ప్రయత్నాలుచేసే కైవల్యార్థులు అనిన్నీ, "**యతతామపి సిద్ధానాం కశ్చిత్ మాం వేత్తి**" అని మోక్షార్థంగా ప్రయత్నంచేసే వారిలోకూడా నన్నే ప్రాప్యముగా తెలిసినవారిగా చెప్పబడినవారు జ్ఞానులు అని వెనుకటి మూడు శ్లోకాలలోనూ చూపేడు. ఇక, "**మాం వేత్తి తత్త్వతః**" అని చెప్పబడినవాడు, జ్ఞానులలో శ్రేష్ఠుడైన అధికారిని ఈ శ్లోకంలో చూపి అతడి మహత్తును చెప్పుతున్నాడు. (**బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్**) "**మనుష్యాణామ్**" అని మూడవ శ్లోకంలో చెప్పబడిన శాస్త్రాధికారి అనేకములైన పుణ్యజన్మలను గడపిన తరువాత. పుణ్యాలఫలంగా పాపాలు తొలగినపిదప. "**మాం వేత్తి తత్త్వతః**" అనిచెప్పబడిన జ్ఞానంతాలూకు ఉచ్చస్థితిని పొందినాడు. వెనుకటి మూడు శ్లోకాల్లోనూ, జ్ఞాని అని చెప్పబడిన జ్ఞానులలో కూడా ఏ వెయ్యిమందిలోనో ఒకడే భక్తియోగాన్ని చాలాకాలం అనుష్ఠించినతరువాత ఇటువంటి జ్ఞానపరిపాకం పొందినవాడౌతాడని చూపటానికి "**జ్ఞానవాన్**" అనే వేరుపదాన్ని ప్రయోగిస్తున్నాడు. ఇక్కడ ఒక ప్రశ్న వస్తున్నది- "మాతా పితా" అన్నట్లు చేతనులందరికీ సహజంగానే సర్వవిధ బంధువైన సర్వేశ్వరుడు వారికి నిర్హేతుకంగా మోక్షాన్ని ప్రసాదించటం న్యాయమైనా, అనేకజన్మలు ఈవిధంగా ఎత్తించటం న్యాయమా? అన్నదే ఆ ప్రశ్న. దానికి సమాధానం ఈవిధంగా ఉన్నది- సర్వేశ్వరునివలె జీవులు అనాదియైనవారు. అనాదికాలంగా వారు చేసే పుణ్యపాపకర్మలు అనంతాలు. ఈ కర్మల ఫలంగా అనాదిగా త్రిగుణప్రకృతియొక్క వికారాలైన శరీరాలలో బంధించబడి సర్వేశ్వరుడిని తెలియక భ్రమిస్తున్నారు. సర్వేశ్వరుడు కూడా, "**కృతప్రయత్నాపేక్షస్తు...**[(సమస్తకార్యాలలో) జీవుడిచేత చెయ్యబడిన మొదటి ప్రయత్నాన్ని ఎదురుచూసే

ప్రాప్యమాస్థితః; అతస్తేన వినా మమాప్యాత్మధారణం న సంభవతి। తతో మమాత్మా హి సః॥ 18.

19.తా.చం.॥ పునరప్యుక్తజ్ఞానవత్వస్యానేకజన్మసాధ్యపుణ్యఫలత్వేన దుర్లభతరతయా జ్ఞానినః శ్రైష్ఠ్యం దర్శయతి- *బహూనామితి శ్లోకేన। *యే జన్మకోటిభిస్సిద్ధాస్తేషామన్తేఽత్ర సంస్థితిః (పౌ.సం.)ఇతి **భగవచ్ఛాస్త్రం**, *జన్మాన్తరసహస్రేషు(ఇ.స.18) ఇత్యాదికాం స్మృతించానుసన్ధాన ఆహ-**నాల్పే**తి। బహూనాం జన్మనామిత్యత్ర న

పరమాత్మ (ఆ ప్రయత్నాన్ని అనుమతించి ఆ కార్యాన్ని చేయిస్తున్నాడు)]" (బ్ర.సూ. 2. 3. 41)అన్న బ్రహ్మసూత్రం ప్రకారం తనకి వైషమ్యనైర్ఘృణ్యాలు(పక్షపాతం,కరుణారాహిత్యం) రాకుండా ఉండటానికి ప్రతీ కార్యాన్నీ ఆరంభించేటప్పుడు ప్రథమప్రవృత్తిలో వారికి తమ ఇష్టప్రకారం చేసే శక్తిని ఇచ్చి, దానికి అనుగుణంగా వారు చేసే పుణ్యపాపాలకు ఫలాన్ని ఇస్తూంటాడు. వీరికి శాస్త్రాధికారయోగ్యమైన జన్మ కలిగినప్పుడు శాస్త్రాన్ని చూపి, అందులో వీరుకోరుకొనే అనేకములైన ప్రాకృతఫలాలకు అనేకసాధనాలను విధిస్తున్నాడు. ఈవిధంగా ప్రతీ సాధనాన్నీ విధించే పరమకారుణికుడైన సర్వేశ్వరుడికి వారువారు ఆయా సాధనాలతో ఆయా ఫలాలని పొందాలని మాత్రమే భావించడు. ఆయా జీవులు కోరుకొనే ఫలానికి సాధనంగా ఒకదానిని విధించి అతడి ప్రతిపత్తిని (భావాన్ని) మీదికి లేవనెత్తాలి అనే పరమతాత్పర్య మౌతుంది. ఈ రీతిగా విరోధినాశం అనే క్రూరఫలాన్ని కోరేవాడైన - వేదంలో నమ్మకంలేని- నాస్తికుడికి ఆ నాస్తికప్రతిపత్తి తొలగి, వేదంలో విశ్వాసం (నమ్మకం) కలగటానికి శ్యేనయాగాన్ని విధిస్తున్నాడు. వేదంలో విశ్వాసం కలిగినతరువాతకూడా, దేహాత్మాభిమానియైనవాడికి ఈ దేహం నశించినతరువాతకూడా స్థిరంగా ఉండే ఆత్మ ఒకటి ఉన్నదనే ప్రతిపత్తి(భావన) కలగటానికి సాధనమైన జ్యోతిష్టోమాదులను విధిస్తున్నాడు. ఈవిధంగా స్వార్థం ఎక్కువగా ఉండటంవలన వారువారు కోరే ప్రాకృతఫలాలైన ప్రతీ ఐశ్వర్యానికీ సాధనంగా కష్టమైన వ్రతానుష్ఠానాలున్న ఒక్కొక్క పుణ్యకర్మలను విధించి ఇతడి ప్రతిపత్తిని కొంచెంకొంచెంగా మీదికి లేవనెత్తుతున్నాడు. ఇతడిచేత- అల్పమూ, అస్థిరమూ అయిన ఐశ్వర్యాలను అనుభవించాలనే ప్రతిపత్తి తొలగి, అనన్తస్థిరఫలమైన మోక్షాన్ని పొంది తాను ఆనందించాలి అనే ప్రతిపత్తి ఇతడికి కలుగుతున్నది. అప్పుడుకూడా పుణ్యలాఘవంచేత భగవానుడిని పొందాలనే భావన కలుగక, ప్రకృతిసంబంధంలోంచి బయటపడాలి తన ఆత్మని తాను దర్శించి అనుభవించటమనే కైవల్యమోక్షంలో కోరిక కలుగుతుంది. దానికి సాధనంగా కర్మజ్ఞానయోగములను సర్వేశ్వరుడు విధిస్తున్నాడు. ఆవిధంగా విధించినప్పుడు - భగవచ్ఛేషత్వానుసంధానాన్ని విధించటంద్వారానూ, కర్మజ్ఞానయోగాలను అనుష్ఠానారంభానికీ వృద్ధికీ ఆటంకాలైన పాపాలు పోవటానికి పరమపురుషుడైన తనను శరణుపొందాలి అని విధించటంద్వారానూ, జ్ఞానయోగం నెరవేరటానికి ఉపకరించటానికి తన దివ్యమంగళవిగ్రహాన్ని చింతనంచేయవలెను అని విధించటంద్వారానూ "జీవాత్మయే భోగ్యము" అనే ప్రతిపత్తిని కలిగించవలెను అనే సర్వేశ్వరుడు భావిస్తున్నాడు. ఈ విధంగా ప్రారబ్ధకర్మం నశించేంతవరకూ సర్వేశ్వరుడిని శేషిగా అనుసంధించి, శరణుపొంది, చింతనతరువాత కూడా, ఇతడి ప్రతిపత్తి మారకపోతే, తనకి వైషమ్యనైర్ఘృణ్యాలు కలగకుండా ఉండటానికి ఇతడికి కైవల్యమోక్షాన్నే ఇస్తున్నాడు. వీరిలో ఏ వెయ్యిమందిలో ఏ ఒక్కడికో ఈ ప్రతిపత్తి మారి, సర్వేశ్వరుడినే పొంది తాను ఆనందించాలి అనే ప్రతిపత్తి కలిగితే, దానికి సాధనంగా భక్తియోగాన్ని విధిస్తున్నాడు. ఆవిధంగా విధించినప్పుడుకూడా, శేషత్వానుసంధానం, త్రివిధపరిత్యాగం, మొదలైనవాటిని విధించటంద్వారాను, భక్తియోగం ఆరంభించటానికి, వృద్ధిచేసుకొనటానికీ అడ్డుగానున్న పాపాలు పోవటంకొఱకు తనను శరణము పొందాలి అని విధించటంద్వారానూ, ఇతడి స్వార్థతాప్రతిపత్తిని తొలగించటం, మోక్షంలోకూడా సర్వేశ్వరుడి ఆనందమే తనకి ఉద్దేశ్యమనీ, తన ఆనందంకొఱకు తాను ప్రయత్నిస్తూండటం అనాదిగా సర్వేశ్వరుడిని పొందటానికి అడ్డుగానున్నదని తెలుపాలనీ కోరుతున్నాడు సర్వేశ్వరుడు. ఈ విధంగా భక్తియోగనిష్ఠులైన జ్ఞానులలో వెయ్యిమందిలో ఏ ఒక్కడికో స్వార్థతాప్రతిపత్తి సమూలంగా తొలగిపోయి, మోక్షార్థమైన స్వప్రవృత్తి సామాన్యమూ తొలగిపోయినందున అతడికి నిర్హేతుకంగా తనని అనుగ్రహించటంచేతనే ఏ లోటూ లేదు- అని గమనించవలెను. ఇదంతటినీ గుర్తుపెట్టుకొనే, (బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్) అంటున్నాడు. (బహూనాం జన్మనాం అన్తే)అనేక పుణ్యజన్మలుగడచినతరువాత

**బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే।**
**వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః॥** 19

తావద్బహుజన్మసద్భావమాత్రం వివక్షితమ్, తస్యాత్రానుపయుక్తత్వాత్। న చ బహుజన్మమాత్రస్య జ్ఞానహేతుత్వముచ్యతే; సర్వేషామయత్నతో జ్ఞానిత్వప్రసఙ్గాత్। అతః **పుణ్యజన్మనామ్** ఇతి విశేషితమ్। ఈదృశజ్ఞానవత్త్వమేవంభూతవిశిష్టప్రపత్తౌ హేతురితి దర్శయితుం, జ్ఞానవతోఽనేకజన్మభ్రమవ్యుదాసాయ చ **జ్ఞానవాన్ భూత్వే**త్యుక్తమ్। వాసుదేవస్సర్వమితి

చివరి జన్మలో. "బహూనాం జన్మనాం అంతే" అన్నదానికి ఎన్నో జన్మలు గడచిన తరువాత అనిమాత్రం అర్థం చెప్పటంలో ప్రయోజనం లేదు. అలా అయితే, బద్ధజీవులు అందరికీ ఎన్నో జన్మలు గడిచేయి కనుక, అందరూ అప్రకారంగానే ఈ జ్ఞానం కలిగినవారై ఉండి ఉండాలి. కనుక, "జ్ఞానం పక్వమవటానికి ఉపకరించే అనేకమైన పుణ్యజన్మలు గడచినపిదప" అనే అర్థం చెప్పుకోవలయును. "అన్తే" అన్నపదానికి "ఇటువంటి పుణ్యజన్మలు గడిచిన తరువాత", "ఒక జన్మ పూర్తి అయేటప్పుడు" అనీ అర్థాలు చెప్పితే, అటువంటి మరణసమయంలోనే ఇటువంటి జ్ఞానం కలుగుతుంది అని చెప్పటానికి నియామకమంటూ లేనందున, ఆ అర్థం కుదరదు. కనుక, "చివరిదైన జన్మంలో" అనే అర్థం చెప్పవలెను. (అన్తే జ్ఞానవాన్) వెనుకటిశ్లోకం చివరన ప్రకృతమైన "జ్ఞానీ" అనే పదాన్ని చేర్చుకొని, "జ్ఞానియైనవాడు అనేకమైన పుణ్యజన్మలలో చివరిదైన జన్మంలో జ్ఞానవంతుడై" అని అర్థం చెప్పటం తగినది. ఇక్కడున్న "జ్ఞానవాన్" అనే పదాన్నే జ్ఞానీ అన్న పదానికి పర్యాయంగా చెప్పవచ్చునే అంటే, మొదటి జన్మనుంచీకూడా జ్ఞాని అనదగ్గ ఉపాసకుడు చివరి జన్మలోనే 'జ్ఞానవాన్' అనదగినవాడైనాడు గనుక, పర్యాయంగా కాలేదు. "అన్తే" అనే పదస్వారస్యాన్నిబట్టి, చివరి జన్మలో జ్ఞానికి కలిగే ఒక పరిపక్వమైన (ముదిరిన)జ్ఞానం గలవాడే ఇక్కడ జ్ఞానవంతుడు అని చెప్పబడుతున్నాడని గ్రహించటమే తగినది. "అన్తే" అని ప్రారబ్ధకర్మ పూర్తి అయే చివరిజన్మలో అని అర్థం చెప్పుకొంటే, ఆ జన్మలోనే ఇతడికి ఇటువంటి జ్ఞానం కలుగుతుంది అని చెప్పటానికి నియామకం ఏదీ లేదుగనుక, అది కుదరదు. కనుక, ఈ జ్ఞానం కలిగితే, ప్రారబ్ధకర్మ ఆరంభమైన జన్మగానో, మధ్యలో ఒక జన్మగానో ఉన్నప్పటికీ, ఆ తరువాత ఇతడికి మరి జన్మలేదు. ఆ జన్మలో మరణమై వైకుంఠాన్ని పొందే తీరుతాడు అని తెలుపబడుతున్నది. దీనివలన ఇటువంటి జ్ఞానం కలగటాన్నే సర్వేశ్వరుడు ఎదురుచూస్తూంటాడని, ఇటువంటి జ్ఞానం కలగనందుననే ఐశ్వర్యార్థితో ఆరంభించి ఉపాసకుడివరకూ అందరికీ ఎన్నో పుణ్యజన్మలని ప్రసాదిస్తూ వచ్చేడని తెలుస్తున్నది. "జ్ఞానీ జ్ఞానవాన్" అని కర్తృపదాన్ని చేర్చి చెప్పకపోవటంవల్ల జ్ఞానియైన ఉపాసకుడికే ఈ జ్ఞానం కలగవలెను అనే నియమం లేదు. అనే పుణ్యజన్మలు గడచినపిదప, ఏ సంసారిజీవుడూ ఉపాసకుడు కాకుండానే జ్ఞానియొక్క పరిపక్వదశయైన ఈ జ్ఞానాన్ని పొందవచ్చును అని తెలుపబడుతున్నది. (జ్ఞానీ జ్ఞానవాన్) "**జన్మాన్తర సహస్రేషు తపోజ్ఞానసమాధిభిః। నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే॥**" (ఇతిహాస సముచ్చయం) (కర్మజ్ఞానభక్తియోగాలను కొన్ని వేలజన్మలలో అనుష్ఠించినతరువాతనే కృష్ణుడిమీద (మోక్షసాధనమైన) భక్తి కలుగుతుంది) అని చెప్పబడినవాడు జ్ఞాని అనిన్నీ, "**యే జన్మకోటిసంస్థితాః తేషాం అన్తేఽత్ర సంస్థితిః**"(పౌ.సం) (ఎవరు కోటానుకోటి పుణ్యజన్మలలో జ్ఞానసిద్ధిని పొందేరో వారికే చివరి జన్మలో "సర్వేశ్వరుడే సమస్తమున్నూ" అనే పరిపక్వదశ కలుగుతుంది) అని చెప్పబడినవాడు జ్ఞానవాన్(జ్ఞానవంతుడు) అనిన్నీ తెలుపబడుతున్నది. (జ్ఞానవాన్) "**వాసుదేవః సర్వమితి ప్రపద్యతే**" (వాసుదేవుడే అన్నీ అని పొందుతున్నాడు) అని ఇతడుచేసే కార్యం చెప్పబడటంవలన, దానికి కారణమైన జ్ఞానంకూడా "వాసుదేవుడే అన్నీ" అనే జ్ఞానంగానే ఉండాలని తెలుస్తున్నది. ఈ జ్ఞానానికి కారణం, ఈ అధ్యాయపు ఆరంభంలో చెప్పబడిన పరమపురుషయాథాత్మ్యజ్ఞానమే అనికూడా తెలుస్తున్నది. (వాసుదేవస్సర్వమితి జ్ఞానవాన్) **సర్వం వాక్యం సావధారణమ్**" (అన్ని వాక్యాలూ ఏకారంతో నున్నవే) అనే న్యాయంప్రకారం వాసుదేవుడే నాకు అన్నీ అయినవాడు అనే జ్ఞానాన్ని కలిగియున్నవాడు అని అర్థమౌతుంది. అంటే వాసుదేవుడే పరమప్రాప్యముగానూ ప్రాపకుడుగానూ, ఇంకా చేతనులుకోరే ధారకము, పోషకము, భోగ్యమూ మొదలైన సమస్తమైన అర్థములని ఉన్నవాడు అనేజ్ఞానం గలవాడు. ఈ జ్ఞానం ఇతడికి చివరి జన్మలోనే కలుగుతున్నది అని చెప్పటంబట్టి కొందరి

జన్మలలో పూర్తిగా లభించదు అని తెలుస్తున్నది. "**త్వరితశిథిలచిత్తాః**" అని శ్రీరంగరాజస్తవం ఉత్తరశతకం-86లో చెప్పినట్లు అతివిలక్షణమైన బ్రహ్మానందాన్ని పొందాలి అనే త్వరచేత జ్ఞానం కలతచెంది, మోక్షంలోనే ఆనందాన్ని పొందాలని భావించి దానికి తగినట్లుగా భక్తియోగాన్ని సాధనంగా అనుష్ఠించినపుడు ఇతడికి కలిగే ఆనందమూ ప్రాప్యమౌతున్నది. సర్వేశ్వరుడున్నూ ధారకపోషకభోగ్యములౌతున్నాడు. అతడిని అనుభవించి తాను పొందే ఆనందంకూడా ధారకపోషకభోగ్యములు అవుతున్నవి. యోగంలోంచి లేవగానే కాయ, పండు మొదలైనవాటిని కూడా ధారకపోషకభోగ్యములు అవుతున్నాయి. సాధనభక్తికి అంగంగా ఈ అధ్యాయారంభంలో ఉపదేశించబడిన పరమపురుషయాథాత్మ్యాన్ని అనుసంధించగా అనుసంధించగా "పరమపురుషుడికి శేషమై ఉండటమే స్వభావంగా గల నేను నా ఆనందాన్ని ఉద్దేశ్యంగా భావించటానికి అవకాశమే లేదు" అని తెలుసుకొంటున్నాడు. అంతేకాదు, "**రసోహమప్సు**"(7-8) అని ఆరంభించి నిరుపాధికప్రాప్య,ప్రాపకుడు తానే అనటంచేత "**ఉణ్ణుం శోఱు, పరుకుమ్ నీర్ తిన్నుమ్ వెత్రిలై ఎల్లామ్ కణ్ణన్**" అని చెప్పినట్లుగా "అతడే పరమప్రాప్యమూ, ధారక, పోషక, భోగ్యాది సమస్తమూ" అనే జ్ఞానం కలుగుతున్నది. **కాయోడు నీడు కనియుణ్డు వీశు కడుఙ్గాల్ నుకర్న్దు**- లేతకాయలను, బాగా పండిపోయినపండ్లను తిని, వీస్తున్న వేడిగాలిని పీలుస్తూ"(పె.తి.మొ.3-2-2), "**వీళ్ కనియుమ్ ఉళ్ళిలైయుమ్ ఎన్నుమివైయే నుకర్న్దు**-రాలిన పండును, రాలిన ఆకులను వీటినే చప్పరిస్తూ"(పె.తి.మడల్.12,13) అని చెప్పినట్లు కాయ, పండు, వేరు, దుంప, నీరు గాలి మొదలైనవాటిని ఈ లోకంలోఉన్నప్పుడు ధారకపోషక భోగ్యములనే భావన నశిస్తున్నది. ముక్తిలో తాను పొందే ఆనందంలో ప్రాప్యత్వబుద్ధి, ధారకపోషకభోగ్యత్వబుద్ధిన్నీ నశిస్తున్నది. "**తనక్కేయాక ఎనైక్కొళ్ళుమీతే**- ఇతరులకుగాని, నాకుగాని కాకుండా నాకూ, తనకీ కలిపీ కాకుండే కేవలము తనకోసమేనని, నన్ను అంగీకరించే ఇటువంటిదే"(తి.వా.మొ.2-9-4), "**ఉనక్కే నామ్ ఆట్చెయ్వోమ్**- నీకే మేము కైంకర్యమును చేయుదుముగాక"(తిరుప్పావై-29), **ఉకక్కుమ్ నల్లవరొడుమ్ఉళ్ఠితన్దు ఉన్దన్ తిరువుళ్ళమ్ ఇడర్కెడున్దోఱుమ్ నాఙ్గళ్ వియక్క ఇన్బుఱుతుమ్ ఎమ్ పెణ్మై ఆత్రోమ్**- నీకు ప్రియమైన విలక్షణులతో మాముందు స్వేచ్ఛావిహారంగా తిరుగుతూ నీ మనసులోనున్న దుఃఖాలు తీరిపోయి నువ్వు సంతోషంగా ఉన్నప్పుడు ప్రతిసారీ, మేముకూడా చాలా సంతోషాన్ని పొందుతాము, దానికి కారణం నువ్వు మమ్ములను విశ్లేషిస్తే మా స్త్రీత్వాన్ని మేము సహించలేము." (తి.వా.మొ.10-3-9) అని ఆళ్వారులు అనుసంధించిన పరార్థమైన అనుభవ కైంకర్యాలే ఉద్దేశ్యం అనే ప్రాప్యనిష్కర్షం కలుగుతుంది. ఇక ప్రాప్యనిష్కర్షమూ లేనందున, ప్రాపకనిష్కర్షమూ పూర్వజన్మలలో ఇతడికి లేకనేపోయింది. ముక్తిలో సర్వేశ్వరుడిని అనుభవించి తాను పొందే ఆనందాన్ని ప్రాప్యంగా కలతచెందటంచేత ఆ ఆనందాన్ని పొందటానికి సాధనంగా శాస్త్రాల్లో విధించబడిన భక్తియోగాన్ని అనుష్ఠిస్తున్నాడు ఇతడు. అందువలననే, పరమపురుషుడిని ఫలప్రదరూపమైన ఉపాయంగానూ, భక్తిని ఫలకరణరూపమైన ఉపాయంగానూ భావిస్తున్నాడు ఇతడు. ఆ సాధనభక్తికి అంగంగా, ఈ అధ్యాయారంభంలో ఉపదేశించబడిన అనుసంధానాలు కొన్ని, ఇతడికి కాలక్రమంలో ప్రాపకవిషయంలో స్పష్టతని కలిగిస్తున్నవి. ఎలాగ అంటే, "వాసుదేవుడే, సర్వకారణంగానూ, సర్వశరీరిగానూ, సర్వప్రకారిగానూ ఉన్నాడు" అనిన్నీ, "నేను కార్యముగా, శరీరంగా, ప్రకారంగా ఉన్నందున నా స్వరూపస్థితిప్రవృత్తులు అన్నీ ఆయన అధీనమైయే ఉన్నవి. అచేతనంవలె నేను ఆయనకి పరతంత్రుడిగాకూడా ఉన్నాను" అని అనుసంధించుకొనటంచేత, తనలోనున్న కర్మ, జ్ఞానభక్తి మొదలైనవన్నీ ఆతడిచేత కలిగినవే అని తెలిసికొని, వాటిలో సాధనత్వబుద్ధిని తొలగినవాడౌతున్నాడు. జ్ఞానము శక్తి మొదలైనకల్యాణగుణములచేతను అతడే అతివిలక్షణుడని అనుసంధించటంద్వారా, అజ్ఞుడూ, అశక్తుడూ అయిన తన ప్రయత్నంవలన తనను రక్షించుకొనసాధ్యంకాదనిన్నీ, సర్వజ్ఞుడూ, సర్వశక్తిమంతుడూ అయిన ఆయనే తనకి ఫలప్రదుడుగా, ఫలకరణరూపమైన ఉపాయంగాకూడా ఉన్నాడనే స్పష్టత కలుగుతుంది. దీనివలన "భక్తిమొదలైన తన ప్రయత్నాలను ఉపాయాలుగా భావించిన కలత తీరిపోయినవాడు అవుతున్నాడు ఇతడు. అంతేకాక, మోక్షంలోకూడా తన ఆనందం తనకి ఉద్దేశ్యంకాదు అనే ప్రాప్యనిష్కర్ష కలిగినందువలన, ఆ స్వార్థమైన ఆనందానికి సాధనమైన భక్తి మొదలైనవాటిని పరార్థమైన అనుభవకైంకర్యాలను కోరే తాను

**భా॥ నాల్పసంఖ్యాసంఖ్యాతానాం పుణ్యజన్మనాం ఫలమిదమ్, యన్మచ్ఛేషతైకరసాత్మ-**

అనుష్ఠించటం కుదరదు అని తెలుసుకొనుచున్నవాడుగనుక, ఇతడి ప్రాప్యనిష్కర్షమును దృఢపరుస్తున్నది. (**అన్తే జ్ఞానవాన్**) ఈవిధంగా నన్ను గురించిన యథార్థస్థితిజ్ఞానంతో ప్రాప్యప్రాపకనిష్కర్షములు కలిగినతరువాత, "**యత్ జ్ఞాత్వా, నేహ భూయోన్యత్ జ్ఞాతవ్యమ్ అవశిష్యతే**"(7-2) అని చెప్పినట్లు ఇతడికి ఇక తెలిసికొనవలసినది ఏమీ లేదుగనుక, ఇతడికి ఇదే చివరి జన్మమౌతుంది. ఆ తరువాత ఇతడు తిరిగి సంసారమండలంలో పుట్టటం లేదని తాత్పర్యం. (**అన్తే**)చివరి జన్మలో. ఈ జ్ఞానం ఏర్పడినవెంటనేఇతడికి మోక్షం కలుగవలెనుకదా! ఈ శరీరం నశించేంతవరకూ సర్వేశ్వరుడు ఇతడిని ఇక్కడ ఉంచాలా? అంటే, అతిదుర్లభమైన జ్ఞానియైన ఇతడితో కొందరిని దిద్దుబాటు చేయవచ్చుననే ఉద్దేశ్యంవలననూ, "సర్వేశ్వరుడినిగురించిన యథావస్థితజ్ఞానం కలిగితే, విషపూరితమైన సరస్సులోవలె వెంటనే మరణం సంభవిస్తుంది" అనే భయంచేత సంసారులు భగవద్విషయానికి దగ్గరకికూడా రావటానికి భయపడుతారుగనుకనూ, వట్టివేరును ఉపయోగించేవారు పరిమళంమీది ఆశతో అంటుకున్న మట్టినికూడా తొలగించకనే వాడినట్లుగా, జ్ఞానియొక్క జ్ఞానప్రేమపరిమళమంతా కనబడేటట్లున్న విమలచరమదేహంలో సర్వేశ్వరుడి కోరిక(ఇష్టం)వలననూ, ఈ జ్ఞానికి ఆర్తిపరంపరలను కలిగించి పరభక్తి, పరజ్ఞానపరమభక్తిపర్యంతమైన అధికారపూర్తిని కలిగించటానికి ఇతడిని ఈ శరీరానికి అంగమైన కర్మలను అనుభవించి పూర్తి అయేంతవరకూ ఉంచటంలో దోషం లేదు. (**సర్వమితి జ్ఞానవాన్**) "**మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహృత్ గతిర్నారాయణః**" (సుబాల) (తల్లి, తండ్రి, సహోదరుడు, వాసస్థానము, స్నేహితుడు, ప్రాపకము, ప్రాప్యము అనే సమస్తమూ నారాయణుడు), "**త్వమేవ మాతా చ పితా త్వమేవ బన్ధుశ్చ గురుస్త్వమేవ। త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ, త్వమేవ సర్వం మమ దేవదేవ॥**" (దేవదేవా! నీవే నాకు తల్లివి, తండ్రివి, బందువు, గురువుకూడా. విద్య, సంపద, మొదలైన సమస్తము నీవే) "**పెఱ్ఱ తాయ్ నీయే పిఱప్పిత్త తన్దై నీ మఱ్ఱైయారావారుమ్ నీ** – కన్నతల్లివినీవే, జన్మనిచ్చిన తండ్రివి నీవే, ఇతరమైన సమస్తమును నీవే)" (పె.తి.అం.5), "**తఞ్జమాకియ తన్దైతాయొడు తానుమాయ్, అవైయల్లనాయ్**– రక్షకుడై, హితపరత్వముచేతను, ప్రియపరత్వముచేతను తల్లి తండ్రులై వారితోబాటు వినాశకరముకాని, మంచిని కల్పించువాడై, అంతమాత్రమే కాక సర్వవిధబంధువై" (తి.వా.మొ.3-6-9), "**శేలేయ్ కణ్ణియరుమ్ పెరుఞ్జెల్వముమ్, నన్మక్కళుమ్, మేలాత్తాయ్ తన్దైయుమ్ అవరే ఇని ఆవారే**–భోగ్యమైనలోచనులైన స్త్రీలు, దానికి తగిన అపరిమితమైన సంపదయు, గుణాధికులైన పుత్రాదులును ప్రియ,హితములనాశించు తల్లిదండ్రులు, ఇతరములైన సమస్తమును వారే"(తి.వా.మొ.5-1-8), **ఉణ్ణుమ్ శోఱు పరుకుమ్ నీర్ తిన్నుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్**– ధారకమైన అన్నము, దాహశాన్తినిచ్చు పోషకమైన నీరు, ప్రీతిని కలిగించు భోగ్యమైన తాంబూలమును, ఈవిధముగా ధారకాదులైన సమస్తమును "**వాసుదేవస్సర్వమ్**" అన్నట్లున్న సర్వమును కృష్ణుడే" (తి.వా.మొ.6-7-1) ఇత్యాదులలో చెప్పబడిన సర్వమును ఇక్కడ సర్వశబ్దానికి అర్థం అవుతుంది గనుక, "**అన్యదపి యత్ మనోరథవర్తి, స ఏవ మమ తత్ సర్వమ్**" అని భాష్యకారులు భాష్యములో ప్రసాదించిరి. ఈ జ్ఞానంచేత ఇతడు చేసే కార్యమేది అంటే, (**వాసుదేవః సర్వమితి మాం ప్రపద్యతే**) "వాసుదేవుడే నాకు పరమప్రాప్యమును, ప్రాపకమును, ధారకమైన అన్నము, పోషకమైన త్రాగునీరు, భోగ్యమైన తాంబూలమును, భోగ్యులైన స్త్రీలును, వాటికి తగిన అపరిమితమైన సంపదయు, గుణాధికులైన పుత్రాదులును ప్రియ,హితములనాశించు తల్లిదండ్రులు, ఇతరములైన సమస్తమును వారే" అని నన్నే సమస్తముగ ఆశ్రయిస్తున్నాడు అంటున్నాడు. సర్వమూ కృష్ణుడే అయిన ఇతడికి మరికొన్ని ప్రాప్యములుకూడా ఈయనే అని కనబడుతున్నవి. ఇక్కడ భాష్యంలో **పరమప్రాప్యమ్** అని ప్రాప్యశబ్దానికి పరమ అనే విశేషణాన్ని చేర్చటానికీ, ప్రాపకశబ్దానికి అటువంటి విశేషణాన్ని చేర్చకపోవటంలోనూ భావం ఏమిటి? అంటే, దేవేరులు, నిత్యసూరులు ముక్తులు అనేవారున్నూ, పరమపదమూ, ఆ లోకంలోనూ; ఆచార్యులు, భాగవతులు ఈ లోకంలోనూ; ఇతడికి ఆయననుబట్టి ప్రాప్యులైయున్నారుగనుక, ఆయనని పరమప్రాప్యుడు అని విశేషించేరు అనిన్నీ, పుత్రిత్రాటిని చూచిన బ్రహ్మాస్త్రం వలె రక్షించాలనే కోరికగలవాడూ, నిత్యానపాయిని

అయిన పిరాట్టినికూడా ఉపాయంగా సహించనివిధంగా నిరపేక్షోపాయభూతుడైనందున ప్రాపకశబ్దానికి అటువంటి విశేషణాలను ప్రయోగించలేదు అని గమనించదగును. "ప్రపద్యతే" అనే శబ్దం ఆశ్రయించటాన్ని చూపేదిగా ఉన్నదిగా ఉంటే, "ఉపాస్తే" అని భాష్యకారులు ప్రయోగించటంలో భావమేమిటి అంటే ఉపాసకుడుగా ఉంటున్నప్పుడు ఇతడికున్న భక్తిరూపాపన్న జ్ఞానమూ నశించలేదు. అందులో ఉపాయత్వబుద్ధిమాత్రం తొలగించబడుతున్నదని తెలుపటానికి "ఉపాస్తే" అని భాష్యప్రయోగం చేసేరు. "నిజకర్మాది భక్త్యన్తం కుర్యాత్ ప్రీత్యైవకారితః। ఉపాయతాం పరిత్యజ్య న్యసేత్ దేవే తు తాం అభీః॥"(31) (తనకిచెందిన కర్మంనుండి భక్తివరకూ ఉన్నవాటిలో ఉపాయత్వబుద్ధిని వదలివేసి, సర్వేశ్వరుడి మీదనే ఆ ఉపాయత్వబుద్ధిని అనుసంధించి భయంలేనివాడై, ప్రీతిచేతనే నిలబెట్ట బడినవాడైవాటిని చేయవలెను అని గీతార్థసంగ్రహంలో శ్రీమద్యామునులుకూడా ఈ అధికారికి భక్తిపర్యన్తమైన సమస్తమూ ఉపాయత్వరహితమూ స్వయంప్రయోజనంగానూ ఉంటుంది అని చూపించేరుగదా! "ఉపాస్తే" అన్నపదంతో ఇక్కడ అంగప్రపత్తే భావించబడుతున్నది అని తీసుకుంటే, "వాసుదేవః సర్వమితి ప్రపద్యతే" (వాసుదేవుడే ప్రాప్యమూ, ప్రాపకమూ, ధారకము, పోషకమూ, భోగ్యము మొదలైనవి అన్నీ అని పొందుతున్నాడు) అన్న శ్లోకంలో చెప్పటం, దానికి భాష్యసూక్తులూ కుదరకపోవును. "వాసుదేవః సర్వమ్" అన్నదానిని "ఎల్లామ్ కణ్ణన్" అన్న ప్రపన్నజనకూటస్థులైన నమ్మాళ్వారులే వ్యాఖ్యానం చేయటంచేత ఇక్కడ సిద్ధోపాయనిష్ఠత్వమనే ముఖ్యప్రపత్తియే భావించబడిందనిస్పష్టం. ఇక "కశ్చిన్మాం వేత్తి తత్త్వతః"(7-3) అన్న ఉపక్రమానుసారంగా, ఇటువంటి అధికారి తనకికూడా చాలా దుర్లభుడు అని చూపి, చివరి శ్లోకఖండంచేత "స మహాత్మా" - ఆత్మశబ్దం మనసునీ, ఆత్మస్వరూపాన్నీ సూచిస్తాయి గనుక, అతడు పెద్దమనసుగలవాడు, అతడు మాహాత్మ్యాన్ని పొందిన స్వరూపంగలవాడు అనే రెండువిధాలైన అర్థం వస్తున్నది. ఆత్మ అణుస్వరూపమైనది గనుక, రెండవ అర్థంలో స్వరూపంచేత భూమత్వాన్ని చెప్పటం లేదు. విశిష్టతలతో భూమత్వాన్నే చెప్పుతున్నది. (మహామనాః) తనకొఱకు అని దేనినీ స్వీకరించకుండా, నాకొఱకేనని బ్రతుకుతున్నవాడు గనుక అతడు చాల పెద్దమనసు గలవాడన్నమాట. (మహామనా ఆత్మా) నన్నే సాటిలేని ప్రాప్యముగా గల జ్ఞానిని ఆత్మా అనవచ్చును అంటే, ఆ జ్ఞానం పక్వమై నన్నే సమస్తముగా గల ఇతడిని మహాత్ముడని తప్ప మరోవిధంగా చెప్పటానికి లేదు అనిభావం. "శివనొడు పిరమన్ వణ్ తిరుమడన్దైశేర్ తిరువాకమ్ ఎన్ ఆవి ఈరుమ్- ఈశ్వరాభిమానియైన రుద్రునితోబాటు అతడికిని ఉత్పాదకుడైన గొప్పతనముగల బ్రహ్మతోబాటు సమస్తకల్యాణగుణాత్మికయైన నిరతిశయ సమ్పద్రూపిణియైన లక్ష్మితోబాటు తేడా లేకుండా అపాశ్రయముగా ఆశ్రయించునట్లున్న శీలసంపద గల తిరుమేని స్మృతివిషయముగా నున్న నా ఆత్మను చీల్చివేయుచున్నది" (తి.వా.మొ. 9-9-6) అని చెప్పినట్లుగా నన్ను విశ్లేషించినచో అచ్ఛేద్యమైన తన ఆత్మ ఛేదింపబడినట్లుగా వణుకుతాడితడు. "వేమ్ ఎమతుయిర్ అழల్ మెழுకిల్ ఉక్కే-మా ఆత్మ నిప్పులోని మైనమువలె కరిగి కాలిపోవుచున్నది."(తి.వా.మొ. 10-3-7) అనినట్లుగా, అదాహ్యమైన తన ఆత్మ నిప్పులోపడిన మైనమువలె నీరుగా కరిగిపోయినట్లుగా తెలుసుకొంటాడితడు. "కణ్ణనుక్కేన్ఱు ఈరియాయిరుప్పాళ్ - తాను కృష్ణుడికొఱకేనని ఆర్ద్రహృదయి అయిపోవును"(తి.వా.మొ. 6-7-9) అని చెప్పినట్లుగా అక్లేద్యమైన తన ఆత్మ తడిపివేయబడునని ఇతడు భావించును. "వేట్కై నోయ్ మెల్లావి ఉళ్ళులర్త- అలసిపోయిన మృదువైన ఆత్మ, లోలోపల ఎండి వరుగు అయిపోయిన" (తి.వా.మొ. 2-1-10) అని చెప్పినట్లుగా అశోష్యమైన తన ఆత్మ విశ్లేషవ్యసనముచేత ఎండిపోవుట పొందునని ఇతడు అనుసంధించును. ఇటువంటి వానిని మహాత్ముడనికాక వేరు నామము దేనితో చెప్పవలెను అని అడిగినట్లే. (మహామనా) గొప్ప మనసుగలవాడు. ఇచట మనసును చెప్పుట ఇతరములైన ఇంద్రియములకు దేహమునకు ఉపలక్షణము. "మున్నదిౝ నెఞ్జే- ముందుగా పొందిన ఓ మనసా! (పెరి.తిరు.అం-1) అని సంశ్లేషంలో ఇతడి మనసు, ఇతడికంటెను ముందున్నది అని సంశ్లేషములో ఇతడి మనసు ఇతడికంటే ముందుగా ఉంటుంది. "ఎన్ నెఞ్జు ఎన్నై నిన్నిడైయేనల్లేన్ ఎన్ఱు నీఙ్గి .... నాణ్ మలర్ప్పాతమ్ అడైన్దతువే- నా మనసు నాతో నీకు పనికివచ్చేవాడిని కాలేను అంటూ నానుండి దూరముగా తొలగిపోయి... శోభాయుతమై వికసించిన పాదములను పొందినదిగదా!" (తి.వా.మొ. 8-2-10)

**యాథాత్మ్యజ్ఞానపూర్వకం మత్ప్రపదనమ్; అపి తు బహూనాం జన్మనాం -పుణ్యజన్మనాం అన్తే-అవసానే, వాసుదేవశేషతైకరసోఽహం తదాయత్త స్వరూపస్థితిప్రవృత్తిశ్చ, స చాసంఖ్యేయైః కల్యాణగుణైః పరతర**

సామానాధికరణ్యస్య బాధాధ్యాసతాదాత్మ్యాదివిషయత్వాయోగాచ్ఛరీరశరీరిభావాదినిర్వాహాదపి ప్రకరణవిశేషసిద్ధస్యార్థస్య గ్రాహ్యతరత్వాత్ **పరమప్రాప్య**మిత్యాదికముక్తమ్. లౌకికం ధారకాదికమభిప్రేత్యాహ- **అన్యదపీ**త్యాది. *త్వమేవ మాతా చ పితా త్వమేవ, *మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతిర్నారాయణః (సు.ఉ.6) ఇత్యాదికమపీహాభిప్రేతమ్.

అని విశ్లేషంలో అచేతనమైన ఇతడి మనసు చేతనసమాధినిపొంది "ఆయనని విశ్లేషించిన నీకు పనికివచ్చే కరణం కాలేను" అని ఇతడిని వదలి ఆ పరమాత్ముడినే చేరుతుంది. మిగతా ఇంద్రియాలుకూడా "**ముడియానే**" అనే 3-8తిరువాయ్‌మొழிలోవలెనే చేతనసమాధివలన ఒక ఇంద్రియం మరొక ఇంద్రియంతాలూకు అనుభవాన్ని పొందాలని కోరుకొంటుంది. "**ఉడలమ్ నిన్‌బాల్ అన్బాయే నీరాయ్ అలైన్దు కరైయ**- శరీరం నీయందు ప్రీత్యతిశయంవలన నీరైపోయి తత్తరపడుతూ కరిగిపోయి" (తి.వా.మొ.5-8-1) అని అన్నట్లుగా పరమపురుషుడిపైనున్న ప్రీతి- ఎంత అనుభవించినా తృప్తితీరని ప్రీతిచేత ఆత్మ నలిగిపోయి కరిగిపోకుండేటట్లు కట్టిన కట్టుబాటైన శరీరమే ప్రీతియే, రూపు దాల్చి వచ్చినదా అన్నట్లుగా మున్ముందు కరిగిపోయి, ఆత్మధర్మాన్ని తెచ్చిపెట్టుకొన్నది. గొప్ప ఆత్మ గలవాడు- ఈతడి మనసు జ్ఞానదశలో సాటిలేని ఔన్నత్యాన్ని పొందిన ప్రాప్యనిష్కర్షమూ, ప్రాపకనిష్కర్షమూ పొందినదా అన్నట్లుగా ప్రేమదశలో అంతులేని కలతపొందుతుంది. ఉపాసకుడిలో కలత స్వరూపయాథాత్మ్యజ్ఞానం లేనందువలన కలిగినదిగనుక తక్కువది. ఇతడి కలత, జ్ఞానం ముదిరి, ఆనందం (ప్రేమ)గా మారిన భక్తిచేత కలిగినదిగనుక, ఎటువంటిలోటూ లేనిది (చాల శ్రేష్ఠమైనది). ఉపాసకుడి భక్తి "**నిదిధ్యాసితవ్యః**"(బృ.4-4-5)అన్న విధిచేత ప్రోత్సహించబడి చేతనసాధ్యమై, క్రమపరిణామియై, కట్టుబాట్లకు లోనిదియై, పరిమితమైనదిగా ఉంటుంది. ఇతడి భక్తి దానికి భిన్నంగా గట్టు త్రెంచుకొని "**అత్యన్తభక్తియుక్తస్య న శాస్త్రం నైవ చ క్రమః**" (భక్తిమిక్కుటమై, అతడికి శాస్త్రపరిధినిగాని ఇతరములైన కట్టడులనుగాని దాటిపొంగినదై యుండును) అయినా, ఎంతగా కలత చెందినా, "**తేఱియుమ్ తేఱాతుమ్ మాయోన్ తిఱత్తన్నే ఇత్తిరువే**- మనసు తేరియున్నా కలతచెందినా ఈ సంపద ఆశ్చర్యకరమైనవానియందు మగ్నమైనదిగదా!" (తి.వా.మొ.4-4-7) అన్నట్లు శేషత్వరూపమైన స్వరూపం నశించదు. ప్రేమదశలో ఇతడు స్త్రీత్వాన్ని పొంది స్త్రీవలె మాటాడుతాడు. అప్పుడు విషయవైలక్షణ్యంచేతనూ, ప్రాప్యత్వరచేతనూ కలతచెంది పక్షులు మొదలైన వాటిని పరమాత్ముడితో తన దశని చెప్పటానికి దూతప్రేషణం చేస్తాడు. ఆయనని పొందటానికి నోములు, వ్రతాలు చేస్తాడు. మడలెత్తటానికి నిశ్చయించుతాడు. **వాయుంతిరై** అనే 2-1తిరువాయ్‌మొழிలోవలె నారపక్షిని, పిచ్చుకలను, సముద్రాన్ని, వాయువును, మేఘాన్నీ, చంద్రుడు, ఉప్పుటేరును, దీపాన్నీ, తనవలెనే స్వేశ్వరుడినివిశ్లేషించి బాధపడుతున్నవిగా భావించి వాటినికూడా తనతో కలుపుకొని ఏడ్చి దుఃఖపడతాడు. ఆ పరమాత్మని పొందితీరాలి అనే ఆశ హద్దులుదాటినదైనప్పుడు "ఓ కామదేవా! ప్రయత్నించి నిన్నుగురించి నోములను పట్టుతున్నాను" అని (నా.తి.2)లోనూ, "దేవతలారా నేనేంచేసేది?" అని తిరువాయ్‌మొழி (5-4-8)లోనూ చెప్పినట్లుగా దేవతాంతర-సమాశ్రయణమూ చేస్తాడు. వీటన్నింటితోబాటు, తనకోసం కలతచెందిన దశని దాటిపోయి, తానుగానున్న స్వరూపంలోనే తిరుప్పల్లాండులోవలే అస్థానే భయశంకతో కలతచెందినవాడై రక్ష్యరక్షకభావం తారుమారై భయనివర్తకాలకి భయపడి, ప్రతికూలులైన ఐశ్వర్యకైవల్యార్థులనుకూడా అనుకూలులుగా చేసికొని, ఎప్పుడో స్వామికి వచ్చిన ఆపదలు ఇప్పుడు వచ్చినట్లుగా భావించుకొని శూక్ద్దిరున్దు ఏత్తువర్ పల్లాణ్డే-తనను నిత్యసూరులు చుట్టుముట్టి తనను రక్షించుకొనే ప్రయత్నంగా స్తుతిస్తూ వెయ్యేళ్ళు నువ్వు సుఖంగా ఉండాలని మంగళాశాసనాలు చేస్తాడు. అక్కడ లభించే ఫలంకూడా ఈ మంగళాశాసనములు చెయ్యటమే అని భావించి, నిద్రలేని నిత్యసూరులను చూచి జాగ్రత్తగా ఉండండి జాగ్రత్తగా ఉండండి అని హెచ్చరిస్తూ అదే జీవనయాత్రగా ఉంటాడు. జ్ఞానియైన ఉపాసకుడు "**యుక్తాత్మ**" అని చెప్పినట్లు నన్ను పొందకపోతే ధరించియుండలేనివాడౌతాడు. "**మహాత్మభి ర్మాం**

**ఇతి జ్ఞానవాన్ భూత్వా, వాసుదేవ ఏవ మమ పరమప్రాప్యం ప్రాపకం చ, అన్యదపి యన్మనోరథవర్తి,**

ప్రపత్తేరత్రోపాసనాఙ్గత్వాదాహ- **మాముపాస్త** ఇతి। జ్ఞానినోऽపి స్వరూపమహత్త్వం ప్రమాణవిరుద్ధమ్; పఙ్క్తిపావనత్వాది మాహాత్మ్యం సదపి ప్రకృతేऽనపేక్షితమ్; తస్మాజ్జ్ఞానవిశేషాధీనమాహాత్మ్యమిహ వివక్షితమిత్యాహ-**మహాత్మనా** ఇతి। ఫలాన్తరపరస్యాపి భగవదుపాసకస్య దుర్లభత్వాత్తద్వ్యవచ్ఛేదాయ **సు**శబ్ద ఇతి దర్శయితుం **దుర్లభతర** ఇత్యుక్తమ్। *వాసుదేవస్సర్వమితి సామానాధికరణ్యస్య పరాభిమతమర్థం ప్రతిక్షిపన్ స్వోక్తం ద్రఢయతి- **వాసుదేవ** ఇతి। అత్ర

**అవలోకృతాం నయ క్షణేపి తే యద్విరహోాతిదుస్సహః**"(ఎవరిని క్షణకాలం విశ్లేషించటంకూడా నీకు అతిదుస్సహం కదా, అటువంటి మహాత్ములచేత నన్ను కటాక్షింపచేయవలెను)(స్తో.ర.56) అని జ్ఞానులలో శ్రేష్ఠుడైన ఇతడే - ఇతడిని పొందకపోతే నేను క్షణకాలంకూడా భరించియుండలేను-అని చెప్పే మహాత్ముడైయుంటాడు అని భావం. "**స చ మమ ప్రియః** అన్నప్పుడు చకారం అప్రాధాన్యంలోనిదై, అతడి ప్రీతికంటే, నా ప్రీతి తక్కువగా ఉన్నదని ఒక అర్థం కనబడుతుందిగదా! ఆ అర్థం జ్ఞానులలో శ్రేష్ఠుడైన ఇతడినే భావిస్తున్నది. గద్యవ్యాఖ్యానంలో ఈ ప్రకరణంలో "అతడికి నేను అత్యంతము ప్రియుడను' అనిన్నీ, "అతడుకూడా నాకు ఇష్టమైనవాడు" అనిన్నీ అతడివిషయంలో తనకి ఉన్న ప్రియత్వమును తక్కువైందని ఎందుకు చెప్పవలసివచ్చింది? అతడి విషయంలో తన ప్రీతి తక్కువైనదా? అంటే, అలాకాదు, అతడు తనవిషయంలో ఇష్టమైనవాడు. నేను నాకు చెందినంతవరకూ ఇష్టమైనవాడే. అణువుకున్నదే విభువుకికూడా ఉన్నది. గోష్పాదం కలతచెందినట్లుగా సముద్రం కలత చెందుతుందా? తను వాత్సల్యంచేత "అతడి ఇష్టంవద్ద నా ఇష్టం ఎంతగనుక?' అనే భావనతో చెప్తున్నాడు అని ఉపాసకుడైన జ్ఞానికికూడా తగినట్లున్న అర్థాన్ని ప్రసాదించి, "అలా కానప్పుడు, సర్వశక్తిచేతనూ పరిహరించసాధ్యంకాని భయాన్ని కలిగించేదైన ప్రీతిగనుక, అదే అత్యర్థమని చెప్పవలెను. "**భయానాం అపహారిణాపి** భయనివృత్తిహేతువులే భయవృద్ధిహేతువులైనాయి" అని వాసుదేవుడే సమస్తము అనే మహాత్ముడైన ఈ జ్ఞానికే తగిన అర్థాన్ని పెరియవాచ్చాన్పిళ్ళైగారు సాదించడం గమనీయం. (**సుదుర్లభః**) ఇటువంటి మహాత్ముడు సర్వశక్తుడనైన నాకుకూడా లభించటం కష్టమైనది. జ్ఞానియైన ఉపాసకుడు "**ఆస్థితః సహి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్**" అని చెప్పినట్లు నన్ను పొందటంకొఱకు పాటుపడుతాడు. నేనే పరమజ్ఞానియైన ఇతడిని పొందటానికి అనాదికాలంగా పాట్లు పడుతున్నాను. "**ప్రజాపతిం త్వా వేద**"(యజు.కాణ్.1-ప్ర-6) (పరమపురుషుడిని పొందుచున్నాడు.) "**యశ్చ రామం న పశ్యేత్**"(ఎవడు రాముని చూడలేదో)(రా.అ.17-14) అని పరమపురుషుడిని తనప్రయత్నంచేత పొందే వర్గానికి చెందిన వాడు అతడు. "**ప్రజాపతిస్త్వం వేద- యం ప్రజాపతిర్వేద స పుణ్యో భవతి**"(పరమపురుషుడు అతడిని పొందును, అతడే శ్రేష్ఠుడు) (యజు.కాణ్.1.ప్ర.6), "**యమేవైష వృణుతే తేన లభ్యః। తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్**" (ఎవనిని ఈ పరమపురుషుడు వరించుచున్నాడో, అతడిచేతనే ఈ పరమాత్మ పొందబడును. అతడికి ఈ పరమాత్మ తన దివ్యమంగళవిగ్రహమును దర్శింపచేయును)(కఠ.1-2-23), "**యం చ రామో న పశ్యతి**"- ఎవనిని రాముడుకూడ చూడలేదో) అని పరమపురుషుడు నిర్హేతుకకృపచేతనే వరించి పొందే పుణ్యాత్ముడు ఇతడు. ఇప్పటివరకు నాకూ, ఎవడూకూడ ఇటువంటి అధికారి లభించలేదు అని భావం. (**సుదుర్లభః**) లభించటానికి చాలా అరుదైనవాడు. "**మనుష్యాణాం సహస్రేషు**" అన్న ఐశ్వర్యార్థి సులభుడు (సులువుగా లభించేవాడు). "**కశ్చిత్ యతతి**"అన్న కైవల్యార్థి సులభుడు (లభించటానికి సులువైనవాడు). "**కశ్చిత్ మాం వేత్తి**" అన్న జ్ఞానియైనవాడు దుర్లభుడు (లభించటం కష్టమైనవాడు), "**కశ్చిత్ మాం తత్త్వతో వేత్తి**" అన్న జ్ఞానులలో శ్రేష్ఠుడైన ఈ అధికారి సుదుర్లభుడు (లభించటానికి చాలా అరుదైనవాడు) అని భావం. "చాలా అరుదైనవాడు" అనటంచేత తనకి చెందినసొత్తును పొందే స్వామివలె చేతనులను ఇటువంటి అధికారులను చేసి, పొందటానికే సర్వేశ్వరుడు అనాదికాలంగా ప్రయత్నిస్తూవచ్చేడు అని తెలుస్తున్నది. '**వాసుదేవః సర్వమ్**" అనటంచేత "ప్రాపకుడూ, ప్రాప్తికి సంతోషించేవాడూ ఆయనే" అన్న శ్రీవచనభూషణసూత్రంలోని అర్థమూ, "సుదుర్లభః" అనటంచేత "ప్రాప్త కూడా ఆయనే" అన్న శ్రీవచనభూషణశ్రీసూక్తికి ఉన్న అర్థమూ చెప్పబడిందన్న మాట. "**అత్యర్థప్రియం జ్ఞానినం లబ్ధ్వా**" అని శ్రీభాష్యంచివరలో భాష్యకారులుకూడా "ప్రాప్తకూడా ఆయనే"

**స ఏవ మమ తత్సర్వమితి మాం ప్రపద్యతే- మాముపాసతే, స మహాత్మా-మహామనాః; సుదుర్లభః- దుర్లభతరో లోకే। వాసుదేవస్సర్వమిత్యస్య అయమేవార్థః, *ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం, *ఆస్థితస్స**

హ్యుపక్రమః ప్రాప్యభేదనిబన్ధనాధికారిభేదపరః। ప్రకరణవిరుద్ధః, ప్రకరణానుపయుక్తో వాఽర్థః ప్రకరణవిశేషసిద్ధోపయుక్తతమార్థే జాగరూకేఽనాదరణీయ ఇతి భావః। జ్ఞానవానిత్యత్రాపి నిర్విశేషాదిజ్ఞానజీవమాత్రజ్ఞానాదివ్యుదాసాయాహ-**జ్ఞానవాంశ్చాయ**మితి। ఉక్తలక్షణః వాసుదేవశేషత్వైకరసస్వాత్మవేదీత్యర్థః। ఉక్తలక్షణత్వే హేతుమాహ-అస్యైవ **పూర్వోక్త జ్ఞానిత్వా**దితి। జ్ఞానీ చ భరతర్షభ(16) ఇతి పూర్వోక్తే జ్ఞానిని కథముక్తలక్షణత్వమిత్యత్రాహ-**భూమిరాప ఇత్యారభ్యే**తి।

అనే ఈ పరమరహస్యార్థాన్ని తెలియజేసి జ్ఞానిని గురించిన ఈ మూడు శ్లోకాలనీ ఉదాహరించి శ్రీభాష్యకారులు శ్రీభాష్యాన్ని పూర్తి చేసేరు. (**జ్ఞానవాన్ ... సుదుర్లభః**) ఇటువంటి అధ్యవసాయరూపమైన జ్ఞానంగలవాడు అచేతనక్రియాకలాపాలను పట్టుకొని నన్ను పొందవలెనని పాటుపడవద్దు. నన్నే తలుచుకొంటూండే ఇతడిని నేను అలభ్యలాభమైనదానిని పొందినట్లుగా మీదపడి పొందుతాను. "**మఱ్ఱొన్ఱిల్లై, శురుజ్గచ్చొన్నోమ్ మానిలత్తు ఎవ్వుయిర్క్కుమ్, శిఱ్ఱవేణ్డా శిన్దిప్పే అమైయుమ్**-సంగ్రహంగా చెప్తున్నాం. ఈ భూమిమీద ఏ ప్రాణికీ వేరొకటి లేదు. కలత చెందవద్దు ఆ పరమాత్మని తలుచుకొంటూండటమే చాలునే అయ్యో!" (తి.వా.మొ.5-1-7) అన్నారు నమ్మాళ్వారులు కూడా. (**మహాత్మా సుదుర్లభః**) ఇతడికి సాటియైనవారు ఉభయవిభూతులలోనూ లభించరు గనుక ఇతడు నాకు చాలా అరుదైనవాడుగదా! ఈ లోకంలోనున్న ఉపాసకపర్యన్తమైనవారు ఇతడికి సాటియైనవారు కారు అన్నది చాలా స్పష్టం. స్వచ్ఛమైన పరమపదం(ఆకాశం)నుండి స్పష్టమైన జ్ఞానం గల నిత్యముక్తులు, అజ్ఞానాంధకారాన్నే కలిగించే ఈ భూమిమీద కూడా స్వచ్ఛమైన జ్ఞానంగల ఇతడికి సాటియైనవారు లేరు. చల్లటివానినే ఆశ్రయించినవారు నిత్యసూరులకంటెను గొప్పవారు అని తిరువిరుత్తం79లో చెప్పినట్లుగా స్వతస్సర్వజ్ఞుడుగనుక స్పష్టత కలిగిన నేనున్నూ, కలతని కలిగించే సంసారంలో ఉంటూ ఈమాత్రం స్పష్టతకలిగిన ఇతడికి సాటికాను. కనుక, ఇతడు లభించటానికే అరుదైనవాడే. గద్యవ్యాఖ్యానంలో ఈవిషయాన్ని వ్యాఖ్యానిచేటప్పుడు పెరియవాచ్చాన్పిళ్ళైగారు "పొందటానికి చాలా పెద్దవాడుగదా! ఆయనకి సాటియైనవారు లేరు. అతడికి మనమూ సాటికాము. జరిగేదేమిటి? ఇది ప్రశంసా; అంటే, కాదు సత్యం. దీనికి కారణం ఏమిటంటే, మనకి సంసారదురితమైన కలత తగలకపోవటంచేత సంబంధాన్ని తెలిసికొనవచ్చు. అలాకాకుండా, సంసారంలో బద్ధుడై కలతచెందినవాడు సంబంధాన్ని తెలిసికొని ఉన్నాడుగనుక అతడికి మనం కూడా సాటికాము. (**దుర్లభః**) అతడిని సంసారంలో పొందలేము, (**సుదుర్లభః**) పరమపదంలోకూడా లభించడు. ఈవిధంగా కలతలోకూడా స్పష్టత గలవాడిని ఉభయవిభూతులలోనూ దొరకడు గదా" అన్నమాట. మనముకూడా ఆశించటమే తప్పు, అతడిని మనమూ పొందలేమేమో! అంటున్నాడు. అంటే "**తెళివిశుమ్బు**" (తి.వా.మొ.9-7-5) అన్నట్లుగా స్పష్టతని కలిగించటమే స్వభావంగా గలది ఆ దేశం. ఇది "**ఇరుళ్ తరు మాఞాలమ్**-అజ్ఞానాంధకారాన్ని కలిగించటమే స్వభావంగా గల దేశం."(తి.వా.మొ.10-6-1)అని అన్నట్లు ఆ నిత్యసూరులు ఇక్కడకి వచ్చినా కలతచెంది యుండటమే స్వభావమౌతుంది." అని సాదించియున్నది గమనీయం. "**ఇతి శ్లోకత్రయోదితజ్ఞానినం మాం కురుష్వ**"(శ.గ.13) - (**తేషాం జ్ఞానీ** అని ఆరంభమయే ఈ మూడు శ్లోకాలలోనూ చెప్పబడిన జ్ఞానిగా నన్ను చేయవలెను)అని భాష్యకారులు గద్యంలో ప్రార్థించటంతో -- ఈ శ్లోకంలో చెప్పబడిన వాసుదేవుడే సమస్తమూ అని తెలిసికొని ఆశ్రయించే మహాత్ముడైన జ్ఞానియే మూడు శ్లోకాల్లోనూ ముఖ్యార్థమైనవాడు అని తెలుస్తున్నది. అయినా, మొదటి రెండు శ్లోకాల్లోనూ చెప్పబడిన గొప్పతనం ఉపాసకుడైన జ్ఞానికికూడా తగియే ఉంటుందనిన్నీ, ఈ శ్లోకంలో చెప్పబడిన మహత్తు ఉపాసకుడికి కాకుండా మహాత్ముడైన జ్ఞానికే తగియున్నదని గమనించదగును. ఈ విధంగా గీతలో తరువాతి ప్రకరణాల్లో ఉపాసకుడి మహత్త్వాన్ని చెప్పే స్థానాలన్నింట్లోనూ మహాత్ముడైన జ్ఞానికి అవి బాగా సరిపోతాయి అని తెలియదగును. ఎన్నో అవతారాలెత్తటం, ఇటువంటి మహాత్ముడైన జ్ఞాని ఒక్కడుకూడా లభించలేదే అనేలోటు తీర్చటానికే కొంతమందికి అజ్ఞానగంధరహితమైన భక్తిరూపాపన్నజ్ఞానాన్ని

**హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమితి ప్రక్రమాత్। జ్ఞానవాంశ్చాయం ఉక్తలక్షణ ఏవ, అస్యైవ పూర్వోక్తజ్ఞానిత్వాత్, *భూమిరాపః ఇత్యారభ్య *అహఙ్కార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా। అపరేయ మితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతాం(5) ఇతి హి చేతనాచేతనప్రకృతిద్వయస్య పరమపురుషశేషతైకరసతోక్తా; *అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా॥ మత్తః పరతరం**

---

యద్వా పూర్వోక్తజ్ఞానిత్వాదిత్యేకభక్తిత్వాదికం వివక్షితమ్? *భూమిరాప ఇత్యాదినా హేత్వన్తరోక్తిః। **కార్యకారణో-**

---

ప్రసాదించి నమ్మాళ్వారులవంటి ఆళ్వారులుగా సర్వేశ్వరుడు చేసేడు అని సంప్రదాయరహస్యార్థంకూడా ఇక్కడ తెలియదగును.

**వాసుదేవః సర్వమ్** అనటంతో వాసుదేవుడితోబాటు చేతనాచేతనాలను ఏకవిభక్తిలో చెప్పటం, అందులో చేతనసామానాధికరణ్యం (వాసుదేవుడినీ, అచిత్తులనీ ఏక విభక్తికంగా చెప్పటం) "దొంగ స్తంభమే" అని దొంగ అనేపదాన్ని తప్పించి స్తంభం అనే పదమే ఉన్నదని చెప్పినట్లుగా బాధార్థం(అయథార్థాన్ని తొలగించటానికి)అనిగాని, "రజతం ముత్యపు చిప్పే" అన్నప్పుడు ముత్యపుచిప్పే రజతం(వెండిది) అనేజ్ఞానం వలెనే, బ్రహ్మమే సర్వసత్తులూ అనేజ్ఞానం అధ్యాసం చెయ్యబడింది (తెచ్చిపెట్టటం జరిగింది) అని చూపటానికి కదా శంకరులు చెప్తున్నారు. ఈ కుండ మట్టి, ఈ కుండలం బంగారం ఇత్యాదిస్థలాల్లో చెప్పినట్లుగా బ్రహ్మమే చేతనాచేతనరూపమైన సమస్త వస్తువులుగానూ పరిణమించటం చూపేదిగా యాదవప్రకాశులు చెప్తున్నారు. విశిష్టాద్వైతులలో కొందరు ఇక్కడ శరీరశరీరిభావంతో ఐక్యం చెప్పబడిందని అనటంకూడా ఉన్నది. "**వాసుదేవః మమ సర్వమ్**" వాసుదేవుడే నాకు అన్నీ- అని 'మమ'అనే పదాన్ని చేర్చికొనివెనుక చెప్పినట్లుగా అర్థం చెప్పటంకంటే ఆవిధంగా అధ్యాహారం (తెచ్చిపెట్టటం)చెయ్యకుండా అర్థాన్ని చెప్పటమే తగి ఉంటుంది అని వీరు చెప్పవచ్చును. వీరు "**జ్ఞానవాన్**" అనే వేరు పదాన్ని వెయ్యటంచేత వెనుక చెప్పిన భక్తుడైన జ్ఞానికంటె వేరైన అధికారియే ఇతడు అని వాదించటానికి అవకాశం ఉంది. ఈ అర్థాలు ఈ ప్రకరణానికి కుదరవుగనుక వెనుకటి శ్లోకాల్లో చెప్పబడిన జ్ఞానియే ఇక్కడకూడా చెప్పబడుతున్నాడని అర్థం చెప్పుకోవాలి. ఎలాగంటే, ఈ ప్రకరణారంభంలో తనను గురించిన పరిపూర్ణమైన జ్ఞానం గురించి ప్రస్తావించి, దానిని వివరించి ఆ జ్ఞానం లేకపోవటానికి ప్రకృతిసంబంధమే కారణమని చెప్పి దానిని తొలగించే ఉపాయం తనని శరణుపొంది తనమీద భక్తిని కలిగియుండటమే అని చెప్పి, పుణ్యంతాలుకు హెచ్చుతక్కువలవలన వారువారు కోరుకొనే ఫలాల ఎక్కువతక్కువలతో నాలుగువిధాలైన భక్తులని చెప్పి, "**ప్రియో హి జ్ఞానినోత్యర్థమహమ్**"(17) (జ్ఞానికి నేనే చాలా ప్రియమైనవాడను) , "**ఆస్థితః స హి యుక్తాత్మా మామేవా- నుత్తమామ్ గతిమ్**" (18) (నన్ను పొందకుండా నిలువలేని వాడు నన్నే సాటిలేని ప్రాప్యంగా కలిగియుంటాడు) అని పుణ్యాధిక్యతచేత పరమపురుషుడినే ప్రాప్యంగా గలవాడు అనే నాలుగవ అధికారిని జ్ఞాని అని చెప్పబడింది. తరువాతి శ్లోకమైన దీనిలో పరమపురుషుడినే ప్రాప్యంగా గల ఆ జ్ఞానియే జ్ఞానవంతుడు అనబడుతున్నాడని గ్రహించాలే తప్ప ప్రకరణంలో లేని స్వరూపైక్యజ్ఞానం మొదలైనవాటిని కలవాడిని చెప్తున్నదని అనటం ప్రకరణానికి ప్రయోజనశూన్యమేకాక, వ్యతిరేకంకూడా. "**జ్ఞానవాన్**" అని వేరే పదం ప్రయోగించబడినదే అంటే, 'వాసుదేవుడే నాకు సాటిలేని పరమప్రాప్యము' అనే జ్ఞానికి కాలక్రమంలో వాసుదేవుడే నాకు ప్రాపకము, ధారకము, పోషకము, భోగ్యము మొదలైన సమస్తమున్నూ' అనే జ్ఞానంకూడా కలగటాన్ని చెప్పటానికే "**జ్ఞానవాన్**" అనే వేరు పదాన్ని ప్రయోగించటం జరిగింది అని మొదట్లోనే తెలియబడింది. ఈ జ్ఞానం ఇతడికి కలగవలెను అని చెప్పటానికే "**జ్ఞానవాన్**" అనే మరొక పదం వెయ్యబడిందని ఇతఃపూర్వమే తెలుపబడింది, ఈ జ్ఞానం ఇతడికి కలగాలి అనే "**భూమిరాపః**" అన్న 4వ శ్లోకంలో అచేతనపదార్థాలు పరమపురుషుడికి పరతంత్రమైనవి అని ఉపదేశించబడి, "**అపరేయం...జీవభూతామ్**" అని 5వ శ్లోకంలో చేతనపదార్థాలూ, అచేతనపదార్థాలవలె పరమపురుషుడికి శేషభూతములవటం స్వరూపంగానున్న పరతంత్రములేనని చూపబడింది. "**అహం కృత్స్నస్య**" అన్న 6వశ్లోకంనుండి

**నాన్యత్కిఞ్చిదస్తి ధనఞ్జయ। (7) ఇత్యారభ్య *యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే। మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి॥ (12) ఇతి ప్రకృతిద్వయస్య కార్యకారణోభయావస్థస్య పరమపురుషాయత్తస్వరూపస్థితిప్రవృత్తిత్వం పరమపురుషస్యచ సర్వైః ప్రకారైస్సర్వస్మాత్పరతరత్వముక్తమ్; అతస్స ఏవాత్ర జ్ఞానీత్యుచ్యతే॥ 19 ॥**

---

**భయావస్థస్యేతి**- కార్యత్వకారణత్వరూపోభయావ్యవస్థావిశిష్టస్యేత్యర్థః। స్వరూపస్థిత్యాదితాదధీన్యం మయి సర్వం(7) రసోఽహమిత్యాదిషు వ్యక్తమ్। ఉపలక్షణత్వం నిగమయతి-**అత** ఇతి। **స ఏవే**తి-వాసుదేవశేషతైకరసోఽహమిత్యాదినోక్తలక్షణ ఏవేత్యర్థః। ఉక్తలక్షణ ఏవ జ్ఞానవానిత్యభిధీయత ఇతి దర్శయితుం **జ్ఞానీత్యుచ్యత** ఇత్యుపసంహృతమ్॥ 19॥

20.తా.చం.॥ *కామైస్తైస్తైరిత్యాదేః, *సర్గే యాన్తి పరన్తపేత్యన్తస్య ప్రకృతసఙ్గతిమాహ-**తస్యే**తి। దేవతాన్తరఫలాన్తరసఙ్గాదికం ప్రతిబన్ధకమితి భావః। (హృతజ్ఞానా ఇత్యత్ర) బహువచనాసఙ్కోచం సర్వభూతాని సంమోహమితి వక్ష్యమాణం చానుసన్ధాయోక్తం- **సర్వ ఏవ హీ**తి। **స్వయే**తి। ప్రాచీనస్వకీయానుభవజనితయా ప్రత్యాత్మనియతతయా తదేకనిష్ఠఫలప్రసాధికయేత్యర్థః। వాసనాయా నియతవిషయేచ్ఛాజనకత్వాయోక్తం- **గుణమయభావవిషయయే**తి। ఏతేన స్వభావపర్యాయః ప్రకృతిశబ్దోఽత్రకామైస్తైస్తైరిత్యాదిసమభివ్యాహారాత్తత్తదిచ్ఛాహేతుభూత సహజవాసనావిషయ ఇత్యపి

---

ఆరంభించి **"న త్వహం తేషు తే మయి"** అని చెప్పిన 12వశ్లోకంవరకూ 1. కార్యదశ, కారణదశ అనే ఈ రెండు దశలూగల చేతనాచేతనపదార్థలు రెండూ పరమపురుషాధీనమైన స్వరూపస్థితిప్రవృత్తులు గలవి అనిన్నీ 2. పరమపురుషుడు తన జ్ఞానం, శక్తి మొదలైన కల్యాణగుణములచేతనూ, ఇతర సమస్తజీవుల కంటెనూ శ్రేష్ఠుడనిన్నీ, మిగతా చేతనాచేతనపదార్థాలలోనున్న ప్రాప్యత్వప్రాపకత్వాదులకుపయోగించే శ్రేష్ఠతలు ఇతడు ప్రసాదించిన భిక్షగనుక, 'నిరుపాధికప్రాప్యప్రాపకత్వాదులుగల ఇతడే ఇతడిసంకల్పమువలన ప్రాప్యప్రాపకాదులైన వాటికంటే అతిశ్రేష్ఠుడు' అని చూపబడింది. ఈ విధంగా ఈ ప్రకరణారంభంనుండా చెప్పబడుతూన్న జ్ఞానంగల జ్ఞానవంతుడే వెనుకటి శ్లోకాల్లో చెప్పబడిన జ్ఞానిశబ్దానికి ముఖ్యార్థం గనుక, "జ్ఞానీ, జ్ఞానవాన్" అనే పదభేదంతో ఈ ప్రకరణంలో అధికారులను వేరు చెయ్యటం కుదరదు. ఇట్లు ఈ శ్లోకంలో **"అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి"**(సందేహంలేకుండా, పరిపూర్ణంగా నన్ను తెలిసికొనేటట్లు) అని మొదటి శ్లోకంలోనూ, **"యత్ జ్ఞాత్వా, దేహభూయోన్యత్ జ్ఞాతవ్యమవశిష్యతే"** (ఏ జ్ఞానాన్ని పొందితే, ఈ ప్రపంచంలో తెలిసికొనదగినది మరేమీ లేదో) అని రెండవ శ్లోకంలోనూ **"కశ్చిత్ మాం వేత్తి తత్త్వతః"** (కొన్ని వేలమందిలో ఒకడే నన్ను యథావస్థితంగా తెలిసికొంటున్నాడు) అని మూడవ శ్లోకంలోనూ చెప్పబడిన పూర్ణజ్ఞానంగల అధికారి యైనవాడు అని తెలుపబడింది. 19

20. ప్రతిపదార్థం:(లోకములో కోటానుకోట్లమనుష్యులు) ***స్వయా ప్రకృత్యా*** = తమ(త్రిగుణమయ విషయముల) అనాదివాసనచేత, ***నియతాః*** = ఎల్లప్పుడును కలిసియుండువారై, ***తైః తైః*** = (తమ వాసనానుగుణమైన) ఆయా, ***కామైః*** = (త్రిగుణమయమైన)కోరబడు విషయములచేత, ***హృతజ్ఞానాః*** = అపహరించబడిన (నా స్వరూప విషయమైన) జ్ఞానముగలవారై(ఆయా కోరబడే విషయములను పొందుటకు) ***అన్యదేవతాః*** = నాకంటే వేరైన దైవములను ***తం తం నియమం ఆస్థాయ*** = ఆయా దేవతలనే తృప్తిపరచుటకు ఉపకరించునియమములను పాటించుచు ***ప్రపద్యన్తే*** = వారినే ఆశ్రయించి ఆరాధించుచున్నారు.

వ్యా.- నన్నే ప్రాప్యంగాస్వీకరించి, మోక్షంలోనే ఆనందాన్ని పొందగోరే ఉపాసకుడును; నన్నే ఫలప్రదోపాయంగా స్వీకరించిన ఐశ్వర్య, కైవల్యాలని ప్రాప్యాలుగా గలవారు కూడా; శాస్త్రాధికారులు గనుక వారివారికి చెందిన సాధనాలను విధించి, నాచేత క్రమక్రమంగా ముందుకు తీసికొనిరాబడి, మహాత్ముడైన జ్ఞానిగా చేయబడదగినవారు, కోటానుకోట్లమంది జనాలు ఈవిధంగా శాస్త్రాధికారులు కాకుండా, రాజసతామస శాస్త్రాలను ఆశ్రయించి రాజసతామసదేవతలను ఉపాసించి, నాచేతకూడా ముందుకు నడిపించబడసాధ్యంకాని విధంగా సంసారంలోనే తిరుగుతూండటం చూసినప్పుడు జ్ఞానియైనవాడు అతిదుర్లభమైన వాడు అనేవిషయం

**భా॥ తస్య జ్ఞానినో దుర్లభత్వమేవోపపాదయతి-**

**కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః ।**

నిర్వ్యూఢమ్। నియతత్వం నామాదృష్టవ్యభిచారస్సంబన్ధ ఇత్యభిప్రాయేణోక్తం **నిత్యాన్వితా** ఇతి। వీప్సాభిప్రేతమాహ -**స్వవాసనానురూపై**రితి। లభతే చ తతః కామాన్ (22) ఇత్యనన్తరాభిధీయమానైకార్థ్యాత్కామశబ్దోఽత్ర కర్మణి వ్యుత్పన్నః। *హృతజ్ఞానా ఇత్యత్ర జ్ఞానశబ్దేన పూర్వప్రసక్తమేవ జ్ఞానం వివక్షితమితి ప్రదర్శయితుం -**హృతమత్స్వరూపవిషయజ్ఞానా** ఇత్యుక్తమ్। తదేవ చాన్యదేవతాభజనకారణమ్। ఫలకారణయో స్స్వరూపేణ నిర్దిష్టయోరపి సాధ్యసాధనభావోర్థసిద్ధ ఇతి దర్శయితుం **తత్తత్కామసిద్ధ్యర్థ**మిత్యుక్తమ్। **తైస్తైః**- తత్తద్దేవతాభిర్దాతుం శక్యైరిత్యర్థః। ఇన్ద్రాదిదేవతానామపి భగవత్పర్యన్తానుసన్ధానే తత్తద్విశేషణవిశిష్టస్య భగవత ఏవ తత్తద్దేవతాత్వాదన్యదేవతాత్వం తథావిధానుసన్ధాన-రాహిత్యనిబన్ధనమితి జ్ఞాపనాయోక్తం - **మద్వ్యతిరిక్తాః కేవలేన్ద్రాదిదేవతా** ఇతి। ఏతేన *కామైస్తైస్తైరిత్యాదిక మితరభక్తత్రయవిషయమితి పరోక్తం నిరస్తమ్। తత్తత్కామార్థమపి నిపుణైర్భగవానేవ ప్రపదనీయః; అత ఏవ హి

తెలుస్తూనే ఉంటుంది అని తెలుపటానికి, తరువాతి ఎనిమిది శ్లోకాలతో సంసారులలో చాలామంది దేవతాంతర-పరులై తనమీద పరత్వబుద్ధి లేనివారై ఉండటాన్ని చూపుతున్నాడు. (**స్వయా ప్రకృత్యా నియతాః**) తమకే తగినదై, ఎప్పుడూకూడా త్రిగుణమయమైన ఆయా విషయాలవాసనతో ఉండేది. (**స్వయా**) అనాదిగా తమ అనుభవంవలన కలిగినదీ, తమకే తగినదీ, ఫలాన్ని తమకే ఇచ్చేది అని అర్థం. (**ప్రకృత్యా**) త్రిగుణవిషయాల వాసనచేత ప్రకృతిశబ్ద-స్వభావాన్ని చూపేదై "**తైః తైః కామైః**" అనే పదాలతో కలిపి పఠించబడేదిగనుక. ఆయా విషయాలని కోరే కోరికని కలిగించే వారివారి సహజవాసనని ఇక్కడ చెప్తున్నది. (**నియతాః**) ఎప్పుడూ కలిసియుండేవారై, వారివారి విషయవాసనలు వారివారిని ఎప్పటికీవదలి పెట్టక అని భావం. దీనివలన కలిగే అనర్థాన్ని మొదటి పాదం చెప్పుతున్నది. (**కామై స్తైస్తైర్హృత జ్ఞానాః**)"**వాయవ్యం శ్వేతమాలభేత భూతికామః**" (సంపదలను కోరువాడు వాయువిషయమైన శ్వేతయాగాన్ని చేయవలెను) అని వాయువు మొదలైన ఆయా దేవతలవలన ఇయ్యబడదగినవిగా శాస్త్రాలవలన తెలిసేవి, తమవాసనకి అనుగుణమైన ఐశ్వర్యాది త్రిగుణమయములైన విషయాలవలన, ఉన్న జ్ఞానంకాస్తా అపహరించబడిన లౌకికమనుష్యులందరూ. (**కామైః**) "**లభతే చ తతః కామాన్**"(22) అని తరువాతవచ్చే శ్లోకమొకదానిలో ఆయాదేవతలనుండి కోరి, పొందబడిన విషయాలనే కామశబ్దం ఇక్కడ చెప్పబడిన పశుపుత్రాన్నాది త్రిగుణమయములైన విషయాలని చెప్పుతున్నది. (**హృతజ్ఞానాః**) జ్ఞానం అపహరించబడినవారు. బహుళత్వానికి సంకోచం లేదుగనుకనూ, తరువాత "**సర్వభూతాని సమ్మోహం యాన్తి**" అని27వ శ్లోకంలో సమస్తసంసారిజీవులూ జ్ఞానంకోల్పోతున్నారని చెప్పటంచేతనూ, ఇక్కడ లోకంలోనున్న సమస్తసంసారి-పురుషులున్నూ అని అర్థం. ఆర్తుడు మొదలైన నాలుగురకాల భక్తులూ శాస్త్రాధికారులైన వైదికపురుషులూ, మున్ముందు పుణ్యాధిక్యతచేత నా విషయమైన జ్ఞానాన్ని కొంచెంకొంచెంగా పొందినవారూ, దేవతాంతర-సమాశ్రయణం లేనివారున్నూ గనుక, వారికి ప్రతిగానున్న శాస్త్రాధికారయోగ్యులైయుండీ, శాస్త్రాధికారులు కాని సమస్తలౌకికపురుషులూ ఇక్కడ చెప్పబడుతున్నారు. "**మనుష్యాణాం సహస్రేషు**" అనే శ్లోకంలో మనుష్యశబ్దంచేత శాస్త్రాధికారయోగ్యులుగా లీలావిభూతిలోనున్న సమస్తజీవులూ చెప్పబడ్డారు. వారు కోటానుకోట్లు. శాస్త్రాధికారుల్లో మొదటిమెట్టుమీదనున్న ఐశ్వర్యార్థులు చెప్పబడ్డారు. వారికంటేకూడా క్రిందివారై "**అల్పమేధసామ్**" అని 23వ శ్లోకంలో చెప్పబడబోయే అల్పమైన జ్ఞానంగలవారు, శాస్త్రసంబంధముండీ శాస్త్రతాత్పర్యం తెలియక పోవటంచేత శాస్త్రాధికారులుకాని లక్షలమంది దీనితో ఆరంభించి నాలుగుశ్లోకాలలోనూ, ఆపైన మరి నాలుగుశ్లోకాలలోనూ "**అబుద్ధయః"(24), "మూఢాః(25)"** అనినట్లు శాస్త్రసంబంధమే లేనందున వెనుక చెప్పినవారికంటే కూడా క్రిందివారైన అజ్ఞానులచేతను, ముందుకి వెళ్ళటమే సాధ్యంకాని కోటానుకోటిమందీకూడా చెప్పబడుతున్నారు అని తెలియదగును. (**హృతజ్ఞానాః**) జ్ఞానమును పోగొట్టుకొనినవారు. "**జ్ఞానం తేహం సవిజ్ఞానమ్**"(2) అని ఆరంభించి ఈ ప్రకరణంలో విస్తారంగా చెప్పబడి, వెనుకటి శ్లోకంలో జ్ఞానికి కలిగినదిగా చెప్పబడిన

**తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాస్స్వయా॥ 20**

**భా॥ సర్వ ఏవ హి లౌకికాః పురుషాః స్వయా ప్రకృత్యా- (పాప)వాసనయా గుణమయభావ-**

సంగృహీతమ్- *ఐకాన్త్యం భగవత్యేషాం సమానమధికారిణామ్ (గీ.సం.28)ఇతి। అన్యథా తృషితో జాహ్నవీతీరే కూపం ఖనతి దుర్మతిరితి భావః। తంతం నియమమితి- నియమోఽత్ర సఙ్కల్పవిశేషాదిః శ్రద్ధయార్చితుమిచ్ఛతీతి వక్ష్యమాణవశాదత్రాపి ప్రపత్తేరర్చనాఙ్గత్వం దర్శయతి-**తా ఏవాశ్రిత్యార్చయన్త** ఇతి । విశ్వాసగర్భఫలప్రదత్వవరణపూర్వకం

పరమపురుషుడిని గురించిన యథావస్థితజ్ఞానమే ఇక్కడ జ్ఞానశబ్దానికి అర్థంకావలెను అన్నది ప్రకరణంనుండి స్పష్టమౌతున్నది. '**హృత**'శబ్దం ఈ జ్ఞానం అనాదిగా అపహరించబడినదని చూపబడుతున్నది. రత్నానికి కాంతివలె, ఈ జ్ఞానం ఆత్మకి సహజమైనదనిన్నీ, మురికి అంటటంచేత కాంతి మరుగున పడిపోయినట్లుగ, అనాదివాసనలచేత ఈ జ్ఞానం మరుగుపడిపోయినదని స్పష్టం. ఈ విధంగా, జ్ఞానంపోగొట్టుకొనినందువలన కలిగే అనర్థాన్ని రెండవ, మూడవ పాదాలు చూపుతున్నాయి. (**అన్యదేవతాః తంతం నియమం ఆస్థాయ ప్రపద్యన్తే**) నాకంటే వేరైన దేవతలను వారివారికి తగిన నియమాలని అనుసరిస్తూ ఆశ్రయిస్తున్నారు. "త్రిగుణమయమైన విషయముల వాంఛలచేత జ్ఞానాన్ని పోగొట్టుకొని ఇతరదేవతలను ఆశ్రయిస్తున్నారు" అని చెప్పటంచేత, "తాము కోరే ఆయా విషయాలు సిద్ధించటానికి ఆయావిషయాలను ఇయ్యగలవారుగా శాస్త్రాలవలన తెలిసే ఆయా దేవతలను ఆశ్రయిస్తున్నారు" అని తేలుతున్నదన్నమాట. (**అన్యదేవతాః**) నాకంటే వేరైన ఇంద్రుడు, శివుడు, మొదలైన దేవతలను మాత్రము. ఇంద్రప్రాణాధికరణం మొదలైనవాటిలో చెప్పబడినట్లు ఇంద్రాదిశబ్దం వారికి అంతర్యామిగానున్న సర్వేశ్వరుడినే చెప్తున్నది అని తెలిసికొని, ఇంద్రాదుల యాగాలను చేసేవారు దేవతాంతరపరులు కారుగనుక, "ఇంద్రాది దేవతలుమాత్రమే ఈ యాగాలతో ఆరాధించబడుతున్నారు" అనే వాటిని చేసేవారే ఇక్కడ చెప్పబడుతున్నారని అర్థం చెప్పుకోవాలి. వీరికి శాస్త్రసంబంధమున్నప్పటికీ, చతుర్విధభక్తులవలె శాస్త్రతాత్పర్యం తెలియకపోవటంచేత వీరు శాస్త్రాధికారులు కానివారౌతున్నారు. అందుచేతనే అల్పమతులు మందబుద్ధులు అని ఈ ప్రకరణంలో నిందించబడుతున్నారు. అందుచేత ఈ శ్లోకాలు జ్ఞానికాకుండా మిగతా మూడురకములైన భక్తులని గురించినది అని కొందరు వ్యాఖ్యానించటం "**అన్యదేవతాః ప్రపద్యన్తే**" అనే పదాలకి కుదరదు అన్నది స్పష్టం. ఈ విషయాన్నే "**ఐకాన్త్యం భగవత్యేషాంసమానమధికారిణాం**"(28) (ఈ అధికారులు అందరూ భగవానుడినొక్కడినే (తమతమప్రాప్యానికి) ఫలప్రదసాధనంగా ఆశ్రయించినవారు) అని ఆళవందారుకూడా గీతార్థసంగ్రహంలో సాదించేరు. దీనివలన-దేవతాంతరసమాశ్రయణం చేసేవారిని భగవానుడు 'అల్పమతులు' అని నిందించటంవలన, బుద్ధిమంతులు ఇతరఫలాలను కోరినా భగవానుడినుండే పొందాలని కోరవలెను అని స్పష్టం. లేకపోతే, "**తృషితో జాహ్నవీతీరే కూపం ఖనతి దుర్మతిః**" (దాహార్తుడైన బుద్ధిహీనుడు గంగానదీతీరాన ఉంటూ అక్కడ నుయ్యి త్రవ్వుతున్నాడు) అన్నట్లుగా బుద్ధిహీనుడు ఇతరఫలాలకొఱకు ఇతరదేవతలను ఆశ్రయిస్తాడు - అనే దశని పొందినవాడు అని భావం. "దేవతాంతరపరులు ఆయా దేవతలను ఆశ్రయించే ప్రకారమేది?" అంటే (**తం తం నియమం ఆస్థాయ**) రజస్తమోగుణాలు బాగా ఉన్న శివుడు, శక్తి మొదలైన ఆయా దేవతలను మాత్రమే సంతోషపెట్టే రాజసతామసగ్రంథాల్లో చెప్పబడిన విభూతిరుద్రాక్షధారణం, శ్మశానభస్మాన్ని పూసుకొనటం కపాలాలదండని మెడలో వేసుకొని తిరుగుతూ కల్లుకుండలలో రుద్రుడిని పూజిస్తూ నిర్వాణస్త్రీని శక్తిగా పూజించటం మొదలైన క్షుద్రనియమాలను అనుసరిస్తూ ఆశ్రయిస్తారు. దేవతలు ఎంతోమందిగనుక, వారిని ఆనందింపచేసే నియమాలను నోరువిప్పి చెప్పరానివిధంగా అతినీచమైనవి గనుక, "**తం తం నియమం**" అన్నాడు. (**తం తం నియమం**) "**చక్రాదిధారణం పుంసాం పరసంబంధవేదనం। పతివ్రతానిమిత్తం హి వళయాదివిభూషణమ్**" (చక్రము, శంఖము, ఊర్ధ్వపుండ్రధారణం మొదలైనవాటిని ధరించటం వారికి పరమాత్మసంబంధం ఉన్నదని తెలుపటానికే. పతివ్రతకి హస్తకంకణాది భూషణములవంటివే ఇవి) అన్న పరమసాత్వికమైన నియమాలవంటివి కావుగదా ఇవి. ఈ అతిహీనమైన కార్యాలనికూడా కొందరుచేస్తారా? అనే సందేహాన్ని తీరుస్తున్నది చివరి పాదం. (**ప్రకృత్యా**

**విషయయా నియతాః- నిత్యాన్వితాః తైస్తైస్స్వవాసనానురూపైర్గుణమయైరేవ కామైః- ఇచ్ఛావిషయభూతైః హృతమత్స్వరూపవిషయజ్ఞానాః తత్తత్కామసిద్ధ్యర్థమన్యదేవతాః- మద్వ్యతిరిక్తాః కేవలేన్ద్రాదిదేవతాః తతం నియమమాస్థాయ, ప్రపద్యన్తే- తా ఏవాశ్రిత్యార్చయన్తే॥ 20 ॥**

తత్తత్కర్మభిః ప్రీణయన్తీత్యర్థః। ప్రపత్తిస్వరూపసామర్థ్యాదవధారణసిద్ధిః। తదేకోపాయతా యాచ్ఞా (వి.సం.)ఇతి హి తల్లక్షణమ్॥ 20 ॥

21.తా.చం.॥ ఏవం దేవతాన్తరఫలాన్తరసక్తా అపి తత్తదారాధనతత్ఫలయోశ్శైథిల్యే సతి *అలాభే మత్తకాశిన్యా దృష్ట్వా తిర్యక్షు కామితేతి న్యాయేన అనర్థహేతుషు నిషిద్ధేషూపాయేషు నిమజ్జేయురితి భయాత్ పరమకారుణికోఽహమేవ తత్తదారాధనహేతుశ్రద్ధా విఘ్నశాన్తిం తత్ఫలం చ ప్రయచ్ఛామీతి శ్లోకద్వయేనాహ-*యోయ ఇతి। ఏక ఏవేశ్వరో రామకృష్ణాద్యవతారవదాదిత్యాదివిగ్రహభాక్, నను చేతనాన్తరమస్తీమితి కుదృష్టిమతనిరాసాయాహ- **తా అపీతి।**

**నియతాః స్వయా.. ప్రపద్యన్తే**) రాజసతామసవిషయాలలో అనాదివాసనచేత, వాటిని పొందటానికి ఆ విషయాలను ఇయ్యగల ఇతరదేవతలను ఆయా నియమాలనుగలవారై, మహావిశ్వాసంతో ఆశ్రయించి, ఆయా కర్మలచేత ఆయా దేవతలనే ఆరాధిస్తున్నారు అని భావం. **"అన్యదేవతాః ప్రపద్యన్తే"** అనటంచేత నన్ను ఆశ్రించినవారికి, వీరికి విశ్వాసంలో తేడా లేదు. ఆశ్రయించిన విషయంలోనే తేడా అని చూపుతున్నాడు.

**"అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాసపూర్వకమ్। తదేకోపాయతాయాచ్ఞా ప్రపత్తిః శరణాగతిః॥"**

(తనకోరికను మరొకటేదీ సాధించలేనప్పుడు దానిని ఇయ్యగలవాడు ఒక్కడిని మహావిశ్వాసంతో ఉపాయంగా వరించటమే 'ప్రపత్తి' అనీ, 'శరణాగతి' అనీ చెప్పబడుతుంది) అని ప్రపత్తి లక్షణం గదా! ఇట్లు ప్రాకృతఫలాల కోరికచేత లోకులలో చాలామంది ఇతరదేవతలను ఆశ్రయిస్తున్నారు అని చెప్పబడింది. 20

21. ప్రతిపదార్థం:**యః యః భక్తః** = ఏ యే దేవతాంతరభక్తుడు **యాంయాం తనుం** = (నాయొక్క) శరీరమైన ఏ యే దేవతను **శ్రద్ధయా** = విశ్వాసంతో **అర్చితుం** = ఆరాధించుటకు **ఇచ్ఛతి** = కోరునో, **తస్య తస్య** = ఆ యా భక్తుడికి **తాం ఏవ శ్రద్ధాం** = ఆ(దేవతావిషయమైన)విశ్వాసాన్నే **అచలాం** = (విఘ్నాలవలన) చలించనిదిగా **అహం** = నేను, **విదధామి** = స్థిరంగానిలుపుతున్నాను.

వ్యా.- శాస్త్రాధికారులుకానివారిలో (24వ శ్లోకంలోంచి చెప్పబడే) శాస్త్రసంబంధమేలేనివారికంటే శాస్త్రసిద్ధులైన దేవతల భక్తులైనందున ప్రతి ఫలాన్నీ పొందగోరి శాస్త్రసంబంధంగలవారు శ్రేష్ఠమైనవారే కదా! వారికి ఆ దేవతలను ఆరాధించటానికి ఉపయోగించే భక్తి శ్రద్ధలు అస్థిరాలైతే, శాస్త్రవిశ్వాసరాహిత్యమనే క్రిందిమెట్టుకి దిగిపోయి, **"అలాభే మత్తకాశిన్యా దృష్ట్వా తిర్యక్షు కామితా"** (ఆనందించటానికి స్త్రీ లభించకపోతే మనుష్యుడు మృగాలతో రమించటం కనబడుతున్నది కదా!)అనే న్యాయంతో అనర్థాన్ని కలిగించే అతిక్షుద్రమైన ఉపాయాల్లో ప్రవేశించి నశిస్తారు అనే భయంచేత, పరమకారుణికుడనైన నేను వీరినికూడా క్రమంగా ఉద్ధరించటానికి ఆ దేవతలను ఆరాధించటానికి ఉపయోగించే భక్తిశ్రద్ధలనే వారికి స్థిరపరుస్తున్నాను అని ఈ శ్లోకంలో అంటున్నాడు. (**యో యో యాం యాం తనుం**)ఏ యే మనుష్యుడు (నా) శరీరమైన ఏ యే అన్యదేవతని. "**అన్యదేవతాః**" అని వెనుకటి శ్లోకంలో చెప్పబడిన దేవతాంతరాలు, తనకి శరీరమైయుండటాన్నిబట్టి ఇక్కడ తనుశబ్దంచేత చెప్పబడుతున్నారని స్పష్టం. ఇలా కాకపోతే, రాముడు, కృష్ణుడు మొదలైన అవతారరూపాలవలె, శివుడు, ఇంద్రుడు సూర్యుడు మొదలైన దేవతలుకూడా సర్వేశ్వరుడి అవతారరూపాలే అని 'తను'శబ్దానికి అర్థంచెప్పాలనుకున్నట్లైతే, వెనకటి శ్లోకంలో వారిని అన్యదేవతలు అని తనకంటే వేరుచేసి చెప్పటంకూడా 23వ శ్లోకంలో ఆ దేవతల భక్తులను అల్పమతులు అని నిందించి, తన భక్తులకు అనన్తస్థిరఫలమనిన్నీ, ఇతరదేవభక్తులకు అల్పాస్థిరఫలాలని తెలియపరచటం కూడా కుదరకపోవును. కనుక, పరమాత్మ అయిన తనకంటే చాలా భిన్నమైన జీవులైన ఇతరదేవతలుకూడా తన శరీరములే అని తెలుపటానికే ఇక్కడ 'తను' శబ్దాన్ని ప్రయోగించినట్లుగా భావించవలెను.

**యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయాఽర్చితుమిచ్ఛతి।**
**తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥ 21॥**

**భా॥ తా అపి దేవతా మదీయాస్తనవః య ఆదిత్యే తిష్ఠన్.... యమాదిత్యో న వేద యస్యాదిత్య శ్శరీరం (బృ.5.9) ఇత్యాదిశ్రుతిభిః ప్రతిపాదితాః మదీయాస్తనవ ఇత్యజానన్నపి యోయో యాయాం**

అయమభిప్రాయః- పూర్వశ్లోకే *ప్రపద్యన్తేఽన్యదేవతాః(20) ఇతి నిర్దేశో న తావదీశ్వరాసాధారణవిగ్రహవిశేష విషయః, తద్విశిష్టేశ్వరవిషయో వా భవితుమర్హతి, తత్రాన్యదేవతాత్వవ్యపదేశాయోగాత్, రామకృష్ణాదివదేవ। తతశ్చ చేతనాన్తరవిషయత్వమవశ్యాభ్యుపగమనీయమ్। *దేవాన్దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి(23) ఇతి చ పృథగ్వ్యక్తేః। అతోఽత్ర తనుశబ్దః పూర్వోత్తరపరామర్శవశాత్ చేతనవిశేషవిషయః ఇతి। సర్వాసాం చేతనవిశేషరూపదేవతానా మీశ్వరశరీరత్వప్రదర్శనార్థం శ్రుతిముదాహరతి-**య ఆదిత్య** ఇతి । నాత్ర తనుత్వేన భజనం వివక్షితమ్, తథా సతి ప్రతర్దనవిద్యాదిష్వివ పరమాత్మోపాసనత్వప్రసఙ్గాత్, *నతు మామభిజానన్తి తత్త్వేన(9.24) ఇతి వక్ష్యమాణత్వాచ్చే-త్యభిప్రాయేణాహ-**మదీయాస్తనవ ఇత్యజానన్నపీ**తి। తర్హి తనుత్వేనాత్ర నిర్దేశోఽనుపపన్నో నిరర్థకశ్చ, యాంయాందేవతా మిత్యేవ హి వక్తవ్యమిత్యత్రాహ-**తస్యతస్యే**తి। యథా నరపతేరాత్మస్వరూపమజానతోపి రాజశరీరప్రసాధనాదికం

“**య ఆదిత్యే తిష్ఠన్...యమాదిత్యో న వేద, యస్య ఆదిత్యః శరీరమ్**”(బృ. 5-9)అని శ్రుతికూడా, ఆదిత్యుడు మొదలైన దేవతలని పరమాత్మని యథార్థంగా తెలియనివారై, ఆయనకి శరీరమైయుండే జీవులుగనే చూపి. (**యాం యాం తనుం యః యః భక్తః శ్రద్ధయా అర్చితుమిచ్ఛన్తి**) నాకు శరీరమైన ఏయే దేవతలను ఏ యే భక్తుడు విశ్వాసంతో ఆరాధించకోరుతున్నాడో. ఆరాధించే భక్తుడు అల్పబుద్ధిగనుక, ఆ దేవతనే పరమాత్మయొక్క శరీరమని తెలిసి ఆరాధించటం లేదు. అలా ఆరాధించితే, ప్రతర్దనవిద్య మొదలైనవాటిలోవలెనే అది పరమపురుషుడి ఆరాధనమై అనన్తస్థిరఫలాన్ని ఇస్తుంది. ఇతడికైతే, అల్పాస్థిరఫలమని మున్ముందు చెప్పబడుతుంది. “**న తు మాం అభిజానన్తి తత్త్వేన**”(9-24) (నన్ను సర్వదేవతాంతర్యామిగా) యథార్థంగా తెలిసికొనటం లేదని చెప్పబడుతున్నది. అలా అయితే ఇక్కడ కుదరకపోవటం, ప్రయోజనంలేని ‘తను’శబ్దాన్ని ప్రయోగించకుండా దేవతాశబ్దాన్నే ప్రయోగించవలసింది అంటే, “అతడు తాను ఆరాధించే దేవతని నా శరీరమని తెలియకనే ఆరాధించినా, ఆరాధించబడే నేను “నా శరీరవిషయమైన ఆరాధనమే ఇది” అని భావించి, అతడికి ఆ శ్రద్ధనే విఘ్నంలేకుండా స్థిరంగా ఉండేటట్లు చేస్తాను” అని ఉత్తరార్థంలో చెప్పటానికి అనుగుణంగా **తను**శబ్దాన్ని ప్రయోగించేడు అని గమనించవలెను. (**తస్యతస్య తామేవ శ్రద్ధాం అచలాం విదధామి**) ఆయా దేవతాభక్తులకు ఆయా దేవతాభక్తివిశ్వాసాలనే విఘ్నాలవలన చలించకుండా స్థిరపరుస్తున్నాను. ఇక్కడ శ్రద్ధ అనే విశ్వాసాన్ని చెప్పటం భక్తికికూడా ఉపలక్షణం. దేహంకంటే వేరైన ఆత్మ అంటూ ఉన్నదని తెలియనివాడు రాజుగారి శరీరానికి ఉపచారాలనిచేసి, దానికి ప్రతిఫలాన్ని ఆ శరీరమే ఇస్తున్నదని భావించినా, నిజానికి ఆ రాజశరీరంలో ఉన్న ఆత్మే “తన శరీరాన్ని ఉపచరించేడు” అని సంతోషించి బహుమానాన్ని ఇచ్చినట్లే ఇక్కడకూడా అని గమనించదగును. (**శ్రద్ధాం అచలాం విదధామి**) విశ్వాసాన్ని చలించనిదిగా చేస్తాను. కలిగిన విశ్వాసాన్ని అచంచలమైనదిగా చెయ్యటమంటే - దానికి ఆటంకాలేమీ లేకుండా చెయ్యటంద్వారా ఫలం లభించేంతవరకూ దానిని వృద్ధిపరచటమే. (**తామేవ విదధామి**) ఆ విశ్వాసాన్నే స్థిరంగా ఉండేటట్లు చేస్తున్నాను. “**నాట్టినాన్ దైవమెఙ్గుమ్ - రాజసులకీ, తామసులకీ ఆశ్రయించటానికి తగినట్టుగా మన స్వామియైన సర్వేశ్వరుడు (పోచమ్మ, అమ్మతల్లి మొదలైన తామస)దేవతలను నిలపినాడు**” అని తిరుమాలై ప్రబంధం 10వ పాశురంలో చెప్పినట్లుగా, ధ్వజస్థాపనం చెయ్యటంకోసం పక్కరాళ్లను పాతేవానివలె,

**సూర్యస్యైవ తు యో భక్తః సప్తజన్మాన్తరం నరః। తస్యైవ తు ప్రసాదేన రుద్రభక్తః ప్రజాయతే॥**
**శంకరస్య తు యో భక్తః సప్తజన్మాన్తరం నరః। తస్యైవ తు ప్రసాదేన విష్ణుభక్తః ప్రజాయతే॥**

(ఏడు జన్మలుగా సూర్యుడికి భక్తుడిగానున్నవాడు, అతడి ప్రసాదంచేత శివభక్తుడినిగా పుట్టిస్తాడు. ఏడుజన్మలు

**మదీయా(మాదిత్యా)మిన్ద్రాదికాం తనుం భక్తశ్శ్రద్ధయార్చితుమిచ్ఛతి; తస్యతస్యాజానతోఽపి మత్తనువిషయైషా శ్రద్ధేత్యహమనుస్థాయ తామేవాచలాం- నిర్విఘ్నాం విదధామ్యహమ్॥ 21 ॥**

కర్తురన్తతో రాజాదినైవ ఫలమితి న్యాయసూచనాదుపపన్నోఽత్ర తనుశబ్ద ఇతి భావః। జాతాయాశ్శ్రద్ధాయా అచలత్వం ప్రతిబన్ధకరాహిత్యేనాఫలలాభం నిరన్తరసన్తన్యమానత్వమిత్యభిప్రాయేణోక్తమ్-**నిర్విఘ్నా**మితి॥ 21 ॥

22.తా.చం॥ *స తయేతి శ్లోకేఽపి పూర్వవద్వ్యాఖ్యాభావాత్। *తయేత్యస్య ప్రస్తుతోపయుక్తాకారపరామర్శిత్వ- జ్ఞాపనాయ నిర్విఘ్నయేత్యుక్తమ్। స్త్రీలిఙ్గేన దేవతాశబ్దేన తనుశబ్దేన చ పూర్వనిర్దేశేఽపి తస్యేతి పుంల్లిఙ్గేన ప్రతినిర్దేశో

శివభక్తుడుగా నున్నవాడు అతడిప్రసాదంచేతనే విష్ణుభక్తుడు ఔతాడు) అన్న ప్రమాణంలో చెప్పినట్లు తనమీద కాలక్రమంలో భక్తివిశ్వాసాలు కలగటానికి తగినట్లుగా ఆ జన్మలో ఆ దేవతాంతరభక్తివిశ్వాసాలనే పరమ కారుణికుడైన నేను స్థిరపరుస్తున్నానని చెప్తున్నాడన్నమాట. అలా స్థిరపరచకపోతే, ఒకవిధంగా శాస్త్రసంబంధంగల వీరు శాస్త్రవిశ్వాసంలేని నాస్తికులుగా అయిపోదురుగనుక, ఆ శాస్త్రవిశ్వాసాన్ని పట్టుకొమ్మగా చేసికొని క్రమక్రమంగా వారిని ఉద్ధరించి నాభక్తులవటానికి ఆ జన్మలోనే ఆ దేవతాంతరవిశ్వాసాన్నే దృఢపరుస్తున్నాను అని భావం. 21

22.ప్రతిపదార్థము:- ***సః(సః)*** = ఆయా దేవతాంతరభక్తుడు ***తయా శ్రద్ధయా యుక్తః*** = ఆ విశ్వాసముతో కూడినవాడై ***తస్య (తస్య)*** = ఆయా దేవతలకు ***ఆరాధనమ్ ఈహతే*** = ఆరాధనము చేయప్రయత్నించుచున్నాడు ***తతః*** = ఆయా దేవతలనుండి ***మయా ఏవ హి విహితాన్*** = నాచేతనే ఇయ్యబడిన ***తాన్ (తాన్) కామాన్*** = తాను కోరిన ఆయా వస్తువులను ***లభతే చ*** = పొందుచున్నాడుకూడ.

వ్యా.- ఆయా దేవతలమీద భక్తివిశ్వాసాలను స్థిరపరిచినా, కర్మవశ్యులైన ఆయా దేవతలు ఆయా ఫలాలను అందించశక్తిగలవారు అని ఎలా నమ్మటం? అంటే, ఆయా దేవతారాధనలను చేసేవారికి ఆయా ఫలాలు లభిస్తాయని శాస్త్రాల్లో విధించినవాడిని నేనేగనుక, ఆయా దేవతలకి నేనే అంతర్యామిగా ఉంటూ వారిద్వారా ఆయా ఫలాలను ఆరాధకులకు పొందించేవాడిని గనుక ఆయా ఫలాలనూ వారు లోటులేకుండా పొందుతున్నారని అంటున్నాడు. (**స తయా శ్రద్ధయా యుక్తః**) వెనుకటి శ్లోకంలో "**యః యః**" అని ఉన్న దాన్ననుసరించి, ఇక్కడ సః మొదలైన పదాలనీ ఆవృత్తిచేసికొనాలి. ఆయా దేవతాంతరభక్తుడు ఆయా దేవతల విషయములైన భక్తివిశ్వాసాలతోనున్నవాడై, (**తయా శ్రద్ధయా యుక్తః**) వెనుకటి శ్లోకంలో చెప్పబడినట్లు నాచే విఘ్నంలేకుండునట్లు స్థిరపరచబడిన శ్రద్ధతో నున్నవాడు అన్నమాట. (**తస్య ఆరాధనం ఈహతే**) ఇంద్రాది ఆయా దేవతల ఆరాధనకు ప్రయత్నిస్తున్నాడు. వెనకటి రెండు శ్లోకాల్లోనూ **దేవతాః** అనిన్నీ, **తనుమ్** అనిన్నీ దేవతలను చూపే స్త్రీలింగశబ్దం ప్రయోగించబడినప్పటికీ, తరువాతిశ్లోకంలోవలెనే ఇక్కడకూడా పుంలింగమైన **దేవ**శబ్దమే భావించబడుతున్నది గనుక తస్య అనే పుంలింగశబ్దంతోటే అనువదించటం తగినదే. తస్యాః అని స్త్రీలింగశబ్దాన్నే తీసికొని "**తస్యాః రాధనమ్**" అని పదచ్ఛేదంచేసి, ఇదే అర్థాన్ని చెప్పవచ్చుగాని, అలా చెప్పినప్పుడు ఆరాధనమనే అర్థంలో అప్రసిద్ధమైన రాధనశబ్దాన్ని ప్రయోగించినట్లుగా తీసుకొనవలసిన అస్వారస్యం ఉంటుంది గనుక "**తస్య - ఇంద్రాదేః ఆరాధనమ్**" అని భాష్యంలో ఉండటాన్నిబట్టి అలాంటి పదచ్ఛేదం అనాదరించబడింది. వెనకటి రెండు శ్లోకాల్లో ఉన్నదాన్ననుసరించి "**తస్యాః** అనే స్త్రీలింగశబ్దం ఉండటమే తగును అని భావిస్తే, "**తస్యాః ఆరాధనమ్**" అనే శ్లోకంలో పదచ్ఛేదంతో భాష్యంలో ఫలితార్థమును చెప్తుతున్నట్లు చెప్పవచ్చు. ఇక ఉత్తరార్థంలో "వీరిని క్రమక్రమంగా శాస్త్రాధికారులుగా చెయ్యటంకొఱకు ఆయా దేవతలకి అంతర్యామియైన నేనే వారిద్వారా ఆయా భక్తులు కోరిన ఫలాలనుకూడా ఇస్తున్నాను" అని చూపుతున్నాడు- (**తతః**) నా శరీరమైయుండే ఇంద్రాదుల ఆరాధనంచేత. 'తతః' అని ఇంద్రాదిదేవతలనుండి అని అర్థంచెప్పటంలో, "**మయైవ విహితాన్ హి తాన్**" అని తానే ఫలాన్ని ఇస్తున్నట్లుగా చెప్పటంవలన, అర్థాధిక్యత ఏమీ లేదు. కనుక 'తస్యారాధనమ్' అని పూర్వార్థంలో చెప్పబడిన ఇంద్రాదుల ఆరాధనమే ఇక్కడ **తతః** అని అనువదించబడుతున్నట్లు తీసుకోవాలి.

స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥ 22

భా॥స తయా -నిర్విఘ్నయా శ్రద్ధయా యుక్తః తస్య- ఇంద్రాదేః ఆరాధనం ప్రతి ఈహతే।

బుద్ధిస్థతత్తద్దేవపరః। *దేవాన్ దేవయజో యాన్తీతి హ్యనన్తరముచ్యత ఇత్యభిప్రాయేణ తస్యేంద్రాదేరిత్యుక్తమ్। యద్యపి తస్యా ఇతి పదచ్ఛేదశ్శక్యః। తథాపి రాధనమిత్యస్యోపసర్గరహితస్య ఆరాధనే ప్రసిద్ధ్యభావాత్తదనాదరః। యద్వా ఫలితోక్తిరియం; రాధనమిత్యేవ పదచ్ఛేదః। **తత** ఇతి వ్యాఖ్యేయనిర్దేశః। తద్వ్యాఖ్యానమ్- **మత్తనుభూతేన్ద్రాదిదేవతారాధనా**దితి। అయమభిప్రాయః- *తత ఇతిపదస్యేన్ద్రాదిపరత్వం మన్దమ్, *మయైవ విహితానితి స్వస్యైవఫలదాతృత్వవచనాత్। తతస్తన్నిమిత్తమేవాత్రాపేక్షితమ్। అతః *తస్యారాధనమీహతే ఇతి ప్రధానతయా ప్రస్తుతపరామర్శ ఏవాయమితి।

(**తాన్ కామాన్ లభతే చ**) ఆయా భక్తులు కోరుకొన్న ఆయా కోరికలను పొందేటట్లు చేస్తున్నాడు. కర్మవశ్యులై, అల్పశక్తియుక్తులైన ఆ దేవతలు ఆ ఫలాలను ఇయ్యగలరా? అంటే (**మయైవ హి విహితాన్**) వారికి అంతర్యామిగానున్న నాచేతనే ఆ ఫలములు ప్రసాదించబడుతున్నవిగనుక, ఆరాధకులు ఫలాలను పొందటానికి ఏ లోటూ ఉండదు అన్నమాట. (**హి**) ఈవిషయం **"చతుర్హోతారోయత్ర సంపదం గచ్ఛన్తి దేవైః"** (యజు.ఆర.3.11.21) (పరమాత్మ దేవతలకు అంతర్యామిగా ఉన్నందుననే యజ్ఞాలు దేవతలతో సంబంధాన్ని పొందుతున్నాయి) ఇత్యాది శాస్త్రాల్లో ప్రసిద్ధం అని అర్థం. **"హితాన్ కామాన్"** అని కలిపి, "తనకి హితమైన ఆయా కోరికలను పొందుతున్నాడు" అని చెప్పవచ్చును కదా! అంటే తరువాతి శ్లోకంలో అల్పబుద్ధులయిన వారు అల్పాస్థిరఫలాలనే పొందుతున్నారని నిందించినందవలన బుద్ధిహీనతవలన వారు కోరే ఆ ఫలాలను ఇక్కడ హితములు అని చెప్పటం కుదరదు కదా! **'సః', 'తయా శ్రద్ధయా', 'తస్య'** అన్నట్లుగా **'తాన్ కామాన్'** అనియుండవలసినదే న్యాయంగనుకనూ ఇతరదేవతలు ఆయాఫలాలను ఇస్తున్నట్లుగా ప్రకటితమౌతూ కనబడటంచేతనూ నిజానికి దేవతలకు అంతర్యామిగా లోపల ఉండి అన్ని ఫలాలనూ ఇచ్చేవాడు తానే అనటంలో శాస్త్రప్రసిద్ధిని చూపటం అవశ్యంగనుక **"హి", "తాన్"** అని విడదీసి వెనుక చెప్పినట్లు అర్థం చెప్పటమే తగినది. (**మయైవ**) "ఆరాధించటం దేవతాంతర్యామివైన నిన్నే అనిన్నీ, ఫలాన్నిచ్చేవాడివీ నువ్వే అనిన్నీ తెలియనివారికి నువ్వు ఫలాన్నివ్వటం ఎలా కుదురుతుంది?" అనే సందేహాన్ని ఏవకారంచేత తొలగిస్తున్నాడు. ఈ ఆరాధకుడు ఇంద్రాది దేవతలని ఆరాధించేటప్పుడు ఆరాధించబడేవారు నా శరీరాలనిన్నీ, అందుచేత వారిని ఆరాధించటం అంటే నన్ను అర్చించటమే అనిన్నీ తెలియకపోయినా, అది యథార్థంగా నా ఆరాధనే అవటంచేత అతడు కోరే ఆయా ఫలాలను నేను ఇయ్యటంలో దోషం లేదుగదా! అని భావం. ఎలా అయినప్పటికీ, బంధకమైన (సంసారంలో కట్టివేసే) ఫలాలనిచ్చి పరమకారుణికుడైన సర్వేశ్వరుడు వీరిని సంసారంలో ముంచేయటమేనా? అంటే, వారు కోరే ఈ ఫలాలను ఇయ్యకపోతే వారికి ఇదివరకే కలిగిన శాస్త్రవిశ్వాసంకూడా నశించి నాస్తికులుగా అవుతారు గనుక. అలా కాకుండా, తరువాతి జన్మలలో క్రమక్రమంగా ముందుకి ఉద్ధరించబడి తనని పొందటానికి ఈ జన్మలలో ఆయా దేవతలద్వారా ఆ ఫలములను ప్రసాదించటం తప్పుకాదు. ఈ అర్థాన్నే నమ్మాళ్వారుకూడా **"ఓడియోడి పలపిఱప్పుమ్ పిఱన్దు మఱ్ఱోర్ తెయ్‌వమ్, పాడియాడి ప్పణిన్దు పల్‌పడికాల్ వழియేఱి క్కణ్డీర్, కూడి వానవర్ ఏత్తనిన్ఱ తిరుక్కురుకూరతనుళ్ ఆడుపుట్కొడి ఆదిమూర్త్తిక్కు అడిమైపుకువతువే**(4.10.7) (వేరుగా చెప్పటానికిలేని దేవతను(దేవతాంతరములను) ప్రీతిపూర్వకంగా పాడుతూ, ఆడుతూ నమస్కరించి బహు-ప్రకారములుగా ఆశ్రయించమని చెప్పే శాస్త్రమార్గంతో మున్ముందు ఆశ్రయించిదాని ఫలమైన గర్భనరకములలో పరుగులుపెట్టి ఎన్నో జన్మలెత్తి అదెలాగున్నదో చూడండి. అందుచేత మీరు ఆశ్రయించే దేవతలందరూ కలసి తమతమ ఆపదలను నివర్తింపచేసుకొనటానికి స్తోత్రంచేసి ఆశ్రయించేప్రకారం ఆళ్వార్ తిరునగరిలో వేంచేసియున్న భగవదనుభవప్రీతితో ఆడుకొంటూ వస్తున్న గరుత్మంతుడిని ధ్వజముగా గల సర్వకారణభూతుడైన సర్వేశ్వరుడికి శేషత్వవృత్తిలో ప్రవేశించండి) అని ప్రసాదించేరు. **"కామైస్తైస్తైః"** అని ఆరంభించి ఈ శ్లోకంవరకూ ఉన్న

**తతః-మత్తనుభూతేన్ద్రాదిదేవతారాధనాత్ తానేవ హి స్వాభిలషితాన్ కామాన్ మయైవ విహితాన్ లభతే। యద్యప్యారాధనకాలే ఆరాధ్యేన్ద్రాదయో మదీయాస్తనవః, తత ఏవ తదర్చనం చ మదారాధనమితి న జానాతి; తథాఽపి తస్య వస్తుతో మదారాధనత్వాదారాధకాభిలషితమహమేవ విదధామి॥ 22 ॥**

*హితానిత్యత్ర హీత్యవ్యయమ్। సర్వత్ర తచ్ఛబ్దనిర్దేశాత్కామానిత్యత్రాపి తానితి విశేషణముచితమ్; భగవతస్సమస్త అభిలషితదాయిత్వసూచనాదపేక్షితంచ హితత్వవచనం చ ప్రకరణవిరుద్ధమ్। *అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్ప-మేధసామితి(6.23) (ఏ)తన్నిన్ద్రాప్రవృత్తత్వాదిత్యభిప్రాయేణోక్తమ్- **తానేవ హి స్వాభిలషితా**నితి। త్వద్విషయజ్ఞానహీనస్య ఫలదానం కథమిత్యత్ర *మయైవేత్యవధారణాభిప్రేతమాహ- **యద్యపీ**తి॥ 22 ॥

23॥ తా.చం.॥ యది భవత్ప్రసాదాత్తేషామపి ఫలసిద్ధిర్హి తత్ర కో విశేషో భవదుపాసకేభ్య ఇత్యత్రోత్తరమ్- *అన్తవత్తు ఇత్యాది। పూర్వార్ధే సంభవత్యేకవాక్యత్వే వాక్యభేదభ్రమనిరాసాయ **తేషామల్పమేధసా**మితి సామానాధికరణ్యం దర్శితమ్। తేషామితి ఫలాల్పత్వహేతుపరామర్శ ఇత్యాహ-**ఇంద్రాదిమాత్రయాజినా**మితి। తత్ర హేతురల్పబుద్ధిత్వమ్। అల్పేష్విన్ద్రాదిషు తదధీనఫలేషు చ మేధా బుద్ధిర్యేషాం తేఽల్పమేధసః అల్పగోచరత్వాదల్పా మేధా యేషామితి వా। అల్పమేధస్త్వాదేవ తత్ఫలస్యాల్పత్వం సిద్ధమితి కృత్వా అల్పమన్తవచ్చ భవతీత్యుక్తమ్। దేవాన్ దేవయజ ఇత్యత్ర దేవశబ్దో

మూడుశ్లోకాల అర్థాన్ని **అవరవర్ తమతమతు అఱివఱి వకైవకై, అవరవర్ ఇఱైయవర్ ఎన అడి అడైవర్కళ్। అవరవర్ ఇఱైయవర్ కుఱైవిలర్; ఇఱైయవర్ అవరవర్ విదివழி అడైయనిన్ఱనరే॥**(ఆయా పురుషార్థాలకొఱకు అధికారులు తమతమ జ్ఞానానికి అనుగుణంగా తమతమరుచికి అనుగుణమైన దేవతను ఫలాన్నిచ్చే శేషులుగా ఆశ్రయిస్తారు. ఆయా దేవతలు ఫలాన్నిచ్చే స్వాములుకావటంలో లోటులేదు. సర్వస్వామియైన శ్రీమన్నారాయణుడు ఆయా అధికారుల విద్యుక్తప్రకారం ఆశ్రయించటానికీ, ఫలాలను ఇయ్యటానికీ తగిన శక్తిగలవారుగా అయేటట్లు ఆయా దేవతలకు అంతరాత్మగా ఉన్నారు) అని ఆళ్వారు తి.వా.మొ. 1-1-5లో ప్రసాదించటంకూడా ఇక్కడ గమనీయం. 22

23. ప్రతిపదార్థం:- ***అల్పమేధసాం తేషాం*** = మందమతులైన వారికి ***తత్ ఫలం*** = ఆ ఆరాధనఫలము ***అన్తవత్ తు*** = (అల్పమైనదిగానూ) పరిమితమైనవిగానూ అగుచున్నది. ఎందులకనగా, ***దేవయజః*** = దేవతలను ఆరాధించువారు, ***దేవాన్*** = ఆ దేవతలను ***యాన్తి*** = పొందుదురు. ***మద్భక్తాః అపి*** = నా భక్తులుకూడ ***మాం*** = నన్ను ***యాన్తి*** = పొందుదురు

వ్యా. నీ కృపచేతనే దేవతాంతరభక్తులుకూడా ఫలాన్ని పొందుతున్నారు అంటే, వారికి, నీ భక్తులకూ వాసి లేదా? అంటే, చాలా ఉన్నది అంటున్నాడు ఈ శ్లోకంలో. (**అల్పమేధసాం తేషాం**) అల్పులైనదేవతలమీదనూ, వారిచ్చే అల్పఫలములమీదనూ బుద్ధిపెట్టిన వారికి. లేదా, శాస్త్రాల్లో కొంచెమే తెలిసికొనటంచేత మందబుద్ధులైన వారికి అని చెప్పవచ్చు. దేవతలందరికీ (లోకమంతటికీ) అంతర్యామిగా నారాయణుడు ఉన్నాడు అనే వేదాన్తజ్ఞానం లేనివారై, ఇంద్రాదులను మాత్రం ఉద్దేశించి యాగం చేసేవారు గనుక, వీరిని మందమతులు లేక అల్పబుద్ధులు అని అంటున్నారు. శాస్త్రజ్ఞానమే లేని నాస్తికులని, మీదిరెండు శ్లోకాల్లోనూ **అబుద్ధయః మూఢాః** అనిన్నీ జ్ఞానమే లేనివారుగా చెప్పబోతున్నాడు. ఇక్కడ శాస్త్రాన్నీ, అందులో చెప్పబడినదేవతలనీ ఉజ్జీవించటానికి తెలిసికొని శాస్త్రతాత్పర్యం తెలియనివారిని అల్పమేధస్కులు (మందమతులు) అంటున్నాడు. ఇక జ్ఞానులు ఎవరంటే, పరమపురుషుడికంటే అతితక్కువవైన ఐశ్వర్యకైవల్యాలను ప్రాప్యాలుగా భ్రమించినప్పటికీ, వాటికీ, ఫలప్రదసాధనమైనవాడు సర్వదేవతాంతర్యామియైన నారాయణుడే అని తెలిసినవారు (వెనుక చెప్పబడినవారికంటే) మేధావంతులు అనిన్నీ, నారాయణుడే పరమప్రాప్యమై తనను పొందించటానికి ఫలప్రదసాధనమైనవాడూ అని తెలిసినా, తమ ప్రయత్నాలని ఫలకరణసాధనంగా (ప్రాపకంగా) భ్రమించిన ఉపాసకులైన జ్ఞానులు మేధావత్తరులు అనిన్నీ, అతడినే పరమప్రాప్యం, ప్రాపకం, మొదలైన సమస్తముగా తెలిసినవారైన మహాత్ములయిన జ్ఞానులు మేధావత్తములుగా గమనించదగును. (**తత్ ఫలం అన్తవత్ తు**)ఆవిధంగా ఇంద్రాదులనుమాత్రం ఆరాధించటంవలన

**అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్।**
**దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి॥** 23

గోబలీవర్దన్యాయాన్మచ్ఛబ్దోక్తభగవద్వ్యతిరిక్తదేవపరః అథవా మనుష్యాదిసహపఠితకర్మవశ్యదేవజాతివిశేషపర ఇత్యభిప్రాయేణ **ఇన్ద్రాదీన్ దేవాంస్తద్యాజిన** ఇత్యుక్తమ్। కథమిన్ద్రాదిప్రాప్తిః ఫలస్యాల్పాస్థిరత్వహేతురిత్యత్రాహ- **ఇన్ద్రాదయోఽపి హీ**తి। అస్తు తేషామల్పభోగత్వమస్థిరత్వం చ; తతః కిం తదుపాసకస్య భవత్ప్రసాదాధీనఫల లాభస్యేత్యత్రాహ-తత ఇతి । కేవలేన్ద్రాదియాజినాం తత్తదభిలషితం తత్సాయుజ్యాదికమేవ హి భగవాన్ ప్రయచ్ఛతి; సాయుజ్యం చ సమానభోగత్వమేవ; తత ఇన్ద్రాదిభోగస్య పరిమితస్వరూపత్వాత్పరిమితకాలవర్తిత్వాచ్చ తత్సాధర్మ్య మాగతస్యాపి నిరతిశయభోగత్వం సిద్ధమ్। **సూత్రం** చ భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ(4.4.29) తన్నిత్యత్వాచ్చ

లభించే ఫలం అల్పంగానూ, అస్థిరమైనదిగానూ ఉన్నది. "**అన్తవత్**' అనే చెప్పబడినా, **తు**కారం చకారార్థమై, అనుక్తసముచ్చాయకం గనుక, అల్పులైన దేవతలనుండి లభించే ఫలం అల్పమూ, అవుతున్నది అని తెలుపుతున్నది. (**తేషాం తు**) అని చేర్చి, చివరిపాదంలో చెప్పబడిన భగవద్భక్తులకంటే వేరు అని **తు**కారం చూపుతున్నదని కూడా చెప్పవచ్చు. అప్పుడు 'అన్తవత్' అనే పదం అర్థసిద్ధమైన అల్పత్వానికి ఉపలక్షణం. ఈ విధంగా పూర్వార్ధాన్ని ఒకే వాక్యంగా భావించి అర్థం చెప్పే అవకాశం ఉన్నందున "**తేషాం ఫలం అన్తవత్తు**", "**అల్పమేధసాం తత్ భవతి**" అని రెండువాక్యాలు చేసి అర్థం చెప్పటం కుదరదు. ఈ విధంగా వీరు మిగతా దేవతలనుండి పొందే ఫలం అల్పంగానూ, స్థిరత లేనిదిగానూ ఉండటానికి కారణమేమిటి? అన్నదాన్ని చూపుతున్నది మూడవపాదం (**దేవాన్ దేవయజో యాన్తి**) దురారాధ్యులు, అల్పులు, అనిత్యులు అయిన ఇంద్రాది దేవతలని గురించి కష్టపడి యజ్ఞాదులను చేసేవారు, ఆ దేవతలనేకదా పొందుతారు! అందుచేత వారు పొందే ఫలంకూడా అల్పమూ పరిమితమైనదీ అవుతుందన్నమాట. ఇంద్రాది దేవతలు పరిమితమైన భోగములు గలవారు, పరిమితమైన కాలమే జీవించేవారుగనుక వారిని ఆరాధించినవారు వారినుండి అధికపక్షంగా పొందగలిగేది వారితో సమానమైన భోగముగల ఆ దేవతాసాయుజ్యమేగనుకనూ, ఆ ఫలం ఆ దేవతల ఐశ్వర్యంవలెనే అల్పమూ వారికాలానికి మించనిదీ గనుక అస్థిరమే తప్ప వేరుకానేరదు అని భావం. ఈవిధంగా దేవతాంతరాలనుండి ఐశ్వర్యాన్ని కోరేవాడు అల్పబుద్ధిగలవాడు అని చెప్పినట్లైంది. ఈ విధంగా నష్టపోయిన వీరిని "**మనుష్యాణాం సహస్రేషు కశ్చిత్ యతతి సిద్ధయే**"(7-3) అని సర్వేశ్వరుడు చెప్పటం కుదరదు గనుక అక్కడ ప్రశంసించబడినవారు సర్వేశ్వరుడినుండి మోక్షసిద్ధికొఱకు సిద్ధిపర్యన్తమూ యత్నం చేసేవారే అనిన్నీ, "**యతతామపి... కశ్చిన్మాం వేత్తి**" అని వారిలో విశేషమైనవాడుగా చెప్పబడినవాడు సర్వేశ్వరుడినే పొందటానికి తన ప్రయత్నాలు చేసేవాడనీ, "**తత్త్వతో వేత్తి**" అని వారిలో శ్రేష్ఠుడుగా చెప్పబడినవాడు తనకోసమని ప్రయత్నం చెయ్యటంనుంచి విరమించి చాతకంవలె సర్వేశ్వరుడి కటాక్షాన్నే ఎదురుచూసే సిద్ధోపాయనిష్ఠప్రపన్నుడు అనిన్నీ స్పష్టంగా తెలుస్తున్నది. ఇక మందమతులని పూర్వార్ధంలో నిందించబడ్డవారికి బదులుగా 19వశ్లోకంలో వివరించబడినవారై మహాజ్ఞానులైన ఈ మహాత్ములు పొందే ఫలాన్ని చివరిపాదంలో చూపుతున్నాడు. (**మద్భక్తా అపి మాం యాన్తి**) నాయందు అభినివేశంగల మహాత్ములు - వెనక చెప్పిన మందమతులవలె అల్పఫలాలకొఱకు, కష్టసాధ్య కర్మానుష్ఠానం చేసి కష్టపడకుండా, ఆ కర్మలు నన్ను ఆరాధించేవిగా తెలిసికొని, ఆ కర్మలకి చెప్పబడిన అల్పఫలములను ఆశించక వాటిలో వదలటానికి వీలు లేని నిత్యనైమిత్తికకర్మలను మాత్రము నా ప్రీతినే భావించి భోగరూపంగా చేసేవారై వాటిని మోక్షసాధనమని భావించక నన్ను నా నిర్హేతుకకృపచేతనే పొందుతున్నారు. భర్తృభోగాన్ని వెలకట్టినట్లుగా భక్తిని మోక్షసాధనంగా చేయటమూ స్వరూపవిరుద్ధమైనది గనుక స్వయంప్రయోజనభక్తినిష్ఠుడైన ఇతడే భక్తశబ్దమునకు ముఖ్యార్థమని భావించి "**అహం స్మరామి మద్భక్తం**" అని వరాహచరమశ్లోకంలో చెప్పినట్లుగా "**మద్భక్తాః**" అని అంటున్నాడు. **దేవయజః** అని దేవతలనుగురించి యజ్ఞాదులను చేసి పడరానిపాట్లు పడువారు అని వారిని వర్ణించి '**మద్భక్తాః**' అని వీరిని, నాయందుగల అభినివేశముతో శ్రేష్ఠతను పొందినవారు అని

**భా॥తేషామల్పమేధసామ్- అల్పబుద్ధీనాం ఇంద్రాదిమాత్రయాజినాం తదారాధనఫలమల్పం, అన్తవచ్చ భవతి। కుతః? దేవాన్ దేవయజో యాన్తి- యత ఇంద్రాదీన్ దేవాన్ తద్యాజినో యాన్తి। ఇన్ద్రాదయోఽపి హి పరిచ్ఛిన్నభోగాః పరిమితకాలవర్తినశ్చ; తతస్తత్సాయుజ్యం ప్రాప్తాః తైస్సహ ప్రచ్యవన్తే। మద్భక్తా అపి తేషామేవ కర్మణాం మదారాధనరూపతాం జ్ఞాత్వా పరిచ్ఛిన్నఫలసఙ్గం త్యక్త్వా మత్ప్రీణనైక ప్రయోజనాః మాం ప్రాప్నువన్తి; న చ పునర్నివర్తన్తే। మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే(8.16) ఇతి హి వక్ష్యతే॥ 23 ॥**

తదుపాసకభోగస్యాపి నిత్యత్వం దర్శయతి- **నచ పునర్నివర్తన్త** ఇతి । అత్రాభిప్రేతం వక్ష్యమాణవచనేన విశదయతి- **మాముపేత్యే**తి। అత్రాపి **సూత్రం** అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్ (4.4.22) ఇతి। *మద్భక్తా యాన్తి మామపీత్యత్ర భగవతి ఫలాన్తరార్థినామపి మోక్షే విశ్రమో **నారాయణార్యై**రుక్తః- *తథా దేవతాన్తరభక్తానామపేక్షితార్థలాభ ఏవ ఫలమ్; భగవద్భక్తానాంతు న తావన్మాత్రం ఫలమ్; కిం తు స్వభావప్రాప్తాదనభిసంహితాదపి పాపక్షయాత్సత్త్వాధిక్యోన్మీలనేన వర్ణించటం గమనించదగును. "**చతుర్విధా భజన్తే**" అని ఇతరపురుషార్థములను కోరువారినికూడ ఉపాసకజ్ఞానినియు భక్తులుగా చెప్పినను, ఐశ్వర్యార్థులు ఈయనను వెంటనే పొందుట లేదుగనుకనూ, కైవల్యార్థులు ఈయనను పొందుటయే లేదుగనుకనూ, అల్పపురుషార్థములను కోరుట అను దోషము ఆయిద్దరికిని ఉన్నది గనుకనూ మోక్షంలోనూ తన ఆనందాన్ని కోరటం అనే దోషం ఉపాసకజ్ఞానికి ఉన్నదిగనుకనూ, ఇక్కడ 'మద్భక్తాః' అన్నపదం మోక్షంలోకూడా ఆయన ఆనందాన్నే కోరుకొనే మహాజ్ఞానులై దోషరహితులై శ్రేష్ఠులైన భక్తులని చెప్పేదని గ్రహించటమే ఉచితం అని "**మత్ప్రీణనైకప్రయోజనాః**" అనే పదంతో భాష్యకారులు చూపేరు. "**నిజకర్మాదిభక్త్యన్తం కుర్యాత్ ప్రీత్యైవ కారితః, ఉపాయతాం పరిత్యజ్య**"(గీ.సం.31) (తాను అవశ్యము చేయవలసిన కర్మంమొదలుగా, భక్తివరకూ ప్రీతిచేతనే చేయించబడి వాటిలో ఉపాయత్వబుద్ధిని, సవాసనగా వదలివేసి, చేయవలెను) "**కదాహం ప్రహర్షయిష్యామి**"(ఎప్పుడు నేను నిన్ను ఆనందింపజేతును?)(స్తో.ర,46) అనిగదా యామునాచార్యులుకూడా అన్నారు! వీరు ఇట్లా సాదించటానికి మూలం "**తనక్కేయాక ఎనైక్కొళ్ళుమ్ ఈతే, ఎనక్కే కణ్ణనై యాన్ కొళ్ శిఱప్పే** – ఇతరులకును నాకును కాక, నాకును తనకునుకూడ కాక, కేవలము తనకే పరతంత్రుడనగునట్లు నన్ను అంగీకరించుటయే, నాకనురూపముగా కృష్ణుని నేను కోరు ప్రయోజనము॥" (తి.వా.మొ.2-9-4) అని నమ్మాళ్వారులును, "**ఉనక్కే నామ్ ఆట్చెయ్వోమ్** -నీకే మేము కైంకర్యమును చేయవలెను"(తిరుప్పావై-29) అని ఆండాళ్కూడా, సాదించారు. (**మామ్ యాన్తి**) ప్రీతి ఉపేయంగనుక, ప్రీతివిశిష్టమైన నా స్వరూపమే వీరికి ప్రాప్యం గనుకనూ, దానినికూడా స్వప్రవృత్తి అనే ఆయాసం లేకుండా పొందటంచేతనున్నూ, వీరే మిగతా అందరు అధికారులకంటెను శిరోభూతమైన ఫలాన్ని పొందుతున్నారు అని భావం. "**భోగమాత్ర సామ్యలిఙ్గాచ్చ**" (4-4-17) అని వేదాంతసూత్రాల్లోనూ, "**పరమం సామ్యముపైతి**"(ముం.3.1.3) అని శ్రుతిలోనూ, "**మమ సాధర్మ్యమాగతాః**"(14.2) అని గీతలోనూ చెప్పినట్లుగా, ఉపాసకుడు అనేకజన్మలలో కష్టపడి పొందే ఫలాన్ని ఇతడు అనాయాసంగా స్వరూపప్రాప్తమైన పరార్థప్రతిపత్తిమాత్రంచేత పొందుతున్నాడే! ఈ విధంగా శ్రమలేకుండా పొందటమనే ఆ ఫలం వైదికపుత్రవిషయంలోవలె నశించేదా? అంటే, దుర్లభుడూ మహాత్ముడూ అయిన ఈయనను చాలా శ్రమచెంది పొందిన తరువాత పరమపురుషుడు ఇతడిని ఎప్పటికీ మళ్ళీ సంసారానికి పంపలేడుగనుక, "**అనావృత్తిశ్శబ్దాత్ అనావృత్తిశ్శబ్దాత్**" (బ్ర.సూ.4-4-22) "**న చ పునరావర్తతే**"(ఛాం.8.15.1), "**సర్గేపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ**"(గీ.14.2) అనే పునరావృత్తిరాహిత్యమనే ఫలం ఇతడికి ఉన్నది. ఇతడికున్న పరార్థప్రతిపత్తి చిన్నపిల్లవాళ్ళైన వైదికపుత్రులకి లేకపోయింది గనుక, ఇతడికి వారు దృష్టాంతం కాలేకపోయేరు. "**దేవయజః**", "**మద్భక్తాః**" "**యాన్తి మామపి**" అనే పదసముచ్చయాల స్వారస్యాన్ని తెలియనందున నారాయణార్యులు అనే ఇతరమతస్థులు, ఇతడినుండి ఇతరఫలాలను కోరేవాళ్ళూ, ఇక్కడ భక్తశబ్దంచేత చెప్పబడేవారని అర్థం చెప్పుకొని, వారుకూడా కాలక్రమంలో ఈ పరమపురుషుడిని పొందుతారని అర్థం చెప్పేరు. 23

**భా॥ఇతరే తు సర్వసమాశ్రయణీయత్వాయ మమ మనుష్యాదిష్వవతారమవ్యకిఞ్చిత్కరం కుర్వన్తీత్యాహ-**

శుద్ధేషు ధర్మేషు శ్రద్ధోత్పత్త్యా శనైశ్శనైర్జ్ఞానవైరాగ్యాదిలాభద్వారేణ పూర్వోక్తభక్తివిశేషలాభాచ్చిరతరేణాపి కాలేన భగవత్ప్రాప్తిర్భవిష్యతీతి నిత్యఫలత్వమిత్యభిప్రాయః ఇతి। ఇదం చ శాణ్డిల్యసంహితాయామపి భాగవతాపచారసంగ్రహే ప్రోక్తం- *భగవన్తం సముద్దిశ్య తదేకశరణా నరాః। కదాచిన్న చ హీయన్తే కామ్యకర్మరతా అపి॥ ఇతి ॥ 23॥

24. తా.చం.॥ నను ఫలాన్తరదేవతాన్తరవాసనయా హి తద్విషయజ్ఞానప్రతిబన్ధ ఉక్తః; త్వత్సాక్షాత్కారాభావే హి తదుపపత్తిః; త్వయి కారుణ్యాదిగుణప్రేరితే సర్వసమాశ్రయణీయత్వాయావతారవశాదశేషజననయనగోచరే కథం త్వత్పరిత్యాగ ఇత్యత్రోత్తరమ్- *అవ్యక్తం వ్యక్తిమాపన్నమిత్యాదీత్యభిప్రాయేణాహ- **ఇతరేత్విని**। ఇతరే- చతుర్విధ-

24.ప్రతిపదార్థం:- **అబుద్ధయః** = చెడినజ్ఞానం కల సాధారణజీవులు **అవ్యయం** = దోషరహితమై **అనుత్తమం** = సాటిలేని ఉన్నతమైన **మమ పరం భావమ్** = నాయొక్క ఉన్నతస్థితిని **అజానన్తః** = తెలియనివారై **మాం** = నన్ను **అవ్యక్తం** = ఇంతవరకును ఈవిధంగా లేనివాడై **వ్యక్తిం ఆపన్నం** = (ఇప్పుడు కొన్ని పుణ్యకర్మలవలన) ఈవిధంగా జన్మించినవానిగా **మన్యన్తే** = భావించుచున్నారు.

వ్యా. శాస్త్రాధికారులు కాని అల్పజ్ఞులు అయినా శాస్త్రవిశ్వాసం ఉన్నందున క్రమక్రమంగా శాస్త్రాధికారులు కాగల వెనుక చెప్పిన దేవతాంతరభక్తులున్ను, అల్పులు అనదగిన వీరికంటేకూడా తక్కువవారున్ను శాస్త్రవిశ్వాసం లేనందువలన 'అందరును ఆశ్రయించటానికి సర్వేశ్వరుడు మనుష్యుడుగా అవతరించేడు' అని శాస్త్రంచేత తెలుసుకొనలేక ప్రత్యక్షమైన నా రూపచేష్టితాలచేత దేవతల అధిపతి అని నిశ్చయించుకోలేనందుననూ, నాచేతకూడా ముందుకు తీసుకొనిపోబడసాధ్యముకాని విధంగా లోకంలో సాధారణులు జ్ఞానంపోగొట్టుకొనినవారే అని బాధపడుతున్నాడు రెండు శ్లోకాల్లో. (**అబుద్ధయః**) బుద్ధిలేనివారు. జ్ఞానం లేకపోవటంమాత్రమేకాదు నాకు జ్ఞానం లేదు అనికూడా తెలియని మందబుద్ధులు. తరువాతి శ్లోకంలో "**లోకః**" "**సర్వస్య**" అని వీరిని ఎత్తుకొనటంచేత, లోకంలో సాధారణమైనవారు ఈ విధంగా జ్ఞానం లేకుండానే ఉన్నారని తెలుస్తున్నది. వెనుకటి శ్లోకంలో అల్పజ్ఞానులైన దేవతాంతరభక్తులుగా చెప్పబడినవారు లక్షలమంది ఉన్నారన్నప్పుడు, విచక్షణాజ్ఞానం లేనటువంటి వీరు కోటిమంది ఉన్నారని చెప్పవచ్చును. వీరిని ఈ విధంగా నిందించటంలో భావం ఏమిటి అంటే, పరమకారుణికుడైన కృష్ణపరమాత్మ ఇటువంటి వారినికూడా శాస్త్రవిశ్వాసంతో తనను తెలిసికొనవలెననే భావంతోటే, లోకమంతా ప్రశంసించే భగవద్గీతని ప్రసాదించి అందులో మోక్షమార్గాలన్నింటినీ ఎత్తుకొని ఉపదేశించి, ఈ మార్గాలన్నింటిలోనూ ఏ ఒక్కదానినీ తెలిసినవారు కారే, అంతే కాదు తెలియదు అనే నష్టాన్నికూడా తలుచుకొననివారే అని నిందిస్తున్నాడు. "**ఓ ఓ ఉలకినతియల్వే!**- అయ్యో! ఇదికదా లోకస్వభావం!" అని తిరువాశిరియం-6) అనే పాశురంలో వెనుకటి శ్లోకంలో చెప్పబడిన దేవతాంతరభక్తులని లోకం అని సామాన్యశబ్దంతో చెప్పి, '**అల్పమేధస్కులు**' అని వెనుకటి శ్లోకంలో ప్రసాదించినదానిని అనుసరించి "**పడైత్తు ఇడన్దు ఉణ్డు ఉమిళ్న్దు అలన్దు తేర్న్దు ఉలకళిక్కుమ్ ముతల్వరుమ్ కడవుళ్ నిఱ్ప పుడైప్పల తానఱి తెయ్వమ్ పేణుతల్, తనాతు పుల్లఱివు ఆణ్మై పొరున్దక్కాట్టి**- సృష్టించి, రక్షించి, ప్రళయకాలంలో ఆరగించి(తనలో పెట్టుకొని) తిరిగి బయటకు తీసి, కొలుచుకొని, రక్షణోపాయాలను చింతించి లోకాలనురక్షించే ఆదికారణభూతుడూ, పరదైవమూ అయిన శ్రీమన్నారాయణుడుండగా, ఆయనవిభూతిలోనున్న పలువురను తెలిసికొనిన దైవాలను ఆదరించటం, తన నీచమైన బుద్ధిని పెద్దలందరికీ తెలిసేటట్లుగా చూపి" అని వాళ్ళని మందబుద్ధులు అని నిందించటమూ, "**అఱివినాల్ కుఱైవిల్లా అకల్ఞాలత్తవరఱియ నెఱియెల్లామ్ ఎడుత్తురైత్త నిఱైఞానత్తు ఒరు మూర్త్తి**- తెలిసికొనవలసినదంటూ ఏమీ మిగలనందున, జ్ఞానంలో ఏవిధమైన లోటు లేని, విశాలమైన భూలోకవాసులు తెలిసికొనేవిధంగా కర్మయోగంనుంచి ప్రపత్త్యుపాయంవరకూ ఉన్న సమస్తమైన ఉపాయాలనీ

**అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః।**
**పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్॥** 24

సుకృతిభ్యోఽన్యే । *పరం భావమిత్యనేనాభిప్రేతం నిరతిశయపరత్వసౌలభ్యరూపం స్వభావం దర్శయతి- **సర్వైః కర్మభి**రిత్యాదినా **అవతీర్ణ** ఇత్యన్తేన । **అజహత్స్వభావ** ఇత్యవ్యయశబ్దాభిప్రేతోక్తిః। అస్మాదుత్తమం నాస్తీత్యనుత్తమం అనవధికాతిశయమిత్యర్థః । అత్ర *అవ్యక్తం వ్యక్తిమాపన్నమిత్యేతత్సామర్థ్యాదవతారవిషయత్వమ్, తత్రాపి, మామిత్యస్యౌచిత్యాదవతారవిశేషవిషయత్వం చ సిద్ధమిత్యభిప్రేత్యోక్తం-**వసుదేవసూనురవతీర్ణ** ఇతి, **ప్రాకృత-రాజసూనుసమాన**మితి చ। ఇదం సర్వావతారోపలక్షణతయా విశేషోదాహరణమాత్రం వా। అవ్యక్తం వ్యక్తిమాపన్న

స్పష్టంగా తెలిసేటట్లు తానే ఎత్తుకొని ఉపదేశించిన పరిపూర్ణమైన జ్ఞానంగల అద్వితీయస్వభావుడై" (తి.వా.మొ. 4-8-6) అనే పాశురంలో, ఈ శ్లోకంలో **అబుద్ధయః** అని చెప్పినటువంటివారిని తెలిసికొనలేదే అనే జ్ఞానంకూడా లేకుండాఉన్న జ్ఞానహీనులని ఎత్తుకొని "విశాలభూలోకవాసుల" అనటంచేత వెనుకచెప్పబడిన వారికంటేకూడా చాలా ఎక్కువమంది వీళ్ళే అని తెలిపి, వీరుకూడా తనని తెలిసికొనవలెననే పరమకారుణ్యంవలననే గీతలో కృష్ణపరమాత్మ తనని పొందటానికి ఉన్న సమస్తమైన ఉపాయాలనీ ఎత్తి ఉపదేశించేడు అని సాదించటంకూడా ఇక్కడ అనుసంధేయం. ఈ విధంగా జ్ఞానరాహిత్యంచేత వీరికి కలిగే అనర్థాన్ని ఉత్తరార్ధంతోనూ, మొదటిఖండంచేతనూ చెప్తున్నాడు - (**పరం భావం.. అనుత్తమమ్**) అంతులేనిపరత్వసౌలభ్యాలుగల నాయొక్క పరమోత్తమమైన దశని తెలిసికొనటంలేదే వీరు అని భావం. (**మమ**) వసుదేవుడిని కుమారుడౌ, పరత్వసౌలభ్యాల అంతులేకపోవటాన్ని ప్రదర్శించిన నా యొక్క. (**మమ అవ్యయం అనుత్తమం పరం భావం**) అంతులేని ఈ పరత్వసౌలభ్యములనే నాశంలేనటువంటివైనా, నాపరత్వస్థితిలో సౌలభ్యం ప్రకాశించదు. అవతారదశయైన ఇప్పుడే రెండూ ప్రకాశించేది అని భావం. (**అనుత్తమం అవ్యయం పరం భావం అజానన్తః**) తనకంటే మీదిది లేనిదీ, నిత్యమైనదీ అయిన పరత్వసౌలభ్యాల హద్దులను తెలియనివారై, సమస్తకర్మలచేతనూ ఆరాధింపబడే సర్వేశ్వరుడైన నేను వాక్కుకీ, మనసుకీ అందనిస్వభావాలనుగలవాడు అని నా అనంతమైన పరత్వాన్నీ తెలిసికొనలేదు, పరమకరుణచేతనూ నా సంతానమైన చేతనులమీద వాత్సల్యంచేతనూ అందరూ నన్ను ఆశ్రయించవలెననే ఉద్దేశంతో వెనుక చెప్పిన పరత్వాన్నివదలకనే వసుదేవుడి కుమారుడిగా అవతరించిన నా అంతులేని సౌలభ్యాన్నీ సౌశీల్యాన్నీ తెలిసికొనలేదని భావం. ఈ విధంగా తెలిసికొనకపోవటానికి కారణమేమిటంటే, ఈ అజ్ఞానాన్నే కలిగించే భూమండలంమీద అజ్ఞానమనే చీకటిని తొలగించి సత్తునీ, అసత్తునీ (ఉన్నదానినీ , లేనిదానినీ; మంచినీ, చెడునీ;) విచక్షించటానికి ఉపకరించే శాస్త్రమనే దీపంతాలూకు సహాయం తీసుకొననందుననే అని స్పష్టం. ఈ విషయాన్నే భట్టరువారు "**హర్తుం తమః సదసదీ చ వివేక్తుమీశః మానం ప్రదీపమివ కారుణికో దదాతి** - అజ్ఞానాంధకారాన్ని తొలగించుకొనటానికీ, సత్తనీ, అసత్తనీ విచక్షణా జ్ఞానంతో తెలిసికొనటానికీ ఉపకరించే శాస్త్రాన్ని సర్వేశ్వరుడు హస్తదీపంవలె చూపి ప్రసాదించేడు" అని శ్రీరంగరాజస్తవం ఉత్తరశతకంలో ప్రసాదించేరుకదా! ఈ విధంగా తెలిసికొనకపోవటమనే అజ్ఞానం మాత్రమే కాదు, అన్యథాజ్ఞాన,విపరీతజ్ఞానములు వీరికి ఉన్నాయని శ్లోకపు పూర్వభాగంతో చూపుతున్నాడు. (**మాం అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే**) ఇతర ప్రాకృతులైన రాజకుమారులవలె. పూర్వజన్మలలో ఈవిధంగా జన్మించనివాడూ, ఇప్పుడు పుణ్యవిశేషంచేత ఈవిధంగా జన్మించినవాడిగా నన్నూ భావిస్తున్నారు. శాస్త్రవిశ్వాసం లేకపోయినా, ఇప్పుడు శ్రేష్ఠమైన కులంలో విశేషమైన జన్మని పొందినవారు పూర్వజన్మలలోకూడా ఈవిధంగా చాలా పుణ్యం చేసియుంటారు అనే నియమం లేదు. పూర్వజన్మలలో, చాలా పుణ్యం చేసినందువల్లనే, ఈ జన్మలో ఈవిధంగా జన్మించేరు అనే సామాన్యమానవుడి విశ్వాసాన్ననుసరించి, నేనుకూడా ఆవిధంగా పూర్వజన్మపుణ్యంవల్లనే వసుదేవుడి కుమారుడిగా విశేషమైన జన్మని పొందినవాడినని భావిస్తున్నారు అని భావం మూలప్రకృతి అనే అవ్యక్తం, దాని కార్యమైన వ్యక్తం మొదలైనవి

**భా॥ సర్వైః కర్మభిరారాధ్యోఽహం సర్వేశ్వరో వాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావః పరమకారుణ్యా దాశ్రితవాత్సల్యాచ్చ సర్వసమాశ్రయణీయత్వాయ అజహత్స్వభావ ఏవ వసుదేవసూనురవతీర్ణ ఇతి మమైవం పరం భావమవ్యయమనుత్తమ మజానన్తః ప్రాకృతరాజసూనుసమానం ఇతఃపూర్వ మనభివ్యక్తమిదానీం కర్మవశాజ్జన్మవిశేషం ప్రాప్య వ్యక్తిమాపన్నమ్- ప్రాప్తిం మామబుద్ధయో మన్యన్తే; అతో మాం నాశ్రయన్తే; న కర్మభిరారాధయన్తి చ॥ 24 ॥**

**భా॥కుత ఏవం న ప్రకాశ్యత ఇత్యత్రాహ-**

***నాహం ప్రకాశస్సర్వస్య యోగమాయాసమావృతః।***
***మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్॥ 25***

**భా॥ క్షేత్రజ్ఞసాధారణమనుష్యత్వాదిసంస్థానయోగాఖ్యమాయయా సమావృతోఽహం న**

మిత్యనయోరర్థాన్తరభ్రమవ్యుదాసాయాహ-**ప్రాకృతే**త్యాది। మన్దమతిబోధ్యతయా నిర్వ్యమానోర్థోత్రాయమేవ భవితు మర్హతీతి భావః। ఇతః పూర్వమనభివ్యక్తత్వమిదానీమవతారాద్వ్యక్తత్వమపి ప్రమాణసిద్ధమ్; *అబుద్ధయ ఇత్యనేన పరమాత్మతదవతారాదివిషయశ్రవణమననాదిరాహిత్యం వైలక్షణ్యజ్ఞాపకలిఙ్గదర్శనేఽపి, తదూహాశక్తివైకల్యం చ వివక్షితమ్। ఫలితమాహ- అత ఇత్యాది। ఆశ్రయణమత్ర (ప్రీతి)ప్రపత్తిపూర్వకభజనమ్, తదభావాచ్చ తదఙ్గతయా వర్ణాశ్రమాది ధర్మాన్, స్తుతినమస్కారాదీంశ్చ న కుర్వత ఇత్యాహ- **న కర్మభి**రితి॥ 24 ॥

25. తా.చం.॥ యది త్వమప్రతిహతసఙ్కల్పస్స్వాభిసంధికం సర్వసమాశ్రయణీయత్వాయావతీర్ణః, తర్హి కథం తత్ఫలాసిద్ధిరిత్యభిప్రాయేణ శఙ్కతే-**కుత** ఇతి। మాయాశబ్దస్తావద్విచిత్రసృష్టికరార్థవాచితయా ప్రాగేవ ప్రపఞ్చితః। త్రిగుణాత్మికయా మాయయా సమావృతత్వం తు పరావస్థావతారావస్థయోస్సాధారణం; అసాధారణశ్చావరణహేతురత్ర సంభవే వక్తుముచితః; సఙ్కల్పాదిశ్చ సాధారణః; యోగశబ్దోఽపి సంబన్ధే ప్రచురప్రయోగత్వాత్తదర్థః ప్రాప్తః; తత్సమ్బన్ధీ

ఈ ప్రకరణానికి కుదరనివి గనుక '**అవ్యక్తం**', '**వ్యక్తిమాపన్నం**' అని వాటిని చెప్పుతున్నట్టుగా చెప్పటం కుదరదు. వెనుక చెప్పినవిధంగా, అర్థం చెప్పుకోవాలి. '**అజానన్తః**' అని ఉత్తరార్ధంలో జ్ఞానాభావమనే అజ్ఞానం చెప్పబడింది. 'మన్యన్తే' అని పూర్వార్ధంలో స్వరూపస్వభావాలను యథావస్థితంగా తెలిసికొనకపోవటమనే అన్యథాజ్ఞాన, విపరీతజ్ఞానాలను చెప్తున్నది. మొదట నాలుగు శ్లోకాలలో చెప్పబడినవారు కొంచెం శాస్త్రజ్ఞానం కలవారు గనుక ఇతరదేవతలవలెనే నన్ను ఒక దేవతగానే తలుస్తున్నారు. వీరు అసలే శాస్త్రజ్ఞానం లేనివాళ్ళుగనుక, నన్ను అసలే తెలియనివాళ్ళు అని "**అల్పమేధసామ్**" అనీ, '**అబుద్ధయః**' అనీ పదాలకి అర్థం. ఈవిధంగా అసలే జ్ఞానంలేకపోవటంచేత, వెనుక చెప్పబడినవాళ్ళవలెనే, దేవతాంతరాలకంటే భిన్నమైన నన్ను ఆశ్రయించటం లేదు. "**తం తం నియమం**" అని చెప్పబడిన ఆ యా దేవతలను సంతోషపెట్టే కర్మలచేతనూ, నన్ను ఆరాధించటం లేదు. వీరిని నన్ను ప్రత్యక్షంగా ఆశ్రయించి ఆరాధించే శాస్త్రాధికారులనుగా చెయ్యటం నాకే చాలా కఠినమైనది. అందుచేతనే చెడిపోయినపిల్లవాడిని తిట్టి దిద్దుబాటు చేసే తండ్రివలె '**అబుద్ధయః**' అని తిట్టి దిద్దుబాటుచేయటానికి ప్రయత్నిస్తున్నాను. సాధ్యంకాకపోతే దండించి దిద్దుబాటుచేసే తండ్రివలె ఎన్నో జన్మలలో వీళ్ళని పాపఫలాన్ని అనుభవింపజేసి దిద్దటానికి ప్రయత్నిస్తున్నాను అన్నది శ్లోకానికి తాత్పర్యం. 24

25. ప్రతిపదార్థం: ***యోగమాయాసమావృతః అహం*** = మనుష్యశరీరగ్రహణమనే మాయచేత కప్పబడిపోయిన నేను, ***సర్వస్య*** = లోకంలోనున్న సామాన్యులకు ***న ప్రకాశః*** = (పరమాత్మగా) ప్రకాశించుట లేదు. ***మూఢః అయం లోకః*** = అజ్ఞానులైన ఈ లోకపు సామాన్యులు ***మాం*** = నన్ను ***అజం*** = (కర్మకారణమైన) జన్మములేని కారణవస్తువుగను, ***అవ్యయం*** = ఎటువంటి అసంపూర్తులు లేని సర్వేశ్వరుడిగను, ***న అభిజానాతి*** = పరిశీలించి తెలిసికొనుట లేదు.

వ్యా. అప్రతిహతసంకల్పుడవైన నువ్వు, నీ సంతానమైన చేతనులు నిన్ను ఆశ్రయించేటట్లు చేయటానికే

**సర్వస్య ప్రకాశః। మయి మనుష్యత్వాదిసంస్థానదర్శనమాత్రేణ మూఢోऽయం లోకో మామతివాయ్వింద్రకర్మాణ మతిసూర్యాగ్నితేజసముపలభ్యమానమపి అజమవ్యయం నిఖిలజగదేకకారణం**

చార్థసిద్ధః; సచాత్రౌచిత్యాత్ప్రదేశాన్తరేషు ప్రదర్శితసిద్ధత్వాచ్చ మనుష్యాదిసంస్థానవేష(విశేష)భాషాదిరేవ; తేనైవేన్ద్రజాల-మాయావ్యవచ్ఛేదోऽపి సిద్ధః ఇత్యభిప్రాయేణాహ-**మనుష్యత్వాదీ**తి। ప్రకాశః, పరస్వభావేనేతి శేషః। తర్హి తవైవాయం దోష ఇత్యత్రోత్తరం **మూఢోऽయ**మిత్యాది। అధిగమ్యత్వాయాపాదితం మనుష్యత్వాదికం దుర్మతీనాం పరిత్యాగహేతు రభూత్; నచ పారమేశ్వరస్వభావో మయా సర్వస్తిరోహితః; లోకోత్తరకర్మతేజఃప్రభృతీనాం ప్రకాశనాత్। కింత్వయం మన్దో లోకో యత్కించిత్సాధర్మ్యాద్ధనావృతే మయూఖమాలిని ఖద్యోతభావమవగచ్ఛతీత్యభిప్రాయేణాహ-**మయీ**తి। మూఢః- మయి మనుష్యత్వాదిభ్రమవిశిష్ట ఇత్యర్థః। *మామితి తదానీన్తనోపలభ్యమానాకారనిర్దేశ సామర్థ్యాత్ప్రదేశాన్త-రోక్తత్వా చ్చ **అతివాయ్వింద్రకర్మాణ**మిత్యాద్యుక్తమ్। పరావస్థాస్యాజ్ఞానం సర్వేషాం ప్రాప్తమేవ హి। ఇహతు *పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్(24) ఇతి మనుష్యత్వే పరత్వస్యాజ్ఞానముచ్యతే; తత్ర ప్రతిషేధ్యస్య జ్ఞానస్య

వీరు కంటితో చూడదగినట్లు నువ్వు అవతరించినపుడు, వీరు నిన్ను తెలిసికొనటానికి ఆటంకమేమి? నీ సంకల్పము నెరవేరుట లేదే ఎందువలన? అనే ప్రశ్నలకి సమాధానం ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (**యోగమాయా సమావృతః అహమ్**) జీవులకే తగిన మనుష్యాకారముతో జన్మించి వారికున్నటువంటి రూపముతోనే యుండుట అను ఆశ్చర్యకరమైన మాయాయోగముచేత చుట్టబడిన నేను. "యోగమాయ" అని యోగనిద్ర అనే ఆభాసనిద్ర ప్రసిద్ధమైనప్పటికీ, అది ఈ ప్రకరణానికి కుదరదు గనుక, యోగము అనే ఆశ్చర్యకరమైన ప్రవృత్తి అనే ఇక్కడ 'యోగమాయ'పదానికి అర్థం చెప్పుకోవాలి. "**సంభవామి ఆత్మమాయయా**"(4-6), "**మమ మాయా**"(7-14), "**మాయయా అపహృతజ్ఞానాః**"(7-15) ఇత్యాదిస్థలాల్లో విచిత్రసృష్టిని చేయటం అనే కార్యమే మాయాశబ్దంచేత చెప్పబడింది. "**మమ మాయా**" అన్నప్పటివలెనే త్రిగుణమయమైన ప్రకృతిని ఇక్కడ మాయాశబ్దార్థంగా చెప్పాలనుకుంటే, దానివలన కప్పబడిపోవటం పరవాసుదేవత్వానికీ, అవతారవాసుదేవత్వానికీ సమానం గనుక అవతారదశ దాచబడటానికి తగిన కారణాన్నే చెప్పవలసిన ఈ ప్రకరణానికి కుదరదు. "**ఆత్మమాయయా**"(4-6) అన్నప్పుడు, మాయ అనబడే సంకల్పం అన్ని దశలకీ సాధారణమైనది గనుక వెనుక చెప్పిన కారణంచేతనే దాన్నికూడా మాయాశబ్దానికి అర్థంగా చెప్పటం కుదరదు. యోగశబ్దమూ ప్రకరణవిరుద్ధం గనుక కర్మ-యోగాదులనూ చెప్పటం కుదరదు. కనుక, "చేరుట" అనే ప్రసిద్ధమైన అర్థాన్నే చెప్తున్నట్టుగా గ్రహించాలి. ఇట్లా సమావృతుడుగా చెప్పబడే కృష్ణుడికి ఆశ్చర్యసృష్టికరమైన ఏదో ఒకదానితో చేరియుండటమే ఇక్కడ చెప్పబడాలి అని స్పష్టమైనప్పుడు ఇతిహాసపురాణాల్లో, ఈ గీతాశాస్త్రంలో స్పష్టంగా ప్రకాశిస్తూండే ఆశ్చర్యకరమైన వేషం, మాట, క్రియ మొదలైనవాటిని కలిగిన మనుష్యరూపధారణమే ఇక్కడ "యోగమనే మాయ" అని చెప్పబడుతున్నట్లు గ్రహించటమే తగినది. ఈ మనుష్యరూపం ఇంద్రజాలంవంటి మిథ్యగనుక మాయ అనబడుతున్నది అని చెప్పే అద్వైతులు చెప్పటమూ ఇక్కడ కుదరనిదే అని నాలుగవ అధ్యాయప్రారంభంలోనే వివరంగా నిరూపించబడిందని ఇక్కడ అనుసంధేయం. (**సర్వస్య న ప్రకాశః**) లోకంలో సామాన్యులకి నేను పరత్వం గలవాడినిగా సమూలంగా ప్రకాశించటం లేదు. 20వ శ్లోకంనుంచి 4 శ్లోకాలలో చెప్పబడిన అల్పజ్ఞానులకి కొంచెం తెలుస్తూన్నందువల్లనూ, ఐశ్వర్యార్థులు మొదలైనవారికి క్రమంగా తెలియచెయ్యటంచేతనూ, వాళ్ళకంటే సామాన్యశాస్త్రజ్ఞానం లేనివారే ఇక్కడ సర్వశబ్దంచేత చెప్పబడుతున్నారు. ఇది నీ దోషమై, నీకుతెలియక ప్రకాశించటం లేదా అని నువ్వు అనుకుంటే, నాలో క్రాశం లేకపోవటం అనే దోషం లేదు. వారిలోని అజ్ఞానమనే దోషంవలననే నేను ప్రకాశించటం లేదు అని చూపుతున్నాడు శ్లోకం ఉత్తరార్ధంతో- (**మూఢః అయం లోకః**) అజ్ఞానియై, తనకి జ్ఞానం లేదనికూడా తెలియక అయ్యో ఒక నిధిని పోగొట్టుకుంటున్నామే అనే వ్యథ కూడా లేనివారు ఈ లోకులు. వీరినే " **అఱివినాల్ కుఱైవిల్లా అకల్ ఞాలత్తవర్**- జ్ఞానాపేక్షలేనందున లోటులేదనే బాధకూడా లేని విశాలమైన భూలోకవాసులు" (తి.వా.మొ.4-8-6) అన్నారు నమ్మాళ్వారు. (**మూఢః**) నా మనుష్యరూపాన్నే చూసి భ్రమిస్తున్నారని భావం. (**మాం నాభిజానాతి**) నన్ను జాగ్రత్తగా పరిశీలించి చూడలేదు. శాస్త్రజ్ఞానం లేదుగనుక తెలిసికొనలేదంటే, ప్రత్యక్షంగా

**సర్వేశ్వరం మాం సర్వసమాశ్రయణీయత్వాయ మనుష్యత్వసంస్థానమాస్థితం నాభిజానాతి॥ 25**

ప్రసఙ్గార్థం లిఙ్గోక్తిరియమ్। నిరతిశయదీప్తియుక్తత్వమపి జగత్కారణపరమపురుషాసాధారణధర్మతయా వేదాన్తేషు నిర్ణీతమ్। అతివాయ్విన్ద్రకర్మత్వం చ సర్వనియన్తృత్వలిఙ్గమ్। *మామజమిత్యనేన ఫలితమాహ- **నిఖిలజగదేకకారణ**మితి। *అవ్యయమిత్యనేన లబ్ధమాహ-**సర్వేశ్వర**మితి। స్వరూపతో ధర్మతశ్చ నిర్వికారత్వం హి తస్యావ్యయత్వమ్। ఏతేన *అజోऽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోऽపి సన్నితి(4.6) ప్రాగుక్తసూచనం వా। అజమవ్యయం నాభిజానాతి, కిన్తు

నన్ను చూసి, కాస్తంత ఆలోచించైనా తెలుసుకొనవచ్చునే, కాని అదీ లేదంటున్నాడు. (**న అభిజానాతి**) అసలు తెలిసికొనటం లేదనే అర్థం చెప్పవచ్చు. 20వ శ్లోకంనుంచి 4శ్లోకాలతో చెప్పబడిన అల్పజ్ఞానులు కొంచెమైనా తెలుసుకొంటున్నారు. కాని వీరు ఆమాత్రంకూడా తెలిసికొనటం లేదని భావం. నీ సౌలభ్యాన్ని వీరు తెలిసికొన్నారా? అంటే, పరత్వాన్ని అసలే తెలిసికొనటం లేదే, సౌలభ్యాన్ని తెలిసికొనటం నన్ను చేజార్చుకొన్నందువల్లనే గదా! అంటున్నాడు. (**అజం అవ్యయం నాభిజానాతి**) వీరికి సులభుడుకావటానికి నేను కావాలని అవతరించినా, కర్మవశమైన జన్మ నాకు లేదని వీరికి తెలియదు. పరత్వాన్ని పూర్తిగా దాచివేయనందువలన "**అతివాయ్విన్ద్రకర్మాణం అతిసూర్యాగ్నితేజసమ్**–వాయువు ఇంద్రుడు మొదలైన దేవతలకంటెను విశిష్టమైన కార్యాలను చేసేవాడూ, సూర్యుడు, అగ్ని మొదలైనవారికంటే విశేషమైన తేజస్సు గల ఇతడిని" అని తెలివిగలవారు చెప్పుకొనేవిధంగా ప్రత్యక్షంగా కనబడుతున్న నా పరత్వాన్ని చూచి, నేనే సర్వజగత్తుకీ కారణుడనైన సర్వేశ్వరుడనీ, అందరూ నన్ను ఆశ్రయించటానికి మనుష్యరూపాన్ని ధరించినవాడిని అనిన్నీ వీరు తెలుసుకొనటం లేదు. (**నాభిజానాతి**) నా పరవాసుదేవదశని ఈ లోకంలోనున్న అందరూ ప్రత్యక్షంగా తెలుసుకొనలేదు. అది న్యాయం. కాని వీరుమాత్రం మనుష్యుడిగా అవతరించి ప్రత్యక్షంగా కనబడుతున్న నా మనుష్యత్వే పరత్వాన్నీ తెలిసికొనలేదు. (**అజం నాభిజానాతి**) ఇచ్ఛచేత పొందే జన్మగనుక కర్మకారణంగా కలిగే జన్మ లేనివాడు అని తెలిసికొనటం లేదని గ్రహించాలి. (**అజమవ్యయం**) "**అజోపి సన్నవ్యయాత్మా**" (4–6) అన్నప్పుడు చెప్పబడినట్లుగా అవతారదశలోకూడా (కర్మకారణంగా వచ్చిన)జన్మలేనివాడు, దోషరహితుడుగా ఉన్నాను అనేవిషయంకూడా వీరికి తెలియలేదు అని అంటున్నట్లు. ఈ విధంగా నా మనుష్యత్వే పరత్వాన్ని తెలియనందున వీరు నన్ను కర్మవశంచేత పుట్టే జీవులలో ఒకడిగానూ, అందుచేత కలిగిన జ్ఞానసంకోచాదిదోషాలు గలవాడిగనే భావించి స్వరూపనాశాన్ని పొందుతున్నారని భావం. 25.

26. ప్రతిపదార్థం **అర్జున** = అర్జునా! **సమతీతాని** = గడచినకాలంలోవారును, **వర్తమానాని** = వర్తమాన కాలపువారును, **భవిష్యాణి చ** = రాబోయే కాలపువారును అయిన **భూతాని** = అందరు బద్ధజీవులను **అహం** = నేను, **వేద** = తెలుసుకొన్నాను. **మాం తు** = నన్ను మాత్రం **కశ్చన** = (వీరిలో) ఎవరును **న వేద** = యథార్థంగా తెలిసికొనటం లేదు.

వ్యా. ఈ లోకంలో ఈ కాలంలో సామాన్యులు నన్ను సమూలంగా తెలిసికొనటం లేదు అన్నాడు వెనుకటి శ్లోకంలో. భవిష్యత్తు, వర్తమానం, భూతకాలం అనే మూడుకాలాల్లోనూ వారిలో కొందరిలో ఎవరైనా ఎప్పుడైనా నిన్ను యథావస్థితంగా తెలుసుకొన్నారా? అంటే, దేవతాంతరభక్తులు, ఐశ్వర్యార్థులు, కైవల్యార్థులు, జ్ఞానులు అనే మిగతావారు ఒకరికంటె ఒకరు నా గురించిన జ్ఞానం ఎక్కువగా నున్నవారైనప్పటికీ, ఎప్పటికీ నన్ను యథావస్థితంగా తెలిసినవారు, వాళ్ళలోకూడా ఒకడైనా ఎప్పుడూలేదు. "కశ్చిత్ మాం వేత్తి తత్వతః" అని 3వ శ్లోకంలో ప్రసాదించిన దానికి ఈ శ్లోకం వివరణంగా ఉన్నది. (**సమతీతాని వర్తమానాని భవిష్యాణి చ భూతాని అహం వేద**) భూతకాలం, వర్తమానం, భవిష్యత్తు అనే మూడుకాలాల్లోనూ ఉన్న జీవులని నేను ఎరుగుదును. 'సమతీతాని' అని గడచిన కాలంలోనివారిని చెప్పటంచేత, 'భూతాని' అని గడచిపోయినకాలంలో ఉన్నవారిని చెప్పదు. పంచభూతాలూ ప్రకరణానికి కుదరవు గనుక, భూతశబ్దానికి అర్థం కానేరవు. "**మాం తు వేద న కశ్చన**" అని వెనుక "వీరిలో ఎవరును నన్ను తెలియలేకపోతున్నారు అనటం చేత, చేతనాచేతనాలైన సత్తాయోగియైన

**వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున।**
**భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన॥ 26**

**భా॥ అతీతాని వర్తమానాన్యనాగతాని చ సర్వాణి భూతాన్యహం వేద- జానామి। మాం తు వేద న కశ్చన- మయానుసంధీయమానేషు కాలత్రయవర్తిషు భూతేషు మాం- ఏవంవిధం వాసుదేవం సర్వసమాశ్రయణీయత్వాయావతీర్ణం విదిత్వా మామేవ సమాశ్రయన్ న కశ్చిదుపలభ్యత ఇత్యర్థః। అతో జ్ఞానీ సుదుర్లభ ఏవ ॥ 26 ॥**

పురుషాన్తరవత్కర్మాధీనజన్మానం జ్ఞానసఙ్కోచాదిమన్తం జానాతీతి శేషః॥ 25 ॥

26.తా.చం.। అయం లోకో నాభిజానాతీత్యేతావతా వర్తమానమాత్రపరత్వం నాశఙ్కనీయం; కిం తు త్రైకాల్యవర్తీన్యపి భూతాని న జానన్తీత్యుచ్యతే- *వేదాహమిత్యాదినా । అత్ర అతీతానీతి పృథఙ్నిర్దిష్టత్వాత్ భూతాని ఇత్యేతత్ క్షేత్రజ్ఞపరమ్। స్వస్య సర్వజ్ఞత్వమత్ర కిమర్థముచ్యత ఇత్యత్రాహ-**మయేతి** తద్వేదనఫలం హి తదేకసమాశ్రయణమితి దర్శయితుం- **మామేవ సమాశ్రయన్నిత్యుక్తమ్।** పరమప్రకృతేన సఙ్గమయతి- **అత** ఇతి॥26॥

(సత్తగలవియైన) సమస్తపదార్థములను భూతశబ్దములచేత చెప్పటమూ కుదరదు. కనుక, ప్రాకృతశరీరంతోనున్న చేతనులైన బద్ధజీవులని మాత్రం ఇక్కడ భూతశబ్దం చెప్పుతనున్నట్లుగా గ్రహించాలి. ఈ విధంగా "జీవులందరినీ నేను తెలిసినవాడను" అని చెప్పటం ఎందుకు అంటే "వీరిలో ఏ ఒక్కడూ కూడా నన్ను తెలిసికొనినవాడు కాడు." అని నాలుగవ పాదంలో నిశ్చయించి చెప్పటం తనకే సాధ్యం అని చూపటానికి అని చెప్పుకోవాలి. (మాం తు వేద న కశ్చన) నన్ను యథావస్థితంగా సర్వకాలమూ తెలిసినవాడు ఎవడూ లేడు. శాస్త్రజ్ఞానంలేని సామాన్యులు నన్ను మనుష్యుడిగానే అనుకొనటంవలన అసలే తెలిసికొనలేదు. అల్పజ్ఞానులైన దేవతాంతరభజన పరులు నన్ను ఒక దేవతగానే తెలిసినవారు గనుక కొంచెం తెలిసికొంటున్నారు. దేవతలకి నాయకుడిని అని తెలిసినప్పటికీ నన్ను ప్రాప్యమని తెలియక వేరొకదానిని ప్రాప్యంగా భావించి దానికి ఫలప్రదసాధనంగా మాత్రమే నన్ను భావించే ఐశ్వర్యకైవల్యార్థులుకూడా అరకొరజ్ఞానంగలవారుగానే ఉన్నారు. నన్నే ప్రాప్యంగా, ఫలప్రదసాధనంగా తెలిసీ, నన్ను ఫలకరణసాధనంగా తెలియక తన ప్రయత్నమైన కర్మజ్ఞానభక్తులను ఫలకరణ సాధనంగా భ్రమించిన ఉపాసక-జ్ఞానికూడా జ్ఞానంలో కొఱతగలవాడిగనే ఉన్నాడు. నన్నే ప్రాప్యంగానూ, ప్రాపకంగానూ ఇతరములైన సమస్తముగానూ తెలిసి ఆశ్రయించే మహాత్ముడైన జ్ఞానికూడా ఆవిధంగా తెలిసికొనటానికి పూర్వం తత్త్వజ్ఞానం లేనివాడుగనే ఉన్నాడు గనుక అతడుకూడా సర్వదా నన్ను యథావస్థితంగా తెలిసినవాడు కాడు- అని భావం. ఈ విధంగా, మహాత్ముడైన జ్ఞాని నాకుకూడా దుర్లభుడు గనుక, అటువంటివాడు లభిస్తే, ఆ క్షణంలోనే "సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" (18-66) అని అతడి విషయంలో సంకల్పించి, అతడికి తరువాతి జన్మలని ఇచ్చి నా లాభాన్ని వదలుకొనకుండా "మరణమానాల్ వైకున్దమ్ కొడుక్కుమ్" అని చెప్పినట్లుగా మరణంకాగానే వైకుంఠాన్ని ఇచ్చి అతడిని నిరంతరంగా పొంది నేను ఆనందిస్తాను అన్నది ఈ శ్లోకంనుండి స్పష్టమయే అర్థం. ఇది చరమశ్లోకంలో స్పష్టమౌతుంది. (అర్జున) శుద్ధమైన వర్ణంగలవాడవైన నువ్వు నాకే లభించటానికి తగిన పరిశుద్ధమైన మనసుగల మహాత్ముడైన జ్ఞానివి కావలెను అని అంటున్నాడని భావము. 26.

27. ప్రతిపదార్థం:-*భారత* = భరతకులోద్భవా! *పరన్తప* = శత్రువులను తపింపచేయువాడా! *ఇచ్ఛాద్వేష సముత్థేన* = (ప్రాకృతవిషయములలో)కొన్నింటిని గురించిన కోరికచేతను, కొన్నింటిని గురించిన ద్వేషముచేతను కలుగునట్టి *ద్వన్ద్వమోహేన* = సుఖదుఃఖాదిమోహములను కలిగించు తన కోరికలజ్ఞానముచేత *సర్వాభూతాని* = సర్వబద్ధజీవులును *సర్గే* = జన్మించుటతోడనే *సమ్మోహం యాన్తి* = గొప్ప భ్రాన్తిని పొందుచున్నారు.

వ్యా.- ఈవిధంగా త్రికాలాల్లోనూ ఉన్నవారందరును తనని ఎల్లప్పుడూ ఉన్నవాడిని ఉన్నట్టుగా తెలిసికొనక

**భా॥ తథా హి-**

**ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ।**

27. తా.చం॥ ఏవం జ్ఞానినో దౌర్లభ్యాయ కాలత్రయవర్తిసర్వభూతసాధారణం భగవదజ్ఞానకారణమ్ *ఇచ్ఛేతి శ్లోకేనోచ్యతే ఇత్యభిప్రాయేణాహ-**తథా హీ**తి। పదార్థమన్వయార్థం చ దర్శయతి-**ఇచ్ఛాద్వేషాభ్యా**మితి। ఇచ్ఛాద్వేషాభ్యాం సముత్తిష్ఠతీతి ఇచ్ఛాద్వేషసముత్థః। నను జన్మకాల ఏవ ఇచ్ఛాద్వేషాకారణాభావాత్ న సంభవతః; సంభవన్తౌ వా భగవద్విషయౌ కిం న స్థాతామ్? నచేచ్ఛాద్వేషమాత్రేణ శీతోష్ణాదేరుత్థానం, తస్య చ హేమన్తధర్మాది-స్వకారణాధీనత్వాత్। ద్వన్ద్వస్య చ కథం మోహశబ్దార్థతా? మోహేన మోహం యాన్తీత్యాత్మాశ్రయాదిప్రసఙ్గః। ఇచ్ఛాద్వేషావేవ

పోవటానికి కారణాన్ని ఈ శ్లోకంలో చెప్పటంద్వారా జ్ఞాని ఎంతో దుర్లభుడని వెనుకచెప్పినదానిని దృఢపరుస్తున్నాడు. (**ఇచ్ఛాద్వేషసముత్థేన**)అనాదికాలంగా ఈ జీవులకి ప్రాకృతవిషయాలమీద కలిగియున్న కోరికల, ద్వేషాలవలన కలిగిన. (**ద్వన్ద్వమోహేన**) వీరిని మోహింపజేస్తున్న త్రిగుణాత్మకాలైన విషయాలని పట్టియున్న శీతోష్ణ, సుఖదుఃఖ, లాభాలాభ, జయాపజయాది ద్వంద్వాలవలన. ఇచ్ఛాద్వేషాలుకూడా ద్వంద్వాలలో ఒకటైనా, మిగతా ద్వంద్వాలకంటే వీటిని వేరే ఎత్తి చూపటం, అవి మిగతా ద్వంద్వాలకి కారణమైనందువల్లనే అని 'సముత్థేన' అనే పదం చూపుతున్నది. (**సర్వభూతాని సర్గే సంమోహం యాన్తి**) ఈ సమస్తజీవులున్నూ తాము పుట్టినప్పుడే ఈ ప్రాకృతవిషయాలలో నిశ్చయంగా ఇచ్ఛాద్వేషాలను కలిగినవాళ్ళే అవుతున్నారు. నన్ను చేరితే సుఖాన్నే పొందుతారు, నన్ను విశ్లేషిస్తే దుఃఖాన్నే సహజంగా పొందుతారనే జ్ఞానమూ సహజంగా ఉండదు. జ్ఞానిమాత్రం నన్ను పొందినందువలన ఆనందాన్నీ, నన్ను విశ్లేషిస్తే దుఃఖాన్నీ సహజంగా పొందుతాడు. కాని, పుట్టినప్పుడు అటువంటి స్వభావంతో పుట్టడు. అయినా, పుట్టిన తరువాత, సదాచార్యకటాక్షం మొదలైనవాటివలననే జ్ఞానియైనాడు, చాలా దుర్లభుడు అని భావం. ఈ విషయాన్ని ఇంకా వివరించటానికి ఈ శ్లోకం మరొకసారి వివరించబడుతున్నది. (**ఇచ్ఛాద్వేష**) "జానాతి, ఇచ్ఛతి, యతతే"(తెలుసుకొనుచున్నాడు, కోరుచున్నాడు, ప్రయత్నము చేయుచున్నాడు) అనే మూడింటికీ ఇది ఉపలక్షణం. **ఆదావీశ్వరదత్తయైవ పురుషః స్వాతంత్ర్యశక్త్యాస్వయం తత్తత్ జ్ఞానచికీర్షణప్రయతనాన్యుత్పాదయన్ వర్తతే।** (తత్త్వసారమ్) సర్వేశ్వరుడు ఇచ్చిన స్వాతంత్ర్యశక్తివలన జీవుడు ప్రతీకర్మనీ చేసేటప్పుడును, ప్రథమక్షణంలో తానే ప్రతి జ్ఞానేచ్ఛాప్రయత్నాలను చేస్తున్నాడు.) అని చెప్పబడినప్రకారం అనాదిగా సర్వేశ్వరుడు ప్రసాదించిన స్వాతంత్ర్యశక్తితో ప్రాకృతవిషయాలని గురించిన జ్ఞానం, ఇచ్ఛాద్వేషాలు, వాటికి తగినట్లుగానే ప్రయత్నం అనేవాటినే ఈ జీవులు పెంచుకొంటూ వస్తున్నారు. వీరు చేసే కర్మమైన దీని ఫలం ఏమిటి అంటే – (**సముత్థేన ద్వంద్వమోహేన**) ఆ కర్మము పుణ్యమై ప్రాకృతాలైన పశుపుత్రాన్నాదులతో సంబంధంకలిగితే సుఖమూ, ఆ కర్మ పాపమై శత్రువులు, అగ్ని, నీరు మొదలైనవాటితో సంబంధంకలిగితే దుఃఖమూ కలుగుతాయి. ఆ పుణ్యపాపరూపకర్మలచేతనే శీతోష్ణ, లాభాలాభ, జయాపజయాది ద్వంద్వాలు కలుగుతాయి. ఈ ద్వంద్వాలు ఇంకా ఇంకా త్రిగుణమయమైన ప్రాకృత విషయాల్లోనే ఇచ్ఛాద్వేషాలను కలిగేటట్లు వీరిని భ్రమింపజేస్తాయి. ఈ విధంగా పుణ్యపాపకర్మలు పెరిగిపోయి ప్రాకృతవిషయాల్లోనే అనాదివాసన కలుగుతున్నది. (**సర్వభూతాని సర్గే సంమోహం యాన్తి**) ఆ అనాదివాసనవలన జ్ఞానేచ్ఛాప్రయత్నాలను చెయ్యటానికి సాధ్యంకాని జననకాలంలోనే వీరికి ప్రాకృతవిషయాలమీద ఇచ్ఛాద్వేషాలు, దృఢమైన స్వభావాన్ని కలిగిస్తాయి. అందుచేత నాతో చేరితే(సంశ్లేషం కలిగితే) సంతోషం కలగటం, నన్ను వదలి దూరమైతే (విశ్లేషిస్తే) దుఃఖాన్ని పొందటమూ అనే జ్ఞానియొక్క స్వభావం జననకాలంలో ఎవరికీ కలగకుండా పోతున్నది. పుట్టిన తరువాత పుణ్యాధిక్యతచేత కలిగే సదాచార్యకటాక్షం మొదలైన వాటివలన వీరిలో కొంతమంది మాత్రమే మహాత్ములైన జ్ఞానులౌతున్నారు అని భావం. (**ద్వంద్వమోహేన సమ్మోహం యాన్తి**) మోహంచేత మోహాన్ని పొందుతున్నారు అని ఆత్మాశ్రయదోషం లేకుండా ఉండటానికి మోహనమైన (మోహాన్ని కలిగించే) ద్వంద్వంచేత బలమైన మోహాన్ని పొందుతున్నారని అర్థం చెప్పబడుతున్నది. (**సర్గే**) ఈ విధంగా అనాదిగా

**సర్వభూతాని సంమోహం సర్గే యాన్తి పరన్తప॥ 27**

**భా॥ ఇచ్ఛాద్వేషాభ్యాం సముత్థితేన శీతోష్ణాది ద్వన్ద్వాఖ్యేన మోహేన సర్వభూతాని సర్గే–జన్మకాల ఏవ సంమోహం యాన్తి। ఏతదుక్తం భవతి– గుణమయేషు సుఖదుఃఖాదిద్వన్ద్వేషు పూర్వపూర్వజన్మని యద్విషయావిచ్ఛాద్వేషావభ్యస్తౌ; తద్వాసనయా పునరపి జన్మకాల ఏవ తదేవ ద్వన్ద్వాఖ్యమిచ్ఛాద్వేష–విషయత్వేన సముత్థితం భూతానాం మోహనం భవతి; తేనమోహేన స్వభూతాని సంమోహం యాన్తి;**

---

ద్వన్ద్వశబ్దేన గృహ్యేతే; అతో ద్వన్ద్వనిమిత్తో మోహో ద్వన్ద్వమోహ ఇత్యాది పరవ్యాఖ్యానం చ పునరుక్త్యాదిదుస్థమ్। ఏతేన సుఖం మే భూయాత్, దుఃఖం మా భూదిత్యభినివేశో ద్వన్ద్వమోహ ఇత్యపి మన్దమిత్యాదికమాశఙ్క్యాహ– **ఏతదుక్తం భవతీ**తి। జన్మాన్తరవాసనాఖ్యం కారణమస్తి; వాసనాయాశ్చ స్వకారణస్వభావవిషయత్వాదిచ్ఛాద్వేషయోర్న భగవత్సంశ్లేష–విషయత్వప్రసఙ్గః । ఉత్థానం చేచ్ఛాద్వేషవిషయతయా స్ఫురణమేవ । మోహశబ్దస్య కరణే వ్యుత్పత్త్యా ద్వన్ద్వే ప్రయోగః। మోహకారణస్య మోహజననే చ నాత్మాశ్రయాదిరితి భావః। అభోగ్యే భోగ్యతాబుద్ధిరద్వేష్యే చ ద్వేష్యతాబుద్ధిరిహ సంమోహ ఇత్యభిప్రాయేణాహ– తద్విషయేతి। ఏవంవిధసంమోహవశాదిచ్ఛాద్వేషయోస్సాక్షాత్ప్రాప్తవిషయపరిత్యాగం దర్శయతి– **న మత్సంశ్లేష**ేతి। ఉచితవిషయేచ్ఛాద్వేషశాలినం సుదుర్లభం జ్ఞానినం తద్వ్యతిరేకప్రకాశనాయ దర్శయతి– **జ్ఞానీ**

---

పెరుగుతూవస్తున్న పుణ్యపాపకర్మలలో ప్రకృతిసంబంధమున్నవారికి పాపమే సహజంగా లభించటంవలన బద్ధజీవులలో సామాన్యమైనవారు పాపాధిక్యతవలన వెనుక చెప్పబడిన "**అబుద్ధయః**" అనబడిన మహాపాపులైన అజ్ఞానులుగానూ, వారిలో మరికొంచెం మంచి పాపులైనవారు అల్పమేధస్సుగలవారిగానూ జననకాలంలో పుడుతున్నారు అని భావం. పుట్టిన తరువాత మహాత్ములైన జ్ఞానులుకూడా పుట్టుతున్నప్పుడు నన్ను యథావస్థితంగా తెలియనివారుగనే ఉన్నారు గనుక "నన్ను త్రికాలాల్లోనూ ఉన్నవాడెవడూ ఎల్లప్పుడూ యథావస్థితంగా(ఉన్నది ఉన్నట్టుగా) తెలిసికొనటం లేదు" అని వెనుకటి శ్లోకంలో చెప్పినది సరిగ్గా చెప్పినదే అని భావం. ఈవిధంగా పుడుతున్నప్పుడే ఒక మహాత్ముడిగాఎవడూ లేడు అనే దుర్భిక్షంకలగకూడదని భావించి తన నిరంకుశస్వాతంత్ర్యంచేత సర్వేశ్వరుడు "**పొలిగ పొలిగ పొలిగ** – వృద్ధి, వృద్ధి, వృద్ధి" అనిగాని "జయజయజయ" అనిగాని అన్నట్లుగా లోకాన్ని విశేషంగా దిద్దుబాటుచేయటానికి నమ్మాళ్వారులకి గర్భంలో ఉన్నప్పుడే నిర్హేతుకంగా అజ్ఞానగంధ–రహితమైన భక్తిరూపాపన్న జ్ఞానాన్ని ప్రసాదించి, జననకాలంలోనే వారిని జ్ఞానాన్ని కప్పివేసే శఠవాయువుని కోపించుకొనే శఠకోపులుగా చేసి సర్వకాలమూ ధారక,పోషకభోగ్యములన్నీ కృష్ణుడే అనే జ్ఞానినిగా చేసియున్నాడు అన్నది తెలిసికొనదగును. "*మాం తు వేద న కశ్చన*" అనే సామాన్యవిధికి నమ్మాళ్వారులు భిన్నమైనవారు అని తెలియ దగును. (**భారత**)భరతకులంలో ఉదయించినవాడా! నేను ఇంతవరకూ తెలిపిన దుర్లభుడైన జ్ఞానిగా కావాలని భావం. (పరంతప) బాహ్యశత్రువులను అణిచిపెట్టి, వారివలన కలతచెందని నువ్వు నీ అంతశ్శత్రువులైన ఇచ్ఛాద్వేషాలనూ ద్వంద్వమోహాలనూ నియంత్రించి వాటివలన చెదరకుండా ఉండవద్దా అని భావం. ఈవిధంగా ఈ శ్లోకంతో సర్వేశ్వరుడు ప్రథమప్రవృత్తిలో ప్రసాదించిన స్వాతంత్ర్యంతో జీవులందరూ పుణ్యపాపకర్మలను చేసి దాని ఫలమైన ద్వంద్వాల్లో ఉండటంచేతనే జన్మసమయంలోనే జ్ఞానిగా జన్మించటంవీలుకాలేదని చూపేడు. ఇట్లు ఇంతవరకూ జ్ఞానియొక్క దౌర్లభ్యత తెలుపబడినది. 27

28. ప్రతిపదార్థం:–**పుణ్యకర్మణాం యేషాం తు జనానాం** = పుణ్యకర్మలను అధికంగా చేసిన ఏ జీవులకు **పాపం అన్తగతం** = (వెనుకటి శ్లోకంలో చెప్పబడిన) పాపముయొక్క అంతమును దగ్గరచేస్తున్నదో, **తే** = వారు, **ద్వన్ద్వమోహనిర్ముక్తాః** = (వారి పుణ్యానికి తగిన) భ్రమింపజేసే ద్వంద్వం, ఫలాలను పొందాలనే ఆశనుండి కొంచెంకొంచెంగా విడిపించబడినవారై **దృఢవ్రతాః** = (పుణ్యాధిక్యానికి తగిన ఐశ్వర్యం, కైవల్యం, భగవత్ప్రాప్తి అనేవాటిని పొందాలి అని) దృఢమైన సంకల్పంగలవారై **మాం భజన్తే** = (ఆ ఫలములను పొందుటకొఱకు) నాపై భక్తిని కలిగియుంటున్నారు.

**తద్విషయేచ్ఛాద్వేషస్వభావాని భవన్తి, న మత్సంశ్లేషవియోగసుఖదుఃఖస్వభావాని। జ్ఞానీ తు మత్సంశ్లేషవియోగైకసుఖదుఃఖస్వభావః; న తత్స్వభావం కిమపి భూతం జాయతే-ఇతి॥ 27**

**త్వి**తి। జ్ఞానీ తు పరమైకాన్తీ తదాయత్తాత్మజీవనః । తత్సంశ్లేషవియోగైకసుఖదుఃఖస్తదేకధీః ॥(29) ఇతి **సంగ్రహః** । తద్వ్యతిరేకమేవ భూతానాం జన్మసిద్ధం దర్శయతి- న తదితి ॥ 27॥

28.తా.చం.॥ యద్యేవం సర్వభూతాని సంమోహం యాన్తి; తర్హి భగవదుపాసనం కదాచిదపి న స్యాత్; అతః *చతుర్విధా భజన్తే మామిత్యాదినోక్తం చానుపపన్నం స్యాదిత్యత్రోత్తరం-*యేషాం త్విత్యాది। పుణ్యకర్మణాం ఇత్యేతత్పాపనివృత్తిహేతుపరమ్। తథా చ శ్రుతిః *ధర్మేణ పాపమపనుదతి (నా.50) ఇతి। జనశబ్దశ్చ జననవతి వర్తమానత్వాత్ పుణ్యప్రచయహేతుభూతానేకజన్మసూచనపర ఇత్యభిప్రాయేణోక్తమ్-**అనేకజన్మార్జితేనోత్కృష్టపుణ్య**

వ్యా. - అనాదిగా చేస్తూవచ్చిన పాపకర్మలవలనను, దానివలన కలిగే పాపవాసనచేతనూ, జన్మించేటప్పుడు సామాన్యజీవులు నన్ను తెలియకున్నారు అనే వెనక శ్లోకంలో తెలిపేను. అలా అయితే, "**చతుర్విధా భజన్తే మామ్**" అన్న శ్లోకంలో చెప్పబడిన భగవదుపాసనం ఎలా కలుగుతుంది అనే ప్రశ్నవస్తే, దానికి సమాధానం చెప్తున్నది ఈ శ్లోకం. (**యేషాం పుణ్యకర్మణాం జనానాం పాపం అన్తగతం**) మనుష్యులలో సామాన్యులు పాపులైనప్పటికీ, "సహస్రేషు కశ్చిత్" అని చెప్పబడిన వెయ్యిమందికి ఎన్నో జన్మలలో సంపాదించబడిన గొప్ప పుణ్యాలవలన ఇంకా ఇంకా త్రిగుణమయమైన పదార్థాల విషయమైన సుఖదుఃఖాది ద్వంద్వాల్లో ఇచ్ఛాద్వేషాలని పెంచేదీ, నామీద భక్తికి ఆటంకమైనదీ, అనాదికాలంనుంచీ వస్తూన్నదని వెనుకటి శ్లోకంలో చెప్పబడిన పాపం అనేది కొంచెంకొంచెంగా నశించుతున్నదో. (**యేషాం తు**) వెనకటి శ్లోకంలో చేతనులందరినీ గురించిన సామాన్యవిధి చెప్పబడిందనిన్నీ, ఈ శ్లోకంలో దానికి ఒక శాస్త్రోపాయం చెప్పబడుతున్నదని తుశబ్దం చూపుతున్నది. (**పుణ్యకర్మణాం జనానాం పాపం అన్తగతం**) "**ధర్మేణ పాపమపనుదతి**"(త్రై.నా. 50)(పుణ్యంతో పాపాన్ని తొలగించు కొంటున్నాడు) అని చెప్పబడినట్లుగా ఎవరికి అనేక కోట్లజన్మలలో చేసిన పుణ్యంచేత వారిపాపమనేది పూర్తిగా నశించబోతున్నదో. (**జనానాం**)జన్మగలవారికి. ఈ విధంగా పాపం నశించటానికి అనేకమైన పుణ్యజన్మలు కలగాలని చెప్పబడుతున్నది. (**అంతగతం**) "అన్తం గతం" (పాపం అంతమైంది) అనే దశ ముక్తులకే కలుగును గనుక, "**అంతం ప్రతిగతం**" (అంతం దగ్గరపడిందో) అని అర్థం చెప్పుకొని, "క్షీణం" అని భాష్యంలో చెప్పబడింది. ఎవరి పాపం తొందరగా అంతమొందబోతున్నదో అన్నమాట. (**తే ద్వంద్వమోహనిర్ముక్తాః**) వారు తమతమ పుణ్యంలోని ఎక్కువతక్కువలప్రకారం వెనక చెప్పిన మోహం, ద్వంద్వాలనుండి కొంచెంకొంచెంగా విడిపడినవారై. ఇందులో మొదటిమెట్టుమీదనున్నవారు త్రిగుణమయమైన అల్పమైన ప్రాకృతవిషయాలవలన కలిగే సుఖదుఃఖాదుల మీదనున్న ఆశనుండి విడిపడి, బ్రహ్మపదవి, రుద్రపదవి, ఇంద్రపదవి మొదలైన గొప్ప ప్రాకృత ఐశ్వర్యాలను పొందగోరినవారు. ఆపైమెట్టుమీదనున్నవారు ప్రాకృతమైన సమస్తవిషయాలవలన కలిగే సుఖదుఃఖాదులమీదా ఆశనుండి విడిపడి, ప్రకృతినుంచికూడా తొలగిపోయిన తమ ఆత్మను తాము పొంది అనుభవించటం అనే కైవల్యమోక్షానందాన్ని పొందగోరినవారు. దానికంటే మీది మెట్టుమీదనున్నవారు- మోక్షంలో నన్నుపొంది అనుభవించే బ్రహ్మానందాన్ని పొందగోరినవారు. (**భజన్తే మాం దృఢవ్రతాః**) తమతమ కోరికలను పొందటానికి దృఢమైన సంకల్పంగలవారు నన్ను ఫలప్రదసాధనంగా గ్రహించి ఫలకరణసాధనంగా అనుష్ఠిస్తుంటారు. పుణ్యంచేత ఒక ప్రత్యేకతనుపొంది, పాపాలనుండి విడిపడి, నన్ను శరణుపొందటంచేత ప్రాకృతాలైన ద్వంద్వాలనుండి సాధారణంగా విడిపడినవారు- అధికమైన పుణ్యం, కొంచెం పాపం మిగిలినందున చాలా గొప్ప బ్రహ్మాదుల ఐశ్వర్యంమీద ఆశతో దాన్ని పొందాలని నన్ను ఆశ్రయించేవారు ఆ ఆశనే పట్టుకొమ్మగా వారికి ప్రాకృతసంగం తొలగించటానికి నా విషయమైన శరణాగతిని అంగంగాగల భక్తిని అంగంగా గల జ్ఞానసహితకర్మయోగాన్ని నేను వారికి ఫలకరణసాధనంగా విధిస్తున్నాను. వారుకూడా దానినే ఒక దృఢసంకల్పంతో అనుష్ఠిస్తుంటారు. వెనుక చెప్పబడినవారికంటె ఎక్కువ పుణ్యంచేయటంవలన ప్రాకృతద్వంద్వాలకి కారణమైన సమస్తపాపాలనుండీ

## యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్।

**సఙ్ఘయే**నేతి ।భగవజ్జ్ఞానప్రతిబన్ధకపాపనివర్తకత్వాచ్ఛోత్కృష్టత్వం ఫలితమ్। గుణమయశబ్దేన సుఖదుఃఖరూపభగవత్సంశ్లేషవిశ్లేషాఖ్యద్వన్ద్వవ్యవచ్ఛేదః। *ద్వన్ద్వమోహవినిర్ముక్తా మాం భజన్తే ఇతి ఫలద్వయదర్శనాత్తత్ప్రతిబన్ధకేఽపి పాపే ద్వన్ద్వేచ్ఛాద్వేషహేతుభూతం మదౌన్ముఖ్యవిరోధి చేతి భేదో దర్శితః। అనేకజన్మార్జితోత్కృష్టపుణ్యానాశ్యత్వాయోక్తమ్- **అనాదికాలప్రవృత్త**మితి । ఉపాసనారమ్భే పాపస్య ద్వన్ద్వమోహస్య చ నిశ్శేషవినష్టత్వాభావాదన్తర్గతశబ్దేనాల్పావశిష్టత్వం

విడిపడినప్పటికీ, నన్నే పరమప్రాప్యమని తెలిసికొనకపోవటానికి రూపమైన ఒక ప్రబలపాపం మిగిలిపోయినవారు, తమ ఆత్మానుభవమనే కైవల్యానుభవాన్ని ఆశించి దానిని పొందాలని నావద్దకి వస్తారు. ఆ ఆశనే ముఖ్యంగా భావించి వారికి తమ ఆత్మయందు పరమప్రాప్యబుద్ధిని తొలగించటానికి నా విషయమైన శరణాగతిని అంగంగా గల భక్తిని అంగంగా గల కర్మసహితజ్ఞానయోగాన్ని నేను వారికి ఫలకరణసాధనంగా విధిస్తున్నాను. వారుకూడా దానినే దృఢసంకల్పంతో అనుష్ఠిస్తారు. వెనక చెప్పబడినవారికంటే ఎక్కువపుణ్యంచేత నన్నే పరమప్రాప్యమని తెలియకపోవటానికి కారణమైన సమస్తపాపాలూ తొలగినవారు మోక్షంలోకూడా నా ఆనందమే ఉద్దేశ్యంగా, మోక్షానికి నన్నే ఫలకరణసాధనంగాకూడా తెలియకపోవటానికి కారణమైన ఒక పాపం మిగిలినందున మోక్షంలో తాము ఆనందించాలనే కోరికతో, దానిని పొందటానికి నావద్దకు చేరుతారు. ఆ కోరికనే ముఖ్యంగా భావించి, వారికి తమ ఆనందంలో ప్రాప్యత్వబుద్ధిని, దానికి అవసరమైన తమప్రయత్నంలో ఫలకరణత్వబుద్ధినీ తొలగించ టానికి కర్మజ్ఞానయోగాలనూ, నా విషయంలో శరణాగతిని అంగంగాగల భక్తియోగాన్నీ ఫలకరణసాధనంగా విధిస్తున్నాను. ఈ విధంగా అంగంగానో, అంగిగానో భక్తిని కలిగియుండేటట్లు విధించబడిన వారుకూడా తమతమ ప్రాప్యాన్ని పొందటమనే ఏకైకలక్ష్యంగా గలవారు వెనుక చెప్పినట్లుగా నా విషయమైన భక్తిని ఫలకరణసాధనంగా అనుష్ఠిస్తారు అని భావం. (**దృఢవ్రతాః**) వారివారి ప్రతిపత్తిని పరిష్కరించాలనే భావనచేత నేను విధించిన సాధనాన్ని, నా ఉద్దేశాన్ని తెలిసికొనకనే, తమ కోరిక నెరవేరాలనే ఏకైకలక్ష్యంతో అనుష్ఠిస్తారని భావన. (**భజన్తే**)అనే ఆత్మనేపది వీరి స్వార్థాన్ని చూపుతున్నది.

వెనుకటి శ్లోకంలోనూ, ఈ శ్లోకంలోనూ పుణ్యపాపలక్షణం గీతాచార్యుడిచేత తెలుపబడుతున్నది అన్నది ఇక్కడ గుర్తించదగును. ఎలా అంటే- "యేషాం తు"అని తుకారంచేతనూ, వెనకటి శ్లోకంలో చెప్పబడిన ఉత్సర్గానికి (సామాన్యవిధికి), ఈ శ్లోకంలో చెప్పబడిన అపవాదాన్ని (విధిత్యాజ్యాన్ని)(exception) తెలుపుతున్నాడు అని స్పష్టమౌతున్నది. ఇలా ఉన్నప్పుడు, ఆ శ్లోకంలో చెప్పబడిన అన్ని అంశాలూ ఈ శ్లోకంలోకూడా రావాలని కనబడుతున్నది. ఈ రెండు శ్లోకాలనీ జాగ్రత్తగా పరిశీలిస్తే రెండు శ్లోకాల్లోనూ ద్వంద్వమోహానికి కారణంగా చెప్పబడిన ఇచ్ఛాద్వేషాలు ఇక్కడ లేవనీ, దానికి బదులుగా ద్వంద్వమోహాలు తొలగటంతో సంబంధమున్న పుణ్యపాపాలని గురించి ప్రస్తావం కొత్తగా రావటాన్నీ గమనిస్తాం. దీనివలన అక్కడ ద్వంద్వమోహానికి కారణంగా చెప్పబడిన ఇచ్ఛాద్వేషాల రెండుభాగాలే ఇక్కడ పుణ్యమనీ, పాపమనీ చెప్పబడుతున్నాయనీ, అందులో క్రమక్రమంగా పుణ్యభాగం ఎక్కువవుతూ, పాపభాగం తక్కువవుతూన్నవారికి పుణ్యపాపరూపమైన ఇచ్ఛాద్వేషకార్యమైన ద్వంద్వమోహం క్రమక్రమంగా తగ్గుతున్నదని సర్వేశ్వరుడు భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తున్నది. ఒక్కొక్క కర్మనీ ఆరంభించేటప్పుడు "**జానాతి, ఇచ్ఛతి, అథవా ద్వేష్టి, యతతే**" (తెలిసికొంటున్నాడు, కోరుకొంటున్నాడు, లేదా ద్వేషిస్తున్నాడు, దానికి తగినట్లుగా ప్రయత్నిస్తున్నాడు) అనే క్రమంలోనే జీవుడు మొదటమొదట్లో కర్మచేస్తున్నాడు అన్నది అనుభవసిద్ధం. కనుక వెనుకటి శ్లోకంలో చెప్పబడిన ఇచ్ఛాద్వేషాలు, వీటికి ముందువచ్చే జ్ఞానానికీ, తరువాత వచ్చే ప్రయత్నానికీ ఉపలక్షణమని తెలుస్తున్నది. తనకి వైషమ్యనైర్ఘృణ్యాలు రాకుండటానికి, శాస్త్రాల్లోనున్న విధినిషేధాలు వ్యర్థాలుకాకుండటానికీ సర్వేశ్వరుడు 'జ్ఞాన, ఇచ్ఛాద్వేష, ప్రయత్న'రూపమైన ఈ ప్రథమప్రవృత్తిలో జీవుడికి ఒక స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తున్నాడన్నవిషయం "**కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధ అవైయర్థ్యాదిభ్యః**" (బ్ర.సూ. 2-3-41) (సర్వేశ్వరుడు- విధినిషేధాలు వ్యర్థంకాకుండటం మొదలైన దోషరాహిత్యానికి, జీవుడు

చేసే మొదటి ప్రవృత్తిని అపేక్షించే జీవుడిమీద కర్తృత్వం పెట్టుతున్నాడు), "వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్"(బ్ర.సూస 2-1-34) (విషమసృష్టిచేతనే పరమాత్మకు పక్షపాతమూ, కరుణారాహిత్యమున్నూ కలుగలేవు; జీవుడు చేసే కర్మలను ఎదురుచూచియే పరమాత్మవిషమసృష్టిని చేయుటచేత. అని బ్రహ్మసూత్రాల్లోనూ, "న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ। ఉదాసీనవదాసీనం అసక్తం తేషు కర్మసు" (9-9) (విషమసృష్టి మొదలైన క్రియలు నాకు వైషమ్యము(పక్షపాతం), నైర్ఘృణ్యమూ(కరుణ లేకపోవుట) మొదలై దోషాలను కలిగించవు. ఎందుకనగా, విషమసృష్టికి కారణముగా జీవులు చేసే కర్మలలో సంగము లేనివాడును, ఉదాసీనుడును గా నుండుటచేత) అని గీతలోనూ వెనుక చెప్పబడింది. ఇట్లు సర్వేశ్వరుడిచేత ప్రసాదించబడిన స్వాతంత్ర్యశక్తిచే కలిగిన ప్రాకృత విషయమైన జ్ఞాన, ఇచ్ఛాద్వేష, ప్రయత్నాలే జీవుడు చేసే పుణ్యపాపాలన్నమాట. ఇందులో శాస్త్రాల్లో విధించబడిన ప్రాకృతవిషయాల్లో జ్ఞానాన్ని పురస్కరించుకొనిన ఇచ్ఛ, దానికి అనుగుణమైన ప్రయత్నమూ, శాస్త్రాల్లో నిషేధించబడినప్రాకృతవిషయాల్లో జ్ఞానాన్ని పురస్కరించుకొనిన ద్వేషమూ, దానికి అనుగుణమైన నివృత్తీ పుణ్యమని చెప్పబడుతున్నది. శాస్త్రాల్లో నిషేధించబడిన ప్రాకృతవిషయాలలో జ్ఞానాన్ని ముందుపెట్టుకొనిన కోరిక, దానికి అనుగుణంగా ప్రయత్నమూ, శాస్త్రాల్లో విధించబడిన ప్రాకృతవిషయాలమీద ఉన్న జ్ఞానంతో కలిగిన ద్వేషమూ, దానికి అనుగుణమైన ప్రయత్నమూ పాపమని చెప్పబడుతున్నవి. భాష్యంలో **"ద్వన్ద్వేచ్ఛా ద్వేష"** అన్నదానికి **"గుణమయ"** అని విశేషణాన్ని పెట్టినందువలన ప్రాకృతవిషయమైన ప్రథమప్రవృత్తులే వెనక చెప్పినట్లుగా అనాదిగా జీవుడిచేత సంపాదించబడి దాచబడినాయి. అవే పుణ్యపాపాలు అనబడుతున్నాయని తెలుపబడుతున్నది. ప్రాకృతంకాని కేవలాత్మవిషయంగానో పరమాత్మవిషయంగానో కలిగే జ్ఞానంతో కలిగిన ఇచ్ఛాద్వేషాలూ వాటికి అనుగుణమైన ప్రవృత్తులూ, పుణ్యపాపశబ్దవాచ్యములు కావు అనిన్నీఅవి మోక్షసాధనాలనే వ్యవహరించబడేవనిన్నీ తెలుస్తున్నది. ఇక "పుణ్యాపుణ్యావీశ్వరప్రీతికోపౌ", "యత్ త్వత్ప్రియం తదిహ పుణ్యమపుణ్యమన్యత్" అని ఈశ్వరుడి ప్రీతే పుణ్యంగానూ, ఈశ్వరుడి కోపమే పాపంగానూ వ్యవహరించబడటమూ జరుగుతున్నది. జీవుడి పుణ్యపాప కర్మలు క్షణధ్వంసులై వాటివలన కలిగిన సర్వేశ్వరుడి ప్రీతికోపాలే ఇతడి పుణ్యపాపకర్మలకి ఫలాలనిస్తున్నాయి అన్నదానితో ఆ వ్యవహారం ఏర్పడింది. ఇట్లా జీవుడి ప్రాకృతవిషయమైన పుణ్యకర్మచేత సర్వేశ్వరుడికి కలిగిన ప్రీతి పుణ్యమనిన్నీ అతడి ప్రాకృతవిషయమైన పాపకర్మచేత సర్వేశ్వరుడికి కలిగిన కోపం పాపమనిన్నీ వ్యవహరించ బడుతున్నవని చెప్పబడింది. సర్వేశ్వరుడి ఈ ప్రీతికోపాలే జీవుడి మోక్షసాధనానుష్ఠానంవలన కలిగిన అనుగ్రహం చేతనో, స్వార్థమైన స్వప్రవృత్తినివృత్తులైన శణాగతిరూపమైన అధికారివిశేషణంచేత కలిగిన నిర్హేతుకకృప చేతనో నశిస్తున్నాయి. ఆయా అధికారులు కోరుకొనే ఆయా మోక్షాలను ఇవ్వటానికి అంగమైన అనుగ్రహం నశించకుండా యావదాత్మభావిగా ఉంటుంది. కనుక ఇది పుణ్యశబ్దవాచ్యంకాలేదు. ఈ విధంగా కర్మసహితజ్ఞానయోగంచేత ఆత్మదర్శనంచేసి భక్తియోగాన్నీ, ఫలకరణసాధనంగా సర్వేశ్వరుడియొక్క అంతిమస్మృతిపర్యంతమూ తన ఆత్మనే అనుభవించాలి అని కోరినవాడికి వెనుక చెప్పిన ప్రాకృతవిషయమైన పుణ్యపాపకర్మలూ, వాటివలన కలిగిన ప్రీతికోపములు నశించిన తరువాతకూడా ఆయనయొక్క స్థిరమైన ప్రతిపత్తికి అనుగుణంగా స్వాత్మప్రాప్తిరూపమైన అల్పమైన కైవల్యమోక్షం కలుగుతున్నది. ఇది అతడియొక్క మోక్షసాధనానుగుణంగా సర్వేశ్వరుడికి కలిగిన అనుగ్రహకార్యమేకాని పుణ్యపాపాలవలన కలిగిన ప్రీతికోపకార్యంకాదు. కర్మజ్ఞానాంగియైన భక్తిచేత సర్వేశ్వరుడిని దర్శించి ఆ భక్తినే ఫలకరణసాధనంగా గ్రహించి అంతిమస్మృతిపర్యంతమూ మోక్షంలో తాను ఆనందాన్ని పొందగోరినవాడికి వెనుక చెప్పిన ప్రాకృతవిషయమైన పుణ్యపాపకర్మలున్నూ, వాటివలన కలిగిన ప్రీతికోపాలున్నూ నశించి, అతడి స్థిరమైన ప్రతిపత్తికి అనుగుణంగా స్వార్థమైన బ్రహ్మానుభవరూపమైన మోక్షం కలుగుతున్నది. ఇదికూడా, అతడి మోక్షసాధనానుగుణంగా సర్వేశ్వరుడికి కలిగిన అనుగ్రహకార్యమే తప్ప పుణ్యపాపాలవలన కలిగిన ప్రీతికోపకార్యంకాదు. అనాదికాలంగా సర్వేశ్వరుడు చేస్తూవచ్చిన కృషులు పరిపూర్ణంగా ఫలించి, ఎవడికి ఒక జన్మలో పరార్థప్రతిపత్తి కలిగి, వాసుదేవుడే పరమప్రాప్యంగా, ఫలప్రదసాధనంగానూ ఉండటమేకాక ఫలకరణ సాధనంగాకూడా ఉన్నాడనే జ్ఞానం కలిగి భగవత్ప్రవృత్తివిరోధియైన స్వప్రవృత్తి నివృత్తిరూపమైన శరణాగతి

**తే ద్వన్ద్వమోహనిర్ముక్తాః భజన్తే మాం దృఢవ్రతాః ॥ 28**

**భా॥ యేషాం తు అనేకజన్మార్జితేనోత్కృష్టపుణ్యసంచయేన గుణమయద్వన్ద్వేచ్ఛాద్వేష హేతుభూతం మదౌన్ముఖ్యవిరోధి చానాదికాలప్రవృత్తం పాపమన్తగతం-క్షీణం; తే పూర్వోక్తేన సుకృత-తారతమ్యేన మాం శరణమనుప్రపద్య గుణమయాన్మోహాద్వినిర్ముక్తాః జరామరణమోక్షాయ, మహతే**

---

వివక్షితమిత్యభిప్రాయేణోక్తం-**క్షీణమితి**। మామేవ యే ప్రపద్యన్తే (14) ఇత్యాదికమనుసన్దధాన ఆహ-**తే పూర్వోక్తేనే**తి। నచాత్ర ద్వన్ద్వమోహవినిర్ముక్తత్వవచనాదైశ్వర్యార్థినాం ప్రసఙ్గానుపపత్తిః, తేషామపి క్షుద్రతరద్వన్ద్వనిరోధస్యావశ్యా-

---

కలుగుతున్నదో, ప్రపన్నులలో శ్రేష్ఠుడైనవానికి ఆ జన్మలోనే అంతిమస్మృతిని ఆశించకుండా సర్వేశ్వరుడు అతడి ప్రతిపత్తికి తగినట్లు పరార్థమోక్షాన్ని కటాక్షిస్తున్నాడు. ఇది జీవుడి స్వప్రవృత్తిరూపమైన ప్రతిబంధకం తొలగినందున ప్రకటితమైన స్వాభావికమైన భగవన్నిర్హేతుకకృపాకార్యంగనుక, ఇదికూడా, పుణ్యపాపాలవలన కలిగిన ప్రీతికోప-కార్యం కాదు అన్నది తాత్పర్యం. ఇట్లు అన్ని కర్మలూ నశించిన తరువాతకూడా సుకృతతారతమ్యంచేత కలిగిన ప్రతిపత్తుల తారతమ్యంచేత మోక్షంలోకూడా తారతమ్యాన్ని అంగీకరించే తీరవలెను అని స్పష్టంగా తెలుస్తున్నది. పరమకారుణికుడైన సర్వేశ్వరుడు కైవల్యనిష్ఠుడు మొదలైనవారికి అల్పప్రతిపత్తులను మార్చి, ఉన్నత మైన ప్రతిపత్తులను కలిగించవద్దా? అంటే, ఆవిధంగా ప్రతిపత్తిని వెలికి తీయటానికే, వారివారి ప్రతిపత్తిని వృద్ధి చెయ్యగల సాధనానుష్ఠానాలను అనేకజన్మలలో అనుష్ఠించేట్లున్నూ, ఆత్మ,పరమాత్మస్వరూపములను అనుసంధించుకొనేటట్లును సర్వేశ్వరుడు విధిస్తున్నాడు. ఈ విధంగా అనుష్ఠించి, అనుసంధించినతరువాతకూడా, అంతిమస్మృతిపర్యంతమూ వారి ప్రతిపత్తిమారకపోతే, వారువారు కోరుకొనినమోక్షాన్ని ప్రసాదిస్తున్నాడు. బలాత్కారంగా వారి ప్రతిపత్తిని మార్చగలవాడైనా, అలా మారుస్తే వెనుక చెప్పినట్లు సర్వేశ్వరుడికి వైషమ్యనైర్ఘృణ్యాది దోషాలు వస్తాయిగనుకకూడా ఆవిధంగా మార్చటం లేదు అని గమనించవలెను. 28.

29. ప్రతిపదార్థం:-**జరామరణమోక్షాయ** = వార్ధక్యం, మరణం మొదలైన ఆరు ఊర్ములును సమూలంగా తొలగి, ప్రకృతిసంబంధంలేని ఆత్మానుభవరూపమోక్షం లభించటానికి **మాం ఆశ్రిత్య**= నన్ను ఆశ్రయించి **యే యతన్తి**= ఎవరు యత్నం చేస్తారో, **తే** = వారు **తత్ బ్రహ్మ** = బ్రహ్మమనబడేదానినీ, **కృత్స్నం అధ్యాత్మం** = అధ్యాత్మం అనబడేదానిని పూర్తిగానున్నూ, **అఖిలం కర్మ చ** = కర్మమనబడే సమస్తమునూ కూడా **విదుః** = తెలిసికొనవలెను.

వ్యా.- ఇక, ఈ అధ్యాయపు చివరి రెండు శ్లోకాల్లో ఐశ్వర్యంకొఱకు సర్వేశ్వరుడిని ఉపాసించే ఐశ్వర్యార్థీ, కైవల్యమోక్షంకొఱకు ఆయనను ఉపాసించే కైవల్యార్థీ, భగవానుడినే పరమప్రాప్యంగా గ్రహించి ఆయనను ఉపాసించే జ్ఞాని అనే ముగ్గురు అధికారులు తెలిసికొనవలసిన అర్థవిశేషాలనూ, స్వీకరించవలసినవాటినీ, ప్రస్తావిస్తున్నాడు. వాటిలో ఈ శ్లోకంలో కైవల్యార్థి తెలిసికొనవలసిన అర్థవిశేషాలూ, స్వీకరించవలసిన విశేషాలూ ప్రస్తావించబడుతున్నవి. (**జరామరణమోక్షాయ మాం ఆశ్రిత్య యతన్తి యే**) జర అనబడే వార్ధక్యము, మరణం అనబడే వినాశం లేదా చావు అనేవి తొలగటానికి నన్ను ఫలప్రదసాధనంగా గ్రహించి ఎవరు ప్రయత్నిస్తారో. జర, మరణం అనే రెండింటినీ చెప్పటం దేహానికున్న అశనాయా(ఆకలి), పిపాసా(దాహం), శోకం, మోహం, జరా, మరణం అనే ఆరు ఊర్ములకున్నూ, అపక్షయం(తగ్గుట), వృద్ధి(పెరుగుట), జన్మం(పుట్టుక), వినాశం(నశించుట), పరిణామం(మార్పు చెందుట), అస్తి (ఈ వికారాలతో ఉండుట) అనే షడ్భావవికారాలకీ ఉపలక్షణం. ఇట్లా, "**శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థాం అధిగచ్ఛతి**" (6-15) (శరీరమోక్షపు చివరిహద్దును, నాలోనున్న షడూర్ముల, లేదా షడ్వికారాల శాంతిని పొందుతున్నాడు) అని గీత ఆరవ అధ్యాయంలోనే కర్మని అంగంగాగల జ్ఞానయోగంతో ప్రకృతినుండి తొలగిన తన ఆత్మను పొంది అనుభవించేవాడిగా చెప్పబడినవాడే ఇతడు అని తెలుస్తున్నది. (**మామాశ్రిత్య యతన్తి**) జ్ఞానయోగంతో ఆత్మను దర్శించి దానినే నిత్యంగా అనుభవించటమనే కైవల్యమోక్షాన్ని పొందగోరే అధికారికి భగవదుపాసనమనే భక్తి ఫలకరణసాధనంగా ఇక్కడ విధించబడుతున్నది. "**మనస్సంయమ్యమచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః**" (6-14) అని

పేక్షితత్వాత్। వ్రతశబ్దస్సఙ్కల్పవిశేషే(షు) ముఖ్యః; తత్సంబంధాదేవ క్రియావిశేషేషు తత్ప్రయోగ ఇత్యభిప్రాయేణ-

ఆ ప్రకరణంలోకూడా తన ఆత్మావలోకనవిరోధిపాపం తొలగటానికి ఉపకరణంగా శుభాశ్రయమైన సర్వేశ్వరుడి దివ్యమంగళవిగ్రహాన్ని మనసులో నిలుపుకొనవలెను అనే నియమం చూపబడింది. ఈవిధంగా సర్వేశ్వరుడు విధించటంలో భావం ఏమిటంటే- ఇతడు తన ఆత్మకంటెను భగవద్విగ్రహం పరమభోగ్యమైనది అని తెలిసికొని, తన ఆత్మని అనుభవించాలనే కోరికను వదలి, భగవదనుభవం కావాలని కోరుకుంటాడనే. పుణ్యశాలులు కొంతమందికి సర్వేశ్వరుడి ఈ కృషి(ప్రయత్నం) ఫలించి, వారు అతడినే పావనమనీ, విరోధినివర్తకమనీ భావించిన స్థితినుండి బయటపడి, ఆయన పరమభోగ్యుడని భావించనారంభిస్తారు. ఈవిధంగా జ్ఞానయోగం లేదా జ్ఞానసహితకర్మయోగం ఆత్మసాక్షాత్కారానికి కారణమై ప్రాచీనపుణ్యవశంచేత ఆ ఆత్మలో భోగ్యతాబుద్ధిని తొలగించుకొని, పరమాత్మలో భోగ్యతాబుద్ధి కలిగితే, ఈ ఆత్మసాక్షాత్కారం, పరమమోక్షసాధనమైన పరభక్తిని కలిగిస్తుంది. అలా కాకుండా, పుణ్యాపూర్తి ఉన్న కొందరికి ఆత్మసాక్షాత్కారం కలిగిన తరువాతకూడా ఆ ఆత్మలోనే భోగ్యతాబుద్ధి స్థిరంగా ఉండిపోతుంది. వారికి సర్వేశ్వరుడు కర్మభక్తులను అంగంగాగల జ్ఞానయోగాన్ని లేదా భక్తియోగాన్ని అంగంగాగల జ్ఞానసహిత-కర్మయోగాన్ని సాధనంగా విధించి, సాధనం నెరవేరగానే ఆత్మప్రాప్తి అనే మోక్షాన్ని ప్రసాదిస్తాడు అన్నది మొదటి షట్కంలోనే చూపబడింది. అది అలా ఉండగా, ఇక్కడ "**చతుర్విధా భజన్తే**" (7-16) ఇత్యాదిస్థానాల్లో భక్తియే ఇతడికి ప్రధానసాధనంగా ఎలా చెప్పబడింది? అంటే- "**ఆత్మదృష్టేస్త్రయోప్యేతే యోగద్వారేణ సాధకాః**"(గీ.సం. 25) (కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగం అనే మూడే అష్టాంగయోగంద్వారా ఆత్మసాక్షాత్కారానికి సాధనం అవుతున్నాయి) అని యామునులు సాదించటంచేత భక్తియోగంకూడా పరభక్తిగా పక్వమవటానికి ముందు ఆత్మసాక్షాత్కారానికి కారణం కావటం ఉన్నది అని తెలుస్తున్నది. ఈ అధికారికి కర్మజ్ఞానాలని అంగంగాగల భక్తియోగం ఆత్మసాక్షాత్కారానికి కారణమై, పూర్వపుణ్యవశంవలన ఆ ఆత్మలో భోగ్యతాబుద్ధి తొలగి, పరమాత్మయందు భోగ్యతాబుద్ధి కలిగితే ఈ ఆత్మసాక్షాత్కారం పరమమోక్షసాధనమైన పరభక్తిని కలిగించి తీరుతుందనీ, వీరికంటే ఇంకొంచెం పుణ్యాపూర్తి ఉన్న కొంతమందికి ఆ ఆత్మలోనే భోగ్యతాబుద్ధి సాగితే, వారికి ఆ కర్మజ్ఞానాలని అంగంగాగల భక్తియోగాన్నే సాధనంగా విధించి, ఆ సాధనం నెరవేరగానే ఆత్మప్రాప్తి అనే కైవల్యమోక్షాన్ని ప్రసాదిస్తున్నాడు సర్వేశ్వరుడు అనికూడా ఏడు, ఎనిమిది అధ్యాయాల్లో చూపబడుతున్నది అని తెలుస్తున్నది. దీనివలననే ఈరెండు షట్కాల్లోనూ తేలిన అర్థాన్ని దృష్టిలో పెట్టుకొని, యామునులు "**ఆత్మార్థీ చేత్ త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః**" (గీ.సం. 27)(ఆత్మని పొందాలని కోరినట్లైతే కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగం అనే మూడే ఆత్మకైవల్యాన్ని సాధించి ఇస్తాయి) అని సాదించేరు. ఇట్లు "**మామాశ్రిత్య**" అని కైవల్యప్రాప్తికి తాను ఫలసాధనమనిన్నీ, "**యతన్తి**" అన్నదానిచేత "**త్రయాణామపి యోగానాం త్రిభిరన్యోన్య సఙ్గమః**" (గీ.సం. 24) అని యామునులు సాదించినప్రకారమే మిగతా రెండు యోగాలనూ అంగంగాగల కర్మయోగమో, జ్ఞానయోగమో, భక్తియోగమో దీనికి ఫలకరణసాధనమనిన్నీ తెలుస్తున్నది. ఈవిధంగా సర్వేశ్వరుడు విధించటానికి కారణమూ, వెనుక చెప్పినవిధంగా ఇతడికి ఏదోవిధంగా తనమీద భోగ్యతాబుద్ధిని కలిగించితీరాలనే కృపే అనిన్నీ తెలుస్తున్నది. (**జరామరణమోక్షాయ**) అని షడూర్మలు, షడ్భావవికారాలూ తొలగుతాయని చూపటంవలన వాటికి కారణమైన సూక్ష్మశరీరంకూడా ఈ మోక్షంలో సమూలంగా తొలగిపోతున్నదని తెలుస్తున్నది. ఈ అర్థాన్నే "**ఏదునిలత్తిల్ ఇదువదన్మున్నమ్**" అని తిరుప్పల్లాండులో పెరియాళ్వారుకూడా చూపించేరు. మోక్షాయ అని చెప్పకుండా జరామరణమోక్షాయ అని విశేషించటంవలన సంసారదుఃఖాలకి కారణమైన స్థూలసూక్ష్మప్రకృతినుండి మోక్షమూ, దానివలన ఆ వెంటనే కలిగే స్వాత్మానుభవమున్నూ ఇతడు పొందే ఫలమనిన్నీ, భగవదనుభవకైంకర్యమైన ముఖ్యమోక్షం ఇతడికి లభించదనిన్నీ తెలుపబడుతున్నది. ఈ కైవల్యస్థానంలో ఉంటూనే సాధనానుష్ఠానాలను చేసి ఇతడు పరమమోక్షాన్ని పొందటానికి కుదరదా? అంటే, "**విరజా పరమవ్యోమ్నోరంతరా కేవలం స్మృతమ్। తత్నానమనుభోక్తవ్యం అవ్యక్తబ్రహ్మసేవిభిః॥**" (విరజకీ, పరమపదానికీ మధ్యను (నిత్యవిభూతిలోనున్న) ఒక స్థానమే కేవలుడికి వాసస్థానంగా చెప్పబడుతున్నది. కైవల్యార్థులచేత ఆ స్థానంలోనుంటూ కేవలాత్మానుభవం చెయ్యబడుతున్నది) అనే పాద్మపురాణవచనంనుండిన్నీ, దీనిననుసరించి సహస్రనామంలో "**ముక్తానాం పరమా**

గతిః" అన్నదానికి వ్యాఖ్యానం చేసినప్పుడు "పరమేతి విశేషణేన ముక్తానామేవ కేషాఞ్చిదర్వాచీనా గతిర్గమ్యతే। సంసార పరమపదయోర్మధ్యే తేషాం స్థానంచ॥" (పరమా అనే విశేషణంవలననే ముక్తులలోనే కొందరికి తక్కువదైన గతి ఉన్నట్లు తెలుపబడుతున్నది. సంసారానికీ, పరమపదానికీ మధ్యని వారికి అనుభవస్థానమూ చెప్పబడింది) అని భట్టరువారు సాదించినందున ఇతడు భోగభూమియైన నిత్యవిభూతికి వెళ్ళుతున్నాడు అని తెలుస్తున్నందున సాధనానుష్ఠానం చెయ్యటానికి అవకాశం లేదు. "శబ్దబ్రహ్మ అతివర్తతే"(6-44) అని ఇతడు ప్రకృతిమండలాన్ని దాటుతున్నాడు అని గీతలోకూడా చెప్పబడింది. "నిర్వాణపరమాం" (6-15), "జరామరణ మోక్షాయ" అనిన ప్రకారమే ఇతడు సూక్ష్మశరీరంకూడా లేనివాడుగనుక సాధనానుష్ఠానం చెయ్యటానికి సాధ్యమూ కాదు. "యస్త్వాత్మరతిరేవ స్యాత్ ఆత్మతృప్తశ్చ మానవః। ఆత్మన్యేవ చ సన్తుష్టః తస్య కార్యం న విద్యతే॥" (3-17) అని గీతలో చెప్పబడినట్లే తన ఆత్మనే సమస్తముగా భావించిన ఇతడు భగవత్ప్రాప్తిని కోరి సాధనానుష్ఠానం చేసే ప్రసక్తికూడా లేదు. కనుక, ఆత్మమాత్రానుభవమనే ఈ కైవల్యమోక్షాన్ని పొందితే, యావదాత్మభావి వదల్చుకొనలేక అది నిత్యంగానే అవుతుందని తెలుస్తున్నది. ఈ అనర్థాన్ని చూసే పెరియాళ్వారు ఈ కైవల్యార్థులను దిద్దుబాటుచేయటానికి "ఏడు నిలత్తిల్" అనే తిరుప్పల్లాండు పాశురంలో "ఏడునిలత్తిల్ ఇడువదన్మున్నం వందు ఎజ్గళ్ కుళామ్ పుకున్దు కూడుమ్ మనముడైయీర్కళ్ వరమ్బొళి వన్దు ఒల్లై కూడుమినో!" అని, "మన ఆత్మనే అనుభవించాలి" అనే హద్దుని సూక్ష్మశరీరం నశించకమునుపే చెరిపివేసుకొని తొందరగా వచ్చి చేరండి. మీ మనస్సులోనున్న ప్రతిపత్తిని వెంటనే మార్చుకొనటంమాత్రమే మీరు చెయ్యవలసినది" అని తొందరపెట్టేరు. నమ్మాళ్వారుకూడా "అఱ్ఱతు పఱ్ఱెనిల్ ఉఱ్ఱతు వీడుయిర్- ప్రాకృతవిషయసంగం తెగిపోయింది అన్నవెంటనే ఆత్మ మోక్షాన్ని పొందింది అన్నమాటే" (తి.వా.మొ.1-2-5) అనే పాశురంలో, పూర్వార్ధంతోటే "విషయాల్లో సంగం ఛేదించబడితే కైవల్యమోక్షం కలిగిపోతుంది" అని సాదించి, ఉత్తరార్ధంతో "అతు శెఱ్ఱు మన్నుతిల్ అఱ్ఱు ఇఱై పఱ్ఱే- ఆ ఆత్మప్రాప్తిమోక్షాన్ని కోపించుకొని(వదలి) స్థిరంగాఉండేటట్లు భగవద్విషయాన్ని చేరాలనుకొన్నట్లైతే, ఇతరవిషయ-సంగాన్ని ఛేదించికొని సర్వేశ్వరుడిని ఆశ్రయించు" అని "ఆ కైవల్యమోక్షంలో చిక్కుపడిపోకుండా, భగవచ్ఛేషత్వైక-రసమైన నీ స్వరూపాన్ని పొంది స్థిరంగా ఉండాలనుకొన్నట్లైతే, మొదటనే విషయసంగాన్ని వదలుతున్నప్పుడే సర్వేశ్వరుడిని ఆశ్రయించండి" అని సాదించటంద్వారాకూడా కైవల్యమోక్షాన్ని పొందినట్లైతే స్థిరమైన (స్వరూపప్రాప్తమైన) పురుషార్థమైన భగవదనుభవకైంకర్యాలను పొందటం కుదరదు అని చూపించేరు. "కుఱుకా నీళా ఇఱుతికూడా ఎనైయూళి శిఱుకా పెరుకా అళవిల్ ఇన్బమ్- స్వరూపగతమైన సంకోచవికాసాలులేకనే అంతమూ లేకనే నిత్యంగనుక, సర్వకాలమూ వృద్ధిక్షయాలు లేకుండానున్న స్వభావతః పరిచ్ఛేదములు లేని ఆత్మానందం" (తి.వా.మొ.6-9-10) అన్నప్పుడు ఈ కైవల్యమోక్షానికి ఏవిధమైన అంతమూ లేదని చాలా స్పష్టంగా చూపించేరు. ఇదే అభిప్రాయంలోనే "జరామరణ మోక్షాయ మాం ఆశ్రిత్య యతన్తి" అని "కల్పకవృక్షాన్ని కౌపీనభిక్ష అడిగినట్లు, నన్ను ఆశ్రయించి శరీరమోక్షమాత్రాన్నే కొందరు పొందాలని కోరుతున్నారే!" అని మనోవేదనతో ప్రసాదించి, వారినికూడా దిద్దుబాటు చేయాలనే పరమకరుణచేత "యతన్తి" అని భగవచ్ఛేషత్వ అనుసంధానం మొదలైనవి ఉన్న కర్మజ్ఞానభక్తియోగాల్లో ఏదో ఒకదాన్ని పూర్తి చేసేంతవరకూ అనుష్ఠించేటట్లు ఇక్కడ విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ. "అనేకజన్మలలో తమ ఆత్మ మనకి శేషం అని అనుసంధానం చేసి మా దివ్యమంగళవిగ్రహాన్నే తలుచుకొని త్రివిధపరిత్యాగాలనూ చేసి, అంగప్రపత్తిని అనుష్ఠించితేనే తమ ఆత్మయందు ఆశతొలగించుకొని పరమాత్మయందు భోగ్యతాబుద్ధి కలుగదా" అన్నదే భగవానుడి ప్రత్యాశ అని తెలుస్తున్నది. "యే యతన్తి", "విదుః" అని ఈ శ్లోకంలోనూ, తరువాతి శ్లోకంలోనూ వర్తమానకాలప్రయోగంగానూ, అనువాదంగానూ ఉన్నప్పటికీ, విధించటంలోనే దృష్టి అని భగవద్రామానుజులు తరువాతి శ్లోకభాష్యంలోనూ, శ్రీదేశికులు ఈ శ్లోకపు తాత్పర్యచంద్రికలోనూ సాదించేరు. "ముమ్మందు పుణ్యాధిక్యంచేత కలిగే ప్రతిపత్తివిశేషం వలన, క్రమక్రమంగా శ్రేష్ఠులు అవుతున్నారు" అని 16వ శ్లోకభాష్యంలో చెప్పిన వాక్యాలని గమనిస్తే ఐశ్వర్యార్థిని మొదట పిలవాల్సియుండగా, అనర్థాధిక్యాన్ని దృష్టిలో పెట్టుకొని తిరుప్పల్లాండులో కైవల్యార్థిని మొదట పిలిచిన పెరియాళ్వారులవలె వీరిని మొదట దిద్దుబాటు చేయాలనే తొందరచేత ఐశ్వర్యార్థులకంటే ముందుగా వీరికి

**చైశ్వర్యాయ, మత్ప్రాప్తయే చ దృఢవ్రతాః-దృఢసంకల్పాః మామేవ భజన్తే॥** 28

**దృఢసఙ్కల్పా** ఇత్యుక్తమ్। దృఢవ్రతశబ్దేన దేవతాన్తరపరిత్యాగాదినియమోఽపి యథాప్రమాణం సూచిత -ఇత్యభిప్రాయేణ- **మామేవ భజన్త** ఇత్యుక్తమ్। *మాం భజన్తే ఇత్యనేనైవ భజనాజ్గవ్రతాదేరపి సిద్ధత్వాత్ **మత్ప్రాప్తయే** **చే**త్య(న్తే)నేన

సాధనాలను విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ అని తెలుస్తున్నది. మాం అని అనటం, పావనత్వ, విరోధినివర్తకత్వ గుణములు గల నన్ను, అన్న అర్థంలో చెప్తున్నాడన్నమాట. ఈ గుణాలే కదా ఇతడికి సాయం చేస్తున్నాయి. ఈ కైవల్యనిష్ఠుడిని గురించిన పాశురాలు చాలావాటిలోకూడా "సర్వేశ్వరుడి పావనత్వ, విరోధినివర్తకత్వములనే వీరు చూస్తున్నారు తప్ప, భోగ్యత్వరూపమహాగుణాన్ని గుర్తించటమే లేదే" అనే నిర్వేదాన్ని ఆళ్వారులు చూపటం ఇక్కడ అనుసంధేయం. ప్రత్యేకంగా "**శెడియారాక్కై అడియారై చ్చేర్‌తల్ తీర్‌క్కుమ్ తిరుమాలై** - సంసారమనే ఒక పెద్ద అడవిలో చిక్కుపడిన (కర్మలవలన నిత్యమైపోయిన) దేహసంబంధాన్ని తనతో విడివడని సంబంధమున్న వారు చేరకుండునట్లు రక్షించే శ్రియఃపతిని" (తి.వా.మొ. 1-5-7), "**పిఱవిత్తుయరఱ ఞానత్తుళ్ నిన్రు తుఱవిచ్చుడర్ విళక్కమ్ తలైప్పెయ్‌వార్ అఱవనై ఆళిప్పడై అన్దణనై మఱవియైయిన్రి మనత్తు వైప్పారే**-జన్మవల్ల వచ్చే దుఃఖాన్ని ఛేదించుకొనటానికి ఆత్మావలోకనం(ఆత్మసాక్షాత్కారం)అనే జ్ఞానంలో నిష్ఠులై సర్వోపాధివినిర్ముక్తులై (శరీరావసానంలో) తేజోరూపమైన ఆత్మయొక్క ఆవిర్భావాన్ని దర్శించాలని పొందాలని అనుకొనేవారు, ఇటువంటి వారందరికీ ఫలకరణుడై పరమధార్మికుడై, మనశ్శుద్ధికారణమైన శ్రీ సుదర్శనాళ్వానును శ్రీహస్తంలో గలవాడూ, పరమపావనభూతుడూ అయిన సర్వేశ్వరుడిని సాధనంగా మనస్సులో ఎల్లప్పటికీగలవారు" (తి.వా.మొ. 1-7-1), "**కనలాళి అరణత్తిన్‌పడై ఏన్దియ ఈశఱ్కు ఆళాయే- మరణం తోన్‌ఱమ్ వాన్ పిణి మూప్పెన్రు ఇవై మాయ్‌త్తోమ్** - ప్రకాశిస్తున్న శ్రీసుదర్శనులనే క్షేమంకరమై స్థిరమైన దివ్యాయుధాన్ని ధరించిన సర్వేశ్వరుడికి శేషభూతులై శేషత్వానురూపమైన అతిశయాన్ని కలిగించి, మరణము, పుట్టుక, మహావ్యాధి, ముసలితనము అని చెప్పబడే ఈ షడ్భావవికారాలను తొలగించుకొనినాముగదా!"(తి.వా.మొ. 8-3-2) అని "జరామరణమోక్షాయ" అని ఆరంభమయే ఈ శ్లోకాన్ని వివరించే పాశురాల్లో నమ్మాళ్వారు పరిశుద్ధిని కలిగించే స్వభావంఅనే పావనత్వాన్నీ, విరోధులని నిరసించే స్వభావమైన విరోధినివర్తకత్వాన్నీ అనుసంధించి ఉండటం గమనీయం. పరమపావనుడు గనుక, తమస్థూలసూక్ష్మశరీరమైన అశుద్ధిని తొలగించేవాడని, విరోధినివర్తకుడు గనుక తమ ఆత్మని తాము అనుభవవించటానికి ఆటంకమైన సర్వకర్మలనూ అదే కారణంగా వచ్చే ప్రకృతిసంబంధాన్నీ తొలగించేవాడని భావించి, వీరు సర్వేశ్వరుడిని ఆశ్రయిస్తున్నారని తెలుస్తున్నది. ఈవిధంగా విరోధినివర్తనమై, మలినం తొలగిపోతే ఆత్మ తనంతటతానుగా పరిపూర్ణంగా ప్రకాశిస్తుంది గనుక, "జరామరణమోక్షాయ" అంటే "**ప్రకృతివియుక్తాత్మ-స్వరూపదర్శనాయ**" అని భాష్యకారులు అర్థం సాదించేరు. దీనివలన "**జిజ్ఞాసుః- ప్రకృతివియుక్తాత్మ-స్వరూపావాప్తీచ్ఛుః**" అని పదహారవ శ్లోకభాష్యంలో గుర్తుచెయ్యబడిన జిజ్ఞాసువే ఇతడు అని తెలుస్తున్నది. "**ఆత్మార్థీ చేత్ త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః**" (గీ.సం. 27) అని యామునులు ఈ అధికారికి మూడుయోగాల్లో ఏదో ఒకదానిని ఫలకరణసాధనంగా చూపటంవలన పంచాగ్నివిద్య అనే విద్యఒకదాన్నే ఫలకరణసాధనంగా గ్రహించి బ్రహ్మాత్మకస్వాత్మోపాసనం చేసే పంచాగ్నివిద్యానిష్ఠుడికంటే గీతలో చెప్పబడే కైవల్యార్థి అనే జిజ్ఞాసు వేరైనవాడు అని తెలుస్తున్నది. ఇతడు ఎవరు? అంటే శ్రీభాష్యకారులచేత కార్యాధికరణ(4-3-5)శ్రీభాష్యం చివర "**కేవలం చిద్వస్తుబ్రహ్మదృష్టివియోగేన ఉపాసీనః**" అని చెప్పబడినవాడై ఛాందోగ్యంలో (7-15) ప్రాణశబ్దంతో చెప్పబడిన స్వాత్మమాత్రాన్నే ఉపాసించేవాడుగా చెప్పబడినవాడే ఇతడు అని తెలుస్తున్నది. ఆ అధికరణంలో శ్రీభాష్యకారులో, శ్రుతప్రకాశికాచార్యులో ఆ అధికరణానికి ముఖ్యప్రమేయమైన పంచాగ్నివిద్యానిష్ఠుడిని గురించి కేవలశబ్దాన్నో కైవల్యార్థిశబ్దాన్నో ప్రయోగించలేదనిన్నీ, అతడికి కైవల్యమోక్షాన్ని ముఖ్యఫలంగానో అవాంతర ఫలంగానో సాదించలేదనిన్నీ, దానికి బదులుగా అతడికి బ్రహ్మానుభవాన్నే చూపియున్నారనిన్నీ, కేవలాత్మోపాసన గురించి "**కేవలం వా చిద్వస్తు...ఉపాసీనః**" అని కేవలశబ్దాన్ని భాష్యకారులు ప్రయోగించేరనిన్నీ ఇక్కడ గమనించ దగును. ఛాందోగ్యంలో నామము మొదలుగా ఆశాపర్యన్తమైన ఇతరములను ఉపాసించేవారికి అస్థిరఫలమునే చెప్పియుండటం, వాటికంటే గొప్పదైన ఈ ఆత్మని ఉపపాసించినవాడికి అస్థిరమైన ఫలాన్ని చెప్పకపోవటమేకాక

**భా॥అత్ర త్రయాణాం భగవన్తం భజమానానాం జ్ఞాతవ్యవిశేషానుపాదేయాంశ్చ ప్రస్తౌతి-**

**జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే ।**
**తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్॥** **29**

**భా॥జరామరణమోక్షాయ-ప్రకృతివియుక్తాత్మస్వరూపదర్శనాయ మామాశ్రిత్య యే యతన్తే, తే**

---

దృఢసఙ్కల్పత్వం స్వాభిమతఫలవిషయతయా వ్యాఖ్యాతమ్॥ 28 ॥

29.తా.చం.॥ అథాష్టమాధ్యాయే ప్రపఞ్చయిష్యమాణస్యార్థస్య ప్రస్తావశ్లోకద్వయేన క్రియత ఇత్యాహ -**అత్రే**తి। *జరామరణమోక్షాయేత్యేతావతో నిర్దేశాత్ **ప్రకృతివియుక్తాత్మస్వరూపదర్శనాయే**త్యుక్తమ్। యతనమత్రారాధనరూపం వివక్షితమ్। ఏషాం బ్రహ్మాధ్యాత్మకర్మాదీనాం సప్తానాం ప్రశ్నపూర్వకం ప్రపఞ్చో భవిష్యతి । అత్ర *విదుః ఇతి సిద్ధవన్నిర్దేశో

---

అతివాదిత్వాన్నే చెప్పియుండటమున్నూ ఇతడుపొందే ఫలం స్థిరమైనది అని చూపుతున్నది. ప్రాసంగికమైన ఈ విషయం ఇక్కడితో ఆగుగాక.

శ్లోకం పూర్వార్ధంతో కైవల్యనిష్ఠుడైన అధికారిని అనుభవించి, ఉత్తరార్ధంలో అతడు తెలిసికొనవలసిన అర్థవిశేషాలనీ, త్యజించవలసినదానినీ విధిస్తున్నాడు- (**తే తద్బ్రహ్మవిదుః**) వారు బ్రహ్మమనబడుదానిని (గ్రహించ బడదగిన ప్రాప్యముగా) తెలియవలెను. (**కృత్స్నం అధ్యాత్మవిదుః**) అధ్యాత్మము అనబడునది సంపూర్ణంగా (వదలదగిన త్యాజ్యముగా) తెలియవలెను. (**కర్మ చ అఖిలం విదుః**) కర్మమనబడునది అంతటినియు (వదలవలసినదిగా) తెలియవలెను. (కర్మరాహిత్యం స్వీకరించదగినది అన్నమాట). **"బ్రహ్మ", "అధ్యాత్మం", "కర్మ"** అనే మూడూ ఏవి అన్నదానిని తరువాతి అధ్యాయం రెండవ శ్లోకంలో కృష్ణుడే వివరించబోతున్నాడు గనుక అక్కడనే వీటి అర్థాలనీ, వీటిని ఎందుకు కృష్ణుడు కైవల్యార్థికి తెలిసికొనవలెను, లేదా వదలవలెను అని విధిస్తున్నాడన్నది కూడా చూడబోతున్నాం. ఇట్లు ఈ శ్లోకంతో కైవల్యార్థికి మాత్రం తెలియవలసిన అర్థవిశేషాలూ, త్యజించవలసినవీ చెప్పబడినవి. 29

30. ప్రతిపదార్థం:***యే*** = ఐశ్వర్యార్థులు ***సాధిభూతాధిదైవం*** = అధిభూతత్వముతోను, అధిదైవతత్వముతోను ఉన్నవానిగా, ***మాం*** = నన్ను ***విదుః*** = తెలిసికొనవలెను. ***(మాం)సాధియజ్ఞం చ విదుః*** = (మిగిలిన ఇద్దరివలె)(నన్ను) అధియజ్ఞత్వముతో కూడినవానిగను తెలిసికొనవలెను. ***తే చ*** = (ఆ ఫలముకొఱకు నాయందు అభినివేశముతోనున్న మనసుగల) ఈ ముగ్గురును, ***ప్రయాణకాలే అపి*** = (తమతమకు తగిన ప్రాప్యమును పొందుటకొఱకు) శరీరమును వదలు సమయమునకూడ ***యుక్తచేతసః*** = (ఫలమునకు తగినట్లు)నన్ను తలంచుకొనువారుగ ***మాం విదుః*** = నన్ను తెలిసికొనవలెను.

వ్యా. ఇక ఈ శ్లోకంలో ఐశ్వర్యార్థులు తెలిసికొనవలసిన అర్థవిశేషాలనూ, స్వీకరించవలసినవాటిని; ఈ ఐశ్వర్యార్థికీ, వెనుకటి శ్లోకంలో చెప్పబడిన కైవల్యార్థికీ, పదహారవ శ్లోకంలో వీరితో కలిపి చెప్పబడిన అనన్య-ప్రయోజనుడైన ఉపాసకజ్ఞానికీ- ముగ్గురికీ సామాన్యంగానున్న తెలిసికొనవలసినవాటినీ, స్వీకరించవలసినవాటినీ, చూపుతున్నాడు. ఇలా అధికారులని మూడువిధాలుగా విడదీయటానికి కారణమేమిటంటే- అచిత్(జ్ఞానం లేని జడపదార్థం), చిత్(జ్ఞానమున్న పదార్థం) ఈశ్వరుడు(ఈ రెండింటినీ నియమించే పరమాత్మ) అని తత్త్వాలు మూడే గనుక, ఈ మూడింటిలో మొదటిదైన అచిత్తువలన వచ్చే చాలాగొప్ప భోగాలని అనుభవించగోరే అధికారి ఐశ్వర్యార్థి అనిన్నీ, రెండవవాడు - వారివారికి తమతమ ఆత్మగానున్న చిత్తును- దానిని అనుభవించటానికి అడ్డుగానున్న అచిత్సంసర్గం సమూలంగా నశించిన తరువాత పూర్తిగా అనుభవించాలని కోరే అధికారిని- కైవల్యార్థి అనిన్నీ, మూడవదైన ఈశ్వరతత్త్వాన్ని పరిపూర్ణంగా అనుభవించాలని కోరే అధికారి భగవచ్ఛరణార్థి అని విడదీయబడినవారు అని గమనించాలి. గీతలోమాత్రమే కాకుండా ఇతరశాస్త్రాలు చాలావాటిలోకూడా ఈవిధంగానే అధికారులు ముగ్గురుగానే విభజించబడినారు. గీతలోవలెనే, ఐశ్వర్యార్థులని, ఆర్తులు(పోయిన

**తద్బ్రహ్మ విదుః, అధ్యాత్మం చ కృత్స్నం విదుః, కర్మ చాఖిలం విదుః ॥29 ॥**

వర్తమానాపదేశోపి విధ్యర్థః॥ 29.

30.తా.చం.॥ *సాధిభూతేతి శ్లోకస్యైశ్వర్యార్థివిషయత్వం వక్తుమధికారి(ణో)భేదమాత్రజ్ఞాపకం తావద్దర్శయతి- **అత్రేతి**। పూర్వాధికారివిషయత్వే *సాధియజ్ఞం చ తే విదురితి హి వక్తవ్యమ్; నచైవం శిష్టాః పఠన్తి; న చాత్ర యచ్ఛబ్దావృత్తేః ప్రయోజనమస్తీతి భావః। ప్రశ్నోత్తరవశాచ్చాధికారిభేదస్సేత్స్యతి। ఏవం సామాన్యేన జ్ఞాతమధికారిభేదమధిభూతాదిసామర్థ్యా-ద్విశినష్టి-**ఐశ్వర్యార్థిన** ఇతి। *జరామరణమోక్షాయేత్యాదావివ అత్రాపి యచ్ఛబ్దవశాదనువాదత్వం ప్రతీతమితి తత్రాతి-

ఐశ్వర్యాన్ని తిరిగి పొందగోరేవారు), అర్థార్థులు (కొత్త సంపదలను పొందగోరేవారు) అని రెండు విధాలుగా అధికారులని నాలుగురకములైనవారని చెప్పటంకూడా ఉన్నది. "**న దేవలోకాక్రమణం నామరత్వమహం వృణే। ఐశ్వర్యం వాపి లోకానాం కామయే న త్వయా వినా॥**"(రా.అ.31-5) (నిత్యసూరులుండే దేశమైన పరమపదాన్ని పొందటంగాని, మరణం లేకపోవటమనే కైవల్యమోక్షాన్ని పొందటంగాని, ఈ విభూతిలోనున్న సమస్తలోకైశ్వర్యాన్ని గాని, అవన్నీ నీతోకలిసియుంటేనేతప్ప నేను కోరను) అని శ్రీరామాయణంలో లక్ష్మణుడిచేతనూ, "**ఐహలౌకిక మైశ్వర్యం, స్వర్గాద్యం పారలౌకికం। కైవల్యం భగవన్తంచ మన్త్రోయం సాధయిష్యతి॥** (వృద్ధహారీతస్మృతి-6.50) (ఈలోకపు సంపదలను, స్వర్గాది పరలోకైశ్వర్యాన్నీ, కేవలాత్మానుభమనే కైవల్యమోక్షాన్నీ, భగవదనుభవాన్నీ (వాటివాటిని కోరేవారికి) ఈ అష్టాక్షరీమంత్రం సాధించి ఇస్తుంది) అని వృద్ధహారీతస్మృతిలోనూ, "**తావదార్తి స్తథా వాంఛా తావన్మోహ స్తథాऽసుఖం। యావన్నయాతి శరణం త్వామశేషాఘనాశనమ్॥**"(వి.పు.1-9-73) (వారివారి ప్రాప్యానికి ఆటంకంగా నున్నఆయా పాపాలను తొలగించటానికి నిన్ను శరణుపొందేంతవరకే ఆర్తుడికి ఆర్తీ, అర్థార్థికి సంపదమీద కోరిక, కైవల్యార్థికి ఆత్మానుభవరాహిత్యంచేత కలిగే మోహమూ, జ్ఞానికి భగవదనుభవరాహిత్యంచేత కలిగే సుఖరాహిత్యమూ ఉంటుంది) అని శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడినది ఇక్కడ అనుసంధేయము. తిరుప్పల్లాండులో పెరియాళ్వారున్నూ, ఒరునాయకమ్ (తి.వా.మొ.4-4) మొదలైన శ్రీసూక్తులలో నమ్మాళ్వారున్ను ఈ అధికారులని ఉద్ధరించటం గమనీయము. (**యే**)ఐశ్వర్యార్థులు. వెనకటి శ్లోకంలో "**యతన్తి యే**" అని చెప్పబడిన కైవల్యార్థులే ఇక్కడకూడా చెప్పబడియుంటే, ఇక్కడ "తే విదుః" అనే పాఠమైయుండాలి. కాని పాఠంమాత్రం "యే విదుః" అనే ఉన్నది. "యే" అని మరొకసారి చెప్పటానికి వేరు ప్రయోజనం చెప్పటం కుదరదుకదా! కనుక, ఇక్కడ చెప్పబడినవారు వెనుకటి శ్లోకంలో చెప్పబడిన అధికారులకంటే వేరైనవారే అయి యుండాలి. ఇక్కడ అర్జునుడు అడిగిన ప్రశ్నకి, తరువాతి అధ్యాయంలో కృష్ణుడు చెప్పే సమాధానం చూచినా, ఈ ప్రకరణంలో "**ఆర్తో జిజ్ఞాసుః...**"(7-16) అని చెప్పబడిన ఐశ్వర్య,కైవల్య, భగవచ్ఛరణార్థులను గురించే ప్రశ్న జవాబులుగా ఉన్నాయని తెలుస్తుంది. అందులో "**అధిభూతం**", "**అధిదైవం**" అనే పదాల వివరణాన్ని మనస్సులో పెట్టుకొనినప్పుడు, ఇక్కడ "**యే**" అనబడేవారు ఐశ్వర్యార్థులే అని స్పష్టమౌతుంది. (**యే సాధిభూతాధిదైవం మాం విదుః**) ఐశ్వర్యార్థులు, అధిభూతత్వంతోనూ, అధిదైవతత్వంతోనూ కూడినవాడినిగా నన్ను తెలిసికొనాలి. "**యే విదుః**" అన్నది ఇదివరకే చెప్పినదానిని అనువదిస్తున్నట్లు కనబడినా, ఇదివరకే ఈ అర్థం ఇక్కడ చెప్పబడనందుననూ, వెనకటి శ్లోకంలో "**యే యతన్తి**" అన్నప్పటివలె, ఇక్కడకూడా, కొత్తగా విధించబడుతున్నట్టుగనే గ్రహించాలి. ఇదివరకే చెప్పి పూర్తిచెయ్యబడియుండియుంటే, వాటినిగురించి ప్రశ్న అడగటం, సమాధానం చెప్పటం కుదరదు కదా. అందుచేత "**యదాగ్నేయో అష్టాకపాలః**" (శతపథ-2.5.1.11) వంటి స్థానాల్లో యచ్ఛబ్దం ఉంటే అనువాదంలా కనబడినా, అప్రాప్తమైన(ఇదివరకు లభించని) అర్థం గనుక విధిగానే తీసుకొనినట్లు , ఈ రెండు శ్లోకాల్లోనూ కొన్ని అర్థాలు కొత్తగా విధించబడు తున్నట్లుగానే గ్రహించాలి. "**అధిభూతం", "అధిదైవం**" అనేవాటిని తరువాతి అధ్యాయంలో నాలుగవ శ్లోకంలో కృష్ణుడే వివరించబోతున్నాడుగనుక అక్కడనే వీటి అర్థాన్నీ, వీటిని తెలిసికొనటాన్ని ఎందుకు విధిస్తున్నాడు అనే విషయం వివరిస్తాం. (**మామ్ సాధియజ్ఞం చ విదుః**) (మిగతా ఇద్దరు అధికారులవలెనే) ఈ ఐశ్వర్యార్థులూ, నన్ను అధియజ్ఞత్వం గలవాడినిగాకూడా

**సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః।**
**ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః॥ 30**

**॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు విజ్ఞానయోగో నామ సప్తమోధ్యాయః ॥ 7 ॥**

**భా॥ అత్ర య ఇతి పునర్నిర్దేశాత్పూర్వనిర్దిష్టేభ్యోఽన్యే అధికారిణో జ్ఞాయన్తే; సాధిభూతం సాధిదైవం మామైశ్వర్యార్థినో యే విదుః-ఇత్యేతదనువాదసరూపమప్యప్రాప్తార్థత్వాద్విధాయకమేవ; తథా సాధియజ్ఞ-**

క్షిపతి-**ఇత్యేత**దిత్యాదినా। *యదాగ్నేయోఽష్టాకపాలః (శత.2.5.1.11) ఇత్యాదివదితి భావః। అస్య విధిత్వం ప్రశ్నాదివశాచ్చ ఫలిష్యతి। న హ్యవగతే ప్రశ్నాద్యవకాశః। *సాధియజ్ఞం ఇత్యస్యైకస్మిన్నధికారిణి నిర్దిష్టస్యాప్యర్థస్వాభావ్యాత్త్రిష్వప్యన్వయం దర్శయతి-**తథే**తి। **అర్థస్వాభావ్యా**దితి-సర్వాధికారిసాధారణతయా ప్రమాణసిద్ధయజ్ఞాఖ్యపదార్థస్వాభావ్యాదిత్యర్థః। ఏతదేవ దర్శయతి-**త్రయాణాం హీ**తి। అన్యథా *సన్ధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హస్సర్వకర్మసు (ద.స్మృ) ఇత్యాదిక్రమేణ (అకర్మణ్యా)-కర్మానర్హత్వాదిప్రసజ్గ ఇత్యభిప్రాయేణాహ-**అవర్జనీయ**మితి। అపిచేత్యేకాన్వయత్వే ప్రయోజనాభావాత్ పృథక్త్వే సప్రయోజనతయా అన్వయసంభవాచ్చ విభజ్యాహ-**తేచే**తి। అన్తిమప్రత్యయస్యై(కస్యై)వ వక్ష్యమాణం విషయవిశేషేణ ప్రాప్యానుగుణాకారత్వం యుక్తచేతశ్శబ్దేన వివక్షితమిత్యాహ-**స్వప్రాప్యానుగుణ**మితి। చకారస్య పృథగన్వయేన లబ్ధమాహ-

తెలిసికొనవలెను. ఇక్కడ ఐశ్వర్యార్థులనుగురించి చెప్పి విధించినప్పటికీ, అందరు అధికారులకీ సామాన్యంగా శాస్త్రాల్లో ప్రసిద్ధమైన "యజ్ఞం" అనే పదంతాలూకు అర్థపు స్వభావాన్ని చూసినప్పుడు ఇది మూడురకాల అధికారులకీ సామాన్యమైనది అని తెలుస్తుంది. "**సంధ్యాహీనో అశుచిః నిత్యమనర్హః సర్వకర్మసు**- సంధ్యావందనమనే నిత్యకర్మని వదలినవాడు ఎప్పటికీ పరిశుద్ధి లేనివాడే, మరి ఏ కర్మనీ అనుష్ఠించటానికి తగినవారు కారు" అని దక్షస్మృతిలో చెప్పినట్లు మిగతా వాటికికూడా నిత్యనైమిత్తికరూపమైన పంచమహాయజ్ఞాల అనుష్ఠానం అందరికీ సాధారణమైనదిగానే విధించబడినాయి కనుకనూ, వీటిని అనుష్ఠించకపోతే, దోషాలను చెప్పటంచేతనూ ఇది మూడురకాలైన అధికారులకున్నూ అవశ్యమైనది అని స్పష్టమౌతున్నది. ఇక మూడురకాలైన అధికారులకిన్నీ సామాన్యమైన మరొక విషయం చెప్పబడుతున్నది శ్లోకపు ఉత్తరార్థంలో- (**తే చ**) ఆయా ఫలములకొఱకు నన్ను ఆశ్రయించే ఈ ముగ్గురూ. చకారం వెనుకటి శ్లోకంలో చెప్పబడిన కైవల్యార్థులను సముచ్చయిస్తున్నది అన్నది పస్టమౌతున్నది. అంతిమకాలంలోకూడా తనను తలచుకొనవలెనని ఇక్కడ విధించటం వీరి స్వార్థతని తొలగించటానికేనని తెలుస్తున్నది గనుక, స్వార్థతాలేశమున్న ఉపాసకజ్ఞానికికూడా ఈ అంతిమస్మృతి- విధి తగినదే నని అంతిమస్మృతిపదంతాలూకు అర్థస్వభావాన్ని గమనించినప్పుడు స్పష్టమౌతున్నది. కనుక "**సాధియజ్ఞం చ**" అన్నప్పటివలె ఇక్కడకూడా చకారంతో మిగతా ఇద్దరు అధికారులున్నూ సముచ్చయించబడుతున్నారు. "**అపి చ**" అని కలిపి అర్థంచెప్పటంలో ఈవిధంగా విశేషప్రయోజనం ఉన్నప్పటికీ, "**చ**", "**అపి**" అనే రెండు పదాలనీ విడదీసి అన్వయించి అర్థంచెప్పబడుతున్నది. (**యుక్తచేతసః**) తాముతాము కోరుతున్న ఫలానికి తగినట్లు నన్ను స్మరించేవారై. తరువాతి అధ్యాయంలో ఈ ముగ్గురూ వారు పొందగోరే ఫలాలకి తగినట్లు ఎలా సర్వేశ్వరుడిని తలచుకొనాలి అని వివరించబడబోతుందిగనుక, ఇక్కడ అదే భావించబడుతున్నదని తెలుస్తున్నది. (**ప్రయాణకాలేపి మాం విదుః**) తమతమకి తగిన ప్రాప్యమును పొందటానికి శరీరావసానసమయంలో నన్ను(ఆయా ప్రాప్యములకు తగినట్లు) తెలిసికోవలెను. "**ప్రయాణకాలేపి**" అనే అపిశబ్దం ఉపాసనదశలో ఎన్నో జన్మలు వీరు ఈవిధంగా తలంచుకొనటం సమచ్చయిస్తున్నది. ఏ జన్మలో వీరికి అంతిమస్మృతి కలుగుతుందో ఆ జన్మచివరనే వీరికి వీరుకోరే ఫలం లభిస్తుందని భావం. మహాత్ముడైన జ్ఞాని సర్వేశ్వరుడి ఆనందంతప్ప తనకొఱకని ఏ ఫలాన్నీ కోరేవాడు కాదుకనుక, అతడికి సర్వేశ్వరుడు తానే ఉపాయమై, అతడినుంచి దేనినీ ఎదురుచూడక తానే అతడిని తలుచుకొంటాడు. దీన్నే పెరియాళ్వారుకూడా "**ఎయ్ప్పెన్నై వన్దు నలియుమ్బోతు అంగు ఏతుమ్ నాన్ ఉన్నై**

**మిత్యపి త్రయాణామధికారిణామవిశేషేణ విధీయతే, అర్థస్వాభావ్యాత్। త్రయాణాం హి నిత్యనైమిత్తికరూపమహాయజ్ఞాద్యనుష్ఠానమవర్జనీయమ్। తే చ ప్రయాణకాలేఽపి స్వప్రాప్యానుగుణం మాం విదుః । తే చేతి చకారాత్ పూర్వే జరామరణమోక్షాయ యతమానాశ్చ ప్రయాణకాలే విదురితి సముచ్చీయంతే; అనేన జ్ఞానినోఽప్యర్థస్వాభావ్యాత్ సాధియజ్ఞం మాం విదుః, ప్రయాణకాలేఽపి స్వప్రాప్యానుగుణం మాం విదురిత్యుక్తం భవతి ॥ 30 ॥**

॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్భగవద్గీతాభాష్యే సప్తమోఽధ్యాయః

---

**తేచే**తి। **చకారా**దితి-యద్వృత్తప్రతియోగికత్వాత్తద్వృత్తమైశ్వర్యార్థివిషయమేవ। చకారాత్తు పూర్వశ్లోకోక్తానాం సముచ్చయః। తేషామపి హ్యన్తిమప్రత్యయే విశేషో వక్ష్యత ఇతి భావః। త్రయానామిత్యాదికమయుక్తం, జ్ఞానినామత్ర ప్రసఙ్గాభావా-దిత్యత్రాహ-**అనేనే**తి। యజ్ఞాన్తిమప్రత్యయమాత్రయోరధికారిత్రయసాధారణ్యసిద్ధేరితి భావః॥ 30 ॥

**॥ ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం సప్తమోఽధ్యాయః ॥ 7 ॥**

---

**నినైక్కమాట్టేన్. అప్పోతైక్కు ఇప్పోతే చొల్లివైత్తేన్ అరఙ్గత్తరవణై పళ్ళియానే- అలసిపోయిన నన్ను వచ్చి బాధించే టప్పుడు అక్కడ దేనినీ, నిన్నున్నూ నేను తలుచుకొనలేను, అందుచేత ఓ రంగనాథా! అప్పుడు తలుచుకొన వలసినదానిని ఇప్పుడే చెప్పుతున్నాను**" అని సాదించేరు. తనకోసం ఒక్కొక్క ఫలాన్ని కోరుకొనే అధికారులకి ఆయా ప్రాప్యాలకు తగినట్లు అంతిమస్మృతిని విధించటానికి కారణాన్ని వారివారికి అంతిమస్మృతిని ఒక్కొక్కవిధంగా విధించే ఎనిమిదవ అధ్యాయశ్లోకాల్లో వివరిస్తాం. ఇట్లా ఈ రెండుశ్లోకాలతో ఐశ్వర్యకైవల్య భగవచ్చరణార్థులైన స్వప్రవృత్తిపరులకు తెలిసికొనవలసిన అర్థాలనూ, స్వీకరించవలసినవాటినీ ప్రస్తావించటమైంది. 30

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో ఏడవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం
## ఏడవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1-12 | స్వయాథాత్మ్యం- పరమపురుషుడిని గురించిన యథావస్థితజ్ఞానం. |
| 1. | యథావస్థితజ్ఞానాన్ని చెప్పుతున్నట్లు ప్రతిజ్ఞ. |
| 2. | ఈ జ్ఞానాన్ని పూర్తిగా పొందితే, తెలిసికొనవలసినది మరేమీ లేదు. |
| 3. | మోక్షసిద్ధికొఱకు చివరివరకూ ప్రయత్నించేవాడు వెయ్యిమందిలో ఒకడు. అటువంటి వెయ్యి మందిలో ఒకడు పరమపురుషుడే ప్రాప్యమని తెలిసినవాడు. అలాంటి వెయ్యిమందిలో ఒకడే అతడిని ప్రాపకంగాకూడా తెలిసినవాడు. |
| 4. | ఎనిమిదిరకములైన అచేతనసమష్టిపదార్థమూ పరమపురుషపరతంత్రమైనదే. |
| 5. | అచేతనప్రకృతికి మించిన చేతనసమష్టికూడా పరమపురుషపరతంత్రమైనదే. |
| 6. | వెనుకచెప్పిన చేతనాచేతనసమష్టులను కారణంగాగల వ్యష్టిపదార్థాలకీ పరమపురుషుడే కారణంగానూ, శేషిగానూ ఉన్నాడు. |
| *7. | కల్యాణగుణాలచేత జీవులకంటే చాలా ఉన్నతమైనవాడుకూడా పరమపురుషుడే. |
| 7*. | అతడే సమస్తానికీ శరీరిగాకూడా ఉన్నవాడు. ఈకారణాలవలన అతడే సహజమైన ప్రాప్య ప్రాపకములుగా ఉన్నవాడు |
| 8-11. | చేతనాచేతనపదార్థాల్లో వాటి ప్రాప్యత్వానికీ, ప్రాపకత్వానికీ అంగంగా ఉన్న వైశిష్ట్యములు పరమపురుషుడి అధీనమై వచ్చేవే. |
| 12. | సాత్త్వికులకి ప్రాప్యప్రాకాలుగా ఉంటే వెనుకచెప్పబడినవాటివలె, రాజసతామసులకున్నూ ప్రాప్యం గానూ, ప్రాపకంగానూ ఉండే పదార్థాలలక్షణాలూ, ఆ పదార్థాలూ పరమపురుషాధీనమే. పరమపురుషుడు వాటికి అధీనమైనవాడుకాడు. |
| 13-*14. | పరమపురుషునిగురించిన వెనుకచెప్పిన యథావస్థితజ్ఞానాన్ని అతడికి అధీనమైన ప్రకృతియొక్క సంబంధం జీవుడికి కనబడక యున్నది. |
| 14*. | జీవుడికున్న ప్రకృతిసంబంధం పరమపురుషశరణాగతివలననే తొలగుతుంది. |
| 15. | మున్ముందు పాపిష్ఠులైన నాలుగురకాలైన పాపులు పరమపురుషుని శరణుపొందరు. |
| 16. | భక్తభేదం – మున్ముందు పుణ్యాధిక్యతచేతకలిగే ప్రతిపత్తివైశిష్ట్యంచేత గొప్పవైన నాలుగురకములైన భక్తులు పరమపురుషుడిని శరణుపొందుతారు. వారు- 1ఆర్తులు, 2అర్థార్థులు(ఇద్దరూ కలిసి ఐశ్వర్యార్థులనబడుతారు). 3జిజ్ఞాసువులు(కైవల్యార్థులు), 4జ్ఞానులు(భగవచ్ఛరణార్థులు). |
| 17-27. | జ్ఞానియొక్క విశిష్టత. |
| 17. | ముగ్గురిలో, సాధనదశకీ సాధ్యదశకీ తేడాలేకుండా ఎప్పుడూ, సర్వేశ్వరుడితో చేరియుండేవారు గనుకనూ, సర్వేశ్వరుడిమీదనే ప్రీతిగలవారుగనుకనూ, జ్ఞానులు సాధనదశలోమాత్రం సర్వేశ్వరుడితో కలిసియుండేవారు, స్వసాధ్యమైన ఐశ్వర్యకైవల్యములకంటె, వాటికి సాధనంగా సర్వేశ్వరుడిపై ప్రీతిగలవారైన ఐశ్వర్యకైవల్యార్థులకంటె గొప్పవారు. సర్వేశ్వరుడిమీద అధికమైన ప్రీతిగలవారు, సర్వేశ్వరుడికి అధికప్రియమైనవారు. |
| 18. | ముగ్గురూ భగవానుడినొక్కడినే ఫలప్రదసాధనంగా ఆశ్రయించినవారు గనుక ఉదారులు. |

జ్ఞానిమాత్రం సర్వేశ్వరుడినే పరమప్రాప్యంగాకూడా ఆశ్రయించినవాడుగనుక ఆయనకే ఆత్మయై (ధారకుడై) ఉన్నవాడు.

19. ఎన్నో జన్మలు గడిచి ఉపాసకజ్ఞానికి పరమపురుషుడినిగురించిన యథావస్థితజ్ఞానాన్ని అనుసంధించటంచేత అతడే ప్రాప్యుడు, ప్రాపకుడును అనే జ్ఞానంకలిగి, అతడినే సమస్తముగా ఆశ్రయించుతున్నాడు. ఈ జ్ఞానం కలిగిన జన్మమే ఇతడికి చివరి జన్మ. ఇటువంటి జ్ఞాని మహాత్ముడౌతాడు. సర్వేశ్వరుడికే లభించటానికి అరుదైనవాడితడు.

20. రాజసతామసశాస్త్రాల్లో చెప్పబడిన నియమాలను పట్టుకొనియుండి, అల్పమైన ఫలాలకొఱకు చాలామంది ఇతరదేవతలను అనుసరిస్తారు.

21. వారికి కూడా తన శరీరమైన ఆ దేవతలమీద భక్తిశ్రద్ధలను సర్వేశ్వరుడే కలిగిస్తున్నాడు.

22. భక్తిశ్రద్ధలతో ఆ దేవతలను ఆరాధించేవారికి, ఆ దేవతలకి అంతర్యామిగా సర్వేశ్వరుడే ఫలాలను అందిస్తాడు.

23. అల్పజ్ఞానులైన వారికి లభించే ఫలం అల్పమూ అస్థిరము మాత్రమే అయిఉంటుంది. భగవద్భక్తులు అనన్తస్థిరమైన ఫలాలనే సులభంగా పొందుతారు.

24. వెనుకచెప్పబడినవారికంటెను తక్కువవారైన అజ్ఞానులు చాలామంది పరమపురుషుడిని సామాన్యమానవుడిగానే భావిస్తున్నారు.

25. మానుషరూపంతో అవతరించియున్న సర్వేశ్వరుడిని ఈ అజ్ఞానులు తెలిసికొనరు.

26. పరమపురుషుడిని యథావస్థితంగా తెలిసికొనినవాడు త్రికాలములలోనూ ఎవ్వరును లేరు.

27. దీనికి కారణం– అనాదిగా జీవులు ప్రథమప్రవృత్తిలో ప్రాకృతవిషయమైన జ్ఞానేచ్ఛాప్రయత్నాలనే చేసి పుణ్యపాపకర్మలను పూర్తిచేసినందువలన, జన్మిస్తూనే ప్రాకృతవిషయాలలో మోహంచెంది యుండటమే అవుతుంది.

28. వీరిలో పుణ్యంచేత పాపం కొంచెంకొంచెంగా తొలగినవారు తమతమ పుణ్యంతాలుకు ఎక్కువతక్కువలకు తగినట్లు ఐశ్వర్యాన్నో, కైవల్యాన్నో పరమపురుషుడినో పొందగోరి, దృఢమైన భక్తిని కలిగి ఉంటారు. పుణ్యపాప లక్షణాలు.

29. కైవల్యార్థి తెలిసికొనవలసిన అర్థవిశేషాలూ, త్యజించవలసినవాటిని గురించిన ప్రస్తావం.

30. ఐశ్వర్యార్థి తెలిసికొనవలసిన అర్థవిశేషాలను, స్వీకరించవలసినవాటినీ, ఐశ్వర్యకైవల్య, భగవచ్ఛరణార్థులైన ప్రవృత్తిపరులందరికీ సామాన్యంగా తెలిసికొనవలసినవాటిని,స్వీకరించ వలసినవాటిని గురించిన ప్రస్తావం.

శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

(8వ అధ్యాయం)

**ఐశ్వర్యాక్షరయాథాత్మ్యభగవచ్ఛరణార్థినామ్ ।**
**వేద్యోపాదేయభావానాం అష్టమే భేద ఉచ్యతే ॥** 12

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥
॥అష్టమాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిప్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యర్థన్తాననుసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేయోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

॥శ్రీ గీతార్థసంగ్రహః॥

12.తా॥చం॥ అష్టమశ్చైవమవతారితః- *ఇదానీమష్టమే ప్రస్తుతాన్ జ్ఞాతవ్యోపాదేయభేదాన్వివనక్తీతి। తత్రైష సంగ్రహః। **ఐశ్వర్య**మత్ర ఇన్ద్రప్రజాపతిపశుపతిభోగేభ్యోతిశయితభోగః, **అక్షరయాథాత్మ్యం**-వివిక్తాత్మస్వరూపం, **వేద్యా**స్తు *అక్షరం బ్రహ్మ పరమం(8.2) ఇత్యాదినోక్తాః శుద్ధాత్మస్వరూపప్రభృతయః, **ఉపాదేయా**స్తు తత్తదిష్టఫలానురూపపరమపురుష-చిన్తనాన్తిమప్రత్యయగతిచిన్తనాదయః, త ఏవ **భావాః** -పదార్థాః, తేషాం **భేదః**- తత్తదధికారానురూపో విశేషః॥ 12 ॥

## యామునమునులు(ఆళవందార్) సాయించిన

# గీతార్థసంగ్రహం

12.ప్రతిపదార్థం:-**ఐశ్వర్యాక్షరయాథాత్మ్యభగవచ్ఛరణార్థినామ్** = (1) ఐశ్వర్యార్థి, (2)ప్రకృతినుండితొలగిన ఆత్మస్వరూపాన్ని అనుభవించగోరే కైవల్యార్థి, (3) భగవానుడి శ్రీపాదకమలాలను పొందగోరే జ్ఞాని అనే ముగ్గురికీ, **వేద్యోపాదేయభావానాం** = తెలిసికొనవలసిన అర్థవిశేషాలు, స్వీకరించ (అనుష్ఠించ)వలసినవి అనేవాటియొక్క, **భేదః** = భేదం, **అష్టమే** = ఎనిమిదవ అధ్యాయంలో, **ఉచ్యతే** = చెప్పబడుతున్నవి.

ఎనిమిదవ అధ్యాయం ఈ విధంగా ప్రారంభించబడుతున్నది- ఈ ఎనిమిదవ అధ్యాయంలో చెప్పబడినవి - తెలిసికొనవలసినవి, ఉపాదేయములైనవి, వాటిలోని భేదాలు వివరించబడినవి అని. అచ్చట చెప్పబడినవాటి సంగ్రహము- ఐశ్వర్యము అనగా ఇంద్రుడు, ప్రజాపతి, పశుపతి వారి భోగముల గొప్పతనము, ఆత్మయొక్క నిత్యత్వము, ఆత్మస్వరూపవివరణము, పరబ్రహ్మముయొక్క నిత్యత్వము మొదలైనవి చెప్పబడినవి. అంతేకాక, శుద్ధాత్మస్వరూపాదులు, ఉపాదేయములు, వారివారి ఇష్టఫలములను పొందుటకు అవసరమైన పరమపురుషుని ఉపాసనాదుల, వాటికి కావలసిన పదార్థములు, వాటిలోని భేదములు, వాటికి తగినట్టి అధికారిభేదములు మొదలైనవిశేషములు ఈ ఎనిమిదవ అధ్యాయములో వివరించబడినవి. 12

శ్రీః
శ్రీమతే రామానుజాయ నమః

## ॥ అథ అష్టమోఽధ్యాయః ॥ 8 ॥

**భా॥ సప్తమే పరస్యబ్రహ్మణో వాసుదేవస్య ఉపాస్యత్వం, నిఖిలచేతనాచేతనవస్తుశేషిత్వం, కారణత్వం, ఆధారత్వం, సర్వశరీరతయా సర్వప్రకారత్వేన సర్వశబ్దవాచ్యత్వం, సర్వనియన్తృత్వం, సర్వైశ్చ కల్యాణగుణగణై-స్తస్యైవ పరతరత్వం, సత్త్వరజస్తమోమయైర్దేహేన్ద్రియత్వేన భోగ్యత్వేన చ అవస్థితైర్భావైరనాదికాలప్రవృత్త-**

1.తా.చం.॥ సఙ్గతిప్రదర్శనాయాహ-**సప్తమ** ఇతి। **పరస్య బ్రహ్మణో వాసుదేవస్యోపాస్యత్వ**మితి *మయ్యాసక్తమనాః(1) ఇత్యాదేరర్థః; తత్రైవ హ్యుపాసనం ప్రస్తుతమ్। తచ్ఛేషతయా చాన్యత్సర్వమిహోచ్యతే । తస్యైవ ప్రపఞ్చనం *అహం సర్వస్య ప్రభవః(10.8), *వాసుదేవస్సర్వం(7.19), *చతుర్విధా భజన్తే మాం(7.16) ఇత్యాదిభిః పరస్తాత్క్రియత ఇతి భావః। **పరస్యే**త్యాదిభిరుపహితబ్రహ్మవ్యోమాతీతాదిపక్షప్రతిక్షేపః। బ్రహ్మశబ్దస్య విశేషశబ్దసమభి-వ్యాహారాద్దేవతాన్తరవ్యావృత్తిః। వాసుదేవశబ్దేనాత్రావతారవిశేషో వా వివక్షితః। నిఖిలేత్యాదిభిరుపాస్యత్వపరబ్రహ్మత్వోపయుక్త-ఆకారకథనమ్। **నిఖిలచేతనాచేతనవస్తుశేషిత్వ**మితి *భూమిరాపః(7..4) ఇత్యాదేఃశ్లోకద్వయస్యార్థః। నిఖిలశబ్దేన కార్యకారణాదిరూపావస్థాసంగ్రహాత్ కార్యభూతబ్రహ్మరుద్రాదేరపి క్రోడీకారః। కారణత్వం *ఏతద్యోనీని(7.6)ఇతి శ్లోకస్యార్థః। *మత్తః పరతరం నాన్యత్(7) ఇత్యుక్తస్య పరత్వస్య *మామేభ్యః పరమ్(13) ఇత్యత్రోపయుక్తతయా తత్రైవోదాహర్తుమత్ర తదతిక్రమేణ *మయి సర్వం(7) ఇత్యాద్యుక్తాధారత్వోపపాదనమ్। *రసోఽహమ్ (8) ఇత్యాది సామానాధికరణ్యఫలితం సర్వశబ్దవాచ్యత్వమ్। తత్ర హేతురాధారత్వాదివిశేషసిద్ధం సర్వశరీరకత్వమ్। ఏవం శేషిత్వాద్యను-వాదేన వక్ష్యమాణతత్తదధికారిప్రాప్యవస్తువిశేషసామానాధికరణ్యస్యాపి శరీరాత్మభావహేతుకత్వం దర్శితమ్। *మత్త ఏవేతి తాన్విద్ధి (12) ఇత్యాదిషు ప్రవృత్తితాదధీన్యస్యాపి వివక్షితత్వాత్సిద్ధం సర్వనియన్తృత్వమ్। **సర్వైశ్చే**త్యనేనానిర్దిష్టానాం అన్యేషాం చ అభిప్రాయికాణాం సంగ్రహః। **తస్యైవే**త్యవధారణేన *నాన్యత్కిఞ్చిదస్తి(7) ఇత్యస్యార్థ ఉక్తః। *త్రిభిర్గుణ-

## శ్రీ కృష్ణస్వామిఅయ్యంగార్ తమిళములో రచించగా, దానికి శ్రీభాష్యం శ్రీనివాస రామానుజ దాసునిచే తెనిగించబడిన గీతార్థవివరణము - ఎనిమిదవ అధ్యాయము

***వెనుకటి అధ్యాయంతో సంగతీ, ఈ అధ్యాయార్థ సంగ్రహము.***

ఏడవ అధ్యాయం మొదటి శ్లోకంతో ఆరంభించి చివరివరకూ ఎన్నో విషయాల్లో పరబ్రహ్మమైన వాసుదేవుడు ఉపాసింపదగినవాడని చెప్పబడింది. ఆ ఉపాసనకి అంగంగా అతడిని గురించిన యథావస్థితజ్ఞానం మొదటి 12 శ్లోకాలవలన చెప్పబడింది. అందులో 4,5,6 శ్లోకాలతో ఆయనే సమస్తచేతనాచేతనాలకీ శేషి అనీ కారణమనీ చెప్పబడింది. 7వ శ్లోకం ఉత్తరార్ధంలో సమస్తానికీ ఆయన ఆధారమైనవాడని, సమస్తపదార్థాలనీ శరీరంగా గలవాడనీ చెప్పబడింది. 8నుండి 12 వరకూ ఈ విధంగా సర్వశరీరిగా ఉన్నాడుగనుక, సమస్తాన్నీ తనకు ప్రకారంగా కలిగియున్నాడు గనుక, ఆయా వస్తువులనీ, వాటికి గొప్పదనాన్ని కలిగించే గుణాలని చెప్పే పదాలు తననికూడా చెప్పేవిధంగా ఉండే గొప్పతనం చెప్పబడింది. అవన్నీ తన అధీనమే అనటంచేత, అన్నింటినీ నియమించేవాడు పరమపురుషుడే అనిన్నీ చెప్పబడింది. 13వ శ్లోకంతోనూ, 14వశ్లోకపు పూర్వార్ధంతోనూ, అనాదిగా వస్తూన్న పాపపరంపరయొక్క ఫలంగా దేహంగానూ, ఇంద్రియంగానూ భోగ్యవస్తువులుగానూ పరిణమించి, సత్త్వరజస్తమోమయమైన ప్రకృతియొక్క వికారపదార్థాలవలన తనని గురించిన యథావస్థితజ్ఞానం కప్పబడుతున్నది అని చెప్పబడింది. 14వ శ్లోకపు ఉత్తరార్ధంతో చాలా గొప్పదైన పుణ్యంచేత కలిగే భగవత్ప్రాప్తిచేతనే ఆ ప్రకృతిసంబంధం క్రమక్రమంగా తొలగించబడుతున్నదని ఉద్ఘోషించబడింది. 16వ శ్లోకంతో పుణ్యంతాలూకు హెచ్చుతగ్గులవలన ఐశ్వర్యాన్నో, ఆత్మానుభవాన్నో, భగవత్ప్రాప్తినో కోరే మూడురకాలైన అధికారులు తనని శరణుపొంది ఉపాసిస్తున్నారని చెప్పబడింది. 17వ శ్లోకంనుండి 27వ శ్లోకంవరకూ - ఈ ముగ్గురిలో భగవానుడిని పొందగోరే జ్ఞానియొక్క బహువిధశ్రేష్ఠతనీ, దౌర్లభ్యతనీ చూపటం జరిగింది. అన్ని దశలలోనూ సర్వేశ్వరుడితో చేరియుండటం, పరమాత్మనొక్కడినే ప్రాప్యంగా కలిగియున్నందువలన ఆయనయందే ప్రీతిని కలిగియుండటం,

**దుష్కృతప్రవాహహేతుకైస్తస్య తిరోధానం, అత్యుత్కృష్టసుకృతహేతుకభగవత్ప్రపత్త్యా చ తన్నివర్తనం, సుకృతతారతమ్యేన చ ప్రతిపత్తివైశేష్యాదైశ్వర్యాక్షరయాథాత్మ్యభగవత్ప్రాప్త్యపేక్షయా ఉపాసకభేదం, భగవన్తం ప్రేప్సోః నిత్యయుక్తతయా ఏకభక్తితయా చాత్యర్థపరమపురుషప్రియత్వేన చ శ్రైష్ఠ్యం, దుర్లభత్వం చ ప్రతిపాద్య, ఏషాం త్రయాణాం జ్ఞాతవ్యోపాదేయభేదాంశ్చ ప్రాస్తౌషీత్। ఇదానీమష్టమే, ప్రస్తుతాన్ జ్ఞాతవ్యోపాదేయభేదాన్ వివినక్తి॥**

**అర్జున ఉవాచ-**

*కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।*
*అధిభూతం చ కిం ప్రోక్తం అధిదైవం కిముచ్యతే ॥* 1

*అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన ।*
*ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః॥* 2

---

మయైః(13) ఇతి శ్లోకస్య సార్ధస్యార్థః **సత్త్వై**త్యాదినోక్తః। *మామేవ(14) ఇత్యాద్యుక్తప్రపత్తేః సుకృతవిశేషహేతుకత్వం *జనాస్సుకృతినః(16) ఇత్యనేన దర్శితమాహ-**అత్యుత్కృష్టసుకృ**తేతి। *న మాం దుష్కృతినః(15) ఇత్యాదేః పూర్వోక్త-తిరోధానప్రకారవిశేషకథనరూపత్వాత్సుకృతిప్రశంసాశేషత్వాచ్చ తదర్థోఽత్ర పృథఙ్నోపాత్తః। *చతుర్విధాః ఇత్యాదికం **సుకృతతారతమ్యేనే**త్యాదినానుసంహితమ్। ఉపాసకభేదం చేత్యన్వయః। *తేషాం జ్ఞానీ(27) ఇత్యాదేః శ్లోకద్వయస్యార్థో **భగవన్త**మిత్యాదినోక్తః। *బహూనాం జన్మనాం(19) ఇత్యాదినా *సర్గే యాన్తి పరన్తప (27) ఇత్యన్తేన సిద్ధమాహ-**దుర్లభత్వ**మితి। *యేషాం తు(28) ఇత్యాదేరధ్యాయశేషస్య అర్థమాహ-**ఏషాం త్రయాణా**మితి। జ్ఞాతవ్యమిహ సిద్ధరూపం వివక్షితమ్। **ఉపాదేయమ్**-అనుష్ఠేయమ్। ఏతేన *స్వయాథాత్మ్యమ్ (11) ఇత్యాది సంగ్రహశ్లోకస్యార్థోఽపి ప్రపఞ్చితః। అయం త్వష్టమస్య సంగ్రహః *ఐశ్వర్యాక్షరయాథాత్మ్యభగవచ్చరణార్థినామ్। వేద్యోపాదేయభావనామష్టమే భేద ఉచ్యతే॥ (12) ఇతి। అత్ర భేదోక్తే రధ్యాయార్థత్వాత్స్వరూపప్రస్తావః ప్రాగేవ కృత ఇతి దర్శితమ్। ప్రస్తుతసఙ్గతిమాహ- **ఇదానీ**మితి॥

---

ఆయనమీదనే అభినివేశంతో ఉండటం, మిగతా ఇద్దరికంటే జ్ఞానికున్న విశిష్టతకి కారణమనిన్నీ, లోకంలో సామాన్యజనాలు పుణ్యపాపాలను అధికంగా చేసి ప్రాకృతవిషయాల్లోనే పుట్టుకనుండీ మోహంకలిగియున్నందున, నాస్తికులుగానూ, దేవతాంతరపరులుగానూ అవుతున్నారుగనుక జ్ఞాని చాలా దుర్లభుడనిన్నీ చూపబడింది. చివరికి 28వ శ్లోకంనుంచి 30వ శ్లోకంవరకూ అంతకుముందు చెప్పిన ఐశ్వర్యకైవల్య భగవచ్చరణార్థులకి తెలిసికొన, స్వీకరించవలసిన వాటినిగురించి ప్రస్తావించబడింది. ఇక ఈ ఎనిమిదవ అధ్యాయం పూర్తిగా ఏడవ అధ్యాయం చివర ప్రస్తావించబడిన ఈ మూడురకాల అధికారులకి తెలియవలసినవీ, స్వీకరించవలసినవీ ఏవేవి అనే విషయాన్ని కృష్ణుడు వివరిస్తున్నాడు.

1,2–ప్రతిపదార్థం:–*పురుషోత్తమ* = పురుషోత్తమా! *మధుసూదన* = మధువనే రాక్షసుడిని నశింపజేసినవాడా! (జరామరణమోక్షం కొఱకు నిన్ను ఆశ్రయించి ప్రయత్నించేవారుగా చెప్పబడిన కైవల్యార్థులు తెలిసికొనవలసినవిగా చెప్పబడిన) *తత్ బ్రహ్మ కిం* = బ్రహ్మము అనబడేది ఏది? *అధ్యాత్మం కిం* = అధ్యాత్మం అనబడేది ఏది? *కర్మ కిం* = కర్మ అనబడేది ఏది?(ఐశ్వర్యార్థులు తెలిసికొనవలసినవిగా చెప్పబడినటువంటి) *అధిభూతం కిం ప్రోక్తం* = అధిభూతం అనబడేది ఏది? *అధిదైవం చ కిం ఉచ్యతే* = అధిదైవం అనబడేది ఏది? *అత్ర అస్మిన్ దేహే* = శాస్త్రాల్లో నీకు దేహంగా ప్రసిద్ధిపొందిన ఈ ఇంద్రాదులలో (మూడురకాలైన అధికారులకీ తెలిసికొనవలసినదైన) *అధియజ్ఞః కః* = అధియజ్ఞం అనబడేది ఏమిటి? *కథం* = దానికి అధియజ్ఞత్వం ఎలా వచ్చింది? *నియతాత్మభిః* = మనస్సుని నియంత్రించుకొన్న ఈ ముగ్గురిచేతను *ప్రయాణకాలే చ* = (తమతమ ఫలాలని పొందటానికి) శరీరాన్ని వదిలేటప్పుడు కూడా *కథం జ్ఞేయః అసి* = ఎలాగ నీవు తెలియదగినవాడవుగా ఉన్నావు?(అని) *అర్జునః ఉవాచ* = అర్జునుడు అడిగెను)

**భా॥ జరామరణమోక్షాయ భగవన్తమాశ్రిత్య యతమానానాం జ్ఞాతవ్యతయోక్తం తద్బ్రహ్మ అధ్యాసం చ కర్మ చ కిమితి వక్తవ్యమ్। ఐశ్వర్యార్థినాం జ్ఞాతవ్యమధిభూతమధిదైవం చ కిమ్? త్రయాణాం జ్ఞాతవ్యోఽధియజ్ఞశబ్దనిర్దిష్టశ్చ కః? తస్య చాధియజ్ఞభావః కథమ్? ప్రయాణకాలే చ ఏభిస్త్రిభిర్నియతా-**

---

జీవస్వరూపాదిజ్ఞాతవ్యస్యోపాసనాద్యనుష్ఠేయస్య చ భేదజిజ్ఞాసయాఽర్జున ఉవాచ- *కిం తదితి। *ఆర్తో జిజ్ఞాసుః (7,16) ఇత్యాదినా ప్రాగేవాధికారిత్రయస్యోక్తత్వాత్ *జరామరణమోక్షాయ(29) ఇత్యాదిషు యచ్ఛబ్దావృత్తిసామర్థ్యాదర్థ-స్వభావాచ్చాధికారిభేదస్తేషాం జ్ఞాతవ్యోపాదేయవస్తుప్రతినియమశ్చార్జునేన జ్ఞాతః; తత్రైవ విశేషబుభుత్సయాఽయం ప్రశ్నః। వక్ష్యతే చ విశేషః। తతశ్చ *కింతద్బ్రహ్మేత్యర్ధమక్షరయాథాత్మ్యార్థివిషయమ్, *అధిభూతం చేత్యర్ధమైశ్వర్యార్థి విషయమ్; *అధియజ్ఞః ఇతి శ్లోకస్తు అర్థస్వభావాత్ త్రయాణాం సాధారణ ఇతి వివినక్తి-**జరామరణే**తి। **కథ**మితి ప్రకారప్రశ్నే। **అధియజ్ఞభావ** ఇత్యర్థలబ్ధమ్। అత్రేత్యేతచ్ఛబ్దశ్చాప్రసన్నిధ్యుపాధికః; తచ్చోత్తరగ్రన్థే వ్యాఖ్యాస్యతి- *అత్ర ఇన్ద్రాదౌ మమ దేహభూతే ఇతి। అస్మిన్నితీదం శబ్దస్తు స్వప్రత్యక్షసన్నిధ్యుపాధికః; ప్రత్యక్షా హీన్ద్రాదయోఽపి ప్రష్టురర్జునస్య। ఏతచ్ఛబ్దేదంశబ్దయోశ్చైకస్మిన్వాక్యే సామానాధికరణ్యేన ప్రయోగో దృశ్యతే- స ఏష ద్వాభ్యాం దర్శనీభ్యాం విరాడ్భ్యా మనయోర్ద్వావింశయోర్ద్విపదవచనయోరయం పురుషః ప్రతిష్ఠితః ఇత్యాదౌ। యద్వా *అత్రేతి యజ్ఞస్వరూపపరామర్శః;

---

వ్యా. - వెనకటి అధ్యాయంలో కృష్ణుడిచేత ప్రస్తావించబడిన మూడురకాల అధికారులూ తెలిసికొనవలసిన జీవస్వరూపం మొదలైనవాటినీ, అనుష్ఠించవలసిన ఉపాసనం మొదలైనవాటిని గురించి వివరంగా చెప్పేటట్లు ఈ రెండు శ్లోకాల్లో అర్జునుడు అడుగుతున్నాడు. "**ఆర్తో జిజ్ఞాసుః**"(7-16) అని మొదటే ఈ మూడురకాల అధికారులూ చెప్పబడ్డారు. "**జరామరణమోక్షాయ**"(7-29,30) అని ఆరంభమయే రెండు శ్లోకాల్లోనూ "యే", "యే" అని ఆ ముగ్గురు అధికారులనీ ఎత్తుకొనటంచేతనూ, అర్థస్వభావంచేతనూ, వారువారు తెలిసికొనవలసినవీ అనుష్ఠించవలసినవీ ఇవి అని ముగ్గురికీ సామాన్యమైనవాటిని తెలుసుకొంటున్నాడు అర్జునుడు. వాటినిగురించి వివరాలను తెలుసుకోవాలని ఇక్కడ ప్రశ్నిస్తున్నాడు. తరువాతి శ్లోకాల్లో కృష్ణుడు వాటిని వివరిస్తున్నాడు. (**కిం తత్ బ్రహ్మ**) 7-29వశ్లోకంలో కైవల్యార్థికి తెలుసుకొనవలసినదిగా చెప్పబడిన 'బ్రహ్మ' అనబడేది ఏది? (**కిం అధ్యాత్మం**) అక్కడ అతడికే తెలియవలసినదిగా చెప్పబడిన అధ్యాత్మం అనేది ఏది? (**కిం కర్మ**) అక్కడ అతడికే తెలియవలసినదిగా చెప్పబడిన కర్మ అనబడేది ఏది? (**పురుషోత్తమ**)పురుషుడైన ఆత్మను పొందగోరినవాడికి తెలియవలసినదీ, అనుష్ఠించవలసినదీ పురుషోత్తముడైన నువ్వే చెప్పగలవు అన్నమాట. (**అధిభూతం కిం ప్రోక్తం**) 7-30వ శ్లోకం పూర్వార్ధంలో ఐశ్వర్యార్థికి తెలియవలసినదిగా చెప్పబడిన అధిభూతం అన్నది ఏది? (**అధిదైవం చ కిం ఉచ్యతే**) అక్కడ అతడికే తెలియవలసినదిగా చెప్పబడిన అధిదైవం అనేదీ ఏది? ఇక రెండో శ్లోకంలో "**అత్ర దేహే**" అన్నదానికి భాష్యంచెప్పినప్పుడు "**అత్ర ఇంద్రాదౌ మమ దేహభూతే**" అని భాష్యకారులు సాదించటం చేత ఇక్కడకూడా "ఇంద్రుడు మొదలైన నా శరీరంలో" అని అర్థంచెప్పుకోవాలి. "**స ఆత్మా అంగాన్యన్యాదేవతాః**" (తై. శీ. 5. 1) (పరమాత్మ దేవతలకి ఆత్మయైనవాడు, మిగతా దేవతలు అతడికి అంగాలుగానున్నవారు), "**యస్య పృథివీ శరీరం**"(బృ. 5. 7. 7)మొదలైన శాస్త్రాల్లో నాకు శరీరంగా ప్రసిద్ధిపొందిన ఇంద్రాదులన్నమాట. ఏతచ్ఛబ్దంతో నిష్పన్నమైన(వచ్చిన) 'అత్ర' అనే శబ్దం శాస్త్రప్రసిద్ధినిచెప్తుంది. (**అస్మిన్ దేహే**) ఈ శరీరమైన ఇంద్రాదులలో. ఇదం శబ్దపు సప్తమీవిభక్తిరూపం **అస్మిన్** అనే శబ్దం ఇంద్రాదిదేవతలు కృష్ణుడికీ, అర్జునుడికీ ప్రత్యక్షంగా తెలిసేదాన్ని చూపుతున్నది. "**స ఏష ద్వాభ్యాందర్శనీభ్యాం విరాడ్భ్యాం అనయో ర్ద్వావింశయోః ద్వివచనయోః అయం పురుషః ప్రతిష్ఠితః**" వంటిచోట్ల ఏతచ్ఛబ్దమూ, ఇదంశబ్దమూ ఒకే వాక్యంలో ఒకే విభక్తిలో ప్రయోగించబడటంచేత ఇక్కడ "అత్ర, అస్మిన్" అని వాటిని ఒకే విభక్తితో ప్రయోగించటంలో దోషం లేదన్నమాట. లేదా, 'అత్ర' అని యజ్ఞస్వరూపాన్ని చెప్పుతున్నట్టు కూడా చెప్పవచ్చు. (**అధియజ్ఞః కః**) 30వ శ్లోకం ఉత్తరార్ధంలో వెనకచెప్పబడిన అధికారులు ముగ్గురికీ తెలియవలసినదిగా చెప్పబడిన అధియజ్ఞం అనేది ఏది? ఇక, 30వ శ్లోకపు ఉత్తరార్ధంలో ముగ్గురికీ సామాన్యమైనదిగా చెప్పబడిన విషయాన్నిగురించి అడుగుతున్నాడు. (**నియతాత్మభిః**)మనసుని

**త్మభిః కథం జ్ఞేయోऽసి? ॥ 1,2 ॥**

**శ్రీభగవానువాచ-**

**అక్షరం బ్రహ్మ పరమం స్వభావోऽధ్యాత్మముచ్యతే ।**
**భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః॥** **3**

**భా॥తద్బ్రహ్మేతి నిర్దిష్టం పరమమక్షరమ్। న క్షరతీత్యక్షరం, క్షేత్రజ్ఞసమష్టిరూపమ్। తథా చ శ్రుతిః-**

నియతాత్మత్వం త్రయాణామపేక్షితమ్; అత్ర బహువచనమధికారిత్రయపరమిత్యభిప్రాయేణోక్తమ్-**ఏభిస్త్రిభి**రితి॥1,2॥

3. తా.చం.॥ *అక్షరం బ్రహ్మ పరమమిత్యత్ర ఉద్దేశ్యోపాదేయాన్యథాభావనిరాసాయాహ- **తద్బ్రహ్మేతి నిర్దిష్ట**మితి। బ్రహ్మశబ్దోऽత్ర పరమాత్మసాధర్మ్యాదుపచారవృత్త్యేతి భావః। అక్షరశబ్దస్య నిర్వచనం ప్రతిపాద్యం చ దర్శయతి- **న క్షరతీ**త్యాదినా। క్షేత్రజ్ఞసమష్టౌ శ్రౌతం ప్రయోగం దర్శయతి-**తథా** చేతి। లయోऽత్ర సంశ్లేషవిశేషః। అథవా శ్రుతావక్షరశబ్దేన ఉన్మగ్నచేతనాంశఃప్రకృత్యవస్థావిశేష ఏవ అభిధీయత ఇతి సాక్షాత్ప్రలయార్థత్వేऽపి న విరోధః। తథాऽపి

నియంత్రించుకొనిన ఈ ముగ్గురిచేతను. బహువచనం- ఇదికూడా ముగ్గురికీ సామాన్యమైనదని చూపుతున్నది. (**ప్రయాణకాలే చ**) వారివారి ప్రాప్యాలను పొందటానికి ఉపకరించే శరీరాన్ని వదిలేటప్పుడున్నూ. చకారం ఉపాసనాదశలోకూడా, వీరు ఇలా భావించటాన్ని కలిపి చెప్తున్నది. (**కథం జ్ఞేయః అసి**) నువ్వు ఈమూడురకాల అధికారులకీ ఏయే విధాలుగా ఉపాసించదగినవాడివిగా ఉన్నావు? ఈ రెండో శ్లోకంలో చెప్పబడ్డ విషయాలు ముగ్గురికీ సమానమైనవి అని వెనకటి అధ్యాయం 30వ శ్లోకవ్యాఖ్యానంలోనే చెప్పబడటం గమనీయం. (**మధుసూదన**) మధువనే అసురుడిని నశింపచేసినట్లు ఆయా అధికారులు వారివారి ప్రాప్యాలను పొందటానికి విరోధియైన పాపాలను నశింపజేసే నువ్వే వీటిని చెప్పవలెను అన్నమాట. ఇట్లా, వెనకటి అధ్యాయం చివరన కృష్ణుడు మూడురకాలైన అధికారులకీ తెలియవలసినవాటినీ, అనుష్ఠించవలసినవాటినీ ప్రస్తావించటాన్ని ముగ్గురికీ సమానమైనవని తెలిసికొనిన అర్జునుడు, వాటిని గురించిన వివరాలను ఈ రెండు శ్లోకాలోలనూ అడుగుతున్నాడన్నమాట. 1,2

3. ప్రతిపదార్థం:-**బ్రహ్మ** = 'బ్రహ్మ' అనబడునది **పరమం అక్షరం** = ప్రకృతినుండి తొలగిన ఆత్మస్వరూపమగును. **అధ్యాత్మం** = 'అధ్యాత్మ' అనబడునది **స్వభావః ఉచ్యతే** = ప్రకృతి అనబడునదియే. **భూతభావోద్భవకరః విసర్గః** = మనుష్యాది జీవరాసులను సృష్టించుటకు ఉపకరించునదిగా (పురుషుడు స్త్రీయందు వీర్యమును) వదలుట **కర్మసంజ్ఞితః** = 'కర్మ' అనబడుచున్నది.

వ్యా.- ఈ శ్లోకంలో కైవల్యార్థులని గురించిన మొదటి మూడు ప్రశ్నలకి సమాధానాన్ని చెప్తున్నాడు కృష్ణపరమాత్మ.(**బ్రహ్మ పరమం అక్షరం**) బ్రహ్మము అని నాచేత చెప్పబడినది. ప్రకృతినుండి తొలగినదిగనుక గొప్పదైన ముక్తాత్మస్వరూపమే. '**అన్యత్ర హ్యుపచారతః**" (వి.పు. 6.5.77) అనే న్యాయంచేత చాలా గొప్పదనాలను పొందియుండటంచేత, ముక్తాత్మస్వరూపం ఇక్కడ బ్రహ్మశబ్దంచేత ఔపచారికంగా సూచించబడుతున్నది. "**న క్షరతీత్యక్షరమ్**" (నశించనిది గనుక అక్షరమగును) అనే వ్యుత్పత్తిచేత అక్షరశబ్దం జీవాత్మసమష్టిని సూచిస్తున్నది. "**అవ్యక్తం అక్షరే లీయతే అక్షరం తమసి లీయతే**" (సూ. 2) (అవ్యక్తం అక్షరం అనబడే జీవసమష్టితో కలిసిపోతున్నది అక్షరం తమస్ అనబడే మూలప్రకృతితో కలిసిపోతున్నది) అని సుబాలోపనిషత్తులోకూడా జీవాత్మసమష్టిని సూచించి అక్షరశబ్దం ప్రయోగించబడింది. ఇక్కడ '**పరమం అక్షరం**' అని విశేషించబడియున్నది గనుక బద్ధజీవుల కంటే మీదివారైన, ప్రకృతినుండి విడిపడిన ముక్తాత్మస్వరూపం చెప్పబడుతున్నది. ఈ ప్రకృతినుంచి విడిపోయిన తన ముక్తాత్మస్వరూపమే ఈ కైవల్యనిష్ఠుడికి ప్రాప్యం గనుక మొట్టమొదట దానిని తెలియవలసినదిగా కృష్ణుడు చెప్తున్నాడు. తరువాత, ఈ ప్రాప్యాన్ని పొందటానికి అనాదిగా అడ్డుగానున్న ప్రకృతి అనేది ఇతడికి త్యాజ్యంగనుక దానిని తెలిసికోవాలి అంటున్నాడు-- (**అధ్యాత్మం స్వభావః ఉచ్యతే**) 'అధ్యాత్మం' అనబడేది ప్రకృతియే. అనాదిగా

***అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే (సు.2)ఇత్యాదికా। పరమమక్షరం-ప్రకృతివినిర్ముక్త మాత్మస్వరూపమ్। స్వభావోఽధ్యాత్మముచ్యతే- స్వభావః-ప్రకృతిః, అనాత్మభూతం, ఆత్మని సంబధ్య-మానం, భూతసూక్ష్మతద్వాసనాదికం పఞ్చాగ్నివిద్యాయాం జ్ఞాతవ్యతయోదితమ్। తదుభయం**

శబ్దప్రవృత్తిద్వారభూతచిదంశే తాత్పర్యాత్తదుదాహరణమ్। *పరమమక్షరమిత్యత్ర విశేషణాభిప్రేతమాహ- **ప్రకృతి-వినిర్ముక్తమాత్మస్వరూప**మితి। స్వభావశబ్దార్థః- **ప్రకృతి**రితి। నియతసంబద్ధమితి యావత్। కిం తదీయాకాంక్షాయాం అధ్యాత్మశబ్దానుసారేణాహ-**అనాత్మే**తి। ఆత్మన్యధివసనాత్ సంబధ్యమానమిత్యధ్యాత్మశబ్దనిర్వచనమ్। తత ఏవ సిద్ధ-మనాత్మత్వమ్। తద్వాసనాదికం- తత్సంసర్గోపాధికాజ్ఞానకర్మవాసనాదికమ్। భూతసూక్ష్మాదేర్జ్ఞాతవ్యే శ్రుతిం దర్శయతి-**పఞ్చాగ్నివిద్యాయా**మితి। *వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః ఉరుషవచసో భవన్తి (ఛాం.5-3-3 ఇత్యుక్రమ్య *ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి (ఛాం.5.9.1) ఇత్యుక్త్వా *తద్య ఇత్థం విదుః (ఛాం.5.10.1) ఇత్యప్శబ్దోపలక్షితపఞ్చభూతసూక్ష్మవేద్యత్వం హ్యుక్తమితి భావః। ననూపాయకర్తృభూతేదానీన్తనాత్మస్వరూపపరిత్యాగేన

జీవుడితోబాటు సహజంగా సంబంధించినదానివలె అంటుకొని ఉండటంచేత, ప్రకృతి ఇక్కడ స్వభావం అనబడు తున్నది. 'అధ్యాత్మమంటే ఆత్మకి సంబంధించి ఉండే అనాత్మవస్తువు" - అంటే ఆత్మకి అంటుకుపోయిన ఆత్మకాని వస్తువు అన్నమాట. అదేమిటి అంటే, కల్పారంభంనుంచీ జీవుడితో అంటుకుపోయి ఉండే భూతసూక్ష్మం, దాని వాసన మొదలైనవి. ఒక్కొక్క జన్మలోనూ జీవుడుపొందే పంచభూతపరిణామమైన స్థూలశరీరం, మరణించి నప్పుడు నశించిపోయినా, సూక్ష్మమైన పంచభూతాలతోనున్న సూక్ష్మశరీరం ఈజీవుడు పుట్టినప్పుడల్లా తోడుగా వస్తుంది. కల్పాదినుంచీ, కల్పాంతంవరకూ ఈ జీవుడుపొందే ప్రతీ జన్మలోనూ ఈ సూక్ష్మశరీరం ఇతడిని వదలకుండా అంటిపెట్టుకొని ఉండటంచేత దానిసంబంధం కారణంగా ప్రాకృతమైన విషయజ్ఞానవాసన, ప్రాకృత-కర్మవాసన, ఆకారణంగా కలిగే ప్రాకృతవిషయాల్లో రుచి మొదలైనవికూడా ఇతడితోబాటుగా వస్తూనే ఉంటాయి. ఈ సూక్ష్మశరీరమూ, వాసన మొదలైనవీ ఇతడితో కలిసియున్నంతవరకూ, ఇతడిచేత తన ఆత్మని పూర్తిగా అనుభవించటం సాధ్యంకాదు. కనుక ప్రకృతిసంబంధంనుంచి పూర్తిగా తొలగిన తన ఆత్మను అనుభవించటమే ప్రాప్యంగాగల ఈ కైవల్యనిష్ఠుడికి, ఇవన్నీ త్యాజ్యములుగా (వదిలించుకొనవలసినవిగా) తెలియవలసినవన్నమాట. ముముక్షువుల్లో మరొకరకంగా బ్రహ్మాత్మక స్వాత్మోపాసకుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడికీ, అతడికి సాధనమైన పంచాగ్నివిద్యలో ఈకారణంచేతనే భూతసూక్ష్మం, దాని వాసనాదులు ఇవన్నీ త్యాజ్యాలనే తెలియవలసినవిగా విధించబడ్డాయి. ఎక్కడ అంటే "**వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి** " (ఛాం. 5. 3. 3) (అయిదవ ఆహుతిలో 'అప్పుల'నబడే పంచభూతసూక్ష్మాలు 'పురుషుడు' అని చెప్పదగినవిగానున్న వాటిని తెలుసునా?) అని ఆరంభించి "**ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి**"(ఛాం. 5. 9. 1) (ఈవిధముగా స్వర్గలోకము, పర్జన్యుడు, భూమి, పురుషుడు, భార్య అనబడు అయిదు అగ్నులలో క్రమముగా హోమము చెయ్యబడే శ్రద్ధ, సోముడు, వృష్టి(వర్షం), అన్నం, రేతస్(పురుషుడి వీర్యం) అనే అయిదు ఆహుతులలో అయిదవదైన రేతస్ అనే ఆహుతిలో భూతసూక్ష్మములతోబాటున్న జీవుడు పురుషుడనబడే పేరుగలవాడగుచున్నాడు) అన్నదానివరకు- పుణ్యంచేసిన సంసారిజీవుడు, స్వర్గలోకంలో స్వర్గానుభవం అనుభవించి, పుణ్యం నశించగానే స్వర్గంనుండి భూతసూక్ష్మాలతో కలిసి వర్షంద్వారా భూమిని పొంది, అన్నంలో కలిసి, పురుషుడి వీర్యంలో చేరి పురుషుడు, భార్య సంగమంలో యోనిని చేరటాన్ని చెప్పి, "**తద్య ఇత్థం విదుః**" (ఛాం. 5. 10. 1) అని బ్రహ్మాత్మక స్వాత్మానుభవమనే ముక్తిని పొందగోరే పంచాగ్నివిద్యానిష్ఠుడికి త్యాజ్యంగా తెలియవలసినవిగా భూతసూక్ష్మం, దాని వాసన మొదలైనవి చెప్పబడినాయి కదా! అదేవిధంగా కేవలాత్మానుభవమనే కైవల్యముక్తిని పొందగోరే ఇతడికికూడా తన ఆత్మను అనుభవించటానికి అడ్డుగానున్న ఇవి త్యాజ్యాలుగా తెలియదగినవి అని భావం. ఈ పంచాగ్నివిద్యానిష్ఠుడే కైవల్యనిష్ఠుడు అని చెప్పవచ్చునుకదా! అంటే కార్యాధికరణంలోనూ, దాని భాష్యంలోనూ, గీత-8. 23,24ల గీతాభాష్యంలోనూ పంచాగ్నివిద్యానిష్ఠుడిని బ్రహ్మాత్మక స్వాత్మోపాసకుడిగానూ, అతడికి

**ప్రాప్యతయా త్యాజ్యతయా చ ముముక్షుభిర్జ్ఞాతవ్యమ్। భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః- భూతభావః-మనుష్యాదిభావః, తదుద్భవకరో విసర్గః *పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి (ఛాం.5.9.1) ఇతి శ్రుతిసిద్ధో యోషిత్సంబన్ధజః, స కర్మసంజ్ఞితః। తచ్చాఖిలం సానుబన్ధం ఉద్వేజ-**

పరిశుద్ధాత్మస్వరూపకథనం ముముక్షోః క్వోపయుక్తమ్? భూతసూక్ష్మాదికథనం చ కిమర్థమిత్యత్రాహ-**తదుభయ**మితి। యథాక్రమమన్వయః। అత్ర పఞ్చమాహుతేర్వివక్షితత్వాద్యోనిజభూతవిషయోఽయం భూతశబ్ద ఇత్యభిప్రాయేణాహ- **భూతభావో మనుష్యాదిభావ** ఇతి । మనుష్యత్వాదివిశిష్టశరీరయోగ ఇత్యర్థః। విశిష్టస్య విసర్గస్య జ్ఞాతవ్యత్వే తస్య మనుష్యాదిభావహేతుత్వే చ శ్రుతిం దర్శయతి- **పఞ్చమ్యా**మితి । అత్ర మూత్రమరున్మలాదివిసర్గవ్యవచ్ఛేదార్థముక్తం - **భూతభావోద్భవకర** ఇతి। తదేవ దర్శయతి- **యోషిత్సంబన్ధజ** ఇతి । విసర్గవిశేషణసామర్థ్యాదేతత్సిద్ధమ్। ఏవం కర్మసంజ్ఞితరేతోవిసర్గజ్ఞానస్య సప్రయోజనతామాహ- **తచ్చాఖిల**మితి । అత్ర కర్మాభిప్రాయేణ నపుంసకనిర్దేశః । **అఖిలం-**

అర్చిరాదిగతీ బ్రహ్మానుభవమూ ఉంటాయని చెప్పబడింది. గీతలో 7,8 అధ్యాయాల్లో చాలా శ్లోకాల్లోనూ వాటి భాష్యాల్లోనూ జిజ్ఞాసువు అనబడే ఈ కైవల్యనిష్ఠుడిని కేవలాత్మోపాసకుడనీ, అతడికి ప్రకృతినుండి తొలగిపోయిన తన ఆత్మమాత్రమే ప్రాప్యమనీ, బ్రహ్మం ప్రాప్యం కాదనీ 8-16భాష్యంలో జిజ్ఞాసువైన ఇతడికి అర్చిరాదిగతి లేదనీ చెప్పబడటంచేత ఇతడు పంచాగ్నివిద్యానిష్ఠుడుగా ఉండటానికి అవకాశమే లేదని స్పష్టమౌతుంది. **"ఆత్మార్థీ చేత్ త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః**(గీతార్థసంగ్రహం 27) అని ఈ కైవల్యనిష్ఠుడికి కర్మజ్ఞానభక్తియోగాల్లో ఏదైనా సాధనం కావచ్చని ఆళవందార్ సాదించేరు గనుకనూ భక్తియోగంలో ఒకరకమైన పంచాగ్నివిద్యనే సాధనంగాగల పంచాగ్నివిద్యానిష్ఠుడికంటే ఇతడు వేరైనవాడు అని తెలుస్తోంది. **"తదుభయం ప్రాప్యతయా త్యాజ్యతయా చ ముముక్షుభిః జ్ఞాతవ్యమ్"** (ప్రకృతివియుక్తమైన తన ఆత్మ ప్రాప్యంగానూ భూతసూక్ష్మం వాసన మొదలైనవి త్యాజ్యాలుగానూ ముముక్షువులచేత తెలియదగును) అని ఇక్కడ భాష్యంలో సాదించటంచేత, పంచాగ్నివిద్యానిష్ఠుడివలె ఇతడుకూడా ముముక్షువు అనిన్నీ, ఇతడు పొందేదికూడా మోక్షమే అనిన్నీ తెలుస్తున్నది. ఇది తరువాతి శ్లోకాలని వివరించేటప్పుడున్నూ స్పష్టమైతుంది. పంచాగ్నివిద్యానిష్ఠుడికీ ఈ కైవల్యనిష్ఠుడికీ ఉన్న భేదాలుకూడా తరువాత వివరించబడుతాయి. **"నన్రాయ్, ఞానం కడన్దుపోయ్ నల్లిన్ద్రియం ఎల్లామ్ ఈర్త్తు ఒన్రాయ్‌కిడన్ద అరుమ్‌పెరుమ్‌పాఴ్ ఉలప్పిల్ అదనై ఉణర్న్దుణర్న్దు శెన్రాఙ్గిన్బతున్బఙ్గళ్ శెగ్ఱ్ఱు కళైన్దు పశైయఱ్ఱాల్ అన్రే అప్పోతే వీడు అతువే వీడు వీడామే**- ప్రాకృతసకలపదార్థాలలో సంగం లేకపోవటం అనే శుద్ధిగలవారై, ఆ విషయాలలో సంబంధంకలిగించే విషయాలకిచెందిన జ్ఞానంకూడా తొలగి, అప్రక్కకుపోయి, ఈ జ్ఞానజననంద్వారా ఇతడిని తప్పకుండా ప్రవర్తింపజేసే మంచిదైన ఇంద్రియాలన్నింటినీ తలమొత్తి నియమించి, నువ్వులలో నూనె, కట్టెలలో అగ్నివలె అన్నట్టుగా తెలియకుండా చేతనుడితో కలిసిపోయియున్న దాటశక్యంగాని, అపరిచ్ఛిన్నమైన (మహదాది వికారాలచేతనూ స్వరూపంచేతనూ చాలా విశాలమైన)దీ, నిత్యమూ అయిన ప్రకృతితత్త్వాన్ని ఆత్మకంటే అత్యన్తమూ వేరైనదని శ్రవణమననాదులచేత మరలమరల తెలిసికొని, పోయి, ఆ ఆత్మవిషయంలో ప్రాకృతములూ పుణ్యపాపకార్యములైన సుఖదుఃఖములను పూర్తిగా(వాటికి కారణాలతో సహా) తొలగించుకొని ఆ విషయవాసనా-రుచులనే ఆశను పోగొట్టుకొన్నట్లైతే, ఆ నాడే, ఆసమయంలోనే సమస్తసాంసారికదోషములనుండీ మోక్షం కలుగుతూ, అదే ఆత్మానుభవమోక్షమగును, భగవానునికి ప్రకారభూతమై, విలక్షణమైన ఆత్మానుభవము కూడా ప్రాప్యాన్తర్గతం కావటానికి లోటులేదు" అని ఆత్మోపాసకుడిని గురించి చెప్పే తి.వా.మొ.8-8-6 పాశురంలో నమ్మాళ్వారు, **'అధ్యాత్మం'** (ఆత్మతో ఒకటేనా అన్నట్టుగా కలిసిపోయిన ప్రకృతి)అని ఇక్కడ చెప్పబడినదానిని "ఒక్కటైపోయినట్టుగా తెలియకుండా ఉన్న విచ్ఛేదంలేనిదీ, నిత్యమూ అయిన ప్రకృతితత్త్వాన్ని" అని చెప్పి, **"ఉణర్న్దు ఉణర్న్దు** అని మళ్ళీమళ్ళీ దానితత్త్వాన్ని బాగా తెలిసికొని, **ఞానమ్ కడన్దుపోయ్**- ఆ విషయవాసనారుచులతో సంగమునుపొందించేవైషయికజ్ఞానాలకు అందకుండా దాటిపోయి అనిన్నీ, **నల్లింద్రియం ఎల్లాం ఈర్త్తు**- ఇంద్రియాలన్నింటినీ తలెత్తకుండా చేసి నియమించి నొక్కిపెట్టి, **పశైయఱ్ఱాల్**- ఈ ప్రాకృతికభోగాలమీద ఆశ నశించితే", అనే మాటలవలన ప్రకృతినీ, దాని కార్యమైన విషయాలనూ, ఇంద్రియాలనూ, రుచివాసనలనూ

**నీయతయా, పరిహరణీయతయా చ ముముక్షుభిః జ్ఞాతవ్యమ్। పరిహరణీయతా చానన్తరమేవ వక్ష్యతే, *యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి(10) ఇతి॥ 3 ॥**

---

మనుష్యత్వమృగత్వాదిజాతిభేదహేతుతయాఽనేకప్రకారమ్। **సానుబన్ధం**– హేతుభూతైః కర్మభిః ఫలభూతైశ్చ గర్భవాసాదిభి స్సహితమిత్యర్థః। పఞ్చాగ్నివిద్యాయామచితస్సర్వావస్థానుయాయిత్వదుస్త్యజత్వగర్భజన్మాదిదుఃఖకరత్వాదేః ఫలితత్వాత్ జుగుప్సనీయతారూపాఽఽత్మభయావహత్వరూపా చోద్వేజనీయతా యుక్తా। పరిహరణీయతా తు కుతస్సిద్ధ్యేదిత్యత్రాహ– **పరిహరణీయతా చే**తి॥ 3 ॥

---

త్యాజ్యములని తెలిసికొని వదలవలెనని చెప్పటమూ, ఇక్కడ బ్రహ్మ అని చెప్పబడినదానిని ప్రకృతిసంబంధంలేని ఆత్మగా చెప్పి, దానిని ప్రాప్యంగా అనుసంధించవలెను అని చెప్పటాన్నీ, ఇక్కడ కర్మ అనిచెప్పబడినదాన్ని "**ఞానమ్ కడన్దు– ఇంద్రియమ్ ఎల్లామ్ ఈర్తు**" అని త్యాజ్యమని తెలుపటమూ, చివరిపాదంలో ఇతడు పొందేది మోక్షమే అని చెప్పటమూ గమనీయాలు. ఈ ఎనిమిదవ తిరువాయ్‌మొళిలో 5నుండి 8వ పాశురంవరకూ కేవలాత్మోపాసకుడిని చెప్తున్నవి అని తిరుక్కణ్ణమంగైయాండానున్నూ, "నిర్వహిస్తు"న్నటుగా ఈడువ్యాఖ్యానంలో చూపబడింది. కేవలాత్మానుభవాన్ని పొందే కైవల్యనిష్ఠుడూ, బ్రహ్మాత్మకస్వాత్మానుభవాన్ని పొందే పంచాగ్నివిద్యా–నిష్ఠుడూ వేరువేరైనవారే అని స్పష్టం. ఈ విషయం ముమ్ముందు వివరించబడుతుంది. ఇట్లు ఈ శ్లోకపు పూర్వార్ధంతో 'బ్రహ్మ' అనబడే ప్రకృతివినిర్ముక్త మయిన ఆత్మస్వరూపాన్ని ప్రాప్యంగానూ, 'అధ్యాత్మం' అనబడే ప్రకృతీ, దాని కార్యవస్తువులూ త్యాజ్యములుగా, కైవల్యార్థికి తెలియవలసినవని చెప్పబడింది. ఇక కర్మ(7-29) అని చెప్పబడేది ఏది అంటే దాన్ని ఉత్తరార్ధంతో తెలుపబడుతున్నది– (**భూతభావోద్భవకరః విసర్గః కర్మసంజ్ఞితః**) మనుష్యాది శరీరాలతోనున్న జీవరాశి సృష్టింపబడటానికి కారణమైన విసర్గం (స్త్రీయందు పురుషుడు వీర్యాన్ని విసర్జించటం) కర్మం అనబడుతున్నది. విసర్గ శబ్దంతో చేర్చబడినందువలన ఇక్కడ భూతశబ్దం పంచభూతాదులను చూపకుండా మనుష్యాదిశరీరాలతోనున్న జీవులని చూపుతున్నది. "**భూతభావోద్భవకరః**" (మనుష్యాదిశరీరోద్భవకారణమైన) అని విశేషించటంవలన, విసర్గశబ్దం – మలమూత్రాపానవాయ్వాది విసర్జనలను చూపకుండా పురుషుడు తనభార్య యందు వీర్యమును విడవటాన్నే చూపుతున్నది. "**పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి**" అని వెనుక ఉదా–హృతమైన శ్రుతివాక్యంలో ముముక్షువులలో వేరొకరకమైన పంచాగ్నివిదానిష్ఠుడికీ ఈ విసర్గం తెలియ దగినదిగా చెప్పబడిందిగదా! ఇది వీరికి ఎందుకొఱకు తెలియవలసినదిగా చెప్పబడుతున్నది అంటే, ఈ విసర్గమనే కర్మమే **అన్యత్ర భీష్మాత్ గాంగేయాత్ అన్యత్ర చ హనూమతః। హరిణీఖురమాత్రేణ శర్మణా మోహితం జగత్॥**" (గంగాపుత్రుడైన భీష్ములనూ, హనుమానుడును తప్ప లోకంలోనున్న ఇతరసమస్తజీవులూ హరిణీఖుర(లేడియొక్క గిట్ట) ప్రమాణమున్న (స్త్రీయోనిఅనే) చర్మంచేత మోహింపబడుతున్నారు) అని చెప్పినట్లుగా ఇతడికి "**కాలిడైపాశమ్**" అని దీన్నే పెరియాళ్వారు సాదించిన కామపాశాన్ని కలిగించి, ఇతడిని ప్రకృతితో విడిపించుకొనటానికి సాధ్యం కాకుండా బంధించి, ఆత్మజ్ఞానాన్ని సమూలంగా కప్పివేయగలిగినది గనుక, మనుష్యులు, జంతువులు మొదలైన పలురకములైన జన్మలకి కారణమైన ఈ కర్మం పూర్తిగా. దానికి అంగమైన కామశాస్త్రాదులతో, దాని ఫలమైన గర్భవాసాదులతో, వ్యగ్రతని కలిగించగలదిగా, త్యాజ్యంగా, ఆత్మానుభవాన్ని కోరే ముముక్షువులచేత తెలిసికొనబడ దగినది అని అర్థం. ముముక్షువులైన ఆత్మోపాసకులలో ఒకవర్గమైన పంచాగ్నివిద్యానిష్ఠులకు సాధనమైన పంచాగ్ని–విద్యలో– అయిదవ ఆహుతియైన స్త్రీపురుషసంసర్గం (స్త్రీపురుషులసంగమం) చివరిదిగా ఉన్న అన్ని దశలలోనూ, "ఆపః" అని చెప్పబడే అచిత్సంబంధం జీవుడిని వెంటాడుతూ వస్తున్నది. అది త్యజించలేనిదిగా ఉన్నది. గర్భజన్మాది దుఃఖాలను కలిగించేది అని చూపబడుతున్నది గనుక ఈ విసర్గం అత్యసహ్యమని స్పష్టం. "**యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి**" అని ఈ అధ్యాయంలోనే 11వశ్లోకంలో అచిత్సంబంధరహిత ఆత్మానుభవాన్ని పొందగోరే ఈ కైవల్యార్థికి అచిత్సంబంధాన్ని దృఢంగా కలిగించే ఈ విసర్గం త్యాజ్యం. ఇదిలేకపోవటమనే బ్రహ్మచర్యం గ్రహించదగినదని చెప్పబడటం ఇక్కడ అనుసంధేయం. ఇట్లు కైవల్యార్థికి తెలిసికొనవలసినదీ, త్యజించవలసినదీ చూపబడింది. 3.

**అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్।**
**అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥ 4**

**భా॥ ఐశ్వర్యార్థినాం జ్ఞాతవ్యతయా నిర్దిష్టమధిభూతం క్షరోభావః వియదాదిభూతేషు వర్తమాన స్తత్పరిణామవిశేషః క్షరణస్వభావో విలక్షణశ్శబ్దస్పర్శాదిస్సాశ్రయః, విలక్షణాస్సాశ్రయాశ్శబ్దస్పర్శరసగన్ధాః**

4.తా.చం.॥ **ఐశ్వర్యార్థినాం జ్ఞాతవ్యతయా నిర్దిష్ట**మేతదధిదైవతేఽప్యనుషఙ్గనీయమ్। అధిభూతక్షరశబ్దనిర్వచనానురోధేన వ్యాఖ్యాతి-**వియదాదీ**తి। భూతశబ్దస్యాత్ర జన్తువిషయత్వవ్యవచ్ఛేదాయ వియదాదిశబ్దః। శబ్దాద్యవస్థాతద్వతోర్భోగ్యయోర్ద్వయోరపి క్షరశబ్దేన సంగ్రహణాయ **క్షరణస్వభావ** ఇతి నిర్వచనమ్। నశ్వర ఇత్యర్థః। **విలక్షణ** ఇతి- ఇన్ద్రప్రజాపతిప్రభృతీనాం భోగ్యజాతాదితి వక్ష్యమాణమత్రాపి ద్రష్టవ్యమ్। ఏవంవిధం చ వైలక్షణ్యం స్వాసాధారణభక్తియోగప్రసన్నపరమాత్మసఙ్కల్పవిశేషప్రసూతభోగరూపత్వాత్। అస్య జ్ఞాతవ్యతాహేతుం దర్శయతి-**విలక్షణా** ఇతి । *క్షరో భావః ఇత్యేకవచనం జాత్యభిప్రాయమితి భావః। **ప్రాప్యాః**- ప్రాప్యత్వాదిత్యర్థః। అధిదైవతశబ్దే రూఢిభ్రమవ్యుదాసాయాహ -**అధిదైవతశబ్దనిర్దిష్ట** ఇతి । తన్నిరుక్తిః **దేవతోపరివర్తమాన** ఇతి । దేవతోపరీతి సంబన్ధసామాన్యషష్ఠ్యా సమాసః। దైవతశబ్దస్యాత్ర సర్వేశ్వరాత్సఙ్కోచం దేవతాన్తరేష్వభివ్యాప్తిం చాహ-**ఇన్ద్రే**తి। ఉపరివర్తమానత్వమిహ న కేవలం దేశాద్యపేక్షయా; కిన్తు భోగప్రకర్షాదపీత్యభిప్రాయేణాహ- ఇన్ద్రేత్యాది **పురుష** ఇత్యన్తమ్। నను పురుషాన్తరమిహ వివక్షితమ్,

4. ప్రతిపదార్థం: *దేహభృతాం వర*= దేహముగలవారిలో శ్రేష్ఠుడా! *అధిభూతం*= (ఐశ్వర్యార్థులకు తెలియవలసినదిగా చెప్పబడిన) అధిభూతం అనబడినది *క్షరః భావః* = మార్పు స్వభావంగాగల(విశేష) శబ్దాది విషయాలే; *అధిదైవతం చ* = (వారికి తెలియవలసినదిగా చెప్పబడిన)అధిదైవం అని చెప్పబడేదికూడా *పురుషః* = ఇంద్రాది దేవతలకంటే గొప్పపురుషుడిస్థితియే. *అధియజ్ఞః* = (ముగ్గురికీ తెలియవలసినదిగా చెప్పబడిన) అధియజ్ఞం అనబడేది కూడా *అత్ర దేహే అహం ఏవ* =నాదేహమైన ఇంద్రాదులలో వారికి అంతర్యామిగా యజ్ఞాలతో ఆరాధించబడే నేనే.

వ్యా.– ఈ శ్లోకం పూర్వార్ధంతో ఐశ్వర్యార్థులని గురించి రెండు ప్రశ్నలకీ, ఉత్తరార్ధంతో మూడువర్గాలకి చెందిన అధికారులకీ చెందిన అధియజ్ఞంగురించిన రెండు ప్రశ్నలకీ కృష్ణుడు సమాధానం చెప్తున్నాడు. (*అధిభూతం క్షరో భావః*) ఐశ్వర్యార్థులకు తెలుసుకొనదగినదిగా చెప్పబడిన 'అధిభూతం' అనబడినవి ఆకాశం, వాయువు, అగ్ని, జలము, పృథివి అనే భూతాలలోనున్నవీ, ఆ భూతాల పరిణామవిశేషాలై, మార్పుచెందటమే స్వభావంగాగల విశేషమైన శబ్దస్పర్శరూపరసగంధములనే అయిదు విషయాలూ, వాటి భోగ్యవస్తువులున్నూ. '*క్షరో భావః*' అని వికారంచెందే పదార్థాలుగా తెలుపబడ్డాయిగనుక, "*అధిభూత*"శబ్దంలోనున్న భూతశబ్దం జీవరాసులని చెప్పలేదు. కనుక, పంచభూతాల్లోనున్న శబ్దస్పర్శరూపరసగంధాలే ఇక్కడ ఐశ్వర్యంగా చెప్పబడుతున్నాయని స్పష్టం. ఇక్కడ ఐశ్వర్యార్థులకి భక్తియోగమే సాధనంగా విధించబడింది గనుక నూరు అశ్వమేధయజ్ఞాలు మొదలైన కర్మలను చేసి సాధించబడే ఇంద్రపదవివరకూ ఉన్న ఐశ్వర్యాలు ఇక్కడ చెప్పబడలేదు. బ్రహ్మపదవి లేదా దానితో సమానమైన భోగమే ఇక్కడ ఐశ్వర్యార్థులకి ప్రాప్యంగా అనుసంధించదగినదిగా అధిభూతశబ్దంచేత చెప్పబడుతున్నట్లు గ్రహించాలి. అందువలననే, శబ్దాదిభోగాలను విలక్షణశబ్దంతో విశేషించేరు భాష్యకారులు. యామునులుకూడా "*భక్తియోగ స్తదర్థీ చేత్ సమగ్రైశ్వర్యసాధకః*"(గీ.సం.23) (కోరుకొన్నట్లైతే భక్తియోగం సమగ్రమైన ఐశ్వర్యాన్ని సాధించి ఇస్తుంది) అని భక్తియోగంతో సాధించబడే ఐశ్వర్యం సమగ్రమైనది(సంపూర్ణమైనది) అని చూపేరు. (*పురుషశ్చ అధిదైవతం*)–ఐశ్వర్యార్థులు తెలిసికొనదగిన అధిదైవమున్నూ, ఇంద్రాదిదేవతలకంటే మీదివాడూ, వారికంటే ఉత్తమమైన భోగములుగల పురుషుడే. కైవల్యార్థికే అనుసంధించదగిన ప్రకృతివియుక్తాత్మస్వరూపము అయిన పురుషుడు, ఇక్కడ పురుషశబ్దంతో చెప్పదగినవాడుకాడు. ఇక్కడ చెప్పబడే ఐశ్వర్యం చాలాగొప్పదైన అచిదనుభవమే గనుక, ఈ పురుషుడు నైచ్యాలు లేనివాడైచాలా గొప్ప అచిదనుభవాన్నిగల బ్రహ్మగాని, అతడితో సమానమైన భోగంగలవాడొకడో కావాలి. ఐశ్వర్యార్థియైన ఈ ఉపాసకుడు తనకంటే వేరైన ఆపురుషుడిగానో కావటం సాధ్యంకాదుగనుకనూ, అతడితో సమానమైన భోగమే ఇతడు కోరుతున్నాడు గనుకనూ, ఇక్కడ పురుషశబ్దం

**ఐశ్వర్యార్థిభిః ప్రాప్యాస్తైరనుసన్ధేయాః। పురుషశ్చాధిదైవతమ్–అధిదైవతశబ్దనిర్దిష్టః పురుషః। అధిదైవతమ్–దేవతోపరి వర్తమానః ఇన్ద్రప్రజాపతిప్రభృతికృత్స్నదేవతోపరి వర్తమానః, ఇన్ద్రప్రజాపతిప్రభృతీనాం భోగ్యజాతాద్విలక్షణశబ్దాదేర్భోక్తా పురుషః। సా చ భోక్తృత్వావస్థా ఐశ్వర్యార్థిభిః ప్రాప్యతయాఽనుసన్ధేయా।**

---

స్వాత్మస్వరూపపురుషానుసన్ధానమధికార్యన్తరస్యాపి సమానమ్; తతోఽత్ర కో విశేష ఇత్యత్రాహ–**సాచే**తి।న పరిశుద్ధస్వరూపమిహానుసన్ధేయమ్, నచాశుద్ధేఽపి హేయత్వమిహ భావ్యమ్। పురుషశబ్దనిర్దేశశ్చాత్ర భావప్రధాన ఇతి భావః। **అహమేవే**తి **క** ఇతి ప్రశ్నస్యోత్తరమ్। **కథ**మితి ప్రశ్నస్యోత్తరత్వం తదభిప్రేతం వివృణోతి–**అధియజ్ఞ** ఇతి। యజ్ఞే సంబధ్యమానోఽధియజ్ఞః। తత్ర చ సర్వేశ్వరస్యారాధ్యతయా సమ్బన్ధ ఇత్యాహ–**యజ్ఞైరారాధ్యతయా వర్తమాన** ఇతి। ఇన్ద్రాదయో హి తత్ర ఆరాధ్యాశ్శ్రుతాః; తత్కథమహమేవేత్యుచ్యత ఇత్యత్రోత్తరమ్ *అత్ర దేహే ఇత్యనేన వివక్షితమితి దర్శయతి–**అత్రేన్ద్రాదావి**తి అధియజ్ఞోఽహమేవాత్ర దేహే ఇతీశ్వరేణాభిధీయమానత్వాత్తద్దేహవిషయత్వం ప్రతీతమ్; సచేశ్వరదేహః *యజ దేవపూజాయామితి యాజ్యదేవతాపేక్షయజ్ఞప్రసఙ్గాదిన్ద్రాదిరేవేత్యభిప్రాయేణోక్తం–**ఇన్ద్రాదా**వితి। *యాం యాం తనుమ్(7.21) ఇతి ప్రాగుక్తం స్మారయతి–**మమ దేహభూత** ఇతి। కర్మణా హ్యచిద్ద్రవ్యం కస్యచిద్దేహో భవతి; న

---

భావప్రధానమై, ఐశ్వర్యార్థికి ప్రాప్యమైన అటువంటి పురుషుడి దశని చెప్తుంది. ఇట్లా, "అధిదైవమనేది పురుషుడే" అన్నందువలన ఇంద్రుడు, ప్రజాపతులు, మొదలైన దేవతలకంటే మీదివాడొకడు, వాళ్లకంటే ఉత్తమమైన భోగాలను గల బ్రహ్మ, లేదా అతడితో సమానమై భోగాలుగల వేరొక పురుషుడి భోక్తృత్వావస్థయే (భోగదశయే). ఇక్కడ ఐశ్వర్యార్థులచేత ప్రాప్యంగా అనుసంధింపబడదగినది అని తెలుస్తున్నది. "**అణ్డక్కులత్తుక్కు అదిపతియాకి**" అనే తిరుప్పల్లాండు 5వ పాశురంలో ఐశ్వర్యార్థులు అండాధిపతియైన బ్రహ్మగారి భోగాలనుకోరి "అండాధిపతయే నమః" అనే కరణమంత్రంచేత అండాలకు అధిపతియైన సర్వేశ్వరునే ఉపాసిస్తున్నట్లు పెరియాళ్వారు ప్రసాదించటం గమనీయం. ఇలా, శ్లోకపు పూర్వార్ధంతో ఇంద్రాదిదేవతలకంటే గొప్పగానున్న అండాధిపతియైన బ్రహ్మదశనీ, అతడు అనుభవిస్తున్న శబ్దాదిభోగాలూ ఐశ్వర్యార్థులచేత ప్రాప్యంగా అనుసంధింపదగినవి అని చూపబడుతున్నది. ఇక ఉత్తరార్ధంలో మూడువర్గాలకు చెందిన అధికారులకీ సాధారణమైన అధియజ్ఞాన్నిగురించిన రెండుప్రశ్నలకీ సమాధానం చెప్తున్నాడు. (**అధియజ్ఞః అహమేవ**) అధియజ్ఞం అనబడేవాడిని నేనే. "అధియజ్ఞః కః" అనే ప్రశ్నకి ఇది సమాధానం. ఇక "కథం" (అధియజ్ఞం అనబడేవాడికి ఆ లక్షణం ఎలా వచ్చింది?)అన్న రెండవప్రశ్నకి సమాధానం "అధియజ్ఞ"శబ్దాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ఎలాగంటే, యజ్ఞంతో సంబంధమున్నవాడు అధియజ్ఞం అనబడుతాడు. సర్వేశ్వరుడైన నేను యజ్ఞాలచేత ఆరాధ్యుడుగా సంబంధంగలవాడిని గనుక 'అధియజ్ఞం' అనబడుతున్నాను అన్నమాట. "ఇంద్రాది దేవతలుగదా యజ్ఞాలలో ఆరాధించబడేవారు? అలాంటప్పుడు నువ్వే యజ్ఞాల్లో ఆరాధింపబడుతున్నానంటావేమిటి?" అంటే, (**అత్ర దేహే**) "నా శరీరంగానే ఆ ఇంద్రాదులున్నారుగనుక, వాళ్లలో అంతర్యామిగా ఉన్న నేనే, యజ్ఞాలచేత ఆరాధించబడే అధియజ్ఞం అనబడటంలో తప్పులేదన్నమాట. "**అధియజ్ఞో అహమేవ అత్ర దేహే**" అని చెప్తున్నవాడు సర్వేశ్వరుడైన కృష్ణుడు. కనుక "**అత్ర దేహే**" అన్నది అతడి శరీరాన్నిగురించినదిగానే కావాలి. "అధియజ్ఞం" అని యజ్ఞప్రస్తావం వచ్చింది గనుకనూ, "**యజ – దేవపూజాయాం**" అని ధాతుపాఠం ఉన్నదిగనుకనూ ఇక్కడ దేహంగా చెప్పబడుతున్నవాడు యజ్ఞాలచేత పూజింపబడుతున్నవారుగా ప్రసిద్ధిపొందిన ఇంద్రాది దేవతలని గ్రహించటమే తగినది. "**యో యో యాం యాం తనుమ్**" (7–21)అన్నప్పుడు ఇంద్రాది దేవతలను తనదేహంగా కృష్ణుడే వెనకటి అధ్యాయంలో చెప్పటం దీన్ని దృఢపరుస్తున్నది. సంసారిజీవులకి కర్మచేత వచ్చే అనిత్యమైన శరీరంలాగ కాకుండా, ఎప్పుడూ పరమాత్మకి ఈ ఇంద్రాది దేవతలు సహజంగా శరీరమైనారని "**మమ దేహభూతే**" అనే పదంచేత భాష్యకారులు చూపించేరు. 'అహమేవ' అన్నపదంలోని ఏవకారంతో వేదాంతజ్ఞానంలేనివారు ఇంద్రాదులనే యజ్ఞాలచేత ఆరాధించబడేవారుగా భావించటం సరికాదు. నిజానికి ఆ దేవతలకి అంతర్యామిగానున్న తానే యజ్ఞాలచేత ఆరాధించబడుతున్నవాడు అని చూపుతున్నాడు. "**స ఆత్మా, అంగాన్యన్యా దేవతాః**" (తై.శీ.5) ( ఆ పరమపురుషుడే ఆత్మయైయున్నాడు. ఇతరదేవతలు అతడికి అంగములు). "**విష్ణుః సర్వదేవతాః**"(ఐ.బ్రా) (విష్ణువే అందరుదేవతలకు అంతర్యామి)

**అధియజ్ఞోఽహమేవ (-అధియజ్ఞశబ్దనిర్దిష్టోఽహమేవ)। అధియజ్ఞః- యజ్ఞైరారాధ్యతయా వర్తమానః। అత్ర ఇన్ద్రాదౌ మమ దేహభూతే ఆత్మతయాఽవస్థితోఽహమేవ యజ్ఞైరారాధ్య ఇతి మహాయజ్ఞాదినిత్య-నైమిత్తికానుష్ఠానవేలాయాం త్రయాణామధికారిణామనుసన్ధేయమేతత్ ॥ 4 ॥**

**అన్తకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కలేబరమ్।**
**యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥ 5**

**భా॥ ఇదమపి త్రయాణాం సాధారణమ్। అన్తకాలే చ మామేవ స్మరన్ కలేబరం త్యక్త్వా యః**

తథాఽత్ర దేహత్వం కాదాచిత్కమితి జ్ఞాపనాయ **దేహభూత** ఇతి ప్రయోగః। దేహభూతకేవలేన్ద్రాదివ్యవచ్ఛేదార్థం **అహమేవే**-త్యవధారణమ్। పూర్వనిర్దిష్టబ్రహ్మాధ్యాత్మకర్మాధిభూతాధిదైవవన్న తత్త్వాన్తరమితి జ్ఞాపనార్థం వా। *విష్ణుస్సర్వాదేవతాః (ఐ.బ్రా) ఇతి చ శ్రుతిః। ఏతేన *కథమితి ప్రశ్నస్యాప్యుత్తరం దత్తమ్। తత్తద్విశిష్టస్యారాధ్యత్వాత్, *దేహభృతాం వరే-త్యనేనాధ్యాత్మచిన్తానుగుణసత్త్వోత్తరదేహేన్ద్రియాదిమత్త్వమ్, స్వస్యాలౌకికేన్ద్రాదిదేహవత్త్వే నిదర్శనం చాభిప్రేతమ్। ఏవం-విధాధియజ్ఞవిజ్ఞానమనుష్ఠానానుప్రవిష్టమ్; న తు తదుపకారకమాత్రమ్; న చైశ్వర్యార్థిమాత్రవిషయమితి దర్శయతి-**ఇతి మహాయజ్ఞే**తి। అకరణనిమిత్తానర్హతాదిపరిహారాయ త్రయాణామవశ్యకర్తవ్యతాద్యోతనాయ-నిత్యనైమిత్తికోక్తిః॥ 4 ॥

5.తా.చం.॥ *ప్రయాణకాలే ఇత్యస్య ప్రశ్నస్య సంగ్రహేణోత్తరం *అన్తకాలే ఇతి శ్లోకః। అతో న జ్ఞానిమాత్రవిషయ ఇత్యభిప్రాయేణాహ-**ఇదమపీ**తి। అధియజ్ఞపదార్థస్వాభావ్యాద్వక్ష్యమాణప్రకారాచ్చేతి భావః। అన్వయం దర్శయతి-

అని వేదమూ చెప్తున్నదికదా! వెనుక చెప్పబడిన "బ్రహ్మ", "అధ్యాత్మ", "కర్మ", "అధిభూతమ్", "అధిదైవం" అనేవాటివలెనే, అధియజ్ఞం అనేది వేరే తత్త్వం కాదు, నేనే అని 'అహమేవ' అనే ఏవకారం చూపుతున్నట్లు గ్రహించాలి. ఇట్లా శరీరమైన ఇంద్రాది ఆయా దేవతలతో నున్న ఆత్మయైన నారాయణుడే యజ్ఞములతో ఆరాధించబడుతున్నవాడని తేలిందిగనుక, "**అధియజ్ఞః కథమ్**" (అధియజ్ఞమనబడే తత్త్వానికి అధియజ్ఞస్వభావం ఎలా వచ్చింది) అనే ప్రశ్నకి సమాధానం చెప్పబడింది. (**దేహభృతాం వర**) గొప్పదైన దేహంగలవాడా! సత్త్వగుణాధిక్యం గలవాడు గనుక, రజస్తమస్సులు అధికంగా ఉండే సామాన్యజనాలవలె ఇంద్రాదులనుమాత్రం యజ్ఞాలతో ఆరాధించబడేవారనికాకుండా వారికి అంతర్యామిగానున్న నన్నే నువ్వు ఆరాధ్యుడుగాగ్రహించాలి అని భావం. నీకొక మంచి దేహం ఎలా వచ్చిందో, నాకు ఇంద్రాదులు గొప్పదేహమౌతారు అని చూపటానికి ఈ విధంగాచెప్తున్నాడని చెప్పవచ్చు. అధియజ్ఞాన్ని గురించిన ఈ జ్ఞానం, యజ్ఞాలను అనుష్ఠించేవారందరికీ అవసరమైనది గనుక, ఇది మూడురకాలైన అధికారులకీ సాధారణమైనది అని తెలుస్తున్నది. "**సంధ్యాహీనో అశుచి ర్నిత్యం అనర్హస్సర్వకర్మసు** (సంధ్యావందనాన్ని అనుష్ఠించనివాడు ఎల్లప్పుడూ శుద్ధి లేనివాడే, ఏకర్మని చెయ్యటానికైనా అనర్హుడు) ఇత్యాదిశాస్త్రవచనాలు పంచమహాయజ్ఞాలు మొదలైన నిత్యనైమిత్తికకర్మలను చెయ్యకపోతే ఏ కర్మమూకూడా ఫలితాన్నివ్వదు అని చెప్పటంచేత అధియజ్ఞాన్నిగురించిన ఈ అనుసంధానం మూడురకాలైన అధికారులకీ నిత్యనైమిత్తికకర్మలను చేసేటప్పుడు తప్పకకావలసినది అని దీనివలన తెలుస్తున్నది. ఇట్లా, ఐశ్వర్యార్థులని గురించిన రెండుప్రశ్నలకీ మూడురకాలైన అధికారులకీ సాధారణమైన అధియజ్ఞంగురించిన రెండు ప్రశ్నలకీ సమాధానం చెప్పబడింది. 4

5. ప్రతిపదార్థం: **అన్తకాలే చ** = (తాను కోరిన ఫలాన్ని పొందే)చివరిసమయంలోకూడా **యః** = ఎవరు **మాం ఏవ స్మరన్** = (తాను కోరిన దశలోనున్న)నన్నే తలుచుకొంటూ **కలేబరం ము(త్య)క్త్వా ప్రయాతి** = శరీరాన్ని వదలివెళ్తున్నాడో, **సః** = అటువంటివాడు **మద్భావం యాతి** = ఆ నా స్థితినే పొందుతాడు **అత్ర** = ఈ విషయంలో **సంశయః న అస్తి** = సందేహం లేదు.

వ్యా.--ఈ అధ్యాయం మొదటి ఒకటిన్నర శ్లోకాలతో అర్జునుడు అడిగిన ప్రశ్నలకు ఇంతవరకూ కృష్ణుడు సమాధానం చెప్పేడు. రెండవశ్లోకం ఉత్తరార్ధంతో '**ప్రయాణకాలే**' అని ఆరంభించి అంతిమస్మృతివిషయంగా అడిగిన ప్రశ్నకి సంగ్రహంగా సమాధానం చెప్తున్నాడు ఈ శ్లోకంలో. ఇదికూడా ముగ్గురు అధికారులకీ సాధారణమైనదేనని "**నియతాత్మభిః**"(8-2) అని ప్రశించేటప్పుడు బహువచనంతో తెలుపబడింది. **అధియజ్ఞ**పద-

**ప్రయాతి; స మద్భావం యాతి- మమ యో భావః-స్వభావః తం యాతి; తదానీం యథా మామను సన్ధత్తే, తథావిధాకారో భవతీత్యర్థః; యథా ఆదిభరతాదయస్తదానీం స్మర్యమాణమృగసజాతీయాకారా స్సంభూతాః॥ 5 ॥**

**భా॥ స్మర్తుస్స్వవిషయసజాతీయాకారతాపాదనమన్తిమప్రత్యయస్య స్వభావ ఇతి సుస్పష్టమాహ-**

***యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కలేబరమ్।***

**అన్తకాలేచే**తి। మద్భావం యాతీత్యత్ర శ్రుత్యాదివిరుద్ధతాదాత్మ్యావాప్తిభ్రమవ్యుదాసాయాహ-**మమ యో భావ** ఇతి। నన్వీశ్వరస్వభావప్రాప్తావ(స్యా)పి కృశోదరీనీడనిహితకీటస్య తజ్జాతీయత్వవదీశ్వరాన్తరత్వప్రసఙ్గః, త్రయాణామధికారిణాం గుణాష్టకరూపేశ్వరస్వభావప్రాప్త్యవిశేషేఽధికారిభేదశ్చ న స్యాదిత్యత ఆహ-**తదానీ**మితి। తత్తదనుసన్ధేయాకారవిశేష-సామ్యప్రాప్తిర్వివక్షితా। సామ్యం చ స్వరూపభేద(కే)క వైధర్మ్యే స్థితే సత్యేవేతి న కశ్చిద్దోష ఇతి భావః। ఏవం ప్రాప్తిప్రశ్నాః ప్రయుక్తాః; *నాస్త్యత్ర సంశయః ఇత్యనేన అభిప్రేతాం ప్రయోజకప్రసిద్ధిం దర్శయతి-యథాఽఽదిభరతాదయ ఇతి। ఏతేనోదాహరణేనాపి తాదాత్మ్యభ్రమో నిరస్తః; న హ్యాదిభరతస్య స్మర్యమాణమృగేణ తాదాత్మ్యమ్; అపి తు తత్సమానాకారమృగశరీరపరిగ్రహ ఏవేతి తత్రైవ ప్రసిద్ధమ్। తదానీం-దేహవియోగకాల ఇత్యర్థః॥ 5

6.తా.చం.॥ న కేవల మీశ్వరవిషయాన్తిమప్రత్యయస్వభావోఽయమితి మన్తవ్యమ్, కిన్తు సర్వసాధారణమిద-

అర్థస్వరూపాన్ని పరిశీలిస్తే అది ముగ్గురికీ సాధారణమైనదని తెలిసినట్లే, ఈ శ్లోకంలో చెప్పబడే అంతిమస్మృతి-పదార్థస్వరూపాన్నిచూస్తే అదికూడా ముగ్గురికీ సాధారణమైనదనితెలుస్తుంది. (**అన్తకాలే చ**) చివరిసమయంలోకూడా. ఇక్కడ ఒక్కొక్కడికీ ప్రాప్యవిరోధిపాపాలన్నీ పోయి, ఫలాన్ని పొందే సమయంలో మరణకాలాన్ని చూపుతున్నది. (**మామేవ స్మరన్**) వారువారు కోరిన ఫలానికి అనురూపమైన దశలోనున్నవాడినిగా నన్నే తలుచుకొంటూ, (**యః కలేబరం ముక్త్వా ప్రయాతి**) ఎవడు ఆ శరీరాన్నివదలి వెళ్ళుతున్నాడో. (**స మద్భావం యాతి**)అతడు ఆ నాస్థితిని పొందుతాడు. ఇక్కడ 'నేనుగా అవుతున్నాడు' అని స్వరూపైక్యపరంగా అర్థంచెప్పటం శ్రుత్యాది ప్రమాణాలకి విరుద్ధమౌతుంది. "భ్రమరకీటన్యాయంచేత సర్వేశ్వరుడివంటి స్వభావంగలవాడౌతాడు" అని చెప్పినా ఎంతోమంది ఈశ్వరులుండటం అనే దోషం వస్తుంది. మూడురకాలైన అధికారిభేదమూ సిద్ధించదు. అందుచేత "**మమ యో భావః మద్భావః**" అనే వ్యుత్పత్తిచేత "నా స్థితిని పొందుతాడు" అని అర్థం చెప్పాలి. శరీరం వదిలేటప్పుడు, తానాశించిన ఏస్థితిలోనున్న నన్ను ఉపాసిస్తాడో, ఆస్థితినే పొందుతాడన్నమాట. మూడురకాల అధికారులకీ ఈశ్వర- స్వరూపం వేరువేరైనప్పటికీ, ఫలదశలో తాముకోరుకున్న ఒక్కొక్కరకంగా సర్వేశ్వరుడితో సమానమైనదశని పొందుతారు. ఐశ్వర్యార్థి పరమాత్మ ఐశ్వర్యవిషయంలో ఒకరకమైన సామ్యాన్నీ, కైవల్యార్థి 'అపహతపాప్మత్వా'ది అష్టగుణాలూ తన ఆత్మలో ఉండటంలో పరమాత్మతో సామ్యాన్ని, జ్ఞానియైనవాడు వీటన్నింటితోకాకుండా సర్వేశ్వర స్వరూపరూపగుణవిభూతులను అనుభవించటంలో సర్వేశ్వరుడితో సామ్యాన్ని పొందుతాడు. అతడికీ, ఈశ్వరుడికి మాత్రమే ఉన్న జగత్సృష్ట్యాదులు ఉండవు అని గమనించాలి. (**అత్ర సంశయః నాస్తి**) ఈ విషయంలో సందేహం లేదు. ఆదిభరతుడు మొదలైనవారు ఆకాలంలో లేడినే తల్చుకొనటంవలన లేడిగా అయినారని శాస్త్రాల్లో ప్రసిద్ధం. ఈ వృత్తాంతంనుండి అంతిమస్మృతితో స్వరూపైక్యం కలుగుతుందనే భ్రాన్తికూడా తొలగించబడింది. జడభరతుడు అంత్యకాలంలో లేడిని తలుస్తూండటంవలన ఆ లేడిగా అయినాడా లేదు, ఆ లేడివంటి మరొకలేడిగా తాను అయినాడు. ఇలాగ, అంతిమస్మృతివిషయమైన ప్రశ్నకి సంగ్రహంగా సమాధానం చెప్పబడిందన్నమాట. 5

6. ప్రతిపదార్థం:-***కౌన్తేయ*** = అర్జునా! ***అన్తే*** = చివరి సమయంలో ***యం యం వాపి భావం స్మరన్ కళేబరం త్యజతి*** = ఏయేస్వభావాలుగలదశలను తలుచుకొంటూ శరీరాన్ని వదలుతున్నాడో ***తం తం ఏవ ఏతి*** = ఆయా దశలనే పొందుతున్నాడు ***సదా తద్భావభావితః*** = ఎల్లప్పుడును ఆ స్థితినే తలుచుకొనటం (అతడు)చేస్తూండినవాడుగదా!

వ్యా.- సర్వేశ్వరుడి విషయమైన అన్తిమస్మృతి, వారువారు కోరినవిధంగా సర్వేశ్వరుడితో సామ్యాన్ని కలిగించుతుంది అని వెనకటి శ్లోకంలో చెప్పేడు. ఇది ఈశ్వరవిషయంలోమాత్రమే కాదు. చివరిసమయంలో ఏ విషయాన్ని మనుష్యుడు తలుచుకున్నా, ఆ అంతిమస్మృతే తరువాతి జన్మలో ఆ విషయంవంటిదే ఒక స్థితిని అతడికి

**తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః ॥ 6**

**భా॥ అన్తే-అన్తకాలే యం యం వాపి భావం స్మరన్ కలేబరం త్యజతి, తం తం భావమేవ మరణానన్తరమేతి। అన్తిమప్రత్యయశ్చ పూర్వభావితవిషయ ఏవ జాయతే ॥ 6 ॥**

**తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ ।**

మత్రాప్యయుక్తమితి ప్రయోజకాకారో *యంయమితి శ్లోకేనోచ్యత ఇత్యాహ-**స్మర్తురి**తి। అన్తశబ్దోఽత్ర పూర్వశ్లోకాభిహితా-న్తకాలపరః। తస్య చాన్తిమప్రత్యయప్రభావజాఽఽఒపనాయ స్మరన్ ఇత్యనేనాన్వయ ఇతి దర్శయతి-ఽ* **అన్తే అన్తకాలే**ఇతి। వీప్సయా వాపీత్యనేన చ స్మర్తవ్యవిషయానియమో నీచోత్తమవిషయవైషమ్యాభావశ్చ దర్శితః। *తంతమేతీతి సాజాత్య-లక్షణా చ। *తంతమేవైతీత్యత్ర యత్ర క్వచన జన్మని సర్వసాధారణతజ్జాతియోగమాత్రవ్యుదాసాయోక్తమ్-**మరణానన్తర**మితి। నహ్యాదిభరతమృగత్వే జన్మాన్తరవ్యవధానమ్। *సదా తద్భావభావితః ఇత్యనేనాన్తిమస్మృతిహేతు-ర్వివక్షిత ఇత్యాహ-**అన్తిమప్రత్యయశ్చే**తి। తద్భావభావితః- తద్భావనావాసిత ఇత్యర్థః, తస్మిన్ భావో భావితో యేనేతి వా తద్భావభావితః॥ 6 ॥

కలిగిస్తాడు అని చెప్పటంద్వారా వెనకటి శ్లోకాన్ని ఇక్కడ వివరిస్తున్నాడు. (**అన్తే**) చివరిసమయంలో. వెనుకటి శ్లోకంలో "**అన్తకాలే**" అని చెప్పబడినదానినే ఇక్కడ **అన్తే** అంటున్నాడు. (**యం యం వాఽపి స్మరన్**) దేని దేనిని తలచుకొంటూ. 'యం యం' అన్న వీప్సచేత ఫలానదానిని తలుచుకోవాలి అనే నియమం ఏమీ లేదు అని చూపబడుతున్నది. 'వా అపి' అనే పదాలతో స్మరించబడుతున్నదాని హెచ్చు తక్కువలను గురించికూడా ఏ నిర్బంధమూ లేదు అని చూపబడుతున్నది. (**తం తమేవ**) దాని దానినే. తం తం అనే వీప్సచేత ఒకదానిని తలుచుకొన్నవాడు వేరొకదానిని పొందబోవటం లేదు, దాన్నే పొందుతున్నాడు అని చూపబడుతున్నది. 'ఏవ'కారంచేతప్రబలమైన మరొక పుణ్యమున్నప్పటికీ, అది ఈ తలుచుకొనినదానికి అడ్డుకాలేదు. తరువాతిజన్మలో ముందు తలుచుకొన్న వస్తువువలెనే అయినతరువాతనే ఆ పుణ్యఫలం కలుగుతుంది అని చూపబడుతున్నది. మహాపుణ్యశాలియైన జడభరతుడు తరువాతి జన్మలోనే పుణ్యఫలంగా ఉత్తమమైన జన్మని పొందేడు అన్నది గమనీయం. (**యం యం భావం అంతే స్మరన్ కళేబరం త్యజతి తం తమేవ ఏతి**) చివరిసమయంలో ఏయే స్థితిని తలుచుకొంటూ శరీరాన్ని వదలుతున్నాడో, ఆయా స్థితినే పొందుతున్నాడు. ఇక్కడ భావశబ్దం పదార్థాలను చెప్తున్నట్లు అనుకుంటే, ఆ పదార్థాన్ని తరువాతి జన్మలో పొందటమో లేక దానితో స్వరూపైక్యం పొందుతున్నట్లో చెప్పవలసి వస్తుంది. జడభరతుడు తాను తలుచుకొనిన లేడినో, దానితో స్వరూపైక్యాన్నో పొందలేదు గనుక ఇది కుదరదు. అంతేకాక, స్వరూపైక్యం "**అన్యద్ద్రవ్యం హి నైతి తద్ద్రవ్యతాం యతః**"(వి.పు. 2.14.27) (ఒకవస్తువు వేరొక వస్తువుగా కాలేదుగదా) అన్నరీతిలో ప్రమాణాలకీ యుక్తులకీ కుదరదు. ఈ స్థితిని తప్పించటంకోసం '**తం తమేవ**' అన్నదానికి లక్షణగా ఆయాపదార్థంవంటిదిగా అవుతాడు అని అర్థం చెప్పుకొనవలసివస్తుంది. కనుక, వెనుకటి శ్లోకంలోవలె 'భావ'శబ్దం ఆయా పదార్థాల దశలనుగల వస్తువును తలుచుకొన్నవాడు, మరుజన్మలో అదే దశగలవాడుగాఅవుతున్నాడు అని అర్థం. (**తం తమేవ ఏతి**) అనే ఏవకారంచేతేదో ఒక జన్మలోకాకుండా తరువాతి జన్మలోనే ఆ దశని పొందటాన్ని చూపుతున్నది. ఆదిభరతుడు తరువాతి జన్మలోనే లేడిగా కావటం స్మరించదగును. ఈ విధంగా తలుచుకొనిన దశనే గలవాడుగా కావటానికి కారణమేమిటి అంటే, (**సదా తద్భావ భావితః**) ఎల్లప్పుడూ ఇతడు ఆ దశలోనే మనస్సుని పెట్టేవాడుగదా. అంతిమస్మృతిదాకా పొడిగించిన ఆ స్మరణమే ఇతడిని ఆ దశని పొందించుతున్నది అని భావం. (**తద్భావభావితః**) ఆ దశయొక్క భావన(ధ్యానపు)వాసనే గలవాడు అనిగాని, ఆదశని స్మరించుతున్నవాడు అనిగాని అర్థం చెప్పాలి. (**కౌంతేయ**) నన్నే తలుచుకోవాలని కోరే కుంతియొక్క కుమారుడివైన నువ్వు నావిషయమైన అనవరతభావన గలవాడుకావాలని భావం. ఇట్లు అంతిమస్మృతిని గురించిన సాధారణమైన వివరణం ఈ శ్లోకంలో ఇయ్యబడింది. 6.

7. ప్రతిపదార్థం:-**తస్మాత్** = అందుచేత **సర్వేషు కాలేషు** = (మరణించేంతవరకూ) అన్నికాలాల్లోనూ **మాం అనుస్మర** = నన్నే తలుచుకో, **యుధ్య చ** = యుద్ధాన్ని చెయ్యి **మయ్యర్పితమనోబుద్ధిః** = ఈవిధంగా నాయందే ఉంచబడినమనసును, జ్ఞానాన్నీగలవాడివై **మాం ఏవ ఏష్యసి** = నన్నే(నువ్వుకోరినవిధంగా) పొందుము **అసంశయః** = ఈ విషయంలో సందేహం లేదు.

**మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయః॥ 7**

**భా॥ యస్మాత్ పూర్వకాలాభ్యస్తవిషయ ఏవాన్తిమప్రత్యయో జాయతే, తస్మాత్ సర్వేషు కాలేషు ఆప్రయాణాదహరహర్మామనుస్మర । అహరహరనుస్మృతికరం యుద్ధాదికం వర్ణాశ్రమానుబన్ధి శ్రుతి**

7.తా.చం॥ ఏవమన్తిమప్రత్యయాధీనే ఫలే అన్తిమప్రత్యయే చానవరతభావనాధీనే భవతాఽపి తథావిధభావనా తదనుగ్రాహకం కర్మ చ కర్తవ్యమిత్యుచ్యతే- *తస్మాదితి శ్లోకేన। *సర్వేషుకాలేష్విత్యనేన సఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే (ఛాం.8.14.1), *ప్రాయణాన్తమోఙ్కారమభిధ్యాయీత(ప్ర.5.1) ఇత్యాదిశ్రుతిశ్చ అనుస్మృతేత్యభిప్రాయేణ **ఆప్రయాణాది**త్యుక్తమ్। **సూత్రం** చ *ఆప్రయాణాత్తత్రాపి హి దృష్టమ్(4.1.12) ఇతి । ప్రతిమాసం ప్రతిపక్షమనుస్మరణేప్యాప్రయాణాదితి వక్తుం శక్యమితి తద్వ్యుదాసాభిప్రాయేణ బహువచనమిత్యాహ- **అహరహరి**తి। తం పూర్వాపరరాత్రేషు యుఞ్జానః ఇత్యాది విహితైకాగ్రతానురూపసాత్త్వికకాలేష్విత్యుక్తం భవతి। తథా చ సూత్రమ్-*యత్రైకాగ్రతా తత్రావిశేషాత్(4.1.11) ఇతి। యుధ్యచ ఇతి విహితస్య యుద్ధస్య అత్ర *ఫలవత్సన్నిధావఫలం తదఙ్గమిత్యాదిన్యాయాదనుస్మృత్యఙ్గత్వం సిద్ధమ్; తచ్చ యుద్ధమత్ర ప్రస్తుతత్వాదుపలక్షణతయోక్తమ్; తతశ్చ ప్రమాణసిద్ధం యథాస్వం వర్ణాశ్రమకర్మావశ్యం కర్తవ్యమిత్యుక్తం భవతీత్యభిప్రాయేణాహ-**అహరహరనుస్మృతికరం**

వ్యా. - ఈ విధంగా తాను కోరిన ఫలాన్నిపొందటం అంతిమస్మృతిని బట్టి (ఎదురుచూస్తూ) ఉంటుందనిన్నీ, ఆ అంతిమస్మృతి ఆ ఫలాన్నే ఎప్పుడూ ధ్యానిస్తున్నదిగనుక కలుగుతున్నది అనిన్నీ చెప్పబడింది. కనుక, నువ్వున్నూ శ్రేష్ఠమైన విషయమైన నాగురించిన స్మరణాన్ని పొందటానికి నాగురించిన భావననీ, దాన్ని కలిగించే క్షత్రియధర్మమైన యుద్ధాన్నీ చేయాలి అని ఈ శ్లోకంలో చెప్తున్నాడు కృష్ణుడు. (**తస్మాత్**) కనుక, పూర్వం పాతవిషయం జ్ఞప్తికిరావటం వలననే అంతిమస్మృతి కలుగుతుంది అనే కారణంచేత- అన్నమాట. (**సర్వేషు కాలేషు మాం అనుస్మర**) అన్నిసమయాల్లోనూ గొప్పవిషయమైన నన్నే తలుచుకొనటమనే భావన(ఉపాసన)ని చేయుము. ఈవిధంగా నావిషయమైన సర్వకాలభావనను చేస్తే, చివరిసమయంలో నాస్మరణగానే అంతిమస్మృతి కలుగుతుందని భావం. "**స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే**"(ఛాం. 8. 15. 1) (ఆ ఉపాసకుడు ఈవిధంగానే శరీరపాత సమయంవరకూ చేస్తూంటే, బ్రహ్మలోకాన్ని పొందుతాడు), "**ప్రాయణాంత మోంకారమభిధ్యాయీత**" (ప్ర. 5. 1) (శరీరాన్ని వదిలేంతవరకూ ఓంకారాన్ని ధ్యానించవలెను) అనే శ్రుతులననుసరించి "**సర్వేషు కాలేషు**" అనే పదాలు శరీరాంతంవరకూ ఉన్న కాలాన్ని చెప్తున్నవి. "**ఆప్రయాణాత్ తత్రాపి హి దృష్టమ్**"(4-1-12) (శరీరంనశించేంతవరకూ ఉపాసనం చెయ్యవలెను. ఎందుకంటే, శాస్త్రవచనమూ అలాగే కనబడుతున్నది) అని సూత్రకారులుకూడా ఈ అర్థాన్నే ప్రసాదించేరు. "**సర్వేషు కాలేషు**" అనే బహువచనంతో మరణంవరకూ- మాసానికో, పక్షానికో ఒకసారి కాకుండా ప్రతిరోజూ ఉపాసించవలెను అని తెలుపబడుతున్నది. అందులోనూ, "**తం పూర్వాపరరాత్రేషు యుఞ్జానః**" (ఆయనను తెల్లవారుఝామున తెలివివచ్చినప్పుడున్నూ, రాత్రి పడుక్కొని యున్నప్పుడున్నూ కూడా తలుచుకొంటూండవలెను) వంటి వాక్యాల్లో చెప్పబడినట్లు సత్త్వగుణం ఎక్కువగానున్న అన్ని కాలాల్లోనూ ఉపాసించాలి అని చెప్పబడింది. "**యత్రైకాగ్రతా తత్రావిశేషాత్**"(4. 1. 11) (వేరు దేశకాలాలను సూచించి చెప్పలేదు గనుక, ఏ దేశకాలాల్లో ఉపాసనం ఏకాగ్రతతో అవుతుందో ఆ దేశకాలాల్లో ఉపాసనం చెయ్యవలెను) అని బ్రహ్మసూత్రకారులుకూడా ప్రసాదించేరు. ఈ విధంగా అన్నికాలాల్లోనూ పరమపురుషుడిని స్మరించటమనే ఉపాసనం చాలా దుస్తరమైనదే అనే ప్రశ్న వస్తే, ఆయా వర్ణాశ్రమాలకు తగిన యుద్ధాది కర్మలను వెనుక చెప్పినట్లు త్రివిధపరిత్యాగాలతో చేస్తూన్నట్లైతే, ఉపాసనం తనంతటతానే సిద్ధిస్తుంది అని మున్ముందు చూపుతున్నాడు- (**యుధ్య చ**) **యుధ్యస్వ చ** అని అయి 'యుద్ధం చేయుము" అని అర్థం వస్తోంది. ఇక్కడ యుద్ధం అనేది ఉపలక్షణమై, ఆయా వర్ణాశ్రమాలకి తగినవీ, శ్రుతిస్మృతుల్లో విధించబడిన నిత్యనైమిత్తికకర్మలన్నింటినీ చూపుతున్నది. "**మామనుస్మర**" అని మొదట ఉపాసనని చెప్పియుండటంచేత, "**యుధ్య చ**" అని మధ్యను ప్రత్యేకఫలమేదీ లేకుండా చెప్పబడిన యుద్ధం మొదలైన వర్ణాశ్రమధర్మాలు- "**ఫలవత్సన్నిధౌ అఫలంతదఙ్గమ్**" (ఫలముగల ఒక కార్యందగ్గర ఫలంలేని వేరొకకార్యం విధించబడినందున వెనుకటిది ముందరి

**స్మృతిచోదితం నిత్యనైమిత్తికంచ కర్మకురు। ఏవముపాయేన మయ్యర్పితమనోబుద్ధిః అన్తకాలే చ మామేవ స్మరన్ యథాభిలషితప్రకారం మాం ప్రాప్స్యసి; నాత్ర సంశయః॥ 7 ॥**

**యుద్ధాదిక**మితి। **వర్ణాశ్రమనుబన్ధీ**త్యుపలక్ష్యసంగ్రాహకాకారః। **చోదిత**మిత్యనేన శమాదివిధేశ్చోదితవ్యతిరిక్తవిషయత్వం సూచితమ్। నిత్యనైమిత్తికశబ్దేన ఫలాభిసన్ధిపూర్వకర్మవ్యుదాసః। *మయ్యర్పితమనోబుద్ధిరిత్యస్య ఉక్తార్థానువాదరూపత్వం దర్శయతి-**ఏవ**మితి। **ఉపాయేన**-కర్మాదిరూపేణేత్యర్థః। అనుస్మరణమేవాత్ర మనసోఽర్పణమ్; బుద్ధేరర్పణం తు ఫలప్రదత్వాధ్యవసాయః। ప్రకరణసిద్ధావాన్తరవ్యాపారకథనమ్-**అన్తకాలే చ మామేవ స్మరన్ని**తి। యద్వా అత్రోపాయేనేతి కర్మానుగృహీతానుస్మృతిరేవోచ్యతే। తత్ఫలం *మయ్యర్పితమనోబుద్ధిరితి। తస్యైవార్థః-**అన్తకాలే చ మామేవ స్మరన్ని**తి। పూర్వోత్తరానువృత్తాధికారిత్రయసాధారణ్యాయాహ-**యథాభిలషితప్రకారం మామి**తి। *నిస్సంశయేషు సర్వేషు నిత్యం వసతి వై హరిః। ససంశయాన్ హేతుబలాన్నాధ్యావసతి మాధవః॥(భా.మో.369.71)ఇత్యాదివత్ *అసంశయ ఇత్యస్యార్జున విశేషణత్వేఽపి ఫలితమాహ-నాత్ర సంశయ ఇతి। అ మా నో నాః ప్రతిషేధే (కావ్యాను) ఇతి వచనాదకారో వాత్ర పృథగనుసన్ధేయః। *ఏతమితః ప్రేత్యాభిసంభవితాస్మీతి యస్య స్యాదద్ధా న విచికిత్సాఽస్తి(ఛాం.3.14.4) ఇత్యాదికమత్రానుసన్ధేయమ్॥ 7

దానికి అంగం) అనే మీమాంసాన్యాయంప్రకారం, ఇక్కడ ఫలంతో చెప్పబడిన ఉపాసనకి అంగమైయున్న దానిని కలిగించేవే అని స్పష్టమౌతున్నది. ఇక శ్లోకం ఉత్తరఖండం ఈ ఉపాసనచేత పొందబడే ఫలాన్ని తెలుపుతున్నది – (**మయ్యర్పిత మనోబుద్ధిః**) వెనుక చెప్పినట్లు త్రివిధపరిత్యాగాలతో యుద్ధాది విధులను అనుష్ఠించటమనే కర్మయోగమనే ఉపాయంతో నాయందు మనస్సుని అర్పణం చేయటమనే ఉపాసననీ, నాయందే బుద్ధిని అర్పించటమనే "ఈయనే ఫలప్రదమైన ఉపాయము" అనే నిశ్చయాన్నీ పొందినవాడు అన్నమాట. ఈవిధంగా అర్థంచెప్పుకొంటే, "అంతిమకాలంలోకూడానన్నే స్మరించేవాడు" అనే అర్థం ప్రకరణసిద్ధంగా కలుగుతుంది. లేదా, "**మా మనుస్మర యుధ్య చ**" అని పూర్వార్థంలోనే కర్మని అంగంగాగల ఉపాసనమనే ఉపాయం చెప్పబడింది గనుక, "**మయ్యర్పిత మనోబుద్ధిః**" అని అంతిమస్మృతే చెప్పబడిందనికూడా చెప్పవచ్చు. భాష్యంలో "**ఉపాయేన**" అని మొదటి నిర్వాహంలో కర్మయోగాన్నీ, రెండవ నిర్వాహంలో కర్మని అంగంగాగల ఉపాసననీ చెప్తున్నది. (**మామేవైష్యసి**) ఆ ఉపాసనం, అంతిమస్మృతీ, వీటి ఫలంగా నువ్వు కోరుకొనిన ఆకారంగల నన్ను పొందుతావు. ఐశ్వర్యం కోరుకొన్నట్లైతే, నాతో సమానమైన ఐశ్వర్యంగలవాడుగా, కేవలాత్మానుభవమనే కైవల్యాన్ని కోరినట్లైతే ప్రకృతిసంబంధం తొలగిపోయి స్వరూపజ్ఞానం పొందియుండే విషయంలో నాతోసమానమైన ఆత్మయొక్క అనుభవాన్ని పొందినవాడుగను, ఉభయవిభూతివిశిష్టుడనైన నన్నే పొందగోరితే, అటువంటి నన్ను అనుభవించటాన్నే గలవాడుగా అవుతావని భావం. ముందువెనుకల ఇక్కడ ఈ మూడురకాల అధికారులని గురించినప్రస్తావం వచ్చిందిగనుక, "**మామేవైష్యసి**" అన్నదానికి మూడురకాల అధికారులకీ తగినట్లుగా ఇలా అర్థం చెప్పుకోవాలి. (**అసంశయః ఏష్యసి**)సందేహాలు లేనివాడై కోరిఫలాన్ని పొందుతావు. నువ్వు కోరుకొన్న ఫలాన్ని పొందుతావనటంలో సందేహంలేదన్నమాట. అసంశయః అన్నది బహువ్రీహియై అర్జునుడికి విశేషణమైంది. "**నిస్సంశయేషు సర్వేషు నిత్యం వసతి వై హరిః। ససంశయాన్ హేతుబలాత్ నాధ్యావసతి మాధవః॥**"(భా.మో. 369.71) (సందేహంలేనివారందరిలో హరి ఎల్లప్పుడూ వసిస్తూంటాడు. కుయుక్తులచేత సందేహించేవారిలో మాధవుడు ఉండడు) అని అన్నట్లు నిస్సంశయుడిగా సాధనాన్ని అనుష్ఠించవలెనని చూపుతున్నది. లేదా, "**అ మా నో నాః ప్రతిషేధే**" అనే కావ్యానుశాసనం ప్రకారం **అసంశయః** అన్నదాన్లో **అ** అనే అక్షరాన్ని ప్రతిషేధాన్ని చూపే అక్షరంగా తీసుకొని ఈ విషయంలో సందేహం లేదు అని చెప్తున్నట్లుగా అర్థం చెప్పవచ్చు. ఇలాగ, "నాగురించిన అంతిమస్మృతిని పొందటానికి నాగురించిన ఉపాసనాన్నీ, దాన్ని కలిగించే యుద్ధం మొదలైన నిత్యనైమిత్తికకర్మవిధులను చెయ్యవలెను" అని చెప్పబడినట్లు అయింది. 7

8. ప్రతిపదార్థం:**పార్థ** = అర్జునా **అభ్యాస యోగ యుక్తేన** = అభ్యాసంతోను, యోగముతోను కూడిన **నాన్యగామినా** =ఇతరములమీదికి వెళ్ళని **చేతసా** = మనసుతో **పరమం దివ్యం పురుషం** = పరమదివ్యపురుషుడనైన

**భా॥ ఏవం సామాన్యేన స్వప్రాప్యావాప్తిరన్తిమప్రత్యయాధీనేత్యుక్త్వా తదర్థం త్రయాణా ముపాసనప్రకారభేదం వక్తుముపక్రమతే; తత్రైశ్వర్యార్థినాముపాసనప్రకారం యథోపాసన మన్తిమప్రత్యయప్రకారం చాహ-**

8.తా.చం.॥ అన్తిమప్రత్యయప్రసఙ్గాత్తద్ధేతుతయా *అనుస్మరేత్యుపాసనం ప్రస్తుతమ్; తత్ప్రకారభేదోఽనన్తర-ప్రఘట్టకార్యం ఇత్యభిప్రాయేణాహ-**ఏవ**మితి। గతిభేదోఽపి వక్ష్యమాణోఽనేనోపలక్షణీయః। *అభ్యాసేత్యాది శ్లోకత్రయార్థ మాహ-**తత్రే**తి । యోగశబ్దస్య సంబన్ధమాత్రపరత్వే నైరర్థక్యాదత్ర ధ్యానపరత్వం వక్తుం యుక్తమ్, తత్పురుషాచ్చ ద్వన్ద్వస్యోభయపదార్థప్రదానత్వాత్పరిగ్రాహ్యత్వమస్తి; తదాహ-**అభ్యాసయోగాభ్యా**మితి । *నాన్యగామినేత్యేతన్నైకాది-శబ్దవత్, అనన్యగామినేత్యర్థః। అన్యత్ర విషయాన్తరే గన్తుం శీలం నాస్యేతి నాన్యగామి। అభ్యాసయోగశబ్దేన ప్రాచీన-చిన్తనస్యోక్తత్వాత్ *అనుచిన్తయన్నిత్యేతదన్తిమస్మృతిపరమితి ప్రదర్శనాయ **అన్తకాలం** ఇత్యుక్తమ్। చిన్తనస్య ధ్యానస్య

నన్ను **అను చిన్తయన్** = (అంతిమకాలములో కూడా ఆ తలంపే వచ్చునట్లు) తలంచుచున్నవాడు **(పరమం దివ్యం పురుషం)యాతి** = అటువంటి పురుషుడనైన నన్నే పొందుతాడు(ఐశ్వర్యవిశిష్టుడౌతాడన్నమాట).

వ్యా.వెనుకటి మూడు శ్లోకాలలో- ఐశ్వర్య, కైవల్య, భగవచ్చరణారవిందశరణార్థులు అనే మూడురకాల ఉపాసకులకీ, వారివారి ఉపాసనలవలన వారివారి ప్రాప్యాన్ని గురించిన అంతిమస్మృతి కలిగితేనే, వారివారికి తగిన ఫలాన్ని పొందుతారు అనే సాధారణవిషయం చెప్పబడింది. ఈ విధంగా వీరికి అంతిమస్మృతిని విధించటానికి కారణమేమిటి? అనే విషయాన్నీ పరిశీలిస్తే, ప్రతి అధికారికీ ఉన్న అత్యధికమైన స్వార్థాన్ని తగ్గించి వారివారి ప్రాప్యానికీ పరమపురుషుడికే దాస్యంచేయటానికీ ఉన్న వాసిని చూపించి, వారివారి ప్రాప్యంలో రుచిని తొలగించి కొంచెంకొంచెంగా వారిని ఉద్ధరించి వారిని క్రమక్రమంగా తనకేచెందినవారినిగా చేసుకొనాలి అనే పరమకృపచేతనే సర్వేశ్వరుడు అంతిమస్మృతి కలిగేటట్లు ఎన్నో జన్మలు వీరిని తమతమ ప్రాప్యాలకి అనుగుణంగా ఉపాసించాలి అని విధిస్తున్నాడని తెలుస్తుంది. ఇక ఈ పరమలక్ష్యంతోనున్న అంతిమస్మృతి కలగటానికి ఉపకరించేదిగా వారివారికి తగిన ఉపాసనల భేదాలని 14వ శ్లోకంవరకూ చూపబోతూ ఈ శ్లోకంతో మూడు శ్లోకాల్లో ఐశ్వర్యార్థులకి చెందిన ఉపాసనాపద్ధతిని, దానికి తగినట్లే వారికి అంతిమస్మృతి కలుగుతుందనీ చెప్తున్నాడు. (**అభ్యాసయోగయుక్తేన చేతసా**) అభ్యాసమూ యోగమూ అనే రెండింటితో ఉన్న మనస్సుతో. అభ్యాసము, యోగము(చేరిక) అని తత్పురుషసమాసంగా తీసికొంటే, యుక్తశబ్దమున్నప్పుడు యోగశబ్దం అనవసరం. పైగా, ఉత్తరపదార్థానికి మాత్రం ప్రాధాన్యాన్ని కల్పించే తత్పురుషసమాసంకంటే రెండుపదాలకీ ప్రాధాన్యాన్ని కల్పించే ద్వన్ద్వసమాసం మేలు. కనుక, అభ్యాసమూ, యోగమూ అనే రెండింటితోనున్న మనస్సు అనే అర్థం చెప్పుకోవాలి. ఇక అభ్యాసమంటే ఏమిటి? "**ఆరంభణసంశీలనం పునః పునః అభ్యాసః**" (విగ్రహవిశిష్టుడైన భగవానుడని మరలమరల తలుచు-కొనటమే అభ్యాసమనగా) అని వాక్యకారులు సాదించినట్లుగా, నిత్యనైమిత్తికకర్మలను అనుష్ఠించటానికి అడ్డుకానటువంటి అన్ని సమయాల్లోనూ మనసుతో విచ్ఛేదంలేకుండా పరమపురుషుడిని తలుచుకొంటూండటమే అభ్యాసమన్నమాట. ఇక యోగం అంటే - తమతమప్రాప్యాలను పొందటానికి ఫలప్రదసాధనంగా సర్వేశ్వరుడిని తలుచుకొనే భక్తియోగమే. ఆ తలుచుకొనటం- చింతన చెయ్యటమన్నమాట- తమతమ ప్రాప్యాలను ప్రసాదించేది గనుక చాలా ప్రియమైనదీ చాలా స్పష్టమైనదీ ప్రత్యక్షంవలెనున్నదిగానూ ఉండేది అని భక్తియోగప్రకరణాల్లో స్పష్టపరబడింది. ధ్యానం చేసే యోగకాలం, నిత్యనైమిత్తికకర్మలని చేసే సమయంతప్పిస్తే మిగతా సమయాల్లో విగ్రహవిశిష్టుడైన సర్వేశ్వరుడినే తలుచుకొనటం అభ్యాసపదానికి తేలిన అర్థం అవుతుంది. ఇట్లు తన ప్రాప్యాన్నీ, దాన్ని ప్రసాదించే సాధనంగా సర్వేశ్వరుడినీ ఎడతెగకుండా తలుచుకొంటూంటే, ఇష్టంతో తన ప్రాప్యం తక్కువదనీ, భగవదనుభవం ప్రీతిలో చాలా గొప్పదనీ, అందులోనూ, ఆయనకే కైంకర్యం చెయ్యటం చాలాచాలా గొప్పది అనే వివేకియైన ఉపాసకుడు కాలక్రమంలో తెలుసుకొన్న మనసుతోనే అంతిమస్మృతివరకూ అభ్యాసయోగములను చేసేటట్లు సర్వేశ్వరుడు విధిస్తున్నాడని ఇక్కడ మంచి జ్ఞానాన్ని పొందాలి. (**నాన్యగామినా**) నగమ్, నైకమ్ వంటి శబ్దంగనుక "అనన్యగామినా" అని అర్థం వస్తున్నది తన ప్రాప్యంకంటే తక్కువవైన విషయాలమీదికి వెళ్ళని

**అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా।**
**పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్ ॥ 8**

చ పురుష ఏవాత్ర కర్మ; స చ పరమశబ్దేన విశేషితత్వాదీశ్వర ఏవేత్యభిప్రాయేణ **మా**మితి పదద్వయమ్। *దివ్యమిత్యస్య సూర్యమణ్డలే స్థితమితి శఙ్కరోక్తం నిర్మూలం, ఆదిత్యవర్ణం తమసఃపరస్తాదితి వక్ష్యమాణవిరుద్ధం చేత్యభిప్రాయేణాహ- **వక్ష్యమాణప్రకార**మితి। అనన్తరశ్లోకద్వయేనేతి శేషః।కథమైశ్వర్యార్థినోనపేక్షితపరమపురుషప్రాప్తిః ఫలతయోచ్యత ఇత్యత్రాహ -**ఆదిభరతే**తి। అన్తకాలే స్మర్యమాణభోగప్రదానోపయుక్తాకారవిశిష్టపరమపురుషసమానైశ్వర్యప్రాప్తిరిహ పరమపురుషప్రాప్తిః। తత్సామ్యాపత్తిరేవ హి తత్ప్రాప్తితయా యంయమితి శ్లోకేనోదాహృతేతి భావః। *ఆరమ్బణసంశీలనం పునఃపునరభ్యాసః ఇతి **వాక్యకార**వచనానురోధేనాభ్యాసశబ్దార్థమాహ-**అభ్యాస** ఇతి। పునఃపునరితి వచనాన్మధ్యేవశ్యంభావిభిః కైశ్చిద్వ్యవధానం సూచితమిత్యభిప్రాయేణోక్తం-**నిత్యనైమిత్తికావిరుద్ధేష్వి**తి। సర్వేషు కాలేష్వితి- న కేవలం యోగకాలే, తదాతనస్య శీలనస్య యోగశబ్దేనోపాత్తత్వాదితి భావః। ఆరమ్బణమ్- ఆలమ్బనమ్; తచ్చాత్రోపాస్యశబ్దేన వ్యాఖ్యాతమ్। యోగశబ్దేనాత్రాఙ్గిస్వరూప

మనసుతో- అని అర్థం అన్నమాట. ఐశ్వర్య, కైవల్యార్థులు వారివారి ప్రాప్యములకంటే గొప్పదైన భగవద్విషయం-కంటేకూడా భగవచ్ఛరణార్థియైన ఉపాసకుడు తనకి ప్రాప్యమైన స్వార్థభగవదనుభవం కంటే గొప్పదైన పరార్థభగవదనుభవకైంకర్యములలో ప్రవర్తించటానికి అడ్డు లేదనీ, ఆవిధంగా గొప్పవిషయంమీదికి వెళ్ళినట్లైతే, అధికారులు ఉన్నతులౌతారు అనిన్నీ, ఈవిధంగా ఉన్నతులుగావటమే సర్వేశ్వరుడి పరమలక్ష్యమనీ గుర్తించదగును. (**పరమం దివ్యం పురుషం అనుచిన్తయన్**) "**న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే**"(శ్వే. 6. 8) (ఆయనతో సమానమైనవారు గాని గొప్పవారుగాని ఎక్కడా కనపడలేదు), "**ఒత్తార్ మిక్కారై ఇలైయాయ మామాయా** - సమాధికులు లేని, ప్రతిక్షణమూ అనుభవిస్తూన్నా అపూర్వమనిపించే విస్మయాన్ని కలిగించే మహాశ్చర్యయుక్తుడు" అని (తి.వా.మొ. 2-3-2)లోనూ చెప్పినట్లుగా తనతో సమానమైనవారుగాని తనకంటె అధికులుగాని లేనివాడై, పురుషసూక్తంలోనూ, ఇక్కడ తరువాతి శ్లోకంలోనూ "**ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్**" అని అజ్ఞానాంధకారాన్నే కలిగించే ఈ లోకానికి ఆవలప్రక్కన అప్రాకృతమైన దేశంలో వేంచేసియుండేవాడిగా ఘోషించబడుతున్న పురుషోత్తముడనైన నన్ను, అంతిమకాలంలో తరువాత రెండు శ్లోకాల్లోనూ చెప్పబడేవిధంగా, తన ప్రాప్యానికి అనుగుణంగా ఐశ్వర్యవిశిష్టునిగా తలుచుకొనేవాడు. అభ్యాసయోగశబ్దంతో అన్తిమకాలానికి పూర్వం చిన్తనం చెప్పబడినందువలన ఇక్కడ అంతిమకాలంలోని స్మృతియే చెప్పబడుతున్నదని గ్రహించాలి. (**పరమం పురుషం**) చిన్తనకీ, ధ్యానానికీ విషయమైన పురుషుడని పరమశబ్దంచేత విశేషించినందువలన. పురుషోత్తమవిద్యాప్రకరణంలో(15-17,18) పురుషోత్తముడుగా చెప్పబడిన కృష్ణుడే ఈ పరమపురుషుడు అని స్పష్టమౌతున్నందున, "**మాం...చిన్తయన్ మామేవ యాతి**" అని భాష్యకారులు సాదించేరు. (**దివ్యం పురుషం**)-దీని వివరణమైన తరువాతి శ్లోకంలో "**ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్**" అని చెప్పబడింది గనుక, ఇక్కడ తమస్సుకు ఆవలిది, అప్రాకృతమైన పరమపదంలో వేంచేసియుండే పరవాసుదేవుడే దివ్యపురుష డనబడుతున్నాడు అని స్పష్టమౌతున్నది. దీనివలన, '**దివ్యం**' అన్నపదానికి "సూర్య-మండలంలో ఉన్నవాడు" అని శ్రీ శంకరులు వ్యాఖ్యానించటం ప్రకరణానుగుణంగా లేదని స్పష్టం. (**పరమం దివ్యం పురుషం యాతి**) సమమైనవారుగాని, అధికులుగాని లేనటువంటి అప్రాకృతపురుషుడినే పొందుతాడు. ఐశ్వర్యార్థి అయిన ఇతడికి పరమపురుషుడిని పొందటం ఫలంగా చెప్పటం ఎలా సందర్భోచితం? అంటే, అంతిమకాలంలో లేడినే తలుచుకొంటూండిన భరతుడు లేడిగా అయినాడు' అని అన్నప్పటివలెనే, పరమపురుషుడిని ఐశ్వర్యవిశిష్టుడిగా తలుస్తూండిన ఇతడికి అటువంటి ఐశ్వర్యవిశిష్టుడిగా కావటమే పరమపురుషుడిని పొందటం అంటే అని భావం. "**యం యం వాపి**"అని ఆరంభమయే ఆరవ శ్లోకంలో ఈ విషయం స్పష్టంగా చెప్పబడింది. (**అనుచిన్తయన్ యాతి**) అన్తిమస్మృతివరకూ ఇతడు ఐశ్వర్యాన్నే కోరి నన్ను ఐశ్వర్యవిశిష్టుడిగా చింతించేడుగనుక. తరువాతి జన్మలో అటువంటి ఐశ్వర్యంగల పురుషుడుగా ఉండే విషయంలో నాతో సమానమైనవాడుగా జన్మిస్తాడన్నమాట. అన్తిమస్మృతిసమయంలో కూడా సర్వేశ్వరుడి ప్రయత్నం ఫలించి ఇతడు ఐశ్వర్యంతాలూకు అల్పత్వాన్ని తెలిసికొని, సర్వేశ్వరుడినే ప్రీతిపూర్వకంగా స్మరించుకొంటూండియుంటే, ఆక్షణంలోనే ఇతడు

**భా॥ అహరహరభ్యాసయోగాభ్యాం యుక్తతయా నాన్యగామినా చేతసా అన్తకాలే పరమంపురుషం దివ్యం మాం వక్ష్యమాణప్రకారం చిన్తయన్ మామేవ యాతి-ఆదిభరతమృగత్వప్రాప్తివదైశ్వర్యవిశిష్టతయా మత్సమానాకారో భవతి। అభ్యాసః - నిత్యనైమిత్తికావిరుద్ధేషు సర్వేషు కాలేషు మనసోపాస్యసంశీలనమ్। యోగస్త్వహరహర్యోగకాలేఽనుష్ఠీయమానం యథోక్తలక్షణముపాసనమ్॥ 8 ॥**

*కవిం పురాణమనుశాసితారం అణోరణీయాంసమనుస్మరేద్యః।*
*సర్వస్య ధాతారమచిన్త్యరూపం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్॥ 9*
*ప్రయాణకాలే మనసాఽచలేన భక్త్యా యుక్తో యోగబలేన చైవ।*

ముచ్యత ఇత్యభిప్రాయేణాహ-**యోగిస్త్వితి** । **యథోక్తేతి**। అత్యర్థప్రియవిశదతమప్రత్యక్షతాపన్నేత్యర్థః॥ 8 ॥

9,10.తా.చం.॥ క్రాన్తదర్శీ హి కవిరిత్యుచ్యతే; అత్ర తు కవిశబ్దః ఈశ్వరవిషయత్వాత్ సర్వదర్శిత్వపర ఇత్యభిప్రాయేణాహ **సర్వజ్ఞ**మితి। పురాణశబ్దేనానాదిత్వం వివక్షితమిత్యభిప్రాయేణోక్తం-**పురాతన**మితి। అనుపూర్వశ్శాసిరివవిచ్య జ్ఞాపనార్థం ఇత్యేతావన్మాత్రపరత్వవ్యుదాసాయ **విశ్వస్య ప్రశాసితార**మిత్యుక్తమ్। ఈశ్వరస్య సతోఽనుశాసన మాజ్ఞాపన మేవేతి భావః। అనుశా(స్యకర్మాకాంక్షాయాం)సనం కస్యేత్యాకాంక్షాయాం *సర్వస్య ధాతారమిత్యత్ర సర్వస్యేతి పద మాకర్షణీయమ్; విశేషనిర్దేశాభావాద్వా సర్వవిషయత్వమిత్యభిప్రాయేణ-**విశ్వస్యే**త్యుక్తమ్। *ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః (బృ.5.8.9) ఇత్యాదికమత్ర భావ్యమ్। అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం(య.ఆ.3.3)

---

భగవచ్ఛరణార్థి అయి భగవదనుభవాన్నే పొందియుండేవాడు అని వేరే చెప్పనక్కరలేదు. (పార్థ) కుంతీకుమారుడా! నామేనత్తకుమారుడివైన నువ్వు శ్రేష్ఠమైన ఐశ్వర్యాన్ని కోరుతున్నవాడైనప్పటికీ, నా విషయమైన అంతిమస్మృతిని పొందటానికి అంగంగా యుద్ధం మొదలైన స్వధర్మాన్ని అనుష్ఠించేతీరాలి అని భావం. ఈవిధంగా ఐశ్వర్యార్థికి చెందిన ఉపాసనప్రకారం, దాన్ననుసరించిన అంతిమస్మృతిన్నీ సంగ్రహంగా చూపబడింది. 8.

9,10.ప్రతిపదార్థం:-**కవిం** = అన్నింటినీ తెలిసినవాడు **పురాణం** = ఎప్పటినుంచో ఉన్నవాడును **అనుశాసితారం** = (అన్నిలోకాలనూ) నియమించేవాడును, **అణోః అణీయాంసం** = అణువైన జీవునికంటెను అణువుగా (చిన్నవాడుగా) నున్నవాడు **సర్వస్య ధాతారం** = సమస్తాన్నీ సృష్టించేవాడున్నూ, **అచిన్త్యరూపం** = తలంచుటానికి కూడా సాధ్యంకాని స్వరూపంగలవాడున్నూ, **ఆదిత్యవర్ణం** = సూర్యునివంటి తేజస్సు గలవాడును **తమసః పరస్తాత్** = 'తమస్' అనే మూలప్రకృతికి ఆవలివాడైన పరమపురుషుడిని **భక్త్యా యుక్తః** = భక్తితోకూడిన **యోగబలేన** =యోగబలంచేత **అచలేన మనసా** = అల్పవిషయాలమీదకుపోనటువంటి మనసుతో **ప్రయాణకాలే** = జీవితాంతిమసమయంలో **భ్రువోః మధ్యే ప్రాణం ఆవేశ్య** = భ్రువములమధ్యన ప్రాణమును స్థిరముగా నిలిపి **యః** = ఎవడైతే(భ్రువముల మధ్యను) **దివ్యం పరం పురుషం** = అప్రాకృతమైన పరమపురుషుని **సమ్యక్ అనుస్మరేత్** = బాగుగా స్మరించుకొంటాడో **సః** = అతడు **తం ఏవ**= ఆ పరమపురుషుడినే **ఉపైతి** = పొందుతున్నాడు (అతడితో సమానమైన ఐశ్వర్యంగలవాడౌతున్నాడు.)

వ్యా.-"**అనుచిన్తయన్**" అని వెనుకటి శ్లోకంలో ఐశ్వర్యార్థికి చెప్పిన అంతిమస్మృతిని వివరించి అతడు పొందే ఫలమును చూపుతున్నాడు ఈ రెండు శ్లోకాల్లో. (**కవిం**) "**కవిః క్రాన్తదర్శీ**" అనే లక్షణంప్రకారం దేన్నైనా సమగ్రంగా దర్శించేవాడిని కవిశబ్దం చెప్పేదయినా, ఇక్కడ సర్వేశ్వరుడినిగురించినది గనుక, 'సర్వజ్ఞుని' అని అర్థం వస్తున్నది. ముండకోపనిషత్తులో '**యస్సర్వజ్ఞ స్సర్వవిత్**' అనబడినవాడు. ఇక్కడ ఒక్కొక్క విశేషణమూ ఇతడు అనుసంధించవలసిన భగవద్గుణాలను చూపుతున్నాయి. "**సర్వజ్ఞః**" అని తెలిసికొన్నట్లైతే అల్పజ్ఞుడైన తాను తనకి హితమని భావించి, సంసారంలో తననిబంధించి ఉంచే ఐశ్వర్యాన్ని ఫలంగా కోరుకొనటం సరికాదని తెలిసికొని, "సర్వజ్ఞుడైన నువ్వే నాకు ఏది హితకరమో దానిని చేయవలెను" అని అడుగుతాడు అనే భావనచేత తన సర్వజ్ఞత్వాన్ని అనుసంధించమని చెప్పుతున్నాడు కృష్ణుడు. (**పురాణం**) "**పురాపి నవః పురాణః**" అనే వ్యుత్పత్తి

**భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్ స తం పరం పురుషముపైతి దివ్యమ్॥10**

ఇత్యాదిషు ప్రశాసనసహపఠితాన్తఃప్రవేశౌపయికసూక్ష్మతరత్వమత్ర అణోరణీయాంసమిత్యుచ్యత ఇత్యభిప్రాయేణోక్తం-**సూక్ష్మతర**మితి। *ధాతా పురస్తాద్యముదాజహార(పు.సూ) *సూర్యాచన్ద్రమసౌ ధతా యథాపూర్వమకల్పయత్(నా.) ఇత్యాదిషు ధాతృశబ్దస్య స్రష్టరి ప్రయోగాద్ధాతూనాం చానేకార్థగర్భత్వాత్ **సర్వస్య స్రష్టార**మిత్యుక్తమ్। *విష్ణునా విధృతే భూమీ (యజు.ఆ.1.27), *సర్వాధారం ధామ విష్ణుసంజ్ఞమ్(మై.ఉ.) ఇత్యుక్తం సర్వాధారత్వం సర్వస్రష్టురేవేతి ఫలితోక్తిర్వా। ఉక్తప్రకారస్యేశ్వరస్వరూపస్య సామాన్యతో దృష్టైస్తర్కైరసంభావనీయతాం కేచిదభిమన్యేరన్నితి తన్నిరాసపరం *అచిన్త్య-రూపమితిపదమిత్యభిప్రాయేణాహ-**సకలేతరవిసజాతీయస్వరూపమి**తి । వర్ణయోగస్య స్వరూపేణాఘటనాత్ ప్రమాణ-సిద్ధవిలక్షణవిగ్రహద్వారా తద్యోగమాహ-**అప్రాకృతే**తి। *యేన సూర్యస్తపతి తేజసేద్ధః (కాఠకే.3.9.7), *యస్యాదిత్యో భాముపయుజ్య భాతి (భా. అను.158-22?) *తస్య భాసా సర్వమిదం విభాతి (ముం.2.2.11) *తం దేవా జ్యోతిషాం

ప్రకారం పురాతనుడే అయినప్పటికీ, "**ఎప్పొழுతుమ్ నాళ్ తిఙ్గళ్ ఆణ్డూழியూழிతొఱుమ్ అప్పొழுతైక్కప్పొழுతు ఎన్ ఆరావముతమ్** – అన్నిక్షణాలు, రోజులు, మాసాలు, సంవత్సరాలు,, అన్నివిధాలైన యుగాలలో ప్రతీయుగంలో ఆయా సమయాల్లో నాకు అతృప్త్యమృతమైనవాడు" (తి.వా.మొ. 2-5-4) అని చెప్పినట్లుగా ఎప్పటికీ క్రొత్తక్రొత్తగా నున్నవాడు. ఇటువంటి అతృప్త్యమృతమైనవాడు ఉన్నప్పుడు అల్పమూ, అస్థిరమూ అయిన ఐశ్వర్యాన్ని కోరటం తప్పుగదా అని తెలిసికొనటానికి తన పురాణత్వాన్ని అనుసంధించవలెనని అంటున్నాడు. (**అనుశాసితారం**) లోకాలన్నింటినీ శాసించేవాడు. "**పొన్నులకాళీరో, పువనిముழுతాళీరో**– నిత్యస్పృహణీయమైన పరమపదాన్నీ, భూమిచేత ఉపలక్షితమైన సమస్తలీలావిభూతినీ పాలించండి" (తి.వా.మొ. 6-8-1) అని చెప్పినట్లు ఉభయ-విభూత్యైశ్వర్యాన్నీ పొందటం ప్రాప్తమైయుండగా, అందులో ఒకచిన్నభాగమైన (ఏకదేశమైన) ఐశ్వర్యాన్ని పొందాలని భావించటం చాలా తక్కువది కదా, అని తెలియచెయ్యటానికే ఉభయవిభూతినాయకత్వాన్ననుసంధించుకొనమని అంటున్నాడు. "**ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః**– ఈ అక్షరపురుషుడి పాలనలోనివాడుగా ఉంటేనే లోకాలన్నీ ధరించినిలబడుతున్నవి"(బృ. 5-8-8)వంటి శ్రుతులు ఇక్కడ అనుసంధేయాలు. అన్నిలోకాలనీ నియమించేవాడైతే, అన్నింట్లో వ్యాపించినవాడు కావాలి. చాలా పెద్దవాడైన ఇతడు అన్నింట్లోనూ వ్యాపించి ఉండటం సాధ్యమా? అంటే, (**అణోరణీయాంసః**) అచేతనపదార్థాలకంటెను సూక్ష్మమైనవాడుగనుక వాటిలో వ్యాపించగల అణువైన జీవుడికంటెను సూక్ష్మమైనవాడై అతడిలోకూడా వ్యాపించగలవానిని. "**అణోరణీయాన్ మహతో మహీయాన్** – అణువుకంటెను అణువైనవాడిగను, పెద్దదానికంటెను పెద్దవాడుగాకూడా ఉండేవాడు" (కఠ. 1-2-20, తై.నా. 10-1); "**య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరః**– ఎవడు ఆత్మను బయటను, లోపలను వ్యాపించి యున్నాడో"(బృ. 5-7-22), "**అన్తఃప్రవిష్టః శాస్తా జనానామ్**-అందరుజీవులయందును వ్యాపించి నియమించువాడు పరమాత్మ" (యజు.ఆర-3-11) మొదలైన ప్రమాణాలున్నా ఇక్కడ అనుసంధేయాలు. జీవుడికంటెను సూక్ష్మమైనవాడు, అతడికి లోపల ప్రవేశించి నియమించేవాడు అనటంవలన జీవుడు శరీరమనీ, పరమాత్మ ఆత్మ అని తెలుస్తున్నది కదా!శరీరియైన పరమాత్మ ఉంటూంటే శరీరమైన తాను తనకు మంచి అంటూ తలచినదానిని అపేక్షించటం సరికాదు అని తెలుపటానికే ఈవిషయాన్ని అనుసంధించుకొనమని సర్వేశ్వరుడు చెప్తున్నాడు. (**సర్వస్య ధాతారమ్**) సమస్తలోకాన్నీ సృష్టించేవాడిని. "**ధాతా పురస్తాద్యముదాజహార** –సృష్టించేవాడైన బ్రహ్మ సృష్టికాలంలో ఏ పరమపురుషుడిని ధ్యానించినాడో"(పు.సూ. ), "**సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్** – సృష్టించే బ్రహ్మము, సూర్యచంద్రులను పూర్వకల్పములో ఎలా ఉండేవారో అదేవిధంగా సృష్టించెను" (తై.నా. 1-38) అని ధాతృశబ్దాన్ని స్రష్టని చెప్పటానికి ప్రయోగించ బడింది గనుక, ఇక్కడ "**సర్వస్య ధాతా**" అని సర్వస్రష్ట అయిన నారాయణుని చెప్తున్నది. "**విష్ణునా విధృతే భూమీ**– ద్యావాపృథివిలు విష్ణువువలననే ధరించబడుతున్నాయి"(యజు.ఆర. 8-1), "**సర్వాధారం ధామ విష్ణుసంజ్ఞమ్**– విష్ణువు అనబడే పరంజ్యోతియే సమస్తానికీ ఆధారమైయున్నది"(మైత్రా.ఉపనిషత్) అని చెప్పబడే సర్వాధారత్వమునే చెప్పేదయి, ఈ సర్వాధారత్వం సర్వస్రష్టకే కుదురుతాయి గనుక, "**సర్వస్య స్రష్టారమ్**" అని

**భా॥ కవిం-సర్వజ్ఞం, పురాణం-పురాతనం, అనుశాసితారం- విశ్వస్యప్రశాసితారం, అణో-**

జ్యోతిః(బృ.6.4.16) ఇత్యాదిషు నిరతిశయదీప్తియోగస్సిద్ధః। *ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్(నా) ఇతి శ్రుతిఖణ్డస్యాత్ర నిబన్ధః, తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతమ్(ఋ.7.7.10.11; అష్ట.2.7.9) తమసస్తన్మహినాజాయతైకం(అష్ట.2.4.9) *యదా తమః(శ్వే.4.18) ఇత్యాదిశ్రుత్యన్తరోపలక్షణార్థః। తేన తమసః ఇతి సర్వకారణభూతతమోద్రవ్యవివక్షా। *తమసః పరస్తాదిత్యనేన ఫలితమప్రాకృతత్వమ్; తత ఏవచాకర్మాధీనత్వం, నిత్యత్వం, నిరవద్యత్వమిత్యాది సూచితమ్। ఏతత్ శ్లోకచ్ఛాయశ్చ మానవశ్లోకః- *ప్రశాసితారం సర్వేషామణీయాంసమణీయసామ్। రుక్మాభంస్వప్నధీగమ్యం విద్యాత్తు పురుషం పరమ్॥ (మను.12.122)ఇతి। అనుకూలానాం హితరమణీయత్వాద్యాకారేణ హిరణ్యవర్ణత్వరుక్మాభత్వాది వ్యపదేశః। ప్రతికూలదుష్ప్రేక్షత్వప్రకాశాతిరేకాదివివక్షయా ఆదిత్యవర్ణత్వాద్యుక్తిః। దివిసూర్యసహస్రస్య(11.12) ఇత్యాదిచ వక్ష్యతి। ఏతేనాదిత్యశబ్దస్య నిత్యచైతన్యప్రకాశపరత్వం, తమశ్శబ్దస్య చాజ్ఞానవిషయత్వం పరోక్తం నిరస్తమ్। శ్లోకద్వయస్యాన్వయం దర్శయతి-**తమేవంభూతమి**త్యాదినా। భక్త్యా యుక్తో యోగబలేనేతి పృథఙ్నిర్దేశాత్పరోక్తప్రాణజయ- బలాదిపృథగర్థతాప్రతీతిస్స్యాదితి తదపాకరణాయ విశిష్టైకార్థతాం దర్శయితుం **భక్తియుక్తయోగబలేనే**త్యుక్తమ్। మనసో- ఽచలత్వే హేతురిదమ్; తస్య చావాన్తరవ్యాపారః

భాష్యకారులు ఫలితార్థాన్ని ప్రసాదించేరని అర్థం. సర్వాన్నీ సృష్టించి, ధరించే తండ్రియైన అతడిని కావాలని కోరకుండా ఆయనచేత సృష్టించబడి ఆయనకుమారుడైన తాను తనకి హితమని ఒకదానిని కోఱటం తప్పు అని తెలుపటానికే సర్వస్రష్టుత్వాన్ని అనుసంధించాలని కృష్ణుడు విధిస్తున్నాడు. (**అచిన్త్యరూపమ్**) దృష్టాన్తాన్ని దేన్నీ చూపటానికి సాధ్యంకాకుండా, సమస్తమైన ఇతరపదార్థాలకంటే చాలా శ్రేష్ఠమైనవాడుగా ఉండటంచేత, ఎవరిచేతనూ 'ఇటువంటిది' అని భావించటానికి కూడా సాధ్యంకానటువంటి, ప్రీతికరమూ, మహత్తయినదీ అయిన స్వరూపం గలవాడిని. "**నేతి నేతి** – ఇటువంటి మహత్త్వము గలది ఏదిన్నీ లేదు" అని బృహదారణ్యకం (4-3-6), "**న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే**-అతడికి సమమైనవాడుగాని, అధికుడుగాని కనబడలేదు" అని శ్వేతాశ్వతరం(6-8) మొదలైన ప్రమాణాలు ఇక్కడ అనుసంధేయాలు. ఈవిధమైన ప్రీతిలోనూ, ఆధిక్యంలోనూ చాలా మించియున్నటువంటివాడిని వదిలి వాటిలో అతి తక్కువదైన ఐశ్వర్యాన్ని కోరటం చాలా అనుచితమైనది అని తెలపటమే ఉద్దేశ్యంగా పరమాత్మ ఈ అచింత్యరూపత్వం అనుసంధేయమని విధిస్తున్నాడు. (**ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్**) 'తమస్' అనబడే ప్రకృతికి ఆవలివాడు, సూర్యుడివంటి కాంతిగలవాడు అయినవాడిని. పురుషసూక్తం ఉత్తరానువాకంలో రెండవ మంత్రంలో ఉన్నదానిని ఇక్కడ అలాగనే పఠించటం చేస్తున్నాడు. '**తదానీం తమ ఆసీత్**' (ఋ.అష్టక.8-7-17; యజు.అష్ట.2-7-9), '**తమస స్తన్మహినా జాయతైకమ్**' (యజు.అష్ట.2-4-9), '**యదా తమః**' అని శ్వేతాశ్వతరం(4-18) మొదలైన వేదవాక్యాల్లో తమశ్శబ్దం మూలప్రకృతినే చెప్పుతున్నది గనుక, '**తమసః పరస్తాత్**' అన్నది మూలప్రకృతికి ఆవలనున్న అప్రాకృతదేశంలో ఉండేవాడు అని చూపుతున్నది. దీనితో కర్మవశంకానివాడును, నిత్యుడు, పాపము లేనివాడును అని తెలుపబడు తున్నది. "**ఆదిత్యవర్ణమ్**" అనటంతో "**యేన సూర్యస్తపతి తేజసేద్ధః**- ఏ పరంజ్యోతితో తేజస్సు ఏకత్రితం చెయ్యబడి సూర్యుడు తేజస్సుని ప్రసారం చేస్తున్నాడో" (కాఠక.3-9-7), "**తస్య భాసా సర్వమిదం భాతి** – ఆ పరమపురుషుడి కాంతిచేత ఇవన్నీ ప్రకాశిస్తున్నాయి" అని ముండకోపనిషత్తు 2-2-11, "**జ్యోతిషాం జ్యోతిః**"(బృ.6-4-16), **నారాయణపరో జ్యోతిః** (తై.నారా.) "**యస్యాదిత్యో భాముపయుజ్య భాతి**-ఏ పరమపురుషుడి కాంతితో సూర్యుడు ప్రకాశిస్తున్నాడో" (భార.అను.158.22) అని శ్రుతిస్మృతుల్లో సూర్యుడికి కూడా తేజస్సుని ప్రసాదించటం పరమపురుషుడి దివ్యమంగళవిగ్రహంతాలూకు సాటిలేని తేజస్సు చూపబడుతున్నది. "**దివిసూర్య సహస్రస్య**"(11-12) అనేశ్లోకంలో ఇది ముమ్ముందు వివరించబడుతున్నది. కనుక, ఆదిత్యశబ్దం నిత్యచైతన్య ప్రకాశాన్నీ, తమశ్శబ్దం అజ్ఞానాన్నీ చూపుతున్నదని శంకరులు వ్యాఖ్యానించటం ఈ శ్రుతిస్మృతిగీతావాక్యాలకి తగినదిగా లేనందున అనాదరణీయం. ఈవిధంగా సాటిలేని ప్రభగలవాడును అప్రాకృతుడును కర్మవశంకాని వాడును నిత్యమైనవాడును దోషరహితుడును అయిన అతడుంటూండగా, కాంతిలో తక్కువదీ, ప్రాకృతమైనదీ,

**రణీయాంసం- జీవాదపి సూక్ష్మతరం సర్వస్య ధాతారం-సర్వస్య స్రష్టారం, అచిన్త్యరూపం- సకలేతర**

యోగ్యపర్యాయయుక్తశబ్దేనవివక్షిత ఇత్యాహ-**ఆరూఢసంస్కారతయే**తి। *ఆవేశ్యేత్యనేన యోగప్రకరణేషూక్తం నిశ్చలావస్థాపనం వివక్షితమిత్యాహ-**సంస్థాప్యే**తి। అత్ర పురుషధ్యానస్యాపి భ్రూమధ్య మేవ దేశః; దేశాన్తరానభిధానాద్యోగప్రకరణాన్తరేషూపదేశాచ్చ తత్సిద్ధేరితి విభావ్యోక్తం- **తత్ర భ్రూమధ్య** ఇతి। తమేవంభూతం దివ్యం పురుషం ఇత్యన్వయః। *త్వం తమేవైతి(6) ఇత్యవధారణదర్శనాత్ *స తం పరం పురుషమిత్యత్రాపి తమితీతరవ్యవచ్ఛేదపరమిత్యభిప్రాయేణాహ- **స తమేవోపైతీ**తి। *యః ప్రయాతి స మద్భావం యాతి(5) ఇతి

కర్మకారణంగా వచ్చినదీ, అనిత్యమైనదీ అయిన ఐశ్వర్యాన్ని కోరటం ఎంత తక్కువదో తెలుపటానికే ఈ ఆధిక్యతని అనుసంధించమని చెప్తున్నాడు కృష్ణుడు. ఇతడు ఈవిధంగా ఒకదానిని తలంచి, ఈ గొప్పతనాలను అనుసంధించ వలెనని చెప్పుతూంటే, సాధారణమైన ఐశ్వర్యార్థులవిషయంలో ఈ స్మృతి ఫలించక, ఈ అనుసంధానాలు ఐశ్వర్యంమీది కోతికని దృఢపరుస్తున్నాయి. సర్వజ్ఞుడై, సనాతనుడై లోకపాలకుడై అణువుకంటే అణువై, సమస్తాన్నీ సృష్టించేవాడై ఎవరిచేతనూ దృష్టాంతంతో తెలిసికొనటానికి సాధ్యంకానివాడై, అప్రాకృతదేశంలో సాటిలేని తేజస్సుగలవాడు అనే మహదైశ్వర్యంగలవాడు, మనం కోరే ఐశ్వర్యాన్ని తెలిసి సాధించిఇవ్వగల, జ్ఞానం, శక్తి, ఔదార్యం మొదలైన గుణాలు గలవాడుగనుక, దీనిని అవశ్యము మనకి ఇస్తాడు అని నిశ్చయం చేసికొని, అంతిమసమయంలోకూడా ఆ ఐశ్వర్యాన్నే ప్రార్థించటానికి ఉపకరిస్తున్నాడు. "**ప్రశాసితారం సర్వేషాం అణీయాంస మణీయసామ్॥ రుక్మాభం స్వప్నధీగమ్యం విద్యాత్ తు పురుషం పరమ్॥**"(మను. 12-122) (అందరినీ శాసించిపాలించేవాడును, అణువులైన జీవులకంటెను అణువైనవాడును, బంగారమువంటి కాంతిగలవాడును స్వప్నమువంటి ధ్యానరూపమైన మానసజ్ఞానముచే తెలియబడువాడును అయిన పరమపురుషుడు తెలియదగినవాడు) అన్న మనుస్మృతిశ్లోకం ఈ శ్లోకంతో సమానమైనదని గమనీయము. అనుకూలులకు బంగారమువలె హితము(ప్రాపకము)గను, రమణీయము(ప్రాప్యము)గను, కంటికి చల్లనిదిగను ఉండుటచే "**హిరణ్మయః పురుషః**"(ఛాం.) అని చెప్పినశ్రుతివలె "రుక్మాభమ్" అనుచున్నారు మనువు. ప్రతికూలులను తపించునట్టిది, చూచుటకుసాధ్యముకాని అమితమైన తేజస్సుతోనుండుటచే, పురుషసూక్తములోవలె ఇచ్చట **ఆదిత్యవర్ణమ్** అనబడుచున్నది. "**కతిర్‌మతియమ్మెల్ ముకత్తాన్**" అని రెండు ఆకారములను చేర్చి అనుసంధించినది ఆండాళ్. ఇక ఈవిధముగ ప్రార్థించినవాడు పొందు ఫలమును "**యః అనుస్మరేత్**" అనియు ఈ శ్లోకభాగముచేతను, తరువాతి శ్లోకముచేతను చూపుచున్నాడు- (**భక్త్యా యోగబలేన యుక్తః**)"**అభ్యాసయోగయుక్తేన**" అని వెనుకటి శ్లోకములో చెప్పినట్లు ప్రతిదినము అభ్యసించబడు భక్తితోకూడిన యోగాభ్యాసబలముతో దృఢమైన సంస్కారము పొందినవాడై. ఇక దీనివలన కలిగే ఫలాన్ని చెప్తున్నది- (**అచలేన మనసా**) హేయమైన విషయాలలోకి వెళ్ళని మనసుతో. "**నాన్యగామినా**" అని వెనకటి శ్లోకంలో చెప్పినదానినే ఇక్కడకూడా చెప్తున్నాడు. (**ప్రయాణకాలే చ యః అనుస్మరేత్**) అంతిమసమయంలోకూడా ఎవడు తలుచుకొంటున్నాడో. **చైవ** అన్నదానిలో చకారాన్ని ఇక్కడ చేర్చుకోవాలి. అందువలన అంతిమసమయానికి ముందున్న ఉపాసనకాలంలోకూడా "**ప్రశాసితారం**" ఇత్యాదుల్లో చెప్పబడినగుణాలు ఇతడిచేత అనుసంధానింపబడదగినవి అని గమనించాలి. ఈవిధంగా దీర్ఘకాలం ఇతడి గొప్పతనాలని అనుసంధానించినతరువాతకూడా అంతిమస్మృతివరకూ వీళ్ళక్షుద్రపురుషార్థాలమీద రుచి తగ్గకపోతే, వీళ్ళు కోరిన ఫలాలను ఇచ్చేడుగనుక అల్పములైన ఫలాలనివ్వడమనే దోషం హితపరుడైన పరమాత్మకి రాదు అన్నది గమనించదగును. ఇక ఉపాసనకాలంలో లేనిదీ, అంతిమకాలానికే తగిన కార్యం చెప్పబడుతున్నది. (**భ్రువోర్మధ్యే ప్రాణం సమ్యక్ ఆవేశ్య దివ్యం పరంపురుషం యః అనుస్మరేత్**)ఎవడు భ్రువములమధ్యను ప్రాణమును స్థిరముగా నిలిపి ఆ భ్రువముల మధ్యనే వెనుక చెప్పిన దివ్యపరమపురుషుడిని అంతిమకాలంలో తలుచుకుంటాడో. "**ఆవేశ్య**" అన్న పదంచేత యోగప్రకరణాల్లో చెప్పబడిన "కదలకుండా స్థిరంగా నిలుపుట" చెప్పబడుతున్నది. మరొక స్థానం చెప్పబడనందున మోక్షంకాని ఫలాలను అపేక్షించినవారు ప్రాణాలను భ్రువాలమధ్యను నిలిపి

**విసజాతీయస్వరూపం, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్- అప్రాకృతస్వాసాధారణ దివ్యరూపం, తమేవంభూత మహరహరభ్యస్యమానభక్తియుక్తయోగబలేనారూఢసంస్కారతయా అచలేన మనసా ప్రయాణకాలే భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య-సంస్థాప్య; తత్ర భ్రూమధ్యే దివ్యం పురుషం యోనుస్మరేత్; స తమేవోపైతి- తద్భావం యాతి, తత్సమానైశ్వర్యో భవతీత్యర్థః॥ 9,10॥**

**భా. అథ కైవల్యార్థినాం స్మరణప్రకారమాహ-**

***యదక్షరం వేదవిదో వదన్తి విశన్తి యద్యతయో వీతరాగాః ।***
***యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదం సఙ్గ్రహేణ ప్రవక్ష్యే॥ 11.***

**భా॥ యదక్షరం- అస్థూలత్వాదిగుణకం వేదవిదో వదన్తి. వీతరాగాశ్చ యతయో యదక్షరం**

---

ప్రక్రాన్తప్రకార ఏవాత్ర వివక్షిత ఇతి దర్శయతి-**తద్భావం యాతీ**తి। భావప్రధానోఽత్ర నిర్దేశ ఇతి భావః। తత్ర తాదాత్మ్యాది భ్రమం వ్యుదాస్యతి-**తత్సమానైశ్వర్యో భవతీత్యర్థ** ఇతి। పరమసామ్యాపత్తివ్యవచ్ఛేదాయ సమానైశ్వర్య ఇత్యుక్తమ్। ఏతేన *కవిమిత్యాదిభిస్సర్వజ్ఞత్వాదయో గుణాః ఐశ్వర్యప్రదత్వార్థ మనుసన్ధేయతయోక్తాః, నతు ప్రాప్యత్వార్థ మితి ఫలితమ్। ఏవమన్తిమకాలస్మర్తవ్యతయా నిర్దిష్ట ఏవాకారః ప్రాగపి ధ్యేయతయోక్త ఇతి మన్తవ్యమ్। ఏవముత్తరత్రాపి॥9,10

---

పరమపురుషుడిని అక్కడనే ధ్యానించవలెను అని యోగప్రకరణాల్లో చెప్పబడింది గనుకనూ, పరమపురుషధ్యానం కూడా భ్రువమధ్యములోనే అని గ్రహించవలెను. (**సః దివ్యం పరమపురుషమేవ ఉపైతి**) ఈవిధంగా అంతిమ-కాలంలో తలుచుకొనేవాడు ఆ దివ్యపరమపురుషుడినే పొందుతాడు. "**చైవ**" అన్నదానిలోనున్న ఏవకారాన్ని ఇక్కడ చేర్చుకొనాలి. "**తం తమేవైతి**" (8-6) అన్నప్పటివలెనే, ఉత్తమైశ్వర్యవిశిష్టుడుగా తలుచుకొన్న ఇతడు అటువంటి ఐశ్వర్యంతోనున్న స్థితినే పొందుతాడన్నమాట. ఆ స్థితినే పొందుతాడని మొదట చెప్పబడింది కదా! "**పురుషం ఉపైతి**" అన్నది భావప్రధాననిర్దేశ్యమై "**పురుషత్వముపైతి**" అన్నమాట. ఇట్లు ఇంతవరకూ అంతిమస్మృతివరకూ విశేషమైన ఐశ్వర్యాన్నిగలవాడుగా ఉపాసించే ఐశ్వర్యార్థి, ఆదిభరతన్యాయంచేత అటువంటి విశేషమైన ఐశ్వర్యాన్ని పొందినవాడుగా ఉంటాడు అని చూపబడింది. 9,10.

11. ప్రతిపదార్థం: ***యత్*** = దేనిని ***అక్షరం*** = అక్షరముగా ***వేదవిదః*** = వేదవేత్తలు ***వదన్తి*** = చెప్పుతున్నారో ***యత్*** = దేనిని ***ఇచ్ఛన్తః*** = కోరుతున్నవారై ***వీతరాగాః యతయః*** = ఆశలేకుండా ఇంద్రియాలను నియమనంలో గలవారు, ***బ్రహ్మచర్యం చరన్తి*** = బ్రహ్మచర్యాన్ని పాటిస్తున్నారో, ***యత్ విశన్తి*** = (ఆ విధంగా అనుష్ఠించినదానికి ఫలంగా)దేనిని పొందుతున్నారో, ***తత్పదం*** = (ఉపాసించదగిన) ఆ నాయొక్క స్వరూపాన్ని ***తే*** = నీకు ***సంగ్రహేణ ప్రవక్ష్యే*** = సంగ్రహంగా చెప్తున్నాను.

వ్యా- ఇక 3 శ్లోకాల్లో కైవల్యార్థియొక్క ఉపాసనాప్రకారాన్నీ, అంతిమస్మృతి ప్రకారాన్నీ చెప్తున్నాడు. వెనుక చెప్పిన అధికారులకు కనుబొమ్మల మధ్యను ప్రాణాలన్ని నిలబెట్టటాన్ని విధించటంచేత అతడు మోక్షంకంటే తక్కువదైన ఐశ్వర్యాన్ని కోరేవాడనీ, ఈ అధికారికి శిరస్సులోప్రాణాన్ని నిలబెట్టి ధ్యానంచెయ్యటం విధించటంచేత ఇతడు మోక్షాన్ని కోరేవాడనీ స్పష్టమౌతున్నది. ఇక పైన "**అనన్యచేతాః**" అని ఆరంభమయే 14వ శ్లోకంలో పరమమోక్షాన్ని కోరే జ్ఞాని చెప్పబడుతున్నాడు అని తెలియటంతో ఈ మూడు శ్లోకాల్లో కేవలాత్మప్రాప్తిరూపమైన తక్కువదైన మోక్షాన్నికోరే జిజ్ఞాసువే చెప్పబడుతున్నాడు అని తెలుస్తున్నది. "**వియన్ మూవులకు పెతినుమ్**- గొప్పదైన త్రైలోక్యాధిపత్యం లభించినా" (తి.వా.మొ.8-10-2) అని ఐశ్వర్యార్థియొక్క ఫలాన్ని చెప్పగనే, "**ప్పోయ్ త్తానేతానేయానాలుమ్**- ఈ ఐశ్వర్యంలో సంగము నశించి అన్ని కర్మలూ నశించి తానే తననే అంటే పరమాత్మాను-భవాన్ని కాదని, తన ఆత్మానుభవాన్నే పొందదగినవాడైనా" (తి.వా.మొ.8-10-2) అని ఈ కైవల్యార్థియొక్క ఫలాన్ని చెప్పేటప్పుడు ఇతడికి ప్రాకృతైశ్వర్యానుభవమూ లేదు, తన ఆత్మానుభవంమాత్రమే ఉన్నది అని తెలిసే విధంగా 'తానే, తననే' అని రెండుసారులు చెప్పబడటంవలన ఇతడిని మన పూర్వాచార్యులు ఇతడు కైవల్యార్థి

**విశన్తి, యదక్షరం ప్రాప్తుమిచ్ఛన్తో బ్రహ్మచర్యంచరన్తి, తత్పదం సంగ్రహేణ తేప్రవక్ష్యే పద్యతే గమ్యతే చేతసేతి**

11.తా.చం.- అథ మందప్రయోజనోక్తపరవ్యాఖ్యాప్రతిక్షేపాయ *యదక్షరమిత్యాదిశ్లోకత్రయస్యార్థమాహ-**అథేతి**। స్మరణశబ్దో ऽత్రోపాసనస్యాన్తిమప్రత్యయస్య చ సంగ్రాహకః, ఉభయోరపి స్మృతివిశేషత్వాత్। *నావేదవిన్మనుతే తం బృహన్తం (కాఠ.3.9.7) ఇత్యుక్తప్రమాణాన్తరాగోచరత్వపరేణ *వేదవిదో వదన్తీత్యనేన సూచితవేదోక్తప్రకారకథనమ్- **అస్థూలత్వాదిగుణక**మితి। *అస్థూలమనణ్వహ్రస్వమ్(బృ.5.8.7) ఇత్యాదిశ్రుతిరిహ వివక్షితా । **బ్రహ్మచర్యమ్**- ఊర్ధ్వరేతస్త్వాదికమ్। యద్వా ऽ*అథ యద్యజ్ఞ ఇత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ తత్ ... అథ యన్మౌనమిత్యాచక్షతే... అథ యత్సత్రాయణమిత్యాచక్షతే.... అథ యదరణ్యాయనమిత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ తత్ (ఛాం.8.5.1) ఇతి శ్రుతేః బ్రహ్మప్రాప్త్యర్థా యా కాచిదపి చర్యా బ్రహ్మచర్యమ్। వీతరాగా యతయ ఏవ *యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తీత్యత్రాపి కర్తారః। ఏతేన ఫలోపాయయోః ప్రదర్శనమ్। పదశబ్దస్యాత్ర రూఢార్థానుపపత్తేరుపపన్నం యోగమాహ- **పద్యత** ఇతి।

అనే అన్నారు. ఈ అధికారియొక్క ఫలసాధనాలను "**ఆత్మార్థీచేత్ త్రయోऽప్యేతే తత్కైవల్యస్య సాధకాః**" (27) (ఆత్మానుభవాన్ని పొందదలచినవాడైతే, కర్మజ్ఞానభక్తియోగాలు మూడు(విడివిడిగా) ఆత్మకైవల్యాన్ని సాధించగలవి) అని ఆళవందార్ తమ గీతార్థసంగ్రహంలో సాదించేరు. దానిననుసరించి భాష్యకారులు కూడా ఇక్కడ ఇతడిని కైవల్యార్థి అని అవతారికలో సాదించేరు. ఈ కారణంచేతనే శ్రీభాష్యంలో కార్యాధికరణం(4-3-5)లో బ్రహ్మాత్మిక-స్వాత్మోపాసనం చేసి అర్చిరాదిగతిద్వారా బ్రహ్మాన్ని పొందేవాడని చెప్పబడిన పంచాగ్నివిద్యానిష్ఠుడు కాడని తెలుస్తున్నది. 13వ అధ్యాయారంభంలో రెండవషట్కానికీ, మూడవషట్కానికీ సంగతిని చెప్పినప్పుడు "**ఆత్మకైవల్య-మాత్రాపేక్షాణామ్**" అని సాయించేరు. "**ఆత్మకైవల్యాపేక్షాణాం**" అని సాయించియుంటే, ఈ అధికారికి కైవల్యాన్ని అనుభవించినతరువాత భగవదనుభవం కలగవచ్చును అని కొందరు అనుకొనవచ్చుననే భాష్యకారులు '**మాత్ర**'శబ్దాన్ని చేర్చి ప్రయోగించేరన్నది గుర్తించదగును. "**తానే తానే ఆనాలుమ్**" అన్నప్పుడును, ఇంకా మరికొన్ని స్థలాల్లోనూకూడా ఐశ్వర్యానుభవంవలెనే భగవదనుభవంకూడా ఇతడికి అభించదు అని ఆళ్వార్లు సాదించినదే భాష్యకారులు ఈ విధంగా సాదించటానికి కారణమై ఉంటున్నది. దీనిగురించి విస్తారంగా 23,24వ శ్లోకాల వ్యాఖ్యానంలో వివరించబడుతుంది. (**వేదవిదః యత్ అక్షరం వదన్తి**) (వేదం తెలిసినవారు దేనిని అక్షరమని చెప్తారో) "**నా వేదవిత్ మనుతే తం బృహన్తమ్**"(కాఠకం-3-9-7) (వేదాన్ని తెలియనివాడు ఆ పరమాత్మవస్తువును తెలిసికొనలేడు) అని వేదం వ్యతిరేకపద్ధతిలో చెప్పినదే ఇక్కడ అన్వయపద్ధతిలో చెప్పబడుతున్నది. (**అక్షరం**) "**అశ్నోతి- వ్యాప్నోతి ఇతి అక్షరమ్**" (అన్ని వస్తువులను వ్యాపించియున్నందున అక్షరం అనబడుతున్నది) అనిన్నీ, "**న క్షరతి ఇత్యక్షరమ్**"( పరమాత్మవస్తువు నశించనిదిగనుక అక్షరము అనబడుతున్నది) అనిన్నీ రెండు రకాలుగా అర్థాలు చెప్పవచ్చునుకాని, ఇది కైవల్యార్థిని చెప్పే ప్రకరణం గనుక, రెండవ అర్థమే బాగా నప్పుతుంది. "**ఏతద్వై తదక్షరం గార్గి, బ్రాహ్మణా అభివదన్తి అస్థూలం,అనణు, అహ్రస్వం, అదీర్ఘం, అలోహితం, అస్నేహం, అచ్ఛాయం, అతమః, అవాయు, అనాకాశం, అసంగం, అరసం, అగంధం, అచక్షుష్కం, అశ్రోత్రం, అవాక్, అమనః, అతేజస్కం, అప్రాణం, అముఖం, అమాత్రం, అనంతరం, అబాహ్యం**" (బృహ-5. 8. 7) (వేదాన్నితెలిసినవారు ఈ పరమాత్మవస్తువును అక్షరంగానే చెప్తున్నారు, స్థూలపదార్థం, అణుపదార్థం, పొట్టిది, పొడుగైనది, ఎఱ్ఱనిది, పచ్చనిది, నీడగలది, చీకటిగలది, వాయువు, ఆకాశం, కలిసేది, రుచిగలది, వాసనగలది,కనిపించగలది, వినదగినది, చెప్పదగినది, తలుచుకొనదగినది, కాంతిగలది, ప్రాణమున్నది, ముఖంగలది, పరిమితిగలది, అంతరంగలది, బయలుగలది, అయిన ప్రాకృతికపదార్థములకంటే వేరైనదిగా ఆ పరమాత్మవస్తువును చెప్తారు) అని ఉపనిషత్తులో చెప్పబడిన అస్థూలత్వాదిలక్షణాలతోనున్న పరమాత్మవస్తువే ఇక్కడ అక్షరశబ్దానికి అర్థమగును. కైవల్యార్థికి అస్థూలత్వాదులతోనున్నదీ, ప్రకృతివినిర్ముక్తమైనదీ అయిన తన ఆత్మయే ప్రాప్యంగనుక, తత్క్రతున్యాయాన్నీ, ఆదిభరతన్యాయాన్నీ, అనుసరించి, అస్థూలత్వాదివిశిష్టమైన పరమాత్మస్వరూపం అతడికి ఉపాసించతగినదిగా విధించబడుతున్నదన్నదని గుర్తించదగును. (**వీతరాగాః యతయః యత్ విశన్తి**) "**అఱ్ఱాతు పఱ్ఱెనిల్ ఉఱ్ఱాతు వీడు ఉయిర్**- సంగం తొలగిపోతే, ఆత్మకి మోక్షం లభించినట్లే" (తి.వా.మొ. 1-2-5) అని

**పదమ్; తన్నిఖిలవేదాన్తవేద్యం మత్స్వరూపమక్షరం యథోపాస్యం, తథా సంక్షేపేణ ప్రవక్ష్యామీత్యర్థః ॥11**

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమ్ ఆస్థితో యోగధారణామ్॥ 12
ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్మామనుస్మరన్।
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతిపరమాం గతిమ్॥ 13

అత్ర పదశబ్దేన జ్ఞానవిషయత్వముఖేన ఉపాస్యత్వాదికమభిప్రేతమిత్యాహ- **గమ్యతే చేతసేతి**। యత్తచ్ఛబ్దాభిప్రేతాం ప్రసిద్ధిమాహ-**నిఖిలేతి**। అక్షరశబ్దస్యాత్ర వికారాదిదోషరహితపరమాత్మవిషయత్వాత్ **మత్స్వరూపమి**త్యుక్తమ్। స్వాసాధారణం రూపమిత్యర్థః। అక్షరరూపపరమాత్మోపాసనమత్రాక్షరస్వరూపజీవాత్మప్రాపత్యర్థమ్॥ 11 ॥

చెప్పినట్లుగా, ప్రాకృతవిషయాల్లో సంగం నశించి ఇంద్రియనిగ్రహంగల కైవల్యార్థులు ఏ అక్షరస్థానాన్ని పొందుతున్నారో, ఈవిధమైన అక్షరమైన పరమాత్మను ఉపాసించి ప్రకృతివియుక్త ఆత్మస్వరూపమనే అక్షరస్థానాన్ని పొందటంచేతనే వీరు అక్షరయాథాత్మ్యవిదులు అనిన్నీ, వీరి ఫలం 'అక్షరగతి' అనిన్నీ చెప్పబడుతున్నదని గుర్తిందగును. దీనివలన కైవల్యార్థికి చెందే ఫలం చెప్పబడింది. ఇక అతనికి చెందిన ఉపాయం చెప్పబడుతున్నది. (**యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి**) ఎవరు అక్షరస్థానాన్ని పొందాలని కోరుకొంటారో వారు స్త్రీసంగమంలేకపోవటమనే బ్రహ్మచర్యమును అనుష్ఠించుదురు. దీనివలన, "**భూతభావోద్భవకరః విసర్గః కర్మసంజ్ఞితః**" (8-3) అనే శ్లోకఖండంలో ఈ కైవల్యనిష్ఠుడికి తెలిసికొనదగినదిగా చెప్పబడిన స్త్రీసంభోగం- ఇతడు దీనిని పూర్తిగా వచ్చి మీదపడుతుందేమోననే భయంతో దూరం చేసుకోవాలి అనే అక్కడ తెలియదగినదిగా చెప్పబడింది అని స్పష్టంగా ఉన్నది. భగవత్ప్రాప్తికాముడైన ఉపాసకుడికి విహితవిషయమైన తన భార్యతో కలియటంకూడా, యోగానికి వ్యతిరేకంకాని విహితకాలంలో సంగమం అనుమతించబడినది. ఇతడికి అటువంటి స్త్రీసంగమంకూడా పనికిరాదు అని దీనివలన తెలుస్తున్నది. దీనికి కారణమేమంటే- స్త్రీసంగమలేశమున్నా, ఆత్మ ప్రకాశించటానికి అవశ్యాపేక్షిత మైన ప్రకృతిలో సంగం ఛేదించబడటం సిద్ధించదు అన్నదే. ఛాందోగ్యంలో "**అథయద్యజ్ఞ ఇత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ తత్**"(8.5.1) అని ఆరంభించి బ్రహ్మాన్ని పొందించే చర్యలుగనుక బ్రహ్మచర్యంగా చెప్పబడిన యజ్ఞాదులనుకూడా ఇక్కడ బ్రహ్మచర్యశబ్దార్థంగా తీసికొనవలెనని తాత్పర్యచంద్రికలో చెప్పబడింది. గీతా(8-3)భాష్యాన్ననుసరించి, ఈ అర్థంలోకూడా స్త్రీసంగమరాహిత్యం అనేది బహ్మచర్యంలో భాగంగానే తీసికోవలెను. ఈవిధంగా బ్రహ్మచర్యమనే ఉపాయానుష్ఠానాన్ని లక్ష్యంగా గుర్తించాలిగనుక, వీరు "**వీతరాగాః యతయః**" (సంగరహితులైనవారు, ఇంద్రియనిగ్రహం గలవారు) అని ఈ శ్లోకం రెండోపాదంలో చెప్పబడింది. (**తత్ పదం తే సంగ్రహేణ ప్రవక్ష్యే**) అన్ని వేదాంతాల్లోనూ ప్రసిద్ధమైన నా స్వరూపమైన ఆ అక్షరాన్ని (అక్షరస్థితిని పొందటానికి) ఎలా ఉపాసించాలో (తరువాతి రెండు శ్లోకాలలో) సంగ్రహంగా చెప్తున్నాను. '**యత్**', '**తత్**' అనే పదాలు వేదాంతప్రసిద్ధిని చూపుతున్నాయి. పదశబ్దప్రసిద్ధార్థములైన శ్రీపాదము, పరమపదము అనే అర్థాలు ఇక్కడ ప్రకరణానికి తగవుగనుక "**పద్యతే గమ్యతే చేతసా**" (మనసుచేత తలంచబడు పదము) అనే వ్యుత్పత్తితో ఉపాసించబడే పరమాత్మస్వరూపం పదశబ్దంచేత చెప్పబడుతున్నది. అది అక్షరశబ్దంతో విశేషించబడింది గనుక ప్రాకృతవికారం మొదలైన దోషాలులేని పరమాత్మస్వరూపాన్ని చెప్పుతున్నది. ప్రాకృతవికారాది దోషాలు లేని తన ఆత్మస్వరూపాన్నిపొందటానికే ఇక్కడ ఇటువంటి పరమాత్మోపాసనం విధించబడుతున్నది అన్నది స్పష్టం. 11.

12,13, ప్రతిపదార్థం: **సర్వద్వారాణి** = (జ్ఞానం బయటికి ప్రసరించే)ద్వారాలుగా ఉన్న అన్ని జ్ఞానేంద్రియాలనూ **సంయమ్య** = (తమకార్యాలను చేయకుండునట్లు) నియంత్రించి, **మనః** = మనసును **హృది** = హృదయకమలంలో ఉండే అక్షరపురుషుడైన నాయందు **నిరుధ్య** = అభినివేశపరచి **యోగధారణామ్** = నాయందు చలించనిస్థితిని **ఆస్థితః** = పొందినవాడై **బ్రహ్మ** = బ్రహ్మమైననాకు వాచమైన **ఓమ్ ఇతి ఏకాక్షరమ్** = ప్రణవమనే ముఖ్యాక్షరాన్ని **వ్యాహరన్** = చెప్పుతూన్నవాడై **మాం** = (దానికి అర్థమైన)నన్ను **అనుస్మరన్** = అనుసంధించు కొంటూ **ఆత్మనః** = తనయొక్క **ప్రాణం** = ప్రాణవాయువును **మూర్ధ్ని** = తన తలలో **ఆధాయ** = (తలలో ఉండే సుషుమ్నానాడి ద్వారా)

**భా। సర్వాణిశ్రోత్రాదీనింద్రియాణి జ్ఞానద్వారభూతాని సంయమ్య- స్వవ్యాపారేభ్యో వినివర్త్య, హృదయకమలనివిష్టే మయ్యక్షరే మనో నిరుధ్య, యోగాఖ్యాం ధారణామాస్థితః- మయ్యేవ నిశ్చలాం స్థితిమాస్థితః; ఓమిత్యేకాక్షరం బ్రహ్మ మద్వాచకం వ్యాహరన్, వాచ్యం మామనుస్మరన్, ఆత్మనః**

12.తా.చం.- *సర్వద్వారాణి సంయమ్యేత్యత్ర నవద్వారప్రతీతినిరాసాయ ప్రత్యాహారవిషయతాద్యోతనాయ చాహ - **సర్వాణి శ్రోత్రాదీనీ**తి। ద్వారానుబన్ధరహితస్పర్శనాదీన్ద్రియాణాం కథం ద్వారశబ్దార్థతేత్యత్రోక్తం-**జ్ఞానద్వారభూతానీ**తి। సంయమనమత్ర శబ్దాదివిషయౌన్ముఖ్యనివర్తనమిత్యభిప్రాయేణాహ-**స్వవ్యాపారేభ్యో వినివర్త్యే**తి। *మనో హృది నిరుధ్య చేత్యత్ర హృన్మాత్రస్య ధ్యేయతాఽనుపపన్నేత్యత్రోక్తం- **హృదయకమలనివిష్టే మయ్యక్షర** ఇతి। హృచ్ఛబ్దోఽత్ర తత్రత్య-పురుషలక్షకః; అన్యథా *మామనుస్మరన్నిత్యనన్తరోక్తిర్న ఘటేతేతి భావః॥ అర్థక్రమేణ బలవతా దుర్బలస్య పాఠక్రమస్య బాధమభిప్రేత్య మనో హృది నిరుధ్యేత్యస్యానన్తరమ్ *ఆస్థితో యోగధారణమిత్యాదికం వ్యాఖ్యాతమ్। ప్రత్యాహారానన్తర-

ప్రవేశింపజేసి **దేహం** = శరీరాన్ని **త్యజన్ యః** = ఎవడు విడచుచున్నాడో, **సః** = అతడు **పరమాం** = (సంసారానికి)తిరిగి వచ్చుటలేని **గతిం** = ప్రాప్యమైన ప్రకృతివియుక్తమైన తన ఆత్మస్వరూపాన్ని **యాతి** = పొందును.

వ్యా: వెనుకటి శ్లోకంలో సంగ్రహంగాచెప్తానని ప్రతిజ్ఞ చేసినట్లుగా ఉపాసనప్రకారాన్ని, అంతిమస్మృతి ప్రకారాన్ని ఈ రెండుశ్లోకాల్లో చెప్తున్నాడు. (**సర్వద్వారాణి సంయమ్య**) జ్ఞానంప్రసరించే మార్గాలైన చర్మం, నాలుక, కన్ను, ముక్కు, చెవి అనే అయిదు ఇంద్రియాలనీబాగా నియంత్రించి. యోగప్రకరణం గనుక, దేహంలోనున్న నవద్వారాలను ద్వారశబ్దానికి అర్థంగా చెప్పటం ఇక్కడ కుదరదు. సూక్ష్మమైన జ్ఞానానికే ఇవి మార్గాలుగనుక, బయటికి తెలిసే ద్వారాలులేని చర్మం, నాలుక అనే ఇంద్రియాలనుకూడా ద్వారాలని చెప్పటంలో అనౌచిత్యమేమీ లేదు. వీటిని బాగా నియంత్రించటమంటే- అష్టాంగయోగంలో ఒక అంగమైన ప్రత్యాహారంలో చెప్పిన ప్రకారం శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే వాటివాటికి చెంది ప్రాకృతవిషయాలలోకి వెళ్ళకుండేటట్లుగా వీటిని తిప్పుకొనటమే. (**మనో హృది నిరుధ్యచ**) మనస్సుని హృదయకమలంలోనుండే నాయందు ఉంచి. '**హృత్**' అనే హృదయాన్ని చెప్పే శబ్దం అందులోఅంతర్యామిగా వేంచేసియుండే పరమపురుషుడిని లక్షణావృత్తిచేత చూపుతున్నది. ఇలా అర్థం చెప్పుకొంటేనే "**మాం అనుస్మరన్**"అని తరువాతి శ్లోకంలో చెప్పినది కుదురుతుంది. "**ఆత్మనఃప్రాణం మూర్ధ్ని ఆదాయ**" అన్నప్పుడు చెప్పబడే కార్యం శరీరాన్నివదిలేటప్పుడు చెయ్యవలసినది గనుక, "పాఠక్రమంకంటే అర్థక్రమం బలీయం' అనే న్యాయంప్రకారం అక్కడే భాష్యంలో వివరించబడింది. దాని భావం అక్కడే చూస్తాం. (**యోగధారణాం ఆస్థితః**) యోగమనబడే ధారణని- స్థితిని- పొందినవాడై. నాయందు చలించని (స్థిరమైన)దశని పొంది అన్నమాట. "**యోగస్య ధారణా**" అని షష్ఠీతత్పురుషసమాసం చెప్పుకొనినకంటే, యోగమనబడే ధారణ అనే కర్మధారయసమాసాన్ని చెప్పటం శ్రేష్ఠమని నిషాదస్థపతిన్యాయసిద్ధం గనుక, ఇక్కడ అష్టాంగయోగంలో ఒక అంగమైన ధారణని చెప్పకుండా యోగమనే ధారణని చెప్పుతున్నది. (**ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్**) బ్రహ్మమైన నన్ను చెప్పుతున్నది గనుక 'బ్రహ్మ'అనబడే ఏకాక్షరమైన ఓంకారాన్ని మూడుమాత్రలతోబాటు, నాలుగవదైన అర్ధమాత్రతోనూ ఉచ్చరించి. "**ప్రథమా రక్తపీతా మహద్బ్రహ్మదైవత్యా, ద్వితీయా విద్యుమతీ కృష్ణా విష్ణుదైవత్యా, తృతీయా శుభా శుక్లా రుద్రదైవత్యా, యావసానేస్యచతుర్థ్యర్ధమాత్రా విద్యుమతీ సర్వవర్ణా పురుషదైవత్యా**"(అథర్వశిఖా) (ఎరుపు, పసుపు, కలిసినపెద్దవాడైన బ్రహ్మను దైవముగా గలది మొదటి మాత్ర. మెరుపుతోకూడిన కృష్ణ(నలుపు)వర్ణం గల విష్ణువును దైవంగాగలది రెండవ మాత్ర. శుద్ధమైన తెలుపువర్ణంగల రుద్రుడిని దైవంగాగలది మూడవ మాత్ర. మెరుపుతోనున్న సమస్తవర్ణములుగల పురుషుడిని దైవంగాగలది చివరనున్న నాలుగవదైన అర్ధమాత్ర) అనినట్లు మూడున్నరమాత్రలతోనున్న ప్రణవానికి పురుషుడనబడే బ్రహ్మమనే నారాయణుడే అర్థం అని ఉపనిషత్తు చెప్పుతున్నదిగదా! రెండవ మాత్రకి అర్థమైన విష్ణువు నారాయణుడి అవతారమైనవాడనిన్నీ, మొదటి, మూడవ మాత్రలకు అర్థమైన బ్రహ్మరుద్రులు పరమపురుషుడి అంశను పొందిన శరీరమైనవారు అనబడే సర్వశాస్త్రప్రసిద్ధము. (**ఏకాక్షరం**) 'అ','ఉ','మ్' అని మూడు అక్షరాలుగలదైనా,

ప్రాణం మూర్ధ్న్యాధాయ దేహం త్యజన్ యః ప్రయాతి; స యాతి పరమాం గతిం- ప్రకృతివియుక్తం పతితధారణావ్యవచ్ఛేదాయాహ-**యోగాఖ్యం ధారణామి**తి। షష్ఠీసమాసాత్సామానాధికరణసమాసస్య గ్రాహ్యత్వం నిషాదస్థపతిన్యాయసిద్ధమ్। ధారణాశబ్దాభిప్రేతమాహ-**మయ్యేవ నిశ్చలాం స్థితిమి**తి । ప్రణవస్య బ్రహ్మప్రతిపాదకత్వాత్ బ్రహ్మేతి వ్యపదేశ ఇత్యభిప్రాయేణ **వాచ్యం మామనుస్మరన్ని**త్యుక్తమ్। ప్రణవస్య భగవద్వాచకత్వమ్ యోగాఙ్గత్వాదికం చ శ్రుతిస్మృత్యాదిసిద్ధమ్। యథా కఠవల్ల్యాం *సర్వే వేదా యత్పదమామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి। యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్॥(2.14) ఇతి। అత్ర నామ్నా నామినో నిర్దేశః। తథా *ప్రణవో ధనుశ్శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే। అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్॥(ముం. 2.2.4) ఇతి।తథా *ఆత్మానమరణి కృత్వా ప్రణవం చోత్తరారణిమ్। ధ్యాననిర్మథనాభ్యాసాత్పశ్యేద్బ్రహ్మగ్నిగూఢవత్॥ (ధ్యాన)ఇతి। తథా *ఓమిత్యేవం ధ్యాయథాత్మానమ్ (ముం.2.2.6) ఇతి। తథా *యః:పునరేతం త్రిమాత్రేణోమిత్యేతే-నైవాక్షరేణ పరం పురుషంమభివ్యాయీత, స తేజసి సూర్యే సంపన్నః యథా పాదోదరస్త్వచా వినిర్ముక్త ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తస్య సామభిరున్నీయతే బ్రహ్మలోకమ్, స ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీక్షతే

సంహితాకారంలో 'ఓం' అని ఒకే అక్షరంగనుక 'ఏకాక్షరం' (ఒంటరి అక్షరం) అనబడింది. లేదా, వేదమంతటికి బీజమై, మూలమైయుండటమనే ముఖ్యత్వంతో 'ఏకాక్షరం' అనబడుతున్నదని చెప్పవచ్చు.

**"మూలమాకియ ఒర్రెయెళుత్తై, మూన్రు మాత్తిరై ఉళ్ళెళు వాఙ్గి।**
**వేలైవణ్ణనై మేవుతిరాకిల్, విణ్ణకత్తినిల్ మేవలుమామే' (పెరియాళ్వార్ తిరుమొళ్ఱి 4-5-4)**

(కారణమైన ఒంటరి అక్షరాన్ని మూడుమాత్రలుగా ఉచ్చరించి శ్రీవైకుంఠనాథుడిని ఆదరించగలిగితే, పరమదాన్ని చేరుతారుగదా) అన్నారు పెరియాళ్వారుకూడా. ఇక **"బృంహయతి ఇతి బ్రహ్మ"** అనే వ్యుత్పత్తిప్రకారం తనని అనుసరించినవానికి ఈ ప్రణవం తన అర్థమైన సర్వేశ్వరుడిని తలంపుకి తేవటంద్వారా ఉపకారకంగాకూడా ఉన్నదని చూపుతున్నాడు ముమ్మందు. (**మాం అనుస్మరన్**) ఈ ప్రణవానికి అర్థమైన నన్ను అనుసంధించుకొంటున్నవాడై. ప్రణవానికి అర్థమైనవాడు శ్రీమన్నారాయణుడే అనేవిషయాన్ని అనేకమైన శ్రుతులు, స్మృతులు తెలుపుతున్నాయి. కఠవల్లిలో **"సర్వే వేదా యత్పదమామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి। యదిచ్ఛన్తో బ్రహ్మచర్యంచరన్తి తత్ తే పదం సంగ్రహేణబ్రవీమి- ఓమిత్యేతత్॥**"(కఠ. 2-15) (అన్ని వేదాలూ ఏ బ్రహ్మ-స్వరూపాన్ని ఉచ్చరిస్తున్నాయో, బ్రహ్మప్రాప్తిసాధనమైన తపస్సులను ప్రధానంగా చెప్పే ఉపనిషత్తులుకూడా దేనిని చెప్పుతున్నవో, దేనిని పొందగోరి బ్రహ్మచర్యాన్ని అనుష్ఠిస్తున్నారో, ఆ బ్రహ్మస్వరూపాన్ని నీకు సంగ్రహంగా చెప్తున్నాను, ఓం అనేదే అది.) అని ఓంకారం బ్రహ్మస్వరూపాన్ని సంగ్రహంగా చూపేది అని తెలుపబడింది. **"ప్రణవో ధనుః శరోహ్యాత్మా, బ్రహ్మతల్లక్ష్యముచ్యతే। అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్॥"(ముం. 2-2-8"** (ప్రణవం విల్లు, ఆత్మ బాణము, బ్రహ్మం ఈ బాణానికి గురి. ప్రణవమనే వింటిలో ఆత్మ అనే బాణాన్ని ఎక్కుపెట్టి ఏకాగ్రతతో బ్రహ్మన్నిగురిచేసి వదలవలెను. (అలాగ వేస్తే, బాణం గురితోచేరి ఒకటైనట్లు) ఆత్మ బ్రహ్మంతో కలసిపోయి ఒకటిగా అవుతుంది) అని ముండకోపనిషత్తులోకూడా ఈ అర్థం అందంగా రూపకల్పనం చేయబడింది. **"ఆత్మానమరణిం కృత్వా ప్రణవం చ ఉత్తరారణిమ్। ధ్యాననిర్మథనాభ్యాసాత్పశ్యేత్ బ్రహ్మగ్నిగూఢవత్॥"** (ఆత్మను క్రింది అరణిదారువుగానూ, ప్రణవాన్ని మీది అరణిదారువుగానూ చేసి, ధ్యానమనే కవ్వంతో వదలకుండా మథనం(త్రిప్పటం) చేస్తే, అరణిలో దాగియున్న అగ్నిని చూసినట్లు, ప్రణవంలో అర్థంగానూ, ఆత్మలో అంతర్యామిగానూ కనబడకుండానున్న బ్రహ్మన్ని దర్శించవచ్చును) అని ధ్యానబిందూపనిషత్తులో ఈ అర్థం మరొక విధంగా రూపకల్పన చేయబడింది. "**ఓమిత్యేవం ధ్యాయథాత్మానమ్**" (ముం. 2-2-6) (ఈ విధంగ ఓంకారంతోనే పరమాత్మను ధ్యానం చేయవలెను.) "**యః పునరేతం త్రిమాత్రేణోమిత్యనేనైవ అక్షరేణ పరం పురుషమభిధ్యాయీత ....స పరాత్పరం పురిశయం పురుషమీక్షతే॥**" (ప్ర. 5-5) (ఎవడు మూడుమాత్రలుగల 'ఓం' అనే ఈ అక్షరంతోనే పరమపురుషుడిని ధ్యానిస్తున్నాడో, ....అతడు ఉత్తమమైనదానికంటే ఉత్తముడై, అంతర్యామియైన పురుషుడిని దర్శిస్తున్నాడు), "**వహ్నేర్యథా యోనిగతస్య మూర్తి ర్న దృశ్యతే నైవ చ లిఙ్గనాశః। స భూయేవేన్ధనయోనిగృహ్య**

**మత్సమానాకారమపునరావృత్తిమాత్మానం ప్రాప్నోతీత్యర్థః। యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న**

(ప్ర.5.5)। తథా "వహ్నేర్యథా యోనిగతస్య మూర్తి ర్న దృశ్యతే నైవ చ లిఙ్గనాశః। స భూయేవేన్ధనయోనిగృహ్య స్తద్వోభయం వై ప్రణవేన దేహే॥ స్వదేహమరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్। ధ్యాననిర్మథనాభ్యాసాత్ దేవం పశ్యేత్ నిగూఢవత్॥ (శ్వే.1.13.14) ఇతి। అత్రైవ శ్లోకే విష్ణుం పశ్యేద్ధృది స్థితమితి యోగయాజ్ఞవల్క్యపాఠః। తథా 'కాంస్యఘన్టానినాదస్తు యథా లీయతి శాన్తయే। ఓంకారస్తు తథా యోజ్యః శాన్తయే శాన్తిమిచ్ఛతా॥ యస్మిన్ స లీయతే శబ్దస్తత్ పరంబ్రహ్మ గీయతే ॥" ఇతి। తథా "ఓం ఖం బ్రహ్మ ఓం ఖం పురాణమ్"(బృహ.7-1-2) ఇతి। ఓమిత్యేతదక్షరం బ్రహ్మాస్య పాదాశ్చత్వారో వేదాశ్చతుష్పాదిదమక్షరమ్, పరం బ్రహ్మ పూర్వాస్య మాత్రా పృథివ్యకారః ఇత్యారభ్య "ప్రథమా రక్తపీతా మహద్బ్రహ్మ దైవత్యా, ద్వితీయా విద్యుమతీ కృష్ణా విష్ణుదైవత్యా, తృతీయా శుభా శుక్లా రుద్రదైవత్యా, యావసానేస్యచతుర్థ్యర్ధమాత్రా విద్యుమతీ సర్వవర్ణా పురుషదైవత్యా"(అథర్వశిఖా) ఇతి చ। అత్ర అర్ధమాత్రాధిదైవభూతః పురుష ఏవావతీర్ణావస్థో

---

స్తద్వోభయం వై ప్రణవేన దేహే॥ స్వదేహమరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్। ధ్యాననిర్మథనాభ్యాసాత్ దేవం పశ్యేత్ నిగూఢవత్॥ (శ్వే. 1-13,14) (నిప్పుకు కారణమైన అరణిలోనున్న నిప్పుయొక్క స్వరూపము (మథించకపూర్వము) కనబడదు. దానివలన అందులో నిప్పులేదని భావించలేము. మరల మథించినచో, దానిలో నున్న నిప్పు బయటికి వచ్చును. అదేవిధముగా, పరమాత్మదేహమైన జీవస్వరూపమును ప్రణవముతో పరిశీలించినచో ఆ జీవునిలో అంతర్యామిగనున్న పరమాత్మ కనబడును. పరమాత్మకు దేహమైన తన ఆత్మను క్రింది అరణిగను, ప్రణవమును మీది అరణిగను చేసి ధ్యానమనెడి కవ్వమును ఆగకుండ మథించినచో, అరణిలో గూఢముగనున్న నిప్పును చూచినట్లు ప్రణవములో అర్థముగను, ఆత్మయందు అంతర్యామిగను కనబడకుండనుండు బ్రహ్మమును చూడగలము) అని ఇంకను పలు ఉపనిషత్తులలో ఈ అర్థమే చెప్పబడుచున్నది. యోగయాజ్ఞవల్క్యంలో ఇక్కడ చివర ఎత్తుకొనబడిన శ్వేతాశ్వతరమంత్రం అట్లనే చెప్పబడి, చివరి పాదం మాత్రం 'విష్ణుం పశ్యేత్ హృది స్థితమ్" అని చెప్పబడినందువలన ఈ పరమాత్మ విష్ణువే అని స్పష్టమౌతున్నది. 'కాంస్యఘన్టానినాదస్తు యథా లీయతి శాన్తయే। ఓంకారస్తు తథా యోజ్యః శాన్తయే శాన్తిమిచ్ఛతా॥ యస్మిన్ స లీయతే శబ్దస్తత్ పరంబ్రహ్మ గీయతే ॥" (కంచుఘంటయొక్క నాదం మళ్ళీమళ్ళీ ఆగి(విరామం)నట్లు శాంతిని కోరేవాడు ఓంకారాన్నీ మళ్ళీ మళ్ళీ శాంతిని పొందేదిగా ఉచ్చరించవలెను. ఆ ఓంకారం ఎవరిలో లయమౌతున్నదో ఆతడే పరబ్రహ్మ మనబడుతున్నాడు) అని మరొక ఉపనిషత్తులో చెప్పబడింది. "ఓం ఖం బ్రహ్మ ఓం ఖం పురాణమ్"(బృహ. 7-1-2) "ఓమితి బ్రహ్మ ఓమితీదం సర్వమ్" (తై. శీ. 8-1), "ఓంకారమేవేదం సర్వం" (ఛాం. 2-23-2) అని ఓంకారమనేది బ్రహ్మాన్ని చెప్పేది గనుక, బ్రహ్మలోనున్న అన్ని అర్థాలనే చెప్పుతుందని అనేకములైన ఉపనిషత్తులు చూపేయి. "యః ఓంకారః స ప్రణవో యః ప్రణవః స సర్వవ్యాపీ యస్సర్వవ్యాపీ, సోనన్తః" అని అథర్వశిరస్సులోకూడా ఓంకారం సర్వవ్యాపియైన అనన్తుడిని చెప్పుతున్నదని చూపబడింది. "అహమేకః ప్రథమమాసం వర్తామి చ భవిష్యామి చ నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్తః" (నేను ఒకడినే మూడుకాలాలలోనూ ఉన్నవాడిని; నేనుతప్ప వేరెవడును అట్లున్నవాడు లేదు) అని రుద్రుడు చెప్పుతున్నట్లుగా వచ్చే ఈ అథర్వశిరస్సు రుద్రపరంగదా? అంటే, ప్రతర్దనవిద్యలో ఇంద్రుడు తనను పరమాత్మగా చెప్పుకొనటం అంతర్యామియైన పరమాత్మని తలుచుకొని అని నిర్వహించినట్లే ఇక్కడ రుద్రుడి మాటలనుకూడా అర్థం చేసుకొనవలెను అని పూర్వాచార్యగ్రంథాల్లోనూ, వాటిని అనుసరించి విష్ణుచిత్తవిజయంలోనూ నిరూపించబడింది. స్మృతివచనాలుకూడా ఓంకారవాచ్యుడు కేశవుడే అనేవిషయాన్ని స్పష్టపరుస్తున్నాయి. "ఓమిత్యేవం యదా విప్రాః పఠధ్వం ధ్యాత కేశవమ్" (హరివం. విష్ణుపర్వం. 133-10) (ఓ బ్రాహ్మణులారా! ఓం అనే ఎల్లప్పుడూ అనుసంధించుకొనుచు, కేశవుని ధ్యానించుడు) అని హరివంశంలో చెప్పబడింది.

"దేవతాయాః పరాయాశ్చ హ్యాలమ్బః ప్రణవః స్మృతః। కశ్చిదారాధనాకామో విష్ణోర్భక్త్యా కరోతి వై॥
తదారాధన సాన్నిధ్యే ప్రతిమాం వ్యఞ్జికాం యథా। ధాతుద్రవ్యాదిపాషాణైః కృత్వా భావం నివేశయేత్॥
శ్రద్ధాభక్త్యాదరాద్యైశ్చ తస్య దేవః ప్రసీదతి। ఓంకారేణ తథా చాత్మా హ్యుపాస్తే స ప్రసీదతి॥

వినశ్యతి॥ అవ్యక్తో క్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్॥ (20,21) ఇత్యనన్తరమేవ వక్ష్యతే॥ 12,13॥

ద్వితీయమాత్రాదైవత్యేన విష్ణురితి చోక్తః తథా 'ఓమితి బ్రహ్మ ఓమితీదం సర్వమ్'' (తై.శి.8-1), "ఓంకారమేవేదం సర్వం'' (ఛాం.2-23-2) ఇతి । తథా హృదిస్థా దేవతాస్సర్వాం హృది ప్రాణాః ప్రతిష్ఠితాః హృది త్వమసి యో నిత్యం తిస్రో మాత్రాః పరస్తు సః తస్యోత్తరతశ్శిరో దక్షిణతః పాదో య ఉత్తరతస్స ఓఙ్కారో య ఓఙ్కారస్స ప్రణవో యః

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్...సయాతి పరమాం గతిమ్॥
య ఏతం ప్రణవేనాద్యం అక్షరం ప్రతిపద్యతే। తతోక్షరేణ వేదేన వేద్యం బ్రహ్మాధిగచ్ఛతి ॥
ఏతదాలమ్బనం శ్రేష్ఠం ఏతదాలమ్బనం పరమ్। ఏతదాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మాభూయాయ కల్పతే॥
అదృష్టవిగ్రహో దేవో భావగ్రాహ్యో నిరామయః। తస్యోంకారః స్మృతం నామ తేనాహూతఃప్రసీదతి॥
తస్మాదోమితి పూర్వం తు కృత్వా యుఞ్జీతతత్పరః। బ్రహ్మోంకారవిధానేన తత్త్వేన ప్రతిపద్యతే॥"

(పరదేవతను ఆశ్రయించి ఉండటానికి ప్రణవమనేది పట్టుకొమ్మగా నున్నది. విష్ణువును భక్తితో ఆరాధించగోరువాడు ఆ ఆరాధనకు సులభమైన అర్చామూర్తిని లోహము మొదలైనవాటితోగాని రాతితోగాని తయారుచేసికొని దానియందు భక్తిని కలిగియుండవలెను. ఆ విగ్రహముపై కలిగియుండు శ్రద్ధ, భక్తి, ప్రీతి, మొదలైనవాటితో ఆతడిపై సర్వేశ్వరుడు అమితమైన ప్రీతిని కలిగియుండును. ఆ సర్వేశ్వరునికిని ఆత్మయైన ధారకుడైన ఈ జ్ఞాని అతడిని ఓంకారముతో ఉపాసించుచున్నాడు. 'అన్ని ఇంద్రియములను నియంత్రించి మనస్సును హృదయములో నున్న నాయందు అభినివేశమును కలిగి నాపై అచంచలమైన ప్రీతిగల దశను పొందినవాడై, బ్రహ్మమైన నాకు వాచకమైన 'ఓం'అను ఏకాక్షరమును చెప్పుచున్నవాడై తన ప్రాణవాయువును తన శిరస్సులో ప్రవేశింపజేసి, శరీరమును విడచువాడు ఎవడో, అతడు సంసారమునకు తిరిగి వచ్చుట అనునది లేని ప్రాప్యమైన ప్రకృతివియుక్తమైన తన ఆత్మస్వరూపమును పొందుచున్నాడు." ఎవడు ఈ ప్రణవమందు ఆదిపురుషుడైన, నాశములేని పరమాత్మవస్తువునే, పొందగోరుచున్నాడో, అతడు (ప్రణవమునకు వివరణమై) నాశములేనిదియు, వేదమునంతటిని తనలో గలదియైన అష్టాక్షరముచే తెలియదగిన పరబ్రహ్మమునే పొందుచున్నాడు. (వివరణముతో నున్న) ఈ ప్రణవమును ఆశ్రయించుటయే శ్రేష్ఠమైనదియు, గొప్పదియును అగును. పట్టుకొమ్మయైన దీనిని తెలిసికొనుటచే బ్రహ్మమువలెనే అగుచున్నాడు. హేయత్వరహితుడైన పరమాత్మ కంటితో చూచుటకు సాధ్యముకాని తిరుమేనిని గలవాడును, ధ్యానముచేతనే తెలియబడువాడును. అతడికి ఓంకారమే నామము. దానితో పిలచినచో అతడు చాల సంతసించును. కనుక, భగవానుని గురించి యోగము చేయువాడు ఓంకారమును పురస్కరించుకొనియే యోగమును అనుష్ఠించవలెను. ఈవిధముగా ఓంకారముతో ఉపాసించుటచే బ్రహ్మము యథావస్థితముగా తెలియుచున్నది.) అని తాత్పర్యచంద్రికలో ఎత్తుకొనబడిన యోగయాజ్ఞవల్క్యవచనము ఈ అర్థమును విస్తారముగా చెప్పినది. ఈ వచనములో ఈ గీతాశ్లోకములు రెండును అట్లే ఎత్తుకొనబడుటచే "మామనుస్మరన్" అన్నప్పుడు "మాం" అనునది భగవద్విషయముగా గ్రహించవలెనని స్పష్టము. ఈ రెండు శ్లోకములచే కైవల్యప్రాప్తిని చెప్పి, తరువాత నాశములేని వేదముచే బ్రహ్మమును పొందుచున్నాడనుట – "తదేతదోమితి। యముక్త్వా ముచ్యతే యోగీ జన్మసంసారబంధనాత్। ఓం నమో నారాయణాయేతి మంత్రోపాసకః వైకుంఠభువన లోకం గమిష్యతి" (నారాయణోపనిత్-అథర్వశిరస్) (అ,ఉ,మ్ అను మూడు అక్షరములును కలసి "ఓమ్" అను ప్రణవము. దానిని అనుసంధించువాడు జన్మదుఃఖముచేత జీవుని కట్టివేయు సంసారబంధమునుండి విడిపడును. 'ఓం నమో నారాయణాయ' అను (ఓంకారవివరణమైన) తిరువష్టాక్షరమును ఉపాసించువాడు వైకుంఠలోకమును చేరి సర్వేశ్వరుని పొందును) అనే నారాయణోపనిషద్వాక్యాన్ని వివరించేది గనుక, 'ఓం' అనే మంత్రాన్నిమాత్రం ఉపాసించేవాడు ప్రకృతిమండలానికి ఆవలనున్న వైకుంఠలోకానికి బాహ్యమైన ఒక స్థానంలో జన్మచక్రాన్ని ఛేదించటమనే కైవల్య మోక్షాన్నిమాత్రం పొందుతున్నాడు అని, తిరువష్టాక్షరీమంత్రాన్ని పఠించేవాడు 'నమో నారాయణాయ' అనే వివరణంతో తనలో ప్రాప్యత్వబుద్ధి తొలగినవాడై, కైవల్యప్రాపకుడుగా భావించిన సర్వేశ్వరుడినే ప్రాప్యంగానూ కోరి శ్రీవైకుంఠం చేరి, ఆ సర్వేశ్వరుడినే పొందుతున్నాడని స్పష్టమౌతున్నది. "అక్షరేణ వేదేన

ప్రణవస్య సర్వవ్యాపీ యస్సర్వవ్యాపీ సోనన్తో యోనన్తస్తత్తారం యత్తారం తత్సూక్ష్మం యత్సూక్ష్మం తచ్ఛుక్లం యచ్ఛుక్లం తద్వైద్యుతం యద్వైద్యుతం తత్పరం బ్రహ్మ (అథ.2) ఇతి। అత్ర ప్రకరణాదివశాత్ప్రతర్దనవిద్యావదన్తరితం శాసనమనుసన్ధేయమ్। ముముక్షోరుత్క్రమణప్రకరణే చ ప్రణవశ్శ్రూయతే అథ యత్రైతదస్మాచ్ఛరీరాదుత్క్రామత్యథైతైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమతే స ఓమితి వా హోద్వామీయతే స యావత్ క్షిప్యేన్మనస్తావదాదిత్యం గచ్ఛత్యేతద్వై ఖలు లోకద్వారం విదుషాం ప్రపదనం నిరోధోవిదుషామ్। తదేవ శ్లోకః- '**శతంచైకా చ హృదయస్య నాడ్యః తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవంతి** (ఛాం.8.6.6) ఇతి। మహాభారతే చ మహేశ్వరవచనం **ఓమిత్యేవం సదా విప్రాః పఠధ్వం ధ్యాత కేశవమ్**'' (హరివం.విష్ణుపర్వం.133-10) ఇతిసాహ చ భగవాన్ యాజ్ఞవల్క్యః **"దేవతాయాః పరాయాశ్చ హ్యాలమ్బః ప్రణవః స్మృతః। కశ్చిదారాధనాకామో విష్ణోర్భక్త్యా కరోతి వై॥, తదారాధన సాన్నిధ్యే ప్రతిమాం వ్యఞ్జికాం యథా। ధాతుద్రవ్యాదిపాషాణైః కృత్వా భావం నివేశయేత్॥, శ్రద్ధాభక్త్యాదరాద్యైశ్చ తస్య దేవః ప్రసీదతి। ఓంకారేణ తథా చాత్మా హ్యుపాస్తే స ప్రసీదతి॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్...సయాతి పరమాం గతిమ్॥ య ఏతం ప్రణవేనాద్యం అక్షరం ప్రతిపద్యతే। తతోక్షరేణ వేదేన వేద్యం బ్రహ్మాధిగచ్ఛతి ॥ ఏతదాలమ్బనం శ్రేష్ఠం ఏతదాలమ్బనం పరమ్। ఏతదాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మభూయాయ కల్పతే॥ అదృష్టవిగ్రహో దేవో భావగ్రాహ్యో నిరామయః। తస్యోంకారః స్మృతం నామ తేనాహూతఃప్రసీదతి॥తస్మాదోమితి పూర్వం తు కృత్వా యుఞ్జీతతత్పరః। బ్రహ్మోంకారవిధానేన తత్త్వేన ప్రతిపద్యతే॥''** ఇతి। అత్ర స్వద్వారాణి ఇత్యాది శ్లోకయోర్భగవద్వ్యక్తతయా ప్రసిద్ధయో రుదాహరణాత్ మామితి నిర్దేశస్తద్విషయః। పునశ్చాత్ర హైరణ్యగర్భాదిసిద్ధాన్తేషు ప్రణవార్థం ప్రపఞ్చ్యన్తేస్యాహ- **"త్రిరాత్మా త్రిస్వభావశ్చ తథా త్రివ్యూహ ఏవ చ। పంచరాత్రే తథా హ్యేష భగవద్వాచకః స్మృతః॥ ''బలం వీర్యం తథా తేజః త్రిరాత్మేతి చ సంజ్ఞితః। జ్ఞానైశ్వర్యే తథా శక్తి స్త్రిస్వభావ ఇతి స్మృతః॥ సంకర్షణోథ ప్రద్యుమ్నో హ్యనిరుద్ధస్తథైవ చ।**

---

**వేద్యమ్"** అనే యాజ్ఞవల్క్యవచనం, నారాయణోపనిషత్తులో **"ఓం నమో నారాయణాయ"** అనే మంత్రాన్ని ఉపాసించే వాడు" అనే భాగాన్నే రహస్యంగనుక దాచిపెట్టి చెప్పుతున్నది. పెరియాళ్వారు – కైవల్యార్థిని గురించిన **"ఏడునిలమ్"** అనే పాశురంలో ఓంకారాన్నిమాత్రమే అనుసంధించటం అనే నియమాన్ని వదలి, **"నాడుమ్ నగరముమ్ నన్గఱియ నమో నారాయణాయ ఎన్ఱు పాడుమ్ మనముడైయార్** – పల్లెలు, పట్టణాలు బాగా తెలిసికొనేటట్లు "నమో నారాయణాయ" అనే నారాయణమంత్రాన్ని అనుసంధానం చేస్తూ పాడటానికి తగిన మనసుగలవారై రావాలి" అని ఈ శ్రుత్యర్థాన్నే తెలిపేరు.

**"విరజా పరమవ్యోమ్నోరన్తరా కేవలం స్మృతమ్। తత్ స్థానమనుభోక్తవ్యమవ్యక్త బ్రహ్మసేవిభిః॥"**

(విరజకీ, పరమపదానికీ మధ్యనున్నది కేవలస్థానం. తమ ఆత్మని అనభవించేవారు అక్కడ ఉంటూనే అనుభవిస్తారు) అనే పూర్వాచార్యులు ఎత్తుకొన్న పురాణవచనమూ, **"పరమేతి విశేషణేన ముక్తానామేవ కేషాంచిదర్వాచీనాగతిర్గమ్యతే...సంసారపరమపదయో ర్మధ్యే తేషాం స్థానం చ॥"** ('**ముక్తానాం పరమా గతిః**'(ముక్తులకు ఉత్తమమైన ప్రాప్యము) అని "పరమా"(ఉత్తమమైన) అని విశేషించినందువలన ముక్తులలోనే కొందరికి (కేవలాత్మప్రాప్తిరూపమైన) తక్కువదైన ప్రాప్యం ఉన్నదని తెలుపబడుతున్నది....సంసారానికీ పరమపదానికీ మధ్యనే వారికి స్థానం చెప్పబడుతున్నది) అని భట్టరువారు సాదించిన సహస్రనామభాష్యశ్రీసూక్తికూడా దీనిని దృఢపరుస్తున్నది. సరే, అది అలా ఉండనీయండి. ఈ యోగయాజ్ఞవల్క్యస్మృతిలో హైరణ్యగర్భ కాపిల అవాన్తరతపస్ సనత్కుమారబ్రహ్మిష్ఠ పాశుపతనామాలుగల సిద్ధాంతాలలో ఓంకారానికి హిరణ్యగర్భాదిపరంగా పలువిధాలైన అర్థాలను వివరించినప్పటికీ,

**"త్రిరాత్మా త్రిస్వభావశ్చ తథా త్రివ్యూహ ఏవ చ। పంచరాత్రే తథా హ్యేష భగవద్వాచకః స్మృతః॥"**
**బలం వీర్యం తథా తేజః త్రిరాత్మేతి చ సంజ్ఞితః। జ్ఞానైశ్వర్యే తథా శక్తి స్త్రిస్వభావ ఇతి స్మృతః॥**
**సంకర్షణోథ ప్రద్యుమ్నో హ్యనిరుద్ధస్తథైవ చ। త్రివ్యూహ ఇతి నిర్దిష్ట ఓంకారో విష్ణురవ్యయః॥**
**భగవద్వాచకః ప్రోక్తః ప్రకృతేర్వాచక స్తథా। వ్యక్తావ్యక్తో వాసుదేవః ప్రభవః ప్రళయ స్తథా॥"**

(మూడు స్వరూపాలనీ, మూడు స్వభావాలనీ, మూడు వ్యూహాలనీ చెప్పే ఈ ఓంకారం పాంచరాత్రంలో భగవానుడిని

త్రివ్యూహ ఇతి నిర్దిష్ట ఓంకారో విష్ణురవ్యయః॥ భగవద్వాచకః ప్రోక్తః ప్రకృతేర్వాచక స్తథా। వ్యక్తావ్యక్తో వాసుదేవః ప్రభవః ప్రళయ స్తథా॥" ఇతి। యచ్చాత్ర హైరణ్యగర్భకాపిలావాన్తరతపస్సనత్కుమారబ్రహ్మిష్ఠపాశుపతాఖ్యేషు సిద్ధాఏతష్వర్థ భేదవర్ణనం, తదపి తత్తదర్థవిశేషాన్తరితపరమపురుషపర్యవసానమభిప్రేత్యేతి మన్తవ్యమ్। అత ఏవ హి విష్ణుప్రతిపాదకతయా-న్తకాలే స్మర్తవ్యత్వేనోపసంహ్రియతే- ఓఙ్కారం విపులమచిన్త్యమప్రమేయం సూక్ష్మాఖ్యం ధ్రువమచరం చ యత్పురాణమ్। తద్విష్ణోః పదమపి పద్మజప్రసూతం దేహాన్తే మమ మనసి స్థితం కరోతు ఇతి। ప్రణవేనైవాత్ర భగవదర్చనముచ్యతే- "తల్లిఙ్గైరర్చయే న్మంత్రైస్సర్వాన్ దేవాన్ సమాహితః। నమస్కారేణ పుష్పాణి విన్యసేత్ తు యథాక్రమమ్॥ ఆవాహనాదికం కర్మ యన్నసూక్తం మయాత్విహ। తత్సర్వం ప్రణవేనైవకర్తవ్యమ్చక్రపాణయే॥ దద్యాత్ పురుషసూక్తేన యః పుష్పాణ్యప ఏవవా। అర్చితం స్యాత్ జగదిదం తేన సర్వం చరాచరమ్। విష్ణుర్బ్రహ్మాచ రుద్రశ్చ విష్ణురేవ దివాకరః। తస్మాత్ పూజ్యతమం నాన్యమహం మన్యే జనార్దనాత్॥(భా.స)ఇతి। తథా పరమపురుషసాక్షాత్కారకారణతయా చాత్ర ప్రణవోపాసనప్రకార

చెప్పుతున్నదని చెప్పబడుతున్నది. బలం, వీర్యం, తేజస్సులనే మూడును ఆ స్వరూపాలు. జ్ఞానం, ఐశ్వర్యం, శక్తి అనే మూడూ ఆ స్వభావాలు. (జ్ఞానబలాలనుగల)సంకర్షణుడు, (ఐశ్వర్యవీర్యములు గల) ప్రద్యుమ్నుడు, (శక్తి, తేజస్సులను గల)అనిరుద్ధుడు ఆ మూడు వ్యూహాలు. ఈ విధంగా నాశంలేని విష్ణువుగానే ఉన్నది ఓంకారం. ఇది భగవానుడికీ, అతడి ప్రకృతి(ప్రకారాలైన) చిదచిత్తులకీ వాచకమగును. స్థూలసూక్ష్మమైన లోకాలను తనకి శరీరంగాగల వాసుదేవుడే లోకాలకు ఉత్పత్తివినాశాలకి కారణమగుచున్నాడు.) అని ఈ ఓంకారం భగవత్పరంగానే వర్ణించబడినందువలననూ, '**ఓంకారంవిపులమచిన్త్యమప్రమేయం సూక్ష్మాఖ్యం ధ్రువమజరం చ యత్ పురాణమ్। తద్విష్ణోః పదమపి పద్మజప్రసూతం దేహాన్తే మమ మనసి స్థితం కరోతు॥**" (పెద్దదీ, అచింత్యమైనదీ, సూక్ష్మమైనదీ,స్థిరమైనదీ, నాశం లేనిదీ, పురాణమైనదీ విష్ణువును చెప్పేదీ, (ఆదికాలంలో) బ్రహ్మచేత ఉ చ్చరించబడినదీ అయిన ఓంకారం శరీరాన్ని వదిలిపోయేటప్పుడు నా మనస్సులో శాశ్వతంగా నిలచిపోవుగాక) అని అంత్యకాలంలో విష్ణువుచు చెప్పేదిగా ఓంకారాన్ని తలుచుకొనవలెను అని చెప్పటంచేతనూ, హైరణ్యగర్భాది సిద్ధాంతాలలోకూడా 'హిరణ్యగర్భుడు" మొదలైనవారిని చెప్పేదిగా చెప్పబడటం వారందరికీ అంతర్యామియైన భగవానుడిని చెప్పేదే అని భావాన్నిగలదనే అర్థం చెప్పవలెను.

**"తల్లిఙ్గైరర్చయే న్మంత్రైస్సర్వాన్ దేవాన్ సమాహితః।**
**నమస్కారేణ పుష్పాణి విన్యసేత్ తు యథాక్రమమ్॥**
**ఆవాహనాదికం కర్మ యన్న సూక్తం మయాత్విహ।**
**తత్సర్వం ప్రణవేనైవకర్తవ్యమ్చక్రపాణయే॥**
**దద్యాత్ పురుషసూక్తేన యః పుష్పాణ్యప ఏవవా।**
**అర్చితం స్యాత్ జగదిదం తేన సర్వం చరాచరమ్।**
**విష్ణుర్బ్రహ్మాచ రుద్రశ్చ విష్ణురేవ దివాకరః।**
**తస్మాత్ పూజ్యతమం నాన్యమహం మన్యే జనార్దనాత్॥**

(అందరు దేవతలను వారివారిని చెప్పే మంత్రాలతో, (అవి అంతర్యామియైన నారాయణుడినే చెప్తున్నవి అనే తలంపుతోనున్న ఉపాసకుడు) అర్చించవలెను. నమస్కారాలతో పుష్పాలను యథాక్రమంగా సమర్పించవలెను. (ఫలానా మంత్రాలతో చెయ్యాలి) అని నాచేత చెప్పబడనప్పుడు ప్రణవంతోటే చక్రపాణికి ఆవాహనం మొదలైనవి చెయ్యబడవలెను. పురుషసూక్తంతో చక్రపాణికి పువ్వులను, జలమును, సమర్పించవలెను. సమ్తచరాచరములతో కూడిన ప్రపంచమును అర్చించినవాడగును. విష్ణువే బ్రహ్మ, రుద్రుడు, సూర్యుడు మొదలైన వారందరికీ అన్తర్యామి. కనుక జనార్దనుడికంటె వేరెవరును పూజించదగినవారని నేను భావించుట లేదు) అని ఈ యోగయాజ్ఞవల్క్య స్మృతిలో ప్రణవంతోనే భగవదర్చనం చెప్పబడుటయు ఓంకారవాచ్యుడు భగవానుడే అని దృఢపరచబడుతున్నది.

**ఓం భూర్భువస్సువర్మహర్జనస్తపస్ సత్యమితి వైదికమ్।**
**ఏతదుచ్చార్య వై బ్రహ్మ పరే వ్యోమ్ని నియోజయేత్॥**

ఉచ్యతే। ఓం భూర్భువస్సువర్మహర్జనస్తపస్సత్యమితి వైదికమ్। ఏతదుచ్చార్య వై బ్రహ్మ పరే వ్యోమ్ని నియోజయేత్। హృదయేగ్నిశ్చ వాయుశ్చ జీవో యస్సముదాహృతః। ఓఙ్కారపద్మనాలే తు ఉద్ధృత్యోపరి యోజయేత్। అప్రాణాచ్ఛూన్య భూతాత్తు చేతోఙ్గం జీవసంజ్ఞితమ్। జాయతే తు యతస్తస్మాత్పునస్తత్ర నివేశయేత్। ఘంటాశబ్దవ దోంకార ముపాసీత సమాహితః। పురుషం నిర్మలం శుభ్రం పశ్యేద్వై నాత్ర సంశయః॥ ఇతి। **యోగానుశాసనసూత్రం**చ "క్లేశకర్మవిపాకాశయైరపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః। తస్య వాచకః ప్రణవః॥" (1-24,25) ఇతి। అతః ప్రణవస్య భగవద్వాచకత్వం సమాధ్యుత్క్రమణాద్యవస్థాసు తేనైవ భగవదనుస్మరణం చ సిద్ధమ్। "శతంచైకా చ హృదయస్య నాడ్యః తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవంతి (ఛాం.8.6.6) "ఊర్ధ్వమేకస్థితస్తేషాం యో భిత్వా సర్యమణ్డలమ్। బ్రహ్మలోకమతిక్రమ్య తేన యాతి పరాం

**హృదయేగ్నిశ్చ వాయుశ్చ జీవో య స్సముదాహృతః।**
**ఓంకారపద్మనాళే తు ఉద్ధృత్యోపరి యోజయేత్॥**
**అప్రాణాచ్ఛూన్యభూతాత్తు చేతోఙ్గం జీవసంజ్ఞితమ్।**
**జాయతే తు యతస్తస్మాత్ పునస్తత్ర నివేశయేత్॥**
**ఘంటాశబ్దవదోంకారముపాసీత సమాహితః।**
**పురుషం నిర్మలం శుభ్రం పశ్యేద్వై నాత్ర సంశయః॥**

అని ఈ యోగయాజ్ఞవల్క్యంలో యోగశాస్త్రప్రక్రియలో భగవదుపాసనాన్ని చెప్పేటప్పుడు ఘంటానాదంవలె (మళ్ళీమళ్ళీ ఆగుతూండే) ఓంకారాన్ని ఉపాసించటంద్వారా పరమపురుషుడిని సాక్షాత్కరించుకొనవచ్చును అని చెప్పబడుటకూడా దీనినే ధృవపరుస్తున్నది. పతంజలి యోగసూత్రాలలో **"క్లేశకర్మవిపాకాశయైరపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః। తస్య వాచకః ప్రణవః॥"** (1-24,25) ( క్లేశం,కర్మ, విపాకం, ఆశయం అనేవాటిచేత స్పృశించబడని శ్రేష్ఠుడైన పురుషుడే ఈశ్వరుడు. అతడినిచెప్పేది ప్రణవం) అని ఈ అర్థం చెప్పబడియుండటం సుప్రసిద్ధం. (**మామనుస్మరన్**) '**మాం**' అని తనని చూపినందున ఓంకారాన్ని ఉచ్చరించినప్పుడే దివ్యమంగళ-విగ్రహంతో తనని స్మరించుకోవాలి అని విధిస్తున్నాడు ఈవిధంగా విధించటంలో భావం ఏమిటంటే 'ఓంకారంచేత 'అకారవాచ్యుడైన పరమపురుషుడికి నేను శేషభూతుడను' అని తెలిసికొని, పరమభోగ్యమైన ఆయన తిరుమేనిని స్మరిస్తూంటే, ఈ కైవల్యార్థికి అణువైన ఆత్మలో భోగ్యతాబుద్ధి తొలగిపోయి, పరమపురుషోపాసకుడుగా కావచ్చును అనే ఆశతోనే సర్వేశ్వరుడు ఈ విధంగా విధించేడు అని గమనించదగును. "**పిఱవిత్తుయరఱ జ్ఞానత్తుళ్ నిన్ఱు తుఱవిచ్చుడర్ విళక్కమ్ తలైప్పెయ్‌వార్ అరవనై ఆశ్రిప్పడై అన్దణనై మఱవియైయిన్ఱి మనత్తు వైప్పారే** – జన్మమువలన వచ్చే దుఃఖమును తొలగించుటకు ఆత్మావలోకనమనే జ్ఞానంలో నిష్ఠులై సర్వోపాధివినిర్ముక్తులై తేజోరూపమైన ఆత్మయొక్క ఆవిర్భావాన్ని కోరుకొన్నవారు ఇటువంటివారికికూడా ఫలాన్నిచ్చేవాడుగనుక పరమధార్మికుడును, మనశ్శుద్ధికి కారణమైన శ్రీసుదర్శనాన్ని ధరించినవాడును, పరమపావనుడైన సర్వేశ్వరుడిని సాధనముగా భావించుదురే!" (తి.వా.మొ.1-7-1) అని ఆళ్వారులు ప్రసాదించినట్లు అంతిమస్మృతివరకూ ఈవిధంగా సుదర్శనధారిని అనుసంధించిన తరువాతకూడా పాపప్రాచుర్యంవలన, ఆ సుదర్శనధారియైన పరమాత్మయొక్క సౌందర్యానికి వశపడకుండా, తమ ఆత్మమీది ఆశతీరక, ఆ సర్వేశ్వరుడిని తమకు ప్రాప్యమైన కైవల్యాన్ని పొందటానికి ఆటంకాలుగానున్న పాపాలను తొలగించగల సుదర్శనచక్రాన్ని ధరించినవాడు, ప్రాకృతదోషరహితుడు శుద్ధుడు అనే అనుసంధించితే, వేరు గతిలేక, వీరుకోరిన కేవలాత్మానుభవరూపమైన కైవల్యమోక్షాన్ని ఇస్తున్నాడు అని గమనించవలెను. (**ఆత్మనః ప్రాణం మూర్ధ్ని ఆదాయ**) తన ప్రాణాన్ని తనశిరస్సులో ఉండే మూర్ధన్యనాడి అనబడే సుషుమ్నానాడిలో ప్రవేశపెట్టి "**శతంచైకా చ హృదయస్య నాడ్యః తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవంతి** – హృదయంనుండి నూటొక్కనాడులు వస్తాయి. వాటిలో శిరస్సువైపు వెళ్ళేది ఒకనాడి. దానిద్వారావెళ్ళేవాడే మోక్షాన్ని పొందుతాడు. ఇతరనాడుల ద్వారాపోవువారు ఇతరసాంసారిక ఫలాలను పొందుతారు"(ఛాం.8-6-6) అని ఉపనిషత్తు చెప్పటంచేత మోక్షాన్ని పొందగోరే

గతిమ్॥ (యా.స్మృ.3.167) ఇత్యాది శ్రుతిస్మృత్యనుసారాన్మమూర్ధోరుత్క్రమణౌపయికమిదం మూర్ధ్ని ప్రాణాధానమ్। **త్యజన్ యః ప్రయాతీ**తి।- త్యక్త్వా యః ప్రయాతీత్యర్థః। ఆత్మార్థినో హ్యాత్మా గన్తవ్యః; తత్రాపునరావృత్తిత్వమాత్రాత్పరమగతిత్వోక్తిరిత్యభిప్రాయేణాహ- **ప్రకృతీ**తి। ఈదృశస్యాత్మనః పరమగతిశబ్దేన

ఇతడు తన ప్రాణాన్ని అంతిమకాలంలో తలలోనున్న మూర్ధన్యనాడి అనబడే సుషుమ్నానాడిలో ప్రవేశపెట్టవలెను అని చెప్తున్నాడు. దీనినుంచి ఈ కైవల్యనిష్ఠుడు మోక్షాన్నిపొందాలనికోరే ముముక్షువేతప్ప, సంసారమండలంలోనే ఉండిఒక ఫలాన్ని అనుభవించకోరే బుభుక్షువు కాదు అని స్పష్టమౌతున్నది. (**దేహం త్యజన్ యః ప్రయాతి**)స్థూలసూక్ష్మదేహాలని సవాసనగా వదలి ఎవడు ప్రకృతిమండలాన్నిదాటి వెళ్ళుతున్నాడో. "**ఏడు నిలత్తిల్ ఇడువదన్మున్నమ్ వన్దు** - కైవల్యంలోకి ప్రవేశించటానికి పూర్వమే" అనే తిరుప్పల్లాండులోని 4వ పాశురంలో ఇతడికి సూక్ష్మశరీరంకూడా తొలగిపోతుందని పెరియాళ్వారు చూపేరు. (**సః పరమాం గతిం యాతి**) అతడు ప్రకృతినుండితొలగినది, (ప్రాకృతదోషాలు లేకుండాఉన్నఅంశలో) నాకు సమానమైనది, సంసారానికి తిరిగిరావటం లేనిదిగనుక చాలా గొప్పదైన తన ఆత్మను పొందుతున్నాడు. దానిని ఎప్పుడూ అనుభవించటమనే కైవల్యమోక్షాన్ని పొందుతున్నాడని భావం. (**పరమాం గతిం**) 'అంతకంటే గొప్పది మరొకటి లేని గతి' అనే అర్థం ఇక్కడ కుదరదు గనుక అచిదనుభవమనే ఐశ్వర్యానుభవంకంటే మంచిదైన పరగతి అనదగినది అచిన్మిశ్ర స్వాత్మానుభవం అనిన్నీ, దానికంటే గొప్పదైన పరమాగతి అనదగినది అచిద్వియుక్త స్వాత్మానుభవమని భావం. "**యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి। అవ్యక్తోక్షర ఇత్యుక్త స్తమాహుః పరమాం గతిమ్**" (8-20,21) అనే శ్లోకాల్లో ఇది పరమగతి ఎలా అగునో అనేవిషయాన్ని కృష్ణపరమాత్మే వివరించబోతున్నాడు. "**తత్త్వేన యశ్చిదచిదీశ్వర**" (స్తో.ర.4) అనే శ్లోకంలో అపవర్గమనే మోక్షాన్నీ, దాన్ని పొందటానికి తగిన ఉపాయాన్నీ యథావస్థితంగా తెలిపేవారు అని యామునమునులచేత స్తుతించబడిన పరాశరమహర్షి, ఈ కైవల్యమోక్షంగురించిన్నీ, దానికి తగిన ఉపాయాన్ని గురించిన్నీ చెప్పిన భాగం, గీతోపనిషత్తులోనున్న ఈ రెండు శ్లోకాలనీ వివరించేదై ఉన్నది.

> "**యోగినో ముక్తికామస్య ప్రాణాయామాది సాధనమ్। సాధ్యంచ పరమం బ్రహ్మ పునర్నావర్తతే యతః॥**
> **సాధనాలంబనం జ్ఞానం ముక్తయే యోగినాం హి యత్। స భేదః ప్రథమస్తస్య బ్రహ్మభూతస్య వై మునే॥**
> **యుఞ్జతః క్లేశముక్త్యర్థం సాధ్యం యద్బ్రహ్మయోగినః॥తదాలమ్బనవిజ్ఞానంద్వితీయోంఽశో మహామునే॥**
> **ఉభయోస్త్వవిభాగేన సాధ్యసాధనయో ర్హి యత్। విజ్ఞానమద్వైతమయం తద్భాగోఽన్యో మయోదితః॥**
> **జ్ఞానత్రయస్య చైతస్య విశేషో యో మహామునే।తన్నిరాకరణద్వారదర్శితాత్మస్వరూపవత్॥**
> **నిర్వ్యాపారమనాఖ్యేయంవ్యాప్తిమాత్రమనూపమమ్। ఆత్మసంబోధవిషయం సత్తామాత్రమలక్షణమ్॥**
> **ప్రశాన్తమభయంశుద్ధం దుర్విభావ్యమసంశ్రయమ్। విష్ణోర్జ్ఞా నమయస్యోక్తంతత్ జ్ఞానం బ్రహ్మసంజ్ఞితమ్॥**
> **తత్రజ్ఞాననిరోధేనయోగినో యాన్తి యే లయమ్। సంసారకర్షణోప్తౌ తే యాన్తి నిర్బీజతాం ద్విజ॥**
>
> (వి.పు. 1-22-45..52)

((ముసలితనము, మరణము మొదలైన ఈలోకపు దుఃఖములనుండి) విడివడునదియు, కోరుకొనిన కైవల్యార్థికి ప్రాణాయామం మొదలైనవాటిని అంగాలుగాగల అష్టాంగయోగం సాధనమౌతున్నది. "బ్రహ్మ" అనబడే ప్రకృతికంటె విశేషమైన బ్రహ్మం అనబడే ప్రకృతిసంబంధమున్న బద్ధజీవుడికంటే శ్రేష్ఠమైన 'పరబ్రహ్మం' అనదగిన ఈ లోకానికి తిరిగిరావటం లేని (తన)ముక్తస్వరూపం సాధ్యమౌతున్నది. (ఇది తరువాత వచ్చే నాలుగు భాగాలుగా సాధించబడు తున్నది.) యోగశాస్త్రంనుంచి తెలిసే ప్రాణాయామాది సాధనాలనుగురించిన జ్ఞానం మొదటి భాగం. షడూర్ములు మొదలైన క్లేశాలు తొలగటానికి ఈవిధంగా యోగాన్ని చేసే ఇతడికి సాధ్యమై, ప్రకృతినుండి విడిపోయిన తన ఆత్మస్వరూపాన్ని గురించిన జ్ఞానం రెండవ భాగం. మొదట చెప్పిన సాధ్యసాధనాలను సాధ్యసాధనభావసంబంధంతో తెలిసికొని, దేవ,మనుష్యాది (శరీరసంబంధంవలన ఆత్మకి ఏర్పడే) భేదాలను తొలగించి తన ఆత్మని ధ్యానించటం మూడవ భాగం. ఇంతవరకు చెప్పిన ఈ మూడు రకాల జ్ఞానాల భేదాలని తొలగించుకొనటంతో తన ఆత్మని సాక్షాత్కరించుకొనటమనే జ్ఞానం నాలుగవది. (సాధనం మొదలైనవాటిని తెలుచుకొనటం ఆత్మసాక్షాత్కారానికి

విరోధాలు గనుక వాటిని మరిచిపోతేనే ఈ ఆత్మావలోకనం కలుగుతుంది అని భావం)

నాలుగవదైన ఈ ఆత్మసాక్షాత్కారదశలో ఇతడు దర్శించే ఆత్మస్వరూపం సాధనానుష్ఠానం లేనిది, రూపం, వర్ణం మొదలైనవి లేనిది, (జ్ఞానంచేత) అంతటా వ్యాపిస్తుంది, సాటి లేనిది, తన జ్ఞానంచేతనే తెలియబడేది (షడ్భావవికారాల్లో క్షీణించటం, పరిణమించటం, వృద్ధిచెందటం, జన్మించటం అనే అయిదును లేనిది) అస్తిత్వమొక్కటే ఉన్నది. పురుషత్వ, స్త్రీత్వాది చిహ్నాలు లేనిది. (ఆకలి మొదలైన) షడూర్ములు లేనిది. ఇటువంటిది అని ఊహించటానికి కూడా సాధ్యం కానిది. జ్ఞానమయుడైన విష్ణువుకి శరీరమై(రూపమై), బ్రహ్మమనబడే జ్ఞానస్వరూపమైన ఆ ఆత్మస్వరూపం ఇట్టిదిగా చెప్పబడుతున్నది. ఇతరశబ్దాదివిషయజ్ఞానాలు లేని ఆ తమ ఆత్మస్వరూపంలో అంతిమస్మృతిబలంచేత ఎవరు లయం(స్థూలసూక్ష్మశరీరనాశాన్ని) పొందుతున్నారో, వారు పొట్టు తీసిన ధాన్యంవలె, సంసారమనే పొలంలో విత్తటానికి పనికిరాని వారౌతున్నారు అనే ఎనిమిది శ్లోకాలుగల భాగం అది. ఈ శ్లోకాల వ్యాఖ్యానంలో శ్రీభాష్యకార–శిష్యులైన శ్రీవిష్ణుచిత్తులనబడే ఎంగళాళ్వానులు ఈ కైవల్యపు లక్షణాన్ని బాగా స్పష్టంగా చెప్పేరు. ఎలాగంటే – మొదటి శ్లోకంలో ఇతడికి సాధ్యంగా చెప్పబడిన "**పరమం బ్రహ్మ**" అనేది ముక్తస్వరూపము అని వ్యాఖ్యానించటం ద్వారాను, మూడవ శ్లోకంలో ఉన్న "**తదాలంబనవిజ్ఞానం**" అనేది "**ప్రకృతివివిక్తాత్మవిషయం విశిష్ట జ్ఞానం**" అని వివరించటంద్వారానూ, ప్రకృతిసంబంధం సవాసనగా తొలగిపోయిన తన ముక్తాత్మస్వరూపమే ఇతడికి ప్రాప్యమని చూపేరు. అయిదవ శ్లోకంలో "**తన్నిరాకరణద్వారదర్శితాత్మస్వరూపవత్**" అన్నదానికి "**వినిష్పన్నసమాధేః ఇతరపరామర్శస్య ఆత్మావలోకనవిరోధిత్వాత్ తన్నిరాకరణం ద్వారం ఇత్యుక్తమ్**" (సమాధిని పొందిన ఇతడికి సాధనం మొదలైనవాటిని తలచటమే ఆత్మానుభవానికి ద్వారం (కారణం) అని చెప్పబడింది (అని వ్రాయటంద్వారా సాధనమైన భగవానుడిని గురించిన చింతనంకూడా ఆత్మానుభవానికి విరోధిగనుక, సాధ్యదశలో ఇతడిచేత వదలివేయబడినది అని తెలుపుతున్నారు. "**ఇతరయోస్తు యావత్స్వాభిలషితప్రాప్తి మయా యోగః**" (ఐశ్వర్య కైవల్యనిష్ఠులకు తమ సాధ్యం సిద్ధించేంతవరకే (సాధనమైన) నాతో చేరిక) అని 7–17లో నిత్యయుక్తశబ్దభాష్యంలో భాష్యకారులు సాయించిన దానిననుసరించిన అర్థం. అందుచేతనే కదా ఈ కైవల్యనిష్ఠులను "శెలవు తీసుకొనేవారు" అని మొ. తిరువందాదిలో 26వ పాశురంలో పొయ్‌కైయాళ్వారు సాయించేరు. ఈ కైవల్యనిష్ఠుడికి ప్రాప్యమైన ఇతడి ప్రకృతివినిర్ముక్తమైన ఆత్మస్వరూపాన్ని వివరించే ఆరవ శ్లోకంలో "**నిర్వ్యాపారమ్**" అనే పదానికి "**సాధనానుష్ఠానరహితమ్**" అని సాధనానుష్ఠానమనే క్రియారహితుడు అని వ్యాఖ్యానం చెయ్యటంద్వారా, ఇతడు కైవల్యమోక్షాన్ని పొందినతరువాత భక్తియోగం మొదలైన సాధనాలను అనుష్ఠించి భగవదనుభవాన్ని పొందటానికి అవకాశమే లేదని చూపేరు. "**ముక్తికామస్య**"**(1),** "**ముక్తయే**"(2) "**క్లేశముక్త్యర్థమ్ యుఞ్జతః**"(3) అనే భాగాలచేతను, ఇతడికి ప్రాప్యమైన కేవలాత్మస్వరూపాన్ని వివరించే 6,7 శ్లోకాలచేతను "**జరామరణమోక్షాయ**"(7–29), "**పిఱవిత్తుయరఱ**"(తి.వా.మొ. 1–7–1), "**మరణమ్ తోఱ్ఱమ్ వాన్ పిణి మూప్పెన్ఱు ఇవై మాయ్‌త్తోమ్**"(తి.వా.మొ. 8–3–2) మొదలైన స్థలాల్లో చెప్పబడిన జన్మ, మరణం మొదలైన షడూర్మిరహిత మోక్షమే ఇతడిచేత పొందబడేది అని శ్రీపరాశరులు భావించినట్లు విష్ణుచిత్తులు సాయించేరు. వారే "తత్ర" అని ఆరంభమయే ఎనిమిదవ శ్లోకానికి అవతారికగా "**ఆత్మయోగినాం అంతిమప్రత్యయేన అవశ్యం భావ్యమ్. అన్యథా పునరావృత్తిరిత్యాహ**" (తమ ఆత్మను పొందగోరియోగమును అనుష్ఠించువారికి అంతిమస్మృతి తప్పక కావలెను. లేనిచో మరల సంసారమునకు తిరిగి వత్తురు) అని సాయించినందువలన,

"**కుఱుకమిక ఉణర్వత్తొడు నోక్కి ఎల్లామ్ విట్ట, ఇఱుకల్ ఇఱప్పెన్నుమ్ ఞానిక్కుమ్ అప్పయన్ ఇల్లైయేల్,**
**శిఱుక నినైవతోర్ పాశముణ్డామ్ పిన్నుమ్ వీడిల్లై, మఱుకలిలీశనై ప్పఱ్ఱి విడావిడిల్ వీడఃదే**" (తి.వా.మొ. 4–1–10) (విషయాంతరాల్లో కలసిపోకుండేటట్లు ఆత్మవిషయంలో ఆసన్నంగా, జ్ఞానైకనిరూపణీయమైన ఆత్మవస్తువుతోకూడి దర్శనసమానాకారమయేటట్లు అమితంగా అనుసంధించుకొని ఆత్మవ్యతిరిక్తమైన సమస్తపదార్థాలనూ త్యజించినవాడై, ఆత్మలోమాత్రమే పర్యవసించిన మోక్షం పురుషార్థమనిభావించిన జ్ఞానికిన్నీ, స్వయంప్రయోజనరూపమైన సర్వేశ్వరుడిని ఉపాయంగా ఆశ్రయించటం లేకపోతే, అపకృష్టమైన పురుషార్థములను స్మరించుటకు కారణమైన సంగము పోకనే యుండిపోవును. ఇదప ఆత్మప్రాప్తిరూపమైన మోక్షమును సిద్ధించదు. కనుక, స్వభావభేదాదిరూపమైన సమస్తహేయములకు ప్రతిభటుడైన, స్వాభావికసమస్తనియన్తృత్వాది సమస్తకల్యాణగుణాత్మకుడైన స్వామిని ప్రాప్యముగను,

వ్యపదేశో న కవలం ప్రకరణవశాత్; కింత్వస్మిన్నేవాధ్యాయే తద్విషయ ఏవాయం ప్రయోగోప్యస్తీత్యాహ- ప్రాపకునిగను ఆశ్రయించిఅధికార్యన్తరములవలె ప్రయోజనాన్తరములను పొందిదూరముకాకపోయినచో, అదియే పరమపురుషార్థము) అని ఆళ్వారు సాయించినట్లుగా ఈ కేవలాత్మయోగియైన కైవల్యనిష్ఠుడికికూడా అంతిమస్మృతి ఉంటేనే తప్ప పునరావృత్తిరహితమైన(తిరిగి సంసారానికి రావటం అనేది లేని) ఈ కైవల్యమోక్షం లభిస్తున్నదని చూపి, ఈ ఎనిమిదవ శ్లోకంలో 'లయమ్' అనే శబ్దానికి "ఉపాధివియోగమ్" అని వ్యాఖ్యానం చెయ్యటంద్వారా, ఈ కైవల్యనిష్ఠుడికి సూక్ష్మశరీరంకూడా పూర్తిగా, సవాసనగా నశిస్తుందనిన్నీ, **"సంసారకర్షణోప్తా తే యాన్తి నిర్బీజతాం ద్విజ॥"** అనే ఉత్తరఖండానికి వ్యాఖ్యానంగా **"కృష్యత ఇతి కర్షణం కేదారః। సంసారకేదారే ఉప్తా-సస్యావాపే వితుషవ్రీహివత్ అబీజతాం యాన్తి॥"** (కృషి చేయబడటంవలననే కర్షణం అని పొలం చెప్పబడుతున్నది. వారు- పొట్టుతీసివేయబడిన ధాన్యమువలె, సంసారమనే పొలంలో నాటదగనివారు అవుతున్నారు) అని సాయించటంద్వారా ఇతదు సంసారంలో జన్మలేని ముక్తుడే అనికూడా స్పష్టపరిచేరు.

**"ఏవం ప్రకారం అమలం నిత్యం వ్యాపక మక్షయమ్। సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్॥"**

(వి.పు.1-22-53)

(నిర్వ్యాపారుడుగా ఉండటం మొదలైన ముక్తుడికి చెప్పిన అన్ని గొప్పతనములు గలది, ఆ పైన (అతడికి లేని నిత్యశుద్ధి, సర్వవస్తువులను స్వరూపతః వ్యాపించటం, ప్రతివస్తుపూర్ణత్వము, (పారతంత్ర్యం మొదలైన) సమస్తమైన హేయత్వములు లేకుండనున్నది 'విష్ణువు' అనబడే పరమప్రాప్యమైన భగవత్స్వరూపం) అని భగవత్స్వరూపానికి వెనుక చెప్పిన ముక్తస్వరూపంకంటే శ్రేష్ఠతను తెలిపే శ్లోకంలో **"అస్య నిత్యశుద్ధత్వ, సర్వాత్మత్వ, పూర్ణత్వ, హేయరాహిత్యాని ప్రకృతిబంధముక్తేభ్యో విశేషః"** (వెనుక చెప్పిన ప్రకృతిబంధంనుండి విడిపడినవాడికంటే, ఈ పరమపురుషుడికి 1. ఎప్పుడూ పరిశుద్ధుడుగా ఉండటం, 2.సర్వాత్మగా ఉండటం, 3 పరిపూర్ణుడుగా ఉండటం, 4. హేయత్వములు లేకుండా ఉండటం, అనే నాలుగు శ్రేష్ఠతలు ఉన్నవి) అని వ్యాఖ్యానంలోకూడా ఈ కైవల్యనిష్ఠుడిని 'ప్రకృతిబంధముక్తుదు' (ప్రకృతి అన బంధములనుండి విడివడినవాడు) అనే సూచించటం గమనీయము.

**"తత్ బ్రహ్మ పరమం యోగీ యతో నావర్తతే పునః। శ్రయత్యపుణ్యోపరమే క్షీణక్లేశఽతి నిర్మలే॥"**

(భగవదుపాసకుడు, పుణ్యపాపాలు, క్లేశాలు మొదలైనవి తొలగటంతో ఆ పరబ్రహ్మన్నేపొందుతున్నాడు) అన్న భగవదుపాసకుడిని గురించిన తరువాతి శ్లోకంలో **'యోగీ- భగవద్యోగీ। అస్యాప్యన్తిమప్రత్యయఫలేన భగవతి లీనస్య అపునరావృత్తిర్ ద్రష్టవ్యా"** (ఇక్కడ యోగీ అనబడేవాడు భగవానుడిని ప్రాప్యంగా ఆశ్రయించి ఉపాసించేవాడు. అంతిమస్మృతిబలంచేత భగవానుడిని పొందిన ఇతడికికూడా సంసారానికి తిరిగి రావటం అనేది లేదు అని గుర్తించదగును) అని భగవద్యోగిని ఆత్మయోగికంటేవేరైనవాడు అని స్పష్టంగా చూపించి, అంతిమస్మృతిబలంచేత ప్రకృతినుండి విడిపోయిన తన ఆత్మనిపొందిన ఆత్మయోగివలె అంతిమస్మృతిబలంచేత భగవానుడిని పొందిన ఇతడికీ సంసారానికి తిరిగి వెళ్ళటం అనేది ఉండదని చూపుతున్నారు. వీటినుండి, పిళ్ళాన్, భట్టర్, నంజీయర్, నంబిళ్ళై, పెరియవాచ్చాన్పిళ్ళై మొదలైన పూర్వాచార్యుల మనోగతం, ఎంగళాళ్వానుల మనోగతమూ ఈ కైవల్యవిషయంలో ఏకీభవించినవే అని స్పష్టమౌతున్నది.

**"యోగినాం అమృతం స్థానమ్"**(వి.పు.1-6-38) అన్నపుడు అమృతపదానికి ముఖ్యార్థాన్ని తీసికొని ఆ శ్లోకంలో కైవల్యనిష్ఠులు తమ ఆత్మను అనుభవించే నాశంలేని స్థానాన్ని చెప్పుతున్నదని భట్టర్‌వారు, పెరియవాచ్చాన్పిళ్ళై మొదలైనవారు సాయించగా,"అమృత"పదానికి "దీర్ఘకాలం ఉండేది" అనే అముఖ్యార్థాన్ని తీసికొని అక్కడ ధ్రువనక్షత్రానికి మీదనున్న విష్ణుపదం అనే (ప్రకృతిమండలంలోని)స్థానాన్ని చెప్పేదని ఎంగళాళ్వాను వ్యాఖ్యానించటంతో కైవల్యం "అనిత్యం" అని ఆయన భావించినట్లే కనబడుతున్నదే అంటే, "అమృతం స్థానమ్" అన్నప్పుడు కైవల్యస్థానం చెప్పబడుతున్నదని వారు భావించలేదుగనుక, దీనితో కైవల్యవిషయంలో అభిప్రాయభేదాలని కల్పించటం కుదరదు. ఎలాగ అంటే- **"యోగినామితి॥ ఆశ్రమిష్వేవ యే ప్రతీకోపాసకా యోగినః తేషాం అమృతం- విష్ణుపదాఖ్యం ధ్రువాదుపరి స్థానం- యతో గంగా ప్రవహతి ఇతి వక్ష్యమాణమ్॥"** [నాలుగు ఆశ్రమాల్లో ఉన్నవారిలో ప్రతీకమైన

యస్స సర్వేష్వితి॥ 12,13॥
తమ ఆత్మను ఉపాసించు యోగులకు (దీర్ఘకాలమైనందున) నశించనిదని అనబడు విష్ణుపదము అని పేరుగలదియు, ధ్రువనక్షత్రమునకు మీదనున్న స్థానము ఇక్కడ చెప్పబడుతున్నది. ఈ స్థానంనుంచే గంగ ప్రవహిస్తున్నది అని తరువాత (2-8) చెప్పబడబోవును] అని ఇక్కడ వ్యాఖ్యానించేరు ఎంగళాళ్వాను. తరువాత (2-8-98,99,100) ఈ విష్ణుపదస్థానాన్ని గురించి చెప్పేటప్పుడు "**అతోఽత్ర విష్ణుపదేస్వర్గాధికసౌఖ్యాత్, సత్యలోకాత్ అర్వాచీనత్వాచ్చ మోక్షోక్తిః క్రమముక్త్యర్థా। తత్స్థాః క్రమాత్ బ్రహ్మలోకమేత్య బ్రహ్మణా సహ ముచ్యన్తే। విష్ణుపదే స్థితాః తత్ర లబ్ధ జ్ఞానా ముచ్యన్తే; న తు తన్ముక్తైః లభ్యం స్థానమిత్యర్థః**" [ అందువలన ఈ విష్ణుపదంలో స్వర్గంకంటే శ్రేష్ఠమైన ఆనందం ఉన్నదిగనుకనూ, బ్రహ్మయొక్క సత్యలోకంకంటే ఇది తక్కువది గనుకనూ, దీనిని "అమృతం" అనబడుతున్నది. ఇక్కడున్నవారికి కూడా, కాలక్రమంలో మోక్షం లభిస్తుందని భావం ఉన్నది. విష్ణుపదంలో ఉన్నవారు, అక్కడ జ్ఞానం పొంది, కాలక్రమంలో బ్రహ్మయొక్క సత్యలోకాన్ని పొంది, బ్రహ్మతోబాటు ముక్తి పొందుతారు. ఆ విష్ణుపదం ముక్తులు పొందే స్థానం కాదని భావం] అని వ్యాఖ్యానించేరు. దీనినుండి ఇది సత్యలోకంకంటే తక్కువ సుఖాన్నిచ్చే (అచిన్మిశ్రమైన) తమ ఆత్మను అనుభవించేవారి స్థానమేతప్ప సత్యలోకంకంటే శ్రేష్ఠమైనదీ, సంసారానికి తిరిగిరానిదిగా (వి.పు. 1-22-52లో) చెప్పబడిన ప్రకృతినుండి తొలగిన తమ ఆత్మను అనుభవించే కైవల్యస్థానంకాదని స్పష్టమౌతున్నది. ఈ విధంగా, "**యోగినాం అమృతం స్థానమ్**" అన్నప్పుడు కైవల్యస్థానం చెప్పబడుతున్నదా, దానికంటే తక్కువదైన అచిన్మిశ్రస్వాత్మానుభవస్థానం చెప్పబడుతున్నదా అన్నదాంట్లో అభిప్రాయభేదమే తప్ప, కైవల్యనిత్యత్వాది-విషయంలో ఈ ఆచార్యులకు అభిప్రాయభేదం లేదని తేలింది.

వేదార్థసంగ్రహంలో 1.నిత్యవిభూతి, 2.ప్రకృతివిముక్తాత్మస్వరూపం, 3.భగవత్స్వరూపం అనే మూడే "పరమపదం" అని చెప్పబడటంగురించి విచారించినపుడు, "**పరమం పదం తస్యాగుణం మహత్**"(వి.పు. 1-2-41) అని ఈ విష్ణుపురాణప్రకరణంలో ప్రకృతివియుక్తాత్మస్వరూపాన్ని పరమపదశబ్దంతో చెప్పబడటాన్ని ఎత్తిచూపి, "**సర్వకర్మబంధవినిర్ముక్తాత్మస్వరూపావాప్తి ర్భగవత్ప్రాప్తిగర్భా**" (అన్నికర్మబంధములనుండి విడివడిన ఆత్మస్వరూపాన్ని పొందటం భగవత్ప్రాప్తిని అంతర్భవించినది) అని ప్రకృతినుండి విడివడిన ఆత్మస్వరూపావాప్తిని పొందినప్పుడు భగవత్ప్రాప్తికూడా కలిగేతీరును అని భాష్యకారులు సాయించటంవలన కైవల్యనిష్ఠుడికీ భగవత్ప్రాప్తి ఉన్నదన్నట్లు కనబడుతున్నదిగదా! అంటే వాడికి కూడా భగవత్ప్రాప్తి ఉన్నప్పటికీ, భగవదనుభవం లేకపోయినందువలన లోటు లేదు. ఇక్కడ తాత్పర్యదీపికలో "**భగవత్ప్రాప్తి గర్భత్వాత్- భగవత్ప్రాప్తిసహితత్వాదిత్యర్థః**" ("భగవత్ప్రాప్తి అంతర్భవించినది అన్నది భగవత్ప్రాప్తితో కూడియున్నది అన్నమాట) అనిన్నీ, **భగద్గుణానామపి తిరోధాయకం కర్మేతి, తన్నివృత్తిపూర్వ-కాత్మప్రాప్తౌ భగవద్గుణతిరోధాయకనివృత్తేరపి భావాత్ భగవత్ప్రాప్తిః సిద్ధ్యతి**" (భగవద్గుణాలనుకూడా కర్మమే అడ్డుకుంటున్నది గనుక, సర్వకర్మలును తొలగిపోయి, ఆత్మప్రాప్తి కలిగినప్పుడు భగవద్గుణాలను అడ్డుకొనే కర్మకూడా తొలగిపోయినది గనుక భగవత్ప్రాప్తికూడా సిద్ధిస్తున్నది) అనే శ్రుతప్రకాశికాచార్యులు ఇతడికి భగవత్ప్రాప్తిని సాదిస్తున్నారు తప్ప అనుభవాన్ని సాయించలేదని గమనించదగును. ప్రాప్తి లభిస్తే అనుభవం కలగకుండా ఉంటుందా? అంటే, అంతిమస్మృతివరకూ ఇతడికికూడా పరమాత్మయందు భోగ్యతాబుద్ధి కలగక, తన ఆత్మలోనే భోగ్యతాబుద్ధి స్థిరంగా ఉన్నందుననూ, పరమపదానికి వెళ్ళినతరువాత పరమాత్మయందు భోగ్యతాబుద్ధి ఏర్పడదగిన సాధనానుష్ఠానం చేయటం సాధ్యంకాదు అని '**నిర్వ్యాపారం**" అనే పదంతో శ్రీపరాశరమహర్షి చూపించియుండటంవల్లనూ, ఇతడికి భగవత్ప్రాప్తి ఉన్నప్పటికీ, భగవదనుభవం లేదనే తేలుతున్నది. కర్మం తొలగినందువలన భగవానుడును, ఆయన గుణాలున్నూ నిత్యవిభూతి, నిత్యముక్తులు సాధ్యదశలో ఇతడికి ప్రకాశించినప్పటికీ, సాధనదశలో ఇతడికి అంతిమస్మృతి వరకూ వాటియందు భోగ్యతాప్రతిపత్తి కలగక, తన ఆత్మలోనే భోగ్యతాప్రతిపత్తి స్థిరంగా ఉండటంవలన సాధ్యదశలోకూడా ముక్తుడైన ఇతడికి ఎప్పుడూ వాటిమీద భోగ్యతాప్రతిపత్తి కలిగే అవకాశమే లేదని భావం. ఈ దుర్గతిని చూసిన పెరియాళ్వారు "**ఏడునిలత్తిల్...ఒల్లై కూడుమినో**" అని ఆలస్యాన్ని సహించలేక తొందరపెట్టి ఐశ్వర్యార్థికంటే ముందుగా ఈ కైవల్యార్థులను పిలిచేరు. ఎప్పుడూ భగవదనుభవం లేదుగనుక, ఇది ఆత్మవినాశతుల్యం

భా॥ ఏవమైశ్వర్యార్థినః కైవల్యార్థినశ్చ స్వప్రాప్యానుగుణం భగవదుపాసనప్రకార ఉక్తః; అథ జ్ఞానినో భగవదుపాసనప్రకారం ప్రాప్తిప్రకారం చాహ-

**అనన్యచేతాస్సతతం యో మాం స్మరతి నిత్యశః।**
**తస్యాహం సులభః ఆర్థ నిత్యయుక్తస్య యోగినః॥ 14**

అనే భావనతోనే తిరుమంగైయాళ్వారు "ఇఱప్పదఱ్కే ఎణ్ణాతు - మరణించటానికి తలంచకుండా"(తిరునెడు. 1) అని ఈ కైవల్యాన్ని మరణంగానే సాదించేరు. ఇటువంటి దుర్గతి అయిన దీనినుండి పరమకారుణికుడైన సర్వేశ్వరుదు వీరిని త్రోసివేయునా? అంటే, అంతిమస్మృతివరకూ అనేక జన్మలు వీరిని పరమభోగ్యమైన తన దివ్యమంగళవిగ్రహాన్నీ స్వరూపాన్నీ తలుచుకొనేటట్లువిధించి ఉండటమే, వీరిని బాగుచేయాలి అనే పరమకరుణచేతనే. ఈవిధంగా అనేక జన్మలు అనుసంధించినతరువాతకూడా, వీరికి భగవానుడియందు భోగ్యతాబుద్ధికలగకపోతే ఆయన ఏంచేస్తాడు? వీరికి అక్కరలేని ఫలాన్ని వీరు పొందేటట్లు నిర్బంధిస్తే అది పురుషార్థం కాదుగదా! అతడికి వైషమ్యనైర్ఘృణ్యదోషాలు వస్తాయే! అందుచేతనే అయినంతమట్టుకి వీరికి తనయందు భోగ్యతాబుద్ధిని కలిగించటానికి ప్రయత్నించి, "ఇక కలుగనే కలుగదు" అనే దశవచ్చిన తరువాతనే వీరు కోరే కైవల్యమోక్షాన్ని ప్రసాదిస్తాడు గనుక అతడి కరుణకి లోటు లేదు. దీనిగురించి 23,24 శ్లోకాల్లో వివరించబడుతుంది.

అంతిమస్మృతిసమయంలో ఇతడికి సర్వేశ్వరుడియందు భోగ్యతాబుద్ధి కలిగితే ఏమౌతుంది? అంటే, అంతిమ స్మృతిసమయంలో తన ఆత్మని శరీరంగాగల పరమాత్మమీద ఇతడికి భోగ్యతాబుద్ధి కలిగితే, దహరాదివిద్యానిష్ఠులవలె ఇతడుకూడా అర్చిరాదిమార్గంద్వారా పరమపదానికి వెళ్ళి స్వాత్మశరీరకుడైన పరమాత్మనే ఆత్మగాగల తన ఆత్మయందు ఇతడికి భోగ్యతాబుద్ధి కలిగితే, ఇతడు పంచాగ్నివిద్యానిష్ఠులవలె అర్చిరాదిగతిద్వారా పరమపదం వెళ్ళిపరమాత్మని ఆత్మగా తన ఆత్మని అనుభవిస్తాడు. ఈ విధంగా రెండు రకాలైన ఫలాన్ని పొందే ఈ రెండువిధాలైన అధికారులకే బ్రహ్మానందం తుల్యమైనది అని వికల్పాధికరణ(3-3-25)సిద్ధము. జ్ఞానయోగంతో కైవల్యాన్ని పొందవలెనని అనుకొన్నవాడికి పరమాత్మయందు ఈవిధంగా భోగ్యతాబుద్ధి కలిగితే అతడికి పరమాత్మానుభవము లభిస్తుంది, కలగలేదా, అతడికి కేవలాత్మానుభవమే లభిస్తుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని

ప్రత్యంచం స్వం పంచవింశం పరాశః, సంచక్షాణా స్తత్త్వరాశే ర్వివిచ్య।
యుఞ్జానాశ్చ ఋతంభరాయాం స్వబుద్ధౌ, స్వం వా త్వాం వా రంగనాథాప్నువన్తి॥ (రం.స్త. 2-75)

(ఓ శ్రీరంగనాథా! ఇరవైయైదవ తత్త్వమై తనకితానే ప్రకాశించే తన ఆత్మని మిగతా ఇరవైనాలుగు తత్త్వాలనుండి విడిపోయి తెలుసుకొన్నవారు (సమాధిదశలో) యథార్థాన్ని దర్శించే తమజ్ఞానంలో తమ ఆత్మను ధ్యానించే జ్ఞానయోగనిష్ఠులు తమ ఆత్మనో, లేక మిమ్ములనో పొందుతున్నారు) అని భట్టరువారు సాదించేరు. "ఆత్మార్థీచేత్ త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః" అని ఆళవందారు గీతార్థసంగ్రహంలో(27) కర్మజ్ఞానభక్తియోగాలు మూడింటినీ కైవల్యమోక్షానికి ఒక్కొక్కటీ సాధనంగా సాదించేరు. కైవల్యార్థంగా వీటిలో ఒకదానిని అనుష్ఠించేవానికి అంతిమస్మృతిలో భగవానుడిమీద భోగ్యతాబుద్ధిగాని కలిగితే, వెంటనే భగవత్ప్రాప్తి సిద్ధిస్తుంది గనుక, మిగతా రెండింటినీ అంగములుగా గల కర్మజ్ఞానభక్తియోగాలు ఒక్కొక్కటీ పరమపురుషార్థలక్షణమోక్షసాధనంగా దివ్యప్రబంధవ్యాఖ్యానాల్లో (తిరుమాలై-25) "కుళిత్తు మూన్ఱనలై" ఇత్యాదిస్థలాల్లో పూర్వాచార్యులు సాదించటం తగినదిగా ఉన్నదని గమనించదగును. ఈవిధంగా కైవల్యార్థికి చెందిన ఉపాసనప్రకారమున్నూ, అంతిమస్మృతిప్రకారమున్నూ ఈ రెండు శ్లోకాల్లో వివరించబడింది. 12,13.

14. ప్రతిపదార్థం: **పార్థ** = కుంతీపుత్రా! **నిత్యశః** = ఉపాసనం ఆరంభించే కాలంనుండీ **సతతం** = ఎల్లప్పుడూ, **అనన్యచేతాః** = మనస్సు ఇతరవిషయాలమీదికి పోనీయనివాడు **మాం** = నన్ను **యః స్మరతి** = ఎవడు (అతిప్రీతితో)స్మరిస్తూంటాడో, **నిత్యయుక్తస్య తస్య యోగినః** = (ఎవనితో)ఎల్లప్పుడూ చేరియుండటాన్నే కోరే ఆ ఉపాసకుడికి **అహం** = నేను **సులభః** = అతిసులభంగా పొందగలిగేవాడిగా ఉంటాను.

**భా॥ నిత్యశః మాముద్యోగప్రభృతి సతతం-సర్వకాలం అనన్యచేతా యః స్మరతి-అత్యర్థమత్ప్రియత్వేన మత్స్మృత్యా వినా ఆత్మధారణమలభమానో నిరతిశయప్రియాం స్మృతిం యః**

---

14.తా.చం.॥సఙ్గత్యర్థమనువదతి- **ఏవమితి**। అధ్యాయారమ్భగతప్రశ్నోత్తరయోస్త్రత్సఙ్గే పూర్వాధ్యాయాన్తే చాయం క్రమో న వివక్షితః, అధియజ్ఞాన్తిమప్రత్యయయోస్సాధారణ్యేన ప్రతిపాదనే తాత్పర్యాత్। ఇహతు ప్రతినియతార్థోపదశరూపత్వాదుత్తరోత్తరముత్కృష్టతాప్రదర్శనాయైశ్వర్యాక్షరయాథాత్మ్య భగవచ్చరణార్థినః క్రమేణోక్తా ఇతి భావః। అత్ర చ **ఏవ**మితి నిర్దేశాత్ **స్వప్రాప్యానుగుణమి**తి నిర్దేశాచ్చ ప్రకరణస్య అధికారిత్రయవిషయత్వవ్యవస్థాపకహేతవః ప్రదర్శితాః। తథాహి ఏవమత్ర కైశ్చిచ్ఛఙ్క్యేత- నన్వత్ర తే బ్రహ్మ తద్విదుః(7.29) కిం తద్బ్రహ్మ(8.1) *అక్షరం బ్రహ్మ పరమమ్(3) ఇతి బ్రహ్మశబ్దస్య సాక్షాద్బ్రహ్మ-విషయత్వే కో బాధః? తస్యైవ చ సర్వాత్మత్వాదధ్యాత్మశబ్దేనాపి తద్గతం సర్వం గ్రహీతు ముచితమ్।

---

వ్యా. ఎనిమిదవ శ్లోకంనుంచి వెనుకటిశ్లోకం వరకూ, ఐశ్వర్యార్థికీ, అతడికంటే ఎక్కువ పుణ్యంగల కైవల్యార్థికి తమ ప్రాప్యానికి తగిన విధంగా భగవానుడిని ఉపాసించేప్రకారం చెప్పబడింది. ఈ శ్లోకంలో ఆ కైవల్యార్థికంటే ఎక్కువపుణ్యంచేసిన జ్ఞాని భగవానుడిని ఉపాసించే విధి, పొందే ప్రకారం చూపబడుతున్నది. వెనుకటివానికంటే తరువాతివాడు ఎక్కువపుణ్యం చేసినవాడుగనుక, ఐశ్వర్యకైవల్యభగవత్ప్రాప్తికాములకు అవసరమైనవాటిని ఈ క్రమంలో ఉపదేశించియున్నాడు అని గమనించదగును. వెనుకటి అధ్యాయంచివరన వీరిని గురించి ప్రస్తావించినప్పుడు, ఈ అధ్యాయప్రారంభంలో అర్జునుడి ప్రశ్నలకి సమాధానం చెప్పేటప్పుడున్నూ ఈ క్రమాన్ని అనుసరించకుండా ఐశ్వర్యార్థికంటే ముందుగా కైవల్యార్థికి తన ప్రాప్యమైన కైవల్యమోక్షాన్ని పొందితే, తరువాత సర్వేశ్వరుడిని పొందేకోటికే లేకపోయినట్లైతే, అతడి దుర్గతిని చూచి, ఐశ్వర్యార్థిని "అణ్డక్కులత్తుక్కు" అనే పాశురంలో పిలవటానికి ముందు "ఏడునిలత్తిల్" అనే పాశురంలో అతడిని (కైవల్యార్థిని) పిలచిన పెరియాళ్వారుల వలె, అర్జునుడిని కైవల్యార్థికాకుండా ఉండేటట్లు అడ్డుకొనవలెను అని నిశ్చయించినందువలన, మొదట అతడికి చెందిన బ్రహ్మచర్యం మొదలైన కఠినమైన సాధనాలను చూపేదు వెనుకటి అధ్యాయం చివరను, ఈ అధ్యాయం ప్రారంభంలోనూకూడా. అర్జునుడికి కైవల్యప్రాప్తిలో రుచిలేదు అనేవిషయం ముఖసూచనద్వారా తెలిపినతరువాత ముగ్గురు అధికారులూ తెలిసికొనవలసిన విషయాలను ఎనిమిదవ శ్లోకంనుంచి క్రమంగా ఉపదేశిస్తున్నాడని గమనించదగును. పన్నెండవ అధ్యాయం ప్రారంభంలో అర్జునుడి ప్రశ్నకి సమాధానం చెప్పుతున్నప్పుడు ఈ కైవల్యనిష్ఠుడికి ఎక్కువ క్లేశాన్ని కృష్ణుడు ప్రకటించటంతో, ఈ అధ్యాయంలో ఐశ్వర్యార్థికి ధూమాదిగతినీ, జ్ఞానికి అర్చిరాదిగతినీ చెప్పినట్లు, జిజ్ఞాసువైన ఈ కైవల్యనిష్ఠుడికి ఏగతీ చెప్పకపోవటంతో అర్జునుడు ఈ కైవల్యాన్ని కోరుకొనకూడదు అనే కృష్ణుడి అభిప్రాయం తెలుస్తున్నదని గమనించదగును.

"ఏవమైశ్వర్యార్థినః" అని ఆరంభమయేఈ శ్లోకపు అవతారికాభాష్యం, కొందరికి రాగల మరొక శంకని తీర్చటానికి ఉన్నదని తాత్పర్యచంద్రికలో వివరంగా చూపబడింది. ఆ శంక ఏమిటంటే – "తే బ్రహ్మ తద్విదుః" (7-29), "కిం తత్ బ్రహ్మ"(8-1), "అక్షరం బ్రహ్మపరమమ్"(8-3) అని ఇక్కడ చెప్పబడిన బ్రహ్మశబ్దం పరమాత్మనే చెప్తుందని అనుకొనటానికి ఆటంకం ఏమిటి? ఆ బ్రహ్మము సర్వాత్మగా ఉంటే బ్రహ్మశబ్దంతో కలిపి చెప్పబడే అధ్యాత్మశబ్దం ఆ బ్రహ్మంలోనున్న సమస్తాన్నీ చెప్పవచ్చును. తరువాత, "భూతభావోద్భవకరః విసర్గః కర్మసంజ్ఞితః"(8-3) అనబడే విసర్గమనే కర్మకూడాసమస్తభూతముల సృష్టే అని తీసుకొనవచ్చును. లేదా, "విసర్గః- విసర్జనం; దేవతోద్దేశేన చరుపురోడాశాదేః ద్రవ్యస్య పరిత్యాగః; స ఏష విసర్గలక్షణో యజ్ఞః కర్మసంజ్ఞితః; ఏతస్మాత్ హి బీజభూతాత్ వృష్ట్యాదిక్రమేణ స్థావరజంగమాని భూతాని ఉద్భవన్తి" అని శంకరుల గీతాభాష్యంలో వ్యాఖ్యానరీతిలో దేవతనిసూచించి యజ్ఞంలో హవిస్సుని విడవటం వర్షాదులను కలిగించి భూతాలు సృష్టింపబడటానికి కారణం కావటంతో అదే ఇక్కడ విసర్గరూపమైన కర్మ అనబడుతున్నదని చెప్పవచ్చు. అధిభూతశబ్దభాష్యంలో "అధిభూతం ప్రాణిజాతం- అధిభవతీతి" అని శంకరులు చూపిన వృత్పత్తిప్రకారం

**కరోతి; తస్య నిత్యయుక్తస్య- నిత్యయోగం కాంక్షమాణస్య యోగినోఽహం సులభః- అహమేవ ప్రాప్యః; న మద్భావ ఐశ్వర్యాదికః; సుప్రాపశ్చ। తద్వియోగమసహమానోఽహమేవ తం వృణే ।**

*భూతభావోద్భవకరో విసర్గః(3) ఇత్యపి జగత్సృష్టిగ్రహణం యుక్తం దేవతోద్దేశేన ద్రవ్యత్యాగో వా; సచాత్ర నివృత్తిలక్షణో యజ్ఞః। *అధిభూతం క్షరో భావః(4)ఇతి చ అధిభవతీతి వ్యుత్పత్తేః ప్రాణిజాతం, *పురుషశ్చాధిదైవతమితి పరబ్రహ్మావస్థావిశేషః, సమష్టిపురుషాదిర్వా। అధియజ్ఞస్సర్వయజ్ఞాభిమానినీ విష్ణ్వాఖ్యా దేవతా, *యజ్ఞో వై విష్ణుః (యజు.1.7.4.4) ఇతి శ్రుతేః। *అన్తకాలే చ(5) ఇత్యాదిశ్లోకత్రయమపి ముముక్షో రేవాన్తిమప్రత్యయమధికృత్యోక్తమ్; ప్రశ్నప్రతివచనశ్లోకానాం పూర్వాధ్యాయే ప్రస్తుతాధికారిత్రయజ్ఞాతవ్యోపాదేయ పరత్వేఽప్యుపరితనాః శ్లోకాః ప్రధానతయా సుదుర్లభత్వేన నిర్దిష్టజ్ఞానిపరా యుక్తాః; అన్యథా *మామేవ స్మరన్(5) *మామేవైష్యసి(7) ఇత్యాదేర్బాధాత్। అత ఏవ ప్రయాణకాలే చ కథమ్?(2) అన్తకాలే చ మామ్(5) ఇతి శ్లోకయోరధికారిత్రయపరత్వేఽపి తద్వివరణేఽత్ర తదైకార్థ్యం గ్రాహ్యమిత్యపి నిరస్తమ్; తత్రాపి చాధికారిత్రయ-పరత్వం న ప్రతీయతే, నచైశ్వర్యార్థినః పరమపురుషవిషయాన్తిమప్రత్యయసాపేక్షతాయాం ప్రమాణం పశ్యామః। ఏవముత్తరేష్వపి శ్లోకేష్వేక ఏవాధికారీ, తద్వేద్యం చైకమేవ పునఃపునరనూద్య విశేషతో విశదీక్రియతే। నచ పునరుక్తిదోషః, అభ్యాసస్య జ్ఞానిప్రాధాన్యలిఙ్గత్వాత్; *సంసిద్ధిం పరమాం గతాః(15), *స యాతి పరమాం గతిం(13), తమాహుః పరమాం గతిమ్(21) ఇత్యమీషామైకార్థ్యం చ ప్రతీతమపరిత్యాజ్యమ్; నచ పరమగన్త-

---

అది ప్రాణిసమూహాన్ని చెప్పవచ్చు. నాలుగవ శ్లోకంలో అధిదైవతం అనబడే పురుషుడును పరమాత్మయొక్క ఒక దశగదా, సమష్టిపురుషుడని చెప్పుకోవచ్చు. అధియజ్ఞశబ్దానికి "**అధియజ్ఞః- సర్వయజ్ఞాభిమాని విష్ణ్వాఖ్యా దేవతా;"యజ్ఞో వై విష్ణుః" ఇతి శ్రుతేః**" అని శంకరులు వ్యాఖ్యానించినప్రకారం సర్వయజ్ఞాభిమానిగా వేదాల్లో చెప్పబడిన విష్ణువును అర్థంగా తీసుకొనవచ్చును. "**అన్తకాలే**" అని ఆరంభమయే 5వ శ్లోకంనుంచి మూడు శ్లోకాలు ముముక్షువుకి అంతిమస్మృతిని విధిస్తున్నట్లు గ్రహించాలి. అర్జునుడి ప్రశ్న, కృష్ణుడి సమాధానంలో నాలుగు శ్లోకాలును, ఏడవ అధ్యాయంలో "**ఆర్తో జిజ్ఞాసుః**"(7-16) అని ఉన్న మూడురకాల అధికారుల విషయమైనప్పటికీ, నాలుగుకి తరువాత ఉన్న శ్లోకాలు ఏడవ అధ్యాయంలో ఆయా అధికారులలో ప్రధానుడుగా చాలా దుర్లభుడుగా చెప్పబడిన జ్ఞానిని గురించినవే కావాలి. లేకపోతే "**మామేవ స్మరన్**"(5) "**మామేవైష్యసి**"(7) అని తనని గురించిన స్మరణాన్ని, తననే ప్రాప్యుడుగానూ, చెప్పటం కుదరదు. కనుక, "**ప్రయాణకాలే చ కథమ్**"(2) అనే ప్రశ్నకి సమాధానమైన '**అన్తకాలే చ మామ్**"(5) అనే శ్లోకం మూడురకాల అధికారులకీ అంతిమస్మృతిని విధిస్తునన్నదనీ, ఈ పద్నాలుగవ శ్లోకం చెప్పటం కుదరదు. 5వ శ్లోకం మూడురకాల అధికారులకీ అంతిమస్మృతిని విధిస్తున్నది అన్నదే ఆ శ్లోకంనుండి స్పష్టమవలేదు. పైగా, అల్పఫలమైన ఐశ్వర్యాన్ని పొందుతున్న వాడికి పరమపురుషుడిని గురించిన అంతిమస్మృతి అవసరమని కూడా ఎక్కడా ప్రమాణం లేదు. కనుక 5వ శ్లోకంలోనూ, ఆ తరువాతి శ్లోకాల్లోనూ జ్ఞానియైన ఒకే అధికారిని గురించే చెప్పబడుతున్నది అనిన్నీ అతడికి తెలిసికొనవలసిన విషయమొక్కటే మళ్ళీ మళ్ళీ సంగ్రహవిస్తారరూపంలోనూ ఒక్కొక్క శ్లోకంలోనూ ఎత్తుకొని వివరించబడుతున్నదనే తీసుకోవాలి. జ్ఞానియొక్క ప్రాధాన్యతని తెలుపటానికే త్రిప్పి త్రిప్పి అతడిని గురించే చాలా శ్లోకాలు చెప్తున్నాయి అని తీసుకోవాలిగనుక పునరుక్తి దోషమూ రాదు. "**సంసిద్ధిం పరమాం గతాః**"(15) '**స యాతి పరమాం గతిం**"(13), "**తమాహుః పరమాం గతిమ్**"(21) అనే పదసముచ్చయాలు ఒకే అధికారికి ప్రాప్యాన్ని చెప్తున్నట్లు తెలుస్తుండటంతో పరమసంస్థితి అనేది జ్ఞానియొక్క ప్రాప్యాన్నీ, పరమగతి అనేది కైవల్యార్థియొక్క ప్రాప్యాన్నీ, చెప్పుతున్నట్లు విడదీయటం కుదరదు. రెండు పదాలూ, సాటిలేని ప్రాప్యాన్నే చూపుతున్నాయి. "**తం పరమాంగతిం**" అని ఒకదానిని వేరుగా చూపటంచేత, రెండూ వేరువేరుప్రాప్యాలు అని చెప్పవచ్చుకదా అంటే, "**పురుషః సః పరః**"(22) అని పరమపురుషుడైన తనను గురించి "ఆ పరమపురుషుడు" అని ప్రథమపురుషలో చెప్పుతున్నటులే, ఇక్కడ కూడా "**తం పరమం గతిం ఆహుః**" అని ప్రథమపురుషలో

**మత్ప్రాప్త్యనుగుణోపాసనవిపాకం తద్విరోధినిరసనమత్యర్థమత్ప్రియత్వాదికం చాహమేవ దదామీత్యర్థః। *యమేవైష వృణుతే తేన లభ్యః (క.2.23; ము.3-2-3) ఇతి హి శ్రూయతే। వక్ష్యతే చ- *"తేషాం**

---

వ్యాతిరిక్తా పరమసంసిద్ధిః। *తమాహుః పరమాం గతిమితి పరోక్షనిర్దేశశ్చ పురుషస్సపరః పార్థ(22) ఇతివత్స్యాత్। *పరమం పురుషం దివ్యం(8) *స తం పురుషముపైతి దివ్యం(10) *పురుషస్స పరః పార్థ భక్త్యా లభ్య స్త్వనన్యయా(22) ఇత్యమీషాం భిన్నార్థత్వకల్పనం చాయుక్తమ్; పరైరపి చ సర్వైః ప్రాయశ ఏవమైకకణ్ఠేన వ్యాఖ్యాతమ్-ఇతి। అత్రైవం పరిహారక్రమః-*అధియజ్ఞోఽహమేవ(4) ఇతివదహమేవ బ్రహ్మేత్యనుక్తేరధ్యాత్మాది-వదత్ర బ్రహ్మశబ్దార్థస్యాప్యర్థాన్తరత్వం తావత్ప్రతీతమ్; నచ బ్రహ్మశబ్దాదక్షరశబ్దస్య పరమాత్మని రూఢ్యతిశయః, యేన తతస్తద్వ్యాఖ్యానం స్యాత్। *ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే।యేచాప్యక్షరమవ్యక్తమ్(12.1) ఇత్యాదిషు చ పరమాత్మనోఽన్యదవోపాస్యమక్షరశబ్దేన ప్రతీయతే। *ద్వేరూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్త-మేవ చ। క్షరాక్షరస్వరూపే తే సర్వభూతేషు చ స్థితే। అక్షరం తత్పరం బ్రహ్మ క్షరం సర్వమిదం జగత్(వి.1.22. 55,56) ఇత్యాదిషు చాక్షరపరబ్రహ్మశబ్దౌ పరిశుద్ధాత్మవిషయౌ శారీరకభాష్యే సమర్థితౌ। అతోఽత్ర కిం తద్బ్రహ్మ ఇత్యుక్తేఽహమేవ బ్రహ్మేత్యవ్యాఖ్యానాత్ స్వేతరవిషయబ్రహ్మశబ్దః పరమశబ్దవిశేషితాక్షరశబ్దానుగుణ్యాచ్చ ప్రకృతే రీశ్వరాచ్చాన్యస్మిన్ పరిశుద్ధాత్మన్యుపచారాద్వర్తతే; పశ్చాచ్చాయమేవ అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః(21) ఇతి వక్ష్యతే। నచాసౌ శ్లోకః పరమాత్మపర ఇతి శఙ్కనీయమ్, *యే చాప్యక్షరమవ్యక్తం, *యే త్వక్షరమనిర్దేశ్యం(12.3), *క్షరశ్చాక్షర ఏవ చ(15.16) ఇత్యాదిష్వివాత్రాపి అక్షరశబ్దస్య భగవద్వ్యతిరిక్తవిషయత్వప్రతీతేః। సంసిద్ధిశబ్దశ్చ పరమగతిశబ్దనిర్దిష్టప్రాప్యవిలక్షణాం సమీచీనాం సిద్ధిం స్వరసత ఉపసర్గశక్త్యా వ్యనక్తి; అత ఏవ స్వభావాదిశబ్దా

---

చెప్పుతున్నట్లు గ్రహించాలిగనుక ఇదికూడా కుదరదు. "పర(మ)ం పురుషం" అనే ఒకే శబ్దానికి, "పరమం పురుషం దివ్యం"(8), "స తం పరం పురుషముపైతి దివ్యం"(10), అన్నప్పుడు ఐశ్వర్యవిశిష్టుడైన పరమాత్మనీ, "పురుషః స పరః పార్థ"(22) అన్నప్పుడు ఉభయవిభూతులతో, సమస్తకల్యాణగుణములతో కూడియున్న పరమాత్మనీ చెప్పటమూ కుదరదు. మిగతా గీతాభాష్యకారులందరూ నాలుగుకంటే ఎక్కువ శ్లోకాలు ఒకే అధికారినిగురించి చెప్పుతున్నట్లును, బ్రహ్మశబ్దం పరమపురుషుడినే చెప్పుతున్నట్లే వ్యాఖ్యానించేరు. కనుక, ఇక్కడ బ్రహ్మశబ్దం ప్రకృతివినిర్ముక్తుడైన జీవస్వరూపాన్ని చెప్పేదిగాన, అధ్యాయంలోనున్న శ్లోకాలన్నీ మూడురకాల అధికారులనీ మార్చిమార్చి చెప్పుతున్నట్లున్నూ అర్థం చెప్పుకొనటం ఎలా కుదురుతుంది? అని ఆ శంక.

ఇక దీనికి పరిహారం – "అధియజ్ఞోహమేవ"(4) అన్నప్పటివలెనే "అహమేవ బ్రహ్మ" అని చెప్పకపోవటం వలన "స్వభావోధ్యాత్మం" ఇత్యాదిస్థలాల్లోవలెనే బ్రహ్మశబ్దంకూడా పరమపురుషుడికంటే వేరైనవానిని చెప్పుతున్నట్లే గ్రహించాలి. "బ్రహ్మ పరమం అక్షరమ్" (3) అని బ్రహ్మశబ్దాన్ని అక్షరమనీ, వివరించటంచేతనున్నూ ఇక్కడ పరమపురుషుడు చెప్పబడలేదు అని తెలుస్తున్నది. పరమపురుషుడిని చెప్పుతున్నట్లు ప్రసిద్ధమైన బ్రహ్మశబ్దాన్ని అటువంటి ప్రసిద్ధి లేని అక్షరశబ్దంతో వివరించటం కుదరదుకదా! "ఏవం సతతయుక్తా య భక్తాః త్వాం పర్యుపాసతే। యే చాప్యక్షరమవ్యక్తమ్॥"(12-1) మొదలైన స్థలాల్లో పరమాత్మకంటే వేరైన ఉపాస్యవస్తువునే అక్షరశబ్దంచేత కృష్ణుడు చెప్పటం చూస్తున్నాం. "ద్వే రూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్తమేవ చ। క్షరాక్షరస్వరూపే త సర్వభూతేష్వవస్థితే॥ అక్షరం తత్ పరం బ్రహ్మ క్షరం సర్వమిదం జగత్॥"(వి.పు.1-12-55,56) (క్షరుడు అనబడే శరీరంతోనున్న బద్ధజీవస్వరూపమూ, అక్షరుడు అనబడే శరీరంలేని ముక్తస్వరూపమూ అనే రెండు పరమాత్మశరీరాలు అన్ని పదార్థాల్లోనూ ఉన్నవి. "అక్షరం" అనే ముక్తస్వరూపం బద్ధస్వరూపంకంటే, గొప్పది గనుక "పరం బ్రహ్మ" అనబడుతున్నది. 'క్షరం" అనబడే బద్ధస్వరూపం ఈ లోకంలోనున్నపలురకాలైన జీవరాశులుగా ఉన్నది) ఇత్యాదిస్థలాల్లో పురాణాల్లో అక్షరశబ్దాన్నీ పరబ్రహ్మశబ్దాన్నీ ముక్తస్వరూపాన్ని గురించి ప్రయోగించబడటం శ్రీభాష్యం, వేదార్థసంగ్రహం మొదలైనవాటిలో సుప్రతిష్ఠితం. కనుక ఇక్కడ "పరమం అక్షరం" అని వివరించబడే బ్రహ్మశబ్దం – ప్రకృతికంటే శ్రేష్ఠమైనది గనుక 'పరమం' అని విశేషించదగినదై పరమాత్మకంటే వేరైన

**సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే॥**

అధికారిత్రయజ్ఞాతవ్యోపాదేయవస్తువిశేషపరా ఉక్తాః। ఏవం స్వవాక్యపర్యాలోచనయా పూర్వాధ్యాయప్రకృత పరామర్శేన చ ప్రశ్నప్రతివచనవాక్యానామధికారిత్రయవిషయత్వే సిద్ధే తదనన్తరాణామపి గ్రన్థానాం యథా సంభవం సర్వవియత్వం యుక్తమ్। ప్రక్రాన్తే చాధికారిత్రయే యద్వృత్తత్రయేణానూద్యమానే కైవల్యభగవత్ప్రాప్తి-కామయోరనన్తరం స్పష్టమభిధానాత్ *అభ్యాస(8) ఇత్యాదికం పరిశేషాదైశ్వర్యార్థివిషయమ్। యచ్చైశ్వర్యార్థినాం పరమపురుషవిషయాన్తిమప్రత్యయసాపేక్షతాయాం ప్రమాణం నాస్తీతి; తదపి న, శ్రీమద్భాగవతే పురాణే ధ్రువచరితే తద్దృష్టేః- *భక్తిం హరౌ భగవతి ప్రవహన్ (4.9.11) ఇత్యాదినా। అతో యథోక్త ఏవార్థః। యద్యపి బ్రహ్మపురుషపరగత్యాదిశబ్దైరిహ సర్వత్ర పరమాత్మభజనతత్ప్రాప్త్యాదిరేవ ప్రతీయతే; తథాऽపి(తావతా) ఏకాధికారివిషయత్వం వక్తుం న యుజ్యతే, పూర్వత్ర ప్రయాణకాలే భ్రూమధ్యేప్రాణావేశస్య తత్రైవ పరమాత్మ-ధ్యానస్య చ విహితత్వాదనన్తరం చ హృది ధ్యానస్య మూర్ధ్ని ప్రాణావేశ్య చ తత్కాల ఏవ విధానాత్। తదిదం

ముక్తస్వరూపాన్ని ఔపచారికంగా సూచించినట్లే గ్రహించవలెను. ఈ ముక్తస్వరూపమే "అవ్యక్తోక్షరః"(21) అన్నప్పుడు అక్షరం అనబడుతున్నది. "తమాహుః పరమం గతిం"(21) అనటంచేత ఈ శ్లోకం పరమాత్మవిషయమని భావించకూడదు. 'యే చాప్యక్షరమవ్యక్తమ్"(12-1) "యేత్వక్షరమనిర్దేశ్యం"(12-3), "క్షరశ్చాక్షర ఏవ చ"(15-16) మొదలైన స్థలాల్లోవలెనే, ఇక్కడ కూడా అక్షరశబ్దం భగవానుడికంటే వేరైనదానిని చెప్పుతున్నదని వెనక చెప్పిన కారణాలవలన తెలుస్తున్నది కదా! "పరమం గతిం" (8-13,21) అని చెప్పబడిన ప్రాప్యంకంటే గొప్పది అయిన ప్రాప్యమే "సంసిద్ధిం పరమాం గతాః"(15) అన్నప్పుడు సంసిద్ధిశబ్దంచేత చెప్పబడుతున్నదని 'సం" అనే ఉపసర్గం చూపుతున్నది. మొత్తంమీద ఈ విధంగా ఎనిమిదవ అధ్యాయంలో తరువాతి శ్లోకాలుకూడా వేరువేరు అధికారులని చూపేవి అని స్పష్టంగాతెలియటంవలన 'స్వభావం' మొదలైన శబ్దాలు ఆయా అధికారులకు తెలియవలసినవిశేషాలని, స్వీకరించవలసినవిశేషాలనీ చెప్పుతున్నట్లు తీసుకొనటమే ఉచితం. ఈ విధంగా ఈ ఎనిమిదవ అధ్యాయపు శ్లోకాలూ, వెనుకటి అధ్యాయపు శ్లోకాలలో మూడురకాల అధికారులనీ చెప్పే శ్లోకాలు మొత్తంగా తీసికొని చూస్తే ఈ అధ్యాయంలోనున్న ప్రశ్నసమాధానాలు ఆ మూడురకాల అధికారులగురించే అని తెలుతున్నది గనుక, తరువాతనున్న శ్లోకాలను, ఈ ప్రశ్నసమాధానాలని అనుసరించి ఆ మూడురకాల అధికారులకి తగిన ఉపాసనప్రకారం, అంతిమస్మృతిప్రకారం, మొదలైనవాటిని చెప్పుతున్నవని గ్రహించటమే తగినది."అనుస్మరేద్యః"(9)అనిన్నీ, "యః ప్రయాతి"(13) అనిన్నీ, "యో మాం స్మరతి"(14) అనిన్నీ ప్రకరణంలో ఆరంభించబడిన మూడురకాల అధికారులు మూడు యచ్ఛబ్దాలతో అనువదించబడుతున్నారు అని తెలుస్తున్నది. వీరిలో "యః ప్రయాతి"(13) అని చెప్పబడినవాడు "మూర్ధ్న్యాదాయ" అని ముముక్షువులకు తగిన బ్రహ్మరంధ్రం ద్వారా బహిర్గతం అవుతున్నట్లు, పరమగతిని పొందుతున్నట్లును సూచించటంచేతనున్నూ, "యో మాం స్మరతి"(14) అని చెప్పబడినవాడు దానికంటే శ్రేష్ఠమైన పరమమైన సంసిద్ధిని పొందుతున్నట్లు చెప్పటం చేతనున్నూ, ఈ ఇద్దరూ క్రమంగా కైవల్యాన్నీ, భగవత్ప్రాప్తినీ పొందేవారేనని తెలుస్తున్నది. కనుక, వీరికి ముందు "అనుస్మరేద్యః"(9) అని చెప్పబడ్డవాడు మూడురకాల అధికారులలో మిగిలిన ఐశ్వర్యకాముడే కావాలి. ఐశ్వర్యార్థికి పరమపురుషుడి విషయంలో అంతిమస్మృతి అవశ్యం అనటానికి ప్రమాణంలేదనటం కుదరదు. భాగవతపురాణంలో ఐశ్వర్యకామి యైన ధ్రువుడి విషయంలో అంతిమస్మృతి చెప్పబడింది. లేడినిగురించిన అంతిమస్మృతివలన జడభరతుడు లేడిగా అయినాడన్న చరిత్రం చూస్తే ఐశ్వర్యవిశిష్టుడిగా సర్వేశ్వరుడిని అంతిమకాలంలో తలుచుకొనినవాడే ఐశ్వర్యాన్ని పొందుతున్నాడు అన్నది దానంతట అదే తెలుస్తున్నది. ఇక్కడ 'బ్రహ్మ', 'పురుషః', 'పరా గతిః' ఇత్యాది శబ్దాలున్నందున అన్నిశ్లోకాల్లోనూ పరమాత్మని ఉపాసించటం, అతడిని పొందటమే అర్థంగా కనపడినా, వెనుక చెప్పిన కారణాలవలన, అధికారి ఒక్కడే అని చెప్పటం సాధ్యంకాదు. "అనుస్మరేద్యః' అన్నప్పుడు భ్రువములమధ్యను ప్రాణాన్ని ఉంచి భగవానుడిని ధ్యానించవలెను అనిన్నీ, "యః ప్రయాతి" అన్నప్పుడు

**తేషామేవానుకమ్పార్థమహమజ్ఞానజం తమః। నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥**

ద్వయం పరస్పరవిరుద్ధం కిం కాలభేదాద్వ్యవస్థాప్యేతాధికారిభేదాద్వా? తత్ర న తావత్కాలభేదశ్శ్రుతః; ప్రత్యుత కాలైక్యమేవ శ్రూయతే; అతః పరిశేషాత్సిద్ధోఽధికారభేదః। కించ *శతంచైకా చ(ఛాం.8.6.6) ఇత్యాదిభిః మూర్ధన్యనాడ్యా నిష్క్రమణం మోక్షహేతుః, అన్యాభిర్నిష్క్రమణం ఫలాన్తరహేతురిత్యవగతే ప్రయాణకాలే భ్రూమధ్యే మూర్ధ్ని చ ప్రాణావేశస్యోత్క్రమణశేషతయా తత్తద్దేశగతనాడ్యోత్క్రమణే ప్రతీతే సిద్ధేదధికారిభేదః। పూర్వత్ర చాధ్యాయే *చతుర్విధా భజన్తే మామ్(7.16) ఇత్యాదావయమధికారిభేదః ప్రస్తుతః, తదన్తే చ *జరామరణమోక్షాయ(7.29), *సాధిభూతాధిదైవం మామ్(7.30) ఇతి శ్లోకయోర్యచ్ఛబ్దావృత్త్యాఽధికారిభేద-ప్రతీతిర్భాష్యే ప్రతిపాదితా; సా చాత్రాపి స్ఫుటా; *అణోరణీయాంసమనుస్మరేద్యః(9), * యః ప్రయాతి త్యజన్ దేహం(13) *యోమాం స్మరతి నిత్యశః(14) ఇతి। ఏతదఖిలమభిప్రేత్యోక్తమ్- **ఏవమైశ్వర్యార్థిన** ఇత్యాది। ఉక్తశ్చాధికారీ *అనన్యచేతాః ఇత్యుచ్యత ఇతి పరోక్తం నిరాకుర్వన్ *అనన్యచేతాః ఇతి శ్లోకస్యార్థమాహ-**అథే**తి। *నిత్యశః ఇత్యనేనాత్మానుభవాదిఫలాన్తరవ్యవధాననైరపేక్ష్యం వివక్షితమిత్యాహ-**ఉద్యోగప్రభృతీ**తి। అన్యథా *సతతమిత్యనేన పునరుక్తిస్సంకోచక్లేశో వా స్యాదిత్యభిప్రాయేణాహ- **సతతం సర్వకాలమి**తి। అనన్యచేతశ్శబ్దేనాభిప్రేతం స్మృతేర్భక్తిరూపాపన్నం దర్శయతి-**అత్యర్థే**తి। అనన్యచేతస్త్వాదేవ స్మరణస్యా-

హృదయకమలంలోని పరమాత్మని ధ్యానం చేయవలెననీ, తలలో(బ్రహ్మరంధ్రంలో) ప్రాణాన్ని స్థిరంగా ఉంచవలెను అని చెప్పటం చేతనూ, రెండుచోట్లనూకూడా అంతిమకాలం అని తెలుస్తున్నందువలన కాలభేదం లేదుగనుక ఒకే అధికారి కాదుగనుక, అధికారులు ఇద్దరు అనే తీసుకొనవలెను. "శతం చైకా చ"(ఛాం. 8-6-6) అని చెప్పినట్లుగా తలద్వారా ప్రాణంబయటికి ప్రయాణించటం మోక్షం పొందేవాడికే కావటంచేతను, ఇతరమైన అవయవాలలోంచి ప్రాణాలు పోవటం మిగతా ఫలాలకొఅకు గనుకనూ ఈ ఇద్దరు అధికారులూ వేరు వేరు అని స్పష్టమౌతున్నది. కనుక ఏడవ అధ్యాయంలో "చతుర్విధా భజన్తే"(7-16) అనే శ్లోకంలో ఆరంభించబడిన మూడురకాల అధికారులే- ఆ అధ్యాయం చివరిశ్లోకాల్లో యచ్ఛబ్దం ఆవృత్తిచేత ఎత్తుకొనబడ్డారనీన్నీ, ఈ అధ్యాయంలో వెనుక చెప్పబడిన మూడుచోట్ల మూడుయచ్ఛబ్దాలతో వారే అనువదించబడుతున్నారనిన్నీ గ్రహించటమే తగియున్నది. కనుక ఇక్కడ శ్రీభాష్యకారులుచూపే అర్థమే తగియున్నది. ఇక వ్యాఖ్యానాన్ని చూద్దాం.

(నిత్యశః సతతం అనన్యచేతాః) ఉపాసనం ఆరంభించిప్పటినుండీ, అంతిమకాలంవరకూ ఎప్పుడూ వేరొక విషయంమీదికి మనసు పోనిచ్చినవాడు కాక. ఉపాసన ఆరంభంనుంచి అంతిమస్మృతివరకూ ఉన్నకాలాన్ని "నిత్యశః" అనే పదమూ, ఈ కాలంలో విచ్ఛేదంలేకుండా ప్రీతిని కలిగియుండాలని 'సతతం' అనే పదమూ చూపటంచేత పునరుక్తి లేదు. దీనివలన మధ్యని ఐశ్వర్యంమీదనో, కైవల్యంమీదనో మనసు పోయినట్లైతే "జ్ఞాని" లక్షణం తొలగిపోయి, ఐశ్వర్యార్థిగానో, కైవల్యార్థిగానో అయియుండేవాడని చూపుతున్నాడు. దీనివలన ఉపాసకజ్ఞానికి అంతిమస్మృతి అవసరం అని తెలుపబడుతున్నది. మహాత్ముడైన జ్ఞానికికూడా ఉపాయమైన సర్వేశ్వరుడి నిర్హేతుకకృపచేత అంతిమస్మృతి కలుగుతుందిగనుక తప్పులేదు. ఐశ్వర్యార్థికీ, కైవల్యార్థికీవలెనే అంతిమకాలంలో ప్రాణాన్ని స్థిరంగా ఉంచటం మొదలైన ప్రయత్నాలని చెప్పితే, అది మహాత్ముడైన జ్ఞానికి తగదు గనుక, దానిని చెప్పక సామాన్యంగా "యో మాం స్మరతి నిత్యశః" అనిఅన్నాడు. (అనన్యచేతాః యః మాం స్మరతి) 'అహం అత్యర్థం ప్రియః' (7-17) (నేను జ్ఞానికి అత్యంతము ప్రియమైనవాడను) అనినప్రకారం నాయందు అనంతమైన ప్రీతిగలవాడుగనుక నాపై ప్రీతిని కలిగియుంటేనేతప్ప బ్రతికియుండలేనివాడై, సాటిలేని భక్తిగలవాడు ఎవడో. ఉపాసకజ్ఞాని, ప్రీతి అధికమైనపుడు తన భక్తికి ఫలంగా మోక్షాన్ని కోరకుండా ప్రీతికలిగియుండి ఆయనను తలుచుకొనకుండా బ్రతకలేని స్వయంప్రయోజనభక్తిగల మహాత్ముడుగా ఉన్నాడని "అనన్యచేతాః" అనే పదంతో తెలుపుతున్నాడు. (తస్య అహం సులభః) నేనే అతడికి ప్రాప్యుడనగుచున్నాను., ఐశ్వర్యంతోబాటున్న నా స్థానమైన ఐశ్వర్యమో, అస్థూలత్వం మొదలైన లక్షణాలుగల నా స్థానమైన కైవల్యమో అతడికి ప్రాప్యం కాదు. (సులభః)

**(10-10,11) ఇతి॥14.**

చ్ఛిద్రత్వమ్। ఉత్కణ్ఠనేఽపి చ స్మరతిః ప్రయుజ్యతే-*భ్రాతరౌ స్మరతాం వీరౌ(రా.అ.1.3) ఇత్యాదిషు। *నిత్యయుక్తస్య యోగినః ఇత్యుక్తానువాదః ఫలస్యావ్యవహితత్వద్యోతనాయ। అత్ర అహంశబ్దేనేశ్వరస్య ప్రత్యగార్థో అభిప్రేతః। తేన తద్విశేషణభూతాక్షరాదిఫలప్రాప్తివ్యవచ్ఛేదో వివక్షిత ఇత్యభిప్రాయేణాహ-**అహమేవే**తి। తదేవ వివృణోతి- **న మద్భావ** ఇతి। భగవత్ప్రాప్తేః ఫలాన్తరేభ్యోఽతిశయితఫలత్వాత్తత్ప్రాప్తౌ ప్రయాసాతిరేకసంభావనావ్యవచ్ఛేదాయ సులభపదమిత్యభిప్రాయేణాహ - **సుప్రాపశ్చే**తి। అకృచ్ఛ్రేణ ప్రాప్య ఇత్యర్థః। *ఈషద్దుస్సుషు కృచ్ఛ్రాకృచ్ఛ్రార్థేషు ఖల్(అష్టా.3.3.126)ఇత్యనుశిష్యతే। ఆశ్రితవత్సలస్యేశ్వరస్య సౌలభ్యం రాగప్రాప్తమిత్యాహ-**తద్వియోగమి**తి। ఉక్తస్యాతివాదమాత్రత్వశఙ్కావ్యుదాసాయ శ్రుతిమూలతామాహ-**యమేవే**తి। అత్ర వరణశబ్దేన కిముచ్యతే? న తావచ్ఛేషత్వశరీరత్వాద్యాకారేణ స్వీకారః, తస్య నిత్యసిద్ధత్వాత్; న చ తద్విపరీతః, విరుద్ధత్వాదేవ; న చ ప్రాప్తిప్రదానమ్, తేన లభ్య ఇత్యనేన పౌనరుక్త్యప్రసఙ్గాత్; న చాన్యత్రోఽత్ర ప్రకారః, అసంభవాదిత్యత్రాహ-**మత్ప్రాప్త్యనుగుణే**తి। విపాకోఽత్ర ధ్రువానుస్మృతిరపత్వదర్శనసమానాకారత్వాదిరూపః। తద్విరోధినో దుష్కృతరజస్తమోరాగద్వేషమోహాదయః। **అత్యర్థమత్ప్రియత్వం**-నిరతిశయభక్తిత్వమ్। ఆదిశబ్దేన పరమపదపర్యఙ్కాసత్తిపర్యన్తం యన్మధ్యేఽపేక్షితమ్, తత్సర్వమ్ వివక్షితమ్। **అహమేవే**తి పరమకారుణికస్య మమైవాయం భర ఇత్యభిప్రాయః। తస్యాహం సులభః ఇత్యాదేరుక్తార్థపరత్వస్థిరీకరణాయా-

---

ఐశ్వర్యకైవల్యాలను కోరినవారికి వాటిని పొందటంలో ఉన్న కష్టం, నన్ను పొందటంలో ఇతనికి లేదు. అవి స్వరూపానికి తగి ప్రయోజనాలుగనుక వాటిని కోరే ఇతడి ప్రతిపత్తిని మీదికెత్తటానికి కష్టమైన బ్రహ్మచర్యం మొదలైనవాటిని, వాటికి సాధనంగా విధించి చాలారోజులు కష్టాలుదాటి, అప్పుడుకూడా ఇతడి ప్రతిపత్తి మారక పోతేనే వాటిని ప్రసాదిస్తాను. నన్ను పొందేటప్పుడు ఆ దౌర్లభ్యం లేకపోవటమేకాదు చాలా సులభుడనౌతాను. "ఈషద్దుస్సుష కృచ్ఛ్రాక్రుచ్ఛార్థేషు ఖల్" (అష్టాధ్యాయి 3-3-126) అనినప్రకారం సులభపద్ధతిలో 'సు' అనేది దౌర్లభ్యరాహిత్యాన్ని చూపుతున్నదిగదా! వారికున్న దౌర్లభ్యత ఇతడికి ఎందుకు లేదు? అంటే వారు నాకంటే వేరైన ఫలములను కోరినవారుగనుక వాటిని పొందటానికి తగిన సాధనాన్ని పరిపూర్ణంగా అనుష్ఠిస్తేనేతప్ప వాటిని నేను వారికందించను. ఇతడు నన్నే కోరుతున్నవాడుగనుకనూ, యథార్థంగా నాసొత్తైన ఇతడిని పొందటం సొత్తుదారుడినైన నాకే లాభంగనుకనూ, అతడినివిడచి ఉండటం సహించలేక పరమకారుణికుడనైన నేనే అతడిని వరిస్తున్నానే, అతడు ఉపాసకజ్ఞానిగా ఉండిఉంటే, అతడి ఉపాసనను తైలధారవలె విచ్ఛేదంలేని స్మృతిసంతతిగా ఉంటూ, ప్రత్యక్షంగాదర్శించినట్లు ఉండే భక్తిగామారేటట్లు నేనే చేస్తాను. అతడికి విరోధిగానున్న పాపాలు, రజస్తమోగుణాలు, ప్రాకృతవిషయాల్లో కోరిక, అసహ్యం, అన్యథాజ్ఞానవిపరీతజ్ఞానములు మొదలైనవాటిని నేనే తొలగిస్తాను. భక్తిపరిపాకంచేత ఏడవ అధ్యాయంలో చెప్పబడిన నాగురించిన యథార్థజ్ఞానంచేతను అతడు మోక్షానికీ తన భక్తిని సాధనంచేసినవాడుకాక, నన్నే పరమప్రాప్యంగానూ, ఫలకరణసాధనంగానూ గల మహాత్ముడైన జ్ఞానిగా అయితే, అతడికి అతడిచేతిలో ఒక సాధనాన్ని ఎదురుచూడక ఆ జన్మలోనే నిర్హేతుకంగా మోక్షాన్నిచ్చి, సాటిలేని పురుషార్థమైన నా విషయమైన పరార్థానుభవకైంకర్యములను పొందునట్లు చేస్తాను - అనే ఇంతవరకు సులభశబ్దంచేత చూపుతున్నాడు. "యమేవైష వృణుతే, తేన లభ్యః"(కఠ. 2-23, ముండక-3-2-3) (ఎవనిని ఈ పరమపురుషుడు వరించుచున్నాడో, అతడికే పరమాత్మ లభించును) అని ఉపనిషత్తులోకూడా ఈ అర్థం చెప్పబడటంచేత దీనిని అతివాదంగా (గొప్పదైన మాట(వచనం)గా) భావించవలెనని భావం. ఈవిధంగా, శ్రుతినుండి స్పష్టమయే ఈ దుర్లభమైన అర్థాన్ని "**తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం। దదామి బుద్ధియోగంతం యేన మామం ఉపయాన్తి తే॥ తేషామేవానుకంపార్థమహమజ్ఞానజం తమః। నాశయామ్యాత్మభావస్థః జ్ఞానదీపేన భాస్వతా॥**" (10.10,11) (ఎల్లప్పుడు నాతో కలసియే ఉండాలని కోరుకొనేవారై నాయందు భక్తిగలవారికి నన్నుపొందించే ఆ భక్తిని నేనే చాలాప్రీతితో ముదిరేటట్లు చేస్తాను. వారిని కృపచేయుటకు వారిమనసులో స్మృతిలో ఉంటూండి, నావిషయమైన జ్ఞానమనే దీపంచేత, పాపంవలన కలిగిన (ప్రాకృత)విషయాల్లో ఆశని

**15.భా॥ అతఃపరం అధ్యాయశేషేణ జ్ఞానినః కైవల్యార్థినశ్చాపునరావృత్తిమైశ్వర్యార్థినః పునరావృత్తిం చాహ–**

***మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్।***
***నాప్నువన్తి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః॥ 15***

**భా॥ మాం ప్రాప్య పునర్నిఖిలదుఃఖాలయమశాశ్వతం– అస్థిరం జన్మ న ప్రాప్నువన్తి। యత ఏతే**

స్యైవార్థస్య వక్ష్యమాణం విస్తరముదాహృతశ్రుత్యుపబృంహణరూపం దర్శయతి - **వక్ష్యతే చే**తి। 14.॥

15.తా.చం॥ ఇతఃపూర్వం త్రయాణామధికారిణాం కేచన ఫలస్యస్థిరాస్థిరత్వలక్షణవిశేషం దర్శయతీ-త్యాహ **అతః పరమి**తి। అత్ర జ్ఞానినః అపునరావృత్తిరుచ్యతే మాముపేత్యేతి శ్లోకేన। దుఃఖానన్వస్య సర్వప్రమాణత్వసిద్ధత్వాద్దుఃఖశబ్దస్య నిర్విశేషణస్య సఙ్కోచాయోగాత్ నిఖిలేత్యుక్తమ్ । జన్మనశ్చాశాశ్వతశబ్ద నిర్దిష్టమస్థిరత్వం జన్మావినాభూతదేహభోగాద్యస్థిరత్వరూపమిహ వివక్షితమ్, జన్మశబ్దోవాఽత్రజనిమచ్ఛరీరపరః మహాత్మనః ఇతి స్తుతిమాత్రాదపి మాహాత్మ్యస్యాత్ర సంసిద్ధిహేతుత్వముచితమిత్యభిప్రాయేణాహ- యత

కలిగియుండటమనే చీకటిని తొలగిస్తాను) అని తానే ముందు చెప్పబోతున్నాడు. కనుక, ఈ అర్థంలో సందేహానికి అవకాశం లేదు. (పార్థ) "నా మేనత్తకుమారుడివి గనుక, ఈ దుర్లభమైన అర్థాన్ని నీకు చెప్పుతున్నాను. నువ్వు ఇటువంటి జ్ఞానివి కావలెను" అని భావం. 14.

15.ప్రతిపదార్థం: ***పరమాం సంసిద్ధిం గతాః*** = గొప్పదైన సంసిద్ధిరూపమైన నన్ను పొందినవారైన ***మహాత్మానః*** = మహాత్ములైన జ్ఞానులు ***మాం***= నన్ను ***ఉపేత్య***= పొందిన తరువాత ***దుఃఖాలయం***= దుఃఖములన్నింటికిని స్థానమును, ***అశాశ్వతం*** = స్థిరము కానిదిని అగు ***జన్మ*** = దేహమును ***పునః*** = తిరిగి ***న ఆప్నువన్తి*** = పొందుట లేదు.

వ్యా: ఇంతవరకు మూడురకాలైన అధికారులకూ తెలియవలసినవాటినీ, అనుష్ఠించవలసినవీ అయిన కొన్ని విషయాలు చెప్పబడ్డాయి. ఇకమీదట– అధికారసిద్ధికి ఫలాన్నిబట్టి తెలుసుకొనవలసినదానినొకదానిని చెప్తున్నాడు. అంటే – పరమపురుషుడినే ప్రాప్యంగాగల జ్ఞానికీ, ప్రకృతివినిర్ముక్తమైన తన ఆత్మను అనుభవించటమే ప్రాప్యంగా గల కైవల్యార్థికీ, తిరిగి ఈ సంసారమండలానికి తిరిగి రావటం అనే హీనత్వం లేదనిన్నీ, ఐశ్వర్యార్థికే తాను పొందిన గొప్ప ఐశ్వర్యంనుండి తక్కువ ఫలాలకు తిరిగి రావటం ఉంటుందని ఈ అధ్యాయపు మిగతా భాగంలో చెప్పుతున్నాడు. ఐశ్వర్యార్థిచేత పొందబడే గొప్ప ఐశ్వర్యంకూడా స్థిరమైనది కాదనిన్నీ, కైవల్యార్థిచేత పొందబడే కేవలాత్మానుభవమూ, జ్ఞానిచేత పొందబడే భగవదనుభవమూ స్థిరమైనవి (నిత్యములు) అనిన్నీ ఈ అధ్యాయపు మిగిలిన భాగంతో తెలుపదలచినవాడు, ఈ శ్లోకంలో జ్ఞానిపొందే ఫలమైన భగవదనుభవం నిత్యమైనది అని తెలుపుతున్నాడు. (**మాం ఉపేత్య**) నన్ను పరమపదంలో ప్రాప్యంగా పొందినపిదప. (**దుఃఖాలయం జన్మ**) దుఃఖాలన్నింటికీ స్థానమైన జన్మ. ఫలానా దుఃఖం అని చెప్పనందువలన ఈ జన్మ, మరణం, మొదలైనవాటిలో తిరుగుతుండటం అన్ని దుఃఖాలకి స్థానమని చూపబడుతున్నది. **"సంసారసాగరం ఘోరం అనన్తక్లేశభాజనమ్"** (జితన్తే) (చాలా క్రూరమైన సంసారసముద్రం లెక్కలేనన్ని దుఃఖాలకు స్థానమైయున్నది) అని ప్రమాణాలుకూడా చెప్తున్నాయిగదా! ఇది అందరికీ ప్రత్యక్షసిద్ధంకూడా. (**అశాశ్వతం జన్మ**) స్థిరంగాని జన్మ. ఇక్కడ జన్మకి చెప్పబడే అస్థిరత్వం– జన్మనుండి విడదీయరాని దేహం, దానితో అనుభవించే సుఖాలు వాటి అస్థిరత అనే చెప్పుకోవాలి. లేదా, జన్మశబ్దమే ఇక్కడ పుట్టుకగల శరరాన్ని చెప్పుతున్నదనికూడా చెప్పవచ్చు. శరీరం దుఃఖాలన్నింటికీ స్థానంగానూ, అస్థిరమైనదిగానూ ఉన్నదిగదా! (**జన్మ నాప్నువన్తి**) ఇటువంటి పుట్టుకను పొందరు. ఎవరు వీరు? వీరికి ఈ గొప్పతనం ఎలా వచ్చింది? అంటే, (**మహాత్మానః**) **"స మహాత్మా సుదుర్లభః"** (7-19) అని మహాత్ముడుగా (పెద్ద మనసుగలవాడుగా) చెప్పబడిన జ్ఞానులే ఇటువంటి గొప్పతనాలను పొందుతున్నారు. ఉపాసక జ్ఞానులుకూడా భక్తియోగాన్ని సాధనంగాఅనుష్ఠించి మెట్టుమెట్టుగా (క్రమంగా) మహాత్ముడైన జ్ఞానిగా కావలెను అని భావించి,

**మహాత్మానః- మహామనసః, యథావస్థిత మత్స్వరూపజ్ఞానా అత్యర్థమత్ప్రియత్వేన మయా వినా ఆత్మధారణమలభమానా మయ్యాసక్తమనసో మదాశ్రయా మాముపాస్య పరమసంసిద్ధిరూపం మాం ప్రాప్తాః॥ 15 ॥**

**భా॥ ఐశ్వర్యగతిం ప్రాప్తానాం భగవన్తం ప్రాప్తానాం చ పునరావృత్తావపునరావృత్తౌ చ హేతు మాహ-**

**ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున।**
**మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే॥ 16**

**భా॥ బ్రహ్మలోకపర్యన్తా బ్రహ్మాణ్డోదరవర్తినస్సర్వే లోకా భోగైశ్వర్యాలయాః పునరావర్తినః-**

ఇతి । మహామనస్త్వం జ్ఞానినాం ప్రాక్ప్రపఞ్చితమిహానూదితం దర్శయతి- యథావస్థితేత్యాదినా। అభిలషితస్య ఫలస్య సిద్ధివ్యపదేశౌచిత్యాత్పరమశబ్దస్వారస్యాచ్చ పరమసంసిద్ధిరూపం-పరమపురుషార్థరూపమిత్యర్థః । సమీచీనసిద్ధిస్సంసిద్ధిః॥ 15

16.తా.చం.॥ అప్రసక్తస్య ప్రతిషేధాయోగాత్ప్రతిషేధస్య ప్రసఙ్గినశ్చ ఆసన్నవర్తిన ఉపాదాతుముచితత్వా

జ్ఞానులు అందరినీ "**మహాత్మానః**" అని సూచిస్తున్నాడు. "**ఉదారాః సర్వ ఏవైతే**" అని అధికారులు ముగ్గురినీ "ఉదారులు" అని ఒకేవిధంగా చెప్పిన సర్వేశ్వరుడి భావనకి ఇదితగును. (**మహాత్మానః**) పెద్ద మనసుగలవారు. '**స మహాత్మా**'(7-19) అన్నప్పటి వ్యాఖ్యానంలో చెప్పిన గొప్పతనాలు ఇక్కడకూడా అనుసంధించదగినవే. వీరు "**భూమిరాపః**"(7-4) అని ఆరంభించి, '**న త్వహం తేషు తే మయి**"(7-12) అన్నంతవరకూ చెప్పబడిన నన్ను గురించిన యథావస్థితజ్ఞానంగలవారుగనుకనూ,"**ప్రియో హి జ్ఞానినోత్యర్థమహమ్**" (7-17) అనినప్రకారంగా నాయందు అమితమైన ప్రీతి గలవారుగనుకనూ, ఈ కారణంచేతనే నన్ను వదలి ఉండలేనివారుగనుకనూ '**మయ్యాసక్తమనా పార్థ యోగం యుఞ్జన్ మదాశ్రయః**"(7-1) అని చెప్పినట్లుగా నాయందు అభినివేశంగల మనసుగలవారు గనుకనూ, నన్నే ఆధారంగా గలవారుగనుకనూ వీరు ఈ గొప్పతనాన్ని పొందటంలో ఆశ్చర్యం లేదన్నమాట. (**పరమం సంసిద్ధిం గతాః**) ఉత్తమమైన పురుషార్థమైన నన్ను పొందేవారు గనుకనూ, వీరు ఈ మాహాత్మ్యాన్ని పొందటంలో ఆశ్చర్యం లేదన్నమాట. ఈవిధంగా నా మీద ప్రీతినిగలిగి నన్ను పొందేవారు నన్ను వదలి తిరిగి సంసారమండలానికి పోవటాన్ని కోరరు. అరుదైన పాట్లుపడి నాచే పొందబడిన ఇట్టివారిని నేనుకూడా సంసారమండలానికి త్రిప్పి పంపలేను అని భావం. "**కశ్చిత్ యతతి సిద్ధయే**" (7-3) అని చెప్పబడిన కైవల్యార్థియొక్క ప్రాప్యం "**స యాతి పరమాం గతిం**"(8-13), "**తమాహుః పరమాం గతిమ్**"(8-21), అని చెప్పబడుతున్నది. '**కశ్చిన్మాం వేత్తి తత్త్వతః**"(7-3) అని వెనుకచెప్పినవాడుతప్ప శ్రేష్ఠుడుగా చెప్పబడిన జ్ఞానియొక్క ప్రాప్యం ఇక్కడ "**పరమా సంసిద్ధిః**" అని వెనుక చెప్పిన ప్రాప్యంకంటే శ్రేష్ఠమైనదిగా చూపబడుతున్నది అని గమనించదగును. అతడిది సిద్ధి, ఇతడిది సంసిద్ధి. సమీచీనమైన (స్వరూపానుగుణమైన) సిద్ధి. ఈ విధంగా జ్ఞానియొక్క ఫలానికి నాశంలేదు అని చూపబడింది. వేరొక అధికారియైన ఐశ్వర్యార్థియొక్క ఫలానికి నాశమున్నదనికూడా దీనివలన తెలుపబడినది. 15.

16. ప్రతిపదార్థం:**అర్జున** = అర్జునా! **ఆబ్రహ్మభువనాల్లోకాః** = (బ్రహ్మాండములోనుండు) బ్రహ్మలోకమువరకూ ఉన్న అన్ని లోకములును **పునరావర్తినః** = నాశముగలవే! **కౌన్తేయ** = ఓ కుంతీపుత్రా! **మాం ఉపేత్య తు** = నన్ను పొందిన పిదపనైతే, **పునర్ జన్మ** = తిరిగి జన్మించుట **న విద్యతే** = లేదు

వ్యా: వెనుకటి శ్లోకంలో పరమపురుషుడైన తనను పొందినవారి ఫలానికి నాశం లేకపోవటాన్ని చెప్పటంద్వారా, వేరొక అధికారియైన ఐశ్వర్యార్థియొక్క ఫలానికి నాశం ఉందని తెలుపబడింది. ఈ శ్లోకంలో - ఈ ఇద్దరు అధికారుల ఫలాలలో ఈవిధంగా భేదముండటానికి కారణాన్ని చూపుతున్నాడు. (**ఆబ్రహ్మభువనాత్ లోకాః**) బ్రహ్మాండంలో ఉండే బ్రహ్మలోకందాకా ఉన్న అన్ని లోకాలున్నూ. "**ఆఙ్**" అనే ఉపసర్గ 'ఎంతవరకు

**వినాశినః। అత ఐశ్వర్యగతిం ప్రాప్తానాం ప్రాప్యస్థానవినాశాద్వినాశిత్వమవర్జనీయమ్। మాం- సర్వజ్ఞం సత్యసఙ్కల్పం నిఖిలజగదుత్పత్తిస్థితిలయలీలం పరమకారుణికం సదైకరూపం ప్రాప్తానాం వినాశప్రసఙ్గాభావాత్తేషాం పునర్జన్మ న విద్యతే॥ 16 ॥**

న్నశ్వరఫలభూతైశ్వర్యార్థినాం జన్మమాత్రం తన్నిషేధముఖేన సూచితమ్; అతస్తత్రాపి హేతురేవ కేవలం వక్తవ్య ఇత్యభిప్రాయేణాహ-**ఐశ్వర్యగతి**మితి। *మాముపేత్య తు ఇతి భగవతఃప్రతియోగీకరణాదాఙోऽత్రాభివిధి-పరత్వాభిప్రాయేణాహ-**బ్రహ్మలోకే**తి। ప్రకృత్యాఖ్యభగవన్మాయామహోదధౌ బ్రహ్మాణ్డైరపి యథా బుద్బుదాయితం, తథా కైవ కథా తదన్తర్వర్తినాం లోకానామిత్యభిప్రాయేణ **బ్రహ్మాణ్డోదరవర్తిన** ఇత్యుక్తమ్। తేన పరమాకాశవ్యవచ్ఛేదసిద్ధిశ్చ। ఐశ్వర్యానిత్యతాప్రతిపాదనపరత్వాయోక్తమ్ **భోగైశ్వర్యాలయా** ఇతి। భువనశబ్ద-సమభివ్యాహృతస్య లోకశబ్దస్య జనవిషయత్వాయోగాల్లోకస్య గమనాభావేన పునరావృత్తేరప్యభావాత్పునరావృత్తి-శబ్దేన ప్రవాహతో వినాశమాత్రం లక్ష్యత ఇత్యాహ- **వినాశిన** ఇతి। పునరావృత్తిశబ్దస్యాజహల్లక్షణావృత్తేస్తల్లోకగత పురుషపునరావృత్తిరేవ వా ద్వారమ్। ఫలితమాహ-**అత** ఇతి। *మామిత్యత్ర తు శబ్దేన ద్యోతితాపునరావృత్తి-హేతువిశేషాన్ దర్శయతి-మాం సర్వజ్ఞమిత్యాదినా। అసర్వజ్ఞమసత్యసఙ్కల్పం కార్యకోటిఘటితం నిర్ఘృణం రజస్తమోమూలరాగద్వేషాదినానావికారశాలినం కఞ్చన క్షుద్రదైవతం ప్రాప్తానాం హి తదన్యేన తేనైవ వా పునరావృత్తిస్స్యాదితి విశేషణానాం తాత్పర్యమ్॥ 16.

ఉన్నది' అనేవిషయాన్ని చూపే హద్దు అనే అర్థంలోనూ, 'ఏది ఆ లోపల ఉన్నది' అనే విషయాన్ని చూపే అభివిధ్యర్థంలోనూ ప్రయోగించబడుతుంది. ఇక్కడ '**మాముపేత్య**' అని ప్రతికోటిగా తనను ఎత్తుకొనటంచేతనూ, బ్రహ్మలోకానికికూడా నాశం ఉన్నదని తరువాత చెప్పటంచేతనూ, బ్రహ్మలోకాన్నికూడా తనలోగల అభివిధ్యర్థం తీసుకోబడింది. "**మమ మాయా**" అని భగవానుడి మాయగా చెప్పబడే మూలప్రకృతి అనే మహాసముద్రంలో "**జలబుద్బుదవత్ సమమ్**" అన్నట్లుగా బ్రహ్మాండాలే నీటిబుడగలలాగ నశించిపోయేవైనపుడు దానిలోనున్న సత్యలోకం మొదలైన లోకాలు నశించేవే అని వేరే చెప్పాలా అని భావం. ఈవిధంగా "మాముపేత్య" అన్నప్పుడు భావించబడిన పరమపదానికి క్రిందనున్న లోకాలన్నీ నశించిపోయేవే అన్నమాట. (**లోకాః పునరావర్తినః**) భోగస్థానమైన ఐశ్వర్యానికి స్థానమైన ప్రాకృతలోకాలు నశించిపోయేవే. (**పునరావర్తినః**) "**లోకస్తు భువనే జనే**" అని లోకశబ్దం లోకాలనీ, జనాలనీ చెప్తుంది. ఇక్కడ భువనశబ్దంతో కలిపి చెప్పబడిన లోకశబ్దం జనాలను చెప్పలేదు గనుక "జనాలు తిరిగి వస్తున్నారు" అనే అర్థం చెప్పటం సాధ్యంకాదు. లోకాలు పోవటం రావటం అనేది లేదుగనుక అవి తిరిగి రావటం కుదరదు. కనుక, పునరావృత్తిశబ్దం ఇక్కడ లోకాలు మారిమారి నశించటం అనేది లక్షణచేత చూపబడుతున్నది. లేదా, అజహల్లక్షణచేత జనాలతోనున్న లోకాలను చూపేదై, జనాలు తిరిగి రావటం చూపిస్తూ "లోకాలు తిరిగి వస్తున్నాయి" అని చెప్పవచ్చును. ఇట్లా, ఐశ్వర్యగతిని పొందినవారికి వారు ఫలాన్ని అనుభవించే స్థానం నశించిపోయేదిగనుక, వారిఫలంకూడా నశించటంతప్పదని స్పష్టం. ఇక ఉత్తరార్థంతో ప్రతికోటియైన తనను అనుభవించటానికి పరమపదాన్ని పొందినవారికి నాశం లేదని చూపుతున్నాడు. (**మాం ఉపేత్య తు పునర్జన్మ న విద్యతే**) సర్వజ్ఞుడై, సత్యసంకల్పుడై లోకాలన్నింటినీ సృష్టించి, రక్షించి నాశంచెయ్యటం ఒక లీలగా గలవాడు. పరమకారుణికుడుగా ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉండే నన్ను పొందినవారికైతేమాత్రం మళ్ళీ పుట్టటం అనేది లేదు. సర్వజ్ఞుడై, తాను సంకల్పించినదానిని నడిపించలేనివాడై, మరొకరిచేత సృష్టించబడే, కరుణరహితుడు, రజస్తమస్సులచేత కలిగే రాగద్వేషాలతో అనేకమైన మార్పులుగలవారిని పొందేవాడైన, శివుడు, బ్రహ్మ మొదలైన క్షుద్రదైవాలను పొందితేగదా ఆ దైవంచేతనో, లేక మరొకడిచేతనో మరుజన్మ కలుగుతుంది అని అనుమానించవచ్చు. సమస్తకల్యాణగుణాత్మకుడనైన నన్ను పొందినవారికి ఈవిధంగా అనుమానించటానికి కూడా అవకాశమే లేదు అని భావం. (**పునరావర్తినోర్జున**) అర్జునుడు (శుద్ధస్వభావుడు) అని పేరుగల నువ్వు, నశించిపోయే ఫలాన్ని కోరవుగదా! అని భావం. (**కౌన్తేయ**) నా మేనత్తకుమారుడవైన నువ్వు నన్ను పొందటం

**భా॥ బ్రహ్మలోకపర్యన్తానాం లోకానాం తదన్తర్వర్తినాం చ పరమపురుషసఙ్కల్పకృతాముత్పత్తి-వినాశకాలవ్యవస్థామాహ-**

సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుః।
రాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాః॥ 17
అవ్యక్తాద్వ్యక్తయస్సర్వాః ప్రభవన్త్యహరాగమే।
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే॥ 18
భూతగ్రామస్స ఏవాయం భూత్వాభూత్వా ప్రలీయతే।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే 19

17-19 తా.చం.॥ సహస్రేత్యాది శ్లోకస్య పిణ్డితార్థమాహ-**బ్రహ్మలోకపర్యన్తా**నామితి। హిరణ్యగర్భాది స్వాతన్త్ర్యసిద్ధసత్యలోకాదిస్థైర్యశఙ్కావ్యుదాసాయ-**పరమపురుషసఙ్కల్పకృతా**మితి। ఈశ్వరస్వాతన్త్ర్యమేవ హ్యన్యూనాతిరిక్తదినరాత్ర్యాదివిచిత్రవ్యవస్థాయాం కారణమ్। తథా చోచ్యతే *కాలస్య హి చ మృత్యోశ్చ (భా.ఉ.67.13), *కాలచక్రం జగచ్చక్రం (భా.ఉ.67.12) ఇత్యాదిభిః ఏవమేవోక్తమన్యత్ర *తతో యుగసహస్రాన్తే

అనే నాశంలేని ఫలాన్ని పొందాలిగదా అని భావం. 16

17,18,19. ప్రతిపదార్థం:**పార్థ** = ఓ కుంతీపుత్రా! ***(యే), అహోరాత్రవిదః జనాః*** = (మనుష్యులు మొదలు చతుర్ముఖబ్రహ్మవరకును ఉన్న అందరికిని) రాత్రింబగళ్ళను తెలియు జ్ఞానులు ఎవరున్నారో, **తే** = వారు, ***బ్రహ్మణః అహః*** = బ్రహ్మయొక్క పగటిని ***సహస్రయుగపర్యన్తం విదుః*** = వెయ్యిచతుర్యుగముల కాలమున నశించెదరని తెలుసుకొనుచున్నారు. ***రాత్రిం*** = (బ్రహ్మయొక్క) రాత్రియు, ***యుగసహస్రాన్తం (విదుః)*** = వెయ్యి చతుర్యుగకాలమున నశించెదరని తెలుసుకొనుచున్నారు. ***అహరాగమే*** = (బ్రహ్మయొక్క)తెల్లవారు ఝామున ***సర్వాః వ్యక్తయః*** = (లోకములోనున్న) అన్ని పదార్థములును ***అవ్యక్తాత్*** = (బ్రహ్మయొక్క దేహమైన) అవ్యక్తమునుండి ***ప్రభవన్తి*** = సృష్టింపబడుచున్నారు. ***రాత్ర్యాగమే*** = (బ్రహ్మయొక్క) పొద్దుగూకుచుండగా(రాత్రి ఆరంభసమయమున) ***అవ్యక్త సంజ్ఞకే తత్రైవ*** = అవ్యక్తమనబడు ఆ బ్రహ్మయొక్క దేహమందే ***ప్రలీయన్తే*** = (అవి) లయమును (ఒదుగుటను) పొందుచున్నవి. ***అవశః స ఏవ అయం భూతగ్రామః*** = కర్మమునకువశపపడిన అట్టి ఈ జీవసమూహము. ***(అహ-రాగమే) భూత్వా భూత్వా*** = (ప్రతి తెల్లవారుఝామున) సృష్టింపబడి, సృష్టింపబడి ***రాత్ర్యాగమే ప్రలీయతే*** = ప్రొద్దుగూకు నప్పుడు లయమును పొందుచున్నది ***అహరాగమే ప్రభవతి*** = (తిరిగి) తెల్లవారుఝాములో సృష్టించబడుచున్నది.

వ్యా:- బ్రహ్మలోకంవరకూ ఉన్న లోకాలకున్నూ, వాటిలోనున్న వారికిని, పరమపురుషుని సంకల్పంచేత కలిగే ఉత్పత్తివినాశాల కాలావధిని చూపటంతో వెనుకటి శ్లోకంలో చెప్పిన అర్థాన్ని వివరిస్తున్నాడు ఈ మూడు శ్లోకాల్లో. రాత్రింబగళ్ళు మొదలైన కాలాలు తమతమకుచెందినంతవరకూ హెచ్చుతక్కువలులేకుండా హద్దులకు లోబడి ఉండటానికి సర్వేశ్వరుడైన నారాయణుడి సంకల్పమే కారణమనే విషయం-

**కాలచక్రం జగచ్చక్రం యుగచక్రం చ కేశవః। ఆత్మయోగేన భగవాన్ పరివర్తయతేఽనిశమ్॥**
**కాలస్య చ హి మృత్యోశ్చ జఙ్గమస్థావరస్య చ। ఈష్టే హి భగవానేకః సత్యమేతద్బ్రవీమి తే ॥** (భార. ఉద్యోగ 67-12,13) (మళ్ళీ మళ్ళీ రావటంచేత) చక్రం అనదగినవైన కాలాన్నీ, లోకాలనీ,యుగాలనీ కేశవుడనే భగవానుడు తన సంకల్పంతో ప్రతిరోజూ త్రిప్పుతున్నాడు. జ్ఞానం, శక్తి మొదలైన కల్యాణగుణాలు నిండుగానున్న భగవానుడైన ఆయనే కాలాన్నీ, మృత్యువు అనదగిన సంసారజీవనాన్నీ (అందులో పడి తిరుగుతున్న) జంగమ స్థావరాలనూ నియమిస్తున్నాడు. ఈ సత్యాన్ని నీకు చెప్తున్నాను.)

**తతో యుగసహస్రాన్తే సంహరిష్యే జగత్పునః । కృత్వా మత్స్థాని భూతాని చరాణి స్థావరాణి చ॥** (భార.

**భా॥ యే మనుష్యాదిచతుర్ముఖాన్తానాం మత్సఙ్కల్పకృతాహోరాత్రవ్యవస్థావిదో జనాః, తే బ్రహ్మణశ్చతుర్ముఖస్య యదహః, తచ్చతుర్యుగసహస్రావసానం విదుః, రాత్రిం చ తథారూపామ్।**

సంహరిష్యే జగత్పునః। కృత్వా మత్స్థాని భూతాని చరాణి స్థావరాణి చ॥(భా.మో.341) ఇత్యాది। యత్తు మానవే తద్వై యుగసహస్రం తు బ్రాహ్మం పుణ్యమహర్విదుః। రాత్రిం చ తావతీమేవ తేఽహోరాత్రవిదో జనాః॥ (మను.1.73)ఇతి; తత్ర య ఇత్యేవ పాఠాద్యథాక్రమమన్వయః। ఇహ తు *సహస్ర ఇతి శ్లోకే *యత్ ఇత్యస్యాహశ్శబ్దేనైవ హ్యన్వయో ఘటతే; తతశ్చ *తే ఇత్యస్య *యే ఇతి పదమపేక్షితమ్; తత్రాపి *విదుస్తే-ఽహోరాత్రవిదో జనాః ఇత్యన్వయే ప్రసఙ్గరహితాహోరాత్రవేదివ్యుత్పాదనరూపం స్తుతిపరం వాక్యం ప్రస్తుతాసఙ్గతం స్యాత్; తతశ్చ *యేఽహోరాత్రవిదో జనాస్త ఏవం విదురిత్యన్వయః। ఏవం కాలవ్యవస్థాయాం ప్రామాణికత్వప్రతిపాదనపరోఽత్ర స్వీకార్య ఇత్యభిప్రాయేణాహ-**యే మనుష్యాదీ**తి। అనూద్యమానమహో-రాత్రవేదిత్వం యథాప్రసిద్ధి సర్వవిషయమేవ భవితుమర్హతి; యేన చతుర్ముఖస్యాపి మనుష్యాదితుల్యతా ద్యోతితా స్యాదిత్యభిప్రాయేణ **మనుష్యాదీ**త్యాదికముక్తమ్। బ్రహ్మశబ్దస్యాత్ర పరమాత్మవిషయత్వభ్రమ-వ్యుదాసాయ **చతుర్ముఖ**శబ్దః। తస్యైవ హి సహస్రయుగప్రతినియతాహోరజనీవిభాగః ప్రసిద్ధ ఇతి భావః।

మోక్ష- 347.71) [ఆ తరువాత వెయ్యియుగాలతరువాత జంగమాలూ, స్థావరాలూ అయిన సమస్తవస్తువులనీ నాలో పెట్టుకొని ఈ లోకాన్ని మళ్ళీ సంహారం చేస్తాను] అని మహాభారతంలో చెప్పబడింది.

17వ శ్లోకం- ఈ మూడు శ్లోకాల్లో మొదటిశ్లోకంతో బ్రహ్మయొక్క రాత్రింబగళ్ళు ఒక్కొక్కటీ వెయ్యేసి చతుర్యుగాలు అని చెప్పబడుతున్నది. ఇదే విషయం మనుస్మృతి మొదటి అధ్యాయంలోకూడా వివరంగా తెలుపబడింది. అందులో 69,70వ శ్లోకాల్లో (సంధులతోకూడిన) నాలుగుయుగాల పరిమితులు చెప్పబడ్డాయి. 71వ శ్లోకంలో ఈ నాలుగుయుగాలూ కలిసి ఒక దేవయుగం అని చెప్పబడుతుందని చెప్పేరు. 72వ శ్లోకంలోఒక్కొక్కటీ వెయ్యి దేవయుగాల పరిమితి గలవి బ్రహ్మగారి పగలు, రాత్రి అని చూపించేరు. తరువాతిదైన "తద్వై యుగసహస్రాన్తం బ్రాహ్మం పుణ్యమహర్విదుః। రాత్రించ తావతీమేవ తేఽహోరాత్రవిదో జనాః॥"(1-73) [ఆ వెయ్యిదేవయుగాలు బ్రహ్మకి పుణ్యకాలమైన పగలుగా, అన్నియుగాలే ఆయనకి రాత్రిగా, ఎవరు తెలిసికొనుచున్నారో, వారు 'రాత్రిం బగళ్ళను తెలిసిన జనములు' అని చెప్పుకొనబడుదురు] అనే శ్లోకం ఈ గీతాశ్లోకాన్ని సాధారణంగా అనుసరించినదే. అయినా, ఈ గీతాశ్లోకం ఆ మనుస్మృతి శ్లోకంవలె అహోరాత్రవిదులైన జనాలను కీర్తించటంకోసం రాలేదు. బ్రహ్మయొక్క రాత్రింబగళ్ళ కాలపరిమితిని వివరించే మనుస్మృతి (69నుంచి 73వరకూన్న) శ్లోకాలసంగ్రహంగానే ఉన్నదని ఈ గీతాప్రకరణాన్నీ, ఈ శ్లోకపు ఏర్పాటులో ఉన్న భేదాలనీ గమనించినవారికి బాగా తెలుస్తుందిగనుక ఆవిధంగానే ఇది వివరించబడుతున్నది. (యే అహోరాత్రవిదో జనాః) మనుస్మృతి మొదలైన శాస్త్రాల్లో రాత్రింబగళ్ళని తెలిసినవారుగా ఎవరు చెప్పబడుతున్నారో. ఈ ప్రకరణం అహోరాత్రవిదులను కీర్తించటానికి ఉన్నది కాదుగనుక, "యే విదుస్తే అహోరాత్రవిదో జనాః" [ఎవరు తెలుసుకొనుచున్నారో వారు అహోరాత్రవిదులు] అని వారిని కీర్తిస్తున్న మనుస్మృతి శ్లోకంవలె, ఇక్కడ అర్థంచెప్పుకొనటం కుదరదు గనుక, శ్లోకానికి పూర్వభాగంలో నున్న 'యత్' అనే నపుంసకలింగశబ్దం "అహః" అన్నదానికి విశేషణంగా అన్వయిస్తున్నది గనుక ఉత్తరార్థంలోనున్న "తే" అనే పదానికి ప్రతిసంబంధిగా "యే" అనే పదాన్ని తెచ్చిపెట్టుకొని మనుస్మృత్యాది శాస్త్రాల్లో 'అహోరాత్రవిదులు' (రాత్రింబగళ్లను తెలిసినవారు) అని కీర్తించబడుతున్నవారు ఇక్కడ అనువదింపబడుతున్నట్లుగనే తీసికోవాలి. ఇక్కడ సామాన్యంగా 'అహోరాత్రవిదులు' [రాత్రింబగళ్ళను తెలిసినవారు] అనటంచేత మనుష్యాది దేవమధ్య బ్రహ్మపర్యంతమున్న సంసారులందరి రాత్రింబగళ్ళ పరిమితులను తెలిసినవారు వీరని స్పష్టమగుచున్నది. అవతారికలో ఎత్తుకొన్న ప్రమాణాలప్రకారం పరమపురుషుడి సంకల్పంచేతనే ఈరాత్రింబగళ్ళ పరిమితులు ఉన్నాయనికూడా వీరికి తెలిసియుండుననే స్పష్టమౌతున్నది. ఇట్లు పరమాత్మ ఒక్కడే నాశములేనివాడు; బ్రహ్మఅనీ, మనుష్యుడనీ తేడా లేకుండా అందరూ నశించేవారే; అని తెలిసినవారు వీరన్నమాట. (తే బ్రహ్మణః యత్ అహః (తత్) సహస్రయుగ-

**తత్ర బ్రహ్మణోఽహరాగమసమయే త్రైలోక్యాన్తర్వర్తిన్యో దేహేన్ద్రియభోగ్యభోగస్థానరూపా వ్యక్తయ-శ్చతుర్ముఖదేహే రాత్ర్యాగమసమయే ప్రలీయన్తే। స ఏవాయం కర్మవశ్యో భూతగ్రామోఽహరాగమే**

*సవిశేషణౌ విధినిషేధౌ విశేషణముపసంక్రామతః ఇతి న్యాయాత్ *యేఽహోరాత్రవిదో జనా ఇత్యహోరాత్ర-వేదితాంశస్యానూదితత్వాచ్చ సహస్రయుగపర్యన్తతావేదనమేవాత్ర విధేయమిత్యభిప్రాయేణ **తచ్చతుర్యుగ-సహస్రావసానం విదురి**త్యుక్తమ్। సహస్రయుగాని పర్యన్తం యస్య తత్సహస్రయుగపర్యన్తమ్। యుగశబ్దశ్చాత్ర ప్రమాణాన్తరానుసారాచ్చతుర్యుగపరః। అస్త్వేవం చతుర్ముఖస్యాహోరాత్రవ్యవస్థా; తతః కిం ప్రస్తుతస్యే-త్రోత్తరమ్ *అవ్యక్తాదితి శ్లోకః। తస్యార్థమాహ-**తత్రే**తి। అయమభిప్రాయః-అత్ర వ్యక్తిశబ్దస్తావన్న మహదాదివిషయః, చతుర్ముఖాత్ప్రాగేవ తదుత్పత్తేః। అతశ్చతుర్ముఖసృజ్యమాత్రవిషయ ఏవాసౌ। వ్యజ్యన్త ఇతి వ్యక్తయః। తత్రాపి సత్యలోకాదేః ప్రతికల్పం ప్రలయాభావాత్ త్రైలోక్యాన్తర్వర్తిదేహేన్ద్రియాదివస్తుమాత్ర-

పర్యన్తం విదుః) ఆ అహోరాత్రవిదులు బ్రహ్మయొక్క పగటిని వెయ్యి చతుర్యుగాలతో పూర్తి అవుతుందని తెలుసుకొంటున్నారు. (రాత్రిం యుగసహస్రాన్తాం విదుః) ఆ విధంగానే ఆ బ్రహ్మయొక్క రాత్రికూడా మరొక వెయ్యి చతుర్యుగాలతో పూర్తి అవుతుందని తెలుసుకొంటున్నారు. (బ్రహ్మణః) బ్రహ్మకు. పరమాత్మవస్తువైన బ్రహ్మనికి కాలావధి లేదుగనుకనూ, బ్రహ్మకే వెయ్యి చతుర్యుగాలు వేరువేరుగా రాత్రంబగళ్ళనే కాలావధి మనుస్మృతి, శ్రీవిష్ణుపురాణాది శాస్త్రాల్లో కనబడుతున్నది గనుకనూ, ఇక్కడున్న బ్రహ్మశబ్దం బ్రహ్మయైన చతుర్ముఖుడినే చెప్పుతున్నదని స్పష్టం. (సహస్రయుగ పర్యన్తం విదుః) వెయ్యి చతుర్యుగాలను పరిమితిగాగలదని తెలిసికొంటున్నారు. "చతుర్యుగం దేవానాం యుగముచ్యతే" (మను. 1.71) అని 'కృతం, త్రేతా, ద్వాపరం, కలి' అనబడే మనుష్యుల ఒక చతుర్యుగం దేవతలకు ఒక యుగాన్ని తెలుపుతున్నది. శ్రీవిష్ణుపురాణం ఆరవ అంశం మొదటి అధ్యాయంలో కూడా బ్రహ్మయొక్క పగలు వెయ్యి చతుర్యుగాలని చెప్పబడటం గమనీయం. "వెయ్యి చతుర్యుగాలను హద్దుగా (పరిమితిగా) గల బ్రహ్మయొక్క పగటిని ఎఱుగుదురు" అని పగటినిగురించిన జ్ఞానాన్ని విధించినట్లు శ్లోకరచన ఉన్నప్పటికీ, "యే అహోరాత్రవిదో జనాః" అని వీరిని రాత్రింబగళ్ళని తెలిసినవారుగా అనువదించటం వలననూ, "సవిశేషణౌ విధినిషేధౌ విశేషణ ముపసంక్రామతః" [ఒక విశేషణంతో నున్న విశేష్యాన్ని గురించిన విధినిషేధాలు విశేషణాన్ని చేరుతాయి] అనే న్యాయంతో "బ్రహ్మయొక్క పగటిని వెయ్యి చతుర్యుగపరిమితి గలదిగా తెలిసినవారు" అని పగటి పరిమితిగురించిన జ్ఞానాన్ని విధించినదనే అర్థం చెప్పుకొనాలి.

18. బ్రహ్మయొక్క రాత్రింబగళ్ళ పరిమితులని వెనుకటి శ్లోకంలో చెప్పటంవలన తేలిన అర్థాన్ని ఈ శ్లోకంలో చెప్తున్నాడు. (సర్వాః వ్యక్తయః అహరాగమే అవ్యక్తాత్ ప్రభవన్తి) లోకములో కనబడే పదార్థాలన్నీ, (బ్రహ్మయొక్క) పగలు ఆరంభమయేటప్పుడు (బ్రహ్మయొక్క శరీరమైన) అవ్యక్తమునుండి పుట్టుచున్నవి. (రాత్ర్యాగమే అవ్యక్తసంజ్ఞకే తత్రైవ ప్రలీయన్తే) (బ్రహ్మయొక్క) రాత్రి ఆరంభమయేటప్పుడు, అవ్యక్తమనబడే ఆ బ్రహ్మదేహంలోనే అవి చేరిపోతున్నాయి. సామాన్యంగా 'అవ్యక్తం' అని సూక్ష్మమైన మూలప్రకృతిని, 'వ్యక్తం' అని దానినుండి కనబడే మహాన్ మొదలైన స్థూల పదార్థాలనీ సూచించినా, బ్రహ్మయొక్క పగటి ఆరంభంలో సృష్టించబడుతున్నాయని చెప్పబడే 'వ్యక్తులు(వ్యక్తములు)', బ్రహ్మసృష్టికి పూర్వం సర్వేశ్వరుడిచేత చేయబడే సమష్టిసృష్టిసమయంలో సృష్టింపబడే మహాన్ మొదలైనవి కాలేవు. కనుక, "వ్యజ్యన్తే ఇతి వ్యక్తయః" [బయటపెట్టబడుతున్నవిగనుక వ్యక్తములు(వ్యక్తులు) అనబడుతున్నాయి] అనే వ్యుత్పత్తిచేత, చతుర్ముఖుడిచేత సృష్టించబడే పదార్థాలే ఇక్కడ వ్యక్తులు అనబడుతున్నాయని తీసుకోవాలి. అందులోకూడా బ్రహ్మయొక్క రాత్రి ప్రారంభంలో ప్రళయమూ, పగలు ప్రారంభమయేటప్పుడు సృష్టి కలుగుతున్నాయని భూర్భువ స్సువః అనే మూడు లోకాలకే ఈ నైమిత్తికసృష్టిప్రళయాలని చెప్పే మిగతా శాస్త్రాలనుంచి తెలుస్తున్నది గనుక, ఈ మూడు లోకాలలో ఉన్న దేహం, ఇంద్రియం అనే భోగోపకరణాలు, భోగ్యపదార్థాలు, భోగస్థానాలు మొదలైన అచేతనపదార్థాలే ఇక్కడ వ్యక్తిశబ్దంచేత చెప్పబడుతున్నాయని గ్రహించాలి. ఈ అచేతనపదార్థాలు బ్రహ్మయొక్క శరీరంలోంచే సృష్టించబడుతున్నాయని అనేక శాస్త్రవచనాల్లో కనబడుతున్నది.

**భూత్వాభూత్వా రాత్ర్యాగమే ప్రలీయతే। పునరప్యహరాగమే ప్రభవతి। తథా వర్షశతావసానరూప-యుగసహస్రాన్తే బ్రహ్మలోకపర్యన్తా లోకాః బ్రహ్మా చ *పృథివ్యప్సు ప్రలీయతే ఆపస్తేజసి లీయన్తే (సు. 2) ఇత్యాదిక్రమేణ అవ్యక్తాక్షరతమఃపర్యన్తం మయ్యేవ ప్రలీయన్తే। ఏవం మద్వ్యతిరిక్తస్య కృత్స్నస్య**

విషయత్వమేవ స్వీకార్యమ్। తేషాం చోత్పత్తిః బ్రహ్మశరీరాదేవ। తతశ్చాత్రావ్యక్తశబ్దోఽపి న మూలావ్యక్తవిషయః; అపి తు తదుపాదానకబ్రహ్మశరీరపరః। శరీరే చావ్యక్తశబ్దప్రయోగస్సూత్రేష్వుపపాదితః *సూక్ష్మం తు తదర్హత్వాత్ (బ్ర.1.4.2) ఇతి। ఏవంవిధసృష్టిప్రలయకారణవిశేషం తదనుచ్ఛేదాచ్చ సృష్టిప్రలయసన్తానానుచ్ఛేదమకృతా-భ్యాగమకృతవిప్రణాశప్రసఙ్గపరిహారముక్తస్యార్థస్య సర్వేష్వపి కల్పేషు అభివ్యాప్తిం యథాపూర్వకల్పనం చ *భూతగ్రామః ఇతి శ్లోకః ప్రతిపాదయతీత్యభిప్రాయేణాహ-**స ఏవాయమి**తి। భూతశబ్దోఽత్రాచిద్విశిష్టక్షేత్రజ్ఞపరః। సృజ్యత్వసంహార్యత్వహేతుభూతమవశత్వం కర్మనిబన్ధనమేవ హీత్యభిప్రాయేణ-**కర్మవశ్య** ఇత్యుక్తమ్। *అహరాగమే ఇతి పదం *భూత్వేత్యత్రాప్యనువర్తనీయమిత్యభిప్రాయేణ **అహరాగమే భూత్వే**త్యన్వయ

కనుక ఇక్కడ వ్యక్తికారణంగా చెప్పబడే 'అవ్యక్తం' మూలప్రకృతికాదనీ, దానినుండి సృష్టించబడినందున 'అవ్యక్తం' అనబడే బ్రహ్మయొక్క శరీరమే అని తెలుస్తున్నది. అవ్యక్తశబ్దం శరీరాన్ని చెప్తుందని "**మహతః పరమవ్యక్తమ్**" (కఠ. 3. 11) అనే ఉపనిషద్వాక్యంలోనుండి, ఈ వాక్యంలో అవ్యక్తశబ్దం వ్యక్తమైన శరీరాన్ని చెప్పటం తగినదని చెప్పే "**సూక్ష్మం తు తదర్హత్వాత్**" (1. 4. 2) అనే బ్రహ్మసూత్రంనుండీ తెలుస్తున్నది. ఇట్లు మూడులోకాల్లోనున్న దేహం, ఇంద్రియం మొదలైన అచేతనపదార్థాలు బ్రహ్మయొక్క పగటి ఆరంభంలో ఆ శరీరంనుండే ఆవిర్భవించి, రాత్రి ఆరంభంలో ఆ శరీరంలోనే చేరిపోతాయనిన్నీ నైమిత్తిక సృష్టిప్రళయాలు చెప్పబడ్డాయి. 18.

19. వెనుక చెప్పిన సృష్టి,ప్రళయములకు కారణము ఆయా జీవులు చేసే పుణ్యపాపకర్మలనిన్నీ, ఆ కర్మలు సమూలంగా నశించకుండా తరువాతి సృష్టిలోకూడా అనుసరించి వస్తూండటంచేత ఆ సృష్టిప్రళయాలుకూడా అనుసరించే వస్తున్నవని, ఈ కారణంచేతనే అకృతాభ్యాగమం (చెయ్యని చేతలకి ఫలాన్ని అనుభవించటం), కృతవిప్రణాశం(చేసిన చేతలకి ఫలం లేకపోవటం) అనే దోషాలు కలగటం లేదనీ, ఈ నైమిత్తికసృష్టిప్రళయాలు బ్రహ్మకల్పాలు అనబడతాయని ఒక్కొక్క రాత్రింబగళ్ళ కాలాలలోకూడా వస్తున్నాయనిన్నీ, ఒక్కొక్క కల్పంలోనూ పూర్వకల్పాలవలెనే బ్రహ్మచేత సృష్టించబడుతున్నాయనిన్నీ ఈ శ్లోకంలో చూపుతున్నాడు.( **స ఏవాయం అవశః భూతగ్రామః(అహరాగమే) భూత్వా భూత్వా రాత్ర్యాగమే ప్రలీయతే; అహరాగమే ప్రభవతి**) అటువంటి ఈ కర్మవశమైన జీవరాసులు బ్రహ్మయొక్క పగటి ఆరంభాలలో మళ్ళీ మళ్ళీ సృష్టించబడి, రాత్రుల ఆరంభాలలో లయం మళ్ళీ మళ్ళీ పొందుతున్నవి. (**అవశః భూతగ్రామః**) 'అవశః' అని కర్మపరవశంగా చెప్పటంచేత భూతశబ్దం ఇక్కడ పంచభూతాలని చెప్పకుండా వెనుక చెప్పిన దేహేంద్రియాలతో నున్న జీవరాసులని చెప్తున్నది. (**అవశః భూతగ్రామః భూత్వా భూత్వా ప్రలీయతే**) కర్మవశమైన జీవరాసులు మరల మరల సృష్టించబడి, నశిస్తున్నాయి అని భావం. 'అవశః' అనే విశేషణం ఈ జీవరాసులు సృష్టిప్రళయాలకి విషయం కావటానికి కారణాన్ని చెప్తున్నదని అర్థం చెప్పటమే సరైనది గనుక, కర్మవశంకావటమే అవశశబ్దానికి అర్థంకావాలి. (**స ఏవాయం**) ప్రతికల్పమూ అవే జీవరాసులని మిగిలిన పూర్వకర్మలతో సృష్టిప్రళయాలకి విషయమౌతున్నాయని చెప్పటంచేత, కర్మవశ్యులైన జీవులు నిత్యమైనవారనిన్నీ, కర్మలుకూడా వెంట వస్తున్నాయనిన్నీ చూపబడుతున్నది. (**భూత్వా భూత్వా ప్రలీయతే**) అనటంచేత ఈ కర్మలు వెంటరావటంచేత, ఈ సృష్టిప్రళయాలు ఎడతెరిపి లేకుండా వెంటవెంటనే వస్తాయని తెలుపబడింది. దీనిచేత ఈ జీవరాసులు అనుభవించే సుఖదుఃఖాది ఫలములు ప్రతి ఒక్కొక్కటీ పూర్వకర్మఫలాలే అనికూడా తెలుపబడుతున్నది. దీనివలన "అకృతాభ్యాగమమ్" (చేయని చేతలకి ఫలాన్ని అనుభవించటం), "కృతవిప్రణాశం" (చేసిన చేతలకి ఫలం లేకపోవటము) అనే దోషాలు కలగవనీ సామాన్యవిధి తెలుపబడుతున్నది. (**అహరాగమే భూత్వా భూత్వా రాత్ర్యాగమే ప్రలీయతే; అహరాగమే ప్రభవతి**) అనటంచేత బ్రహ్మచేత అతడి రాత్రింబవళ్లనే కల్పాల్లో చేయబడే నైమిత్తికసృష్టిప్రళయాలే ఇక్కడ చెప్పబడుతున్నవనిన్నీ

**కాలవ్యవస్థయా మత్త ఉత్పత్తేర్మయి ప్రలయాచ్చోత్పత్తివినాశయోగిత్వమవర్జనీయమిత్యైశ్వర్యగతిం**

ఉక్తః। ఇదం చ నైమిత్తికప్రలయప్రతిపాదనం శ్రుత్యాదిసిద్ధప్రాకృతప్రలయస్యాప్యుపలక్షణమ్; తేన సత్యలోకవినాశసిద్ధిః; *ఆబ్రహ్మభువనాల్లోకాః(16) ఇతి హ్యుపక్రాన్తమిత్యభిప్రాయేణాహ-**తథే**తి। యద్వా రాత్ర్యాగమశబ్ద ఏవ బ్రహ్మణోన్తిమరాత్ర్యాగమమపి శక్త్యా సంగృహ్ణాతీతి భావః। తదేతత్సూచితమ్-**వర్షశతావసానరూపయుగసహస్రాన్త** ఇతి। తథా చాన్యత్ర స్మర్యతే-*నిజేన తస్య మానేన ఆయుర్వర్షశతం స్మృతమ్(వి.1.3.5) ఇతి। ఏవమహరాగమశబ్దోऽపి ప్రథమమహస్సంగృహ్ణాతి। పృథివ్యాదితత్త్వానామేవ విలయే తదారబ్ధానాం బ్రహ్మలోక బ్రహ్మశరీరబ్రహ్మాణ్డాదీనాం కా కథేత్యభిప్రాయేణ **పృథివీ**త్యాదిశ్రుతిరుదాహృతా। తమోవస్థాచిద్ద్రవ్యస్యైకీభావో హి పరస్మిన్నేవదేవే శ్రూయతే। అత్రాఽ అహం కృత్స్నస్య జగతః ప్రభవఃప్రలయః (7.6) ఇత్యాదికం హ్యుచ్యత ఇత్యభిప్రాయేణ -**మయ్యేవే**త్యుక్తమ్। ఏవం *యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్ (శ్వే.6.18), *ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానః (మహో.1.1) ఇతి క్రమేణ పునర్బ్రహ్మాదిసృష్టిః, పునశ్చ తత్ప్రలయ ఇత్యాదికమపి భావ్యమ్। ఈదృశస్సృష్టిప్రలయప్రతిపాదనస్య ప్రకృతోపయోగం దర్శయతి-

**'స ఏవాయం'** అనటంచేత వెనుకటి కల్పాలలోవలెనే తరువాతి కల్పాల్లోకూడా బ్రహ్మ సృష్టిస్తున్నాడనిన్నీ చూపబడుతున్నది.

"**ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినః**" అని వెనుకటి(16వ) శ్లోకంలో బ్రహ్మలోకమే నశిస్తుందనటంచేత ఇక్కడ బ్రహ్మయొక్క ప్రతిరోజూ, నడిచే సృష్టిప్రళయాలను చెప్పటం, శ్రుతి మొదలైన సమస్తశాస్త్రాల్లోనూ ప్రసిద్ధమైన ప్రాకృతసృష్టిప్రళయాలకిన్నీ ఉపలక్షణమనిన్నీ, దానివలన బ్రహ్మయొక్క సత్యలోకమూ, నశించేదే అని చూపబడుతున్నదని గ్రహించాలి. ఈవిధంగా ఉపలక్షణపద్ధతిలో ఈ విషయం చెప్పబడుతున్నదని చెప్పకుండా, 'రాత్ర్యాగమ" శబ్దమే బ్రహ్మయొక్క ఆయుస్సైన నూరుసంవత్సరాల చివరలోని వెయ్యియుగాల తరువాత కలిగే చివరి రాత్రిని తెలిపి, "**పృథివ్యప్సు ప్రలీయతే, ఆపస్తేజసి లీయంతే... మహానవ్యక్తే లీయతే, అవ్యక్తమక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే, తమః పరే దేవ ఏకీభవతి**" (సుబాల.2)[భూమి నీటిలో లయిస్తున్నది, నీరు తేజస్సులో లయాన్ని పొందుతున్నది, ... మహాన్ అవ్యక్తంలో లయిస్తున్నది, అవ్యక్తం అక్షరంలో అయాన్ని పొందుతున్నది, అక్షరం తమస్సులో లయిస్తున్నది, తమస్సు పరమాత్మతో ఒకటౌతున్నది] అని ఆ రాత్రిలో జరిగేదని శాస్త్రాల్లో ఘోషించబడే మహాప్రళయాన్ని చెప్పి, దానితో బ్రహ్మలోకంవలకూ ఉన్న లోకాలన్నీ నశించటం, బ్రహ్మయొక్క నాశమూ, ప్రత్యక్షంగానే చెప్పుతున్నదని గ్రహించవచ్చు. "**నిజేన తస్య మానేన ఆయుర్వర్షశతం స్మృతమ్। తత్ పరాఖ్యం తదర్ధం చ పరార్ధమభిధీయతే।**" (వి.పు.1.3.5) [ బ్రహ్మయొక్క రాత్రింబవళ్ళ పరిమితితో అతడికి నూరుసంవత్సరాలు ఆయుస్సుగా చెప్పబడుతున్నది. అదే "పరం" అనబడే కాలం. దానిలో సగమే పరార్ధం అనబడుతున్నది.] అని ఈ విషయం శ్రీ విష్ణుపురాణంలోకూడా చెప్పబడింది. వెనక ఎత్తుకొన్న శ్రుతిలో పృథివ్యాది అండకారణమైన భూతాలే లయాన్ని పొందుతున్నాయని చెప్పటంలో అండంలోపల ఉండే సత్యలోకాదులు నశించేవే అని చెప్పకుండానే తెలుస్తుంది. ఆ శ్రుతిలో 'తమస్' అనబడే మూలప్రకృతికి పరదైవతంతో ఏకీభావం(ఏకత్వం) చెప్పబడింది. ఆ పరదైవమే అన్నది '**అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా**"(7.6) [నేనే సమస్తలోకానికీ సృష్టిసంహారకారణం] అని కృష్ణుడు తెలిపేడు. ఈ చివరి శ్లోకంలో చెప్పబడిన అహరాగమశబ్దమూ, రాత్ర్యాగమశబ్దమూ బ్రహ్మయొక్క మొదటిపగటినీ చెప్పి "**యో బ్రహ్మాణమ్ విదధాతి పూర్వమ్** (శ్వే.6-18) [ఎవడు బ్రహ్మను మొదట సృష్టిస్తున్నాడో], "**ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః**" [మహో.1-1],[నారాయణుడొక్కడే ఉండెను బ్రహ్మగాని శివుడుగాని లేరు],"**నారాయణాత్ బ్రహ్మా జాయతే**" [నారాయణుడినుండి బ్రహ్మ సృష్టింపబడుతున్నాడు] ఇత్యాది శ్రుతులలో చెప్పబడే బ్రహ్మ మొదలైనవారి సృష్టి, మళ్ళీ వారి ప్రళయమూ వెంట వెంట నడుస్తూంటాయని చూపుతున్నవి. ఈవిధంగా ఈ లీలావిభూతిలోనున్న సమస్తపదార్థాలకున్నూ కాలావధి ఉన్నది గనుక, అవి నశించేవేనని తానొక్కడే నాశంలేనివాడనీ, తననుండే సృష్టించబడి నశించే సమస్తలోకాలకీ ఉత్పత్తివినాశాలు తప్పించలేనివనీ

ప్రాప్తానాం పునరావృత్తిరపరిహార్యా। మాముపేతానాం తు న పునరావృత్తిప్రసఙ్గః॥ **17-19** ॥

భా॥ అథ కైవల్యం ప్రాప్తానామపి పునరావృత్తిర్నవిద్యత ఇత్యాహ-

*పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః।*
*యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి॥* **20**
*అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్।*
*యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ॥* **21**

**ఏవ**మితి। సర్వేషు సృష్టిప్రలయప్రకరణేష్విదమేవ తాత్పర్యం భావ్యమ్। **మద్వ్యతిరిక్తస్య కృత్స్నస్యే**త్యనేన *అహం కృత్స్నస్య ఇతి ప్రాగుక్తం స్మారితమ్। ఉక్తం చ మోక్షధర్మేఽపి - *నిత్యం హి నాస్తి జగతి భూతం స్థావరజఙ్గమమ్। ఋతే తమేకం పురుషం వాసుదేవం సనాతనమ్॥ (347.32 ఇతి॥ 17-19 ॥

20,21.తా.చం॥ *పరః ఇత్యాదిశ్లోకద్వయస్యార్థమాహ-**అథే**తి। అయమభిప్రాయః-భగవన్తం ప్రాప్తానాం అపునరావృత్తిః ప్రాగేవోక్తా; అవ్యక్తాత్పరత్వేన నిర్దిష్టోఽక్షరశ్చ జీవ ఏవ భవితుమర్హతి, ఽఅపరేయమితస్త్వన్యామ్

ఐశ్వర్యగతిని పొందినవారికి పునరావృత్తి తప్పదనీ, తనను పొందినవారికి పునరావృత్తి కలిగే అవకాశం లేదనీ తెలుపటంద్వారా వెనుకటి(16వ) శ్లోకాన్నన్ని వివరించేడు. "**నిత్యం హి నాస్తి జగతి భూతం స్థావరజంగమమ్। ఋతే తమేకం పురుషం వాసుదేవం సనాతనమ్॥**" [భార.మోక్ష.347.32] [సనాతనుడై పురుషుడైన వాసుదేవుడు ఒక్కడు తప్ప, ఈ లోకంలోనున్న స్థావరజంగమాలలో ఏ పదార్థమూ నిత్యమైనది కాదు] అని ఈ విషయం మహాభారతంలో కూడా చెప్పబడింది. (పార్థ) నా మేనత్తకుమారుడవైన నువ్వు నశించే ఫలమైన ఐశ్వర్యాన్ని విడిచి, నశించని ఫలమైన నన్ను ఆశ్రయించవద్దా? అని భావం. 17,18,19

20,21 ప్రతిపదార్థం: *తస్మాత్ అవ్యక్తాత్* = 'అవ్యక్తము' అనబడు ఆ అచేతనతత్త్వముకంటెను *పరః* = మీది(గొప్ప)వాడై *అన్యః* = వేరొకరకమైనవాడై *భావః* = పదార్థమై *అవ్యక్తః* = (ఏ ప్రమాణముచేతను పూర్తిగా) తెలిసికొనుటకుసాధ్యముకానివాడును *సనాతనః* = నిత్యుడును *సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి యః* = కారణకార్యపదార్థములతోనున్న సమస్తమహాభూతములును, నశించునపుడు(వాటిలోనున్న కాలముకంటెను కూడ) నశించనివాడుగా ఎవరు ఉన్నాడో *సః* = ఆ ముక్తజీవుడే *అవ్యక్తః అక్షరః ఇత్యుక్తః* = అవ్యక్తము అనియు, అక్షరము అనియు చెప్పబడుచున్నాడు. *తం* = అతడిని *పరమాంగతిం* =చాల గొప్పదైన ప్రాప్యమని *ఆహుః* = (కైవల్యార్థులు) చెప్పుదురు. *యం*= ఎవరు అట్టి ముక్తస్వరూపమును *ప్రాప్య*= పొందిన పిదప *న నివర్తన్తే* = (కైవల్యార్థులు) పునరావృత్తిని పొందుటలేదో *తత్* = ఆ ముక్తస్వరూపము *మమ* = నాయొక్క *పరమం ధామ* = గొప్పదైన నియమనస్థాన మగును.

20,21-వ్యా: వెనుకటి అయిదు శ్లోకాలలో-తనకి నాశము లేదుగనుక తనని పొందినవారికి భగవదనుభవం నశించి సంసారానికి తిరిగి వెళ్ళటమనే పునరావృత్తి లేదనిన్నీ, "బ్రహ్మలోకంవరకూ ఉన్న ఐశ్వర్యాలన్నీ నశించిపోయేవే గనుక, వాటిని పొందినవారికి నా ఐశ్వర్యానుభవం పూర్తయి వేరొక అనుభవానికి తిరిగివెళ్ళటమనే పునరావృత్తి ఉంటుంది" అనిన్నీ చూపేడు. ఈ రెండు శ్లోకాల్లోనూ ప్రకృతినుండి తొలగిపోయి తన ఆత్మను అనుభవించే కైవల్యార్థికి, ఆ అనుభవానికి నాశం లేదుగనుక, వేరొక అనుభవానికి పోవటం అనే పునరావృత్తి లేదు అని చూపుతున్నాడు. ఇక్కడ పునరావృత్తిశబ్దానికి అన్ని స్థలాలకీ తగియున్న లక్షణాన్ని పరిశీలించాలి. "**పునరావర్తినః - వినాశినః**" అని భాష్యకారులు 19వ శ్లోకభాష్యంలో సాధించినందున, ఒక అనుభవం పూర్తి అయి, అక్కడనుండి, క్రింది, లేక మీది లోకాలకు పోయే అన్నిస్థానాలలోనూ పునరావృత్తి శబ్దప్రయోగం చేయవచ్చు అని తెలుస్తున్నది. "**ఇంద్రలోకాత్ పరిభ్రష్టో మమ గేయపరాయణః। ప్రముక్తః సర్వసంసారైః మమ లోకం చ గచ్ఛతి॥**" (వరాహపు.139.98) (కైశికమా-5) [ఇంద్రలోకంలోనున్నంతవరకూ నన్ను పాడటమే పనిగా గలవాడు, అక్కడినుండి క్రిందకి పడినతరువాత సంసారసంబంధంలోంచి పూర్తిగా విడిపడినవాడై నా లోకాన్ని పొందుతున్నాడు] అని పురాణంలోనూ, "**ప్రచ్యుతో**

(7.5) ఇత్యాది ప్రత్యభిజ్ఞానాత్; వక్తవ్యా చ కైవల్యార్థినామవరోహాభావాదపునరావృత్తిః; అత ఏవ తత్పరమేవేదం శ్లోకద్వయమ్-ఇతి। అవ్యక్తస్యైవ పూర్వప్రకృతత్వాత్, అత్రాప్యవ్యక్తాదిత్యేవ పదచ్ఛేదః। తస్య చాపేక్షయా పరశబ్దా-

---

వా ఏషోస్మాల్లోకాదాగతో దేవలోకమ్"(యజుర్వే. 6. 1. 1. 5)[ఈ లోకంనుండి జారిపోయి దేవలోకానికి వచ్చినవాడు] అని శ్రుతిలోకూడా క్రిందిలోకాలనుండి మీదిలోకాలకు పోవటంకూడా భ్రంశం అనిన్నీ చ్యుతి అనే జారటం అనే చెప్పబడినట్లు నశించే లోకాల్లో ఒక అనుభవాన్ని పూర్తిచేసుకొని దానికంటే క్రిందిదో మీదిదో మరొకలోకానికి పోయే అన్ని ప్రదేశాలనుండీ పునరావృత్తిశబ్దం ఇక్కడ ప్రయోగించబడినదిగా గ్రహించబడవలెను. అలా తీసికొనకపోతే, ఎన్నోవిధాలైన హెచ్చుతగ్గులుగల ఐశ్వర్యగతులన్నీ పునరావృత్తిగలవేనని వెనుకటి శ్లోకంలో కృష్ణుడు సాదించినదానిని నిరూపించలేక పోవుదుము. ఇట్లు కైవల్యార్థికి పునరావృత్తి లేదు అఇ ఇక్కడ చెప్పబడటంనుండి అతడు తన అనుభవాన్ని పోగొట్టుకొని అక్కడికంటే క్రిందదైన ఐశ్వర్యానుభవానికో దానికంటే గొప్పదైన భగవదనుభవానికో పోవటంలేదని స్పష్టమగుచున్నది. "ఏడునిలత్తిల్...వరంబొళివన్దు ఒల్లైక్కూడుమినో"(తిరుప్పల్లా. 4) అనే పాశురంలో వీరికి తరువాత ఎప్పటికీ భగవదనుభవం లేకపోతుందని భావించే, "సూక్ష్మశరీరం వదలటానికి పూర్వం ఆత్మానుభవమాత్రము అనుభవించుట" అనే హద్దును వదలి వచ్చి చేరండి" అన్నారు పెరియాళ్వారు. "అఱ్ఱతు పఱ్ఱెనిల్ ఉఱ్ఱతు వీడుయిర్- బాహ్యవిషయసంగము వదలిపోయినచో ఆత్మ మోక్షమును పొందినది" (తి.వా.మొ. 1. 2. 5) అని విషయములమీది సంగం వదలిపోయినట్లైతే కైవల్యమోక్షము లభిస్తుంది అన్న నమ్మాళ్వారు, "శెఱ్ఱతు మన్నుఱిల్ అఱ్ఱిఱై పఱ్ఱే- ఆ ఆత్మప్రాప్తి అనే మోక్షాన్ని జయించి(దానిని వదలి) స్థిరమైనవిధంగా భగవద్విషయాన్ని చేరాలని అనుకొన్నచో, ఇతరసంగాన్ని వదలి సర్వేశ్వరుడిని ఆశ్రయించు"(తి.వా.మొ. 1. 2. 5) అని ఆ మోక్షాన్ని వదలి స్వరూపప్రాప్తమైన ఫలాన్ని పొందగోరినట్లైతే, సర్వేశ్వరుడిని భోగ్యంగా ఆశ్రయించి విషయాలలో సంగాన్ని ఛేదించుకొనండి" అన్నారు. పైగా, 'తానే తానే యానాలుమ్- కేవలాత్మానుభవం పొందిననూ"(తి.వా.మొ. 8. 10. 2) అనే పాశురంలో రెండుసారులు తానే అని సాయించటంచేత ఇతడికి ఐశ్వర్యానుభవం, పరమాత్మానుభవం అనేవి లేవు అని చూపేరు, "కుఱుకా నీళా ఇఱుతికూడా ఎనెయూళ్ శిఱుకా పెఱుకా అళవిలిన్బమ్- స్వరూపగతమైన సంకోచవికాసాలు లేకనే నశించిపోకుండా నిత్యము గనుక, సర్వకాలమూ వృద్ధిక్షయములులేక స్వభావతః పరిచ్ఛేద రహితమైన ఆత్మానందము" (తి.వా.మొ. 6. 9. 10), అనే పాశురంలో ఈ కైవల్యానుభవానికి ఎటువంటి నాశమూలేదు అని చూపేరు. "యాతుమిల్లై మిక్కతనిల్ ఎన్జెన్తతు కరుతి కాతుశెయ్‌వాన్ కూతు శెయ్‌తు కడముఱైవాళ్‌క్కైయుమ్ పోమ్- ఏదియు లేదు దానికంటే ఎక్కువప్రయోజనము ఏదియు లేదు,అని పలుసారులు ఆ ఐశ్వర్యకైవల్యములను అనుసన్ధానము చేసి;- చెవికి కుండలములను పెట్టుటకు చేసిన రంధ్రమును పెద్దదిగా చేయబోయి ఆ రంధ్రమును పూర్తిగ చీరివేసినట్లు, ఉన్న ప్రయోజనముకూడ నశించిపోవును అంతియే." (తి.వా.మొ. 9. 1. 9) అనే పాశురంలో "కడముఱైవాళ్‌క్కైయుమ్- ఉన్నప్రయోజనంకూడా" అన్నపదంతో ఇతడికి సంసారజీవనమూ, భగవదనుభవజీవనమూ అనే రెండూ పోతాయి అని చూపించేరు. వీరు భగవానుడినుండి ఎప్పటికీ భగవదనుభవంలేకుండా విడిపోతారు అని తెలిసేటట్లు "విడై కొళ్వార్-శెలవు తీసికొనేవారు"(మొ.తి.అం. 26) అని వీరికి పేరు పెట్టేరు పొయ్‌కై ఆళ్వారు. ఇటువంటి విశ్లేషం వీరికున్నందున ఈ మోక్షం ఆత్మవినాశతుల్యమని "ఇఱప్పతఱ్కే ఎణ్ణాతు- మరణాన్ని తలుచుకొనకుండా" అని తిరుమంగై ఆళ్వారు సాదించేరు. ఇక్కడ గీతలోనూ భాష్యంలోనూ దీనిని ప్రకృతిసంబంధం తొలగిన మోక్షంగానే చెప్పటంచేత, మోక్షంలో సాధనానుష్ఠానం చేసి మీదికి పోయే మార్గంలేక ఈ అనుభవం నిత్యం అన్నది గీతకూడానని భాష్యం సేవించినవారికి స్పష్టంగా తెలుస్తుంది. ఈ రెండు శ్లోకాల్లోనూ నాశం లేకపోవటంతో అపునరావృత్తిని నిరూపించటం దీన్ని దృఢపరుస్తున్నది. ఈ రెండు శ్లోకాలూ కైవల్యార్థిని గురించినవే అని ఎలా నిర్ణయించటం అంటే 15,16వ శ్లోకాల్లో భగవానుడిని పొందేవారికి పునరావృత్తి ఉండదని చెప్పబడింది. 16నుంచి 19వ శ్లోకంవరకూ ఐశ్వర్యార్థికి పునరావృత్తి ఉన్నది అనిచెప్పబడింది. ఈ ప్రకరణంలో ప్రస్తావించబడే ముగ్గురు అధికారులలో మిగిలిన కైవల్యార్థిని గురించినదిగానే ఈ రెండు శ్లోకాలూ ఉన్నాయనటం ఉచితం. ఇక్కడ అవ్యక్తంకంటే మీదివాడు అనిన్నీ, 'సమ్మభూతాలూ నశించినా ఇతడు నాశం లేనివాడు" అని చెప్పబడేవాడు జీవుడే

**భా॥ తస్మాదవ్యక్తాత్ – అచేతనప్రకృతిరూపాత్ పురుషార్థతయా పరః– ఉత్కృష్టో భావోऽన్యః– జ్ఞానైకాకారతయా తస్మాద్విసజాతీయః, అవ్యక్తః– కేనచిత్ప్రమాణేన న వ్యజ్యత ఇత్యవ్యక్తః, స్వసంవేద్య–**

న్యశబ్దాభ్యామప్యన్వయః। తత్రచ పౌనరుక్త్యవ్యుదాసాయోత్కృష్టత్వాభిధానముఖేన పురుషార్థరూపత్వపరః పరశబ్దః। తత ఏవ చ స్వరూపభేదస్య సిద్ధత్వాదన్యశబ్దః ప్రకారాన్యత్వపరః। స చ ప్రకారభేదశ్చేతనత్వరూప ఏవ ప్రమాణసిద్ధ ఇత్యభిప్రాయేణాహ-**తస్మా**దితి। భావశబ్దోऽత్ర పదార్థమాత్రవాచీ। వ్యక్తః ఇతి పదచ్ఛేదో న యుక్తః, అవ్యక్తోऽక్షరః ఇత్యత్రైవాభిధానాత్; దుర్గ్రహే చ జీవే వ్యక్తశబ్దప్రయోగానుపపత్తేరిత్యభిప్రాయేణాహ-**కేనచి**దితి। నను జీవస్యా-వ్యక్తత్వముక్తం, ప్రత్యక్షానుమానాగమైర్యథాసంభవం తద్వ్యక్తేః, అన్యథాస్వపుష్పత్వప్రసఙ్గాదిత్యత్రాహ-**స్వసంవేద్యే**తి। ప్రమాణాన్తరాణి హి సాధారణ్యేన తత్ప్రతిపాదకానీతి భావః। నిత్యత్వే ద్వితీయాధ్యాయోక్తహేతు-స్మారణమ్ **ఉత్పత్తివినాశానర్హతయే**తి। భూతశబ్దోऽత్ర మహాభూతపరః, తద్వినాశేऽప్యాత్మస్థితివచనేన నిత్యత్వస్యానాయాసలాభాత్। తత్ర సర్వశబ్దాభిప్రాయవశాదేవ సకారణత్వం సకార్యత్వం చ సిద్ధమిత్యభిప్రాయే-ణాహ-**వియదాదీ**తి। ప్రసక్తో హినాశో జీవే నిషేధః; ప్రసజ్గశ్చాత్ర నశ్యత్పదార్థానుప్రవేశవశాత్; యథా తిలేషు

కావాలి. 2వ అధ్యాయంలోకూడా ఈ గొప్పతనాలు జీవుడికే చెప్పబడ్డాయి. కనుక, ఈ రెండు శ్లోకాలూ జీవుడి నిష్కృష్టస్వరూపానుభవమనే కైవల్యానుభవాన్ని గురించినవే కావాలి.

(**తస్మాత్ అవ్యక్తాత్ పరః**) వెనుకటి శ్లోకాల్లో నశించి నశించి సృష్టించబడుతున్నదని చెప్పబడిన అచేతనమైన మూలప్రకృతికంటే ఉత్తమమైనవాడు. అవ్యక్తం అనబడే మూలప్రకృతిని గురించే వెనకటి శ్లోకాల్లో ప్రస్తావం వచ్చింది గనుక, ఇక్కడ వ్యక్తాత్ అని పదం విడదీయకుండా అవ్యక్తాత్ అని పదాన్ని విరిచి, ఆ మూలప్రకృతిని చెప్పుతున్నట్లే అర్థం చెప్పాలి. (**పరః అన్యః భావః అవ్యక్తః**) మీదివాడును, వేరైనవాడును అయిన పదార్థం అవ్యక్తమనబడే ముక్తజీవుడు. "**తమాహుః పరమాం గతిమ్**" అని పురుషార్థాన్ని చెప్పేస్థలంగనుక, అవ్యక్తం అనబడే అచేతనమైన మూలప్రకృతికంటే ఉత్తమమైన పురుషార్థమైన ముక్తజీవుడు అనేవిషయాన్ని "**పరః**" అనే పదమూ అచేతనమైనదానికంటే చాలా భిన్నమైన చేతనజాతికి చెందినవాడు అని "**అన్యః**" అనేపదమూ చూపుతున్నాయి గనుక, ఈ పదాల్లో పునరుక్తి లేదు. (**అవ్యక్తః**) ఏ ప్రమాణంచేతనూ పూర్తిగా తెలుసుకొనసాధ్యంకాని వాడును, తనంతట తానునుభవించి తెలిసికొనదగిన స్వభావములు గల జీవుడు. తరువాతి శ్లోకంలో ఇతడినే అనువదించేటప్పుడు "**అవ్యక్తోऽక్షర ఇత్యుక్తః**" అనటంచేతనూ, తెలిసికోవటానికే దుస్సాధ్యమైన జీవస్వరూపాన్ని "**వ్యక్తః**"(తెలిసికొనటానికి సులభమైనవాడు) అనేది కుదరదు గనుకనూ, ఇక్కడ కూడా "**వ్యక్తః**" అని పదాన్ని విడదీయకుండా '**అవ్యక్తః**' అనే పదచ్ఛేదం చేయాలి. ప్రత్యక్షంచేతనూ, అనుమానం చేతనూ, శబ్దప్రమాణమైన శాస్త్రంచేతనూ తెలిసికొనదగిన జీవుడిని "తెలిసికొనటానికి దుస్సాధ్యుడు" అనే అర్థంగల అవ్యక్తశబ్దంచేత ఎలా చెప్తారు? తెలిసికొనటానికే సాధ్యంకానివాడు అంటే, ఆకాశపుష్పంవలె లేని పదార్థం కావలసివస్తుందేమో అంటే ఇతడి ఏకత్వం, నిత్యత్వం, జ్ఞానత్వం(జ్ఞానమైయుండటం), మొదలైన ఏకైకలక్షణాలను తనకు తానే అనుభవించి తెలిసికొనవలెనే తప్ప, ఏ ప్రమాణంచేతనూ పూర్తిగా తెలిసికొనటానికి సాధ్యంకాదు అని భావంగనుక '**అవ్యక్తః**' అనటంలో దోషం లేదు. (**సనాతనః**) రెండవ అధ్యాయంలో చెప్పబడిన ఉత్పత్తివినాశాలు అనేవాటికి యోగ్యతయే లేదుగనుక అని యున్నవాడు. (**యః సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి**) ఆకాశం మొదలైన సమస్తభూతాలూ కారణాలైన మహాన్ ఇత్యాదులతోనూ, కార్యపదార్థాలైన లోకాలతోనూ నశించిపోయేటప్పుడు వాటిలోనున్నప్పటికీ, ఏది నశించదో. "**యః**" అని జీవుడిని చెప్పటంవలన భూతశబ్దం జీవరాశులని చెప్పకుండా, ఆకాశాది పంచమహాభూతాలను చెప్పుతున్నది. '**సర్వేషు**' అని ఆ భూతాలకారణాలైన మహాన్ ఇత్యాదులనూ, కార్యాలైన లోకాలనూ చెప్పుతున్నది. లోకంలో సాధారణంగా నువ్వులు మొదలైన వస్తువులు అగ్నిచేత నశించిపోయినపుడు వాటిలోనుండే తైలాదులు కూడా నశించిపోవటం చూస్తున్నాం. ఇక్కడ అట్లుకాకుండా, ఈ నశించే పదార్థాలమధ్యని ఉన్నప్పటికీ జీవులు నశించరని భావం. ఈవిధంగా ప్రాకృతపదార్థాలలో ఉన్న కాలంలోనే, అవి నశించినప్పుడుకూడా నశించని ఈ జీవుడు, ప్రకృతిమండలాన్ని దాటి పోయి స్వరూపావిర్భావాన్ని పొందినపుడు – అంటే కైవల్యస్థానంలో– నశించటానికి అవకాశమే లేదు అని తెలిపేది అని భావం. తరువాతి శ్లోకంలో "**యం ప్రాప్య న నివర్తన్తే**" అని

**స్వాసాధారణాకార ఇత్యర్థః; సనాతనః- ఉత్పత్తివినాశానర్హతయా నిత్యః, యస్సర్వేషు వియదాదిభూతేషు సకారణేషు సకార్యేషు వినశ్యత్సు తత్ర తత్ర స్థితోఽపి న వినశ్యతి; సోఽవ్యక్తోఽక్షర ఇత్యుక్తః *యే**

---

దహ్యమానేషు తదనుప్రవిష్టం తైలమపి దహ్యతే; తతశ్చ సర్వేషు భూతేషు నశ్యత్స్విత్యస్యైవ సామర్థ్యలబ్ధముక్తం **తత్ర తత్ర స్థితోఽపీ**తి। *యస్స సర్వేష్విత్యత్ర స ఇత్యస్య ప్రయోజనమాన్ద్యాద్యుత్తరత్రాపేక్షితత్వాచ్చ **సోఽవ్యక్తోఽక్షర** ఇత్యన్వయ ఉక్తః; యద్వాఽయమధ్యాహారః। ఉక్త ఇత్యస్య కుత్రేత్యాకాంక్షాయామాహ-**యే త్వి**తి। అనయోః ప్రకరణయోరక్షరశబ్దస్య జీవవిషయత్వం తత్రైవ వ్యక్తమ్ ఉత్తమః పురుషస్త్వన్యః(15.17) ఇత్యాది భేదవ్యపదేశాత్। అతోఽత్రాప్యధ్యాయే *అక్షరం బ్రహ్మ పరమమ్(3) *అవ్యక్తోఽక్షరః ఇత్యక్షరశబ్దాభ్యాం పరిశుద్ధ జీవ ఏవ వ్యపదిశ్యతే। యే త్విత్యత్రాక్షరావ్యక్తశబ్దయోర్ద్వయోరపి ప్రయోగాదత్రాపి *అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః ఇతి తదుభయనిర్దేశాచ్చతత్ప్రత్యభిజ్ఞాసిద్ధేరితి భావః। నను కథం వక్ష్యమాణప్రకరణస్థమత్ర *ఉక్తః ఇత్యనేనాన్వితతయోపాదీయతే? ఇత్థం- తత్తత్ప్రకరణోపబృంహణీయశ్రుత్యభిప్రాయేణ తదుపాదానాత్, *నిహతాఃపూర్వమేవ(గీ.11.33) ఇతివత్స్వసఙ్కల్పాద్వాహోద్వా ఇతి। *ఆహురిత్యత్ర కర్త్రపేక్షాయాం *యదక్షరం వేదవిదో వదన్తి(11) ఇతి ప్రసక్తముచితం చ కర్తృవిశేషమాకృష్యాహ-**తం వేదవిద** ఇతి। *స యాతి పరమాం గతిం(13) ఇతి సామాన్యనిర్దేశ ఏతేన విశేషిత ఇతి దర్శయతి-**అయమేవ యః**

---

కైవల్యమోక్షాన్ని పొందినవానికికూడా ఆ అనుభవం తరిగిపోయి, వేరొక అనుభవానికి పోవటం అనే పునరావృత్తి లేదు అని చెప్పటానికి ఇది కారణమౌతుంది. (**సః అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః**) ఆ స్వస్వరూపావిర్భావం పొందిన ముక్తజీవుడే "అవ్యక్తం" అనీ, "అక్షరమ్" అనీ నాచేత చెప్పబడుతున్నాడు. ఎక్కడ? అంటే, "**యే త్వక్షరం అనిర్దేశ్యం అవ్యక్తం పర్యుపాసతే**"(12-3) [దేవాది దేహాలని చెప్పే శబ్దములచేత తెలుపబడేవాడు కాదనిన్నీ(అవ్యక్తుడున్ను) జ్ఞానంలోనూ ఎక్కువతక్కువలు లేనివాడు గనుక 'అక్షరం' అనబడేవాడును అయిన (ప్రకృతిసంబంధం తొలగిపోయిన), కేవలాత్మస్వరూపాన్ని ఎవరు ఉపాసిస్తారో] "**కూటస్థోఽక్షర ఉచ్యతే**"(15.16) [కూటస్థుడు అని చెప్పబడుతున్నాడు] ఇత్యాదిస్థలాల్లో చెప్పబడుతున్నవాడు అని భావం. ఈస్థలాల్లో 'అక్షరం' అనబడేవాడు ముక్తజీవుడే అన్నది ఆయా ప్రకరణాల్లోనే తెలుస్తుంది. కనుకనే ఈ అధ్యాయంలోకూడా "**అక్షరం బ్రహ్మ పరమమ్**' అని మూడవ శ్లోకంలోనూ, "**అవ్యక్తోఽక్షరః**" అని ఈ శ్లోకంలోనూ అక్షరశబ్దంచేత చెప్పబడేవాడు ప్రకృతివినిర్ముక్త ముక్తపురుషుడని గ్రహించటమే తగినది. తరువాత వచ్చే అధ్యాయంలో "**యే త్వక్షరం....అవ్యక్తమ్**"(12.3) అని చెప్పబోయేదానిని "**అవ్యక్తోక్షర ఇత్యుక్తః**" అని ఇక్కడ ఏవిధంగా అనువదించ సాధ్యం? అంటే ఉపబృంహణమైన ఆ శ్లోకానికి మూలమైన శ్రుతిని మనసులో ఉంచుకొని అనువదించవచ్చును. లేదా, "**నిహతాః పూర్వమేవ**"(11.33) అని తన సంకల్పంచేత శత్రువులందరూ ఇదివరకే నశింపచేయబడినట్లు చెప్పినట్లు తన సంకల్పంచేత గీతని పూర్తిగా ఇదివరకే సిద్ధపరచుకొని చెప్పినట్లుగాకూడా చెప్పవచ్చును. (**తమాహుః పరమాం గతిం**) ఆ ముక్తజీవుడినే ఉత్తమమైన ప్రాప్యంగా కేవలాత్మానుభవాన్ని కోరే వేదవిదులు చెప్తున్నారు. ఐశ్వర్యార్థికో, భగవానుడిని కోరినవాడికో ఇతడు పరమప్రాప్యుడు కాదుగనుక, "**యదక్షరం వేదవిదో వదన్తి**"(8.11) అనే శ్లోకంలో చెప్పబడిన కైవల్యార్థులైన వేదవేత్తలే ఇక్కడ "ఆహుః"(చెప్పుచున్నారు) అనే పదానికి మూలస్థానం కాదగినవారు. ఈ ఆత్మకైవల్యానికి మించిన భగవదనుభముంటూండగా, దీనిని **పరమా గతిః** (తనకంటే గొప్పదిలేని ప్రాప్యం) అనవచ్చా? అంటే, (**తమాహుః**). వారు దీనినే తమకు సాటిలేని ప్రాప్యంగా భావించి చెప్పుతున్నారు గనుక వారి దృష్టిలో ఇది సాటిలేని ప్రాప్యమగుచున్నది. దాసుల భావనని తెలిసికొని కార్యం చేసేవాడుగనుక, '**స యాతి పరమాం గతిమ్**"(8.13) అని వారి భావనలో పరమాగతియైన ఈ మోక్షాన్నే వారికి ఇస్తున్నట్లు కృష్ణుడుకూడా చెప్తున్నాడని గమనించదగును. "**పరమాం గతిం**" అనే శబ్దం రెండు శ్లోకాల్లోనూ ప్రయోగించబడటంనుండిన్నీ, అక్కడ చెప్పబడిన కైవల్యనిష్ఠులను గురించినవే ఈ రెండు శ్లోకాలూనని స్పష్టం. ఈవిధంగా "**పరమా గతిః**" అనే శబ్దాన్ని ప్రయోగించటం వారి భావనలోనేతప్ప తన భావన కాదు. తన భావనలో జీవుడికి సాటిలేని ప్రాప్యంగా తనని పొందటమే అనేవిషయాన్ని 15వ శ్లోకంలో

**త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే (12.3), *కూటస్థోక్షర ఉచ్యతే(15.16) ఇత్యాదిషు; తం వేదవిదః పరమాం గతిమాహుః। అయమేవ *యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాంగతిమ్**

**ప్రయాతీ**త్యాదినా। యద్వా అత్ర *తమాహుః పరమాం గతిమితి నిర్దేశః *స యాతి పరమాం గతిమ్ (13) ఇతి పూర్వోక్తప్రత్యభిజ్ఞాపనార్థ ఇతి భావః। తత్రాక్షరపరమగతిశబ్దయోః ప్రయోగయోగ్యతాం దర్శయతి-**ప్రకృతీ**తి। అనివృత్తిహేతుత్వేనాయమర్థ ఉక్త ఇత్యభిప్రాయేణ **ఏవంభూతం స్వరూపేణావస్థితమి**త్యుక్తమ్।

"పరమాం సంసిద్ధిమ్" అనే పదాలను ప్రయోగించటంద్వారా స్పష్టపరిచేము. "యదక్షరం"(8.11) అని అక్కడనూ, "అవ్యక్తోక్షరః" అని ఇక్కడా జీవుడి ముక్తస్వరూపాన్నిబట్టియే చెప్పటంచేతనూ, రెండుస్థలాలలోనూ దానిని పరమగతి(పరమప్రాప్యం) అనటంచేతనూ, ప్రకృతిసంసర్గం పూర్తిగా తొలగిపోయి, తన స్వరూపావిర్భావం కలిగిన జీవస్వరూపాన్ని పొందటమే ఇక్కడ ఈ కైవల్యార్థికి పరమప్రాప్యం అని తెలుస్తున్నది. ఈ ప్రకృతిమండలంలో ఉన్నంతవరకూ ఇతడికి సూక్ష్మశరీరం తొలగదుగనుకనూ, ఈ ప్రకృతిమండలానికి మీది హద్దుగా పరమపదానికి క్రింది హద్దుగనూ ఉండే విరజానదిలో మునగగానే జీవుడికి సూక్ష్మశరీరం తొలగుతున్నదని శాస్త్రసిద్ధంగనుకనూ, ఈ కైవల్యానుభవం ఇతడికి విరజానదికి ఆవలి ఒడ్డున నిత్యవిభూతిలోనున్న ఒక స్థానంలోనే ఉన్నదని తెలుస్తుంది.

"విరజాపరమవ్యోమ్నో ర్మధ్యన్తరం కేవలం స్మృతమ్। తత్స్థానముపభోక్తమవ్యక్తబ్రహ్మసేవినామ్॥
స్వాత్మజానన్దసుఖదం కేవలం పరమం పదమ్। నిఃశ్రేయసం చ నిర్వాణం కైవల్యం మోక్ష ఉచ్యతే॥

(పద్మపురాణం-పూనా ఆనందాశ్రమప్రతి-ఉత్తరఖండం 256.7.8)

[విరజానదికీ,(పరమాత్మని అనుభవించేవారు ఉండే) మధ్యనున్నది 'కేవలస్థానం' అనబడుతున్నది. "అవ్యక్తబ్రహ్మం" అనబడే ఆత్మను అనుభవించేవారు ఆ స్థానంలో ఉంటూనే అనుభవించవలెను. తన ఆత్మను అనుభవించటంచేత కలిగే ఆనందాన్ని కలిగించేదై(అందుచేతనే కైవల్యార్థులకు) పరమప్రాప్యమైయున్నది కేవలస్థానము. నిఃశ్రేయసం, నిర్వాణం అనే మోక్షాన్ని చెప్పే పదాలతో ఆ కైవల్యమోక్షమూ చెప్పబడుతున్నది.] అని ఈ స్థానం పాద్మపురాణంలో స్పష్టంగా చూపబడింది. ఈ పాద్మపురాణవచనాన్నీ దృష్టిలో ఉంచుకొనియే "ముక్తానాం పరమాగతిః" అన్నప్పుడు సహస్రనామభాష్యంలో "పరమేతి విశేషణేన ముక్తానామేవ కేషాఞ్చిదర్వాచీనా గతిర్గమ్యతే...కైవల్యలక్షణా... సంసార పరమపదయో ర్మధ్యే తేషాం స్థానం చ" [పరమా అని గతిశబ్దానికి విశేషణం ఉన్నదిగనుక, ముక్తులలోనే కొందరికి తక్కువగతియైన కైవల్యమోక్షం కలుగుతుందని తెలుపబడుతున్నది సంసారానికీ పరమపదానికీ మధ్యను వారికి స్థానమూ చెప్పబడింది] అనిభట్టరువారు సాదించేరనిన్నీ స్పష్టంగా తెలుస్తున్నది. ఈ పాద్మపురాణవచనంలో 'పరమవ్యోమ" శబ్దంచేత చెప్పబడేది సంసారమండలంలోనున్న కార్యవైకుంఠం అని చెప్పవచ్చేమో? అంటే, పాద్మపురాణంలో "త్రిపాద్విభూతేర్లోకాస్తు అసంఖ్యాః పరికీర్తితాః" (పా.పు. 256.1) [త్రిపాద్విభూతిలోనున్న లోకాలు లెక్కకు మించినవిగా చెప్పబడుతున్నాయి.] అని ఆరంభించి త్రిపాద్విభూతి అనబడే శుద్ధసత్త్వమయమైన లోకాన్ని వర్ణించనారంభించి అందులో విరజని ఆనుకొనియున్న కైవల్యస్థానాన్ని మొదట వెనుక ఎత్తుకొన్న శ్లోకాల్లో వర్ణించి,

మహాత్మానో మహాభాగా భగవత్పాదసేవకాః। తద్విష్ణోః పరమం ధామ యాన్తి బ్రహ్మసుఖప్రదమ్॥(256.9.10)

[భగవానుడికి పాదాన్తరంగకైంకర్యం చేసే మహాభాగ్యశాలులు బ్రహ్మానుభవాన్ని ప్రసాదించే విష్ణువుయొక్క పరమపదాన్ని పొందుతారు] అనిఆరంభించి తరువాతనున్న పరమపదాన్ని వర్ణించి

తన్మధ్యే నగరీ దివ్యా సాయోధ్యేతి ప్రకీర్తితా। మణికాఞ్చనచిత్రాఢ్యప్రాకారై స్తోరణై ర్వృతా॥
చతుర్ద్వారా సమాయుక్తా తుఙ్గగోపురసంవృతా। చండాదిద్వారపాలైస్తు కుముదాద్యైః సురక్షితా॥
తన్మధ్యే అష్టదళం పద్మం ఉదయార్కసమప్రభమ్। తన్మధ్యే కర్ణికాయాం తు సావిత్ర్యాం శుభదర్శనే ॥
ఈశ్వర్యా సహ దేవేశ స్తత్రాసీనః పరః పుమాన్॥ (256.11..26)

[సుందరుడా! ఆ పరమపదం మధ్యన "అయోధ్యా" అని శ్రుతుల్లో చెప్పబడే దివ్యనగరం, బంగారం, మణులు

**(8.13) ఇత్యత్ర పరమగతిశబ్దనిర్దిష్టోఽక్షరః ప్రకృతిసంసర్గవియుక్తస్వరూపేణావస్థిత ఆత్మేత్యర్థః। యమేవంభూతం స్వరూపేణావస్థితం ప్రాప్య న నివర్తన్తే; తన్మమ పరమం ధామ-పరం నియమనస్థానమ్।**

తద్ధామ పరమం మమ ఇతి సంబన్ధమాత్రవిధానస్య ప్రాగేవ సిద్ధేః స్థానస్య చ స్థానిసాపేక్షత్వనియమాత్ *య ఆత్మని తిష్ఠన్(శత.మాధ్య.14.6.5.30) ఇత్యాద్యుక్తమధిష్ఠేయం స్థానపర్యాయం ధామశబ్దేన వివక్షితమిత్యాహ-**నియమనస్థాన**మితి అత్ర కిమపరం నియమనస్థానం యద్వ్యవచ్ఛేదాయ పరమశబ్ద ఇత్యత్రాహ-**అచేతనే**తి। అత్ర పరమధామత్వవ్యపదేశాత్పరిశుద్ధాత్మవిషయం సిద్ధమ్; తతశ్చాశుద్ధో జీవోఽప్యపర ఏవ వివక్షిత ఇత్యాహ-**తత్సంసృష్టే**తి। యది ముక్తోఽపి పరమాత్మపరతన్త్రః, తర్హి స్వతన్త్రేణ పరమాత్మనా పునరపి సంసారగర్తే ప్రక్షిప్యేతేత్యత్రాహ-**తచ్చే**తి। అయం భావః-అవిద్యాదిర్హి సంసారకారణమ్, న తు పారతన్త్ర్యమ్; అవిద్యాదేశ్చ ప్రక్షయాదీశ్వరకారుణ్యాదీనాం చ స్వాభావికత్వాన్న ముక్తస్య సంసారగన్ధ ఇతి। యద్వా న కేవలం

నిండిన ప్రాకారాలతో గోడలతో, తోరణాలతో చుట్టబడియున్నదై, నాలుగు ద్వారాలనుగలదై, ఉన్నతమైన గోపురాలు గలదై, చండాది ద్వారపాలకులచేతనూ, కుముదాది భవనపాలకులచేతను రక్షించబడునదిగా ప్రకాశిస్తున్నది.... దాని మధ్యను అష్టదళములుగలదీ, ఉదయసూర్యునివలె ప్రకాశిస్తున్న తామరపుష్పమున్నది. దాని మధ్యన గాయత్రీస్వరూపమైన కర్ణికలో ఈశ్వరియైన లక్ష్మీదేవితోకూడ నిత్యసూరినాథుడైన పరమపురుషుడు వేంచేసియున్నాడు] అని పరవాసుదేవుడు వేంచేసియుండే తిరుమామణిమంటపంవరకూ సమస్తమూ ఆ అధ్యాయంలో విస్తారంగా వర్ణించబడి యుండటం తెలిసినవారివద్ద ఈవిధమైన వితండవాదం నడవదు. ఈ వాదాన్ని తప్పించటానికి భట్టర్ వారు "విరజా పరమపదయోర్మధ్యే" అని సాదించకుండా, "సంసారపరమపదయోర్మధ్యే" అని సంసారమండలం నిత్యవిభూతిలోనే విరజకి ఆవలి ఒడ్డున ఉన్నది అని అవిచాల్యంగా స్పష్టంచేసేరు. ఇక, ఈ విధంగా స్వరూపావిర్భావం పొంది నాశంలేని అనుభవంగల ముక్తులు వసించే మోక్షస్థానంగనుక, ఈ స్థానానికీ, ఇందులో పొందే అనుభవానికీ ఎప్పటికీ నాశం లేదని ఇక పై చూపబడుతున్నది. (యం ప్రాప్య న నివర్తన్తే) ఏ ఆత్మానుభవాన్ని పొందినవారును దానికి నాశరూపమైన పునరావృత్తిని పొందటం లేదో; దీనికి క్రిందిదైన సంసారమండలానికి పోయి ఐశ్వర్యానుభవాన్నో ఉత్తమమైన పరమపదానికి పోయి భగవదనుభవాన్నో వీరు ఎప్పటికీ పొందరని భావం. ఇటువంటి వాటితోనే తీరవలసినట్లు ప్రమాణయుక్తులు కలిసిరావటంకూడా వెనుక చూపబడ్డాయి. (తత్ ధామ పరమం మమ) ఆ ముక్తస్వరూపం నాయొక్క ఉత్తమమైన నియమనస్థానం. "భిన్నా ప్రకృతిరష్టధా"(7.4) అన్నచోట చెప్పబడి, నాకు ప్రకారమైయుండే అచేతనపదార్థములు ఒక నియమనస్థానం. "ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతాం మహాబాహో! యయేదం ధార్యతే జగత్॥"(7.5) అన్నప్పుడు చెప్పబడి, నాకు మరియొక ప్రకారమైనదీ, వెనుక చెప్పిన అచేతనపదార్థంతోబాటు చేరియున్న సంసారి జీవస్వరూపం వెనుక చెప్పబడిన అచేతనపదార్థాలకంటే ఉత్తమమైన రెండవ నియమనస్థానం. "అక్షరం బ్రహ్మ పరమమ్"(8.3) ఇత్యాదిస్థానాల్లో చెప్పబడినదై, అచిత్సంబంధం లేనిదై స్వరూపావిర్భావం పొంది, అందుచేతనే వెనుక చెప్పిన సంసారిచేతనస్వరూపంకంటే విశేషమైన ప్రకారమైయుండే ముక్తజీవస్వరూపం ముందరి రెండింటికంటేనూ ఉత్తమమైన మూడవనియమనస్థానం. 'పరమం ధామ' అని విశేషించినందువలన మూడవదైన ముక్తస్వరూపమే ఇక్కడ చెప్పబడిందని గ్రహించాలి. "ధామ" శబ్దం స్థానాన్ని చెప్పుతున్నది. స్వరూపావిర్భావం పొందిన ముక్తాత్మయైన కేవలుడికి అపునరావృత్తిని చెప్పే ప్రకరణంగనుక, 'అతడు నాకు స్థానము' అని మాత్రం చెప్పటంలో స్వారస్యం లేదు. కనుక, "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరః... ఆత్మానమన్తరో యమయతి"(బృ.5.7.22; శతపథ(మాధ్య.14.6.5.30) [ఎవడు అంతర్యామిగానుండి ఆత్మకు బయటను లోపలనుంటూ ఆత్మను నియమించుచున్నాడో] "అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా" (యజు.ఆర. 3.11.2), [సర్వాన్తర్యామియైనవాడు జనులను లోపలప్రవేశించి నియమించుచున్నాడు] ఇత్యాదిశ్రుతుల్లో చెప్పినట్లు నియమనస్థానాన్ని చెప్పుతున్నది 'ధామ'శబ్దం. ఇచ్చట దీనిని చెప్పుటలో అర్థమేమి? అనగా, అచేతనప్రకృతిని చేతనునికి భోగ్యపదార్థములగునట్లు నియమించుటవలెను, సంసారిచేతనులను ఆ అచేతనప్రకృతిని భోక్తలుగా అనుభవింప నియమించుటవలెను, నిత్యమైన కైవల్యమోక్షమును పొందిన ముక్తునికిని ఆ ఆత్మానుభవమును ఎల్లప్పుడును

**అచేతనప్రకృతిరేకం నియమనస్థానమ్; తత్సంసృష్టరూపా జీవప్రకృతిర్ద్వితీయం నియమనస్థానమ్; అచిత్సంసర్గవియుక్తం స్వరూపేణావస్థితం ముక్తస్వరూపం పరమం నియమనస్థానమిత్యర్థః। తచ్చ అపునరావృత్తిరూపమ్। అథవా ప్రకాశవాచీ ధామశబ్దః; ప్రకాశశ్చేహ జ్ఞానమభిప్రేతమ్; ప్రకృతి-**

భగవత్ప్రాప్తిరేవ అపునరావృత్తిరూపా, కిన్తు పరిశుద్ధజీవప్రాప్తిరపి అవరోహణాభావాత్తథేతి భావః। నియమనస్థానమిత్యాశ్రితవిశేషణోపాదానానుపపత్త్యరుచరాహ-**అథవే**తి। అస్తు ధామశబ్దస్తేజఃపర్యాయః

అనుభవించుచుండునట్లు నియమించువాడనుకూడ నేనేగనుక, కేవలుని ఆ కైవల్యానుభవమును, నన్ను పొందిన ముక్తుని అనుభవమువలె నిత్యమైనది అని భావము. దీనితో 'ఈ ముక్తాత్మ ఈశ్వరునిచే నియమించబడునన్నచో, స్వతంత్రుడైన అతడు ఇతడినిసంసారమునకు తిరిగి పంపునేమో' అను సంశయముకూడ తొలగించబడినది. సంసారమునకు తిరిగి పంపకపోయినను, ఇతడిని ముమ్మందు ఉద్ధరించి తన అనుభవమును పొందించవచ్చునే! అంటే, సాధనానుష్ఠానం చేసినప్పుడు ఇతడిని తనయందు ప్రీతిని పొందునట్లు ఇతడి సాధనములను అమర్చగలిగినంత వరకును ప్రయత్నించినను, ఇతడికి పరమపురుషానుభవంలో కోరిక లేదుగనుక, ఇతడు కోరిన కైవల్యమోక్షమును ఇచ్చేవాడు గనుకనూ, భోగస్థానమైన మోక్షమునకు వచ్చినపిదప ఇతడి కోరిక మారు అవకాశము లేదుగనుకను, "తస్య కార్యం న విద్యతే"(3-17) (త్రిగుణాత్మకుడైన అతడికి చేయవలసినది ఏదియును లేదు) అని ఇతడికి సాధనానుష్ఠానముచేయు అవకాశములేదని ఈ భగవద్గీతలోనే చెప్పబడియుండుటచేతను, ఇతడిని ఉద్ధరించుటకును అవకాశము లేదు. కనుక, ఇదికూడ అపునరావృత్తిరూపమైన (క్రిందకుగాని మీదకుగాని పోవుటకు ప్రసక్తియే లేని) నిత్యానుభవమే. "ధామ"శబ్దమునకు స్థానము (వాసస్థానము) అను అర్థమును చెప్పినప్పుడు, దానిని 'నియమనస్థానము' అని విశేషించవలసియున్నది. "ధామ"శబ్దమునకుమరియొక అర్థమైన "ప్రకాశము" అని అర్థమును చెప్పినప్పుడు ఈ అస్వారస్యము లేదు. జీవునిగురించినది గనుక ఇక్కడ ప్రకాశమనునది ధర్మభూతజ్ఞానమును చెప్పును. (తత్ పరమం ధామ మమ) ఆ గొప్పదైన జ్ఞానముగల ముక్తస్వరూపము నాకు శేషమగును. ప్రకృతిసంబంధము గలవాడై, అందుచేతనే పరిమితమైన జ్ఞానముగల సంసారిజీవునికంటెను, ఆ సంబంధమునుండి విడిపోయినవాడును, అందుచేతనే అపరిమితజ్ఞానముగల ముక్తజీవుడు గొప్పవాడుగనుక 'పరమం ధామ' అనివిశేషించబడినాడు. ఇచట వెనకటివలె మూడు మెట్లు లేవు గనుక, 'పరమం'అనుపదము భాష్యములో 'పరం' అనియే వివరించబడినది. "పరమం ధామ మమ" (గొప్పతేజస్సుగల ముక్తస్వరూపము నాకు శేషము) అని చెప్పుటకు అర్థమేమి? అన్నచో, ఇతడుకూడ నాకు శేషమేగనుక, ఇతడిని తన ఆత్మకంటెను ఉత్తముడనైన నన్ను కోరునట్లు శాస్త్రములలో ఎన్నోచోట్ల తెలిపి, అప్పుడుకూడ, ఆత్మనేకోరినచో ఇతడు దిద్దుబాటు అగునట్లు సాధనములను అమర్చి, సాధ్యమైనంతవరకు ప్రయత్నించి చూచి, ప్రారబ్ధకర్మము పూర్తియై అంతిమస్మృతి కలుగునంతవరకును ఇతడు ఆత్మను కోరుటయందే స్థిరముగానుండుటచే ఇతడు మరల సంసారములో మునిగి నిత్యసంసారికాకుండునట్లు, ఇతడు కోరిన నిత్యమైన కైవల్యమోక్షమునే ఇతడికి ప్రసాదించుచున్నానని అర్థము. దీనినుండి నిత్యమైన భగవదనుభవము లేని ఈ కైవల్యమోక్షమును ప్రసాదించుటచే సర్వేశ్వరుని కరుణకు ఎట్టి లోటును లేదనియు, పరమకారుణికుడైనందుననే వేరుమార్గము లేనందున దీనిని ప్రసాదించెనని తెలియుచున్నది.

"నిన్ఱ ఒన్ఱై ఉణర్న్దేనుక్కు అదనుళ్ నేర్మై అతు ఇతు ఎన్ఱు
ఒన్ఱుమ్ ఒరువర్క్కు ఉణరలాకాతు ఉణర్న్దుమేలుమ్ కాణ్బరితు.
శెన్ఱు శెన్ఱు పరమ్బరమాయ్ యాతుమిన్ఱి తేయ్న్దఱ్ఱు
నన్ఱు తీతెన్ఱఱివరితాయ్ నన్ఱాయ్ ఞానమ్ కడన్దదే." (తి.వా.మొ. 8-8-5)

(నిత్యమై, జ్ఞానైకాకారమైన ఆత్మవస్తువును అతడు తన ప్రకారముగా చూపగా చూచిన నాకు దానియందలి సూక్ష్మమైన వైలక్షణ్యము, ఎంతజ్ఞానముగలవారికిని ఏవిధముగను, ఇట్టిది అని అనుభూతమైన సజాతీయముగను, అనుభవించబడు సజాతీయముగను, శ్రవణమననాదులచే తెలిసికొనుట సాధ్యముకాదు. కష్టపడి తెలిసికొనినను, సమాధిపర్యన్తము

**సంసృష్టాత్ పరిచ్ఛిన్నజ్ఞానరూపాదాత్మనోఽపరిచ్ఛిన్నజ్ఞానరూపతయా ముక్తస్వరూపం పరం ధామ॥20,21॥**

**భా॥ జ్ఞానినః ప్రాప్యం తు తస్మాదత్యన్తవిభక్తమిత్యాహ-**

***పురుషస్స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।***
***యస్యాన్తస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్॥*** 22

**భా॥ *మత్తః పరతరం నాన్యత్కిఞ్చిదస్తి ధనఞ్జయ। మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా**

---

ప్రకాశవాచీ, తస్య కథమత్రాన్వయ ఇత్యత్రాహ-**ప్రకాశశ్చే**తి। విశేషణఫలితం దర్శయతి-**ప్రకృతిసంసృష్టా**దితి। ప్రకాశపక్షే తత్ పరమం ధామ, మచ్ఛేషభూతమితి వాక్యార్థః। యద్యపి *అపరేయమ్(7.5) ఇత్యాదినా ప్రాగేవ స్వశేషత్వముక్తమ్, తథాఽపి సమష్టిచేతనమాత్రవిషయత్వం తత్ర ప్రతీయతే; ఇహ తు ముక్తస్యాపి స్వశేషత్వముచ్యత ఇత్యపౌనరుక్త్యమ్ ॥ 20,21॥

22. తా.చం॥ *పురుషస్స ఇతి శ్లోకే తుశబ్దేనార్థాన్తరద్యోతనాదనన్యయా భక్త్యేత్యస్య సామర్థ్యాత్పురుష-శబ్దస్య పరమాత్మని పురిశయత్వపూర్ణత్వపూర్వసద్భావపురుదానాదిభిర్నిమిత్తైః *సహస్రశీర్షా పురుషః(పు.సూ)

---

పోయినను, ప్రత్యక్షముగా దర్శించుట అరుదైనదేయగును. అతడు దర్శింపజేయగా దర్శించిన నాకు, దేహేంద్రియ మనఃప్రాణములలో ఒకదానికంటె ఒకటి మీదిమీదిదై, పోవగా పోవగా, వాటి వికారాదిస్వభావమేదియును లేకనే అత్యన్తము సూక్ష్మమై, దానితో సంపర్కములేక వాటికి గల ఉత్తరాపేక్షగా వచ్చుచున్న, మంచిచెడులనుగలది అని తెలియుటకు అరుదైనదై, సర్వప్రకారవ్యావృత్తమైన జ్ఞానానన్దవైలక్షణ్యముగల వాటిని అవలంబించిన జ్ఞానమునకు అందనిదే అయినది) అను పాశురపూర్వార్ధముచే ఇచ్చట ఆత్మనుచెప్పు అవ్యక్తశబ్దమును, ఉత్తరార్ధముచే "**అవ్యక్తాత్ పరః**' అను భాగమునుస్పష్టముగా వివరించుటచే, ఆ పాశురవ్యాఖ్యానములును, "**తమాహుః పరమాం గతిం**" అనుదానికి వివరణముగా తరువాతనున్న "**నన్దాయ్ జ్ఞానమ్**– ప్రాకృతసంగరహితమనెడి శుద్ధిగలవారై విషయికమైన జ్ఞానములను" (తి.వా.8-8-6), "**అతువే వీడు**– ఆత్మానుభవమే మోక్షము"(8-8-7) అను పాశురములను ప్రసాదించుటచే, ఆ పాశురవ్యాఖ్యానములునిచ్చట అనుసంధేయములు. ఇట్లు ఈ రెండు శ్లోకములచేతను, అచిదనుభవమైన ఐశ్వర్యానుభవముకంటెను, చిన్మాత్రానుభవమనెడి కైవల్యానుభవముయొక్క శ్రేష్ఠత చెప్పబడినది. 20,21.

22. ప్రతిపదార్థం:**పార్థ** = ఓ కుంతీపుత్రుడా! **భూతాని** = అన్ని వస్తువులును **యస్య** = ఏ పరమపురుషుడి **అన్తస్థాని** = లోపలనే ఉన్నవో, **యేన** = ఎవనిచే **సర్వం ఇదం** = ఈ సమస్తమును **తతమ్** = వ్యాపించబడియున్నదో **సః పరః పురుషః తు** = అట్టి పరమపురుషుడు **అనన్యయా భక్త్యా** = ఇతరమైన ప్రయోజనములను వేటినీ తలచనుకూడాతలంచని భక్తివలననే **లభ్యః** = పొందదగినవాడు.

వ్యా: వెనుకటి రెండు శ్లోకాల్లో, జిజ్ఞాసువుకి ప్రాప్యమైన చిత్తునుమాత్రము అనుభవించటమనే కైవల్యమోక్షం, ఆర్తుడికీ, అర్థార్థికీ ప్రాప్యమై, అచిత్తును అనుభవించటం అనే ఐశ్వర్యానుభవంకంటే చాల విశేషమైనది అని చూపేడు. ఈ శ్లోకంలో జ్ఞానికి ప్రాప్యమై, పరమపురుషుడిని అనుభవించటమనే పరమమోక్షం కైవల్యంకంటే చాల విశేషమైనది అని చూపుతున్నాడు. ఈ శ్లోకంలోనున్న తుశబ్దం, ఇందులో చెప్పబడే భగవదనుభవం కైవల్యంకంటే చాలా భిన్నమైనది అనిన్నీ, విశేషమైనది అనిన్నీ చూపుతున్నదని భావించటంవలననే, ఈ శ్లోకపు అవతారికలో "**అత్యన్తవిభక్తమ్**"[చాలా భిన్నమైనది(గొప్పది)] అని భాష్యకారులు సాయించేరు. కైవల్యం పొందినవానికి భగవదనుభవం అసలే లభించదు. లభించటానికి అవకాశమూ లేదు. ఈ భావనలతోనున్నందువలనే 'విభక్తమ్' అని పదాన్నిమాత్రం ప్రయోగించకుండా అత్యన్తవిభక్తమ్ అని విశేషించేరు అన్నది గమనీయం. "**కుఱుకా నీళా ఇఱుతికూడా ఎనైయూళ్ శిఱుకా పెరుకా అళవిలిన్బమ్ శేర్న్దాలుమ్, మఱుకలిన్ది మాయోన్! ఉనక్కే ఆళాకుమ్ శిఱుకాలత్తై ఉఱుమో, అన్దో! తెరియిలే** – (తి.వా.మొ.6-9-10) అనే పాశురంలో "నిత్యమై (ఐశ్వర్యంకంటెను) గొప్పదైన కైవల్యమోక్షం పొందినా, అది

ఇవ॥(7–7), **✱మామేభ్యః పరమవ్యయమ్(7–13) ఇత్యాదినా నిర్దిష్టస్య యస్య అన్తస్థాని సర్వాణి భూతాని, యేన చ పరేణ పురుషేణ సర్వమిదం తతమ్, స పరః పురుషః ✱అనన్యచేతాస్సతతమ్**

ఇత్యాదిప్రయోగప్రాచుర్యాత్పరశబ్దేన విశేషణాచ్చ పూర్వోక్తాత్ఫలాదధికఫలోపదేశార్థోయం శ్లోక ఇత్యభిప్రాయేణాహ-జ్ఞానిన ఇతి। విభక్తం-వివేచకైరితి శేషః। విలక్షణమితి వార్థః। గగనాద్యన్తస్స్థితావాపి గగనాదేః పరత్వాభావాత్త్రిద్యర్థం ✱యస్యేత్యాదిప్రసిద్ధవన్నిర్దేశోఽత్ర పూర్వోక్తపరత్వపర ఇతి దర్శయతి-**మత్త** ఇతి। అనువాదపురోవాదయోరైకార్థ్యమితి భావః। ✱యస్మాత్పరం నాపరమ్(శ్వే.3.9) ఇత్యారభ్య తేనేదం పూర్ణం పురుషేణ సర్వమితి

ఒకక్షణకాలం భగవానుడికే కైంకర్యం చెయ్యటంతో తులతూగుతుందా?" అని ఆళ్వారు పాడటం మనసులోపెట్టుకొనియే, భగవద్రామానుజులు ఈ విధంగా సాదించేరన్నది స్పష్టం. ఇక, "**పురుషః స పరః లభ్యః**" అని ఇక్కడ పరమపురుషుడినే ప్రాప్యంగా చెప్పటంచేతనూ, అనన్యభక్తిని దానికి సాధనంగానూ చెప్పటంవలననూ, "**అనన్యచేతాః సతతం... తస్యాహం సులభః**" (8–14) అనే శ్లోకంలో చెప్పబడిన జ్ఞానియొక్క ప్రాప్యాన్నిగురించే ఈ శ్లోకం అని తెలుస్తున్నది. (**స పరః పురుషః**) ఆ పరమపురుషుడు. ఈ విధంగా చెప్పినా, "**మత్తః పరతరమ్ నాన్యత్ కిఞ్చిదస్తి ధనఞ్జయ! మయి సర్వమిదమ్ ప్రోతమ్ సూత్రే మణిగణా ఇవ**"(7–7) (ఓ ధనంజయా! నాకంటే (జ్ఞానం, శక్తి మొదలైనవాటిలో) చాలా గొప్పది మరియొకటి ఏదీ లేదు.నాలోనే ఇవన్నీ దారంలో గుచ్చబడిన రత్నాలవలె గుచ్చబడియున్నవి), "**మామేభ్యః పరమవ్యయమ్**"(7–13) (వీటికంటెను ఉత్తమమైనవాడయిన, నాశములేని నన్ను) అని ఇక్కడ చెప్పబడే ఉత్కృష్టతలను వెనుకటి ప్రకరణాల్లో తనని గురించినవాటిగనే చెప్పేడుగనుక, ఇక్కడకూడా తననే చెప్పుతున్నట్లు గ్రహించవలెను. (**పరః పురుషః**)పరమపురుషుడు "**పురి శేతే ఇతి పురుషః**" అని హృదయపురిలో ఉండటంచేతను, "**పూర్ణత్వాత్ పురుషః**" అని పూర్ణుడుగనుకనూ, "**పూర్వమేవ ఇహాసమితి పురుషః**" అని అందరికీ ముందరున్నవాడు గనుకనూ, "**పురు సనోతీతి పురుషః**" అని అన్ని పురుషార్థాలనూ ఇవ్వటంచేతనూ పురుషుడు అనబడేవాడై, చేతనులందరి కంటెను ఉత్తమమైనవాడు గనుక పరమపురుషుడు అనబడుతున్నాడని భావం. "**సహస్రశీర్షా పురుషః**" (పు.సూ) మొదలైన ప్రమాణాలు పురుషశబ్దంచేత చెప్పబడే లక్ష్మీపతియే పరమపురుషుడు అని చూపుతున్నాయికదా! నేను పరమపురుషుడిని గనుక, జీవుడు తక్కువదైన తనస్వరూపాన్ని తాను అనుభవించటంకంటె, పరమపురుషుడనైన నన్ను అనుభవించటం చాలా శ్రేష్ఠమైనది" అని తెలుపుతున్నాడు. ఇంకా, పరమపురుషుడు ఎటువంటివాడు అనేది ఉత్తరార్థంలోకూడా చూపుతున్నాడు. – (**యస్యాన్తస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్**) ఏడవ అధ్యాయంలో చెప్పినట్లు తానే అయిన ఆ పురుషుడిలోనే అతడిచేతనే ధరించబడి, సమస్తపదార్థాలూ ఉన్నవి. అతడు వాటిని అన్నింటినీ లోపలా బయటాకూడా వ్యాపించి ప్రకాశిస్తున్నాడు అన్నమాట. "**యస్యాన్తస్థాని భూతాని**" అని నారాయణశబ్దం తాలూకు తత్పురుషసమాసంవలన వచ్చే సర్వధారకత్వమునూ, "**యేన సర్వమిదం తతమ్**" అని బహువ్రీహిసమాసంవలన వచ్చే సర్వవ్యాపిత్వాన్నీ చూపుతున్నాడు. "**అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః**" (తై.నా. 11)(వాటన్నింటినీ లోపలా, బయటాకూడా వ్యాపించి యున్నాడు నారాయణుడు) "**యస్మాత్ పరం నా పరమస్తికిఞ్చిత్... తేనేదమ్ పూర్ణమ్ పురుషేణ సర్వమ్**" (శ్వే. 3–9)[ఎవనికంటెను గొప్పదైనది మరియొకటి లేదో,... ఆ పురుషునిచే ఇవన్నియు పూరించబడుచున్నవి] ఇత్యాది శ్రుతులలో పురుషుడనియు, నారాయణుడనియు చెప్పబడు తనకే ఈ శ్రేష్ఠతలన్నియు చెప్పబడుచున్నవని తెలుపుచున్నాడు. ఈవిధముగా, చేతనాచేతనము లన్నింటినియు వ్యాపించి, ధరించియుండు విభువైన తననిగురించిన అనుభవము, అణువైన చేతనుడు తననుతాను అనుభవించుటకంటే చాల శ్రేష్ఠమైనది అని భావము. (**అనన్యయా భక్త్యా లభ్యః**) ఇతరప్రయోజనాలను వేటినీ భావించని భక్తిచేతనే పొందబడువాడు. అందును, "**తస్యాహం సులభః**" (8–14) అనే శ్లోకంలో చెప్పినట్లుగా చాల సులభుడుగానుండే వాడు. పన్నెండవ అధ్యాయారంభంలో చెప్పబడినట్లుగా తననిపొందించే మంచిదైన పరమపదానికీ, అణువుయొక్క అనుభవం అనబడే కైవల్యమోక్షానికీ, కొండకీ, చిట్టెలుకకీ ఉన్న సామ్యమేకనుక, ఇది వెనుక చెప్పిన కైవల్యమోక్షంకంటె చాల శ్రేష్ఠమైనదే అని భావం. (**పార్థ**) నా మేనత్తకుమారుడవైన నువ్వు ఈ శ్రేష్ఠమైన మోక్షాన్ని పొందవద్దా? అని భావం. 22.

**(8-14) ఇత్యనన్యయా భక్త్యా లభ్యః॥ 22 ॥**

**భా॥ అథాత్మయాథాత్మ్యవిదః పరమపురుషనిష్ఠస్య చ సాధారణీమర్చిరాదికాం గతిమాహ । ద్వయోరప్యర్చిరాదికా గతిశ్శ్రుతౌ శ్రుతా; సా చాపునరావృత్తిలక్షణా । తథా పఞ్చాగ్నివిద్యాయాం**

శ్రుతిస్మారణాయ యేన చ పరేణ పురుషేణేత్యుక్తమ్। భక్తేరనన్యత్వం కీదృశమిత్యత్రాహ-**అనన్యచేతా** ఇతి॥22

23,24.తా.చం.॥ *యత్రకాలేత్విత్యాదేః *యోగయుక్తో భవార్జునేత్యన్తస్య తాత్పర్యమాహ- **అథే**తి। అత్ర ధూమాదిమార్గకథనం హేయత్వార్థమ్; అర్చిరాదిమార్గస్యోపదేశస్తు తదనుసంధానార్థ ఏవేతి తత్రైవ

23,24.అవతారిక. ఇక "**తద్య ఇత్థమ్ విదుః, యేచేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే, తేర్చిషమభిసంభవన్తి, అర్చిషోహః**"(ఛాం.5.10.1) (ఆ జీవస్వరూపాన్ని స్థూలసూక్ష్మదేహస్వరూపములకంటె వేరైనదిగను, బ్రహ్మాత్మకముగాను, ఎవరు తెలిసికొందురో, ఎవరు శ్రద్ధాపూర్వకముగా బ్రహ్మమును ఉపాసించుచున్నారో, వారు రెందురకములవారును అర్చిర్దేవతను (ఆతివాహికులుగా- మోక్షానికి దారిసహాయమై నడిపించేవారు) పొందుతారు. అర్చిర్దేవతనుండి, అహర్దేవతను(ఆతివాహికులుగా) పొందుతారు.) అని ఆరంభించిన పంచాగ్నివిద్యాప్రకరణంలో సూచింపబడినవారుగా "**భగచ్ఛేషతైకరసాత్మస్వరూపవిత్**" (7.16 భాష్యం) (సర్వేశ్వరునికి శేషభూతులవటమే తమ స్వరూపంగా ఆత్మస్వరూపాన్ని తెలిసినవాడు) అనే జ్ఞానియొక్క లక్షణాన్ని పరిపూర్ణంగా గల ఆత్మయాథాత్మ్యవిదులు అనబడే పంచాగ్నివిద్యానిష్ఠులైన బ్రహ్మాత్మకస్వాత్మోపాసకులును, ఇతరవిద్యలలో ఒకదానినిఅనుసరించిన బ్రహ్మోపాసకులును, బ్రహ్మమునే ఉపాయంగా గల ప్రపన్నులును - పరమపురుషనిష్ఠులుగా చెప్పబడే వీరందరికిని సాధారణమైన అర్చిరాదిగతిని తరువాతి రెండు శ్లోకాల్లో కృష్ణుడు చెప్పుతున్నాడు. "**యం ప్రాప్య న నివర్తన్తే**"(8.21) అన్న శ్లోకంలో చెప్పబడిన జిజ్ఞాసువైన కైవల్యనిష్ఠునికివలె అర్చిరాదిగతిలో నడిచే ఈ జ్ఞానులకును పునరావృత్తి లేదు. **స ఏనాన్ బ్రహ్మ గమయతి .... ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నా వర్తన్తే** (ఛాం.4.15.6) [ఆ అమానవుడుఈ అర్చిరాదిగతిద్వారా వచ్చినవారిని బ్రహ్మమును పొందించును... ఈ మార్గంలో వచ్చినవారు జన్మించుట, మరణించుట మొదలగు భయములుగల ఈ సంసారమండలమును పొందరు] అనేవేదవాక్యంలో అర్చిరాదిగతిద్వారా మోక్షమును పొందేవానికి పరబ్రహ్మానుభవము, పునరావృత్తిరాహిత్యము చెప్పబడినది గదా!

ఇక ఈ అవతారికాభాష్యపంక్తిలో "**ఆత్మయాథాత్మ్యవిత్**" అనబడేవాడు వెనుక వచ్చినవాడైన కైవల్యనిష్ఠుడు అనే తీసుకోవచ్చునా అనే సందేహానికి పరిహారం చెప్పబడుతున్నది. (1) జిజ్ఞాసువు అనబడే కేవలాత్మానుభవాన్ని ప్రాప్యంగా గల కైవల్యననిష్ఠుడికి "**ప్రకృతివియుక్తాత్మస్వరూపావాప్తీచ్ఛుః**" [ప్రకృతినుండి తొలగిపోయిన తన ఆత్మస్వరూపమును పొందగోరువాడు] అనిన్నీ, బ్రహ్మానుభవాన్ని ప్రాప్యంగా గల జ్ఞానికి "**భగవచ్ఛేషతైకరసాత్మ స్వరూపవిత్**" [భగవానుడికి దాసభూతుడుగనుక సహజంగా గల ఆత్మస్వరూపాన్ని తెలిసినవాడు] అని, "**ఆర్తో జిజ్ఞాసుః**"(7.16) అని ఆరంభమయే శ్లోకంలో లక్షణంచెప్పేరు భాష్యకారులు. ఇక్కడ ఈ అధికారికి "**ఆత్మ-యాథాత్మ్యవిత్**" [ఆత్మయొక్క యథార్థస్వరూపాన్ని తెలిసినవాడు] అని పేరుచెప్పటం, ఇతడుకూడా ఆత్మస్వరూపాన్ని బ్రహ్మాత్మకము, బ్రహ్మశేషతైకరసమనేది అని అనుసంధించుకొనవలెనని తత్క్రతున్యాయాన్ని చూపి నిరూపించటం వలననూ, ఇతడిని భాష్యకారులు జ్ఞానిగానే భావించేరే తప్ప జిజ్ఞాసువుగా భావించలేదని స్పష్టంగా తెలుస్తున్నది. (2) (7.17)భాష్యంలో "**ఇతరయోస్తు యావత్స్వాభిలషితప్రాప్తి మయాయోగః**" [ఐశ్వర్యకైవల్యనిష్ఠులిద్దరికీ (వరుసగా) ఐశ్వర్యమూ, కేవలాత్మానుభవమూ అనే వారివారి కోరికని తీర్చేంతవరకే నాతో చేరియుండే] అని కేవలాత్మప్రాప్తికి తరువాత కైవల్యనిష్ఠుడికి బ్రహ్మానుభవం లభించదని చూపేరు. 8.22 అవతారికలో "**జ్ఞానినః ప్రాప్యం తు తస్మాదత్యన్త-విభక్తమ్**" [కైవల్యనిష్ఠుడి ప్రాప్యంకంటే జ్ఞానియొక్క ప్రాప్యం చాలా భిన్నమైనది] అని సాదించటంద్వారా దీనిని దృఢపరిచేరు. 13వ అధ్యాయానికి అవతారికాభాష్యంలో "**ఆత్మకైవల్యమాత్రాపేక్షాణామ్**" అని కైవల్యనిష్ఠుడు కేవలాత్మానుభవాన్ని మాత్రమే కోరుకొన్నాడని సాదించటంద్వారా దీనిని స్థాపనంచేసేరు. ఈ అవతారికాభాష్యంలో

***తద్య ఇత్థం విదుర్యేచేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్త్యర్చిషోఽహః (ఛాం.5.10.1) ఇత్యాదౌ। అర్చిరాదికయా గతస్య పరబ్రహ్మప్రాప్తిరపునరావృత్తిశ్చామ్నాతా *స ఏనాన్**

తాత్పర్యమితి భావః। నను పరమపురుషార్థనిష్ఠస్యైవ హ్యర్చిరాదిగతిః, తత్కథమత్ర సాధారణముచ్యత ఇత్యత్రాహ - **ద్వయోరపీ**తి। ఆత్మనిష్ఠస్యాప్య(నావృ)పునరావృత్తేః పూర్వోక్తత్వాత్తస్యాప్యర్చిరాదిక్తైవ గతిరితి దర్శయితు మాహ- **సా చే**తి। సాధారణ్యాపునరావృత్త్యోశ్శ్రుతిమేవ దర్శయతి-**యథే**తి। అఙ్గిఫలమేవాఙ్గేపి వ్యపదిశ్యత ఇత్యాశఙ్క్య పరిహరతి -**నచే**తి। హేతుమాహ -**యేచే**తి। యద్యప్యఙ్గిఫలమేవాఙ్గేపి నిర్దేష్టుం యుక్తమ్,

మాత్రం ఆత్మయాథాత్మ్యవిత్తైన పంచాగ్నివిద్యానిష్ఠుడికి బ్రహ్మానుభవం ఉంటుందని చాలా స్పష్టంగా సాదిస్తున్నారు. దీనివలనకూడా ఇతడు జ్ఞానికోటికి చెందినవాడేతప్ప జిజ్ఞాసువుకాడని తెలుస్తున్నది. (3) జిజ్ఞాసువైన కైవల్యనిష్ఠుడి గురించి చాలాస్థలాల్లో సూచించినప్పుడు 'ప్రకృతినుండి తొలగిపోయిన ఆత్మస్వరూపాన్ని పొందగోరేవాడు' (7.16; 7.29) అనిగాని, "అక్షరయాథాత్మ్యాన్ని కోరి ఉపాసించేవాడు"(8వ అధ్యాయావతారిక) అనిగాని, "కైవల్యార్థీ"(8.11, 8.14, 8.15 అవతారికలు) అనిగాని, "కైవల్యం పొందేవాడు" (8.20,21 అవతారికలు) అనిగాని, "ఆత్మకైవల్య-మాత్రాపేక్ష గలవాడు" (13వ అధ్యాయపు అవతారిక) అనిగాని సూచిస్తున్నారే తప్ప ఎక్కడాకూడా "**ఆత్మయాథాత్మ్యవిత్**" అని చెప్పలేదు. దీన్నిబట్టికూడా ఈ **ఆత్మయాథాత్మ్యవిత్** అనబడేవాడు కైవల్యనిష్ఠుడికంటే వేరైనవాడు అని తెలుస్తున్నది. (4) 8.26 శ్లోకభాష్యంలో "**ఏతే శుక్లకృష్ణే గతీ జ్ఞానినాం, వివిధానాం పుణ్యకర్మణాం చ శ్రుతౌ శాశ్వతే మతే**" [ఈ శుక్లకృష్ణగతులు రెండును(క్రమంగా) జ్ఞానులకీ, పలువిధాలైన పుణ్యకర్మలను చేసినవారికిని శ్రుతిలో శాశ్వతంగా చెప్పబడుచున్నవి] అని సాదించటంద్వారా శుక్లగతియైన అర్చిరాదిగతి జ్ఞానులకు ఉండేదే తప్ప జిజ్ఞాసువులకు లభించదు అనిచూపటంద్వారా ఆత్మయాథాత్మ్యవిదుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడు జ్ఞానికోటికి చెందినవాడేతప్ప జిజ్ఞాసువు కాడని స్థాపించేరు. "**జ్ఞానినాం ద్వివిధానాం**" అని తాత్పర్యదీపికలో ఎత్తుకొనబడిన పాఠంలో ఇది చాలా స్పష్టంగా తెలుస్తున్నది.(5) పంచాగ్నివిద్యానిష్ఠుడికి పంచాగ్నివిద్య ఒక్కటే సాధనమౌతుంది. "**ఆత్మార్థీ చేత్, త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః**" (గీ.సం.27) [ఆత్మమాత్రమును అనుభవించటమనే ఫలాన్ని కోరుకొనినవాడైతే, కర్మజ్ఞానభక్తులనే యోగాలు మూడూ ఒక్కొక్కటిగానే ఆత్మకైవల్యాన్ని సాధించి ఇస్తాయి] "**ఐహలౌకిక మైశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికమ్। కైవల్యం భగవన్తం చ మన్త్రోయం సాధయిష్యతి॥**" (వృద్ధహారీతస్మృతి 6-50) [ఈ లోకంలో సంపదలను, స్వర్గాది పరలోక-సంపదను, కేవలాత్మానుభవమనే కైవల్యాన్నీ, భగవదనుభవాన్నీ (వాటివాటిని కోరుకొనినవారికి ఈ అష్టాక్షరమంత్రం సాధించియిచ్చును] "**తావదార్తి స్తథా వాఞ్ఛా తావన్మోహ స్తథాఽసుఖమ్। యావన్న యాతి శరణం త్వామశేషాఘనాశనమ్॥**" (వి.పు.1.9.73) [అన్ని పాపములనుపోగొట్టునిన్ను ఎంతవరకు శరణు పొందలేదో, అంతవరకే (సంపదను పోగొట్టుకొనినందువలన కలిగే) బాధ; అంతవరకే (సంపదు కావాలి అనే) ఆశ; అంతవరకే (ఆత్మానుభవం లేనందు-వలన కలిగే)మోహం; అంతవరకే (భగవదనుభవం లేనందువలనకలిగే) సుఖలేమి. (ఆర్తుడు, అర్థార్థి అనబడే ఐశ్వర్యార్థులు, జిజ్ఞాసువు అనబడే కైవల్యార్థి, జ్ఞాని, అనే అందరికీ ప్రపత్తియే ఫలసాధనం అన్నమాట)] అన్నప్రకారంగా కైవల్యనిష్ఠుడికి కర్మ, జ్ఞాన, భక్తి ప్రపత్తులలో ఏదైనా సాధనం కావచ్చు. ఈవిధంగా సాధనాన్ని చూసినా, ఆత్మయాథాత్మ్య-విదుడు అనబడే పంచాగ్నివిద్యానిష్ఠుడు కైవల్యనిష్ఠుడికంటే వేరైనవాడు అని తెలుస్తుంది. (6) పంచాగ్నివిద్యానిష్ఠుడిని గురించిన ప్రస్తావం ఉన్న కార్యాధికరణం(4-3-5) మొదలైన స్థలములలో శ్రీభాష్యం,శ్రుతప్రకాశిక మొదలైనవాటిలో అతడిని గురించి సూచించినప్పుడు ఎక్కడాకూడా అతడిని కేవలుడు అనిగాని కైవల్యనిష్ఠుడు అనిగాని, అతడికి కైవల్యం ప్రాప్యం అనిగాని చెప్పలేదు. దానికి బదులుగా పంచాగ్నివిద్యానిష్ఠునికంటె భిన్నమైన అధికారులే "**కేవలం వా చిద్వస్తు... య ఉపాసతే**" అని కార్యాధికరణభాష్యం చివరలో కేవలచిదుపాసకులుగా సూచించబడ్డారు. దీనిబట్టి కూడా ఆత్మయాథాత్మ్యవిత్ అనబడే పంచాగ్నివిద్యానిష్ఠుడు, కైవల్యనిష్ఠుడికంటే వేరైనవాడు అని తెలుస్తున్నది.

ఇక పంచాగ్నివిద్యానిష్ఠుడు కైవల్యనిష్ఠునికంటే వేరైనవాడైనప్పుడు ఆత్మోపాసకులైన ఇద్దరికిని ఉన్న ముఖ్యమైన భేదం ఏమిటి? అనే ప్రశ్న వస్తుంది. ఇక్కడ కార్యాధికరణ శ్రీభాష్యం ప్రత్యేకంగా చూడదగినది. పరమపురుషనిష్ఠుడు,

**బ్రహ్మ గమయతి.... ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే(ఛాం,4.14.6) ఇతి। న చ ప్రజాపతివాక్యాదౌ శ్రుతపరవిద్యాఙ్గభూతాత్మప్రాప్తివిషయేయం *తద్య ఇత్థం విదురితి గతి శ్రుతిః,**

తథాప్యఙ్గినా సహాఙ్గస్య తుల్యత్వేన పృథఙ్నిర్దిష్టస్య తత్ఫలనిర్దేశో న యుక్త ఇతి భావః। ఏతేన ప్రథమషట్కోదిత-ప్రత్యగాత్మవేదనాదప్రత్యాక్షరయాథాత్మ్యానుసన్ధానస్య భదోపి దర్శితః *తద్య ఇత్థం విదుః ఇత్యస్య

బ్రహ్మాత్మకస్వాత్మోపాసకుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడు అనే అప్రతీకాలంబనులను అర్చిరాదిగతిలో ఆతివాహికులు పిలచి తీసుకొనివెళ్ళుదురని ఆ అధికరణంలో నిరూపించబడింది. వీరికి బ్రహ్మానుభవం ఉంటుందని స్థాపించబడింది. ఈ అధికరణం చివరలో శ్రీభాష్యంలో నాలుగురకముల ఆత్మోపాసకులను ప్రతీకాలంబనులనుగా ఎత్తుకొని, వారికి అర్చిరాదిగతిన్నీ, బ్రహ్మానుభవమనే ఫలమున్నూ లేదని చూపబడింది. వారు (1) అచిత్తుతో చేరిన ఆత్మను బ్రహ్మదృష్టితో (బ్రహ్మత్వమును ఆరోపించి) ఉపాసించేవారు. బ్రహ్మ, రుద్రుడు మొదలైన దేవతలను పరమాత్మలుగా భావించి ఉపాసించేవారు ఈ వర్గానికి చెందినవారు. వీరి ఉపాసనం మిథ్యను మూలంగా చేసికొని చేసినది గనుక, వీరికి అత్యల్పఫలములే లభిస్తాయి. (2) ఆ ఆత్మనే బ్రహ్మదృష్టిలేకుండా ఉపాసించేవారు. బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారు పరపురుషులు కారని తెలిసి, వారు పొందదగిన ఆరోగ్యం, సంపద, జ్ఞానం మొదలైన ఐహికఫలాలను పొందే వీరు వెనుకటి వర్గంవారికంటే శ్రేష్ఠులు. (3) కేవలాత్మను బ్రహ్మదృష్టితో (బ్రహ్మత్వాన్ని ఆరోపించి) ఉపాసించేవారు. వీరి ఉపాసనంకూడా మిథ్యామూలమేగనుక వీరికి అల్పఫలమే లభిస్తాయి. (4) కేవలాత్మను బ్రహ్మదృష్టిలేకుండా, ఉపాసించేవారు. వీరే కైవల్యనిష్ఠులు. ప్రకృతినుండి తొలగిపోయిన తమ ఆత్మను పొందటానికి వీరు సూక్ష్మశరీరాన్నికూడా తొలగించుకొని నిత్యవిభూతికి వెళ్ళితేతప్ప వీరు కోరుకొనే కేవలాత్మానుభవం సిద్ధించదుగనుక, వీరుపొందేది ముక్తియే. కాని వీరును ప్రతీకాలంబనులే గనుక, అప్రతీకాలంబనులైన బ్రహ్మాత్మకస్వాత్మోపాసకులైన పంచాగ్నివిద్యానిష్ఠులకున్నూ, పరమపురుష-నిష్ఠులకున్నూ లభించే అర్చిరాదిగతి, బ్రహ్మానుభవము వీరికి లభించదు. ప్రతీకమనగా అవయవం. వీరు అందరూ బ్రహ్మముయొక్క అవయవములను ఉపాసించేవారే తప్ప అవయవియైన బ్రహ్మమును ప్రాప్యముగా ఉపాసించేవారు కారు. కనుక, అర్చిరాదిగతీ, దానిద్వారా వెళ్ళేవారే పొందదగిన బ్రహ్మానుభవమూ, ఈ నాలుగురకాలైన ఆత్మోపాసకులకు లేదు. అప్రతీకాలంబనులైన (అవయవియైన బ్రహ్మమును ప్రాప్యముగా ఉపాసించే) పంచాగ్నివిద్యా-నిష్ఠులకును, పరమపురుషనిష్ఠులకును మాత్రమే అర్చిరాదిగతి, బ్రహ్మానుభవమూ ఉంటాయని కార్యాధికరణసారం. ఇట్లు కైవల్యనిష్ఠుడు కేవలస్వాత్మోపాసకుడు, పంచాగ్నివిద్యానిష్ఠుడు బ్రహ్మాత్మకస్వాత్మోపాసకుడు అనేది ఇద్దరికీ వారివారి ఉపాసనలలో ఉన్న భేదం. మొదటివానికి అర్చిరాదిగతీ, బ్రహ్మానుభవమూ లభించవు. కేవలాత్మానుభవ-మనే కైవల్యమే ఉంటుంది. తరువాతివానికి ఉపాసనానుగుణంగా బ్రహ్మాత్మకస్వాత్మానుభవం ఫలంగనుక, బ్రహ్మానుభవమూ ఉంటుంది, అర్చిరాదిగతికూడా ఉంటుంది అన్నది ఇద్దరికీ ఫలంలో ఉన్న భేదం.

ఇక, ఈ రెండురకముల ఆత్మోపాసకులనుగురించి ఉపనిషత్తులలో ఎక్కడ చెప్పబడింది? అనే ప్రశ్న వస్తోంది. "**తద్య ఇత్థమ్ విదుః**"(ఛాం.5.10.1) అనే వాక్యంలో పంచాగ్నివిద్యానిష్ఠుడైన బ్రహ్మాత్మకస్వాత్మోపాసకుడి గురించి చెప్పబడింది అని చూపబడింది. ఛాందోగ్యం ఏడవ ప్రపాఠకంలో పూర్వపుదానికంటెను తరువాతిది గొప్పదైన నామంనుంచి ఆశవరకు పధ్నాలుగు అచేతనపదార్థాలలో బ్రహ్మం అనేబుద్ధిని ఆరోపించి ఉపాసించే విధాన్ని చెప్పి, ఆయా ఉపాసనలకి ముందుముందుకు వెళుతూంటే ముందరిదానికంటే తరువాతిదానికి గొప్ప ఐహికఫలములు చెప్పబడినాయి. ఆ తరువాత "ప్రాణము" అనే శబ్దంచేత అచేతనపదార్థాలకంటే భిన్నమైన జీవాత్మస్వరూపం వెనుకచెప్పిన ఆశకంటెను ఉన్నతమైనదిగా చెప్పబడి, "**స వా ఏష ఏవం పశ్యన్ ఏవం మన్వాన ఏవం విజానన్ అతివాదీ భవతి**"(ఛాం.7.14.4) [అటువంటి ఈ జీవుడు తన ఆత్మను వెనుక చెప్పిన అచేతన-పదార్థములకంటె భిన్నమైనదిగా మననము, ఉపాసనము చేసినట్లైతే, అచేతనంకంటే వేరైన తన ఆత్మని సాక్షాత్కరించి అతివాదియగుచున్నాడు] అని ఆ అచేతనప్రకృతికంటే వేరైన జీవస్వరూపాన్ని ఉపాసించినట్లైతే ఆ ఆత్మనే సాక్షాత్కరించటం అనే చాలా గొప్పదైన ఫలము పొందబడుతుంది అని చెప్పబడింది. తరువాతిదైన 15వ ఖండంలో

***యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే ఇతి పరవిద్యాయాః పృథక్ఛ్రుతివైయర్థ్యాత్। పఞ్చాగ్నివిద్యాయాం చ- *ఇతి తు పఞ్చమ్యా మాహుతావాపః పురుషవచసో భవన్తి (ఛాం.5.9.1) ఇతి,**

ప్రత్యగాత్మనిష్ఠవిషయత్వం కథమిత్యత్రాహ-**పఞ్చాగ్నివిద్యాయాం చే**తి। *ఆపః పురుషవచసో భవన్తి ఇతి త్రివృత్కృతానామభిధీయమానత్వాద్భూతాన్తరసంసర్గసిద్ధిః। అపామేవేత్యాత్మస్వరూపరిణామవ్యుదాసాయోక్తమ్।

"**ఏష తు వా అతివదతి య స్సత్యేన అతివదతి**" (ఛాం. 7. 15. 1) [ఎవడు సత్యము అనబడే బ్రహ్మంతో అతివాదం చేస్తాడో, అతడే నిజానికి అతివాది యగును] అని జీవుడికంటే గొప్పదైన బ్రహ్మమును ఉపాసించటాన్ని చెప్పి, దానికి జీవానుభవంకంటే గొప్పదైన బ్రహ్మానుభవాన్ని ఫలంగా చెప్పటం జరిగింది. ఈ విషయం భూమాధికరణ-శ్రీభాష్యం(1. 3. 2)లో విస్తారంగా చెప్పబడింది. ఇక్కడ ప్రకృతివినిర్ముక్త(కేవల)జీవుడి అనుభవం ఫలంగా చెప్పబడటం చేతనూ, బ్రహ్మానుభవం దానికంటే శ్రేష్ఠమైనది అని చెప్పబడటంవలననూ, ప్రాణం అనబడే జీవుడిని ఉపాసించి పొందటమే కైవల్యానుభవం అనటానికి అభ్యంతరం ఏదీ లేదు. ఈ ప్రకరణంలో బ్రహ్మోపాసనఫలానికి వలెనే ఈ జీవోపాసనఫలానికికూడా అతివాదవిషయత్వం చెప్పబడటంవలన దానివలెనే ఇదికూడా ముక్తి అనిన్నీ, కాని, బ్రహ్మానుభవంకంటెను తక్కువదైన ఒక ముక్తిదశ ఇది అనిన్నీ భావించబడుతున్నదని తెలుస్తున్నది.

ఇక బ్రహ్మానుభవలేశంకూడా లేని కైవల్యాన్ని పొందినవాడిని గురించి పలుచోట్ల సాదించిన ఆళ్వార్లు అతడికంటెను గొప్పవాడైన బ్రహ్మాత్మకస్వాత్మోపాసకుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడిగురించిన్నీ, అతడికి బ్రహ్మానుభవం ఉంటుందన్నదానిని గురించిన్నీ ఎక్కడ చెప్పేరు? అనే ప్రశ్న వస్తున్నది. "**కణ్కళ్ శివన్దు**" (తి.వా.మొ. 8. 8) అనే తిరువాయ్‌మొఴిలో అయిదు మొదలు ఎనిమిదవ పాశురంవరకూ ఇతడిని గురించి ఆళ్వారులు ప్రసాదించేరని (ముదలి)యాండానున్నూ, కైవల్యనిష్ఠునిగురించియే ఆళ్వారులు సాదించేరని ఎంబారుకూడా నిర్వహించేరని ఈడువలన తెలుస్తున్నది. అయిదవ పాశురావతారికలో "ఈ తరువాత నాలుగు పాశురాల్లో పటగతమైనశ్లోక్యాన్ని విడదీసి నిష్కర్షకశబ్దంతో వ్యవహరించినట్లు, '**ఎమ్బెమ్మానోడు**- మాస్వామియైన ఈశ్వరుడు ఇతడిని తనకు శేషమని భావించినట్లు ఇతడుకూడా తనను అతడికి శేషముగా అనుసంధించి' (తి.వా.మొ. 8-8-8) అనే పాశురం వరకూ కేవలాత్మస్వరూపాన్ని చెప్పుతున్నది-అని ఎంబారు సాదించేరు. ఆండాన్ "ప్రకారమైన రూపంలోనే చెప్పుతున్నది" అని"అని సాదించేరని నంబిళ్ళగారివ్యాఖ్య. ఎనిమిదవ పాశురం ఈడులో "**ఎమ్బెమ్మానోడు ఒత్తే శెన్టు అఙ్గుళ్ళఙ్గాడ క్కాడిన్ఱాకిల్ నల్లురైప్పే**" అన్నవాక్యాలకి ఎంబారు నిర్వాహంలోనూ, ఆండాన్ నిర్వాహంలోనూ అర్థభేదం స్పష్టంగా నంబిళ్ళగారు చూపిస్తున్నారు. "**ఎమ్బెమ్మానోడు ఒత్త తేశు ఎన్టు**" అని ఉండవలసినది, మధ్యను సంకోచంవచ్చి "**ఒత్తేశెన్టు**" అని ఉన్నట్టు తీసికొని "**ఎమ్బెరుమానైప్పోలే శుద్ధియై యుడైయదాయ్ జ్ఞానానందలక్షణమాయిరుప్పతు జీవాత్మా**" అనే కైవల్యనిష్ఠుడి అనుసంధానమును ఆళ్వారు చెప్పుతున్నట్టున్నూ, "**నల్లురైప్పు**" అని "ఆత్మప్రాప్తి సిద్ధిస్తుంది" అని అతడికి ఫలాన్ని చెప్పేదిగాకూడా ఎంబారు నిర్వాహం. ఈవిధంగా మధ్యని సంకోచంగా తీసుకొనకుండా, "**ఎమ్బెమ్మానోడుఒత్తే శెన్టు**" అని విడదీసి "**ఎంబెరుమాన్ తనక్కు శేషమాక ఇవ్వాత్మవస్తువై నినైత్తిరుక్కుమాపోలే, ఇవనుమ్ అవనోడు ఒత్తు - అవన్ నినైవోడు ఒత్తు, అద్దశైయిల్ శేషత్వానుసంధానమ్ కూడుమాకిల్ నల్ల వాయ్‌ప్పు**" అని తీసుకొనటం ఆండాన్ నిర్వాహం. ఇక్కడ "**అణ్డాన్ పణిక్కుమ్బడి- 'నిన్ఱ ఒన్ఱై ఉణర్న్దేనుక్కు' అనే పాశురం** నుండి నిష్కృష్టాత్మానుసంధానం మాత్రమేకాకుండా, భగవచ్ఛేషత్వపర్యన్తముగా అనుసంధిస్తున్నది... ఎంబెరుమానుడు తనకు.... నల్లవాయ్‌ప్పు" అని ఈడులోనూ "**నల్లురైప్పు- నల్ల వాయ్‌ప్పు; భగవదనుభవం సిద్ధిక్కుమ్ ఎన్ఱపడి**" అని ఆండాన్ నిర్వాహంలో తాత్పర్యం" అని అరుంబదవ్యాఖ్యలలో ఉన్నవాక్యాలు- బ్రహ్మాత్మకంగా తన ఆత్మను అనుసంధించి బ్రహ్మానుభవాన్ని పొందే పంచాగ్నివిద్యానిష్ఠుడే ఇక్కడ చెప్పబడుతున్నాడు- అని ముదలియాండాన్ భావిస్తున్నారని స్పష్టంగా తెలుస్తున్నాయి. వీటివలన ఈ అవతారికాభాష్యంలో "ఆత్మయాథాత్మ్యవిత్" అనబడే పంచాగ్నివిద్యానిష్ఠుడు జిజ్ఞాసు అనబడే కైవల్యార్థికంటే చాలాభిన్నుడు అని అవిచాల్యంగా తేలింది. ఈ విషయాన్నే న్యాయసిద్ధాంజనంలో జీవపరిచ్ఛేదం చివరను "**అత్ర కిఞ్చిదుచ్యతే- యస్త్వయం ఆత్మయాథాత్మ్యవిదః పరమపురుషనిష్ఠస్య చ సాధారణీం**

**✱రమణీయచరణాః..... కపూయచరణాః (ఛాం.5.10.7) ఇతి పుణ్యపాపహేతుకో మనుష్యాది-**

ఏవంవిధశరీరసంబంధమాత్రస్యౌపాధికత్వప్రదర్శనాయాహ- **పుణ్యపాపహేతుక** ఇతి। రమణీయచరణా రమణీయం యోనిం....కపూయచరణాః కపూయాం యోనిమిత్యాదివచనాన్నకేవలాచిద్విషయమిదం ప్రకరణమ్। ✱తద్య ఇత్థం విదుర్యేచేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే ఇత్యుక్తయద్వృత్తద్వయస్య ✱తేఽర్చిషమిత్యేకేన తద్వృత్తేన ప్రతినిర్దేశాదుభయోర్గతివిశిష్టేతి జ్ఞాపనాయ ✱తద్య ఇత్థం విదుః ✱తేఽర్చిషమితి వ్యవహిత ముపాత్తమ్। ఇత్థంశబ్దానూదితం ప్రస్తుతాకారవిశేషం దర్శయతి **వివిక్తే**తి। నను తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతీత్యర్చిరాదినా గతస్యబ్రహ్మప్రాప్తిశ్శ్రూయతే; తత్కథం కేవలాత్మోపాసకస్యబ్రహ్మ-ప్రాపకార్చిరాదిప్రాప్తిరిత్యత్రాహ **ఆత్మయాథాత్మ్యే**తి। అయం పఞ్చాగ్నివిద్యానిష్ఠో న కేవలాత్మోపాసకః;

**అర్చిరాదికాం గతిమాహ ఇత్యాదిగ్రన్థః ప్రస్తుతమాత్రేణ కైవల్యనిష్ఠ పరమపురుషనిష్ఠవిషయ ఇతి న మన్తవ్యమ్। కిన్తు పరమాత్మాత్మకస్వాత్మానుసన్ధాతృస్వాత్మశరీరకపరమాత్మానుసన్ధాతృభేదభిన్నబ్రహ్మవిద్విషయ ఏవ। తథా సతి ఆత్మయాథాత్మ్యవిచ్ఛబ్దోఽప్యత్యన్తానుగుణః। ఏకగ్రన్థశకలాస్వారస్యమ్ బహుగ్రన్థస్వారస్యాయ గ్రాహ్యమ్। న చాత్రకశ్చిద్భగవద్యామునమునివచనవిరోధగన్ధోఽపి ఇతి। శ్రీమద్గీతాభాష్యేఽపి పఞ్చాగ్నివిద్యానిష్ఠస్య బ్రహ్మాత్మకస్వాత్మాను-సన్ధానం, తత్క్రతున్యాయాత్ బ్రహ్మప్రాప్తిశ్చ స్ఫుటతరమ్ ప్రత్యపాది**" (ఇక్కడ కొన్ని విషయాలు చెప్తున్నాను. 'ఆత్మయాథాత్మ్యవిదుడికి, పరమపురుషనిష్ఠుడికీ సాధారణమైన అర్చిరాదిగతిని చెప్పుతున్నాడు' అనే గీతాభాష్యగ్రంథం- ఈ ప్రకరణంలో ప్రస్తావించబడినవారు అన్నదే కారణంగా కైవల్యనిష్ఠుడినీ, పరమపురుషనిష్ఠుడినీ గురించే చెప్తున్నది అని భావించకూడదు. (అలా అయితే, అది ఎవరినిగురించి చెప్తున్నది? అంటే) పరమాత్మను ఆత్మగా గలవాడిగా తన ఆత్మను ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠుడు, తన ఆత్మను శరీరముగా గలవాడిగా పరమాత్మను ఉపాసించేవాడు అని రెండు రకాల బ్రహ్మోపాసకుల విషయమే అది. అలా తీసికొంటేనే (కైవల్యనిష్ఠుడి విషయంగా ఎక్కడా ప్రయోగించబడక, జ్ఞానికే తగిన) **ఆత్మయాథాత్మ్యవిత్**' అనే శబ్దంకూడా చక్కగా తగియుంటుంది. గీతాభాష్యమనే ఒక గ్రంథంలో ప్రకరణభంగమనే ఒక అస్వారస్యం, శ్రీభాష్య,గీతాభాష్యాలు మొదలైనవాటిలో అనేకవాక్యాల స్వారస్యాన్ని గుర్తుచేసుకొని గ్రహించవలసియుంటుంది. (గీతార్థసంగ్రహంలో ఆళవందార్ కైవల్యనిష్ఠుడిని '**అక్షరయాథాత్మ్యార్థి**' అని సూచిస్తున్నారే తప్ప "**ఆత్మయాథాత్మ్యార్థి**" అని చెప్పలేదుగనుక) ఇక్కడ భగవద్యామునమునివరుల వచనానికి విరోధలేశమూ లేదన్నమాట. గీతాభాష్యంలోకూడా పంచాగ్నివిద్యానిష్ఠుడికి బ్రహ్మాత్మకమైన తన ఆత్మను అనుసంధానించటం, తత్క్రతున్యాయంవలన బ్రహ్మప్రాప్తీ, చాలా స్పష్టంగా సాదించబడింది) అని శ్రీవేదాంతదేశికులు సాదించేరు.

తాత్పర్యచంద్రికలో శ్రీవేదాంతదేశికులు '**అక్షరయాథాత్మ్యవిత్**' అనిన్నీ, '**జిజ్ఞాసు**' అనిన్నీ చెప్పబడేవాడే '**ఆత్మయాథాత్మ్యవిత్**' అని ఈ అవతారికాభాష్యంలో చెప్పబడినవాడినిగా భావించి మధువిద్యానిష్ఠుడికి వసుపదాన్ని పొందటాన్ని పురస్కరించుకొని బ్రహ్మానుభవం లభిస్తున్నదన్నట్లు, అతడికి కైవల్యం అవాంతరఫలం (మధ్యలో లభించే ప్రయోజనం) అనిన్నీ, బ్రహ్మానుభవమే ముఖ్యఫలమనిన్నీ నిర్వహించటంలో దానికి వ్యతిరేకంగా న్యాయసిద్ధాంజన శ్రీసూక్తులలో కైవల్యనిష్ఠుడు, ఆత్మయాథాత్మ్యవిదుడు, వేరువేరైనవారని చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, వారికాలంలో వారిపక్షంతప్ప కైవల్యనిష్ఠుడిని గురించి రెండుపక్షాలుండేవి, కైవల్యం నిత్యమైనముక్తే అనే ఆ రెండుపక్షాలవారూ భావించేవారు. అది నిత్యమైన ముక్తే అయినప్పటికీ, అందులో బ్రహ్మానుభవం లేశమాత్రమైనా ఉండదే! కనుక, కైవల్యార్థి ఈ రెండింటినీగల ఆత్మయాథాత్మ్యవిదుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడికంటే వేరైనవాడని దివ్యప్రబంధవ్యాఖ్యానాల పక్షం; కైవల్యనిష్ఠుడు పంచాగ్నివిద్యానిష్ఠుడే, ఇతడికి అర్చిరాదిగతీ ఉంటుంది; శ్రుతిలోనూ, శ్రీభాష్యాదిగ్రంథాల్లోనూ, ఇతడికి బ్రహ్మప్రాప్తినిచెప్పటం బ్రహ్మం విశేషణంగా ప్రకాశించటంతోనే అని ఇతరుల పక్షం. శ్రీదేశికులు ఈ రెండవపక్షంవారిని ఖండించి వాదించినప్పుడు వారికి శ్రీభాష్యాదులు వ్యతిరేకమనీ, గీతాభాష్యం అనుకూలంగానున్నదనీ చూపించి "**ఉభయావిరుద్ధతయా గ్రంథనిర్వహణం తు శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్య-**

**భావోఽపామేవ భూతాన్తరసంసృష్టానాం, ఆత్మనస్తు తత్పరిష్వఙ్గమాత్రమితి చిదచితోర్వివేకమభిధాయ, *తద్య ఇత్థం విదుః *తేఽర్చిషమభిసంభవన్తి *ఇమం మానవమావర్తం నావర్తన్తే ఇతి వివిక్తే** అపితు, బ్రహ్మాత్మకస్వాత్మానుసన్ధాయీతి భావః; అన్యథా తత్క్రతున్యాయవిరోధ ఇత్యభిప్రాయేణాహ- **తత్క్రతున్యాయాచ్చే**తి। **చ**కార ఇతరేతరయోగే। యథావస్థితాత్మానుసన్ధానస్య పరశేషతైకరసత్వాను-

చంద్రికాయాం ఉక్తమస్మాభిః" (శ్రీభాష్యాదులకును, గీతాభాష్యానికీ విరుద్ధంకాకుండా శ్రీసూక్తులని నిర్వహించటాన్ని శ్రీమద్గీతాభాష్యవ్యాఖ్యానమైన తాత్పర్యచంద్రికలో మాచేత చెప్పబడింది) అని తమ పక్షాన్ని చెప్పి "అత్ర కిఞ్చిదుచ్యతే" (ఇక్కడ కొన్నివిషయాలను చెప్పుతున్నాను)అని ఆరంభించిచెప్పినది వెనుక చెప్పబడిన రెండవపక్షం పంచాగ్నివిద్యా-నిష్ఠుడిని కైవల్యనిష్ఠుడిగా చెప్పుకొనటంకంటే, దివ్యప్రబంధవ్యాఖ్యాతలవలె పంచాగ్నివిద్యానిష్ఠులకంటే వేరైనవాడు కైవల్యనిష్ఠుడని శ్రీభాష్యకారుల అనేకశ్రీసూక్తులకు తగియుంటుందని చూపినప్రకారమేగనుక తాత్పర్యచంద్రికకీ, న్యాయసిద్ధాంజనానికీ వ్యతిరేకత లేదు.

ఇక ఆత్మశబ్దమూ, అక్షరశబ్దమూ పర్యాయశబ్దాలు (ఒకే అర్థాన్ని చెప్పే పదాలు) అయినాయే; కనుక, ఆత్మయాథాత్మ్యవిదుడు అనబడే పంచాగ్నివిద్యానిష్ఠుడినే అక్షరయాథాత్మ్యవిదుడైన కైవల్యనిష్ఠుడిగా తీసికొనటం స్వారస్యమేగదా! అనే ప్రశ్న వస్తున్నది. ఆత్మశబ్దం జీవాత్మపరమాత్మలను చెప్పే సాధారణపదం. అది ఇక్కడ జీవాత్మనే చెప్పుతున్నది అని ప్రకరణాన్నిబట్టి నిర్ధారించబడుతున్నది. అదేవిధంగా, అక్షరశబ్దం "తదక్షరమధిగమ్యతే"(ముండ. 1-1-5) మొదలైన వాక్యాలలో పరమాత్మని చెప్పటం, "అమృతాక్షరం హరః"(శ్వే. 1-10) మొదలైనస్థలాల్లో జీవాత్మని చెప్పటమూ, "అక్షరాత్ పరతః పరః" (ముండ. 2-1-2) (అక్షరశబ్దముచే చెప్పబడు అచేతనముకంటె గొప్పదైన జీవాత్మకంటెను గొప్పదైన పరమాత్మ) "అక్షరం తమసి లీయతే" (సుబాల. 2) (అక్షరమనబడే దశలోనున్న ప్రకృతి 'తమస్' అనబడే దశలోనున్న ప్రకృతిలో లయం పొందుతున్నది) మొదలైన స్థలాల్లో అచేతనపదార్థాన్ని చెప్పుతూ, "సర్వకామాంశ్చ సాక్షరాన్" (గద్యంలో ఎత్తుకొనబడిన పురాణశ్లోకం) "సంసృత్యక్షర వైష్ణవాధ్వసు" (చతుః శ్లోకి-3) "ఐశ్వర్యమక్షరగతిం" (శ్రీగుణ. 58) మొదలైన స్థలాల్లో కేవలాత్మానుభవమైన కైవల్యమోక్షాన్ని చెప్పుతూండటంగా ప్రయోగించబడినప్పటికీ, ప్రకరణానుసారంగా గీతార్థసంగ్రహం(12)లోనూ, గీతాభాష్యం (8వ అధ్యాయం అవతారిక) లోనూ అక్షరయాథాత్మ్యశబ్దం కేవలాత్మానుభవమనే కైవల్యమోక్షాన్నే చెప్పుతున్నదని గ్రహించవలెను గనుక, అక్షరయాథాత్మ్యవిదుడైన కైవల్యనిష్ఠుడును, ఆత్మయాథాత్మ్యవిదుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడున్నూ, వేరువేరైనవారే. శ్రీభాష్యకారులు గీతాభాష్యంలోనున్న రెండు ప్రకరణాల్లో ఈ రెండుశబ్దాలనీ ప్రయోగించి, ఆ రెండుశబ్దాలతో చెప్పబడినవారికి ప్రాప్యంలోనూ, ఉపాసనలోనూ, చాలా భేదాన్ని చూపించటమే ఈ ఇద్దరూ వేరువేరైనవారే అని చూపుతున్నది. "కణ్గళ్ శివన్దు"(8-8) తి.వా.మొ.లో 5నుంచి 8వరకూ ఉన్న పాశురాలు కేవలాత్మోపాసకుడినే చెప్తున్నాయి. అతడికి ఫలం ఆత్మప్రాప్తి అని ఎంబార్ నిర్వహించటం, అవి బ్రహ్మాత్మకములుగా ఆత్మను ఉపాసించేవాడిని చెప్పుతున్నవి, అతడికి బ్రహ్మానుభవమే సిద్ధిస్తుందని ముదలియాండాన్ నిర్వహించటంకూడా అక్షరయాథాత్మ్యవిదుడైన కేవలాత్మోపాసకుడును, ఆత్మయాథాత్మ్యవిదుడైన బ్రహ్మాత్మకస్వాత్మోపాసకుడున్నూ, చాలా భిన్నమైనవారు అని స్పష్టంగా చూపుతున్నది. ఇంకా చాలా పాశురాల వ్యాఖ్యానాల్లో కైవల్యనిష్ఠుడికి, బ్రహ్మానుభవలేశగంధమైనా లభించదని వ్యాఖ్యాతలు సాదించటం దీన్ని దృఢపరుస్తున్నది. కనుక, దివ్యప్రబంధవ్యాఖ్యాతలు ఇష్టపడే పక్షం ఇదే అవుతుంది.

ఇక ప్రకరణంలో ప్రస్తావమే లేని పంచాగ్నివిద్యానిష్ఠుడిగురించి భాష్యకారులు ఇక్కడ ఎందుకు ప్రస్తావిస్తున్నారు అనే ప్రశ్న వస్తుంది. అర్చిరాదిగతీ, బ్రహ్మానుభవమూ పరమపురుషనిష్ఠుడికి మాత్రమే కాకుండా ఆత్మోపాసకులలో ఒక వర్గమైన పంచాగ్నివిద్యానిష్ఠులకీ ఉంటుంది అని బ్రహ్మసూత్రాలలో కార్యాధికరణంనుండి తేలిన అర్థాన్ని అర్చిరాదిగతిని గురించిన శ్లోకాలని వివరించేటప్పుడు తప్పకుండా తెలుపవలసినదిగనుకనూ, ప్రకరణంలో అవ్యవహిత మైన వెనుకటి (22వ) శ్లోకంలో ప్రస్తావించబడిన జ్ఞానులు పంచాగ్నివిద్యానిష్ఠులనీ, పరమపురుషనిష్ఠులనీ రెండువిధాలుగా ఉంటారని చూపవలసిన అవసరంగనుకనూ, అతడిని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. ఆవిధంగా

**చిదచిద్వస్తునీత్యాజ్యతయా ప్రాప్యతయా చ య ఇత్థం విదుస్తేఽర్చిరాదినా గచ్ఛన్తి, న చ పునరావర్తన్త ఇత్యుక్తమితి గమ్యతే । ఆత్మయాథాత్మ్యవిదః పరమపురుషనిష్ఠస్య చ *స ఏనాన్ బ్రహ్మ గమయతీతి**

సన్తానరూపత్వే ప్రమాణమాహ- **య ఆత్మని**తి। ఆదిశబ్దేన పఠితం విశ్వస్య (నా.6.11.3) కరణాధిపాధిపః (శ్వే. 6.9) ఇత్యాదివాక్యశతం గృహ్యతే। అత్ర శారీరకభాష్యాదివిరోధో మన్దైరాశఙ్క్యతః; ఇహ తావచ్ఛ్రుతిసూత్ర-

ప్రస్తావించినప్పుడు పంచాగ్నివిద్యానిష్ఠుడిని అంతకుముందు ప్రస్తావించబడిన కైవల్యనిష్ఠుడని ఎవరూ భ్రాంతిలో ఉండకూడదనే --కైవల్యనిష్ఠుడినిగురించి తాము అంతకుముందే ప్రయోగించిన కైవల్యార్థి, ప్రకృతివియుక్తాత్మస్వరూపావాప్తీచ్ఛుకుడు, మొదలైన పదాలని వెయ్యకుండా, కైవల్యార్థినిగురించి తాముగాని ఆళవందార్ మొదలైన పూర్వాచార్యులు గాని ఎక్కడా ప్రయోగించకపోవటం, జ్ఞానుల లక్షణంతోబాటు సరిపోయిన '**ఆత్మయాథాత్మ్యవిదుడు**' అనే శబ్దంచేత అతడిని చెప్పి, కైవల్యార్థికి లేదని (7-17) (8-22) మొదలైన శ్లోకభాష్యాల్లో తమచేత చూపబడిన భగవదనుభవాన్నీ, (8-26) శ్లోకభాష్యంలో (లేదని) చూపబోతున్న అర్చిరాదిగతినీ ఇతడికి ఉన్నదని ప్రమాణాలని చూపి నిరూపిస్తున్నారు. కనుక , ఇక్కడ చెప్పబడే 'ఆత్మయాథాత్మ్యవిదుడు' అనబడే పంచాగ్నివిద్యానిష్ఠుడిని, కైవల్యనిష్ఠుడిగా భావించటానికి ఏమాత్రమూ అవకాశమే లేదు. ఇక దీనిని దృఢపరిచే అవతారికాభాష్యం తరువాతి భాగాలను చూద్దాం.

ఇక - ఛాందోగ్యంలో ఎనిమిదవ ప్రపాఠకంలో నున్న దహరవిద్యాప్రకరణంలో, ఏడవ ఖండంనుండి ఆరంభించిన ప్రజాపతివాక్యంలోనూ, "**అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి**" (కఠ. 2-12) (మనసును ఆత్మయందు స్థిరముగా నిలిపియుంచుటచేత జీవాత్మ దర్శనాన్ని పొంది దాని ఫలంగా పరమపురుషుడిని ఉపాసించి, ఉపాసకుడు ఈ ఇహలోకసుఖదుఃఖములను వదలుచున్నాడు) అని కఠోపనిషత్తులోకూడా పరమాత్మోపాసనకి అంగముగా చెప్పబడిన ఆత్మదర్శనాన్నే "**తద్య ఇత్థం విదుః**" అనే వాక్యఖండం సూచిస్తున్నదని చెప్పవచ్చుగదా; ఇక్కడ వేరుగా ఒకరకమైన ఆత్మోపాసకుడిని చెప్పుతున్నట్లు భావించనక్కర లేదనే ప్రశ్న వస్తున్నది. దానికి సమాధానంగా "**తద్య ఇత్థం విదుః తేర్చిషమభిసంభవన్తి**" (ఈవిధంగా ఆత్మని ఉపాసించేవారు అర్చిరాదిగతిద్వారా పోవుచున్నారు)అని మాత్రం చెప్పితే ఆవిధంగా చెప్పవచ్చును. ఇక్కడమాత్రం "**తద్య ఇత్థం విదుః; యే చేమేఽరణ్యేశ్రద్ధా తప ఇత్యుపాసతే**" అని ఆత్మని ఉపాసించేవారితోబాటు పరమాత్మోపాసకులనుకూడా రెండు యచ్ఛబ్దాలతోనున్న వాక్యఖండాలలో వేరుగా ఎత్తుకొని చకారంచేత ఇద్దరినీ సముచ్చయించి(చేర్చి) ఇద్దరికీ అర్చిరాదిగతిని చెప్పటంవలన, ఈ వాక్యం- భగవద్గీత 3వఅధ్యాయం అవతారికాభాష్యంలో తెలుపబడిన ప్రజాపతివాక్యంలోనూ, కఠోపనిత్తులోనూ, చెప్పబడిన పరమాత్మోపాసనకి అంగమైన ఆత్మదర్శనాన్ని చెప్పలేదనిన్నీ, పరమాత్మోపాసకులకంటే వేరైన ఆత్మోపాసకులలో ఒకరకంవారినీ, పరమాత్మోపాసకులనీ చేర్చి ఎత్తుకొని, ఇద్దరికీ అర్చిరాదిగతిని చెప్పుతున్నదని తెలుస్తున్నది.

ఇక "**తద్య ఇత్థమ్ విదుః**" అనేది ఆత్మోపాసకులలో ఒకవర్గంవారిని చెప్పుతున్నది అని ఎలా చెప్పగలం? అంటే ఈ విషయం పంచాగ్నివిద్యాప్రకరణాన్ని పరిశీలిస్తే స్పష్టంగా తెలుస్తుంది. అంటే - జలం మొదలైన భూతసూక్ష్మాలతో కలిసియున్న జీవుడు ధూమాదిమార్గంలో స్వర్గానికి పోయి వెనక్కివస్తున్నప్పుడు - దేవలోకమైన అగ్నిలో శ్రద్ధారూపమైన హవిస్సుగను, పర్జన్యుడనే అగ్నిలో సోమరూపమైన హవిస్సుగను, భూమి అనే అగ్నిలో వర్షరూపమైన హవిస్సుగను, పురుషుడనే అగ్నిలో అన్నరూపమైన హవిస్సుగను, స్త్రీ అనే అగ్నిలో రేతన్(వీర్యం) రూపంలోనున్న హవిస్సుగను, ఈవిధంగా అయిదు అగ్నులలో అయిదురకాలైన హవిస్సులుగా హోమం చెయ్యబడునట్లుగా "**ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి**" [ఛాం. 5. 9. 1] [ఈవిధంగా జలములు మొదలైన భూతసూక్ష్మాలు అయిదవ ఆహుతిలో 'పురుషుడు' అనేపేరుగలవి అవుతున్నాయి] అనేవాక్యంవరకూ ఉన్న వాక్యాలలో చెప్పబడింది. ఈవాక్యాలనుంచి- చేతనమై, వికారంలేని ఆత్మకంటె వేరైనదీ, అచేతనమై, వికారమున్న భూతాలైన శరీరానికే ఈ మార్పులు సంభవిస్తున్నాయి, ఆత్మ ఆ శరీరంలో చేరియున్నదే తప్ప మార్పులు పొందటం లేదు అని తెలుస్తున్నది. ఈ శరీరంతో కలిసియుండటంకూడా పుణ్యపాపకర్మలవలన కలుగుతున్నదే అని "**తద్య ఇహ రమణీయచరణాః.... రమణీయాం యోనిం ఆపద్యేరన్.... అథ య ఇహ కపూయచరణాః... కపూయాం**

**బ్రహ్మప్రాప్తివచనాదచిద్వియుక్తమాత్మవస్తు బ్రహ్మాత్మకతయా బ్రహ్మశేషతైకరసమిత్యనుసన్ధేయమ్;**
భాష్యాదిష్వన్యత్ర చ పఞ్చాగ్నివిదః పరమాత్మాత్మకస్వాత్మానుసన్ధాతృత్వమర్చిరాదిగతిశ్చావిశేషేణోచ్యతే।

**యోనిం ఆపద్యేరన్**" [ఛాం. 5. 10. 7] [తిరిగి వచ్చేవారిలో పక్వమైన పుణ్యకర్మాధిక్యమున్నవారు బ్రాహ్మణులు, క్షత్రియులు మొదలైన విశేషజన్మలలో ఒకదానిని పొందుతున్నారు. పక్వమైన పాపకర్మాధిక్యం ఉన్నవారు కుక్క, పంది మొదలైన హీనజన్మలలో ఒకదానిని పొందుదురు] అనే వాక్యం చూపుతున్నది. ఈ విధంగా శరీరం కంటెను భిన్నమైనదని ఆత్మను చూపి, '**తద్య ఇత్థమ్ విదుః**" అని యచ్ఛబ్దంతోనున్న వాక్యఖండంచేత ఆ జీవాత్మను ఉపాసించే వానిని ఎత్తి, "**యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే**" అని మరొకయచ్ఛబ్దంతోనూ, చకారంతోనూ ఉన్న వాక్యఖండంతో పరమాత్మోపాసకుడిని చేర్చటంతో "**తద్య ఇత్థంవిదుః**" అనే వాక్యఖండంచేత ఎత్తిచూపబడుతున్నాడు అన్నది స్పష్టం. "**ఇత్థం విదుః**"[ఈ విధంగా ఉపాసించుతున్నారు]అనటంవలన, ఈ పంచాగ్నివిద్యాప్రకరణంలో జీవోపాసకుడే ఎత్తి చెప్పబడినట్లుగా అచిత్తుని త్యాజ్యము(వదిలించుకొనదగినది) గానూ, చిత్తుని ప్రాప్యం(స్వీకరించదగినది) గానూ వీరు ఉపాసిస్తున్నారని అనటంచేత ఇతడుకూడా ఒకరకానికి చెందిన ఆత్మోపాసకుడే అని చాలా స్పష్టంగా తెలుస్తున్నది. ఈవిధంగా రెండు యచ్ఛబ్దాలచేత రెండురకాలవారినీ ఎత్తి "**తేర్చిషమభిసంభవన్తి**" అని చెప్పటంవలన ఇద్దరికీ అర్చిరాదిగతి యుంటుందనిన్నీ, "**ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నా వర్తన్తే**"[ఛాం. 4. 15. 6] [ఈ అర్చిరాదిగతిలో వచ్చినవారు ఈ సంసారమండలానికి తిరిగి రారు] అని చెప్పటంచేత ఇద్దరికీ పునరావృత్తి లేదు అన్నదికూడా స్పష్టమౌతున్నది.

ఇక "**తద్య ఇత్థం విదుః**" అని చెప్పబడినవాడు ఆత్మోపాసకుడే అయితే, ఇతడు ఛాందోగ్యం ఏడవ ప్రపాఠకంలో అచేతనవస్తువులకంటె వేరైనదై, ప్రాణశబ్దంచేత చెప్పబడిన తన ఆత్మను ఉపాసించే కేవలాత్మోపాసకుడా? లేక భిన్నమైనవాడా? అనే ప్రశ్న వస్తున్నది. పంచాగ్నివిద్యాప్రకరణాన్ని- పరిశీలిస్తే, ఇతడు కేవలాత్మోపాసకుడు కాడనిన్నీ, బ్రహ్మాత్మకంగా తన ఆత్మను ఉపాసించేవాడే ఇతడని తెలుస్తున్నది, ఎలా అంటే, "**తత్ పురుషోఽమానవః స ఏనాన్ బ్రహ్మ గమయతి**"[ఛాం. 4. 15. 6][ఆ అమానవపురుషుడు వీరిని బ్రహ్మమును పొందించుచున్నాడు.] అని అర్చిరాదిగతిలో వెళ్ళిన ఆత్మయాథాత్మ్యవిదుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడికీ, పరమపురుషనిష్ఠుడికినీ బ్రహ్మప్రాప్తి ఈ ప్రకరణంలో ఫలంగా చెప్పబడుతున్నది. దానివలన ఈ ఇద్దరికినీ అచిత్తునుండి విడిపడిన ఆత్మస్వరూపం-బ్రహ్మాత్మకంగానూ [బ్రహ్మను అంతర్యామిగా గలిగినది] అనిన్నీ ఉపాసించదగినది అని తెలుస్తున్నది. "ఉపాసన ప్రకారమే ఫలం సంభవిస్తుంది" అనే తత్క్రతున్యాయాన్ని తీసికొనిచూచినప్పుడు బ్రహ్మమును పొందే ఇతడు బ్రహ్మమును ఉపాసించియుండియుండును అని సిద్ధించుతుంది. కనుక ఈ పంచాగ్నివిద్యానిష్ఠుడు ఏడవ ప్రపాఠకంలో చెప్పబడిన కేవలాత్మోపాసకుడు కాడు, బ్రహ్మాత్మకంగా తన ఆత్మను ఉపాసించేవాడేనని స్పష్టంగా తెలుతున్నది. ఆత్మఅనేది బ్రహ్మనికి శేషముగానే సహజమైనదిగా గలదని "**య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తర....యస్యాత్మా శరీరమ్**" [శతపథ-మాధ్యందినశాఖ-14-6. 5-30] [ఎవడు ఆత్మయందునిలచియున్నాడో, ఆత్మలో ఉన్నాడో, ఎవడికి ఆత్మ శరీరమో],"**పతిం విశ్వస్య**" [తై. నా] [లోకమంతటికీ నాయకుడు నారాయణుడే] "**కరణాధిపాధిపః**"[శ్వే. 6. 9] [ఇంద్రియాలను నియమించే జీవుడికి స్వామి] ఇత్యాది నూటికిమించిన వేదవాక్యాలనుండి సిద్ధిస్తున్నది. ఈసత్యాన్ని అనుసంధిస్తూ ఉపాసించిన ఆత్మయాథాత్మ్యవిదుడైన పంచాగ్నివిద్యానిష్ఠుడు ఏడవప్రపాఠకంలో కేవలాత్మను ఉపాసించే వాడుగ చూపబడిన అధికారికంటే ఇతడికి బ్రహ్మానుభవముకూడా ఉన్నదని పంచాగ్నివిద్యాప్రకరణంనుండే ఈవిధంగా తెలుపుతున్నది.

ఇక్కడ బృహదారణ్యకంలో అర్చిరాదిగతిని చెప్పినప్పుడు "**పురుషోమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి**" [బృ. 8. 2. 15] [(పరమాత్మవలన) మనసుతో(సంకల్పంవలన) సృష్టించబడిన (అమానవ)పురుషుడు వచ్చి, వారిని బ్రహ్మలోకములను పొందించుచున్నాడు] అని బ్రహ్మలోకప్రాప్తియే చెప్పబడటం, కైవల్యనిష్ఠుడైన పంచాగ్నివిద్యా-నిష్ఠుడికి బ్రహ్మలోకప్రాప్తి ఉన్నదని చెప్పబడిందిగాని బ్రహ్మమును పొందటం లేదనే భావంలోనే చెప్పబడిందే అంటే,

**తత్క్రతున్యాయాచ్చ । పరశేషత్త్రైకరసత్వం చ *య ఆత్మని తిష్ఠన్... యస్యాత్మా శరీరమ్ (శత.మాధ్య.14.6.5.30) ఇత్యాదిశ్రుతిసిద్ధమ్ ॥**

*యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।*
*ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥* 23

*అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ ।*
*తత్ర ప్రయాతా గచ్ఛన్తిబ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥* 24

భా॥ అత్ర కాలశబ్దో మార్గస్యాహఃప్రభృతిసంవత్సరాన్తకాలాభిమానిదేవతాభూయస్తయా

తస్యాశ్చ బ్రహ్మగమయితృత్వస్య శ్రుత్యాదిష్విహ చ *తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ఇతి సిద్ధత్వాత్ పఞ్చాగ్నివిదోఽపి పరమాత్మప్రాప్తిస్స్యేవేతి స్వీకర్తవ్యమ్। తత్ర ప్రాప్తౌ జ్ఞానినాం పరమాత్మా స్వవిశిష్టో భోగ్యః; అక్షరయాథాత్మ్యనిష్ఠానాం తు స్వస్వరూపమేవ పూర్వం భోగ్యమ్; వస్త్వాదిపదప్రాప్తిపూర్వక-

'బ్రహ్మ గమయతి" అన్నదికూడా దీనికి అనుగుణంగా బ్రహ్మలోకప్రాప్తిని చెప్పినది అని చెప్పవచ్చే - అనే వాదం శ్రీభాష్యాదులకు కుదరదు అని తెలియదగును. "**యత్తు 'బ్రహ్మలోకాన్' ఇతి లోకశబ్ద బహువచనాభ్యాం కార్యభూత హిరణ్యగర్భప్రతీతిరితి- తత్ అయుక్తమ్। నిషాదస్థపతిన్యాయేన "బ్రహ్మైవ లోకో బ్రహ్మలోకః" ఇతి కర్మధారయస్యైవ యుక్తత్వాత్। అర్థస్య చ ఏకత్వే నిశ్చితే బహువచనస్య 'అదితి పాశాన్' [పూర్వమీమాంసా 9.3.5]ఇతివదుపపత్తేః॥**" [శ్రీభాష్యం 4.3.11] [బ్రహ్మలోకాన్ అని బ్రహ్మశబ్దంతో లోకశబ్దాన్ని చేర్చి చెప్పి బహుత్వాన్ని కూడా పెట్టినందువలన, ఇక్కడ జీవుడైన హిరణ్యగర్భలోకప్రాప్తి చెప్పబడుతున్నదే తప్ప సర్వవ్యాపియైన బ్రహ్మమును పొందటం చెప్పబడలేదు అనే పూర్వపక్షం సరికాదు. పూర్వమీమాంసలో చెప్పిన నిషాదస్థపతిన్యాయంచేత, 'బ్రహ్మముయొక్క లోకము- బ్రహ్మలోకము' అని షష్ఠీతత్పురుషగా చెప్పటంకంటె, "బ్రహ్మమైన లోకం- బ్రహ్మలోకం" అని కర్మధారయసమాసంగా గ్రహించటమే తగియున్నదిగనుక, బ్రహ్మం ఒకదానిగురించే ఇక్కడ చెప్పబడుతున్నదని నిశ్చయించబడినప్పుడు 'బ్రహ్మలోకాన్' అన్న బహువచనంకూడా పూర్వమీమాంసలో(9.3.5) ఉన్న "అదితిః పాశాన్" అనే ప్రయోగం వలెనే ఏకవచనంగానే తీసికొనదగును] అనికార్యాధికరణశ్రీభాష్యంలో శ్రీభాష్యకారులు "బ్రహ్మలోకాన్ గమయతి" అనేదానిని "బ్రహ్మగమయతి" అన్నదానికి అనుగుణంగా నయనం చేసేరు. అంతేకాకుండా, ఈ అధికరణశ్రీభాష్యం లోనూ, (8-23,24) అవతారికాగీతాభాష్యంలోనూ, శ్రుతిని, తత్క్రతున్యాయాన్నిగ్రహించి పంచాగ్నివిద్యానిష్ఠుడికి బ్రహ్మప్రాప్తి చెప్పటంతో బ్రహ్మోపాసనను సాధించియున్నందున, ఇతడు బ్రహ్మమును ప్రాప్యముగనే తీసికొని ఉపాసించు చున్నాడనిన్నీ బ్రహ్మానుభవం ఇతడికి ప్రాప్యమైందనిన్నీ స్పష్టంగా తెలుస్తున్నది. కనుక, ఇతడు కైవల్యనిష్ఠుడుకాడు అన్నది వజ్రసమానంగా అయింది. ఇక కొన్ని శతాబ్దాలుగా ఈ కైవల్యవిషయంగా శ్రీవైష్ణవులలోనే - తెన్నాచార్య సంప్రదాయస్థులలోనే కలిగిన అనేకవిధాలైన కలవరాలను తొలగించి స్పష్టతను కలిగించటానికి "కైవల్యసిద్ధాంజనము" అన్న మాచేత రచించబడిన చిన్న గ్రంథాన్ని చూడమని పాఠకులను కోరుతున్నాము.-

23,24.ప్రతిపదార్థము: *భరతర్షభ* = భరతకులతిలకా! *యత్ర కాలే ప్రయాతాః యోగినః తు* = ఏ మార్గంలో పోతున్న యోగులు, **ఆవృత్తిం అనావృత్తించ** = సంసారమండలానికి తిరిగిరావటం, అట్లు తిరిగిరాకుండ బ్రహ్మన్ని పొందటమనే ఫలములను *యాన్తి* = పొందుతున్నారో *తం కాలం* = ఆ మార్గాలను **వక్ష్యామి** = చెప్పుతున్నాను **అగ్నిర్జ్యోతిః** = అర్చిస్సు, **అహః** = అహస్సు **శుక్లః** = శుక్లపక్షము, **ఉత్తరాయణం షణ్మాసాః** = ఉత్తరాయణమైన ఆరు మాసాలును *తత్ర ప్రయాతాః* = అనే ఈమార్గంలో పోతున్న *బ్రహ్మవిదః జనాః* = బ్రహ్మన్ని ప్రాప్యంగా ఉపాసించే ఉపాసకులు *బ్రహ్మగచ్ఛన్తి* = బ్రహ్మన్ని పొందుతున్నారు.

వ్యా. (యత్ర కాలే ప్రయాతాః యోగినః) ఏమార్గంలో పోవుచున్న యోగులు. ఇక్కడ 'కాల'శబ్దం

మార్గోపలక్షణార్థః। యస్మిన్ మార్గ ప్రయాతా యోగినోనావృత్తిం,పుణ్యకర్మాణశ్చావృత్తిం యాన్తి; తం మార్గం

బ్రహ్మప్రాప్తిసాధనమధువిద్యాదిన్యాయాదన్తతో బ్రహ్మప్రాప్తిః; ఈదృశవర్వక్రమప్రతినియమశ్చ ప్రాచీనాపేక్షాభేదాత్; స చ ప్రాచీనకర్మవిశేషాదితి *చతుర్విధా భజన్తే మామ్(7.16) ఇతి ప్రాగేవ దర్శితః। నచాత్ర జిజ్ఞాసోరన్య ఏవాత్మయాథాత్మ్యవిదితి భాష్యతే, జిజ్ఞాసువేద్యతయోక్తస్వభావవిసర్గయోరత్ర చ పఞ్చాగ్నివిద్యోదాహరణాత్; మధ్యే చ కైవల్యార్థిన ఏవ మూర్ధన్యనాడ్యా నిష్క్రమణమనావృత్తిశ్చోక్తా; ఆత్మయాథాత్మ్యాక్షరయాథాత్మ్యశబ్దయశ్చాత్ర న భిన్నార్థత్వమ్; తస్యోపాసనే కిఞ్చిదస్తి విశేషః; *తద్య ఇత్థం విదుర్యేచేమేఽరణ్యే (ఛాం.5.10.1) ఇతి విభాగనిర్దేశాభిప్రేత ఇతి భాష్యాదిషూక్తః। సారే తు *ఉభయేఽపి హి పరిపూర్ణం బ్రహ్మోపాసతే ముఖభేదేన; స్వాత్మశరీరకం బ్రహ్మ కేచన, బ్రహ్మాత్మకస్వాత్మానమితరే (4.3.14) ఇతి। అత ఏవ సప్తమో ప్రక్రాన్తో జిజ్ఞాసుః పరమాత్మప్రాప్తికామజ్ఞానివ్యతిరిక్తత్వాదబ్రహ్మాత్మకస్వాత్మానుసన్ధాయీతి

ప్రకరణానుగుణంగా అర్చిరాదిమార్గం, ధూమాదిమార్గం అనబడే రెండు మార్గాలను చెప్పుతున్నది. "**శుక్లకృష్ణ గతీ హ్యేతే**"(8.26) అని ఆరంభమయే తరువాతి శ్లోకంలో, వీటిని 'గతి'శబ్దంతో ఎత్తుకొని, తరువాతి శ్లోకంలో నైతే స్రుతీ (8.27) అని మార్గాన్ని చెప్పే సృతిశబ్దంచేత అనువదించటంవలన ఇక్కడ కాలమాత్రాన్ని చెప్పేదిగా చెప్పటం కుదరదు. పైగా, "**అతశ్చాయనేపి దక్షిణే**' (బ్ర.సూ. 4.2.19) అని ఆరంభమయే బ్రహ్మసూత్రంలో, దక్షిణాయనం, కృష్ణపక్షం రాత్రి, అనే కాలాల్లో మరణించినవాడుకూడా మోక్షాన్ని పొందవచ్చు అని చెప్పబడింది. కనుక, ఇక్కడ ఆయాకాలమాత్రములను 'అహః' మొదలైనపదాలు చెప్పేవిగా చెప్పకుండా అర్చిరాది, ధూమాది మార్గాల్లోనున్న ఆయా కాలాభిమానిదేవతలను చెప్పేవిగా చెప్పటమే తగియుంటుంది. కాలాన్ని చెప్పని "అగ్నిర్జ్యోతిః", "ధూమః" అనే పదాలను ఇక్కడ కలిపి ప్రయోగించటం దీన్నే ధ్రువపరుస్తుంది. కాలాభిమానిదేవతలే బహువచనంలోనున్నవారు గనుక కాలశబ్దంచేత మార్గం చెప్పబడుతున్నది. (**యోగినః**) జ్ఞానులును, పుణ్యకర్మలుచేసినవారు అనబడే రెండు వర్గముల యోగులు అని అర్థం చెప్పినట్లైతే "**సరూపాణాం ఏకశేష ఏకవిభక్తౌ**" (అష్టాధ్యాయి 1.2.64)(ఒకేవిభక్తిగల ఒకే రకమైన శబ్దాలలో ఒకశబ్దమే మిగిలియుంటుంది) అనే సూత్రప్రకారం "యోగినశ్చ యోగినశ్చ- యోగినః" అనే ఏకశేషద్వంద్వంగా తీసుకోనాలి. తరువాతి శ్లోకంలో పుణ్యకర్మ చేసినవారినికూడా, యోగులుగా ఎత్తుకొనటానికి ఇది కుదురుతుంది. లేదా, "**పుణ్యకర్మణశ్చ**" అనే పదాన్ని అధ్యాహరించుకొని "యోగులు అనావృత్తిని, పుణ్యకర్మచేసిన వారు ఆవృత్తినీ పొందుతారో" అని అర్థంచెప్పుకొనాలి. ఇక్కడ ఈశ్లోకంలో యోగులు అనేపదం జ్ఞానులనుమాత్రమే చెప్తుంది. గీతాభాష్యంలో ఈవిధంగానే గ్రహించబడింది. ఈ గీతాశ్లోకస్వారస్యాన్ని దృష్టిలో పెట్టుకొని 26వ శ్లోకభాష్యంలో అర్చిరాదిగతి జ్ఞానులకే చెందినది అని చూపబడిందిగనుక, ఇక్కడకూడా 'యోగినః' అన్నది జ్ఞానులనే చెప్పుతున్నదనటమే స్వరసమైన ప్రయోగం. (**తు**) 'తు'శబ్దం పాపులను నరకానికి తీసికొనిపోయే గతులకంటెను భిన్నత్వాన్ని చూపుతున్నది. (**ఆవృత్తిం అనావృత్తించ యాన్తి**)అర్చిరాదిమార్గంలో పోయే జ్ఞానులు మరలమరల సంసారమండలానికి తిరిగిరారు అనియు, ధూమాదిమార్గంలో పోయే పుణ్యకర్మకర్తలు సంసారమండలంలోనే తిరుగుతూంటారు అని భావన. (**తం కాలం వక్ష్యామి**)ఆ అర్చిరాది, ధూమాదిమార్గాలను నీకు చెప్పుచున్నాను. (**భరతర్షభ**) భరతకులానికి నాయకుడవైన నువ్వు ఈ రెండు మార్గములలో శ్రేష్ఠమైన అర్చిరాదిమార్గమును పొంది ఆమార్గములోనే బ్రహ్మమును పొందవలెను అని భావం. రెండవ శ్లోకంలో ఈ అర్చిరాదిమార్గాన్ని చూపుతున్నాడు. ఇక (**అగ్నిర్జ్యోతిః**)అగ్నిరూపమైనజ్యోతి; అంటే- అర్చిరాది మార్గంలో మొదటిదైన అర్చిస్సు, (**అహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్**)తరువాతివి అయిన పగలు, శుక్లపక్షము, ఉత్తరాయణమైన ఆరుమాసములు. "**అర్చిషోఽహః అహ్న ఆపూర్యమాణపక్షం, ఆపూర్యమాణపక్షాత్ యాన్ షడుదఙ్జేతి మాసాంస్తాన్, మాసేభ్యః సంవత్సరం, సంవత్సరాదాదిత్యం,ఆదిత్యాచ్చన్ద్రమసం, చన్ద్రమసోవిద్యుతమ్**"[ఛాం. 5.10.1,2] [అర్చిస్సునుండి అహస్సును, అహస్సునుండి శుక్లపక్షమును, శుక్లపక్షమునుండి సూర్యుడు ఉత్తరముఖముగా నడచు ఉత్తరాయణమైన ఆరుమాసములును, ఆ ఉత్తరాయణమునుండి సంవత్సరమును, సంవత్సరమునుండి

వక్ష్యామీత్యర్థః అగ్నిర్జ్యోతిరహశ్శుక్లషణ్మాసా ఉత్తరాయణమితి సంవత్సరాదీనాం ప్రదర్శనమ్॥23,24॥

న భ్రమితవ్యమ్। తస్య చోదారకోటిమాత్రే నివేశస్స్వాత్మానుభవవిలమ్బవిముఖజ్ఞానివ్యతిరేకాత్। అర్చిరాదిగతి నిషేధస్తు బ్రహ్మాత్మకత్వానుసన్ధానరహితస్వాత్మోపాసనవిషయః। ఇదమపి భాష్యాదిషు వ్యక్తమేవోక్తం- *తస్మాదచిన్మిశ్రం కేవలం వాఽచిద్వస్తు బ్రహ్మదృష్ట్యా తద్వియోగేనచ య ఉపాసతే న తాన్నయతి; అపి తు పరం బ్రహ్మోపాసీనాన్, ఆత్మానం చ ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకముపాసీనానాతివాహికో గణో నయతి (బ్ర.4.3.15) ఇత్యాదిభ్యః। యత్తుపునరుచ్యతే- *యే తు శిష్టాస్త్రయో భక్తాః ఫలకామా హి తే మతాః। సర్వే చ్యవనధర్మాణః(భా.మో.350)ఇతి; తత్రాపిఆత్మమాత్రనుభవసుఖస్య అస్థిరత్వాదేవ చ్యవనధరర్మత్వ ముచ్యతే; న తావతాపునస్సంసారప్రసఙ్గః, *ఇన్ద్రలోకాత్పరిభ్రష్టో మమ (గేయ)లోకపరాయణః। ప్రముక్తస్సర్వ-సంసారైర్మమ లోకం చ గచ్ఛతి(వ.పు.139.97), *ప్రచ్యుతో వా ఏషాస్మాల్లోకాదగతో దేవలోకమ్ (యజు. 6.1.1.5) ఇత్యాదిష్వివోత్తరోత్తరాతిశయితపదప్రాప్తావపి పూర్వపదభ్రంశమాత్రాచ్చ్యవన- ధర్మత్వవాచోయుక్తే-రవిరోధాత్, పరిమితసుఖానుభవవిలమ్బేన తదానీం నిరతిశయసుఖానుభవాభ్రష్టత్వేనాపి నిర్దోషపత్తేశ్చ। ఉపాసన-దశానుభూతే పరమాత్మని ఫలదశాయాం కిఞ్చిత్కాలమనుభవవిచ్ఛేదాద్వా ప్రాప్తభ్రంశలక్షణం చ్యవనధర్మత్వమ్ । *ప్రతిబుద్ధస్తు మోక్షభాక్(భా.మో.350)ఇతి చావ్యవహితమోక్షభాక్త్వం ప్రతిబుద్ధస్యోచ్యతే; న తావతాన్యస్య మోక్షాభావః, *భుక్త్వా చ భోగాన్విపులాంస్త్వమన్తే మత్ప్రసాదతః। మమానుస్మరణం ప్రాప్య మమ లోకమవాప్స్యసి॥ (వి.పు.5.19.26) ఇతివదవిరోధాత్। యథా చ ముముక్షోరేవ కస్యచిన్మధ్యే బ్రహ్మకాయనిషేవణ సుఖముచ్యతే; తథాఽత్రాపిస్థానవిశేషే స్వాత్మానువిలమ్బః। యథా చ *అథవా నేచ్ఛతే తత్ర బ్రహ్మకాయ- నిషేవణమ్। ఉత్క్రామతి చ మార్గస్థ(శ్చాన్తి)శ్శీతీభూతో నిరామయః॥ (మో.ధ.194.27) ఇత్యాదినా బ్రహ్మకాయనిషేవణసఙ్గాత్ ముక్తస్యదేవయానేన మార్గేణ పరమాకాశగమనముచ్యతే; తద్వదిహాపి స్వాత్మానుభవస్థానాత్ప్రచ్యుతస్య పరమవ్యోమాధిరోహస్స్యాత్; అర్చిరాదిగతిశ్చాస్యావాన్తరఫలానుభవాత్పశ్చాద్వా, గతిమధ్యే వా। దక్షిణాయనమృతస్య చన్ద్రమసస్సాయుజ్యవద్విశ్రమమాత్రరూపోయమవాన్తరఫలానుభవ ఇత్యుభయధాపి న విరోధః। ఏతేన పశ్చాదేవాస్యాప్రతీకలమ్బనత్వమిత్యపి నిరస్తం, మధువిద్యావదేవ ప్రథమ మపి తదుపపత్తేః। స్మరన్తిచ స్వాత్మానుభవస్థానం ముక్తిస్థానాదర్వాచీనం యోగినామమృతం స్థానం స్వాత్మ- సన్తోషకారిణామ్। ఏకాన్తినస్సదా బ్రహ్మధ్యాయినో యోగినో హియే। తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యన్తి సూరయః॥

ఆదిత్యునియు, ఆదిత్యునినుండి చంద్రునియు, చంద్రునినుండి, విద్యుత్పురుషునియు పొందుచున్నాడు] అని ఉపనిషత్తులో చెప్పబడిన సంవత్సరము మొదలైన అర్చిరాదిమార్గములోనున్న ఇతరాభిమానిదేవతలకును, ఇంకను ఇతరులకును ఇవి ఉపలక్షణము. ఈ మార్గంలోనున్న మరికొంతమంది ఎవరన్నది బ్రహ్మసూత్రంలో అర్చిరాది పాదంలో వివరించబడింది. ఈక్రిందనివ్వబడిన తత్త్వసారశ్లోకము(102)నుండి ఈ విషయము తెలుస్తున్నది.

"అర్చిరహస్సితపక్షానుదగయనాబ్ద మరుదర్కేన్దూన్। అపి వైద్యుతవరుణేంద్రప్రజాపతీనాతివాహికానాహుః॥"

[1.అర్చిస్(కాంతి), 2.అహస్(పగలు),3.శుక్లపక్షం, 4.ఉత్తరాయణం,5.సంవత్సరం, 6.మరుత్తు(వాయువు), 7.సూర్యుడు, 8. చంద్రుడు, 9.వైద్యుతుడు,10. వరుణుడు, 11.ఇంద్రుడు, 12. ప్రజాపతి(బ్రహ్మ) అను వీరు ఆతివాహుకులు(అర్చిరాదిగతిలో ముక్తుడిని తీసుకొని పోవువారు)అని చెప్పబడుచున్నారు.]

"ముక్తోర్చిర్దినపూర్వపక్షషడుదఙ్మాసాబ్దవాతాంశుమద్గ్లౌవిద్యుద్వరుణేంద్రధాతృమహితఃసీమాన్తసిన్ధ్వాప్లుతః।
శ్రీవైకుంఠముపేత్యనిత్యమజడం తస్మిన్పరబ్రహ్మణః సాయుజ్యంసమవాప్య నన్దతి సమం తేనైవధన్యఃపుమాన్॥
[శ్లోకద్వయం2]

[1.అర్చిస్, 2.పగలు, 3శుక్లపక్షం,4.ఉత్తరాయణం,5.సంవత్సరం, 6.వాయువు, 7.సూర్యుడు, 8. చంద్రుడు, 9. వైద్యుతుడు, 10.వరుణుడు, 11.ఇంద్రుడు, 12.ప్రజాపతి(బ్రహ్మ) అనేవారిచేత వారివారి స్థానములలో

(వి.పు.1.6.38) ఇతి। అమృతస్థానవర్తినాంచ ముక్తవ్యపదేశో జరామరణాదివిరహాత్ పునర్జన్మహేతుభూతపుణ్యాపాపవిగమాచ్చ। అస్తి చ పరిత్యక్తస్థూలదేహానామపి తత్తదుపాసనవిశేషాధీన-మపవర్గాదర్వాచీనం ఫలమ్। తచ్చప్రకృతిలయాదిశబ్దేన సాఙ్ఖ్యాః పఠన్తి *ధర్మేణ గమనమూర్ధ్వం గమనమధస్తా-ద్భవత్యధర్మేణ। జ్ఞానేన చాపవర్గో విపర్యయాదిష్యతే బన్ధః॥ వైరాగ్యప్రకృతిలయస్సంసారో భవతి రాజసాద్రాగాత్। ఐశ్వర్యాదవిఘాతో విపర్యయాత్తద్విపర్యాసః॥ (సాం.కా.44,45) ఇతి। *విపర్యయాదిష్యతే బన్ధః ఇత్యత్ర చ వాచస్పతినా వ్యాఖ్యాతం- విపర్యయాత్- అతత్త్వజ్ఞానాత్, ఇష్యతే బన్ధః; స చ త్రివిధః- ప్రాకృతికో వైకృతికో దాక్షిణికశ్చేతి। తత్ర ప్రకృతావాత్మజ్ఞానాద్యే ప్రకృతిముపాసతే; తేషాం ప్రాకృతికో బన్ధః। యః పురాణే ప్రకృతిలయాన్ ప్రకృత్యోచ్యతే-పూర్ణం వర్షసహస్రం తు తిష్ఠన్త్యవ్యక్తచిన్తకాః ఇతి। వైకారికో బన్ధః తేషామ్; యే వికారానేన భూతేన్ద్రియాహఙ్కారబుద్ధీరుపాసతే పురుషబుద్ధ్యా; తాన్ ప్రతీదముచ్యతే; యథా దశమన్వన్తరాణీహ తిష్ఠన్తీన్ద్రియచిన్తకాః। భౌతికాస్తు శతం పూర్ణం సహస్రం త్వాభిమానికాః। బౌద్ధా దశసహస్రాణి తిష్ఠన్తి విగతజ్వరాః। తే ఖల్వమీ విదేహాయే తేషాం వైకృతికో బన్ధః ఇతి। ఏవమవ్యక్తాదితత్త్వచిన్తకానా మివప్రత్యగాత్మతత్త్వచిన్తకానామపి తదుచితదేశకాలం తతోఽతిశయితం ఫలముపపద్యతే। అత ఏవ భూమవిద్యాయాం ప్రత్యగాత్మమాత్రోపాసకస్యాప్యతివాదిత్వముక్తమ్। బ్రహ్మాత్మకస్యాత్మానుసన్ధానే తు బ్రహ్మప్రాప్తౌ విశ్రమాదపునరావృత్తిరితి విశేషః। అత ఏవాక్షరానుభవస్యాన్తవత్త్వే తదర్థినః కథమైశ్వర్యార్థివదపవర్గాధికార్యాన్తరత్వమిత్యపి నిరస్తమ్, బాహ్యాన్తరభోక్తవ్యవిభాగాదావృత్త్యనావృత్తి-యోగ్యతాభేదాచ్చ తద్భేదోపపత్తేః। విలమ్బాక్షమాణాం పునరియం నిష్ఠా-*సర్వధర్మాంశ్చ సంత్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్। లోకవిక్రాన్తచరణౌ శరణం తేఽవ్రజం విభో(విహ.సం.) ఇతి। కైవల్యం భగవన్తం చ మన్త్రోఽయం సాధయిష్యతి(వృ.హా.3.40) ఇత్యాదిష్వపి కైవల్యశబ్దేనాత్మమాత్రానుభవసుఖం తదపేక్షిభిః ప్రాప్యముచ్యతే। ఏతచ్చాన్తరాయకోటినివిష్టత్వాదాదితస్సావధానా జ్ఞానినః పరిహరన్తి। కేచిత్తు బ్రహ్మానుభవ వైముఖ్యేన నిత్యమాత్మానుభవసుఖమిచ్ఛన్తి; న తత్ర భాష్యకారాదిసంప్రదాయం ప్రమాణం యుక్తిం వా పశ్యామః। నిశ్శేషకర్మక్షయేస్వాభావికరూపావిర్భావేన బ్రహ్మానుభవావశ్యంభావాత్, కర్మశేషయోగో తు సంసారప్రసఙ్గాచ్చ। జరామరణాదిహేతుభూతసర్వకర్మవినాశాదసంసారః, తావన్మాత్రేణచ ముక్తత్వవ్యపదేశః; బ్రహ్మానుభవప్రతిబన్ధకర్మణస్త్వవినాశాత్తదనుభవాభావ ఇతి చేత్, అస్త్వేవమ్, ఏతత్కర్మపరస్తాదపి న నజ్క్ష్యతీత్యత్ర న నియామకమస్తి- ఇత్యేషా దిక్॥

పరప్రాప్త్యాదిరహితనిత్యకైవల్యకల్పనా। సూత్రభాష్యశ్రుతిస్మృత్యాద్యబాధేన న సిధ్యతి॥

అతోఽధికారిభేదేన హ్యవస్థాభేదమాశ్రితాః । అన్యామపి గతిం ప్రాఞ్చః ప్రతీచీం ప్రత్యపాదయన్॥

తత్రావృత్తిపరప్రాప్తివైరూప్యాదేరయోగతః। అస్మదుక్తం శ్రుతిస్మృత్యోరనపాయం రసాయనమ్॥

---

(క్రమంగా) ప్రశంసించబడుతూ, (వైద్యుతుడనెడి అమానవపురుషునితో కలసి వెళ్ళి) ప్రకృతిమండలపు చివరనున్న విరజానదిలో స్నానముచేసి, భాగ్యశాలియైన ముక్తుడు నిత్యము,స్వయంప్రకాశమును అయిన శ్రీవైకుంఠమును పొంది, అచ్చట పరమాత్మతో సరిసమానమైన గుణములుగలవాడై, ఆ పరమాత్మతో ఆనందించుచున్నాడు.] అని అర్చిరాదిగతిలోనున్న అందరు(పన్నెండుగురు) ఆతివాహికులను నడాదూరమ్మాళ్ చూపిరి. అర్చిరాది మొదలైన రహస్యగ్రంథములోకూడ ఈగతి వివరించబడినది. (తత్ర ప్రయాతాః బ్రహ్మవిదో జనాః బ్రహ్మగచ్ఛన్తి) ఆ అర్చిరాది–గతిమార్గములో పోవువారై, బ్రహ్మమును ప్రాప్యముగా ఉపాసించు ముముక్షువులు బ్రహ్మమును పొందుతున్నారు. బ్రహ్మన్ని ప్రాపకంగా ఉపాసించే కైవల్యార్థులుకూడా ఇచ్చట బ్రహ్మవేత్తలనే శబ్దంచేత ఎత్తుకొనబడవచ్చునుగదా? అంటే, ఆవిధంగా తీసికొన్నట్లైతే బ్రహ్మన్ని ఐశ్వర్యసాధనంగా ఉపాసించే ఐశ్వర్యార్థులకికూడా అర్చిరాదిగతిని అంగీకరించవలసివస్తుంది. ఐశ్వర్యార్థికి, అర్చిరాదిగతి లేదు అన్న విషయం అందరూ అంగీకరించినదే. కనుక

**ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్ ।**
**తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥ 25.**

**భా॥ ఏతచ్చ ధూమాదిమార్గస్థపితృలోకాదేః ప్రదర్శనమ్ । అత్ర యోగిశబ్దః పుణ్యకర్మసంబంధ-**

నను- అర్చిరాదిగతిమాహేతి కథముచ్యతే? *యత్ర కాలే ఇతి కాలవిశేషో హ్యుపక్రమ్యత ఇత్యత్రాహ **-అత్ర కాలశబ్ద** ఇతి। శారీరకే దక్షిణాయనాదిమృతస్యాపి మోక్ష ఉక్తః *అతశ్చాయనేఽపి దక్షిణే (బ్ర.సూ.4.2.19) ఇతి। అత్ర చ *శుక్లకృష్ణే గతీ హ్యేతే(26) ఇత్యనన్తరమేవోచ్యతే; అన్యథా అగ్నిర్జ్యోతిరిత్యాదినా చ విరుధ్యేత; *నైతే సృతీ పార్థ జానన్(27) ఇతి చ మార్గవాచినా శబ్దేనోపసంహ్రియత ఇతి భావః। యత్ర కాలే ప్రయాతా ఇతి వ్యవహితేన సంబంధం దర్శయన్ యోగినమావృత్తిః కథమితి చ శఙ్కాం పరిహరన్ *యత్ర కాలే ఇతి శ్లోకస్య వాక్యార్థమాహ- **యస్మిన్నితి**। అత్ర యోగినః- జ్ఞానినః, పుణ్యకర్మసంబన్ధినశ్చ, స్వరూపాణామేకశేష ఏకవిభక్తౌ (అష్టా.1.2.64) ఇత్యనుశాసనాత్। యద్వా పుణ్యకర్మాణ ఇత్యధ్యాహృతమ్। తేర్చిషమభిసంభవన్త్య-ర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షడుదఙ్ఙేతి మాసాంస్తాన్, మాసేభ్యస్సంవత్సరమ్ (ఛాం.5.10.1) ఇత్యాదిశ్రుత్యనుసారేణోక్తం **సంవత్సరాదీనాం ప్రదర్శన**మితి। ఏతద్వైశద్యమర్చిరాదిపాదే। తత్రైవ సంగృహీతం వరదగురుభిః *అర్చిరహస్సితపక్షానుదగయనాబ్దమరుదర్కేన్దూన్। అపి వైద్యుతవరణేన్ద్ర-ప్రజాపతీనాతివాహికానాహుః॥ (తత్త్వ)ఇతి। అగ్నిర్జ్యోతిరితి అగ్నిరూపజ్యోతిరిత్యర్థః। తేన దేవయానప్రథమ-పర్వస్థార్చిర్వివక్షా । అత ఏవాగ్నిర్జ్యోతిషీర్భిన్నదేవతాత్వం కాలాభిమానివిశేషత్వం దేవతాత్వం చ వదన్తః ప్రయుక్తాః॥ 23,24॥

తా.చం.॥ **పితృలోకాదే**రిత్యాదిశబ్దేన ఆకాశచన్ద్రగ్రహణమ్। యోగినో ధూమాదిమార్గః పునరా-

ఇక్కడ బ్రహ్మాన్ని ప్రాప్యంగా ఉపాసించే జ్ఞానులే బ్రహ్మవేత్తలు అని చెప్పబడుతున్నారని అంగీకరించితీరాలి. ఈ విధంగా కైవల్యార్థికి అర్చిరాదిగతి లేదు అని "బ్రహ్మవిదః" అనే శబ్దంనుండే అవిచాల్యమైనదిగా తెలుతున్నది. కనుక, పరమపురుషనిష్ఠుడును, పంచాగ్నివిద్యానిష్ఠుడును అయిన ఈ రెండురకాల జ్ఞానులు బ్రహ్మాన్ని పొందటానికి మార్గమైన అర్చిరాదిమార్గం వివరించబడింది. 23,24

25.ప్రతిపదార్థము: ***ధూమః*** = ధూమము(పొగ) ***రాత్రిః*** = రాత్రి, ***తథా కృష్ణః*** = ఆవిధముగనే కృష్ణపక్షము, ***దక్షిణాయనం షణ్మాసాః*** = దక్షిణాయనమైన ఆరునెలలు, ***తత్ర చాన్ద్రమసం జ్యోతిః*** = ఆ తరువాత చంద్రుడనే జ్యోతిస్సు(అనువారిని) ***యోగీ*** = పుణ్యకర్మ చేసినవాడు ***ప్రాప్య*** = పొంది ***నివర్తతే*** =(కర్మభూమికే) తిరిగివస్తాడు.

వ్యా. ఈ శ్లోకంలో పుణ్యం చేసినవారు స్వర్గానికి వెళ్ళే మార్గం అయిన ధూమాదిమార్గాన్ని చూపుతున్నాడు కృష్ణపరమాత్మ. (**ధూమః**)అర్చిరాదిగతిలో మొదటిదైన తేజస్సుకి వ్యతిరేకమైన పొగకు అభిమానిదేవత. (**రాత్రిః**) అర్చిరాదిగతిలో రెండవదైన పగటికి వ్యతిరేకియైన రాత్రికి అభిమానిదేవత. (**తథా కృష్ణః**) అర్చిరాదిగతిలో మూడవదైన శుక్లపక్షానికి విలోమమైన కృష్ణపక్షానికి అభిమానిదేవత. (**షణ్మాసాః దక్షిణాయనం**) అర్చిరాదిగతిలో నాలుగవదైన ఉత్తరాయణానికి వ్యతిరేకమైన దక్షిణాయనానికి అభిమానిదేవత. (**తత్ర చాంద్రమసం జ్యోతిః ప్రాప్య**) ఆ మార్గంలో చంద్రుడనబడే జ్యోతిస్సును పొంది. "**అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవన్తి, ధూమాద్రాత్రిం, రాత్రేరపరపక్షం, అపరపక్షాద్యాన్ దక్షిణేతి మాసాంస్తాన్, నైతేసంవత్సర మభిప్రాప్నువన్తి. మాసేభ్యః పితృలోకం, పితృలోకాదాకాశం, ఆకాశాచ్చన్ద్రమసమ్**"[ఛాం.5.10.3,4] [ఎవరు తమ ఊరిలోనుండి యాగాది ఇష్టములు, చెరువులు త్రవ్వించటం మొదలైన పూర్తములు, దానము మొదలైన పుణ్యకర్మలను (స్వర్గాన్ని పొందటానికి) విధిప్రకారంగా చేస్తున్నారో, వారు మొదట ధూమాభిమానిదేవతను

**విషయః॥ 25 ॥**

**శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతశ్శాశ్వతే మతే ।**
**ఏకయా యాత్యనావృత్తిమన్యయాఽఽవర్తతే పునః॥ 26**

**భా॥ శుక్లా గతిః-అర్చిరాదికా, కృష్ణా చ ధూమాదికా । శుక్లయానావృత్తిం యాతి; కృష్ణయా తు పునరావర్తతే । ఏతే శుక్లకృష్ణే గతీ జ్ఞానినాం, వివిధానాం(జ్ఞానినాం(ద్వివిధానాం) పుణ్యకర్మణాం**

వృత్తిశ్చ కథముచ్యత ఇత్యత్రాహ- **అత్ర యోగిశబ్ద** ఇతి। అత్ర యోగశబ్ద ఉపాయమాత్రవాచీ; యద్వా సంబంధమాత్రవాచీ; ధూమాదిసామర్థ్యాత్తు పుణ్యకర్మస్వరూపసంబంధివిశేషసిద్ధిరితి భావః। *అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవన్తి (ఛాం.5.10.3) ఇత్యాదికా శ్రుతిరత్రోపబృంహితా ॥ 25 ॥

26.తా.చం.॥ ఉక్తమార్గే శ్రుతిప్రసిద్ధిః ప్రదర్శ్యతే-*శుక్లకృష్ణే ఇతి శ్లోకేన । అత్ర శుక్లపక్షకృష్ణ-పక్షాన్వయాద్వా, శుద్ధ్యశుద్ధివివక్షయా వా, అభిమన్తృస్వరూపస్యాభిమన్తవ్యే ఆరోపాదేర్వా, గత్యోశ్శుక్లకృష్ణ-శబ్దోపచారః। అత్రాధికృతవర్గద్వయవిషయజగచ్ఛబ్దాభిప్రేతప్రదర్శనం-**జ్ఞానినాం వివిధానాం పుణ్యకర్మణాం**

(ఆతివాహికులుగా) పొందుతున్నారు. ధూమమునుండిరాత్రి, రాత్రినుండి కృష్ణపక్షం, కృష్ణపక్షంనుండి దక్షిణాయనం అనేవాటిని పొందుచున్నారు. సంవత్సరాన్ని వీరు పొందుటలేదు. దక్షిణాయనంనుండి పితృలోకాన్ని, అక్కడినుండి ఆకాశాన్ని, ఆకాశంనుండి చంద్రుడిని పొందుతున్నారు] అనే ఉపనిషద్వాక్యంలో చెప్పబడిన పితృలోకం, ఆకాశమనే ఆతివాహికులనీ ఇక్కడ చేర్చుకొనాలి. (**తత్ర యోగీ చాంద్రమసం జ్యోతిః ప్రాప్య నివర్తతే**) పుణ్యకర్మలతో సంబంధ మున్నవాడు చంద్రుడనే జ్యోతిస్సుని పొంది స్వర్గలోకాన్ని అనుభవించి, పుణ్యకర్మం నశించగనే, కర్మశేషబలంచేత కర్మభూమికే తిరిగివస్తాడు. ఈవిషయాలుకూడా బ్రహ్మసూత్రాలలో మూడవ అధ్యాయం పూర్వార్ధంలో వివరించ బడింది. ( **యోగీ**)ఇక్కడ యోగశబ్దం "**యోగః సన్నహనోపాయ**"[అమరం 3.3.22] అనే నిఘంటువు ప్రకారం స్వర్గానికి ఉపాయమైన పుణ్యకర్మలను చెప్పి, 'యోగీ' అని వాటిని గలవాడిని చెప్పున్నదని తీసుకోవాలి. లేదా, యోగశబ్దం సంబంధాన్ని చెప్పి, పుణ్యం చేసినవారు పొందే ధూమాదిమార్గప్రకరణానుసారంగా "యోగీ" అని ఇక్కడ పుణ్యకర్మసంబంధమున్నవాడిని చెప్పున్నదనికూడా చెప్పవచ్చును. ఈ విధంగా, ఈ శ్లోకంలో పుణ్యకర్మని చేసిన ఐశ్వర్యార్థులు స్వర్గాది ప్రాకృతలోకాలను పొందటానికి పోయే ధూమాదిమార్గం వివరించబడింది. 25.

26.ప్రతిపదార్థము:**ఏతే శుక్లకృష్ణే గతీ** = ఈ అర్చిరాది, ధూమాది మార్గములు రెండును, **జగతః** = (క్రమముగా)జ్ఞానులకును, పుణ్యము చేసినవారికిని **శాశ్వతే మతే** = (శ్రుతిలో) స్థిరమైనవిగా చెప్పబడుచున్నవి. **ఏకయా** = వీటిలో ఒకటైన అర్చిరాదిగతివలన **అనావృత్తిం యాతి** = తిరిగివచ్చుట లేని (బ్రహ్మప్రాప్తియను) ఫలమును పొందుచున్నాడు. **అన్యయా** = మరియొకటైన ధూమాదిమార్గమును వెళ్ళినవాడు **పునః ఆవర్తతే** = మరల (కర్మభూమికి)తిరిగి వచ్చును.

వ్యా. వెనుక చెప్పిన రెండుమార్గములును శ్రుతిప్రసిద్ధమైనవని ఈ శ్లోకము చూపుతున్నది. (**ఏతే శుక్ల-కృష్ణే గతీ**) ఈ శుక్ల(తెల్లని)మార్గమును, కృష్ణ(నల్లని)మార్గమును. శుక్లపక్షసంబంధముచేత అర్చిరాదిమార్గము శుక్లగతి అనిన్నీ, కృష్ణపక్షసంబంధంచేత ధూమాదిమార్గం కృష్ణగతి అనిన్నీ చెప్పబడుతున్నట్లు గ్రహించవలెను. సాత్త్వికులైన ముక్తినిపొందువారు ఉపచరించే మార్గాన్ని సాత్త్వికులైన దేవతలతో నిండియున్నందున, శుద్ధిని చెప్పి, అర్చిరాదిగతి శుక్లగతి అనిన్నీ, రజస్తమోగుణాలు అధికంగాగల పుణ్యకర్మకర్తలు ఉపచరించే మార్గంలో రజస్తమోగుణాధిక్యతగల దేవతలతోనిండియున్నందున అశుద్ధిని చెప్పి, ధూమాదిమార్గం కృష్ణగతి అనిన్నీ చెప్పబడుతున్నవని గ్రహించాలి. అర్చిస్ (కాంతి), అహస్(పగలు) శుక్లపక్షం, ఆదిత్యుడు మొదలైన తేజస్సుతో నిండిన పదార్థాల అభిమానిదేవతలు వసిస్తూండేస్థానంగనుక, అర్చిరాదిమార్గం "తెల్లని మార్గం" అనిన్నీ,

**చ శ్రుతౌ శాశ్వతే మతే। *తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేఽర్చిషమభి-సంభవన్తి(ఛాం.5.10.1) అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవన్తి చేతి।** *ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే ఇత్యుక్తతత్కర్మనిష్ఠభేదాభిప్రాయేణ వివిధశబ్దః। హి శబ్దేన శ్రుతిప్రసిద్ధి

ధూమం(పొగ), రాత్రి, కృష్ణపక్షం మొదలైన చీకటితోనిండిన పదార్థాల అభిమానిదేవతలు వసిస్తూండే స్థలం గనుక ధూమాదిమార్గం "నల్లని మార్గం" అనిన్నీ చెప్పబడుతున్నాయని గ్రహించవలెను. (**జగతః శాశ్వతే మతే హి**) జ్ఞానులకు అర్చిరాదిగతిన్నీ, "**ఇష్టాపూర్తం దత్తమ్**"(ఛాం.5.10.3) అని యాగం, దానం, చెరువులు త్రవ్వించటం మొదలైన పలువిధాలైన పుణ్యకర్మలను చేసినవారికి ధూమాదిమార్గమున్నూ వేదవాక్యాలలో వేరు వేరైనవిగానూ, స్థిరమైనవిగానూ చెప్పబడ్డాయి గదా! "**హి**"శబ్దం శ్రుతిప్రసిద్ధిని చూపుతున్నది. "**తద్య ఇత్థం విదుః యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేర్చిషమభిసంభవన్తి**" (ఛాం.5.10.1)(దీని అర్థం వెనుక వివరంగా చెప్పబడింది) అని అర్చిరాదిమార్గమున్నూ, "**అథ య ఇమే గ్రామే ఇష్టాపూర్తం దత్తమిత్యుపాసతే, తే ధూమమభిసంభవన్తి**" (ఛాం. 5.10.3) (దీని అర్థంకూడా వెనక వివరించబడింది) అని ధూమాదిమార్గమున్నూ శ్రుతిలో వివరించబడియుండటం గమనీయం. 'జగతః'(లోకానికి) అని సాధారణవాక్యంగా ఉన్నప్పటికినీ, శ్రుతిలో బ్రహ్మన్ని ప్రాప్యంగా తీసుకొని బ్రహ్మవిద్యను అనుష్ఠించే జ్ఞానులకే అర్చిరాదిగతిన్నీ, స్వర్గాది ప్రాకృతఫలాలను ప్రాప్యంగా తీసికొని, యాగదాన-హోమాది పుణ్యకర్మలను అనుష్ఠించేవారికే ధూమాదిమార్గమున్నూ విడివిడిగా చెప్పబడటంవలననూ, "**విద్యాకర్మణో-రితి తు ప్రకృతత్వాత్**" (బ్ర.సూ.3.1.17) (ప్రకరణాన్ని బట్టి పరిశీలిస్తే, బ్రహ్మవిద్యని అనుష్ఠించినవారికే దేవయాన మనబడే అర్చిరాదిమార్గమున్నూ, (పుణ్య)కర్మలను అనుష్ఠించినవారికే పితృయానమనే ధూమాదిమార్గమున్నూ నిశ్చయించబడినాయని తెలుస్తున్నది)అని బ్రహ్మసూత్రంలోకూడా ఈవిషయం నిష్కర్షించబడినందుననూ, జగచ్ఛబ్దానికి "**జ్ఞానినాం వివిధానాం పుణ్యకర్మణాం చ**"అని భాష్యకారులచేత చెప్పబడింది. తాత్పర్యదీపికలో "**జ్ఞానినాం ద్వివిధానాం, పుణ్యకర్మణాం చ**"(పరమపురుషనిష్ఠుడు, పంచాగ్నివిద్యానిష్ఠుడు అనే రెండురకాల జ్ఞానులకును, పుణ్యకర్మము చేసినవారికిని) అనే భాష్యపాఠమున్నదని చూపబడింది. "**వివిధానాం పుణ్యకర్మణాం**" అని పాఠమై నప్పుడు "**ఇష్టాపూర్తం దత్తం**" (ఛాం.5.10.3) అనే శ్రుతిని వివరించినదిగానూ, "**జ్ఞానినాం ద్వివిధానాం**" అని పాఠముంటే, "**తద్య ఇత్థం విదుః యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే**"(ఛాం,5.10.1)అనే శ్రుతిని వివరించినదిగానూ ఉన్నది. ఏ పాఠమైనా, జిజ్ఞాసువైన కైవల్యనిష్ఠుడికి ఈ రెండు గతులలోనూ అన్వయం లేదు అన్నదే భాష్యకారుల మనోభావమని స్పష్టంగా తెలుస్తున్నది. ప్రాకృతలోకంలో అమరియుండే ఈ మార్గాలను "**శాశ్వతే**" అని ఎందుకన్నారంటే, ప్రతి కల్పంలోనూ ఈ గతులు ఈవిధంగానే ఏర్పాటైనందున ప్రవాహరూపేణ నిత్యములనిన్నీ, బ్రహ్మన్ని పొందేవాడికి అర్చిరాదిమార్గమనిన్నీ, ప్రాకృతమైన స్వర్గాదిలోకాలను పొందేవాడికి ధూమాదిమార్గమనిన్నీ వేరువేరుగానున్నందుననూ, "శాశ్వతే" అనబడుతున్నవి. (**మతే**) శ్రుతిలో చెప్పబడినవి. పరమపదాన్ని పొందే వానికిన్నీ స్వర్గాన్ని పొందేవానికిన్నీ ఆమార్గాలూ, వాటిలో చెయ్యబడే ఉపచారాలూ ఉద్దేశ్యాలుగనుక, వేదంలో ఈ రెండురకాలవారూ చింతించటానికి వివరించబడినవి గనుక నేనుకూడా ఇక్కడ వివరించేను. మరొక అధికారియైన కైవల్యనిష్ఠుడికి తన ఆత్మతప్ప వేరేమీ ఉద్దేశ్యాలుకావు గనుక వేదంలో అతడికి గతి వివరించబడలేదు గనుక, నేనుకూడా అతడికి గతిని వివరించలేదు అని భావం. (**ఏకయా...పునః**) శుక్లగతిద్వారా ఈ లోకానికి తిరిగిరావటంలేని బ్రహ్మానుభవాన్నీ, కృష్ణగతిద్వారా కర్మభూమికి తిరిగిరాగల స్వర్గాద్యనుభవాలనూ, పొందుతున్నాడని భావం. ఇక్కడ అనావృత్తిని గలవానికి అర్చిరాదిగతిని చెప్పిఉండటంవలన (8.20) మొదలైన శ్లోకాల్లో అనావృత్తిని గలవాడిగా చెప్పబడిన కైవల్యనిష్ఠుడికికూడా అర్చిరాదిగతి ఉంటుందని తెలుస్తున్నదే అంటే, ఇక్కడ "అనావృత్తిని గలవారందరికీ అర్చిరాదిగతి ఉంటుంది" అనే వ్యాప్తి భావించబడినట్లుగా తీసికొంటే, "**బ్రహ్మణా సహ ఏ సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే। పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమ్॥**"(కూర్మపురాణం-

**(ఛాం.5.10.3) ఇతి॥ 26 ॥**

**నైతే సృతీ పార్థ! జానన్ యోగీ ముహ్యతి కశ్చన ।**
**తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥** 27

**భ॥ ఏతౌ మార్గౌ జానన్ యోగీ ప్రయాణకాలే కశ్చన న ముహ్యతి; అపి తు స్వేనైవ దేవయానేన** ద్యోతితేతి శ్రుతావిత్యుక్తమ్। శాశ్వతత్వం ప్రవాహరూపేణానాద్యనన్తత్వం వ్యవస్థితత్వమ్ ॥ 26 ॥

27.తా.చం.॥ *నైతే సృతీ ఇతి శ్లోకేన యద్యపి మార్గచిన్తనమప్యుపాసనవత్పరమపురుషప్రాప్త్యర్థమేవ; తథాऽపి మార్గజ్ఞానం అభిగన్తురవ్యాకులగమనార్థమితి లోకే సిద్ధమ్; అత్రాపి తథోపకారస్సంభవన్న పరిత్యాజ్యః; తత్ప్రసాదాదేవ హి తత్సిద్ధిరపీత్యభిప్రాయేణాహ-**ఏతావితి**। **కశ్చనే**తి-కశ్చిదపీత్యర్థః। **న ముహ్యతి**-

పూర్వఖండం 12.269) (బ్రహ్మయొక్క సత్యలోకంలో భక్తిమొదలైన ఉపాయాలననుష్ఠించి పూర్తియైన వారందరూ, బ్రహ్మయొక్క ఆయుస్సైన పరమనే కాలం పూర్తిఅయినవెంటనే ప్రళయకాలంలో బ్రహ్మతోకూడి పరమపదాన్ని పొందుతున్నారు)అని చెప్పినట్లుగా, అర్చిరాదిగతి లేకపోయినా, పరమపదాన్ని బ్రహ్మతో ప్రళయకాలంలో పొంది (కర్మ)ముక్తిని పొందినవారికికూడా పునరావృత్తి లేదుగనుక, ఈ వ్యాప్తికి వ్యభిచారదోషం వస్తుంది. అంతేకాకుండా, ఈ శ్లోకంలో, దీనితోనున్న ధూమాదిమార్గానికీ, "ఆవృత్తిని గలవారందరికీ ధూమాదిమార్గమున్నది" అనే వ్యాప్తిని స్వీకరించవలసివస్తుంది. ఆవృత్తిగల నరకానికి పోయేవారి విషయంలో ధూమాదిమార్గం లేదుగనుక ఈవ్యాప్తికూడా కుదరదు. కనుక బ్రహ్మన్ని పొందేవాడికి ఆవృత్తిలేని అర్చిరాదిమార్గమూ, స్వర్గాది ప్రాకృతపుణ్యలోకాలను పొందేవానికి ఆవృత్తియున్న ధూమాదిమార్గమున్నూ ఉన్నవని విధించటమే ఈ శ్లోకపు పరమతాత్పర్యం. 26.

27.ప్రతిపదార్థము:**పార్థ! అర్జున** = కుంతియొక్క కుమారుడవైన ఓ అర్జునా! **ఏతే సృతీ** = ఈ అర్చిరాది, ధూమాది మార్గములు రెండింటినీ **జానన్** = తెలిసిన **కశ్చన యోగీ** = ఏ యోగీ కూడా **న ముహ్యతి** = భ్రమించడు. **తస్మాత్** = అందువలన **సర్వేషు కాలేషు** = ప్రతిదినమును **యోగయుక్తః భవ** = (అర్చిరాదిగతిని తలంచటమనే) యోగంతోనున్నవాడుగా అగుదువుగాక.

వ్యా. అర్చిరాదిగతి చింతనం ప్రతిరోజూ జ్ఞానిచేత చేయబడుతూండవలెనని ఈ శ్లోకంలో విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ. (**ఏతే సృతీ జానన్ కశ్చన న యోగీ**)తెల్లని మార్గమైన అర్చిరాదిగతిని, నల్లనిగతియైన ధూమాది మార్గమును తెలిసిన ఏ జ్ఞానీకూడ. పార్థుడిని 'అర్జున'(తెల్లనివాడా!) అని సంబోధించచేత, తనకి ఆత్మముడైన అతడిని జ్ఞానిని చేయుటయందే కృష్ణునికి ఆశయముగనుక, ఇచ్చట యోగిశబ్దం 23వ శ్లోకంలోవలెనే, జ్ఞానినే చెప్పుతున్నదని గ్రహించవలెను. జ్ఞానికి మార్గచిన్తనమెందుకు? అంటే, తిరుమలయాత్ర, బదరీయాత్రలవలె, పొందబడు దేశముపైనున్న ప్రీతిచేత వెళ్ళే మార్గంకూడా ఉద్దేశ్యమైందున ప్రాప్యంలో రుచిని వృద్ధిపరచటానికి ప్రతిదినమూ గతిచింతనం చేస్తూండవలెనని విధించబడుతున్నది. తక్కువదైన ధూమాదిమార్గంగురించికూడా తెలిసికొనాలి అనటానికి కారణం చూపుతూ, ఉన్నతమైన అర్చిరాది చింతనానికి మరొక కారణం చూపబడుతున్నది. (**యోగీ న ముహ్యతి**) యోగి భ్రమించడు. ఉపాసనదశలోనే ఈ రెండు మార్గాలగురించీ బాగా తెలిసినవాడు తక్కువదైన పితృయానమనబడే నల్లనిగతినుండి శ్రేష్ఠమైనదీ దేవయానమనబడే శుక్లగతిని భిన్నమైనదని తెలిసికొని ప్రయాణకాలంలో తనకు తగిన దేవయానమనే అర్చిరాదిగతిలో భ్రమపడకుండా వెళ్ళుతున్నాడని భావం. (**న ముహ్యతి**) గొప్పవారందరిచేతా ఉపచారాలను పొందుతూన జ్ఞానికి తగిన అర్చిరాదిగతికి, తక్కువవారి ఉపచారాలుగల ఐశ్వర్యార్థులకు తగిన ధూమాదిగతినీ, ఏ ఉపచారములూ లేని జిజ్ఞాసువుకి తగినదీ, నిర్మానుష్యమైనదీ వివరించసాధ్యంగాని గతికంటెను విశేషతని తెలుసుకొనినవాడుగనుక భ్రాంతి, శ్రమ మొదలైనవిలేని సాధనదశ

**పథా యాతి। తస్మాదహరహరర్చిరాదిగతిచిన్తనాఖ్యయోగయుక్తో భవ ॥ 27 ॥**

**భా॥ అథాధ్యాయద్వయోదితశాస్త్రార్థవేదనఫలమాహ-**

**వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ దానే చ యత్పుణ్యఫలం ప్రదిష్టమ్।**
**అత్యేతి తత్సర్వమిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతి చాద్యమ్॥28॥**

*తత్ప్రకాశితద్వారః (బ్ర.సూ.4.2.16) ఇత్యాదిప్రకారేణ స్పష్టమార్గో భవతీత్యర్థః। మార్గద్వయజ్ఞానం హేయమార్గప్రహాణార్థమిత్యభిప్రాయేణాహ- **అపి త్వితి**। గతిజ్ఞానస్య ఫలముపదిశ్య తస్మాదితి హేతుతయా పరామృశ్య సాక్షాద్యోగవిధానస్యాసఙ్గతత్వాద్యోగశబ్దోऽత్ర ధ్యానమాత్రవిషయః; తచ్చ ధ్యానం ప్రస్తుతగతిచిన్తన-రూపమేవ భవితుమర్హతీత్యభిప్రాయేణాహ-**తస్మాదితి**॥ 27 ॥

॥తా.చం.॥ *ఇదం విదిత్వేతి సామాన్యతో నిర్దేశాదవిశేషాచ్చైకప్రకరణభతాధ్యాయద్వయార్థో గృహ్యత ఇత్యభిప్రాయేణాహ-**అథేతి**। *వేదేష్విత్యపి యజ్ఞాదివత్ఫలకారణతయోపాదానమ్; నతు ప్రతిపాదకతయా;

నుండే జ్ఞాన, ఆనందములతో ఉంటాడని భావం. (**న ముహ్యతి**) "**తత్ప్రకాశితద్వారః**"(బ్ర.సూ. 4. 2. 16) అని చెప్పినట్లుగా పరమపురుషుడనైన నా దయచేతమార్గాన్ని గురించిన జ్ఞానం ఉన్నదిగనుక, ప్రయాణకాలంలోకూడా భ్రమించదని భావాన్ని చెప్పవచ్చును. (**తస్మాత్ సర్వేషుకాలేషు యోగయుక్తో భవ**) కనుక ప్రతిదినమూ అర్చిరాదిగతి-చిన్తనమనే యోగంతో నున్నవాడుగా అగుగాక. అర్చిరాదిజ్ఞానానికి భ్రమరాహిత్యమనే ఫలాన్ని ఉపదేశించి, 'తస్మాత్' అని దానిని కారణంగా ఎత్తుకొని ఆ తరువాత మోక్షసాధనమైన యోగాన్ని విధించటం ఇక్కడ తగినది కాదుగనుక, "**యోగ స్సన్నహనోపాయ ధ్యాన సంగతి యుక్తిషు**"(అమరం. 3. 3. 22) అని నిఘంటువులో చెప్పబడిన అర్థాల్లో ఇక్కడయోగశబ్దానికి "ధ్యానం"అనే అర్థం తగియుంటుందని, ఆ ధ్యానం ప్రకరణాన్ననుసరించి, అర్చిరాది-గతిని ధ్యానించటమేనని అర్థంచెప్పటమే తగియుంటుంది. (**పార్థ అర్జున**) జ్ఞానియైన మా మేనత్తయొక్క కుమారుడవు, తెల్లనివాడవు, అయిననువ్వు జ్ఞానికితగిన శుక్లగతిని ధ్యానించటమే తగినదని భావం. 27.

28. ప్రతిపదార్థం:**వేదేషు** = వేదాలను వల్లెవేయటానికి, **యజ్ఞేషు** = యజ్ఞములకు, **తపస్సు చ** = పలురకముల తపస్సులకు, **దానే చ ఏవ** = దానాదులను అనుష్ఠించుటకును **యత్ పుణ్యఫలం** = ఏ పుణ్యఫలము **ప్రదిష్టం** = (శాస్త్రాల్లో) చెప్పబడిందో, **తత్ సర్వం** = అదంతటినీ **ఇదం** = ఈ రెండు అధ్యాయాల్లో చెప్పబడిన, పరమపురుషుడనైన నా ఈమహత్త్వాన్ని **విదిత్వా** = తెలిసికొని, దానివలన **అత్యేతి** = (ఆ పుణ్యఫలాలన్నింటినీ) దాటి నిలచుచున్నాడు, **యోగీ** = భక్తియోగాన్ని అనుష్ఠించిన జ్ఞానిగా అయి, **ఆద్యం** = అనాదియైనదీ, **పరం** = ఉత్తమమైనదీ అయిన **స్థానం** = శ్రీవైకుంఠలోకాన్ని **ఉపైతి** = పొందుచున్నాడు.

వ్యా. 7,8 అధ్యాయాలనే రెండు అధ్యాయాల్లో చెప్పబడిన ప్రాప్యము, ప్రాపకము, శేషి కారణము అయిన పరమపురుషుని వైభవం తెలిసిన- అన్ని సాధనానుష్ఠానాలను చేసినవారు పొందే ఫలంకంటే విశిష్టమైన ఫలాన్ని ఈ విభూతిలోనే పొందేవాడై మరుజన్మలో పరమపదాన్నికూడా పొందుతున్నాడని, గీతాశాస్త్రహృదయభాగమైన ఈ రెండధ్యాయాల అర్థాన్ని తెలిసినవానికి కలిగే ఫలాన్ని చెప్పి 8వ అధ్యాయాన్ని పూర్తి చేస్తున్నాడు గీతాచార్యుడు. "**యత్ జ్ఞాత్వా నేహ భూయోऽన్యత్ జ్ఞాతవ్యం అవశిష్యతే** (7.2) (ఏ పరమపురుషుడి మహత్త్వాన్ని తెలిసినవానికి ఈ లోకంలో మరల తెలిసికొనదగినది మరొకటేదీ లేదో) అని ఈ ప్రకరణారంభంలో చెప్పినదానిని వివరించటం అయింది. (**వేదేషు**) అని ఆరంభించి సప్తమీవిభక్తితోనున్న నాలుగు శబ్దాల్లో ప్రతీదీ "**యత్ పుణ్యఫలం ప్రదిష్టమ్**" (ఏ పుణ్యఫలం(శాస్త్రాల్లో) చెప్పబడుతున్నదో) అనిన్నీ, ఉత్తరభాగంతో అన్వయిస్తున్నది. అలా తీసికొనకుండా, "**వేదేషు ప్రదిష్టం**" (వేదాల్లో చెప్పబడినదో) అని అన్వయిస్తే, దూరాన్వయం, వైరూప్యం అనే దోషాలు వస్తాయి.

**॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు అక్షరపరబ్రహ్మయోగో నామ అష్టమోఽధ్యాయః॥ 8 ॥**

**భా॥ ఋగ్యజుసామాథర్వరూపవేదాభ్యాసయజ్ఞతపోదానప్రభృతిషు సర్వేషు పుణ్యేషు యత్ఫలం నిర్దిష్టం,**

తదా యజ్ఞాదిఫలవ్యతిరిక్తవిషయతయా సఙ్కోచనీయత్వాపాతాత్। వేదాభ్యాసస్య చ దురితక్షయాదిఫలప్రదత్వం శ్రుత్యాదిసిద్ధమ్। యజ్ఞాదిఫలానాం ప్రతిపాదకతయోపాదానే చ ప్రస్తుతాధ్యాద్వయార్థస్యాపి వేదార్థత్వాత్తతోఽపి సఙ్కోచస్స్యాత్। తదేతత్సర్వమభిప్రేత్య **వేదాభ్యాసే**త్యుక్తమ్। *దానే చేతి చకారస్యానుక్తసముచ్చాయకత్వ-ప్రదర్శనాయ-**ప్రభృతి**శబ్దః। పుణ్యఫలమిత్యత్ర పుణ్యశబ్దేన ఫలవిశేషణతయా యజ్ఞాదీనామేవ సామాన్యతో నిర్దేశః ఫలస్య శ్లాఘ్యతాప్రదర్శనార్థ ఇత్యభిప్రాయేణ యజ్ఞాదివిశేష్యతయా **పుణ్యేష్వి**త్యుక్తమ్। **అధ్యాయద్వయోదితం భగవన్మాహాత్మ్యమి**తి। సప్తమారమ్భే హి భగవన్మాహాత్మ్యం ప్రక్రాన్తం; తదనుబన్ధా-దన్యత్సర్వముక్తమితి భావః। *పరం స్థానముపైతీతి యోగానుష్ఠానసాధ్యస్య సాక్షాత్ఫలస్య పృథగుచ్యమానత్వా-త్తద్విషయత్వే పౌనరుక్త్యాత్, అధికపుణ్యఫలప్రాప్తివివక్షాయాం లక్షితలక్షణాపాతత్వాత్, సంసారనివృత్తిమాత్ర-

"ప్రదిష్టమ్"(చెప్పబడినది) అంటే శాస్త్రాల్లో చెప్పబడిందన్నది సులభంగా లభిస్తుందిగనుకనూ, "వేదేషు" అన్నదానిని మిగతా మూడు శబ్దాలతో ఏకరూపంగా భావించి, "ఋక్ మొదలైన నాలుగువేదాలనూ అధ్యయనపారాయణలు చేయటంచేతనూ, యజ్ఞతపోదానాలను విధిప్రకారం అనుష్టించటంచేతనూ శాస్త్రాల్లో ఏ ఫలం చెప్పబడుతున్నదో" అనిచెప్పటమే తగినది. ఔచిత్యాన్ని భావించి వేదశబ్దం వేదపారాయణనూ, యజ్ఞతపోదానశబ్దాలు వాటి అనుష్ఠానాన్నీ చెప్పుతున్నవి. "వేదాల్లో ఎన్ని పుణ్యఫలాలు చెప్పబడినవో వాటినీ, యజ్ఞదానతపముల అనుష్ఠానానికి చెప్పబడిన ఫలములనూ" అని అర్థం చెప్పవచ్చుగదా! అంటే అప్పుడు యజ్ఞతపోదానాల ఫలంకూడా వేదంలో చెప్పబడినదే గనుక "వేదేషు" అన్నప్పుడు అవితప్ప మిగతావి చెప్పబడుతున్నవి అని చెప్పాలి. "ఇదం విదిత్వా" అని ఈ శ్లోకం ఉత్తరార్ధంలో ఈ రెండధ్యాయాలలో చెప్పిన అర్థాల జ్ఞానఫలమూ, వేదార్థమేగనుక, "వేదేషు" అని అదితప్ప మిగతావి చెప్పబడుతున్నవి అని చెప్పాలి. ఈ అస్వారస్యాలన్నీ లేకుండా "వేదపారాయణకు ఏ ఫలం చెప్పబడిందో" అని "వేదేషు"అన్న శబ్దమునకు అర్థం చెప్పటమే ఉచితం. వేదపారాయణచేసిందువలన పాపాలు తొలగుతవి అనిన్నీ, ఇష్టములు నెరవేరుతాయనిన్నీ శాస్త్రాల్లో ఫలం చెప్పబడినవిషయం ప్రసిద్ధం. ఇక్కడ వేదాభ్యాసం, యజ్ఞతపోదానానుష్ఠానం అనే నాలుగు పుణ్యములఫలాలను చెప్పటం– శాస్త్రాల్లో ఒక ఫలాన్ని ఉద్దేశించి విధించబడే అన్నిపుణ్యముల ఫలములకున్నూ ఉపలక్షణం. (ఇదం విదిత్వా తత్ సర్వం అత్యేతి) ఈ రెండు అధ్యాయాలలో చెప్పిన భగవానుడి మహత్త్వాన్ని యథావస్థితంగా తెలిసికొంటే ఆ అన్నిపుణ్యఫలములను మించిపోయిన ఫలాన్ని ఈ జన్మలోనే పొందుతున్నాడు. 'ఇదం విదిత్వా' అని సామాన్యంగా చెప్పి, గతి మొదలైనవాటిని తెలిసికొనటాన్ని చెప్పి ఎత్తుకొననందున, ఒకే ప్రకరణమైన ఈ రెండు అధ్యాయాల్లో చెప్పబడిన "సర్వేశ్వరుడే ప్రాప్యము, ప్రాపకము, కారణము, శేషి, జ్ఞానులకు ధారకపోషకభోగ్యములు మొదలైన సమస్తము అయియున్నాడు" అనే భగవద్వైభవాన్ని తెలిసికొనటమే ఇక్కడ చెప్పబడుతున్నది అని గ్రహించవలెను. గీతయొక్క 7వ అధ్యాయారంభంలోనున్న 12 శ్లోకాలే భగవానుడి మహత్త్వాన్ని చెప్పినవైనా, తరువాత 7,8 అధ్యాయాలు పూర్తిగా దానిని వివరించటానికి వచ్చినవే గనుక ఈ రెండు అధ్యాయాల్లోనూ పరమపురుషవైభవమే చెప్పబడింది అనటంలో తప్పులేదు. (ఇదం విదిత్వైవ తత్సర్వం అత్యేతి)ఈ భగవద్వైభవాన్ని తెలిసికొనటంవల్లనే అన్ని సాధనానుష్ఠానాల ఫలములకంటెను అధికమైన ఫలాన్ని పొందుతున్నాడు. అంటే, సర్వేశ్వరుడినే ప్రాప్యముగను, ప్రాపకముగను ఇతరములన్నింటిగను తెలిసికొన్నవాడికి, ఆ జ్ఞానమే పరమప్రాప్యముగనుకనూ, ఆ జ్ఞానంగలవాడికి సర్వేశ్వరుడే ఏ సాధనానుష్ఠానాన్నీ ఆశించక పరమపురుషార్థలక్షణమోక్షాన్ని స్వలాభంగా భావించి ప్రసాదిస్తాడుగనుకనూ, సాధనానుష్ఠాన ఫలము–లన్నింటినీ, ఇతడు పొందుతున్న ఫలం మించియున్నదని భావం. ఈ జ్ఞానంగల మహాత్ములు "భావో నాన్యత్ర

**ఇదం- అధ్యాయద్వయోదితం భగవన్మాహాత్మ్యం విదిత్వా తత్సర్వమత్యేతి - ఏతద్వేదనసుఖాతిరేకేణ తత్సర్వం తృణవన్మన్యతే। యోగీ, జ్ఞానీ చ భూత్వా జ్ఞానినః ప్రాప్యం పరమాద్యం స్థానముపైతి॥ 28 ॥**

పరత్వేఽపి పుణ్యఫలశబ్దేన పాపఫలస్యాపి లక్షయితవ్యత్వాత్ తత్సర్వమత్యేతీత్యేతద్వివేకమూలవిరక్త్యభిప్రాయమ్। అతిశయితఫలవేదనం హి మనఃప్రీతిరనాయాసాదిన్యాయేన ఫలాన్తరవైతృష్ణ్యహేతురిత్యభిప్రాయేణాహ **ఏతద్వేదనేతి** । భగవన్మాహాత్మ్యస్యజ్ఞానస్య పర్థానప్రాప్తిహేతుత్వే ప్రాగుక్తజ్ఞానవిశేషరూపద్వారప్రదర్శన *యోగీ ఇత్యనేన క్రియత ఇత్యభిప్రాయేణ **జ్ఞానీ చ భూత్వే**త్యుక్తమ్। పరత్వం దేశకాలయోగాదిభిః, *ఆదిత్య-

గచ్ఛతి" (రా.ఉ.40.16) (నా తలంపు పరమపదం మీదకు పోవటం లేదు), "శిన్దై మర్ఱొన్నిన్ తిఱత్తల్లా త్తన్నై తేవపిరాన్ అఱియుమ్-మనసు మరియొకదానిని ఉద్దేశ్యంగా భావించని స్వభావం, నిత్యసూరులచేత సేవించబడే సర్వజ్ఞుడికే తెలుసును."(తి.వా.మొ.7.10.10), "ఇందిరలోక మాళు మచ్చువై పెఱినుం వేణ్డేన్- (రంగనాథుడి కైంకర్యలాభంతరువాత) ఇంద్రలోకాధిపత్యం లభించినా దానిని కోరను"(తిరుమాలై.2) అని పరమపదానికి వెళ్ళి పొందే సుఖంకంటే ఇక్కడ పొందే సుఖమే మించియున్నది" అని సాయించేరుగదా! ఈ విధంగా పరమపదాన్నే తలుచుకొననివారు వెనుక చెప్పిన వేదాభ్యాసజ్ఞానతపోదానానుష్టానముల ఫలాలను గడ్డిపరకగా భావించేవారు అనేవిషయాన్ని వేరే చెప్పాలా? ఈ శ్లోకపూర్వార్ధంలోనున్న ఏవకారాన్ని ఉత్తరార్ధంలోనున్న "విదిత్వా" అన్నదానితో చేర్చి అర్థంచెప్పేటప్పుడు ఈ జ్ఞానంగలవానికి సాధనానుష్ఠానాలు వేటినీ చేయవలసిన అవసరమేలేదని తెలుపబడు తున్నది. పూర్వార్ధంలోనున్న రెండు చకారములలో ఒకటి ఉక్తసముచ్చయమై, అక్కడున్న వేదాభ్యాస యజ్ఞ,తపో, దానానుష్ఠానాలను సముచ్చయిస్తున్నది (ఒకటిగా చేర్చుతున్నది). మరొక చకారం అనుక్తసముచ్చయమై జ్ఞానయోగం మొదలైన ఉపాయాంతరాలన్నింటినీ కలుపుతున్నది. ఈవిధంగా, సర్వేశ్వరుడిని గురించిన యథావస్థితజ్ఞానం గలవాడికి యజ్ఞాది ఇతరములు వేటినీ ఉపాయముగా అనుష్ఠించవలసిన అవసరము లేదని చెప్పినట్లైనది. "సర్వే వేదాః సర్వవిద్యాః సర్వశాస్త్రాః సర్వే యజ్ఞాః సర్వ ఇజ్యాశ్చ కృష్ణః। విదుః కృష్ణం బ్రాహ్మణాః తత్త్వతో యే తేషాం రాజన్! సర్వయజ్ఞాః సమాప్తాః॥" (అన్ని వేదాలు, (వేదంలో చెప్పబడిన) అన్ని విద్యలు, (వేదాన్ని వివరించే) ఇతరశాస్త్రాలూ, (వేదంలో విధించబడిన)అన్ని యజ్ఞాలూ, (ఆ యజ్ఞాలవలన ఆరాధింబడే) సమస్త దేవతలూ కృష్ణుడికి అధీనమైనవే. ఏ బ్రాహ్మణులు ఈ విధంగా కృష్ణుడినే సర్వనిర్వాహకుడు అని యథావస్థితంగా తెలుసు కొంటున్నారో, వారికి అన్నియజ్ఞాలనూ చేసి పూర్తియైనవే అవుతున్నవి) అని మహాభారతంలో వేరొకస్థలంలోకూడా చెప్పబడిందిగదా! వీరిని "శెయ్తవేళ్వియర్ - యజ్ఞాలను పూర్తి చేసి, కృతకృత్యులైనవారు" (తి.వా.మొ.5.7.5) అని నమ్మాళ్వారుకూడా సాయంచేరుకదా! ఆవిధంగా ఈ లోకంలో ఇతడు అనుభవించే సుఖమే శ్రేష్ఠమైనదైతే, ఇతడు పరమపదాన్ని పొందటంలేదా? అంటే, (యోగీ పరం స్థానం ఉపైతి చాద్యమ్) యోగీ పరమాద్యం సుఖం స్థానం ఉపైతి చ అని అన్వయం. వెనుకచెప్పిన భగవద్వైభవాన్ని యథావస్థితంగా తెలిసికొనిన భక్తియోగ-నిష్ఠుడు (7.19)లో చెప్పబడిన మహాత్ముడు అయిన జ్ఞానియై, అటువంటి జ్ఞానులకు ప్రాప్యము, ఉత్తమము అనాదియు అయిన పరమపదమును పొందుచున్నాడు. "ఉపైతి" అనే పరస్మైపదం ఇతడు పరమపదాన్ని పొందటం సర్వేశ్వరుడి ఆనందానికేతప్ప తన ఆనందానికికాదని చూపుతున్నది. అతడు పరమపదాన్నిఒక పురుషార్థంగా భావించకపోయినా, అలభ్యమైన మహాత్ముడైన అతడు తనకు అలభ్యలాభంగానున్న వాడు గనుక, అతడిని ఈ జన్మచివరనే పరమపదానికి పిలచుకొనితీసుకుపోయి నేను మహానందాన్ని పొందుతున్నాను అని కృష్ణుడి భావం. "బహూనాం జన్మనా మన్తే జ్ఞానవాన్(7.19) అన్న శ్లోకంలో చెప్పబడిన జ్ఞానిగా పరిపక్వమైన ఉపాసకుడైన యోగికి అప్పుడే ఉపాసనము పూర్తి అయి, ఈ జన్మలోనూ, మరుజన్మలోనూ శ్రేష్ఠమైన ఫలాలను పొందుతున్నాడు అని భావం. ఈ భావంలోనే గీతాభాష్యంలో "యోగీ జ్ఞానీ చ భూత్వా జ్ఞానినః ప్రాప్యం స్థానముపైతి" అని సాదించబడింది. (పరం స్థానమ్) "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్"(పు.సూ.2.2, శ్వే.3.8)

॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే అష్టమోऽధ్యాయః ॥

వర్ణం తమసః పరస్తాత్ (శ్వే.3.8), *తదక్షరే పరమే వ్యోమన్ (నా), *దివ్యం స్థానమజరం చాప్రమేయమ్( భా.మో.5.32), *ఏతే వై నిరయస్తాత స్థానస్య పరమాత్మనః (భా.మో.198.6)ఇత్యాదేః **ఆద్యమ్**-అనాదిమిత్యర్థః। ఆదౌ భవం కారణం బ్రహ్మ ఇతి పరోక్తం తు స్థానశబ్దవైఘట్యాదయుక్తమ్ ॥ 28 ॥

॥ ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం అష్టమోऽధ్యాయః ॥ 8 ॥

(తమోగుణముగలదిగనుక తమసః అనబడే మూలప్రకృతికి ఆవలనున్నవాడును, సూర్యుడివంటి కాంతిని మించిపోయిన కాంతిగలవాడును పరమపురుషుడు), **క్షయన్తం అస్య రజసః పరాకే**(ఋుక్–అష్టకం 5.6.24.12) (రజోగుణంగలదిగనుక రజస్ అనబడే మూలప్రకృతికి ఆవలిప్రక్కనున్న పరమపదములోనున్నవాడు) "**తదక్షరే పరమే వ్యోమన్**"(తై.నా.6.1) (ఆ పరమాత్మవస్తువు నాశములేనిదై పరమాకాశం అనబడే పరమపదంలోనున్నది.) **హిరణ్మయే పరే లోకే విరజం బ్రహ్మ**" (ముం.2.2.10)(బంగారుమయమైన (శుద్ధసత్వమయమైన) ఉత్తమమైన లోకంలో హేయరహితమైన బ్రహ్మము వేంచేసియున్నది.) మొదలైనవేదవాక్యాల్లోనూ, "**దివ్యం స్థానం అజరం చాప్రమేయమ్**" (భారత–మౌ.5.27) (నాశంలేనిదీ, అపరిమితమైన, అప్రాకృతమైన స్థానమును) "**ఏతే వై నిరయాస్తాత! స్థానస్య పరమాత్మనః**" (భారత.శాం.196.31) (పరమాత్మయొక్క స్థానానికి సాటిని చెప్తే మిగతా లోకాలన్నీ నరకంతో సాటే అవుతాయి.) మొదలైన ఉపబృంహణాలలోనూ, చెప్పబడినట్లుగా, నాశంలేనిదిగా నున్నందువలన కాలంచేతనూ, అపరిమితమైనదిగనుక దేశముచేతను, శుద్ధసత్వమైన వస్తువుచేతనూ, ఉత్తమ మైనదిగానున్న స్థానం అన్నమాట. (**ఆద్యం స్థానమ్**) అనాదియైన స్థానము. "ఆద్యం – ఆదౌ భవం కారణం బ్రహ్మ ఇత్యర్థః" ( ఆద్యం– ఆదిలోనుండే కారణభూతమైన బ్రహ్మము అని అర్థం) అని శంకరులు వ్యాఖ్యానించేరు. 'ఆద్య' శబ్దం స్థానశబ్దానికి విశేషణమైనందున ఇది కుదరదు. ఇట్లు 7,8 అధ్యాయముల అర్థాన్ని యథావస్థితంగా తెలిసినవాడు పొందే ఫలం చెప్పబడినట్లయ్యెను.

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో ఎనిమిదవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం
# ఎనిమిదవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1-2 | 1. కైవల్యార్థులు తెలిసికొనవలసిన బ్రహ్మ, అధ్యాత్మం, కర్మ అనేవి ఏవి? 2. ఐశ్వర్యార్థులు తెలిసికొనవలసిన అధిభూతం, అధిదైవం అనేవి ఏవి? 3. మూడురకముల అధికారులును తెలిసికొనవలసిన అధియజ్ఞం అన్నది ఏది? దానికి అధియజ్ఞలక్షణం ఎలా వచ్చింది? 4. ముగ్గురికీ, అంతిమస్మృతి ఎటువంటిది? అని అర్జునుడి ప్రశ్నలు. |
| 3. | మొదటి ప్రశ్నకి కృష్ణుడి సమాధానం.. |
| 4. | పూర్వార్ధంలో రెండవ ప్రశ్నకీ, ఉత్తరార్ధంతో మూడవప్రశ్నకీ కృష్ణుడి సమాధానం. |
| 5. | అంతిమస్మృతిని గురించిన నాలుగవ ప్రశ్నకి కృష్ణుడి సంగ్రహమైన జవాబు–"ఈశ్వరుడి విషయమైన అంతిమస్మృతి వారువారు కోరుకొనేదానినిబట్టి సర్వేశ్వరుడితో సామ్యాన్ని కలిగిస్తుందని. |
| 6. | ఇది ఈశ్వరుడివిషయంలోనే కాదు. అంతిమకాలంలో ఏ విషయాన్ని మనుష్యుడు తలుచుకుంటే, తరువాతి జన్మలో ఆవిషయంవంటి దశనొకదానిని అతడికి కలిగిస్తుంది. |
| 7. | కనుక అర్జునుడు ఎల్లప్పుడూ తననుగురించినతలంపును, దానిని కలిగించ క్షత్రియధర్మమైన యుద్ధాన్నీ చేయాలని కృష్ణుడు నాలుగవ ప్రశ్నకు వివరమైన సమాధానాన్ని చెప్పుతున్నాడు. |
| 8-14. | ఎవరెవరికి తగిన అంతిమస్మృ.తి కలగటానికి అవసరమైన ఉపాసనాభేదం |
| 8-10. | ఐశ్వర్యార్థికి తగిన ఉపాసనాక్రమం, దానిననుసరించి కలిగే అంతిమస్మృతి. |
| 11-13. | కైవల్యార్థికి తగిన ఉపాసనాక్రమం, దానిననుసరించి కలిగే అంతిమస్మృతి. |
| 14. | జ్ఞాని భగవానుడిని ఉపాసించే క్రమం, పొందే క్రమము. |
| 15-28. | జ్ఞానికీ, కైవల్యార్థికీ ఈ సంసారమండలానికి తిరిగి రాకపోవటమనే నాశంలేని ఫలం. ఐశ్వర్యార్థికి కర్మభూమికే తిరిగివచ్చే నశించిపోయే ఫలం. |
| 15. | జ్ఞాని పొందే ఫలమైన భగవదనుభవం నిత్యమైనది. |
| 16. | తనను ప్రాప్యముగా పొందేవారికి లభించే ఫలం నిత్యమైనది. ఐశ్వర్యార్థియొక్క ఫలం అనిత్యం కావటానికి కారణం. |
| 17-19. | బ్రహ్మలోకం వరకూ ఉన్నలోకాలకు వాటిలోనున్నవారికీ ఉత్పత్తివినాశాల కాలపరిమితి యున్నందున ఐశ్వర్యం అనిత్యమే. |
| 20-21. | కైవల్యానుభవానికీ నాశం లేదుగనుక, దానినుండి మరొక అనుభవాన్ని పొందటమనే పునరావృత్తి లేదు. |
| 22. | కైవల్యాన్ని పొందినవానికి బ్రహ్మానుభవం ఎప్పటికీ లభించదు గనుక, కేవలాత్మానుభవమనే అతడి అనుభవంకంటే పరిపూర్ణబ్రహ్మానుభవమనే జ్ఞానియొక్క అనుభవం చాలా వేరైనది. |
| 23-24. | పరమపురుషనిష్ఠుడు, బ్రహ్మాత్మకంగా తన ఆత్మను ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠుడు అనే రెండురకాల జ్ఞానులు బ్రహ్మాన్ని పొందటానికి మార్గమైన అర్చిరాదిగతికి వివరణం. (కైవల్య విషయంలో కలిగిన పలువిధాలైన సంకోచాలను 'కైవల్యసిద్ధాంజన'మనే గ్రంథంద్వారాతీర్చ వలసిన దానిని ప్రక్కనపెట్టితే, ఈ రెండు శ్లోకాలకీ వ్యాఖ్యానం చాలా పెద్దది.) |
| 25. | పుణ్యం చేసిన ఐశ్వర్యార్థులు స్వర్గాది పుణ్యలోకాలకు వెళ్ళే మార్గమైన ధూమాదిమార్గ వివరణం. |
| 26. | వెనుక చెప్పిన మార్గాలు శ్రుతిప్రసిద్ధమైనవే. అర్చిరాదిగతిలో వెళ్ళేవాడు తిరిగి రావటంలేని |

భగవదనుభవాన్ని పొందుతాడు. ధూమాదిమార్గంలో వెళ్ళేవాడు కర్మభూమికే తిరిగి వస్తాడు.

27. అర్చిరాదిగతి చింతనం ప్రతిదినమూ జ్ఞానిచేత చేయబడవలెను.

28. 7,8 అధ్యాయాలనే రెండు అధ్యాయాల్లో చెప్పబడిన ప్రాప్యము, ప్రాపకము, శేషి, కారణము జ్ఞానికి ధారకపోషకభోగ్యములుగానుండే కృష్ణుడి మహత్త్వాన్ని తెలిసినవాడు అన్నిసాధనా-నుష్ఠానాలనూ చేసినవారు పొందే ఫలంకంటే శ్రేష్ఠమైన ఫలాన్ని ఈ విభూతిలోనే పొంది మరుజన్మలో పరమపదాన్ని పొందుతున్నాడనే అధ్యాయద్వయార్థచింతన ఫలశ్రుతి.

## దివ్యప్రబంధవ్యాఖ్యాతల మనోగతాన్ని అనుసరించి మన గీతావ్యాఖ్యానానికీ, శ్రీ దేశికులు ప్రసాదించిన తాత్పర్యచంద్రికకీ ఏడు, ఎనిమిది అధ్యాయాల్లోనున్న అర్థభేదాలు

### (1) 7-3 గీతావ్యాఖ్యానం:

కైవల్యమోక్షసిద్ధికోసం చివరివరకూ ప్రయత్నించినవాడు వెయ్యిమందిలో ఒకడు. వారిలోకూడా వెయ్యిలో ఒకడు పరమపురుషుడినే ముక్తియందు ప్రాప్యమని తెలిసికొని భక్తిమొదలైనతన ప్రయత్నాలైన ఇతరోపాయాలను అతడు పొందే ఫలకరణసాధనాలుగా గ్రహించి అనుష్ఠించేవాడు. వారిలోకూడా వెయ్యిమందిలో ఒకడే అతడిని ప్రాప్యంగాకూడా తెలిసినవాడు. ఇటువంటివాడు పరమపురుషుడిని పొందటంకొఱకుఈయననే ఉపాయంగా (ఫలకరణసాధనంగా) స్వీకరించేవాడేతప్ప తన ప్రయత్నమైన కర్మ, జ్ఞాన, భక్తియోగాలు మొదలైనవాటిని ఉపాయంగా స్వీకరించడు.

### తాత్పర్యచంద్రిక

ఇతరదేవతలనుండి ఐశ్వర్యసిద్ధికొఱకు చివరివరకూ ప్రయత్నించినవాడు వెయ్యిమందిలో ఒకడు. వారిలోకూడావెయ్యిమందిలో ఒకడు పరమపురుషుడిని ఐశ్వర్యం లేదా కైవల్యానికి సాధనంగా స్వీకరించి దానిని పొందుతాడు. వారిలోకూడా వెయ్యిమందిలో ఒకడే ఆ పరమాత్మనే ప్రాప్యంగా కూడా తెలిసినవాడు. ఇతడు తనప్రయత్నమైన భక్తినో, ప్రపత్తినో ఫలకరణసాధనంగా స్వీకరించి మోక్షంలో సర్వేశ్వరుడిని పొందుతాడు.

### (2) 7-4 నుండి 12 గీతా వ్యాఖ్యానం

చేతనుడు అచేతనంవలె సర్వేశ్వరుడికి పరతంత్రుడైనందున అతడు తనప్రయత్నంమీద ఆధారపడడం తగదు. సర్వేశ్వరుడు సమస్తానికీ కారణంగానూ శేషిగానూ ఉన్నందున చేతనుడిని సర్వేశ్వరుడే రక్షించాలి. చేతనుడు తననుతాను రక్షించుకొనే ప్రయత్నం తగనిది. జ్ఞానం, శక్తి, మొదలైన కల్యాణగుణములవలన జీవులకంటెను చాల ఉన్నతమైనవాడుగా పరమపురుషుడు ఉన్నాడు గనుక జీవుడికి అతడే రక్షకుడు; జీవుడు తనకుతాను రక్షకుడు కాడు. అచేతనంవలె జీవుడికీ సర్వేశ్వరుడు శరీరిగనుక అతడే జీవుడికికూడా రక్షకుడు. శరీరమైన జీవుడు తననుతానే రక్షించుకొనే ప్రయత్నం తగినది కాదు. ఈ కారణాలచేత సర్వేశ్వరుడే జీవుడికి సహజమైన ప్రాప్యప్రాపకములుగానున్నవాడు. ఇతరవస్తువులలో ప్రాప్యత్వానికీ, ప్రాపకత్వానికీ తగినవిశదంగా ఉన్న విశేషమైన మహత్త్వములు పరమపురుషసంకల్పంచేత సహజంగా వచ్చేవి గనుక వాటిని ప్రాప్యప్రాపకములుగా భావించటం భ్రమే అవుతుంది. ఈ జ్ఞానమున్నవానికి ఐశ్వర్య,కైవల్యములనే ఇతరప్రాప్యాలు, కర్మ,జ్ఞాన,భక్తియోగాలు మొదలైన ఇతరోపాయాలూ త్యజించదగినవే. ఈ భావంచేతనే రెండవ శ్లోకంలో “ఈ జ్ఞానాన్ని సంపూర్ణంగా పొందితే తెలిసికొనవలసినది మరొకటి ఏదీ లేదు” అని చెప్పబడింది. ఐశ్వర్యకైవల్యములనే ఇతరఫలములను ప్రాప్యంగా కాని, భగవదనుభవమనే శ్రేష్ఠమైన ప్రాప్యాన్ని తనకనిగాని భావించేవారిని దిద్దుబాటుచేయటానికి, ఆయా అధికారులకు శేషత్వానుసంధానం, త్రివిధపరిత్యాగాలు, దివ్యమంగళవిగ్రహచిన్తనం మొదలైనవాటితోనున్న ఉపాయాంతరాలు విధించబడుతున్నవి. ఇటువంటి భక్తియోగనిష్ఠుడికి భగవదనుభవంలో స్వానుభవచింతన తొలగటానికి పరమ-పురుషుడిని గురించిన ఈ యథావస్థితజ్ఞానం భక్తికి అంగంగా విధించబడుతున్నది.

### తాత్పర్యచంద్రిక

ఈ షట్కంలో విధించబడే భక్తియోగానికి అంగమైన పరమపురుషయాథాత్మ్యజ్ఞానం ఈ శ్లోకాల్లో వివరించబడుతున్నది.

## (3) 7-13,14 గీతావ్యాఖ్యానం

వెనుక చెప్పిన పరిపూర్ణజ్ఞానంగలవానికి పరమపురుషుడినే ఉపాయంగా స్వీకరించటమనే ముఖ్యప్రపత్తివలన ప్రకృతిసంబంధం తొలగుతున్నది. పరిపూర్ణజ్ఞానంలేక ఉపాయాంతరములలో దిగేవాడిని దిద్దుబాటుకొఱకు శరణాగతి, కర్మజ్ఞానభక్తులకు అంగంగా విధించబడుతున్నది. చివరివరకూ ఉపాయాంతరనిష్ఠులుగనే ఉన్నవారికి ఆ ఉపాయాంతరాలకు అంగంగానే ఉంటూ, శరణాగతి ప్రకృతిసంబంధం తొలగటానికి కారణమౌతున్నది.

### తాత్పర్యచంద్రిక

ఇక్కడ ప్రకృతిసంబంధం తొలగటానికి పరంపరయా కారణమైన అంగప్రపత్తియే విధించబడుతున్నది.

## (4) 7-16 గీతావ్యాఖ్యానం

ఇక్కడ భాష్యంలో 'జిజ్ఞాసు'పదాన్ని వివరించేటప్పుడు "ప్రకృతినుండి తొలగిన ఆత్మస్వరూపాన్ని పొందగోరినవాడే జిజ్ఞాసువు" అనిన్నీ, 'జ్ఞాని' పదాన్ని వివరించటప్పుడు "(జిజ్ఞాసువువలె) ప్రకృతినుండి తొలగిన కేవలాత్మను పొందటంతో ఆగిపోకుండా, సర్వేశ్వరుడిని పొందేవాడు జ్ఞాని" అని వివరించినందున, "కైవల్యం ప్రకృతినుండి పూర్తిగా తొలగిన ముక్తియే" అనిన్నీ, కైవల్యనిష్ఠుడికి భగవదనుభవం లభించదు" అనిన్నీ, "భగవదనుభవం గలవాడు అని శ్రుతిసూత్రభాష్యాలలో ప్రసిద్ధి పొందినవాడైన పంచాగ్నివిద్యానిష్ఠుడు కైవల్యనిష్ఠుడు కాలేదు" అనిన్నీ తెలుపుతున్నది. "సమస్తకర్మలూ తొలగిన తరువాత ముక్తిలో భేదం ఎలా కుదరుతుంది? అనే ప్రశ్నకి "వారివారి కోరికలోని భేదములచేత కుదురును" అనే సమాధానాన్ని ఈ శ్లోకభాష్యంలో "ప్రతిపత్తివైశేష్యాత్" అనే పదంతో భాష్యకారులు తెలుపుతున్నారు.

### తాత్పర్యచంద్రిక

ఇక్కడ జిజ్ఞాసువనే కైవల్యనిష్ఠుడిని "ప్రకృతినుండి తొలగిన ఆత్మస్వరూపాన్ని పొందగోరువాడు" అని లక్షణం చెప్పబడింది గనుక, ఇతడు ముక్తుడు అని తెలియటంచేతనూ, మున్ముందు కైవల్యార్థినిగురించిన శ్లోకభాష్యాల్లో ఇది దృఢపరచబడటంచేతనూ, ఇతడు ముక్తిని పొందేవాడే అని తెలుస్తున్నది. అయినప్పటికీ, అన్నికర్మలూ తొలగినతరువాత ముక్తిలో భేదం ఉండటం న్యాయం కాదుగనుక, ఇక్కడ చెప్పబడే జిజ్ఞాసువు బ్రహ్మాత్మకంగా తన ఆత్మను ఉపాసించేవాడై, బ్రహ్మానుభవాన్ని పొందేవాడుగా శ్రుతిసూత్రభాష్యాలలో ప్రసిద్ధిపొందిన పంచాగ్నివిద్యానిష్ఠుడే అని గ్రహించి, అతడు ప్రకృతిమండలంలో ఉంటూ, కేవలాత్మను అనుభవించే కైవల్యస్థానంలో ప్రకృతినుండి తొలగిన తన ఆత్మను కొంతకాలం అనుభవించి, దానిని వదిలి వెళ్ళటంచేత ఇక్కడ కైవల్యనిష్ఠుడని చెప్పబడుతున్నాడని కల్పిస్తున్నాం. "(జిజ్ఞాసువువలె) కేవలాత్మానుభవంతో సరిపెట్టక" అని భాష్యకారుల శ్రీసూక్తికి "నగరంలో ప్రవేశించగోరినవాడు- నీడనిచ్చే చెట్టుమొదటను నిద్రించినట్లు (జిజ్ఞాసువుకు) ఆత్మానుభవరూపమైన ఆలస్యం లభించటంలో కలుగుతున్నది" అని భావం చెప్పవలెను.

## (5) 7-17 గీతావ్యాఖ్యానం

"ఐశ్వర్యకైవల్యనిష్ఠులకు తాముకోరే ఐశ్వర్య, కైవల్యాలను పొందేంతవరకే నాతో చేరియుండుట" అనిన్నీ, "జ్ఞానికి నా ఒక్కడిమీదనే ప్రీతియున్నది. మిగతా ఇద్దరికీ తాము కోరిన ఐశ్వర్య కైవల్యములయందును, వాటి సాధనంగా నాయందు ప్రీతి ఉన్నది" అని ఇక్కడ గీతాభాష్యంలో సాదించినదానినుండి, కైవల్యనిష్ఠుడికి, ఐశ్వర్యార్థికివలె పరమపురుషుడు ఎప్పటికిని ప్రాప్యమవటానికి అవకాశం లేదు అని తెలుస్తున్నది. కనుక ఇతడు బ్రహ్మానుభవాన్ని ప్రాప్యంగాగల పంచాగ్నివిద్యానిష్ఠుడుగా కావటానికి అవకాశం లేదు.

### తాత్పర్యచంద్రిక

వెనుక చెప్పినట్లు అన్నికర్మలును తొలగినతరువాత ముక్తిలో భేదం ఉండటానికి సాధ్యంకాదుగనుక, పంచాగ్ని-విద్యానిష్ఠునికి మధ్యలో కలిగే కైవల్యభోగాన్ని పెట్టి ఈ గీతాభాష్య శ్రీసూక్తులు వచ్చినవి అని గ్రహించవలెను.

## (6) 7-19 గీతా వ్యాఖ్యానం.

ఈ శ్లోకం- ఉపాసక జ్ఞానియైనవాడు సర్వేశ్వరుడే ప్రాప్యము, ప్రాపకము, ధారక,పోషక,భోగ్యములు మొదలైనవి అన్నీ అయియున్నాడని తెలిసికొని, ఏ జన్మలో ముఖ్యప్రపన్నుడౌతున్నాడో ఆ జన్మచివరనే మోక్షాన్ని పొందుతున్నాడు. అటువంటి మహాత్ముడైన జ్ఞాని నాకుకూడా చాలా దుర్లభుడు" అని ఉపాసకజ్ఞాని పరమపురుషుడినిగురించిన యథావస్థితజ్ఞానాన్ని పరిపూర్ణంగా తెలిసినతరువాత, పరగతస్వీకారనిష్ఠుడనే సిద్ధోపాయనిష్ఠుడు కావటం చెప్పబడింది.

### తాత్పర్యచంద్రిక

వెనుక చెప్పిన జ్ఞాని చాలా దుర్లభుడైనవాడు అని చెప్పటంద్వారా అతడి మాహాత్మ్యాన్ని ఈ శ్లోకం చూపుతున్నది.

## (7) 7-27,28 గీతా వ్యాఖ్యానం

అందరు సంసారిచేతనులును పరమపురుషుడిని తెలియకపోవటానికి కారణాన్ని మొది శ్లోకమూ, కొంతమంది భగవానుడిని ఉపాసించటానికి కారణాన్ని రెండవ శ్లోకమూ చూపుతున్నవి. అంతేకాక, ఈ రెండు శ్లోకాల్లోనూ "శబ్దాదివిషయకమైన (జీవుడి)జ్ఞానం, ఇచ్ఛాద్వేషాలూ ప్రయత్ననివృత్తులు అనే ప్రథమప్రవృత్తులే శాస్త్రాన్ని అనుసరించియున్నవైతే పుణ్యంగానూ, శాస్త్రానికి విరుద్ధంగానున్నవైతే పాపంగానూ అవుతున్నవి అని పుణ్యపాపలక్షణం చెప్పబడుతన్నది. దీనినుండి, ఆత్మవిషయమైన లేదా పరమాత్మవిషయమైన జ్ఞానం ఇచ్ఛాద్వేషాలూ, ప్రయత్ననివృత్తులు అనేవి పుణ్యపాపాలుకాలేవు అనిన్నీ మోక్షసాధనములే అవుతాయనిన్నీ, ఆ మోక్షసాధనాలకంటే, వాటికి కారణమైన చేతనుడి ప్రతిపత్తి అనబడే ప్రీతిలోనూ భేదాలవలన వెనుక చెప్పిన పుణ్యపాపాలన్నీ తొలగిన తరువాతకూడా మోక్షంలో కూడా భేద ఉంటుంది అనే విషయం తెలుపుతున్నది.

### తాత్పర్యచంద్రిక

అందరు సంఆరిచేతనులు పరమపురుఉడిని తెలియకున్నందుకు కారణాన్ని మొదటి శ్లోకం, కొందరు భగవానుడిని ఉపాసించటానికి కారణాన్ని రెండవ శ్లోకమూ చూపుతున్నవి.

## (8) 8-11నుండి13 గీతావ్యాఖ్యానం

కైవల్యార్థియొక్క ఉపాసనప్రకారాన్నీ, అంతిమస్మృతి ప్రకారమునూ చెప్పే ఈ శ్లోకాల్లో వెనక చెప్పబడిన ఐశ్వర్యార్థికివలెనే భ్రువమధ్యంలో ప్రాణాన్ని నిలపటాన్ని విధించకుండా, శిరస్సులో ప్రాణాన్ని నిలుపటం విధించటం వలన ఇతడు మోక్షాన్ని కోరుతున్నవాడు అని తెలుస్తున్నది. 8-12,13 శ్లోకాల భాష్యంలో "ప్రకృతివిముక్తుడు, పరమాత్మతో సరిసమానమైనాకారము గలవాడై, సంసారమండలంలోకి తిరిగి పోవటమనేది లేని ఆత్మను పొందుతున్నాడు" అని కైవల్యార్థికి ఫలం చెప్పటంవలన, ఈ కైవల్యనిష్ఠుడికి ప్రకృతివియుక్తాత్మఅనుభవమే ప్రాప్యమనిన్నీ, ప్రాకృతమైన ఐశ్వర్యానుభవమో, భగవదనుభవమో ఇతడికి లేవనియును, అందువలననే బ్రహ్మానుభవాన్ని ఫలంగాగల పంచాగ్నివిద్యానిష్టుడుగా ఇతదుండటం కుదరదనినీన&, ఎప్పటికీ భగవదనుభవంలేని ఒకరకమైన తక్కువదైన మోక్షమే ఇది అనిన్నీ ప్రకృతిమండలాన్ని దాటియే ఈ మోక్షానుభవం కలుగసాధ్యమనిన్నీ తెలుస్తున్నది.

### తాత్పర్యచంద్రిక

ముక్తిలోభేదం ఉండటానికి వీలుకాదుగనుక, కైవల్యాన్నిపరమప్రాప్యంగా గల కైవల్యార్థిఅనుభవించే ఫలం ప్రకృతిమండలంలోనే ఉండితీరాలి. ఇక్కడ తలలో ప్రాణాన్నినిలుపుటను విధించియుండటాన్నిబట్టి, ఇతడు మోక్షాన్నిపొందేవాడు అని తెలుఉ్తన్నది. ఈ వ్యతిరేకతను తొలగించటానికి కైవల్యాన్ని అవాంతరప్రాప్యమనీ, కైవల్యంలో కొంతకాలం ఉన్నతరువాత భగవత్ప్రాప్తి అనే మోక్షాన్ని ప్రాప్యంగాగల పంచాగ్నివిద్యానిష్ఠుడే ఇక్కడ కైవల్యార్థియైన జిజ్ఞాసువుగా చెప్పబడుతున్నాడు అని గ్రహించుచున్నాము.

## (9) 8-15 గీతావ్యాఖ్యానం

ఈ శ్లోకపు అవతారికాభాష్యంలో జ్ఞానికీ, కైవల్యార్థికీ అపునరావృత్తిని, ఐశ్వర్యార్థికి పునరావత్తినీ గీతాచార్యుడు చెప్పినట్లుగా భాష్యం చాదించేరు భగవద్రామానుజులు. 8.13, 21 శ్లోకాల్లో కైవల్యార్థియొక్క ప్రాప్యమైన కైవల్యమోక్షాన్ని "పరమా గతిః" అని చెప్పిన గీతాచార్యుడు ఈ శ్లోకంలో జ్ఞానియొక్క ప్రాప్యాన్ని "పరమా సంసిద్ధిః" అని చెప్పటంచేత కైవల్యం తక్కుమోక్షమనీ, భగవదనుభవం ఉన్నతమైన మోక్షమనీ తెలుస్తున్నది.

### తాత్పర్యచంద్రిక

కైవల్యాన్ని అవాంతరప్రాప్యంగాగల పంచాగ్నివిద్యానిష్ఠుడిని గురించియే ఈ అధ్యాయాల్లో చెప్పబడుతున్నది గనుక, అతడు మోక్షాన్ని పొందుతున్నాడని చెప్పటంలో విరోదమేమీ లేదు.

## (10) 8-16 గీతావ్యాఖ్యానం

ఈ శ్లోకభాష్యంలో"పునరావర్తినః" అనే పదానికి "తిరిగి వచ్చేవి" అని అర్థం చెప్పకుండా, 'వినాశినః' నశించేవి) అని అర్థం చెప్పటంచేత, పునరావృత్తిలేని కైవల్యానుభవం నాశంలేనిదనిన్నీ, ఆ అనుభవంనుండి క్రిందనున్న ఐశ్వర్యానుభవానికో, మీదనున్న భగవదనుభవానికో వెళ్ళటానికి సాధ్యంకాదు అని తెలుస్తున్నది.

### తాత్పర్యచంద్రిక

పంచాగ్నివిద్యానిష్ఠుడైన ఈ కైవల్యార్థికి క్రిందనున్న ఐశ్వర్యానుభవానికి వెళ్ళటం లేకపోయినా, మీదనున్న భగవదనుభవానికి వెళ్ళటం ఉన్నది. భగవదనుభవానికి వెళ్ళినతరువాతకూడా ఆత్మానుభవం ఉంటూంటుందిగనుక కైవల్యానికి వినాశం లేదన్నది కుదురుతుంది.

## (11) 8-20,21 గీతావ్యాఖ్యానం

ఈ శ్లోకాల అవతారికలోనూ కైవల్యార్థికి పునరావృత్తి లేదని ఘోషిస్తున్నారు భాష్యకారులు. అతడికి ప్రాప్యంగానున్నది ప్రకృతిసంసర్గంనుండి తొలగినది, స్వరూపావిర్భావం పొందిన ఆత్మ అనిన్నీ, అది ముక్తస్వరూపమే అనిన్నీ, అపునరావృత్తిరూపమే అనిన్నీ, అపరిమితజ్ఞానంగలది అనిన్నీ ఈ శ్లోకాల భాష్యంలోకూడా ఘోషిస్తున్నారు భాష్యకారులు. దీన్నిబట్టి కైవల్యమోక్షంలో ఆత్మయొక్క జ్ఞానానికి సంకోచం తొలగి స్వరపావిర్భావం కలుగుతున్నదనిన్నీ ఇది ముక్తిలో ఒకరకమనిన్నీ తెలుస్తున్నది.

### తాత్పర్యచంద్రిక

పంచాగ్నివిద్యానిష్ఠుడికీ, కైవల్యానుభవం తరువాత మోక్షం కలుగుతందనిచెపి& ఈ గీతాభాష్యశ్రీసూక్తులు చెప్తున్నవి.

## (12) 8-22 గీతావ్యాఖ్యానం

ఈ శ్లోకానికి అవతారికాభాష్యంలో, జ్ఞానికి లభించే ఫలం, కైవల్యార్థికి లభించే ఫలంకంటే చాలా భిన్నమైనది అని భాష్యకారులు సాదిస్తున్నారు. అందుచేత కైవల్యార్థికి భగవదనుబవం కలుగటానికి అవకాశమే లేదనిన్నీ, భగవదనుభవంగలవాడని శ్రుతిసూత్రభాష్యాలనుండి తెలిసే పంచాగ్నివిద్యానిష్ఠుడు కైవల్యార్థికావటానికి సాధ్యంకాదని చాలా స్పష్టంగా తెలుస్తున్నది.

### తాత్పర్యచంద్రిక

వెనుక చెప్పినట్లు ముక్తిలో ఫలభేదాన్ని ఒప్పుకొనటం సాధ్యంకాదుగనుక, పంచాగ్నివిద్యానిష్ఠుడికి మధ్యను కలిగే కైవల్యానుభవాన్ని భావించ భాష్యకారులు 'జ్ఞానికి లభించే ఫలం కైవల్యార్థికి లభించే ఫలంకంటే చాలా భిన్నమైనది అని సాదించేరు అని గ్రహించవలెను.

## (13) 8-23,24 గీతావ్యాఖ్యానం

ఇక్కడి అవతారికాభాష్యంలో "ఆత్మయాథాత్మ్యవిత్" అని చెప్పబడినవాడు ముందరి 22వ శ్లోకంలో చెప్పబడిన జ్ఞానులలో ఒకడైన పంచాగ్నివిద్యానిష్ఠుడే అని, కైవల్యార్థి పొందేది ఆత్మస్వరూపావిర్భావలక్షణమోక్షం. అంటే-

ప్రకృతిసంసర్గంచేత అనాదికాలంగా ఆత్మకి కలిగిన జ్ఞానసంకోచం అతడికి తొలగుతున్నదేతప్ప, శేషత్వఫలమైన భగవదనుభవకైంకర్యములలో అతడికి కోరిక లేదుగనుక, అవి కలుగుట లేదు. జ్ఞానికైతేమాత్రం, ఆత్మయాథాత్మ్యవిర్భావలక్షణమోక్షాన్ని పొందుతున్నాడు. అంటే, శేషత్వఫలమైన భగవదనుభవకైంకర్యాలను పొందుతున్నాడు ఇతడు పరమపురుషుడిని ప్రాప్యంగా ఉపాసించినవాడనిన్నీ, బ్రహ్మాత్మకంగా తన ఆత్మను ప్రాప్యంగా ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠుడనిన్నీ రెండు రకాలు. ఈ రెండు రకాలవారికీ కేవలాత్మానుభవం ఉంటుందేతప్ప భగవదనుభవం ఉండదు. అతడు ఉపచారాలుగల అర్చిరాదిగతిలో వెళ్ళకుండా నిర్మానుష్యమైనదీ, వివరించసాధ్యంకానిదీ అయిన ఒక మార్గంలో నిత్యవిభూతిలోకిపోయి, విరజను తగులుతూన్న ఒక స్థానంలోనుండి ఎప్పుడూ తన ఆత్మను మాత్రమే అనుభవిస్తూంటాడు.

## తాత్పర్యచంద్రిక

ఈ అధ్యాయంలో ముందరి శ్లోకాల్లో చెప్పబడిన జిజ్ఞాసువు అనబడే కైవల్యార్థిని భాష్యకారులు ఇక్కడ "ఆత్మయాథాత్మ్యవిత్" అని ఎత్తుకొనటంవలన గీతలో జిజ్ఞాసువు అనిన్నీ, భాష్యంలో కైవల్యార్థి మొదలైన పదములచేతనూ చెప్పబడినవాడు కైవల్యాన్ని అవాంతరప్రాప్యంగానూ, బ్రహ్మానుభవాన్ని ముఖ్యప్రాప్యంగానూగల పంచాగ్నివిద్యానిష్ఠుడే అని తెలుస్తున్నది.

## (14) 8-26 గీతావ్యాఖ్యానం

ఈ శ్లోకభాష్యంలో జ్ఞానులకు అర్చిరాదిగతి అనీ పలువిధాలైన పుణ్యాలను చేసిన ఐశ్వర్యార్థులకు ధూమాదిమార్గమనీ స్పష్టంగా విడదీసి చెప్పి, జిజ్ఞాసువుకి ఈ రెండుగతులూలేవని, చూపటంచేత అర్చిరాదిగల పంచాగ్నివిద్యానిష్ఠుడు జిజ్ఞాసువైన కైవల్యనిష్ఠుడు కాడని జ్ఞానియే అని తెలుస్తున్నది.

## తాత్పర్యచంద్రిక

గీతలో ఎత్తుకొనబడిన జిజ్ఞాసువు ముఖ్యమైన కైవల్యార్థికాడు, బ్రహ్మానుభవాన్ని పరమప్రాప్యముగా గల జ్ఞానియేనని, కనుక ఇక్కడ జ్ఞానికి అర్చిరాదిగతి అని చెప్పినది జిజ్ఞాఉవుకి కూడా చెప్పినట్లే.

## (15) 8-28)గీతావ్యాఖ్యానం

ఈ రెండు ఈధ్యాయాల్లోనూ చెప్పబడిన ప్రాప్యము, ప్రాపకము, శేషి కారణము అయిన పరమపురుషుడి మహత్త్వాన్ని తెలిసినవాడు, 7-19లో చెప్పబడిన మహాత్ముడైన జ్ఞాని సర్వేశ్వరుడి నిర్హేతుక కృపకి విషయమౌతున్నాడు. కనుకనే సాధనానుష్ఠానం చేసే ఇతరులందరి ఫలంకంటే, శ్లాఘ్యమైన ఫలం అతడికి ఈ లోకంలోనూ, పరమపదంలోనూ లభిస్తున్నది. ఆ జ్ఞానాన్ని పరిపూర్ణంగా పొందని జ్ఞానిని దిద్దుబాటుకి పరమపురుషుడిని గురించిన యథావస్థితజ్ఞానాన్ని అంగముగాగల భక్తియోగం అతడికి మోక్షసాధనంగా విధించబడుతున్నది.

## తాత్పర్యచంద్రిక

ఈ రెండు అధ్యాయాల్లోనూ భక్తియోగానికి అంగంగా విధించబడే పరమపురుషవైభవం ఉపాసకుడికి ఇతర ఫలములమీద వైరాగ్యమును కలిగిస్తున్నదిగనుక, అన్నిసాధనానుష్ఠానాలనూ చేసేవాడు పొందే ఫలంకంటే శ్లాఘ్యమైన ఫలాన్ని ఈ రెండు అధ్యాయాలఅర్థాన్ని తెలిసినవారు పొందుతున్నారని చెప్పబడింది.

## ఇంతవరకూ వచ్చిన ఎనిమిది అధ్యాయాల సారార్థం.

1. 2-9 బంధువులపైన తగని ప్రీతిచేతను, కరుణచేతను తనకు ధర్మమైన యుద్ధాన్ని అధర్మమని భావించి కలతచెందిన అర్జునుడికి అతడి భ్రాంతి తొలగి యథార్థం తెలియటానికి గీతాశాస్త్రం ఆరంభించబడింది.

2. ఆత్మతత్త్వాన్నిగురించిన జ్ఞానంగలవాడై కర్మయోగాన్ని అనిష్ఠించేవాడికి స్థితప్రజ్ఞావస్థ అనబడే జ్ఞానయోగం కలిగి అది పూర్తిచెందినందున ఆత్మ(మనసుచేత) ప్రత్యక్షంగా కనబడుతున్నది. (ఇదియే ఆత్మసాక్షాత్కారము)

3. జ్ఞానయోగాన్ని అనుష్ఠించేశక్తిలేనివాడును, శక్తి ఉన్నా పెద్దవాడుగా కీర్తించబడినవాడును, తయమందున్న కర్తృత్వాన్ని (పని చేసే లక్షణం) గుణాలలోనో, సర్వేశ్వరుడివద్దనో సమర్పించటంఅనే కర్తృత్వత్యాగం చేసి మోక్షం తప్ప మిగతఫలాలలో సంగములేక కర్మలను చేయటమనే (జ్ఞానంతోనున్న) కర్మయోగాన్ని అనుష్ఠించటంవలననే ఆత్మసాక్షాత్కారాన్ని పొందవచ్చును.

4. (1) అవతారరహస్యజ్ఞానం, (2) జ్ఞానం అంతర్భవించిన కర్మయోగం జ్ఞానయోగంగానే ఉన్నది. (3) కర్మయోగ్యరూపం, (4) దాని భేదాలు.

5. (1) కర్మయోగాన్ని అనుష్ఠించటానికి సులభమైనది. జ్ఞానయోగంకంటే తొందరగా ఆత్మసాక్షాత్కారమనే ఫలాన్ని ఇస్తుంది. (2) ఆ కర్మయోగానికున్న అంగములు. (3) శుద్ధమైన(శరీరసంబంధం లేని) ఆత్మలు అన్నీ సమంగా ఉంటాయని చూడటానికి కర్మయోగియొక్క దశ.

6. (1) ఆత్మసాక్షాత్కారమనే యోగాన్ని పక్వంచేసే పద్ధతి. (2) ఆత్మసాక్షాత్కారం చేసే యోగులలో నాలుగురకములున్నవి. (3) ఆ ఆత్మసాక్షాత్కారానికి సాధనమైన అభ్యాసం(చిన్తనం) వైరాగ్యం మొదలైనవి. (4) ఆరంభించిన యోగం మధ్యలో ఆటంకంవచ్చినా, పూర్తిగా నశించకుండా కాలక్రమంలో సిద్ధిని పొందుతుంది. (5) సర్వేశ్వరుడిని విషయంగాగల భక్తియోగం వెనుక చెప్పిన ఆత్మసాక్షాత్కారమనే యోగంకంటే శ్లాఘ్యమైనది.

7. (1) పరమపురుషుడిని గురించిన యథావస్థితజ్ఞానం. (2) అది ప్రకృతిసంబంధంచేత జీవులకు దాగియుంటుంది. (3) పరమపురుషుడిని శరణుపొందటంవలన ఆ జ్ఞానసంకోచం తొలగుతుంది. (4) భక్తులలో నాలుగు రకములు. (5) ఈ నలుగురిలో జ్ఞానియొక్క శ్లాఘ్యత.

8. ఐశ్వర్యాన్ని లేదా కైవల్యాన్ని లేదా, పరమపురుషుడిని పొందగోరేవారు తెలిసికొనవలసినవి, స్వీకరించవలసినవి ఏవి అన్నదానిని తెలుపుట. (పరమపురుషుడే ప్రాప్యము, ప్రాపకము ధారకపోషకభోగ్యములు మొదలైన అన్నీ అయియున్నవాడు అని తెలిసిన జ్ఞానికి ఉపాయానుష్ఠానం దేనినీ ఆశించని సర్వేశ్వరుడి నిర్హేతుక కృపచేతనే మోక్షం లభిస్తున్నది అన్నది 7,8 అధ్యాయముల పరమసారము).